జగత్కథ

(హెచ్. జి. వెల్సుగారి
గ్రంథమున కనువాదము.)

డాక్టర్ సర్. ఎస్. రాధాకృష్ణగారి
ఉపోద్ఘాతముతో.

కొమాండూరి శఠకోపాచార్యులు,
ఎం. ఏ., బి. ఎల్.

ప్రకాశకుడు: కా. శఠకోపాచార్యులు.

మొదటికూర్పు 1,000 ప్రతులు.

1935

వెల రు. [illegible]

కాకినాడముద్రాక్షరశాల,
కాకినాడ.

విషయసూచిక.

పుట.

అధ్యాయము.

పటముల సూచిక.

పటముల సూచిక.

సంజ్ఞాసూచిక.

ఈ. ఉ. ఈశావాస్యోపనిషత్తు
ఋ. సం. ఋగ్వేదసంహిత
ఐ. ఉ. ఐతరేయోపనిషత్తు
క. ఉ. కఠోపనిషత్తు
కే. ఉ. కేనోపనిషత్తు
ఛాం. ఉ. ఛాందోగ్యోపనిషత్తు
తై. ఉ. తైత్తిరీయోపనిషత్తు
ధ. ప. ధమ్మపదం
బృ. ఉ. బృహదారణ్యకోపనిషత్తు
భ. గీ. భగవద్గీత
మ. స్మృ. మనుస్మృతి
శ్వే. ఉ శ్వేతాశ్వతరోపనిషత్తు

FOREWORD.

Mr. K. Satakopachary, M. A., B. L., of Cocanada is to be heartily congratulated on his excellent Telugu translation of H. G. Wells' **History of the World** with copious notes and a valuable introduction, which are intended to make the work interesting to the Telugu reader.

In modern democracies where the capacity for reading has far outrun the capacity for thinking, every one who endeavours to 'educate our masters' deserves our sympathy. Mr. H. G. Wells is one of the greatest teachers of our times. His book on the **History of the World** was for years one of the best sellers. He has written it not as a scholar; not as an Englishman with faith in the mission of his own country to give a lead to the world but as a humanist, a citizen of the world delighting in the varied manifestations of the human mind and able to discover the common stuff underlying the diversity of people. At a time when nations are organising immorality as an instrument of political power, and behaving as victims of the herd instinct and traitors to humanity, it is good to be reminded of our membership of the human community and obligations

to the human race. Mr. Wells traces the general transformation of the structure of human society which, with many variations of method to suit time and place, is now trying to substitute interdependence for independence in political and economic, cultural and religious, relations.

History is significant change. It is the task of the historian to discern the significance, the meaning, the pressure of eternity on the events of time. For Wells, the meaning of history is the achievement of a world state, an international community, and his work is a contribution to the development of a world-conscience, a world-soul.

It is written in clear ringing prose which bears on every page evidence of the author's learning and imaginative sensibility, and endless command over facts and opinions. The Telugu public are immensely indebted to Mr. K. satakopachary for giving them this great work.

S. Radhakrishnan.

ఉపోద్ఘాతము.

హెచ్. జి. వెల్సుగారి ప్రపంచ చరిత్రకు ఆంధ్రమున ఉత్కృష్టానువాదమును, విపులమగు వివరణలను అమూల్యమగు భూమికను జేర్చి, ఆంధ్రపాఠకులకు సౌఖ్యకరముగ, రచించిన కో. శఠగోపాచార్యులు ఎం. ఏ., బి. యల్ గారు హృదయపూర్వకముగ నభినందనీయులు.

ఆధునిక ప్రజాపరిపాలనములందు, గ్రంథపఠనమలవడినంత విరివిగా ఆలోచనశక్తి వ్యాపించలేదు. అట్టితరి మన ప్రజాపాలకులకు సద్బోధజేయ యత్నించు వారియెడ సానుభూతి జూపనగు. నేటిమహావిజ్ఞానప్రదాతలలో వెల్సుగారొకరు. వారి ప్రపంచచరిత్ర చాలయంశములనుండియు నిష్కపటముగ అద్భుతగ్రంథములలో నొకటి. దానినాయన వ్రాసినది పాండిత్యప్రదర్శనార్థముగాదు; తన ఆంగ్లదేశమే ప్రపంచమునకంతటికిని మార్గదర్శకమని సూచించుటకును కాదు; విశ్వజనీనభావముతో, మానవచిత్తవృత్తిలోని వికాసభేదముల కానందించుచు, ఆయా వివిధజాతుల సామాన్యసత్వమును గనిపెట్టగల జగత్కుటుంబిగనే దాని నాయన వ్రాసెను. ఆయా జాతీయులు అవినీతిని తమ రాజకీయాధికారములకు సాధనముగా నేర్పఱుచుచు, గతానుగతికసూత్రమున ప్రమగ్గి, మానవధర్మవిద్రోహులై చరించుచున్న యీ కాలమున, మానవసంఘమందు

మనసభ్యతను మానవజాతియెడ మనకుగల బాధ్యతలను జ్ఞప్తికి తెచ్చుట యుచితము. దేశకాలోచితముగ వివిధపద్ధతులు మారుచు, రాజకీయ, ఆర్థిక, వైజ్ఞానిక, ధార్మిక, సంబంధములందు ప్రత్యేకత్వమంతరించి, దానికిబదులు పరస్పరాధారమునే స్థాపించుటకు మానవసంఘ మిప్పుడు యత్నించుచున్నది. సంఘమున గల్గు అట్టి సాధారణ పరిణామము నెల్ల వెల్సుగారు బాగుగ వివరించిరి.

విశిష్టపరిణామమే ఇతిహాసము. తద్విశేషమును, తదర్థమును, కాలపరిమాణమందు శాశ్వతత్వచిహ్నమును, గమనించుటయే చారిత్రకుని కర్తవ్యము. ప్రపంచమంతట నొకే ప్రజారాజ్యనిర్మాణమును, అంతర్జాతీయ సంఘస్థాపనయు, ఇతిహాసభావమని వెల్సుగారియూహ. విశ్వజనీన భావమును, జగదాత్మకత్వమును, వ్యాప్తినొందించుట కాయన గ్రంథము మిగుల సహకారి యైనది.

ఈ గ్రంథము స్వచ్ఛమగు ఉజ్వలశైలిని వ్రాయబడినది. గ్రంథకర్త పాండిత్యము, భావవైశద్యము, విషయములయెడ, అభిప్రాయములయెడ వీరికిగల అనంతసామర్థ్యమును, ఇందలి ప్రతిపుటయు వెల్లడించుచున్నది. ఇట్టి యుద్గ్రంథమును దమకు లభింపజేసినందుకు శరకోపాచార్యులుగారికి ఆంధ్రులెల్లరు మిక్కిలి కృతజ్ఞులు.

సర్వేపల్లి రాధాకృష్ణ.

అనువాదకుని భూమిక.

శ్లో॥ "పృథ్వీ రేణురణుః, పయాంసి కణికాః, ఫల్గుస్స్ఫులింగో లఘుః । తేజో, నిశ్వసనం మరుత్, తనుతరం, రంధ్రం సుసూక్ష్మం నభః, । క్షుద్రా రుద్రపితామహ ప్రభృతయః, కీటాస్సమస్తాస్సురాః, । దృష్టే యత్ర స తావకో విజయతే భూమావధూతావధిః ॥"

("నీమహావిభూతి అవధిలేనిది. దానితో పోల్చినచో భూమియంతయు చిన్న నలుసుమాత్రము; నీరు నీటితుంపరలు; ప్రచండతేజము చిన్న మిణుగురుకాంతి; వాయు మండలమొక నిట్టూర్పు; అంతరిక్షము చిన్నరంధ్రము...")

క్రీ. పూ. 7 వ శతాబ్దిని తిరువాన్కూరును పాలించిన కులశేఖరరాజర్షి ఈశ్వరు నుద్దేశించి భూజలాగ్ని మరుదాకాశాదుల నిట్లు ప్రశంసించెను. ఇది కవివచన శ్రుతిమాత్రమేయనియు, ముకుంద మహాత్మ్యమును కవి ప్రియమగు అతిశయోక్తిచే ఇంకా పెంచెననియు, కొందరందురు; కాని అది సరికాదు. ఆకాశమున రాత్రివేళ

మినుకు మినుకుమను నక్షత్రములు యథార్థముగా మన భూమికన్న లక్షలకొలది రెట్లు పెద్దవి. (అందుగొన్ని మన సూర్యునికన్నను పెద్దవి, ఎక్కువ తేజోవంతములు.) అవి అన్నియు పరస్పర సంఘర్షములేకుండ మహావిశ్వాంతరమున కోట్లకొలది మైళ్ళ ఎడమున, ఏదో మహాశక్తిచే నియమముగ అమేయరీతి నాకర్షితములై, తమతమ కక్షలందు విపరీతవేగముతో బోవుచున్నవని, జ్యోతిశ్శాస్త్రజ్ఞులిటీవల పరిశోధనలచే గనిపెట్టిరి; అవి సూర్యునికన్న నింకను కోట్లకొలదిమైళ్ళదూరమందున్నవి. ఇట్లు మనచర్మచక్షువు కగపడునవిగాక, ఇంకను లక్షలకొలది మహాగోళములు అతిబలీయమగు దూరదర్శని యంత్రముల సాయమున గోచరించును; ఈమహాగోళములుగాక తేజోయుతమగు పల్చనిపదార్థసంచయములు, ధూమకేతువులు, మున్నగు విచిత్రరూపవస్తువు లప్పుడప్పుడాకాశమున గానవచ్చును; ప్రతిరాత్రియు మెరయుచు తటాలున పోవుచుండు ఉల్కలకు లెక్కయేలేదు. గొప్ప దూరదర్శనియంత్రములకును అందక ఆగోళముల కింకను చాల దూరమందు గూడ ననేక మహాలోకములున్నట్లు, కొందరు ధీమంతులూహించుచున్నారు* అట్టిచో పైశ్లోకపువర్ణన కేవల స్వభావోక్తియే!

---

* ముందుండు 5, 6, వ పుటల జూడుడు.

ఇట్టి మహావిశ్వములో, ఇతరనూతనగ్రహములు నక్షత్రములు యెట్లుండ, మనకతిసమీపములగు చంద్రగ్రహాదుల స్వభావము వైజ్ఞానికుల కింకను స్పష్టముగ తెలియదు. విజ్ఞానసహాయమున సృష్టివైచిత్రి అందలి రహస్యములు మానవుడు గ్రహించుకొలదిని, విశ్వవిభూతి, ఈశమహాత్మ్యము, మానవాల్పత్వము, మతగ్రంథములందు వర్ణింపబడిన దానికన్న ఎన్నోరెట్లధికముగ మనకు తెలియుచున్నవి.

మహావిశ్వమెంత విశాలమో సూక్ష్మజగత్తును, మన భూమిలో అతిసూక్ష్మమగు ప్రతిపరమాణువు నిర్మాణ రహస్యము, అందిమిడియున్న ఎలక్ట్రాను ప్రోటానుల మొదలగు వస్తువుల స్వభావము, వాని నిర్మాణమును సువ్యవస్థితముగ బంధించిన శక్తితత్త్వమును, వైజ్ఞానికుల కింకను స్పష్టముగ తెలియదు. విశ్వమంతటను, ప్రతిపరమాణువులోను గూడ, ఏదోయద్భుతశక్తి వ్యాపించియున్నట్లు మాత్రము నేటివారి పరిశోధనలచే స్పష్టమైనది.

మనభూమి పూర్వచరిత్రయు ఇట్లేయున్నది; అతి గూఢము, అతివిచిత్రము. మనభూమి ఎప్పుడు, ఎట్లు, పుట్టెను? అందు జీవకోటి యెట్లారంభించి, వికసించెను? ఏయే యుగములందే యేజాతి ప్రాణులుండెను? వీనిక్రమపరిణామము

మున నరజాతి ఎప్పుడు జనించి ఎట్టిమార్గములనొందెను? ఆయావివిధమతములు, జాతిభేదములు, భిన్న నాగరికతలు, భిన్న భాషాదులు, ఎప్పుడు ఎట్లేర్పడెను? ఈవ్యత్యాసముల భావమేమి? ఈసమస్యలు విజ్ఞానతత్వజ్ఞుల సంతత పరిశోధన వలన తేటపడి, కొంత తెలియుచున్నవి. ఇప్పటికి నిర్ధారణ అయిన మన జగత్తు పూర్వకథ నొకరీతిగా వైజ్ఞానికులు చిత్రించినారు. ఇంకను తీవ్ర పరిశోధనలు జరిగి,చాలప్రకృతి రహస్యములు వివరములు ముందు తెలియవలసియున్నవి.

మన ప్రపంచ మారువేలయేండ్లక్రిందనే హఠాత్తుగ ఏర్పడెనని పాశ్చాత్యులు పూర్వము తలచిరి; భారతీయు లెన్నడు నట్లు భావించలేదు. మనప్రాచీనుల ప్రకారము కాల మనాద్యనంతము. ఇప్పటికి లక్షలకొలది యేండ్ల పరిమితిగల అనేక మహాయుగములు, మన్వంతరములు, కల్పములుగూడ, గడచినవి. స్థలవిషయమునను మనప్రాచీనులు మనమున్న మహాఖండము (జంబూద్వీపము) నెరింగిరి; ఇప్పటి భారతదేశముకు చుట్టుపట్లనున్న గాంధారాదులు, హిమాలయప్రాంతములు, బర్మా ఆగ్నేయపార్శ్వ ద్వీపములు,ఇత్యాదులప్పటి భారతవర్షమున చేరియుండెనని తోచును. ప్రతివైదికకార్యారంభమందును సంకల్పభాగమున ప్రస్తుతస్థలకాలనిర్దేశముచేయుట మనలో చిరకాలాను

గతమగు ఆచారము * అనాగరిక లోకపు దేశకాలపు బా ల్యము సృష్టిమహత్త్వముగానే యున్నది సృష్టికి దేవుడున్నాడు.

అనేకయుగముల క్రిందట అప్పుడు చల్లారినములగు జలములనుండి ప్రాణులు అత్యల్పముగను తేలగాని మత్స్యాది జలచరములుగను మొదలిడెను; అంత నాల్గవయుగమును గడచి, క్రొత్తపరిస్థితులు కలిగి, ఉభయచరములగు కప్ప సర్పాదులు, అంతట పిండజములగు సస్తనులు, పిదప మహామృగములు, ఆపైన కొంతమృగముల కొంత నరులబోలు జాతులు, తుదకు నరులు, కలిగిరి. నరులు మొదట సుమారుగ పశుప్రాయజాతులుగనే, సంచారులై, వ్యాపించిరి; ముందుగా ఆహారమునకు ఫలమూలముల నేరు కను, పిదప వేటను, పిమ్మట పశుపాలనమును, క్రమముగా వ్యవసాయాదులను, నేర్చిరి; అటుపిమ్మట నేటి నరులుగా మంచిజ్ఞానము కలిగెను: ఇదియంతయు ప్రకృతిశాస్త్రజ్ఞులు చేసిన సిద్ధాంతము. ఈజీవవికాసపు ఆయాయుగములకు వైజ్ఞానికులు వేరువేరు పేరుల నిచ్చియున్నారు. ఆయా యుగముల పట్టీని, అప్పటి క్రమపరిణామము తెల్పు జీవ పరిణామవృక్షమును, ఇందు గనుపర్చితిని.

---

* "...శ్వేతవరాహకల్పే, వైవస్వతమన్వంతరే, అష్టావింశతితమే, కలియుగే, ప్రథమపాదే, జంబూద్వీపే. భారతవర్షే, భరతఖండే, శకాబ్దే మేరోర్దక్షిణదిగ్భాగే........"

ఆ యా యుగముల పట్టిక.

200 కోట్లు యేండ్లు భూకాలము.

ఎన్ని యేండ్ల క్రింద	యుగము	అప్పటి భూలక్షణము ముఖ్యజీవులు.
200-130 కోట్లు	ఆరంభయుగము	(భూగోళము జలము ఏర్పడెను.
130-80 కోట్లు	అజీవయుగము	(అప్పటికి ప్రాణులు లేవేమో !
50 కోట్లు	పురాణజీవ యుగము	లోతులేని సముద్రములు
	1. సిల్యూరియను	నాచు, నీటిక్రిములు,
	2. డెవోనియను	సముద్రపుచేపలు (మత్స్యయుగము)
20 కోట్లు	మధ్యజీవ యుగము	మొదటినేల మొక్కలు కప్పలు, బల్లులు, తాబేళ్లు, (కూర్మయుగము)
	1 ఉభయ చరములు	(కర్బనకరములు)
8 కోట్లు	2 సరీసృపములు	తుప్పలు, తాళ్లు, పాములు, మొసళ్లు, దినోసార్లు గింజలచెట్లు
4 కోట్లు	నవజీవయుగము	మహాగిరులు,పక్షులు(వరాహయుగం) సస్తనులు, గడ్డి, అడవిచెట్లు.
	ఆధునికయుగము	1 నారసింహ యుగము
$2\frac{1}{2}$ లక్షలు	1-2 హిమయుగము	గచ్ఛన్నగవానరులు ఛింపాంజి గోరిల్లా హీడిల్బర్గు ఉదయనరుడు
1 లక్ష	ii 2-3 ,,	నియాండర్తలరు
50 వేలు	iii 3-4 ,,	గుహావాసులు, రోడీసియను
	నరయుగము	(క్రోమాగ్నను గ్రిమాల్డీలు వేట)
	పూర్వశిలాకాలం	వ్యవసాయాది, జాతరలు,
30 వేలు	నవశిలా ,,	చక్రనిపనిముట్లు, (గోధుమువర్ణులు)
15 వేలు	సూర్యశిలా ,,	సుమేరియను, నేటివరకు
10, 8 వేలు	చారిత్రక ,,	

'జగత్కథ'

జీవపరిణామము

ఈయంశములగూర్చి మనప్రాచీనుల భావముల గొంతగమనింపుదము. అవ్యక్తసత్పదార్థమునుండియే వ్యక్తులన్నియు అనుకూలతేజఃప్రసారకాలమున గలిగెనని*, ఆప్రాణులు జలమందే ఆరంభించెనని†, ఆ జీవకారణమగు మహాశక్తి అణువయ్యు విశ్వవ్యాపియై ప్రకాశించుచున్నదని యు‡, కాని దానియథార్థతత్వము మనకు దెలియదనియు§ మనపూర్వుల భావము.

ఇట్లు సృష్టిని నియమించు పరమాత్మశక్తి సర్వాంతర్యామి సర్వభూతసమము సర్వవ్యాపి విశ్వరూపాకారమునై యుండును¶ ఆయాయుగములందు లోకోద్ధరణార్థమై భగ

---

* అవ్యక్తాత్ వ్యక్తయస్సర్వాః ప్రభవంత్యహరాగమే (భ. గీ. 8-18)

† సఇమాల్లోకానసృజత అంభోమరీచీః...అధస్తాదాపః ......అప ఏవపురుషం సముద్ధృత్యామూర్ఛయత్. (ఐ. ఉ. 1-1-3)

అప ఏవససర్జాదౌ తాసు వీర్యమథాసృజత్ (మ. స్మృ. 1-8)

‡ అణోరణీయాన్మహతో మహీయానాత్మాఽస్యజంతోర్నిహితో గుహాయాం (క. ఉ. 1-2-20)

నిత్యోనిత్యానాం చేతనశ్చేతనానామేకో...(క. ఉ. 2-5-13)

§ యస్యామతం తస్యమతం, మతంయస్య నవేదసః

అవిజ్ఞాతం విజానతాం, విజ్ఞాతమవిజానతాం (కే. ఉ. 2-3)

¶ సఏవకాలో...ప్రాణాంశ్ఛినత్తి (శ్వే. ఉ. 3-15)

"ఐతదాత్మ్యమిదం సర్వం......" (ఛాం. ఉ. 6-8.)

దివిసూర్యసహస్రస్య భవేద్యుగపదుత్థితా, యదిభాస్సదృశీసా స్యాద్భాసస్తస్య మహాత్మనః (భ. గీ 11-12)

వంతుడవతారమెత్తెనని అందు దశావతారములు ముఖ్యములనియు మనపూర్వులభావము. వానిక్రమమును గమనించినచో, ప్రారంభదశయందు అనగా వైజ్ఞానికుల పురాణజీవయుగమున కేవలజలచరమగు మత్స్యముగను, తరువాత (మధ్యజీవయుగమున) ఉభయచరమగు కూర్మముగను, అంతట (నవజీవయుగమున) సస్తనము శిశుపోషకము పిండజము అగు వరాహముగను, పిమ్మట (ఆధునికయుగపు మొదటి రెండుహిమమధ్యయుగములందు) కొంతతిర్యగ్జంతుస్వభావము కొంతనరలక్షణములుగల నరసింహాకారముగను, ఈశ్వరాంశ మీజగత్తునం దవతరించెనని తేలును. తరువాతనే నరావతారములుగల్గెను; ఆవరుసలోను విశేషముకలదు: ఆదిమనరులు మూడుజాతులు (శ్వేతహారితజాతి, గోధుమవర్ణము, నీలవర్ణము) అగుటను, వారు ప్రాచ్యోత్తర దక్షిణ పశ్చిమదిశలను జగత్తు అంతటను వ్యాపించుటను, ఆదిమనరులు సంచారిజాతులుగ నుండుటను, వామనుని త్రివిక్రమత్వము త్రిలోకాక్రమణము సూచించును; (పూర్వశిలాకాలము). తరువాత పరశురాముడు కందమూలసంపాదకమగు లోహోపకరణ మొందుట, శ్రీరాముడు కోదండపాణియై వేటజీవనము కవసరమగు విల్లంబులతో నుండుట, ఆతరువాతవచ్చిన బలరాముడు వ్యవసాయచిహ్నమగు నాగలి ధరించి గోపాలపోష

రుడగుట (సనతిలాకాలము), ఆపిమ్మటనే జ్ఞానవికాసవిహ్వ ముగ బుద్ధుడవతరించుట, నరజాతియొక్క క్రమవికాసము ను సూచించును; మును మనజగత్తుకింకను గొప్పపరిణా మము కలుగనున్నదని భావికల్క్యవతారము సూచింప వచ్చును. ఇట్టిక్రమము వైజ్ఞానికసిద్ధాంతపు క్రమమునకు సుమారుగ సరిపోవుట కేవల కాకతాళీయ మనవీలులేదు.


ఇట్టీయుగయుగముల ద్వారా జరిగిన జీవవికాసము భూమిపై మనయందరిలోఁగూడ లీనమై ప్రత్యక్షమగు చున్నది. ప్రతిప్రాణియు గర్భస్థదశలోనో అండదశలోనో తనజాతికన్న నీచములు పూర్వయుగపువి అగు జీవుల ఆకారమును ముందుగా పొందుచు, తదనంతరక్రమముగా తనజాతి జంతువుగా పరిణమించును. ఇట్లు ప్రతిస్తనజంతువు ను పిండదశలో మత్స్యాకృతిని అంతట కూర్మసరీసృపాది రూపములను పొందియే తనజాతిదేహమును పొందునని వైజ్ఞానికులు గనిపెట్టిరి. ఇట్లేమానవప్రాణియు తల్లిగర్భమున పిండముగనున్న మొదటినెలలలో ఆరంభమున ద్రవరూపముగా సూక్ష్మజీవిగను, అంతట మత్స్యాకారముగను, ఏర్పడును; తరువాత అందు పరిణామము కలుగుచురాగా, చేపతిత్తులు మున్నగునవి పోయి చిన్న సస్తనాకృతినొంది, ఆపైన మేధాశక్తి యేర్పడి, అంతటఒకవిధమగు వానరాకారము ఏర్పడును; ఇట్లు కొన్నినెలలు పరిణామము కలిగినమీదట


నే, నరరూపము గల్గును.†నరశిశువుజనించినతరువాతగూడ మొదట పరుండియేఉండి, తరువాతకొద్దిగాను త్వరగాను కూర్మవరాహాదులవలె ప్రాకుచు అవ్యక్తధ్వనుల జేయుచు, ఆతరువాతనే మాటల నేర్చి, ముందుగా కోతులవలె కొంచెముగలేచి అడుగులు వేయనేర్చి, ఆపిమ్మట నరులవలె మాటాడుచు, నడుచుచుండును. మనభూభారమంతయు, (నరులు దేవతలు మోయక), మహావిష్ణువు ఆదిశేషుడు ఆదికూర్మము ఆదివరాహముదిగ్గజములునే మోయుచున్న వనుటలో గూడ యుగయుగములుగాను ప్రతినరవ్యక్తిలోను ఉండుజీవుల కాధారమట్లే యేర్పడెనని, ఆవరుసనె ప్రాణులు వృద్ధియయ్యెననిగూడ, సూచితము కావచ్చును.

ఆయాజాతులనరులు వివిధదేశములకు వ్యాపించి వేరువేరు దేశీయులైరి; వారిలో చాలమంది అసలు ఏకజాతీయులే ఏకప్రాంతీయులే అని, వారి శిరోనిర్మాణమువల్ల నేగాక, వారు మాట్లాడు భాషలసంబంధమువల్లను స్పష్టము. మన ఆర్యావర్తభాషలును యూరపులోని ఇంగ్లీషు ఫ్రెంచి జర్మను మున్నగునవియు సన్నిహితములు, అసలు ఒకేభాషనుండి వెలువడెను, అని భాషాశాస్త్రజ్ఞులు నిర్ణయించిరి. ఇట్లే ద్రావిడభాషలలోను పరస్పరసంబంధము కలదు. వాని పరస్పరసంబంధరీతి ఇందు చేర్చిన పట్టికచే తెలియును.


† ముందు ౩౩ వ పుట టిప్పణిజూడుడు.

ముఖ్యమగు ఆర్యభాషలు.





ముఖ్యద్రావిడభాషలు.



ముఖ్య సెమిటిక శాఖలు: హిబ్రూ, అరబ్బీ భాషలు.

ముఖ్య మంగోలు ,, తుర్కి చీనా జపాను.

(మూలార్యభాష మూలద్రావిడము పదిపంద్రెండు వేల యేండ్లపూర్వము వాడుకలో నుండియుండెను.) ఈ మూలార్యభాషకు, మూలద్రావిడముకు, హిటిటను మంగోలియను మూలభాషలకును, అంతకు పూర్వమున పరస్పర ముండెనో, లేదో, భాషాశాస్త్రజ్ఞు లింకను నిర్ణయింప లేకున్నారు.

మన ప్రాచీన భారతీయులును అప్పటి ద్రావిడులును గూడ చాల నాగరికులై యితరదేశములతో దూరవ్యాపారము చేయుచుండిన సూచనలు గలవు. పురాతనరాజులు ఋషులు త్రివిష్టపాదులకు వెళ్ళి మరల భారతదేశము చేరుచుండినట్లు పూర్వగ్రంథములందు చెప్పబడెను; క్రీ. పూ. 5,6,వ శతాబ్దులందే భారతీయవిద్వాంసులు శిల్పులు పారసీకరాజ్యమందుండినట్లును, అశోకవర్ధనుని కాలమున (క్రీ. పూ.3వ శతాబ్దిలో)అలెగ్జాండ్రియా సిరియా మున్నగుప్రాంతములందు శ్యామసింహళాది ప్రాచ్యదేశములందు గూడ బౌద్ధతత్త్వజ్ఞులు శిల్పులు బౌద్ధమతమును భారతీయశిల్పకళాదులను వ్యాపింపజేసినట్లును,స్పష్టనిదర్శనములు గలవు. (యూదదేశమున ఏసుక్రీస్తు బోధించిన క్రైస్తవమతమునకు కూడ కొంతవరకు హిందూబౌద్ధసిద్ధాంతము లాధారములై యుండునని కొందరు విమర్శకుల అభిప్రాయము.)

తరువాత కనిష్క-శాతకర్ణి గుప్తరాజాముల కాలమునను భారతీయులు తత్వశాస్త్రభౌతికవిజ్ఞానములందును శిల్ప, కళాపరిశ్రమలందును గూడ ప్రవీణులై వానిని ఇతరదేశములకును వ్యాపింపజేసినట్లు, ఆప్రాంతములందు స్పష్టనిదర్శనములు గలవు.* ఇట్లితరదేశీయులకన్న హెచ్చుగశక్తి, విజ్ఞానయుతులైనను, ప్రాచీనభారతీయులు, ఇప్పటి కొందరివలె స్వార్థపరులుగాక, తమవిజ్ఞానము నంతటను వెదజల్లి 'లోకాసమస్తా స్సుఖినోభవంతు' అను విశ్వజనీనభావమునే గలిగియుండిరి. అప్పుడు మనదేశము ప్రాచీనప్రపంచమునకు నాయకమణిగ నుండెను. †

---

*ముందు 176 245 334 పుటలు జూడుడు.

† అట్టిచో మనప్రాచీనగ్రంథములలో కొన్నిచోట్ల సముద్రయాననిషేధమేల చెప్పబడెనని సందేహము కలుగవచ్చును. అనిషేధము మొదటినుండి లేక మధ్యకాలమున (జపానీయులలోవలె) ఏర్పడెను. క్రి. త. 2,3 శతాబ్దుల ప్రాంతములయందు అన్యదేశములందు తీవ్రముగ ప్రబలియుండిన అంటుజాడ్యములు,సంచారిదళబాధ,అశాంతస్థితి, మనకు వ్యాపింపకుండుటకా నిర్ణయముచేయబడి యుండునేమో ! సముద్రమున తుపానుల ప్రమాదమునప్పు డధికమై యుండవచ్చును. ఎట్లైనను, అప్పటి మనఋషులు దేశకాలావసరములబట్టి చర్చించి తమయాచార వ్యవహారములను ధర్మశాస్త్రవిహితశాస్త్రములనుగూడ దేశహితకరముగునట్లు మార్చుకొనుచు వచ్చిరనుటకు నిదర్శనములు గలవు.

ప్రాచీనభారతీయులు స్వదేశ మందును అభిమానము వీడక, భారతదేశమంతటను ఏకమతము ఏకవిజ్ఞానము ఏక నాగరికత వ్యాపింపజేసిరి; వివిధప్రాంతములకు తీర్థయాత్రల ప్రోత్సహించియు గ్రంథాదుల మూలమునను దేశసంచార ము దేశపరిజ్ఞానమును పరస్పర సానుభూతిని వ్యాప్తిచేసిరి. యూరపు ఉత్తరఅమెరికాయున్నగు ప్రాంతములం దార్యులు వసించి నప్పుడాయా దేశముల ఆదిమజనుల నిర్మాత్యముగ నశింపజేసినట్లు చరిత్రలవలన విశదము. మన భారతీయా ర్యులట్లు చేయలేదు; ఆదిమ ద్రావిడ జనులు వారలనాగరి కతగూడ దేశమున వ్యాపించెను; ఈనాగరకతల మధ్య వీలైనంతవరకు సంబంధము సమీకరణము కలుగజేయ బడెను. ఇట్లు జాతీయతకును అంతర్జాతీయతకును సమన్వ యముజరిగెను.

"అస్వర్గ్యం లోకవిద్విష్టం ధర్మ్యమప్యాచరేన్నతు, సముద్రయాత్రాస్వీకారః కమండలు విధారణం.....ఇమాన్ ధర్మాన్ కలియుగే వర్జ్యానాహుర్మనీషిణః; (బృహన్నారదీయము) అ. 22-12-16.

దత్తౌరసేతరేషాంతు పుత్రత్వేనపరిగ్రహః, శూద్రేషుదాసగో పాల కులమిత్రార్ధసీరిణాం, భోజ్యాన్నతాగృహస్థస్య తీర్థసేవాతిదూర తః.........ఇమానిలోకగుప్త్యర్థం కలేరాదౌమహాత్మభిః, నివర్తితాని కర్మాణివ్యవస్థాపూర్వకం బుధైః, సమయశ్చాపిసాధూనాం ప్రమాణం వేదవద్భవేత్." (ఆదిత్యపురాణవచనం)

మనప్రాచీనవిద్వాంసులు విశాలజ్ఞానానుభవములు లేని సంకుచితభావులను 'కూపకూర్మములు' అనిరి;ఆనాను కరణము ఈనాడు వారి వంశీయులకే వర్తించునని కొందరు చెప్పు స్థితి కలిగినది. ఆయుదారభావము, జ్ఞానాకాంక్ష, స్వతంత్రవిమర్శ,పురోభివృద్ధి వాంఛ, మనపరాధీనదేశమున క్షీణించినవి; బాహ్యచిహ్నములే ముఖ్యములైనవి; సంకుచిత ప్రాంతీయభావములు, పరస్పర విభేదములు,ప్రబలినవి.

ఇట్టివి పోవుటకు ప్రపంచచరిత్రజ్ఞానము ఉపయోగకరమగును. జగదుత్పత్తి వికాసములను ఆయాజాతుల చరిత్రమును గ్రహించుటచే మనోభావములు హృదయము వికాసమునొందును;జాతీయభావము విశ్వజనీనతకలుగును. ప్రస్తుతమున్నవిభేదము లెట్లు కలిగినవో తెలిసి, ఆయాజాతులమధ్యయథార్థముగ విరోధభావమునకవసరము లేదని, ఈకనపడు విభేదములు బాహ్యములు తాత్కాలికములు అని, తెలియును. ప్రపంచచరిత్రాభ్యాసము ముఖ్యముగా మనభారతీయులకుచాలయవసరము. మనదేశము అన్నివిధములను ఒకసంగ్రహప్రపంచము. అందు అతిఫలవంతములగు నదీప్రాంతభూములు, విశేషవర్షప్రాంతములు, మరుభూములు, మహాటవులు, రాతినేలలు, శీతభూములు,

మహాపర్వతప్రాంతములు, అత్యుష్ణప్రాంతములు, శీతలదేశములు గలవు; అజానుబాహువులు, పొట్టిజాతులు, మహాశూరులు, భయస్వభావులు, కుశాగ్రబుద్ధులు, మందమతులు, వ్యాపారకుశలురు వేరువేరు జాతులవారును, కలరు; మహోన్నతమగు ఉపనిషన్మతమును, మూఢాచారములు క్షుద్రగ్రామదేవతలబలిపూజామతములుగూడ, ఒకదానిప్రక్కనొక్కటి వెలయుచున్నవి. ఆదిమ ద్రావిడ ఆర్యనాగరికత లేగాక, అన్యదేశనాగరికతలు గూడ గలవు. ప్రపంచపు ముఖ్యమతములన్నియు ఇచ్చటగలవు.

ఆగర్భశ్రీమంతులగు రాజకుటుంబములు, నిరుపేదలగు భిక్షువులు, కలరు. ఇట్లు విభిన్నమతసంఘస్థితులుగల చోట వాని ఉత్పత్తిక్రమము వానిసంబంధము తెలియుట పరస్పరానుకూల్యముండుటకు సహకారియగును. ముఖ్యమతము లన్నింటికి సంబంధము కలదని, వాని మూలసూత్రము లొక్కటియని, కొన్ని చారిత్రకకారణముల వలన ఆ యా పరిసరపరిస్థితుల కనుకూలమగునట్లు వేర్వేరు మతము లేర్పడి వానిలో క్రమముగా దేశకాలానుసారముగ పరిణామము కలుగుచు వచ్చెనని, జగత్కథ తెల్పును; నిజముగా వీని మధ్యవిరోధముండుట కవసరము లేదు. గడచిన నూరేండ్లలో ఆధునిక విజ్ఞానమువలన

ఇనుపదారులు, సముద్రనావలు, తంతివార్తలు, వాయు విమానములు, సినీమాలు, మున్నగు సౌఖ్యము లేర్పడి, దేశములమధ్య రాకపోకలకు ఇతరదేశముల జూచుటకు సదుపాయములు పరస్పరసమావేశము చాల హెచ్చినవి; తన్మూలమున ఆర్థికసాంఘిక రాజకీయవిషయములందు గూడ పరస్పరసంబంధము తప్పనిసరియైనది. ఏలఅమెరికాలోనో జరుగు పరివర్తనముచే గూడ మన ఆర్థికాదిపరిస్థితులు పూర్తిగా మారుచున్నవి. మానవుని కష్టసుఖము లొకేరీతివి. ఒకదేశము చిక్కులలో బడగనే ఆ బాధ ఇతర దేశములకును వ్యాపించుచున్నది. కనుక అన్నిజాతుల యొక్కయు ముఖ్యదేశము లన్నిటియొక్కయు ఇతిహాసపు ముఖ్యాంశములను మనమందరము గ్రహింప వలెను. చరిత్రాభ్యాసముచే వేరొక గొప్పనీతియు విశదమగును. ఆత్మవిశ్వాసము గలిగి తమతోటి జనుల సంఘాభివృద్ధికై నిరంతరకృషిచేయు సాహసిజాతులే క్రమముగా వృద్ధిలోకి వచ్చిరని ఇతిహాసము తెల్పును. జనులందరు నీశ్వరాధీనులే యైనను స్వయంకృషిలేని మందజాతులు క్షీణించుచున్నవి. ఇతిహాసమేగాక పూర్వయుగముల జీవకోటి చరిత్రయు-ఈసంగతిని దృఢపర్చును. దేశకాలానుకూలముగ తమ యభ్యాసాదుల మార్చుకొనని మందములు అలసము

లు అగు ప్రాణులు వృద్ధిజెందలేను; నిరంతరము శ్రమపడు జాతులే అవసరమగు అంగజ్ఞానవృద్ధి నొంది యభివృద్ధి గాంచి చిరస్థాయులుగ వ్యాపించును.

జీవపరిణామము తెల్పు ఈనీతిని మరువకూడదు. సర్వ జీవజాతులును సకలభూతాంతర్యామియగు మహాశక్తిచే చోదితములయ్యు స్వయంకృషిచేతనే వృద్ధినొందును. కాని కేవల భౌతికబలమునే వృద్ధిజేసుకొనుచు తమోగుణోపేత ములై క్రూరములై యుండు మహాజరములు దినోసార్లు మున్నగుపూర్వయుగముల క్రూరవికృత జంతువులు పూర్తిగ నశించి, వానిజాతులు నిశ్శేషములైనవి; పూర్వము కొన్ని మనలోకమంతటను ముఖ్యజీవములై ప్రబలిన సరీసృపము లిప్పుడు హీనస్థానమున నున్నవి. అట్లుగాక, మనోబలము ను అంతశ్శక్తిని సాంఘికసహృదయభావమును సంఘ క్షేమపరతను వృద్ధిచేసుకొనిన జంతువులే కాలక్రమమున ఆయా యుగాంతముల ప్రళయముల దాటగలిగి వృద్ధి యైనవి. అట్లు ఆత్మ మనశ్శక్తుల వృద్ధిజేసుకొనిన జీవుల నుండియే వానరములు ప్రస్తుతపు నరజాతులు కలిగెనని వైజ్ఞానికుల సిద్ధాంతము. మరియు జీవులు కొంతవరకు పరి సరములవల్లను తోటి ప్రాణులవల్లను మారును. అందు వలన మన పరిసరములను తోటిజీవులను బాగుచేయుట

మన ఆత్మాభివృద్ధికి అవసరము: అనగా సంఘక్షేమమునకై నిష్కామకర్మచేయుటవల్లనే నిశ్శ్రేయసము నందుదుము. అట్లుగాక నిష్క్రియులముగనో స్వార్థకార్యతత్పరులముగనో ఉండుటచే నిశ్శ్రేయసము నందలేము. అన్నిజీవులలోను వ్యాపించియున్న ఆత్మస్వభావ మొకటే; అందుచే సర్వభూతములందు సమబుద్ధియుండుట యవసరము.

జీవవికాసకథను మానవసంఘచరిత్రను సంగ్రహముగ దెల్పు గ్రంథమింతవరకు మన ఆంధ్రమున (నాకు తెలిసినంతవరకు తక్కిన మనదేశభాషలలోను) లేదు.

పరిణామసిద్ధాంతనిదర్శనముల గూర్చి శ్రీచింతా దీక్షితులుగారొక చిన్నపుస్తకము వ్రాసిరి. వెనుక శ్రీగాడిచర్ల హరిసర్వోత్తమరావుగారు ప్రపంచచరిత్రము నాయాదేశముల వరుసను విపులముగ వ్రాయదలచి గ్రీసుచరిత్రమును ప్రచురించిరి; అంతటితో విరమించిరి. మన భారతదేశమునుగూర్చియైన ఇంతవరకు సమగ్రేతిహాసము లేదు; విద్యార్థుల పుస్తకములు కొన్నికలవు. జపాను రష్యా అమెరికాసంయుక్తరాష్ట్రములు మున్నగు కొన్నిదేశముల గూర్చి విడివిడిగ చిన్నపుస్తకము లిటీవల వెలువడినవి. ఇట్టి ప్రత్యేకదేశచరిత్రలకును ఆయాసాంఘికశక్తుల పరిణామమును సామాన్యసమస్యలను దెలుపుచు పరస్పరసమన్వయమును సూచించు లోకేతిహాసమునకును భేదముకలదు

ఇందలిమూలము శ్రీవెల్సుగారి "షార్ట్ హిస్టరీ ఆఫ్ ది వరల్డ్" అను ఆంగ్లగ్రంథమున కనువాదము. హెర్బర్టుజార్జి వెల్సుగారు జగద్విఖ్యాతులు; ఆంగ్లసాహిత్యాభిజ్ఞులందరు ఈయన ప్రతిభను వినియే యున్నారు. ఈయన 1866 లో జనించి, ఆక్సుఫర్డులో జంతుశాస్త్రమున పట్టపరీక్ష నిచ్చి, ప్రకృతిశాస్త్రప్రవీణుడయ్యెను; కాని పత్రికాసంపాదన గ్రంథరచన వృత్తిగ జేసుకొనెను; అనేకాఖ్యాయికలను, ఇతరగ్రంథములను, రచించెను. ఆర్థికరాజకీయములం దీయన "రైట్‌వింగ్ సోషలిస్టు" (=సాంఘికవాదులలో మితవాది); ఆభావముల ప్రచారముకై 'న[illegible] వెల్త్ అం[illegible] [illegible] ([illegible] ఖము [illegible]) మున్నగు అనేకగ్రంథములు [illegible]సెను. తననవలలగూడ, జనులలో మాహాత్మ్యము [illegible] విజ్ఞానాభిరుచి కల్గించి, సాంఘికభావములను విజ్ఞానమును పెదజల్లుటకు నైతికపరిణామము గల్గించుటకునే వ్రాసెను. వైజ్ఞానికాగ్రణులసాయము నొంది "ది ఔట్‌లైన్ ఆఫ్ హిస్టరీ" అను విపులేతిహాసమునుగూడ రచించెను; కాని అది చాల వివరములుకలదై మామూలుచదువరులకు విసుగు కలిగించును. ఈ "షార్ట్ హిస్టరీ" [illegible] సామాన్యపాఠకుల ఔత్సుక్యమును తీర్చును. వెల్సుగారి

భావములవలె ఆయనశైలియు రమ్యమయ్యు అతిగుంభితము, నిగూఢము, అనువదింప నతికష్టము. ఇందు వినోదముకన్న విజ్ఞాన మెక్కువ ముఖ్యము. అందుచే తెనుగున వ్రాయుటలో శైలి ధారాళతకన్న మూలసంగతుల సరిగ తర్జుమా చేయుటకే ముఖ్యముగ యత్నించితి. ఇందు మామూలు రాజయుద్ధాదులకథయేగాక. సంఘపరిణామాదులును సంగ్రహింపబడినవి. ఈశైలిగ్రంథము ననువదించుటకన్న తెనుగున స్వతంత్రముగ వ్రాయుటయే సుకరముగ తోచినది. కాని వైజ్ఞానికేతిహాసగ్రంథమును అందు ప్రవీణుడనుగాని నేను స్వతంత్రముగ వ్రాసిన నది ప్రామాణికముకాదు. అందుచే వెల్సు ననువదించుటే ఉచితమని తోచినది.

ఇతిహాసము రెండువిధములు: ఆయారాజాదివ్యక్తుల యుద్ధాదివృత్తాంతములను వరుసగా కార్యకారణ సంబంధములతో తెలుపుట సాంప్రదాయికపద్ధతి. వానికి ప్రాధాన్య మీయక, ఆయాజనసంఘములందు కాలక్రమమున జరిగిన పరిణామముల దెలుపుచు, అందు కవసరమగునంతవరకే ఆయానాయకుల చర్యలగూర్చి తెల్పుట రెండవదగు వైజ్ఞానికపద్ధతి; ఇదియే యెక్కువ జ్ఞానదాయ

కము, ఉపయోగకరము. ఆంగ్లమునను ఈరీతి చరిత్రను మొదట వ్రాసినది వెల్సుగారే. †మానవుని సంగతి: ఈగ్రంథమున భూమి ఉత్పత్తిక్రమము, అనగా ఆయాయుగముల జీవవికాసము, క్రమముగా నరజాతి యావిర్భావము, అందు కలిగిన క్రమవికాసము, ఇప్పటి వైజ్ఞానికసిద్ధాంతముల ప్రకారము వర్ణింపబడి, అంతట మామూలు ప్రపంచజాతుల యితిహాసము వివరింపబడినది. అందుచే నీపుస్తకమున ఆయాస్థలములందు భూతత్వశాస్త్రము, జీవశాస్త్రము, ప్రాచీననరశాస్త్రము, జాతిశాస్త్రము, సాంఘికతత్వ మనశ్శాస్త్రములు. సాంఘికవాదము మొదలగువాని కొన్ని ముఖ్యాంశములు మాత్రములను సంక్షిప్తములుగను, సాదర్భోచితముగను మిళితములైయున్నవి. ఇందలి ఇతిహాసభాగమున ఆయాకాలములందు ఆయాజాతులస్థితి, వారిసమ్మేళనముచే నాగరికతలో కలిగిన మార్పులు, వివరింపబడినవి. ఇందు నరజాతి ఆర్థికసాంఘికధార్మికరాజకీయస్థితులన్నిటిలో కలిగిన క్రమపరిణామము వాటి పరస్పరసంబంధము సూచితము. ఇందు ప్రాచీనమిశ్ర (=ఈజిప్టు) దేశము సుమే

†ఇటీవలనే శ్రీ జవహరలాల్ నెహ్రూగారు “గ్లింప్సెస్ ఆఫ్ వరల్డ్ హిస్టరీ” అనుపేర నొక విపులగ్రంథము వ్రాసిరి. అందలి కొన్ని భాగములబట్టిచూడ అది కేవల లేతిహాసముకాక నరుల రాజకీయాదిభావములకేంద్రీకరించు వ్యాసపుంజముగ గన్పట్టును.

రియా అస్సీరియా మొదలగువాటిసందర్భమున చెప్పబ
డిన గ్రామదేవతలగుడులు మతాధికారులు జంతుబలులు
మొదలగుపరిస్థితులు మనదేశపు పూర్వపు ఆదిమద్రావిడ
జాతులలోగూడ నుండెను; అవి యిప్పటికిని అచ్చటచ్చట
ముఖ్యముగా మనదక్షిణభారతదేశమందును నిమ్నజాతు
లందు విశేషముగాను నిల్చియున్నవి; అవి మనదేశపు ఆర్య
నాగరికతనుగూడ మార్చినవి. అందుచేత నాసంగతులును,
వెల్సుగా రిందు సూచించిన 'దేవసమన్వయము'ను, కొంతవ
రకు మన మతాచారములకును వర్తించునని తోచును.
తక్కినచరిత్రలవలెగాక, ఇందు బుద్ధుడు క్రీస్తు మహమ్మదు,
మొదలగు మతప్రవక్తలగూర్చియు చెప్పబడినది. నిజమగు
మతాభిమానులు రాజకీయముగను స్వతంత్రభావులౌదు
రని సూచింపబడినది. మూలగ్రంథమున సహజముగ
క్రైస్తవసిద్ధాంతములకు ఆమతపరిణామమునకు ప్రాము
ఖ్యముకలదు. చరిత్రమున మతమునకును స్థానము గలదు.
ప్రపంచము భౌతికమేకాదు. పంచభూతతన్మాత్రలకు బుద్ధి
అహంకారము మూలమని, వీటికన్నిటికి ఆత్మమూలమని
సనాతనహిందూసిద్ధాంతము. భౌతికపరమాణువులు స్వ
తంత్రపదార్థములు కావనియు, అవియు అతిసూక్ష్మములు,
దుర్గ్రాహ్యములు, దుర్భేద్యములు అగు శక్తిపుంజములు

సముదాయరూపములే అనియు, ఈపరమాణువుల లాగ ములగు ఎలెక్ట్రనులు ప్రోటనులు మొదలగువాటి మూలాధారమగుశక్తి అవ్యక్తచిత్స్వరూపమే అనియు, అందుచే విశ్వమూలాధారము భౌతికముకాక మానసికము ఆధ్యాత్మికమునే అగునని ఇటీవల ఎడ్డింగ్టన్ సర్ జేమ్సు జీన్సు మొదలగు వైజ్ఞానికప్రముఖులు నిర్ణయించినారు. ఆధునా కాలముల సాంఘికాధ్యాత్మికపరిణామములచే రాజకీయ చరిత్రయు చాలవరకు మారుచుండును. మరియు వ్యక్తులందు శరీరమునకు మనస్సునకు హృదయమునకు పరస్పరసంబంధము చాల గలదు. ఇంతేగాక సృష్టిలో మొదట మహాభౌతికబలము కలవయ్యు తీవ్రనఖముల నిదానములేని క్రూరసరీసృపాదులనుండి నిదానము ఆలోచనగల పశుజంతుజాతులు అంతట సూక్ష్మబుద్ధులు దాక్షిణ్యవంతములు అగు వానరాదులు విశేషమానసికాత్మికశక్తులు గల నరజాతి ఏర్పడి ప్రబలుటబట్టియు, సృష్టిలో జ్ఞానమునకు ఆత్మశక్తి మునందింక నెక్కువప్రాధాన్యము కల్గునని తోచును. మరియు ఇస్లాము క్రైస్తవాదిమతములు భౌతికచరిత్రప్రవాహమును గూడ ప్రత్యక్షముగ మార్పుల గల్గించినవి. అందుచే జ్ఞానమతములకు చరిత్రమున దగుస్థానముండవలెను.

మూలమువలె నీపుస్తకమును ఒకచిన్న సంపుటముగనే వ్రాయబూనితిని. అనువాదమున మూలాంగ్లగ్రంథము

లోని సంగతుల నేమియు చూర్ప లేదు. ఆంగ్లపాఠకులకు ప్రసిద్ధములై మూలమున వివరము లీయని కొన్ని నదీనగ రాజ లెట్టివో [illegible] ప్రాంతపు లోని అట్టిసందర్భములు ఉన్నత విద్య లేనివారికి కూడ [illegible] మాత్ర మతిక్లిష్టముగ నుండ చేసితిని. నేటివరకు [illegible]ను కొంతవరకు పాశ్చాత్యదృక్పథముతో ఆం[illegible]ఠకులకై వ్రాసిరి.† కనుక ఆపాఠకులకవసరముని లో [illegible] ములు లకే ప్రాధాన్యమిచ్చిరి

లోకచరిత్రను ఒకేసంపుటములో [illegible]ముచున్నాను ఆయాప్రత్యేకదేశముల ముఖ్యచారిత్రవిషయములన్నిటిని తృప్తికరముగ వ్రాయవీలుండదు. ఈపుస్తకము [illegible] ప్రత్యేకదేశమును గూర్చియు పూర్తియైనచరిత్ర లేదు. ఐనను అంతర్జాతీయసమస్యలు గ్రహించుటకును ప్రపంచచరిత్ర సమన్వయము తెలుసుకొనుటకును అవసరమగు ఆయా పాశ్చాత్యదేశముల ముఖ్యసంగతులన్నియు వ్రాయబడినవి.

---

†ఇందు కొన్ని అధ్యాయముల జదువునపుడు పాఠకు లీసంగతిని జ్ఞప్తిలో నుంచవలెను. బైజంటైను (=కాంస్టాంటినోపిలుప్రాంతపు) సామ్రాజ్యము, యూదపారసీకాదిదేశములు తూర్పురాజ్యము లని తరచు సూచింపబడును. అవి మనదేశమునకు నిజముగ పడమరగానే యున్నను, రోమునకు ఇంగ్లండు మున్నగు పశ్చిమయూరపుప్రాంతములకు తూర్పుగ నుండుటచే నట్లు వ్రాయబడినది.

అట్టివే భారతదేశసంబంధులగు సంగతులుకొన్ని మూలాం
గ్లమునవిశదపరచబడినవి. అట్లు విశదించిన, పూర్వయుగములందు
మనప్రాంతపు భౌతికస్థితి, భారతదేశపు ప్రాచీననాగరికత,
ప్రపంచమున ఋగ్వేదప్రాముఖ్యము, సనాతన హిందూ
మతమునుండి బౌద్ధమతము కలిగినరీతి, ఈరెంటికిని యూద
క్రైస్తవమతసిద్ధాంతములతో గల సంబంధము, సనాతన
వైదిక ద్రావిడాది నాగరికతల మిశ్రణఫలితము, దేవసమ
న్వయము,హిందూ ముస్లిం మతాచారభేదము, మనదేశపు
ముఖ్యేతిహాసవిషయములు, ఆర్థికక్రాంతిఫలము ఇట్టివానిని
గూర్చి అవసరమైనచోట్ల సందర్భోచితముగ సంగ్రహముగ
నాకుతోచిన పాదటిప్పణులు చేర్చితిని. ఇది భారతదేశచరిత్ర
కాదు; కనుక ప్రపంచచరిత్రలో నుడువదగిన పరిణామకర
ముఖ్యాంశములనే అందు వ్రాసితిని. ఈటిప్పణులను మూ
లానువాదపు మధ్యనే చేర్చిన వీలుగానుండెడిది. కాని
వెల్సుగారిభావముల గ్రహించుటకు పఠనమధ్యమం దా
టంకము లేకుండుటకై పాదటిప్పణిపద్ధతినే అవలంబించి,
ముఖ్యమైనవాని నాయా అధ్యాయాంతములందు వ్రాసి
తిని. పాఠకులు వాని ఉచితసందర్భములందు సమన్వ
యము చేసుకొన ప్రార్థన. టిప్పణులలోని అంశములు
రాధాకృష్ణపండితులు, ఆచార్యప్రఫుల్లచంద్ర, రాధా

కుముదముఖర్జీ, బ్రజేంద్రనాథసీల్, మున్నగు సుప్రసిద్ధ శాస్త్రజ్ఞులు పండితులు వెల్లడించినవే. వీనినైనంతవరకు మాగ్డనల్‌గారి సంస్కృతవాఙ్మయచరిత్రము విన్సెంటు స్మిత్తుగారి "ఎర్లీ హిస్టరీ" 'ఆక్స్ఫర్డుహిస్టరీ' మున్నగుదేశ చరిత్రములు ప్రభుత్వప్రకటితమగు "ఇంపీరియల్ గజటీర్ ఆఫ్ ఇండియా" జనాభారిపోర్టు మొదలగు (ప్రాశ్చాత్యు లందరును ప్రమాణముగ నంగీకరించు) గ్రంథములందు దెల్పినవానినే వ్రాసితిని. కొన్ని సంగతులను ప్రభుత్వపురా తత్వవేత్తలు మొదలగువారి (పత్రికలలో ప్రకటింపబడిన) ఉపన్యాసములనుండియు గ్రహించితిని. (సందర్భముల సమన్వయముకై కొన్ని ఆంధ్రచారిత్రక విషయములగూడ జేర్చితిని). ఈటిప్పణులలోని ఏసంగతులును వెల్సుగారివి కానందున వానిబాధ్యత నాదేగాని వెల్సుగారి బాధ్యత యేమియు లేదు.

ఈగ్రంథపుసంగతులబట్టి ఇందు చాల పారిభాషిక పదముల వాడవలసివచ్చినది. ఆంధ్రమున తగు వైజ్ఞానిక నిఘంటువింతవరకు లేకయు ఆపదములకు వాడుకలో తగు

శ్రీదిగవల్లి వెంకటశివరావుగారిట్టి పుస్తకము నిటీవల ప్రచురిం చిరి. కాని అది నాకందునప్పటికి ఈపుస్తకపువ్రాత పూర్తియయినది. అందలి కొన్ని పదములకు ఇందులో వాడినవానికి కొంతభేదము తప్పి నదికాదు.

స్థైర్యమేర్పడకయు అట్టిభావముల దెల్పుటలో, లేఖకులకు, పాఠకులకును, కొంతచిక్కు కలుగుచున్నది; నేనైనంతవరకిదివరకు వాడుకలోనున్న పదములనే వాడితిని; కాని ఉచితమనితోచిన క్రొత్తపదములగూడ నుపయోగించితిని. కొన్ని వాడుకలోనున్న పదములు సందిగ్ధముగనున్నవి. ఒకే వైజ్ఞానిక భావమునకు రెండుపదములు వాడుటయుకలదు. ఉ॥ "జియాలజి" అనుటకు భూగర్భశాస్త్రమని ఆంధ్రమున ధారాళముగు వాడుకకలదు. కాని 'జియాలజీ'లో భూగర్భమునుగూర్చియేగాక భూమిపైనున్న శిలలు కొండలు మొదలగువానినిగూడ పరిశోధించుట భూతత్వము తెలుసుకొనుట ముఖ్యాంశము; (పైనున్న పటలము శోధించుటేగాని, వేలకొలది మైళ్లలోతుగల నిజమైన భూగర్భమును పరిశోధించుట ఇంకను సాధ్యముకాదు. అయోమయమగు భూగర్భగోళపు నిజస్థితినిగూర్చి ఇంకను ఏమియు తెలియదు); మరియు శబ్దార్థమును బట్టి ఖనిజశాస్త్రమును భూగర్భశాస్త్రమే; అందుచే భూగర్భపదముకవ్యాప్తి అతివ్యాప్తి రెండును కల్గును. కనుక 'జియాలజిస్టు'కు 'భూగర్భశాస్త్రజ్ఞుడు' కన్న 'భూతత్వజ్ఞుడు' అనుటే యుక్తముగాతోచినది. 'ఎస్ట్రానమీ' అనుటకు 'ఖగోళశాస్త్రము' అనుచున్నాము. ఆయర్థము

ననే 'జ్యోతిశ్శాస్త్రము' అనుపదమునుగూడ తెలుగులో కొందరు వాడుచున్నారు. జ్యోతిశ్శాస్త్రమనుట శబ్దార్థమునకు సరిగనుండుటయేగాక, ప్రాచీనసంస్కృతగ్రంథములందు ఇప్పటి హిందీ బెంగాలి మొదలగు ఆర్యభాషలందుగూడ వాడుకచే, 'జ్యోతిశ్శాస్త్ర' శబ్దము సమన్వయకరమగును. 'జామెట్రీ' అనగా 'క్షేత్రగణితము' అనుచున్నాము; 'జ్యామితి' అనునది యెక్కువ సవ్యమనితోచును. పాశ్చాత్యులభాషలన్నిటిలోవలె మనభాషలలోను ఒకేరీతి పారిభాషికపదములుండవలెను. కనుక ఇదివరలో భారాళముగ ప్రచారములోనున్న పదముల విడువకుండనే పై రెండవ రకపు సులభపదములగూడ అచ్చటచ్చట వాడితిని; ఈ పద్ధతినే చరిత్రకు ఇతిహాసమని, హిందుదేశముకు భారతదేశమని, ఇట్లే ఇతరవిషయములందును రెండువిధములగు పదములును ఇందు జేరినవి. మనదేశభాషలన్నిటిలోను పారిభాషికవిషయములకు సాధారణముగా సంస్కృతపదములనే వాడుచున్నారు. (ఉర్దులో మాత్రము ఇంగ్లీషు, అరబికు, పర్షియన్, పదముల నెక్కువగా వాడుచున్నారు.)

కాని సంస్కృతమున అనేకార్థములగు అట్టిపదములలో కొన్నిటిని బంగాళి హిందిమున్నగు ఆర్యావర్త

భాషలలో నొక అర్థమునను, తెలుగులో ఇంకొక అర్థమునను, వాడుచున్నారు. 'బాకీ' మున్నగు కొన్ని కేవల హిందూస్థానీ పదములును ఆయాభాషలలో వేర్వేరు అర్థములందు వాడబడుచున్నవి. ఈసమస్యను గూర్చి భాషాభిజ్ఞులు విద్యాసంస్థలును తగు శ్రద్ధవహించినట్లు తోచదు.* ఈ 25 సం॥లలో హిందీవ్యాప్తి హెచ్చినది. ఉభయభాషాభిజ్ఞులు కొందఱిటీవల కొన్ని పదముల రెండవ యర్థమందుగూడ ఆంధ్రమున వాడుచున్నారు. ఒకేపదమును ఆంధ్రమందును ఆర్యభాషలందును వాడుటలో అర్థవిభేదము సాధ్యమైనంతవరకు తొలగించుట ఉభయభాషలవృద్ధి సామరస్యములకు అవసరము. ఈ సమస్యను ఆయా భాషాసంస్థలు లేక పరిషత్తు ప్రభుత్వము

---

* ఈవిషయమును చర్చించుచు ఉద్యోగ, వ్యాఖ్యా, ఉపన్యాస, విశ్వాస, రాష్ట్రమున్నగు కొన్ని పదములపట్టికనిచ్చి, ఈవిభేద సమస్యను భాషాభిమానులు పరిష్కరింప వలెనని, 1921 లో వ్రాసియుంటిని. (జంషెడ్జీ టాటానుగూర్చిన 'టాటాజీవితము' భూమిక vi, vii వ పుటలు జూడుడు); ఇట్టివి మత, ధర్మ, ఇతిహాస, అభ్యాస, బాహ్య, సంసార, శిక్షా, ఇత్యాది పదములింకను చాలగలవు.

(దేశాదుల పేర్లలో గూడ ఇట్టిభేదములుగలవు. ఈజిప్టును హిందూస్థానీలో 'మిశ్ర' దేశమని పర్షియాను 'పారస్' అని అలెగ్జాండరును 'సికందర్' అని వాడుదురు.)

భారతీయ భాషాపరిషత్తుగా నేర్పడియో, లేక అంతర్విశ్వ విద్యాలయసమితి (ఇంటర్ యూనివర్సిటీస్ బోర్డు) వారో పరిష్కరింపదగును. అందుచే పరస్పరసమావేశముకు భాషాసామరస్యముకు గ్రంథముల తర్జుమాకు సౌకర్యము హెచ్చును.

నేడు ఆంధ్రమున శైలియు సమస్యమైనది. గ్రాంథిక వ్యావహారముల రెంటికిని ఆదరముకలదు. 'వ్యావహారిక' రచనలలో రుచిభేదమునుబట్టియు ప్రాంతభేదమునుబట్టియు ఇప్పటికే భేదములేర్పడుచున్నవి; మన నిజాం ఆంధ్రసోదరులు, బళ్లారిప్రాంతమువారు, గంజాంప్రాంతమువారు, తాముమాటాడురీతినే విశేషముగ గ్రంథముల వ్రాయుచో, ఈవిభేదములింకను హెచ్చి కొన్నిశతాబ్దములలో ఆంధ్రము వేర్వేరు భాషలవలె గన్పట్టవచ్చును. ఇంకా భాష సుబోధముగ నుండుటకే యత్నించితి. శకటరేఫార్ధానుస్వారాదులను గమనింపలేదు; విసంధుల స్వేచ్ఛతో వాడితిని; (కేవల వ్యవహారసిద్ధపదములుగూడ కొన్ని ఇందు చేరినవి) అన్యభాషాపదముల విసర్జింపలేను. (ద్రావిడ కుటుంబికమగు తెలుగుకు ఒకవిధముగ సంస్కృతపదములును అన్యభాషవే.) 'సాలు, మామూలు, తయారు, రోజు, ఖాళీ, అమలు, వగైరా, నకలు,' మున్నగు హిందూ

స్థానీపదము లింకువచ్చినవి. కొన్ని చారిత్రక కారణము లచే నట్టివి మనవాడుకలో దేశ్యసమములై నిల్చియున్నవి. (కొన్ని శతాబ్దములు మన పైనధికారులై యుండిన గోలకొండ నిజాం రాజ్యపు ప్రజలలో సుమారు సగముమంది యగు అనగా 70 లక్షుల ఆంధ్రులు; నాగరికము తెలుగులో నూటికి 70 వరకు వీనినే వాడుచున్నారు.) ఈ పదములు హిందీ బంగాళీయున్నగు ఆర్యభాషల వాఙ్మయములందును దేశ్యములవలె వాడుకలోనున్నవి. ఆంధ్రవాఙ్మయమందును అట్టివానికి నిషేధము తొలగించుట యవసరమనితోచును. సౌకర్యమునుబట్టి బ్యాంకు, స్కూలు, నోటీసు, స్టీమరు మున్నగు వాడుకలోఉన్న ఆంగ్లపదములును ఆంధ్రపారిభాషికముల తోబాటు (పాఠకులకు తెలియుటకై) ఆంగ్ల పర్యాయము లును గూడ చేర్చబడినవి. (ఉ. మేనువలు, ఫాసిలు, పబ్లికు) యూరపులోని నరదేశనగరాదివ్యక్తినామము లిందు వందలకొలదిగలవు; వానిని ఆంధ్రలిపిలోనే వ్రాసితిని. ఆంగ్లమందును వీని యుచ్చారణలో చాల అభిప్రాయ భేదములుగలవు. (ఉ॥ సిరాక్యూసు, సైరాక్యూసు). మరియు 'తాటాకు'లో మధ్య అచ్చువలె 'ఆ'కు 'ఏ'కు మధ్య రీతి ఉచ్చారణగలపదము లిందుచాలగలవు; వానికికొంత వరకు క్రింద '_' అను గుర్తునుంచితిని (ఉ॥ ఆక్షాను,

బ్రాబరు, ప్రారిసు.) ఇంగ్లీషు 'ఎఫ్' 'జ్.డ్' ఉచ్చారణగల కొన్నిపదములధ్వనికై కొన్నిటికి క్రిందచుక్కను ఉంచితిని, (ఉ॥ ఫ్రాన్సు, ఆఫ్రి.కా, ఫ్.సీమను, జ్ండవస్త్రా, నెబూకెడ్ నజ్జార్). మూలపుస్తకపుచివరనున్న ముఖ్యవృత్తాంత కాలక్రమ సూచితోబాటు అదనముగ మరికొన్ని ముఖ్యాంశములుగూడ ఇందు చేర్చబడినవి. మూలముకును టిప్పణికిని భేదము తెలియుటకై టిప్పణుల ముందు '† *' వంటిగుర్తు ఉంచబడి, టిప్పణి సంగతులు మూలముకన్న చిన్న అచ్చులో చేర్పబడినవి. ఆయాకాలపు భూపరిస్థితులను జాతులవ్యాప్తిని చరిత్రాంశములను తెలుపు మూలములోని పటములిందు తెలుగుపేర్లతో వ్రాసి చేర్చబడి, ప్రాచీనభారతదేశపటమును జీవుల క్రమవికాసమును ఆయాయుగములందు కలిగిన పరిణామముల దెల్పువృక్షమును పట్టికయు మన ముఖ్యభాషాకుటుంబముల పట్టికయు అదనముగ నీయబడినవి. ఇందలి పటము లన్నిటికి శ్రీదేశోద్ధారక విశ్వదాత నాగేశ్వరరావుపంతులుగారు సహజౌదార్యముతో బ్లాకులను తమ ఆంధ్రపత్రికాలయమున చక్కగ తయారుచేయించి నాకుచితముగ నిప్పించి సహాయముచేసిరి; వారికెంతయు కృతజ్ఞుడను. ప్రపంచపు ఆయాదేశముల తారతమ్యస్థితి సులభముగ

పాఠకులకు గోచరించుటకై ముఖ్యదేశముల పరిమితి, జనసంఖ్య, ఆర్థికారోగ్య విద్యాదుల స్థితి, సెల్పుపట్టికలు గూడ జాతార్ అండ్ బెరి మున్నగువారి ఆర్థిక గ్రంథములనుండియు ప్రభుత్వ ప్రచురితపుస్తకాదులనుండియు ప్రసిద్ధ వార్షికప్రచురములనుండియు శ్రీ డి. వెం. శివరావుగారి "భారతదేశ స్థితిగతులు" సాయముతోను నాకు దొరకినంతవరకు తయారుచేసి గ్రంథాంతమున చేర్చబడినవి. ఆయంకెలపోల్చుటచే ఆయా విషయములందు మనదేశపు ప్రస్తుతస్థితి, పురోఽభివృద్ధికవకాశము, గోచరించును. టిప్పణిలోని ముఖ్యసంగతులు అనేక గ్రంథములనుండి గ్రహించుటచే ప్రత్యేకముగ ప్రమాణములు నుదహరింపలేదు.

మూలమును తర్జుమా చేయుటలోను ఈపుస్తకపు శైలిలోను అనేకలోపము లుండుటయేగాక, టిప్పణులలోని కొన్నిసంగతులు వివాదాస్పదములగుటచే, వానిని గూర్చి చాలమంది కభిప్రాయభేదము లుండవచ్చును. అట్టిలోపములను సహృదయులు చూపినచో, వారికి కృతజ్ఞుడను. పారిభాషికపదములతోను వ్యక్తులపేర్లతోను నిండిన ఈపుస్తకమును శ్రీ కాకినాడ ముద్రాక్షరశాలవారు జాగ్రత్తతో ముద్రించిరి; ప్రమాదవశమున ఇంకను దూరిన

కొన్నితప్పులను పుస్తకముచివర సవరణపట్టికలో కనుపర్చి, దిద్దితిని. ఆప్రకారము, ముఖ్యముగ అంకెల దిద్దుబాటును, పుస్తకములో పాఠకులు ముందుగా చేర్చుకొనప్రార్థన. కామాలు మున్నగు చిన్నతప్పులు కొన్ని యున్నవి. వాని నాపట్టికలో చేర్పలేదు. ఈపుస్తకమును వ్రాయనారంభించి నది మొదలు అనువాదము, అంశముల సేకరించుట, సాఫు వ్రాయుట, పటములు గీయుట, ప్రూఫులు దిద్దుట మున్నగు అన్నిపనులలోను చి॥ ప్రతివాదిభయంకరపార్థసారథి బి. ఎ; బి. కామ్; ఎల్. ఎల్. బి. పూర్తిగ సహాయముచేసెను. ఈ యనువాదముచేసి ప్రచురించుట కనుమతినొసగిన వెల్సుగారికిని అందుకొఁడంబడికను తెప్పించి నన్ను ప్రోత్స హించిన శ్రీ ఎం. వి.వి. కె. రంగాచార్యులు బి. ఏ. గారికిని కృతజ్ఞుడను.

కాకినాడ,
1—7—1935.

కొ. శ.

మూలకర్తపీఠిక.

ఈ చిన్న ప్రపంచచరిత్రము నవలను చదువురీతిని సరాసరిగా చదువుట కుద్దేశింపబడినది. వివరములు క్లిష్ట విషయములు లేకుండ, ఇప్పటికి తెలిసియున్న చారిత్రకవిషయముల సామాన్యసంగతు లిందుండును. ఒక ప్రత్యేక యుగము, ఒక ప్రత్యేక దేశచరిత్రమైన, అభ్యసింపదలచు వారి కవసరమగు సామాన్యచరిత్రకజ్ఞానము ఇందు లభించును. ఈగ్రంథకర్తవ్రాసిన "ఔట్‌లైన్ ఆఫ్ హిస్టరీ" అను వివరములుగల విపులగ్రంథమును అభ్యసించుటకు ముందు పూర్వప్రయత్నముగ గూడ దీనినుపయోగింపవచ్చును. అయితే, "ఔట్‌లైను"లో వివరముగానున్న చిత్రపటములను కాలవివరములను నేర్చుకొనుటకు తీరుబాటులేక కార్యమగ్నులగువారు మానవజాతి మహాప్రవృత్తినిగూర్చిన మనోభావముల మరల జ్ఞప్తికి దెచ్చుకొనుటకును ఈగ్రంథము ముఖ్యముగ నుద్దేశింపబడినది. ఇది పైగ్రంథపుసంగ్రహముకాదు. "ఔట్‌లైన్" గ్రంథమును దానిపద్ధతినిబట్టి ఇంక సంగ్రహముచేయుటకు వీలే లేదు. ఇది వేరుగా నిర్ణయించివ్రాసిన సామాన్యచరిత్ర.

హెచ్. జి. వెల్స్.

జగత్పథ

విశ్వమున భూలోకప్రస్థానము.

మన జగత్తు పూర్వప్రస్థితి ఇంకను స్పష్టముగ తెలియదు. రెండుశతాబ్దముల క్రిందటివారికి గడచిన సుమారు వేలయేండ్ల చరిత్రమాత్రమే తెలిసెను. అంతకుపూర్వపు సంగతులకు, గాథలు ఊహలునే ఆధారమయ్యెను. చాల వరకు నాగరికులు ప్రపంచము క్రీ. పూ. 4004 వయేట హఠాత్తుగా సృజింపబడెనని నమ్మిరి; అది ఆసాలు వేసవినా, లేక శరదృతువునా, అని మాత్రము విద్వాంసులు తర్కించుచుండిరి. వారు † హీబ్రూ బైబిలులోని కొన్నిమాటలకు కేవలశబ్దార్థమునే గ్రహించి, అందుపై విచక్షణలేని మత నిర్ణయముల జేసిరి; అందుచే, ఇట్టిఅసంబద్ధపు అపోహలు కలిగెను. మతబోధకులు నిష్టభావముల వదలి చాలకాల

---

† 'హీబ్రూ' యూదదేశపు ప్రాచీనభాష. ఏసుక్రీస్తు యూద వంశజుడు, యూదదేశమందే తన నూతనమతము స్థాపించెను. అందుచే బైబిలంతయు మొదట హీబ్రూలోనే రచింపబడెను. ప్రపంచ మిట్లు హఠాత్తుగా ఇటీవలనే సృజింపబడెనను భావము యూద క్రైస్తవ మహమ్మదీయులలోనే పూర్వముండెను. అనేక యుగములనుండి కల్పములనుండి కూడ ప్రపంచము కలదనియే ప్రాచీనహిందువులు బాగుగ నమ్మిరి. హిందువులు వైదికకార్యములందు చేయు సంకల్పమంత్రములో గూడ ఈసనాతనత్వము అనుదినము జ్ఞప్తికి తేబడుచుండును.

మైనది. మనమున్న యీవిశ్వ మతిదీర్ఘకాలమునుండి ఉన్న దనుట సర్వసమ్మతము. (అది అనాదికావచ్చును) ఒకగదిలో ఎదురెదురుగ నద్దముల బెట్టుచో, ప్రతిబింబములచే నాగది యనంతమని భ్రమకలుగును; అట్లే, ప్రపంచపు బాహ్యదృశ్యము కొంత మాయగా గన్పడును. మనజగ మారేడువేలయేండ్లనుండి మాత్రమున్నదనుట కేవలము నిరాధారము.

మనభూమి గోళప్రాయమ్మై నారింజపండువలె కొంచె మదిమినట్లుండును. దానివ్యాసము రమారమి 8000 మైళ్లు. అది గోళరూపమని కొద్దిమంది ధీమంతులకుమాత్రము రమారమి 2500 యేండ్లనుండియు తెలియును. కాని అంతకుపూర్వికులు అది బల్లపరుపని తలచిరి. భూమికి గ్రహ నక్షత్రములతో నుండు సంబంధమునుగూర్చి అనేకవిచిత్రభావము లుండెను. భూమివ్యాసము, భూమధ్యరేఖకన్న ధ్రువములయొద్ద 24 మైళ్లుతక్కువ. భూమి తన అక్షముపై 24 గంటల కొకసారి తనచుట్టుతిరుగును; అందుచే క్రమముగా రాత్రి బవలు కలుగుచుండును. కొంచెము కోలయగుకక్షలో భూమి సాలుకొకసారి సూర్యునిచుట్టి వచ్చును; (ఈమార్గమే దానిక్రాంతివృత్తము.) దానికి సూర్యు డతిసమీపమైనపుడు 915 లక్షలమైళ్లు, అతిదూరమైనప్పుడు 945 లక్షలమైళ్లు దూరముండును.

చంద్రుడు భూమికన్న చాలచిన్నదై, సుమారు 2,39,000 మైళ్లదూరమున భూమిని చుట్టివచ్చుచుండును. భూచంద్రులేకాక, బుధుడు 360 లక్షల మైళ్లదూరమున, శుక్రుడు 670 లక్షల మైళ్లదూరమున, మఱియు భూవృత్తమున కావలనున్న అంగారక, బృహస్పతి, శని, అరుణ, వరుణులు వరుసగా సుమారు 1410 లక్షలు, 4830 లక్షలు, 8860 లక్షలు, 17,820 లక్షలు, 27,930 లక్షలు మైళ్ల దూరమున సూర్యునిచుట్టు దిరుగుచుండును. ఇట్లే ఇంకను చాల అల్పగ్రహములును తిరుగుచున్నవి. ఈకోట్లకొలది మైళ్లదూరము మనకు దురవగాహము. అందుచే గ్రహగోళములన్నిటిని చిన్నస్కేలు (పరిమాణము)లో భావించిన, ఆదూరము బోధపడును.

భూమి నొక అంగుళపువ్యాసముగల చిన్నబంతిగా నెంచుము. అప్పుడు సూర్యుడు 9 అంగుళలవ్యాసము గలిగి, 323 గజముల (అనగా నాలైదు నిముసముల నడకపట్టు 1/5 మైలు)దూరమున నున్నట్లగును. అప్పుడు చంద్రుడు, మనభూమికి 2½ అంగుళలదూరమున, ఒక చిన్న బఠాని గింజంత యుండును. సూర్యునికి వరుసగా 125,250 గజముల దూరమున, (భూసూర్యులమధ్య) బుధుడు, శుక్రుడు నుండును. ఇక వీటివెలుపల చుట్టును ఖాళీగానుండును; భూమికి

ఆవల 175 అడుగులదూరమున అంగారకుడు, రమారమి మైలుదూరమున ఒకఅడుగు వ్యాసముతో బృహస్పతి, ఇంకగొంచెము చిన్నదై రెండుమైళ్లదూరమున శని, నాలుగు మైళ్లదూరమున యురేనసు (అరుణుడు) ఆరుమైళ్ల దూరమున నెప్ట్యూను (వరుణుడు) నుందురు. వీటికావల (ఈస్టైలుప్రకారమును) వేలకొలది మైళ్లవరకు చిన్న నలుసులు, ఎగయు ఆవిరి పొగయు దప్ప, అంతయు శూన్యముగ నుండును. అతిసమీపమగు నక్షత్రము ఈపరిమాణమున భూమికి నలుబదివేలమైళ్ల దూరమందుండును. జీవనాటకరంగస్థల మెంతవిశాలమో ఈపై అంకెలచే గొంత వరకు తెలియును. మహావిశ్వమంతటిలోను, నిశ్చయముగా ప్రాణులుండుట మనభూతలమునమాత్రమే. భూతలముకు భూగర్భమధ్యముకు ఉన్న 4000 మైళ్లదూరములో పైనుండి మూడుమైళ్లలోతువరకు, వాయుమండలములో అయిదుమైళ్లయెత్తుకును మాత్రమే, ప్రాణులుండును; మిగిలిన అనంతవిశ్వమును నిర్జీవమై, శుద్ధశూన్యముగ గన్పట్టును. మహాసముద్రమున 5మైళ్లలోతుమాత్రము గమనింపగలము. ఇప్పుడు గాలిమోడలపై ఆకాశమున సుమారు 4 మైళ్లయెత్తుకు మాత్ర మెగురగలము. బెలూనులో 7 మైళ్లయెత్తుకు నరు లతిశ్రమపై వెళ్లగలరు;

5 మైళ్ళయెత్తున కేటిపక్షియు వెళ్ళలేదు; గాలిమోసుకొనిపోవు చిన్న పక్షులు, పురుగులు పోవుచో, ఆయెత్తులోపుగనే స్పృహతప్పి క్రిందబడును. †

---

† విమానములపై సుమారు పది, పదునైదు మైళ్ళ యెత్తునకు గూడ నిటీవల కొందరు (ముఖ్యముగా రష్యనులు అమెరికనులు) క్షేమముగ వెళ్ళగలుగుచున్నారు. కాని అంతకన్న యెత్తునకు వెళ్లుటకును, ఇతరగోళములతో మరియేరీతిగాను వార్తలను సంజ్ఞలను బంపుటకును గ్రహించుటకునుగూడ ఎవరికిని ఇంకను సాధ్యపడుటలేదు. మిగిలిన విశ్వము నిర్జీవముగ గన్పడుననుటలో ఇంకెక్కడను ప్రాణులుండవని శ్రీ వెల్సుగారి అభిప్రాయముకాదు. భూమి కావల అనంతమహావిశ్వమందు ప్రాణిచిహ్నములు మనకు గన్పడకపోవుట, మన యల్పజ్ఞతను మాత్రమే సూచించును. మన కతిసమీపగ్రహమగు అంగారకునందు జనులున్నారని, లేరని, జరుగు చర్చ యింకను సరిగా తేలలేదు; పైన చెప్పినవి కాక, ఖగోళములో సుమారు 2400 అల్పగ్రహములు, నెప్ట్యూను కావల 'ప్లూటో' అను ఇంకొకగ్రహమునుగూడ, సౌరకుటుంబములోనే కలవు; ఈ యుపగ్రహముల స్థితినిగూర్చియు, మనకు స్పష్టముగా తెలియదు. ఆకాశమున గనబడు నక్షత్రములలో అనేకములు మన సూర్యగోళముకన్నను చాల పెద్దవి. సూర్యునివంటివి ఇంకను పెద్దవి సుమారు మూడువేలకోట్ల మహాగోళములు కలవని బలీయమగు దూరదర్శినులద్వారా లెక్కింపబడినది. అవి అసంభావ్యదూరమున నుండుటచే, మనకు మిక్కిలి చిన్నవిగా గన్పడును. మన బుధశుక్రభూమ్యాదుల వలె చుట్టుతిరుగు గ్రహములు (వానికి మన చంద్రునిబోలు ఉపగ్రహములు) వీటికిని యుండును. మనకతిదూరమగు ఖగోళకాంతి మన భూమిని చేరుటకు 14 కోట్ల యేండ్లుపట్టునట. (కాంతి సెకండుకు అనగా క్షణముకు 1,86,000 మైళ్ళచొప్పున

విద్యుద్వేగమున బోవుచుండును.) మన కతిసమీపములోని తోచునక్షత్రములుకూడ అర్బుదములకొలది మైళ్లదూరమున నుండును; ఇందుచే మనకు గోచరించుమహావిశ్వ మెంత విస్తీర్ణమైనదో యూహింపవలెను. ఇదంతయు బలీయమగు దూరదర్శనికి దృశ్యమగునది; దానికిని అందనిది ఇంకను మూడురెట్లు మహావిశ్వముండునని జ్యోతిశ్శాస్త్రజ్ఞులలో అగ్రేసరుడగు ఈన్‌స్టీనుమహోదయుడు తెలిపెను. ఈ నిర్వచనము "పాదోఽస్యవిశ్వాభూతాని...త్రిపాదూర్ధ్వ ఉదైత్ పురుషః" (ఋ. సం. 10 వ మండలం) అను పురుషసూక్తవచనమును జ్ఞప్తికి దెచ్చును. ఇట్లే పదార్థముల సూక్ష్మతయు దుర్గ్రాహ్యము. అభేద్యమని తలపబడిన పరమాణువుకూడ, ఒక గ్రహకుటుంబమువలె, అనేకసూక్ష్మతమపదార్థముల పుంజమని, ఇటీవల దెలియవచ్చినది. ఒక్కొక్క పరమాణువులోని సూక్ష్మతమపదార్థములలోను, అర్బుదములకొలది మైళ్లదూరమున మహావిశ్వమున ఆవరించిన మహాలోకములచుట్టును గూడ, ఏదో అప్రమేయమగుమహాశక్తి వ్యాపించి, వాని స్థానములందుండనట్లాకర్షించి నియమించి యుంచుచున్నది. "తమేవభాంత మనుభాతి సర్వం, తస్య భాసా విశ్వ మిదం విభాతి" (శ్వే. ఉ. 6-14) ఆశక్తిస్వభావమెట్టిదో, ఎట్లు కలుగునో, ఎందుండివచ్చుచున్నదో, వైజ్ఞానికులకింకను తెలియలేదు. ఈశక్తి "అణో రణీయాన్, మహతోమహీయాన్" (క. ఉ.2-20) అనియు "యస్మాత్పరం నాపరమస్తికించిత్; యస్మాన్నాణీయో నజ్యాయోఽస్తికశ్చిత్" (శ్వే. ఉ. 3-9) అనియు ఉపనిషత్తులలో వర్ణించిన సర్వాంతర్యామియగు పరమాత్మకు సంబంధించినదేమో! ఇట్లు విశ్వమంతటను చిద్రూపశక్తి లీనమై వ్యాపించియున్నదని ఊహింపవచ్చును. (కొన్నిచోట్ల కొన్నిలోకములు క్షీణించుచుండ మరికొన్ని క్రొత్తలోకము లేర్పడుచున్నవి. ఇట్లు సృష్టిస్థితిలయములు నిరంతరము కలుగుచున్నవి.) అట్టిచో భిన్నభిన్నపరిస్థితులుగల అసంఖ్యాకములగు గోళములు అర్బు

దములకొలది మైళ్ళదూరమునందు, దిక్కు లమితి లేని యీ మహావిశ్వ సంతటిలోను, మనభూమి తప్ప ఇంకెక్కడను జీవములు లేవనుటకు వీలులేదు. మనగోళపుపరిస్థితులున్నచో ప్రాణులుండవనుటకును వీలు లేదు. మనభూలోకమందే, అతిశీతలస్థలములందు, అత్యుష్ణప్రదేశము లందు, వాయుమధ్యమునందు, సముద్రములో మైళ్ళకొలదిలోతున, ఆ దేశకాలపరిస్థితులకు వీలగు దేహములుగల చిత్రవిచిత్రములగు వివిధప్రాణులు కలవు. ఇప్పుడు భూమిపైలేని రకముల అద్భుతప్రాణులు పూర్వయుగము లందు మన భూమిపై నుండినట్లు స్పష్టనిదర్శనములు కలవు. ఇట్లే గోళాంతరములందును ఉండవచ్చును. సృష్టివైచిత్ర్య మత్యద్భుతము.

2

జగత్కాలము.

మనభూమి ఎప్పు డేరీతి జనించినదో, వైజ్ఞానికులు చక్కగ విమర్శించినారు. ఈక్లిష్టగణితపరిశోధనల నిందు వివరింపవీలు లేదు. భౌతికజ్యోతిశ్శాస్త్రములింకను కొమారావస్థలోనేయున్నవి. మన మింకను సూచనలతోనే తృప్తి పొందవలెను. మనభూమి వయఃకాలపు అంచనా క్రమముగా హెచ్చుగుచున్నది. అదిసూర్యునిచుట్టు తిరుగు ప్రత్యేక గ్రహముగా ఏర్పడి, సుమారు 200 కోట్ల యేండ్లైయుండును; ఇంకను హెచ్చుకావచ్చును. ఈకాలపరిమితి మనకగ్రాహ్యము. ఈకల్పమున కింకను పూర్వమున మనభూమి, సూర్యుడు, సౌరకుటుంబము అంతయు కలసి అంతరాళమున మిశ్రితమై పల్చని మహాపదార్థముగా వ్యాపించి యుండును. మహాకాశమం దక్కడక్కడ ఇప్పటికిని అట్టికాంతిమంతమగు పదార్థసంఘాతము ఏదో కేంద్రముచుట్టు తిరుగుచు మబ్బువలె నుండుట దూరదర్శనియంత్రముచే కనబడును. దానినే 'నెబ్యులా' అనగా తేజోమేఘము అందురు. మన సూర్యుడు గ్రహములుగూడ పూర్వ మొకప్పు డీరీతినే లఘుద్రవ్యపుంజముగనుండ, క్రమముగా అందుకొన్ని భాగములు అసలుకేంద్రమునుండి తీగతీగలుగా ఊడి, విడి

పోయి దూరమై, దేనికది వేగుగా ఘనీభవించి, క్రమముగా ఇప్పటిరూపుల నొందియుండుననీ, చాలమంది శాస్త్రజ్ఞుల భావన. ఇట్లనేకకల్పములుగా ఘనీభావము జరిగిన మీదట, చివరకు మనము పైనచెప్పియున్న ఈకాలమునకు మన భూమి, చంద్రుడు, తమతమ వ్యక్తిత్వమును గాంచియుండును. అప్పటిగ్రహము లిప్పటికంటె సూర్యునికింకను దగ్గరవై, ఇంతకన్న అతివేగముగ సూర్యుని చుట్టివచ్చుచుండెను. వాటి పైభాగము లుజ్జ్వలమైయుండెను; అంతరిక్షమంతయు సూర్యతేజ మత్యుగ్రముగనుండెను. ఆయాదికాలపుభూమి యత్యుష్ణమై ఉక్కుగరగించు కొలిమినో, అగ్నిపర్వతగర్భమునో పోలియుండెను. అందలి లోహగంధకాదులు గూడ ఆవిరిగనుండెను. అప్పటికి జల మగుపడదు. ఇక భూగర్భపు శిలావస్తువులన్నియు మహాద్రవముగ ఉడుకుచుండెను. అంతరిక్షమున ఆగ్నేయాస్త్రములవోలె మేఘములు ఆవరించెను. మనోవేగమున బరువెత్తు అప్పటి సూర్యచంద్రుల మహాతేజమతిశీఘ్రముగా అన్నిదిశలను వ్యాపించియుండును. ఇట్లొక్కొకయుగము గడచినకొలది ఆయాగ్నేయలోకపుతీవ్ర తేజము తగ్గుచుండ, ఆవిరి వస్తువులు చల్లబడి వర్షింప, వాతావరణము కొంత తేలికయయ్యెను. భూతలమును క్రమముగా ద్రవస్థితివీడి ఘనీభవించెను. అందుచే నేర్పడు

శిలలు † వెంటనే మహాద్రవసముద్రమునమునిగి, భూగర్భగతము లగును. అప్పటికి సూర్యచంద్రులు వెనుకటికన్న భూమికి దూరమై చిన్నవగుచుండెను; అంతరిక్షమున వాని గమనవేగమును తగ్గియుండును. చంద్రబింబ మితరగ్రహములకన్న చాలచిన్నది, అందుచే చంద్రకాంతి తీవ్రత బొత్తిగా తగ్గెను. గ్రహణకాలములందు చంద్రుడు సూర్యకాంతిని భూమిపై ప్రసరింపజేయుచుండెను. ఇట్లనేక యుగములు గడచినమీదట, పృథివి క్రమముగా మన ప్రస్తుతభువిగా ఏర్పడినది. ఆవిరి చల్లగాలికి మేఘాకృతినొందెను; భూమిపై నీటివర్షము పడనారంభించెను. ఇంకను వేలకొలది యేండ్లవరకు నీరు చాలవరకావిరిగ నేయుండెను; కాని అక్కడక్కడ శిలలపై వెన్నీటిసెలయేళ్ళు ప్రవహించుచుండెను; ఈనీరును వాటితోవచ్చు ఎండ్రును పల్లపుభాగములలో జేర, గుంటలు సరస్సులు ఏర్పడియుండును.

ఇట్లైన భూమిపై తుదకు నరుడు నిల్చి చరింపగల్గెను. మన మాకాలమునకు భూమికి విచ్చేసినచో, అప్పుడు ఇంకను మట్టినేల వృక్షజాతి లేక, కేవల మాగ్నేయ శిలలపై నిల్చియుందుము. అంతరిక్షమున తుపాను, తీవ్ర

† 'శిల' అనుపదమునకు ఇచటను ఇకముందును, 'రాయి' అనియే గాక గట్టిపడిన మట్టి గంధకము మొదలగు ఇతరఘనపదార్థములు అనియు భావము.

ఝంఝామారుతములు, ఊహాతీతమగువర్ష సంపాతము, భీకరముగ మనపై చెలరేగియుండును. ఈ ధారాసారనిర్ఝరములు మన పక్కనుండి శిలల వండ్రుతో లోయలగుండ ప్రవహించి, సెలయేళ్లై, కూలంకషములుగా అనూతనసముద్రములజేరి, తాము తెచ్చిన భూసారము నందు జేర్చుచుండును. సూర్యబింబపుచలనము మేఘములగుండ ప్రత్యక్షగోచర మగుచుండెను. అంతలో రోజుకు రెండుసార్లు భూచలనము, భూమి ఉత్క్షేపము, ఆటుపోటులవలె కలుగుచుండియుండును. ఇప్పటివలెగాక అప్పటి చంద్రబింబము రాత్రులందవిచ్ఛిన్నముగ గనుపడియుండును. భూమివయస్సు గడచినకొలది దినప్రమాణము వృద్ధియయ్యెను; రాను రాను సూర్యుడు దూరముగుచు, ఆసూర్యకాంతితీవ్రత తగ్గుచుండెను; చంద్రగతియు మందగించెను. తుపాను ఉద్రేకముతగ్గి సముద్రజలము వృద్ధియగుచు, భూతలముపై వ్యాపించి క్రమముగా నిప్పటి మహాసముద్రాకృతి నొందియుండును. కాని అప్పటి కింకను భూతలముపై జీవస్వరూపము లేదు. ప్రాణిహీనములగు నదీసముద్రములు, వంధ్యశిలలుమాత్రము ఉండెను †.

† ఆకాలమున కింకను భూస్థలి సరిగా గట్టిపడలేదు. సూర్యచంద్రు లిప్పటికన్న భూమికి చాలదగ్గరరై వాటి ఆకర్షణబల మధికముగ నుండెను. అందుచే భూస్థలిలో ప్రతిదినము చలనము ఉత్క్షేపము

కలుగుచుండియుండును. ఇప్పటికిని గ్రహపదార్థమునగు సముద్రమునకు దాదాపు అక్లేపే అగుచున్నది.

ఈభూలోకము ప్రత్యేకవ్యక్తియై యిప్పటికి సుమారు 200కోట్ల యేండ్లై యుండునని పైనచెప్పినది ఆధునిక వైజ్ఞానికుల సిద్ధాంతప్రకారము. మన ప్రాచీనభారతీయుల లెక్కప్రకారము చూచినను; ఇప్పు డీకల్పములో 6 మన్వంతరములు గడచి, 7 వ దానిలో 28 వ మహాయుగము జరుగుచున్నది. ఆప్రకారము ప్రతిమహాయుగములో—

కృతయుగమునకు	1728000	ఏండ్లు
త్రేతా ,,	1296000	,,
ద్వాపర,,	864000	,,
కలి ,,	432000	,,
చతుర్యుగము అనగా ఒక మహాయుగమునకు	4320000	,,
	71	
మన్వంతరము అనగా 71 మహాయుగములు	306720000	,,
	6	
ఇప్పటికారు మన్వంతరములు గడచి ఏడవదగు వైవస్వత మన్వంతరమున ఉన్నాము కనుక 6 మన్వంతరములకు,	1840320000	,,
ఈ 28 వ మహాయుగము లో కృత త్రేతా ద్వాపర యుగములకు	11664000	

ఈ28వ మహాయుగములోని కృత త్రేతా ద్వాపరయుగములకు	3888000	
ఈకలియుగములో ఇప్పటికి నైనవి	5035	,,
మొత్తం ఈకల్పంలో అయినసంవత్సరాలు	1995885035	,,

ఇట్లు మన ప్రాచీనార్యసంప్రదాయపు లెక్కప్రకారము ఈ కల్పారంభ కాలము మనభూమికి ప్రత్యేకవ్యక్తిత్వ మేర్పడుటకు వైజ్ఞానికులు చెప్పిన కాలమునకు సుమారుగా సరిపోవును. భూమియేర్పడి ఈ 200 కోట్ల ఏండ్లకన్న ఇంకను చాలరెట్లు సంవత్సరములై యుండు నని కొందరు ప్రతిభావంతులగు భూగర్భశాస్త్రజ్ఞులు భావించు చున్నారు. అట్లగుచో భూమి [illegible].

భూమి ఉత్పత్తిక్రమము [illegible] సుప్రసిద్ధమగు నెబ్యు లార్ (తేజోమేఘము) సిద్ధాంతమును బట్టి చెప్పబడినది. తేజోమేఘ కణములు లఘువుగను సూక్ష్మముగను నుండెను. వానిచుట్టు అతిశీతముగ నుండెను; అందుచేత తేజోమేఘము మిక్కిలిస్వల్పకాలములో తనఉష్ణమంతయు కోల్పోయి అంధకారబంధురమగునని, చాలబలువగు ఘనభూమి సూర్యునకున్నగు మహాగోళము లాకృతిగానేర్పడియుండదని, కొందరిమతము. ఆరంభస్థితిలోనే భూమిపై హిమము మూసరించిన చిహ్నములు కలవు; అందుచే భూతలము అత్యుష్ణస్థితినుండి క్రమక్రమముగా చల్లబడుచువచ్చినదనుటకు వీలులేదని వీరందురు. సూర్యగోళమునొద్ద దానిచుట్టు అసంఖ్యాకముల కొలది ఉల్కలు సదా తిరుగుచుండును. ఇట్టి ఉల్కలాకాశమందంతటను ండునని తోచును; భూమిపై ప్రతిరాత్రియు ఉల్కలనేకములు పడుచుండుట మనకు కనబడును. ఈఉల్కలపదార్థము ఇనుపగనులలోని

పోడివలె చాలవరకు ఇనుముగను కొంచెముగ నిక్కెలు, మట్టి, నీరు, వాయువు వగైరాలు కలసి యుండును. భూమిలోపలిభాగము చాలవరకు ఇనుమే అయియుండునని భూమి తూనికవగైరాలచే తెలిసినది. దానిపైన మట్టివగైరాలున్న సంగతి అందరెరిగినదే. సూర్యగోళమును ఉల్కాపదార్థమై ఉండును; దానిచుట్టు తిరుగుకొన్నికోట్ల ఉల్కలు తేజోమేఘములమధ్యనో, దిగంతరాళపు ఇతరపదార్థములలోనో, తగుల్కొనియుండును: లేక సూర్యగోళపు పైభాగము మహోష్ణముచే ప్రేలి ఉల్కలు దూరముగ నెగురగొట్టబడియుండును; లేదా ఏదైన మహానక్షత్రము సూర్యగోళసమీపముగ పోయినప్పుడు, దాని ఆకర్షబలముచే ఆఉల్కలలో కొన్నికోట్లు సూర్యపరిధినుండి ఈవలకు దూరముగ లాగబడియుండవచ్చును; ఇట్లు సూర్యునినుండి ఈవలబడిన ఉల్కాసమూహము వేగముగ తిరుగుటలో సంఘర్షోష్ణముచే కరిగి గట్టిముద్ద కాగా, అందలి లోహపదార్థము బరువుచే లోనికిదిగి 7900 మైళ్ల వ్యాసముగల గోళముగ భూమిలో ఏర్పడగా, అందుపైన సుమారేబది మైళ్లలోపు మాత్రమే మందముగల పెచ్చుగా శిలలు మట్టి ఏర్పడి యుండునని, నీరును గాలియు లోహశిలాదులకన్న లఘువగుటచే పైకి తేలియున్నవని, వీరి యూహ. ఇదియే 'మీటియరైట్' (ఉల్కా) సిద్ధాంత మనబడును. చంద్రుడును ఇట్లే భూమిలో ఒకపెద్ద ముక్క (బహుశః శాంతమహాసముద్ర ప్రాంతపుది) చెదిరి దూరముగ పోవుటచే నేర్పడి అప్పటినుండి భూమి యాకర్షణబలముచే దానిచుట్టు తిరుగుచున్నదనియు వీరు చెప్పుదురు.

భూమికన్న సూర్యుడు ప్రాచీనుడు; కొన్ని నక్షత్రగోళములింకను పూర్వపువటు; అందుచే మనభూమి యేర్పడుటకుపూర్వమే అనేకకల్పముల నుండి విశ్వమున సృష్టిస్థితిలయములు జరుగుచునేయున్నవి.

సూర్యతేజ మొకప్పుడింకను చాల ఉగ్రముగా నుండెనని, నీళ్ళావిరి ఆ ఉగ్రతను తగ్గించెనని, ఇప్పుడొక సిద్ధాంతము కలదు.

ఇట్లు భూమి యేర్పడిన కొంతకాలమునకు భూమిపై జీవారంభము కలిగెను. ఈపురాతనప్రాణుల సంగతి మనకు ప్రకృతిపరిణామమును ఉత్పత్తిప్రామాణ్యములగు శిలాజీవశేషములవల్లనే తెలియవచ్చు చున్నది తెలుపబడును. అందుచే ఆశిలాజీవములన నేమియో యిక్రింద తెలుసుకొందము. ఈ మొదటి మన్వంతరములలోని పూర్వయుగములందుండిన వివిధములగు చరాచరప్రాణులు కాలక్రమమున నశించియో లేక హఠాత్తుగ భూకంపాదిప్రమాదములవల్లనో మట్టిపొరలచే కప్పబడుచుండును. వాయుమండలపు ధూళియేగాక, అంతరిక్షమందుండు వేలకొలది ఉల్కలు ప్రతిదినమును భూతలముపై బడుచుండుటచేతను, అగ్నిపర్వతములనుండి పడు శిలాద్రవములవల్లను, ఇతరకారణములవల్లను, సముద్రభాగములు క్రమముగా పెరుగుచువచ్చినది. (అట్టి ఉల్కాపాతమును నేటికిని ఆకాశమున రాత్రివేళల మనము గమనింపవచ్చును.) పూర్వయుగముల చరాచరప్రాణుల దేహశేషము మట్టిపొరలక్రింద అణగిపోయి, శిథిలమగుచు, వాటిలో నిమిడి శిలాధాతువులుగా నేర్పడెను. పూర్వయుగముల జీవజాలములు క్రిందిపొరలలోను, తరువాతియుగముల వాటిపైపొరలలోను, లగ్నములై యుండుట సహజము. అట్లణగియున్న తరుమృగాదుల శరీరములోని మృదుపదార్థములు కొంతకాలమునకు పూర్తిగా నశించును; కాని వాటిస్కంధములు, ఎముకలు, పళ్ళు మొదలగు దృఢభాగములు మాత్రము నశింపక నేయుండును. అయితే వేలకొలదియేండ్లగాలి వెలుతురు లేక, పైనుండు బలువుచే అణగిపోయి, సూక్ష్మరూపములై, వివర్ణములై, కొంతవికృతాకారము నొందును. (ఉ. పూర్వయుగములందలి మహావృక్షశేషములే ఇప్పటి గనులలోని నేలబొగ్గుగా నేర్పడినవి.) ఈపురాతనశిలలను బలీయములగు సూక్ష్మదర్శినియంత్రములద్వారా పరి

క్షింతువేని, ఆయాయుగములం దేర్పడిన పొరలును, అందిమిడియున్న పురాతనప్రాణుల దేహశేషములును గోచరించును. శతలక్షలకొలది యేండ్లమధ్యను అనేకప్రకృతిశక్తులును ఇతరకారణములును ఆశిలలలోని పొరలసహజస్థితిని కొంతమార్చుచుండును. అందుచే భూగర్భశాస్త్రజ్ఞానము అనుభవము కలిగి నిరంతరము వస్తుపరీక్ష జేయువారే ఆసంగతులు సరిగా గ్రహింపగలుగుదురు. ఆ దేహశేషములవల్లనే గాక, అప్పటిప్రాణుల చలనముచే నేలపై నేర్పడు చిహ్నములబట్టియు, అప్పటికొన్నిసంగతుల గ్రహింపవచ్చును. ఈశిలలలోని దేహశేషములే ఇంగ్లీషులో "ఫాసిలు" లనబడును.

3

జీవారంభము.

ఘనీభవించిన మహాశిలల పొరలందున్న ప్రాచీన దేహావశేషముల పరీక్షచేతనే, మనుజులకుపూర్వపు జీవుల సంగతి మన కిపుడు తెలిసినది. పురాతనమగు డిప్పలలో, రాతిపలకలలో, గులకరాళ్లలో, ఇసుకరాళ్లలో, జంతువులనరములు, పైడిప్పలు, తిత్తులు, కాడలు, పళ్లు, పాదచిహ్నములు, సంఘర్షణము మొదలగు జీవచిహ్నము లిమిడియుండును. మొదటివానల యానవాళ్లు, అప్పటి సముద్రములపోటు, కెరటముల రేఖలుగూడ, ఇందు కుదయోగించును. ఈమహాశిలలపొరలనుండి గ్రహించిన సంగతులవలననే, మనభూమిపూర్వచరిత్ర ఏర్పడినది. అణగియున్న యీశిలలపొరలు వరుసగానుండక, చాల సారులు లూటీయై తగులబెట్టిన గ్రంథాలయపు పత్రములవలె నలిగి, వంకరయై, చెదరి, వికారమై, మిళితమై, విచ్ఛిన్నమై యుండును. అందుచే సమర్థులగు పరిశోధకులనేకులు తమ యావజ్జీవము శ్రమపడి, వీటిచరిత్ర కనుగొని, సరిచేసి సమకూర్చిరి. ఈ శిలాచిహ్నములందు, 160 కోట్ల యేండ్లస్థితి యిమిడియున్నదని నిర్ణయింపబడినది.

మొదటిశిలలలో జీవచిహ్నమేమియు లేనందున, అట్టివానికి, 'అజీవశిల'లని భూతత్వజ్ఞులు పేరిడిరి. ఈ తర

అమెరికాలో ఇట్టి మహాశిలలు కలవు. ఈ శిలల దళసరి బట్టిచూడ, అట్టి వేర్పడుటకు మొత్తము భూచిహ్నకాల మగు 160 కోట్లవత్సరములలో సగము పట్టియుండును. అనగా ధరాసముద్రములు విడిగా ఏర్పడినతరువాత జరిగిన మన్వంతరములందర్ధకాలమువరకు జీవులుండినచిహ్నము లే కనబడవు. ఈశిలలపై తరంగరేఖలు, వర్షపాతచిహ్నము లనేకలవు. కాని ప్రాణులుండిన సూచన లేదు. తరువాత జీవ చిహ్నములువచ్చి, క్రమముగా అట్టి వధికమగును. ఆ ప్రధమప్రాణులకాలమునకు "పురాణజీవ" యుగమని భూతత్వజ్ఞులు పేరిడిరి. ప్రథమజీవులసూచించు అల్పప్రాణుల దేహాశేషము, ఢిప్పలు, సముద్రపుమొక్కల కాడలు, బూడిపెలు, నాచు, సముద్రక్రిమిశేషాదులు, అప్పటివి.

ఆయుగమున ప్రాకుచు వలయాకారముగ దొర్లు కొన్ని చీడపురుగులు పుట్టెను. తరువాత కొన్నిలక్షలయేండ్లకా మొదటిప్రాణులకన్న హెచ్చువేగబలములుగల సముద్రపుతేళ్ళు బయలుదేరినవి. ఇవియు నంతగా పెద్దవికావు. వీనిలో చాల పెద్దవి తొమ్మిదడుగుల పొడవువి. అప్పటికి భూతలమున వృక్షజంతుజాతులు లేవు. నీటిలోగూడ ఇంకను చేపలుమున్నగు వెన్నెముకగల జంతువులు లేవు. ఆప్రాణులచిహ్నములు లోతులేని నీళ్ళనుండి, ఆటుపోట్లు కలుగు

స్థలములనుండి దొరికినవి. శిలలగుంటలందు పాతగోతుల లోను ఉండు నిలువనీటిచుక్కను సూక్ష్మదర్శనితో పరీక్షించుచో, అందు గోచరించు ప్రాణులును, పైన జెప్పిన ప్రాణులును, ఒకేజాతివని తెలియును; పరిమాణమున మాత్రము భేదముండును.

అయినను మనభూమిపై మొదటనుండిన ప్రాణుల రకములన్నియు ఈ పురాణజీవశిలలలో కన్పడుటకు వీలు లేదు. ఆప్రాణిజాతిశరీరమున, ఎముకలు డిప్పలవంటి దృఢపదార్థములు ఉండినచో, లేక బురదనేల నవి చరించునప్పుడు అడుగుల ఆనవాలు పడునంత పెద్దవై బలిష్ఠమైనవైననే తప్ప, అట్టిజంతుచిహ్నము లేవియు శిలాపట్టికచే లక్షింపబడవు. ఇప్పటిజీవరాసులలో మృదుశరీరముగల లక్షలకొలది చిన్న జంతుజాలములు కలవు. అట్టిజాతుజంతుల చిహ్నము భూవైజ్ఞానికులకు దొరకదు. పూర్వయుగములందును అట్టి జంతుజాతులు కోట్లకొలది భూమిపై జీవించి వృద్ధినొంది గతించియుండును; కాని వాటిస్థిరచిహ్నములు భువిపై మిగులలేదు. అజీవయుగమను ఆదికాలపు గాఢసరస్సముద్రముల వెచ్చనినీటిలో, ఎముకడిప్పలు లేని మెత్తమెత్తని రకరకముల చిన్నపురుగులు మొక్కలు జీవించి, తీరప్రాంతముగల తీరములవెంట వ్యాపించి యుండును. ఈకాలపు

మన బ్యాంకుల లెక్కలవల్ల ఇప్పటి ప్రజలందరి సంగతి తెలియదు; ఆబ్యాంకురికార్డులో వ్యవహారముకలవారి విషయముమాత్రమే తెలియును. అట్లే అప్పటినేలపై డిప్పలు సున్నపుగుల్లలువంటి స్థిరచిహ్నము లేర్పడిన జంతుజాతుల సంగతి మాత్రమే మన కిపుడు తెలియవీలగును.

ఇట్టిస్థిరచిహ్నములుగల దృఢశిలలకన్నను ప్రాచీనములగు శిలలు కొన్ని కలవు. వీనిలోని బాగులు దృఢముగనుండక విచ్చిపోయియున్నవి. మనకు తెలియనికొన్ని జీవు లాబాగుల శిలలుగాకుండునట్లు వేరుచేసి యుండునని కొందరు ప్రామాణికుల భావము. †.

---

† అజీవయుగపు అతిపురాతనశిలలు మనదక్షిణభారతదేశమందు వింధ్యమందుగూడ అచ్చటచ్చట (ముఖ్యముగా నెల్లూరుప్రాంతపు మైకాప్రదేశము, ఉత్తరఆర్కాటు, కోయంబత్తూరులోని కొన్నిశిలాస్థలులు, ధార్వారు, బళ్ళారి, కోలారులలోనికొన్ని లోహస్థలులు), కలవు. ఇవి భూమిలో సుమారు 20,000 అడుగుల లోతుననుండును. కొన్ని కడపరాళ్ళశిలలు వింధ్యపర్వతపులోభాగము నిట్టివే. వీనింతపురాతనముకాకపోయినను, కర్నూలులోగూడ కొన్ని అజీవకాలశిలలు కలవట. హిమాలయములం దజీవశిలలు స్వల్పము. తరువాత మనదేశమందు కలిగిన పురాణజీవ శిలాస్థలులన్నిటిలో అతిప్రాచీనములు, పంజాబులో ఉప్పుగనులయొద్దను తరువాతవి కాశ్మీరమందును కలవందురు. సముద్రమందెన్నియో పురాణజీవశిలలు కలవు. మద్రాసుకద్ద నిట్టి విటీపల కొన్ని బయలుపడినవి; అందు వేయిరకముల ప్రాణుల చిహ్నములుకలవట. నర్మదా సాగరసంగమస్థలమందు నిట్టిపూర్వపు నీటిజంతువులచిహ్నములు కలవు.

మత్స్యయుగము.

సృష్టి కొన్ని వేలయేండ్ల క్రిందటనే ఆరంభించెనని, ఇప్పుడు మన కగుపడు వృక్షజంతుజాతు లీస్వరూపములతోనే అప్పుడొక్కసారిగా ఉదయించినవని, కొందరు తలంచిరి. కాని ప్రాచీనశిలలలోని చిహ్నముల గనిపెట్టి పరిశోధించినమీదట, చాలజీవజాతులు చిరకాలమునుండి క్రమముగా మారుచు వృద్ధినొందుచు వచ్చినవని తోచెను. మనకాజ్ఞానము వృద్ధియైనపిదప, భూమిపైనున్న వృక్షజంతుజాతులన్నియు అసలులో అజీవకాల మను కల్పాదినుండి, అదృశ్యమై అతిసూక్ష్మమగు చిత్పదార్థముగానుండి, మొదటి అత్యల్పప్రాణులుగనుండి, అంత కొంచెకొంచెగ అవిచ్ఛిన్నముగ మారుచు, వృద్ధిబొందుచు, నూతనాకృతులదాల్చుచు, (యుగములకొలది గడచినమీదట) చివరకాస్థితికి వచ్చినవని తేలినది. ఇదియే పరిణామసిద్ధాంతము, జీవవికాససిద్ధాంతము అనబడును. భూమి వయఃకాలసమస్యవలెనే, ఈజీవవికాససమస్యను గూర్చియు చాలతీవ్రచర్చ జరిగెను. క్రైస్తవ, యూద, మహమ్మదీయమతముల మూలసిద్ధాంతముల కీపరిణామసిద్ధాంతము వ్యతిరిక్తమను భావమిప్పుడు పోయినది. జీవకోటికంతకు నొకటే మూలాధా

రమని క్రైస్తవకాతలికు, ప్రాటెస్టాంటు, యూద, మహమ్మదీయ మతస్థుల పూర్వాచారులుగూడ నిప్పు డంగీకరించినారు. జీవజాతి యేదియు మనభూమిపై హఠాత్తుగా నవతరింపలేదు; మన కగోచరములగు పూర్వమన్వంతరములందు జలాశయతీరములయొద్ద జిగురువలెనుండు మొదటిచేతనపదార్థములనుండి, ప్రాణులు క్రమముగా నుత్పన్నమై, రూపాంతరము బొందుచు వృద్ధినొంది, కాలక్రమమున ప్రస్తుతశారీరక, మానసిక, నైతికశక్తుల నొందినది.

ప్రత్యేకజీవవ్యక్తుల సముదాయమే ప్రాణికోటి యనబడును. అచేతనములగు మట్టిముద్దలు, కేవలస్ఫటికాదులును, జీవులలో చేరవు. ఇతరవస్తువుల హరించి జీర్ణించుకొనుట, పునరుత్పత్తికల్గించుట, జీవలక్షణము. అనగా ప్రాణులు తినును, కనును. వానిలోనుండి పుట్టువ్యక్తులు చాలవరకు వానిని పోలును, కాని కొంతవరకు భేదించును. వ్యక్తికిని దానిశిశువుకును స్వరూపజాతి సామ్యముండును; కాని. వానిమధ్యవ్యక్తిభేదము నుండును. ఈసూత్రము ప్రాణికోటికంతకు వర్తించును.

ఇట్లు శిశువులకు తమ జనకజీవములతో పోలిక యేలకలుగునో, తిరిగి వానిమధ్య కొంతభేద మేలనో, ప్రకృతిశాస్త్రజ్ఞు లింకను నిరూపింపలేకున్నారు. ఐతే పిల్ల

లకుపోలిక భేదము కూడ నుండుటబట్టి, ఆయాప్రాణుల పరిసరములు మారినపుడెల్ల తదనుగుణముగ ఆవ్యక్తులలో కొంతమార్పు కల్గుచుండునని (సిద్ధాంతముచేగాక) అనుభవముచే గ్రహింపవచ్చు. ఒక్కొకకాలపు ప్రాణులలో కొన్నింటి గుణగణము లప్పటిపరిస్థితుల కనుకూలముగను, కొన్నిటివి వ్యతిరేకముగను, ఉండును. అనుకూలప్రాణు లితరములకన్న చాలకాలము జీవించి, చాల క్రొత్తవ్యక్తుల బుట్టించును. ఇట్లు తరములు గడచినకొలది ఆజాతిసామాన్యస్థితి మారుచు, వృద్ధియగుచుండును. ఈ "నిసర్గవరణము" వైజ్ఞానికసూత్రముగాక, ఉత్పత్తిరీతినిబట్టి అందు వ్యక్తిభేదములుండుటబట్టియు ఊహాచే తేలినది. వైజ్ఞానికుల కింకను తెలియని కొన్ని ప్రకృతిశక్తులు జీవజాతుల పోషింపుచు నశింపజేయుచుండును. కాని జీవితపద్ధతి తెలిసిన ప్రతిబుద్ధిమంతుడును లోకప్రాణులం దనాదిగా నీనిసర్గవరణపద్ధతి కలదని యంగీకరింపక తప్పదు.

ప్రాణుల యారంభ మెట్లుకలిగెనని వైజ్ఞానికు లనేక మనోహర రాద్ధాంతముల జేయుచున్నారు. ఈసమస్య తత్వముగాని, అందుకు తృప్తికరసమాధానముగాని, ఇప్పటికిని ఏర్పడలేదు. ఎండ వెలుగు గల వెచ్చని లోతులేని ఉప్పునీటనో బురదలోనో, ఇసుకలోనో బహుశః జీవము

ప్రారంభించి, అక్కడనుండి తీరస్థలములకువచ్చి క్రమముగ విశాలజలములలోనికి వ్యాపించియుండునని, ఇంచుమించు గా ప్రామాణికులందరు నిశ్చయించినారు.

ప్రపంచారంభమున ఆటుపోట్లు ప్రవాహములు ఉద్రిక్తములై యుండెను. కొన్ని ప్రాణులు గట్టుపైబడి యెండియు, కొన్ని సముద్రపు టడుగుకు మునిగి వెలుతురు గాలి దొరకకయు చచ్చెను. కాని చిన్నచిన్న జీవులు వేరుబారివృద్ధియగుటకుగూడ, అప్పటి పురాతనపరిస్థితులు వీలుగనే యుండినవి. స్వస్థలము తప్పినను వెంటనే నశింపకుండ, అంగరక్షణకు చర్మమును, డిప్పలును ఏర్పడసాగుం డెను. రుచిశక్తి యెంతమాత్రము కలిగినను, ఆహార మాస్వాదింపగలైను. కాంతి గ్రహించు అలవాటుచే సముద్ర గర్భములనుండి గుహలనుండి చొచ్చుకొని బయలుదేరు చుండెను. ఎండతాపమునుండి కొంతలోతునీళ్ళకు పోవుటకును, చాల అవకాశముండెను. మొదట శరీరముల కేర్పడిన డిప్పలు, చర్మకవచములు, శత్రువులనుండి రక్షింపలేక పోయినను, ఎండదెబ్బనుండి రక్షణకు పనికివచ్చెను. తరువాత కొద్దికాలముననే పండ్లు, గోళ్లుకూడ, బయలుదేరెను. నీటితేళ్లే చిరకాలమువరకిదివరలో ముఖ్యజంతువులుగ నుండెను. తరువాతకాలపు పురాణజీవశిలలలో 'సిల్యూరి

యను' అనునొకభాగమున ఆమొదటిజీవులకన్న నెక్కువ ఊతశక్తి, కండ్లు, పండ్లు, కలిగిన ఒకక్రొత్తజీవజాతి కనబడును. ఈశిలలు 50 కోట్ల సంవత్సరములక్రిందటివని భూతత్వజ్ఞు లనేకు లిప్పుడు తలచుచున్నారు. ఈప్రాణులే మనకు తెలిసియున్న వెన్నెముకగల జంతువులలో మొదటివి. అనగా ఇదియే మత్స్యజాతి కారంభము.

తరువాతవగు 'డెవోనియను' శిలలలో చేపలు చాలకలవు. చేప లప్పుడంత విస్తరించి యుండుటచే, ఆ కాలమును 'మత్స్యయుగ' మందురు. ఇప్పటి మరచేపలును మహామీనముల బోలినవియు, ఇప్పు డెచ్చటను గానరాని కొన్నివిచిత్రపురాణమత్స్యములును, అప్పుడు నీటిలో విజృంభించుచు, పై కెగురుచు, నామూలో దూకుచు, ఒక దాని నొకటి తినుచు, నీటికి జీవకళ నిచ్చుచుండెను. ప్రస్తుతమానమునుబట్టి యీమీనము లంతగొప్పవికావు. తరుచు రెండుమూడడుగుల పొడుగుండెను.

మత్స్యము లేజాతినుండి పుట్టెనో భూగర్భశాస్త్రము తెల్పుటలేదు. అంతకు పూర్వపుప్రాణుల కివి ప్రత్యక్షముగ సంబంధింపవు. ఇప్పటి చేపగ్రుడ్ల బరీక్షించియు ఇతర విధములను, జంతుశాస్త్రజ్ఞులు మత్స్యోత్పత్తిమూలమును గూర్చి విచిత్రసిద్ధాంతము తేల్చిరి. మృదుదేహులై నీటిలో

నీను కొన్ని చిన్న జంతువుల ముఖభాగమున, పండ్లు మొదలగు దృఢపదార్థము లేర్పడి, వానినుండి తరువాత మత్స్యములు కలిగియుండును. కొన్నిరకముల చేపలకుపైన కింద నుండుపండ్లు పెదవులద్వారా బయటకువచ్చి, సరాసరివీటి శరీరమంతయు పొలుసుపొలుసుగా నావరించి కొంతకాలముకు వెన్నెముకగా ఏర్పడును. ఇవియే మొదటి వంశాస్థిక (=వెన్నెముకగల) జంతువులుగా పరిణమించియుండును †

† జీవారంభ మెందుచే గలిగె ననునదే సృష్టిలోని మహాసమస్య. సృష్ట్యారంభము కొన్ని వేలయేండ్లక్రిందనే కలిగెనని నమ్మిన ప్రాచీనశాస్త్రవులు, యూదులు, ప్రాచీనయవనులు మొదలగువా రీసమస్యను సరిగా చర్చించిన ట్లగుపడదు. అట్లుగాక ఆధునికవైజ్ఞానికులవలె మన ప్రాచీన భారతీయులును ఈసమస్య నుత్సాహముతో విమర్శించిరి. కాని వారిలోను ఏకాభిప్రాయము కలిగినటుల తోచదు. సృష్ట్యాదినిగూర్చి మన పూర్వికులభావము ఇప్పటి పరిణామసిద్ధాంతమును సమీపించును. దృశ్యములగు చిదచిత్తులన్నిటిలోను ఆత్మపదార్థము లీనమై యుండుననీ, ఆత్మనుండియే బుధ్యామలద్వారా క్రమముగా ఆకాశము, వాయువు, తేజస్సు, జలము, పృథివి కలిగెనని, వేదఋషులభావము. "తస్మాద్వా ఏతస్మా దాత్మ న ఆకాశ స్సంభూతః, ఆకాశాద్వాయుః, వాయో రగ్నిః, అగ్నే రాపః, అద్భ్యః పృథివీ", (తైత్తి. ఉ. ఆనందవల్లి) "ఏతస్మాత్......ఖం వాయుర్జ్యోతిరాపః పృథివీ విశ్వస్య ధారిణీ (ముం. ఉ.......2-1-3) అసత్తునుండి సత్పదార్థము కలిగెనని ఒకసిద్ధాంతమును, సత్తునుండియే సత్తు కలిగెను, అసలు మూలప్రకృతియు సత్పదార్థమే, అని ఇంకొక సిద్ధాంతమును ప్రాచీనభారతీయులలో నుండెనని తోచును.

'అసద్వా ఇద మగ్ర ఆసీత్, తతో వై సదజాయత' (తైత్తి. ఉ. ఆ. 7) సదేవ సౌమ్యేదమగ్ర ఆసీదేక మేవాద్వితీయం। తద్ధైక ఆహుః అసదే వేద మగ్ర ఆసీత్'......(ఛాం. ఉ.6-2)

జగత్కారణమగు అవ్యక్తస్వరూపము సత్, అసత్, అను భేద ములేనిదను సిద్ధాంత మీక్రిందివాటిలో గలదు. "నాసదాసీన్నో స దా సీత్తదానీం......" (ఋ. సం. 10 మం. అ. 11. ఋ, 2.) "సదసచ్చా హమర్జున (భ. గీ. అ- 9. శ్లో- 19.) త్వమక్షరం సదసత్తత్పరం యత్ (గీత. 11-37)

న సత్తన్నా సదుచ్యతే- గీత. 13-13.

నిర్జీవములని మనము సాధారణముగా తలచు శిలాలోహాదివస్తు వులలోగూడ లీనమైయొకవిధమగు జీవముండవచ్చును. 'నిర్జీవ'వస్తువుల గూర్చిన సామాన్యభావము తప్పని మనప్రాచీను లనుటయేగాక, ఆధు నికవైజ్ఞానికప్రముఖులలో నొకరగు సర్ జగదీశచంద్రవసు గారు 'ది లివింగ్ అండ్ ది నాన్లివింగ్' మొదలగు ఆంగ్లభాషలోని గ్రంథము లందు ప్రకృతిశాస్త్రపరిశోధనలవల్లనే నిరూపించిరి. ఇట్లు అనాదిగా లోన లీనమైయున్న అంతశ్శక్తిచే క్రమముగా అనుకూలసందర్భము లందు వికసించి వ్యక్తజీవములయ్యె నని తోచును.

రొంపికాలము (కూర్మయుగము 1.)

మత్స్యయుగమున స్థలభాగమున ప్రాణులు లేనట్లు తోచును. అప్పటినేల శిలయో ఊషరస్థలియో యయి, సూర్యతప్తము వర్షపరిప్లుతముగ నుండినది. క్షేత్ర మేర్పడుట కవసరమగు క్రిమిజాతియు, నేల భేదించు తృణాంకురములును, ఇంకను భువిపై లేనందున, ఇంకను క్షేత్ర మేర్పడలేదు. నాచు లేదు. నీటనే ప్రాణులుండెను.

ఈవంధ్యశిలలపై శీతోష్ణస్థితులలో చాలమార్పులు కలుగుచుండెను. ఇందుల కారణము లతిక్లిష్టములు. భూమి క్రాంతివృత్తపు ఆకారము, భూచలనపు ధ్రువముల స్థానమును, భూఖండముల రూపును, క్రమముగ మారెను. సూర్యతాపమును గొంత తగ్గియుండును. అందుల ఫలితముగ భూమిపై చాలకాలము కొన్ని భాగములందు చలి, మంచు, వ్యాపించినవి. మరల కొన్ని లక్షలయేండ్లు వెచ్చని భోగ్యస్థితి గల్గినది. ఈలోగా భూమిలోపలి భాగము మారుచుండెను. కొన్ని లక్షలయేండ్ల కాలము భూగర్భమున ఉద్రేకము గల్గి, అచ్చటి శిలాద్రవము లగ్నిపర్వతపు జ్వాలలై పైకెగసెను. క్రొత్తకొండలు భూభాగములు ఏర్పడెను; కొన్నిచోట్ల సముద్రముల లోతు హెచ్చెను; కొన్ని గిరు

లింకను పెరుగజొచ్చినవి. భూగర్భములోని పరిణామముచే భూతలాకృతియు, అందుచే భూమిపై శీతోష్ణస్థితియు మారినవి; ఈ ప్రళయాంతమున కొంత స్థిమితపడెను; పొగమంచు వాన కలుగుచు, క్రమముగా ప్రవాహములు హెచ్చెను; ఆ ప్రవాహములతో కొండమట్టి వండుగా సముద్రమునకు చేరెను; అందుచే కొన్ని సముద్రభాగములు మెరకలయ్యె, అప్పటి హెచ్చునీరు మరియొకవైపు పల్లపుభూమికి ప్రసరింపఁ జొచ్చెను. ఇట్లనేకవిధముల మెరకపల్లములు మారుచుండెను. భూమిపై భాగము గట్టిపడినప్పటినుండి భూమి క్రముముగానే చల్లబడుచుండెనని పాఠకులు తలపకూడదు. భూపటలము కొంతచల్లనైనపెంకువలె నేర్పడగనే భూమ్యగ్ర భాగపు శీతోష్ణస్థితికి పైనున్నస్థితిలో సంబంధము పోయినది. 'అజీవయుగ' మను కల్పాదినే భూమిపై హిమప్రళయము కలిగిన చిహ్నాలు కలవు.

మత్స్యయుగాంతమునకు లోతులేని సముద్రములు సరస్సులు నేర్పడెను. అప్పటికి, ప్రాణికోటి జలభాగము నుండి స్థలప్రదేశమునకు విరివిగా వ్యాపింపసాగెను. వీని లో కొన్ని అప్పటికి కొన్నిలక్షలయేండ్లముందే మాతృ మూలలమాత్ర మెట్లో యుండెను. కాని విరివిగా వ్యాపించుట కప్పుడే వీలుకలిగెను.

ముందుగా తరుజాతి, దానివెంట కొలదికాలోనే జంతుజాతి, నేలపైకి వ్యాపించియుండును. ఇదివరలో నీళ్ళ వృక్షాగ్రమును ఎండకెదురుగా పైకితేల్చియుంచెను. ఇప్పుడు నేలపై నీటిపట్టులేని మొక్కలు భూతలముపై నిల్చి తలయెత్తుకొనుటెట్లు, మరియు ప్రక్కలనీరులేనందున, పాదముల క్రిందనున్న భూమిలోనిబురద నీరు తనదేహనాళములలోనికి తెచ్చుకొనుటెట్లు, అను సమస్యలు గలిగెను. మొక్కలలోపల సంతతను గొట్టములనంటి గట్టితిత్తులేర్పడి, అందుచే మొక్కలు నిలిచియుండుటకును, వాటినాళముల ద్వారా నీరు తీసుకొనుటకును వీలై, ఈరెండుసమస్యలును పరిష్కారమయ్యెను. ఆకాలపుశిలాచిహ్నములలో నిట్టి తిత్తులుగల మురుగునేలమొక్కల శేషములు చాలగ గన్పట్టును. నీటిలో కొన్ని వృక్షములు, కొన్ని తుప్పలు వగైరాలు గలవు. వీటివెనుక నొక్కొకయుగము గడచినకొలది, అనేకజాతుల జంతుజాలములు నీటినుండిభూస్థలి కెగబ్రాకినవి. అందు గొన్నిశతపదములు, కొన్నిసహస్రపదములు; కొన్ని ఆదిమజాతిపురుగులు; పీతలకు సముద్రపుతేళ్ళకు సంబంధించినవి; కొన్ని క్రమముగా మొట్టమొదటి సాలిపురుగులుగను మెట్టతేళ్ళు అయ్యెను; ఇంతలో వంశాస్థికములుకలిగెను.

కొన్ని మొదటికీటములు పుట్టెను. ఆకాలపు రాతి సఖుటికగలలో కొన్నింటికి 2౹ అంగుళముల వెడల్పు రెక్క లుండెను. ఈకొత్తప్రాణుల కాళ్ళస్థితుల కనుగుణముగు అభ్యాసము కలిగినది. ఇదివరలోని జంతువులు నీటిలో ఇమిడియున్న గాలినే పీల్చుకొనెను. ఇప్పటికిని జలచరము లన్నియు ఇట్లే చేయుచున్నవిగదా! కాని స్థలచరములు గా జొచ్చినజంతువులకు వలయు తడినాజంతువులు తామే సం పాదించుకొనవలెను కలిగెను. ఊపిరితిత్తులలో తడి లేనివాం యూ పిరియాడక మరణింతురు. వీటిద్వారా గాలి రక్తములోనికి ప్రవేశించుట కూపిరితిత్తులలో కొంతతడి యుండుట టవస రము. ఈపువ్వారల తడి కాపాడుటకు నాసికాపు టాగ లేర్పడెను. కొన్నిటికి కొత్తరకపుతిత్తులు లోపలి పొరగా లోపలనే తడి లాగుకొని భద్రపరచుకొను శ్వాసకోశము లేర్పడెను. ఇట్లు కొత్తస్థితితో సమన్వయముకల్గెను. పురా తనపుచేపల పువ్వారలు మొట్టగాలి పీల్చుట కుపయో గింపవు. ఆపువ్వారలు స్థలచరములలో శ్వాసకోశముగా మారెను.

కప్పలు, బల్లులు మొదలగు ఉభయచరములు జల చరములుగా పుట్టి, పువ్వారలద్వారా గాలి పీల్చుకొను చుండును; కొంతకాలమునకు చేపల యూతతిత్తిబోలు నంచి

పీటి మెడక్రింద నేర్పడి, అంతు శ్వాసకోశము పెరుగును. ఈలోగా మొదటిపువ్వారలు రాలి, ఆకన్నములు పూడి పోయి, కర్ణరంధ్రమునిమిత్త మొక్క ద్వారమే మిగిలియుం డును. ఈస్థితికి వచ్చినజంతువు నేలపై గాలినే పీల్చును; కాని యిది కాన్పుకు గ్రుడ్లుపెట్టుటకై నీటిలోనికి పోవలెను.

ఈమురుగు (కూర్మ) యుగపు (శ్వాసశక్తి వెన్నె ముకగల) క్రిమికీటకములు మొలకలు ఉభయత్ర యుండు నవే. చాలవర కివి యిప్పటి కూర్మజాతివి. ఇందులో కొన్ని పెద్దవి. ఇవి భూచరములైనను చెమ్మనేలనే యుండ వలెను. అప్పటివృక్షములు నిట్టివే. వీని కింకను మెట్టపై వర్షోదకముతోను మంచుతడితోను మొలకలెత్తగల గిం జలుగాని ఫలములుగాని లేవు; వానిపువ్వారలు నీటనేపడి, అందే మొలకలెత్తవలెను. ఇట్లు ప్రాణులశరీరమున సందర్భో చితముగ మార్పులు కలుగుట యతిరమ్యము. ఈవిచిత్ర పరిణామమును గూర్చిన శాస్త్రమే 'కంపారటివ్ అనా టమీ,' అనబడు సర్వజీవాంగవిన్యాసము. ప్రాణులన్నియు అసలు జలసంబంధులే. చేపలు మొదలు మనుష్యునివర కున్న వంశాస్థికజంతువులకు, గ్రుడ్డుగానో, గర్భస్థపిండము గానో, ఉన్నపుడు చేపపువ్వార లుండును. తరువాత నవి పిల్లపుట్టులోగా వానియంగములనుండి హరించిపో

పును. జలచరములగు చేపలనేత్రములకు రెప్పలు లేక, నీటి స్పర్శయే ఉండును; భూచరములైన పెద్దజంతువులలో ఆ కండ్లకు ఎండనుండి రక్షించు రెప్పలు, తడిని భద్రపరచు పొరలు, ఏర్పడును. గాలిలో ధ్వని మందము; అందుచే స్థలచరములకు చెవిగూబ యవసరమయ్యెను. ఇట్లు దేహ మొదలి యింద్రియము లన్నిటిలోను పరిసరముల కనుగుణ మగుమార్పులు సమనుపాట్లు నేర్పడెను. ఆ 'కర్బనకర'యుగపు ఉభయచరప్రాణులు మెట్టగాలి పీల్చగల్గినను, కాన్పునకు నీటిపై నాధారపడి, మురుగుస్థలములందు తీరములందు, నీళ్ళలోగట్టుదగ్గరను, మాత్రమే వసించుచుండెను. అప్పటికొండలు, మెట్టలు, ఇంకను నిర్జీవముగ నుండెను.*

* అన్ని జంతువులు పుట్టుకముందు గర్భమునందు కొంతకాలముండును. కొన్ని సత్త్వములు కొంత కాలము గుడ్లుమీరునట్లు అండ ములుగ ఉద్భవించి, తరువాత కొద్దికాలములో పొదిగి పిల్లలగును. మిగిలిన పెద్దజంతువులును మనుష్యులును గర్భమందు చాల నెలలు పిండరూప ముగ నుండును. ఈ స్థితిలోనున్న అండపిండములను శాస్త్రజ్ఞులు సూక్ష్మ దర్శనిద్వారా పరీక్షించి చూడగా, అవి మొదట అశల్యప్రాణులుగను, అంతట మత్స్యాంకములుగను, తరువాత కూర్మాదిరూపములుగను, క్రమముగా మారుచు, చివరకు ఆ యా జాతిజంతువుల ఆకారము నొందు నని తెలిసినది. మన మనుష్యప్రాణులును ఇట్లే గర్భస్థపిండములుగా నున్న ప్పుడే ఆ కారములన్నిటిని, అంతట ఒకరీతి కోతిపిల్లరూపమును, పొందిన తరువాతనే, నరశిశువుగా ఏర్పడును. ఐతే ఇవియన్నియు పిండస్థితిలో

గర్భమందే కలుగుటచే మనకాసంగతి తెలియదు. కాని ఈపూర్వపరిణామములు ప్రతివ్యక్తి జనించుటకు పూర్వము తప్పక కలుగుచుండును. అనగా సృష్టిలో మనభూమిపైన యుగములకొలదినుండి క్రమముగా కలుగుచున్న జీవపరిణామము ఆయా మనుష్యజాతుల ప్రతివ్యక్తియందును క్లుప్తముగా కొద్ది రోజులలోనో నెలలలోనో కలిగి ప్రతిబింబితమగును. జీవపరిణామసిద్ధాంతము తథ్యమే అనుటకిదియు ఒక నిదర్శనమందురు. ఇట్లు పిండోత్పత్తినుండి శిశుజననమువరకు క్రమపరిణామమును వైజ్ఞానిక పరీక్షచే తెలియజేయు శాస్త్రము ‘ఎంబ్రియాలజీ’ (పిండశాస్త్రము) అనబడును.

సరీసృపయుగము. (కూర్బయుగము 2.)

ఈకర్బనకరయుగపు సమృద్ధప్రాణుల కంతట నొక నిర్జల ప్రళయదశ కలిగెను. అప్పటి శిలాధాతువుల పై పొరలలో జీవరాశి చిహ్నములులేవు; అవి నట్టి యిసుక రాళ్లే యగుట యిందుకు నిదర్శనము. అప్పుడు శీతోష్ణ స్థితి తీవ్రముగ మారి, కొంతకాలము హిమమావరించి, అతిశీతలముగనుండెను. చాలస్థలములం దామురుగు నేలల చెట్లన్నియు నశించి, ఇసుకరాళ్లతో కప్పబడి, అణగిపోయి క్రమముగా ఖనిజములైనవి. ఇప్పుడు లోకి మనుష్యు రాక్షసి బొగ్గుగనులలో చాలభాగ మట్లేర్పడినదే †

కాని యిట్టి యుగసంధులందే, ఆకష్టము లనుభవించు ప్రాణికోటిలో తీవ్ర పరిణామము సంభవించుచుండును. నూతన మన్వంతరమున, వెచ్చదనము ఉదకము తిరుగ భూతలమున సమకూడగనే, కొత్తజాతుల జంతువులు వృక్షములు జనించెను. ఆకాలపు శిలలందలి దేహావశేష ములు బరీక్షించినచో, అప్పటివంశాస్థిక జంతువులు పెట్టిన

---

† మనదేశపు పర్వతములన్నిటిలో ప్రాచీనములగు హారావళి పర్వతములు, రాణిగంజి, సింగరేణి, మొదలగు బొగ్గుగనులస్థలములు అట్లేర్పడినవందురు.

గ్రుడ్లు ఇదివరలోని వాటివలెను చిరుకప్పలవలెను నీటిలో కొంతకాల ముండనక్కరలేకయే శిసువు పుట్టగానే నేలపై స్వతంత్రముగ జీవింపదగు అంగము లేర్పడినట్లు కన్పడును. ఇవి పుట్టునప్పటికే పువ్వారలుపోయి, ఆకన్నములు గర్భమందే పూడిపోవును. చిరుకప్పల అవస్థలేని యీక్రొత్త జాతి జంతువులే సరీసృపములు. ఆకాలమందే చెట్లకు గింజలుండి, సరస్సురొంపి అవసరములేకనే, ఇతరస్థలములందు రాలినను, మొలకలెత్తెను. అప్పటికింకను నేలపై గడ్డి మొలచుట, మొక్కలు పుష్పించుట, లేదు. కాని తాళ జాతివగు కొన్ని ఉష్ణదేశపు మొక్కలు బలములుదేరినవి. అడవితుప్పలు పురుగులు చాల ఉండినవి. అప్పటి కింకను తేనెటీగలు సీతాకోక చిలుకలు లేవు; కాని పేడపురుగులుండినవి. అనగా ఈప్రళయకాలముననే, స్థలాగ్ర్యమగు వివిధప్రాణు లారంభించినవి. పరిస్థితులు అనుకూలముకాగనే అవి వృద్ధియై వ్యాపించెను. యుగములుగడచి, పరిస్థితులుమారి, భూమిలోనగణ్యమగు కంపములు చలనములు కలుగుచుండినవి. వీటికితోడు భూమి క్రాంతివృత్తములోను దానికిని భూధ్రువముకు వంపులలోను మార్పులచేతనుచాల చోట్ల వాతావరణ ముష్ణమయ్యెను. ఈయుగము మొత్తము 20 కోట్ల యేండ్లుండియుండును. ఇది 'మధ్యజీవయుగ

మనబడును. దీనికిపూర్వపువగు 'అజీవయుగ'ము, 'పురాణ జీవయుగ'ము రెండునుకలిసి మొత్తము 140 కోట్లయేండ్ల కాలముండెను. ఈమధ్య జీవయుగమున వివిధసరీసృపము లు అసంఖ్యాకముగ వ్యాపించెను. అందుచే దానిని 'సరీసృపయుగ' మందుము. ఆయుగము గతించి యిప్పటికి సుమారు 8 కోట్ల వత్సరములైనవి. ఈమధ్యజీవయుగము తరువాత, 'నవజీవయుగ'ము, ఆపిమ్మట మన ఆధునిక యుగము వచ్చినవి.

మన ప్రస్తుతకాలమున సర్పజాతుల రకములు, వానివ్యాప్తి, చాలతక్కువ. అంతకును పూర్వపు ఉభయచరజాతికన్న, సరీసృపముల సంఖ్య యిప్పుడు హెచ్చుగనే యున్నది. మనముచూచు పాములు, మొసళ్లు, తాబేళ్లు, కూర్మజాతులు, బల్లులుకూడ, ఈ సరీసృప జాతిలోనివే. ఈ జాతిజంతువులన్నిటికి సాలుసొడుగునను వేడియుండవలెను. ఇవి చలికి తాళలేవు. పూర్వపు మధ్యజీవయుగమందుండిన సరీసృపములును ఇట్లేయుండెను. అప్పటి జంతువులు వృక్షములుకూడ వేడిలోనే పెరిగి, మంచు నెన్నడూ నెరుగకుండెను. కాని అంతకు పూర్వపు ప్రాణుల కవసరమైన బురద రొంపి అక్కరలేక, ఇవి మెట్టకలవాటు పడెను. ప్రస్తుతమున్న వేగాక, ఆయుగపు సరీసృపములలో

ఇంకనుచాలరకములు, కొన్నిచాలపెద్దవి, ఉండినవి; మహా కూర్మములు, దీర్ఘమకరములు, బల్లులు, కాలసర్పములు నేగాక, ఈకాలమునలేని కొన్ని యద్భుతజంతువులుగూడ ఉండెను. 'దినోసారు' లను తక్షకజాతియు, ఇతరభీకర మృగములును ఉండినవి. మఱియు ఆకాలమున పల్లము లందు రెల్లు, తుప్పలు, చాలబయలుదేరినవి. తృణాహారు లగు సరీసృపములుగూడ బుట్టి, అంకురదూరి, క్రమముగ చాలవృద్ధి నొందినవి. వీనిలో గొన్ని తక్కిన స్థలచరముల కన్న పెద్దవై, తిమింగలములంతయుండెను. 'డిప్లొడోకస్ కార్నగై' అనునవి 84 అడుగుల పొడవుండినవి. 'జిగాంట సారసు' జాతి 100 అడుగులవరకు నుండెను. వీనినిభక్షించుమాంసాహారులగు 'దినోసారు'లుకూడ అట్టి దీర్ఘకాయములే; వీనిలోని 'టైరన్నిసారస్' అను రకపు సరీసృపము లన్నిటికన్న భీకరమని చాలగ్రంథములలో వర్ణింపబడినది.

ఈమహాజంతువులు లా'మధ్యజీవయుగ'పు శాద్వలముల దినుచు వేటాడుచుండె; ఇంకొకతెగవి ముఖాంగముల వద్ద గబ్బిలములకుండుకీలి యంగముకలవై, పురుగుల పై కెగురుచు, కొమ్మలపై వాలుచుండినవి. ఇవియే 'టెరో డాక్టిలు'లు; వెన్నెముకగల్గి యెగురనేర్చిన మొదటిపతంగ జాతి యిదియే.

కొన్ని సరీసృపములు సముద్రము చేరినవి. ఇందు 'ఇక్తియోసార్లు', 'మొసాసార్లు', 'ప్లెసియోసార్లు,' అను మూడు రకములుండెను. అందులో గొన్ని ప్రస్తుతపు తిమింగలములంత యుండెను. 'ప్లెసియోసారు' అను జాతువులిప్పుడెచ్చటను లేవు. ఇవి బలిష్ఠములు, మహాకాయములు, నీటిలో నీదుచు, చవిటినేలలోను సొరకనీటి క్రిందను నడువవీలగు తెడ్లవంటి పాదములు, అల్పశిరస్సు, దీర్ఘకంఠము కలిగియుండినవి. ఇవి హంసలవలె నీటిలో నీదుచునే ఆహారము గొనెడివో, లేక నీటననగియుండి, ఆదారిని బోవు మత్స్యాదుల భక్షించుచుండెడివో, తెలియదు. 'ఇక్తియోసార్లు' సముద్రమందు ధారాళముగ దిరుగుచుండెనని తోచును.

మధ్యజీవయుగపు స్థలచరము లెల్లవృద్ధియై, పూర్వపుజంతువులకన్న బలము శక్తి వేగముగల్గి, దీర్ఘకాయములుగనుండెను. జలరంగమున నింతటి యభివృద్ధి లేకున్నను, అచ్చటను ప్రాణులుబృందములుగా వృద్ధిగాంచినవి. శంఖాకృతి డిప్పలుగల 'అమనైట్' అను ఒకజాతి జంతువులు 'పురాణజీవ'యుగమున బొడసూపి, ఈయుగమునవృద్ధియై లోతులేని నీళ్ళలో విశేషముగా నుండినవి; ఈజాతి జంతువులిప్పుడు అసలే లేవు. కాని యుష్ణదేశములందు కానబడు

సన్ననిన త్తలు మున్నగునని వానిని కొంతవరకుబోలియుం డును. మరియు చేపలలో నింతకు పూర్వముండిన డిప్పలు పంటివంటి చెక్కలుగలవిపోయి, ఈయుగమున చక్కని పొలుసులుగల మత్స్యము లుదయించి, వృద్ధినొందెను; ఈజాతివి నేటివరకు విశేషముగా వ్యాపించియున్నవి*

---

* ఆకాలమున మన భారతదేశమును ఇప్పటికన్న చాల భయంకర మృగములతో అనేకజాతుల ప్రాంగసరీసృపములతో నిండియుండినట్లు కనబడును. అప్పటికి దక్షిణహిందూదేశము, ఆఫ్రికాఖండముతోను ఆగ్నేయదిశదీవులతోను కలసి ఏకఖండమై యుండెను. యూరపు మొదలగు యితరప్రాంతములందు ఆర్యావర్తమందు కన్న మనప్రాంత మందు ఉష్ణము అధికము. అందుచే నిచటి సర్పజాతులు చాల హెచ్చువి, చాలరకములు, ఎక్కువ అపాయకరములుగ నున్నవి. మరియు హిందూ మహాసముద్రమునందు, నదులందును, ఇప్పటికిని చాల మొసళ్లు విషసర్ప ములు కలవు. పూర్వము వాసుకి, తక్షకుడు, మున్నగు బలియమగు మహాసర్పములుండినట్లును, భూమికి ఆదిశేషుడను సర్పమే ఆధారమై యుండినట్లును, మన ఆర్యులలో ఐతిహ్యము కలదు. ద్రావిడజాతులు అందు ముఖ్యముగా దాక్షిణాత్యులు సర్పముల విశేషముగ పూజింతురు. దక్షిణదేశపు సామాన్యపు గుళ్లలో చాలచోట్ల ప్రాంగణమంతటను లోపలనుగూడ నాగవిగ్రహము లనేకములు గలవు. నాగులచవితినాడు నాగపూజ మన ప్రాంతమునగూడ నున్నది. మానవసంచార మారంభిం చినమీదట అర్జునుని ఖాండవదహనము జనమేజయుని సర్పయాగము మొదలగు సమయములం దనేకమహాసర్పములు అజగరములు చంపబడి యుండును. అయినను ప్రపంచమం దిప్పటి అన్నిరకముల సర్పజాతు

లును భారతదేశమం దిప్పటికిని గలవు. మన దేశమున సముద్రము స్తన్య జాతులకన్న సరీసృపములసంఖ్యయే యిప్పటికిని హెచ్చుగా నున్నది. 1933-34 ఏఁట మనదేశమున పాముకాటుచేతనే యిరువదివేలకుపైగా జనులు చనిపోయిరి.

మొదటిపక్షులు, మొదటిస్తనులు
(వరాహయుగము 1.)

మధ్య జీవయుగపు తృణసమృద్ధిని సరీసృపబృంద ములగూర్చి తెలుసుకొంటిమి. ఆ 'డినోసారు'లు సగాగ్రమ్ము లందు చవుడునేలలందు ప్రబలియుండ, టెరోడాక్టిలు అప్పటి (పూవు లేని) తరుగుల్మములపై కీటకముల వేటాడి, తమ ఘీంకారములతో మహారణ్యముల ప్రతిధ్వనింపజేసి యుండును. ఆసమృద్ధజీవకోటిలో కొన్నిమూలనున్న కొద్ది జాతివి మాత్రము నూతనశక్తులలవర్చుకొని, సహనశీలము లైనవి. కొంతకాలమున కెండమందమై, భూతలపరిస్థితులు మారెనను ఈజాతిజంతువులు నశింపక, నూతనపరిస్థితుల నెదుర్కొనగల్గెను.

దినోసారులలో గంతులువేయు కొన్ని పొట్టిజంతు వులు ఆహారములకై పెద్దజంతువులతోపాటు పోటీసల్పు నపుడును, తమశత్రుజంతువులు వెంబడించునపుడును, చల్ల నిఉన్నతగిరులపైకిని నీటిమీదికిని పోవలసియుండెను, లేని చో నశింపవలసియుండెను. అట్టిబాధలో నుండుచు తం టాలుపడు కొన్ని జంతుజాతులు కొట్టుకొనుటలో వాటికి కొత్తరకపు పొలుసు లేర్పడెను. అవి క్రమముగ గద్దకల

ములవలె పొడవగుచు, ఈకల ఆకార మొందినవి; ఈ ఈకలొకదానిపై నొకటి దట్టముగా నుండుచు, తక్కిన సరీసృపముల చర్మముకన్న చక్కగా శరీరోష్ణమును గాపాడెను. అందుచే నవి సరీసృపములు తాళలేని శీతలదేశములలోగూడ నుండగల్గి, ఆస్థలములందు వసింపదొడగెను. ఆకాలముననే కొన్నిటికి తమగ్రుడ్లవిషయమై యెక్కువశ్రద్ధ గలిగియుండును. సరీసృపములు తమగ్రుడ్ల నశ్రద్ధగా విడుచును. ఆగుడ్లు యెండకు గాలికి పొదుగవలసియుండును. కాని యీనూతనజాతి తమగ్రుడ్లను కాపాడుచు, వాటిని తమశరీరోష్ణముచే వెచ్చజేయనేర్చెను. చల్లనివాతావరణముల కీప్రాణుల శరీరములోపలగూడ మార్పులుకలిగి అవి క్రమముగా నుష్ణరక్తములై స్వేచ్ఛావిహారులగు పక్షుల రీతిగా నేర్పడెను. మొట్టమొదట పక్షులు చేపలదినుసముద్రపక్షులు; వాటియుపాంగములు రెక్కలుగా నుండక, తెడ్లనుబోలి, 'పెంగ్విన్' జాతివివలె నుండెననియు తోచును. న్యూజీలండులోని (చిన్నయీకలుమాత్రముగల) 'కివి' అను పురాతనజాతిపక్షి మామూలుగా నెగురలేదు. అది పక్షివంశపుదికాదు. పక్షులశరీరపరిణామములో రెక్కల కన్న యీకలే ముందుగా వచ్చెను; కాని యీకలువచ్చినతరువాత వాటిని విప్పుచుండుటచే, క్రమముగా తప్పక

రెక్కలేర్పడును. శిలాధాతువులలోని యొకపక్షి దేహాశేషమును పరీక్షింపగా, దానికి సరీసృపములకుండు దవుడ, పండ్లు, పొడుగుతోకయు, పక్షిరెక్కలు గూడ నుండెను. అట్టిజంతువు మధ్యజీవయుగమందలి పెరోడాక్టిలునుండి తన్ను రక్షించుకొనగలిగియుండును. అయితే అప్పుడు పక్షులసంఖ్య, వాటిరకములును, చాలతక్కువ. అప్పటిదేశమున కిప్పటినరుడు పోగలైనేని, అతడు రోజులకొలది తిరిగినను, పక్షిస్వరూపమే కంటబడియుండదు. ఆ రెల్లుదుబ్బులలో పెరోడాక్టిలులు, మొలకలచిగుళ్ళలో కీటకములు, మాత్రము సమృద్ధిగా కనబడియుండును. వానికి 'మేమలు'లు అనగా పాలిచ్చి శిశువుల బోషించుకొను సస్తనజంతువులు గన్పడియుండవు; పక్షిజాతి యుదయించుటకు కొన్ని లక్షలయేండ్లు ముందే సస్తనులు పుట్టెను; కాని అప్పటికవి చిన్నవై మారుమూలల నుండుటచే వాటిని గమనించియుండడు.

ప్రథమపక్షులవలెనే, మొదటిసస్తనులును జీవితపుపోటీవల్లను ఘర్షణవల్లను, క్లిష్టజీవనమునకు శీతలదేశవాసమునకు అలవడుటలో అట్లు పరిణమించియుండును. వాటికిని మొదట పైపొరలు గద్దకలపు యాకలవలె నేర్పడి, శరీరోష్ణమును కాపాడగా, క్రమముగా అవయవ

ములలో మార్పులుగల్గి, రక్తము వెచ్చనై, అవి స్వేచ్ఛగా సంచరింపగలైను. వివరములు భేదించినను, ఆ వికాసస్వరూపమొకటియే; -ఈకలకు బదులు, పిట్టకి రోమము లుద్భవించెను. గ్రుడ్లరక్షించి పొదుగుటకు బదులు -జంతువులు తమసంతానమునకు అంగనిష్పత్తియగువరకు, తమ దేహమందే యుంచుకొని, వాటిలో కొన్ని జీవిస్తనపుట్టిక ననుసరించుచు తగూడ ఆశిశువునుగా పాడి, పోషింపబడగినవి. * 'మేములు'లలో దాదాపు అన్నిటికిని స్తనము లేర్పడి, అవి శిశుపోషకములయ్యెను. -ఈమేములుజాతులన్నిటిలో రెండురకములకుమాత్రమే సరియగు స్తనములు లేవు. అవి గ్రుడ్లుబెట్టి తమశిశువుల తను [illegible] ఒక విధమగు బలకరరసము నిచ్చి [illegible]; [illegible] గల 'ప్లాటిపసు' 'ఎచిడ్నా'యు, ఇట్టివే యున్నవి. 'ఎచిడ్నా' అనునది తోలుగ్రుడ్లుపెట్టి, తనకడుపునందొక సంచిలో నుంచుకొని, అవి పొదుగువరకు వానిని వెచ్చబెట్టుచు కాపాడును. మధ్యజీవయుగమున మనమింతకు పూర్వము రోజులు వారములు తిరిగినను పక్షులు కనబడవట్టి, అవి

* అనగా సరీసృపజాతివలె అండజములుగాక, ఈ 'మేములు' జాతివి సాధారణముగా పిండజములు, ఇవి స్తనముల ననుసరించు శిశువుల జీవములు పోషించి పెంచుటగాక, వాటికి మనోవికాసము గ్రహింపజేయగల్గించును.

స్థూలదృష్టికి సస్తనులును కన్పడియుండవు. పక్షులును సస్తనులును గూడ ఆయుగపుప్రాణులలో కేవల మల్పము లు నీచములు అని స్థూలదృష్టికి తోచదగియుండెను. ఈ సరీసృపయుగము సుమారు 8 కోట్లవత్సరము లుండెనని తోచును. ఆకాలపు పరిస్థితుల నరు లెవరైన గమనించి నచో, ఆవస్తుసమృద్ధి, చక్కనియెండ, చురుకుగా సర్వత్ర వ్యాపించుచు నెగురు గౌళులు, బలీయములగు దినోసారులును, భద్రముగ శాశ్వతముగ నుండిపోవునని తలచియుందురు. కాని ఈనిత్యత్వాభాసముకు విశ్వలీనమగు గూఢప్రవృత్తితోను, అప్రమేయమగు విశ్వశక్తులతోను, సంఘర్షణకలిగి, ఆప్రాణులు క్షీణింపజొచ్చెను. వేలకొలది యేండ్లు గడచుచురాగా, పరిస్థితులు కొంతకాల మట్లేయుండినట్లున్నను, మనకగ్రాహ్యమగు క్లిష్టపరిస్థితులు కొత్తగా నేర్పడెను. కొండలు సముద్రములు మారి భూతలస్వరూపమే మార్పుచెందెను. ఈమధ్యజీవయుగము చాల కాలము వృద్ధినొందినను, యుగాంతము రాగా ప్రళయచిహ్నములు కలిగినవి. ఆభౌతికవిపర్యయముచే నూతన పరిస్థితులు కలిగి, అప్పటిప్రాణికోటి జీవితము దుర్భరమయ్యెను. అట్లైదుర్గోను వినాశమునుండి రక్షించుకొనుటకై, 'అమనైటు'లు మొదలగు అప్పటి కొన్నిప్రాణి

జాతుల అవయవముల స్థితిగతులందు కనుకూలమగునటుల చిత్రవిచిత్రమైన మార్పులు కలిగెను. స్థిరపరిస్థితులందు నూతనపద్ధతుల యవసరముండదు; అంతశ్శక్తులు పైకిరాక అణగియుండును; అప్పుడు సామాన్యప్రాణులును వృద్ధినొందుచునేయుండును. కాని నూతనపరిస్థితులురాగానే, సామాన్యప్రాణులు నశించిపోయి, అంతశ్శక్తిగలవిమాత్రమే గండముదాటి, పరిసరానురూపముగ రూపస్వభావముల నొందును.

అప్పటికాలపు శిలాధాతువులందే ప్రాణిచిహ్నములును కన్పడవు. అప్పటిజీవచారిత్రపు సామాన్యలక్షణములుకూడ ఏమియు తెలియుటలేదు. ఆస్థితి కొన్నిలక్షల యేండ్లుండియుండును. ఆ తెర తొలగగానే గోచరించు జీవకోటి పరిశీలింప, అంతయు నూతనరంగముగ నున్నది. సరీసృపయుగము గతించెను. ఆ డినోసార్లు, ప్లెసియోసార్లు, ఇక్తియోసార్లు మొదలగు మహాబలములగు చిత్రవిచిత్ర జాతులన్నియు పూర్తిగ నశించి, అదృశ్యములై, వాటి సంతతి లేకుండబోయెను. మహాశీతము వాటిని చంపివేసెను; ఆజంతువులొందిన మార్పులు చాలక, ఆ క్లిష్టపరిస్థితులకు తాళలేక పూర్తిగ నశించెను. తరువాత భూమిపైకలిగిన నూతనరంగమున వెనుకటికన్న ధృఢతరములగు

క్రొత్తచరాచర జాతు లుదయించెను. ఈనవయుగారంభమున ధరారంగమింకను నిస్తేజమై నిరుత్సాహకరమై యుండెను. ఇదివరలోని మహాక్షోభములన్నియు పోగా, వీటి స్థానే వచ్చిన క్రొత్తతాళ్లు శీతకాలపు మంచుచే నశింపకుండుటకై, తమయాకుల రాల్ప మొదలిడెను. మొక్కలకు, చెట్లకు, పువ్వులు కలుగనారంభించెను. ఇదివరలోని భీకరసరీసృపములకు బదులు, రకరకములగు పక్షులు, సస్తనజంతువులు నావిర్భవించెను. *

---

* ఆయుగసంధియందట్టి మంచుప్రళయము, భయంకర భూకంపము, అగ్నిపర్వతప్రకోపముకూడ, మనదేశమునను కలిగిన నిదర్శనములు కలవు. అప్పటికి ముందుగా మనతూర్పుకనుమలును, తరువాత సహ్యాద్రియు, ఏర్పడెను. గోదావరితీరమున 'కోటపల్లి' శిలలలో అప్పటి హిమప్రళయముచే చనిపోయిన అనేకమత్స్యసరీసృపముల ఫాసిలులు కనబడినవి. అగ్నిపర్వతములద్వారా భూమిలోనుండి 'లావా' యనబడు కరగిన శిలాదులద్రవము దక్కనునంతను ముంచివేసెను. అంతవరకు ఆఫ్రికాతో కలసి యేకఖండముగానుండిన దక్షిణహిందూదేశమునకు ఆఫ్రికాకుమధ్యనుండిన భూస్థలి సముద్రములోనికి దిగిపోయెను; అట్టిగట్టు సముద్రములోన నిప్పటికిని గలదు. మాల్దీవు అండమాను దీవులు మనభూభాగమునుండి యప్పుడే వీడెను. తరువాత నీసమయమందు మనదేశపు ఉత్తరభూభాగము లోనుండి యొగసి కొంతమడతలు పడుటచే, హిమాలయపర్వతము నీసమయముననే ఏర్పడెను. పంజాబుప్రాంతమందుగూడ ననేకభూకంపములు కలిగెను. అంతకుపూర్వము

హిమాలయప్రాంతములకు వింధ్యపర్వతములకు సంబంధములేక, నడుమట రాజపుతానా సముద్రము, తూర్పునొక సముద్రమునుండెను. ఈభూప్రకోపఫలితముగా నీ రెండుసముద్రములు వెనుకకు పోయి, భూతలము పైకి తేలెను. రాజపుత్రస్థానమునకు మధ్యనున్న యెడారియు కచ్ఛప్రాంతమును ఈసముద్రపు యిసుకభూములే; ఇట్టిప్రాంతములయు భూమియేర్పడి దక్కను ఉత్తరదేశము కలసిపోయెను. ఒకప్పుడు భూకంపముచే కొన్నిస్థలములు జలాంతము లగుచుండెను. ఈకలియుగారంభమున పశ్చిమతీరపుద్వారక సముద్రగత మైనట్లు ఐతిహ్యము కలదు. సింధుదేశము అసలిట్టి యెడారియైనను సింధునదివలనపడి, క్రమముగా ఫలవంత మగుచున్నది. హిమాలయములలో పుట్టి పూర్వపు రాజపుత్ర సముద్రమున పడుచుండిన సరస్వతీ నది, ఇప్పుడు క్రొత్తగా నేర్పడిన యెడారిలో కొంతదూరము ప్రవహించి, ఇంకిపోవుచున్నది; అది అంతర్వాహిని అని యిప్పటికిని హిందువుల సంప్రదాయము. ఇట్లేర్పడిన ఆర్యావర్తపు యిసుకనేల, హిమాలయములందలి పూర్వపు అగ్నిపర్వతములపైనుండి 'లావా' పడియు, గంగా యమునా నదులు హిమాలయ పర్వతములనుండి సతతము తెచ్చి నింపు మందు పడియు, ఇప్పుడత్యంత ఫలప్రదమైనది. ఫలవంతమగు ప్రస్తుతవంగదేశమంతయు, గంగా యమునా బ్రహ్మపుత్రానదులు హిమాలయములనుండి తెచ్చురండు యుగయుగములుగా సముద్రపుఇసుకపై పడుచుండుటచే నేర్పడినదే. సింధు, గంగా, బ్రహ్మపుత్రానదులు మూడును, మధ్యహిమాలయములలోని మానససరోవరప్రాంతమునందు, సంతత హిమపాతముచే నాకాశమునుండి దిగుచున్నట్లు కన్పడు మేరుగిరిసమీపమున రమారమి ఒకచోటనే పుట్టుచున్నను, సింధునది పడమరగాను, బ్రహ్మపుత్ర తూర్పుగను, గంగయు కైలాససమీపమున నుత్పన్నమైన యమునయు దక్షిణముగను వెళ్లి, వేర్వేరు

మార్గములను చాలదూరమున భారతదేశమున ప్రవేశించి, మనఆర్యావర్తపు ఆయాప్రాంతముల వండుతోను శుద్ధోదకముతోను నింపుచు, అచటి ప్రాంతముల నత్యంత ఫలవంతములు గావించి, అందుల కోట్లకొలది జనుల కమితోపకారులై, విలసిల్లుచున్నవి. ఇంతేకాక, బ్రహ్మ (బర్మా) దేశపు ఐరావతీనదికి, శ్యామ (సయాం) దేశపుమేనాంగునకు, చీనాసంపదకంతకు ముఖ్యాధారమై కోట్లకొలది జనులబోషించుచున్న ఆదేశపు ప్రధాననదులగు 'హోయాంగ్ హో' 'యాంగ్ ట్సికియాంగ్ 'లు మొదలగు ఆసియాఖండపు పావనమహానదులకు, హిమాలయపర్వతముతే ఉత్పత్తిస్థానము. ఈనగాధిరాజము ప్రస్తుతప్రపంచమందలి పర్వతములన్నిటిలో అత్యున్నత శిఖరములుగల్గి, అసమానమగు ప్రకృతిశోభగల కాశ్మీరాది దేశములకును మానసాది సరోవరములకును ఆలవాలమై, ప్రాచీనార్యులచే దేవభూములని యెంచబడుచుండెను. అయితే భూమివయఃకాలమునుబట్టి చూచినచో ఈమహాపర్వతము అంతగాప్రాచీనము కాదనియు, మనదేశపు రాజపుత్రస్థానమందున్న ఆరావళీపర్వతములకే గాక, మన తూర్పు పడమటికనుమలకు వింధ్యపర్వతములకుగూడ, తరువాతనే యేర్పడినవని భూతత్వజ్ఞుల యభిప్రాయము. ఈహిమాలయపర్వతపుపడతలు ఏర్పడినతరువాత, దానిలోపలిభాగ మింకను పూర్తిగా కుదుటబడక, దానిక్రింద ననేక పరిణామములును, పూర్వపశ్చిమాగ్రములందు అగ్నిపర్వత ప్రకోపమును ఇంకనుకలుగుచునే యున్నవి. ఆప్రాంతమునను దానికంటియున్న అస్సాము, నేపాలు, ఉత్తరబీహారులలోను, పెద్దభూకంపము లిప్పటికి కల్గుచున్నవి; 12—6—1897 వ తేదీని అస్సాములో కలిగిన తీవ్రభూకంపమును, 4—4—1905 వ తేదీని సుమారు 20 వేలమందికి ప్రాణహాని కలిగించిన కాంగ్రాభూకంపమునే కాక, చాల చిల్లర భూకంపములచే గూడ, మార్పులుకలుగుచునే యున్నవి. హిమా

లయపాదముల క్రిందటి మార్పులవల్లను, చిరకాలమునుండి పర్వతము నుండి వచ్చిపడు వండు ఇంతవరకు సరిగా గట్టిపడక, ఇప్పుడు కుదుట పడుటవల్లను, హిమాలయములకు దక్షిణమున సంటియున్న నేపాలము లోను, ఉత్తరబీహారులోను 15-1-1934 వ తేదీని మహాభూకంపము కలిగి, అందు చాల జనులు పోయి, భవనములు నుగ్గునుగ్గయిపోగా, అచ్చటి భూతలము చితికి, మైళ్లకొలది భూగర్భపుగుసుక, ప్రవహగర్భములు పైకివచ్చి, పల్లపుసాగుబడి భూముల మట్టుమంతయు ఇసుకమున్గి, కల్లోలము కలిగించినసంగతి పాఠకులకు విదితమే. వింధ్యాద్రియు ఇంక ను దక్షిణమునన్న కొండలును భూమియు మిక్కిలి ప్రాచీనములు; మధ్యజీవయుగమందే అచట అగ్నిపర్వత ప్రకోపములు, లావాప్రవాహములు పూర్తియై, దాని అడుగుభాగమంతయు బాగుగా గట్టిపడి స్థిరమైనందున, మనప్రాంతములో భూకంపప్రమాదము అగ్నిపర్వతబాధ లేదు. 1897, 1905 లోవలె, 1934 జనవరిలోనూ, ఈభూకంపమున్నప్ప యేగాని, ఉత్తరదేశమందువలె మనకు నష్టమేమియు కలుగలేదు.

సప్తనయుగము. (పరాహంయుగము 2.)

'నవజీవయుగ'మను అనూతన మహాయుగ మారంభించినప్పుడు, భూమిడిక్షేపము అగ్నిపర్వత ప్రకోపము చాల హెచ్చుగనుండెను. ఆకాలముననే ఆసియాఖండపు హిమాలయ పర్వతములు, యూరపులోని ఆల్ప్సగిరులు, ఉత్తరఅమెరికాలో వెన్నుముకవలె నేర్పడిన 'రాకీసు' కొండలు, దక్షిణ అమెరికాలోని 'ఆండీసు' నగములు, భూమిపైభాగమున కుబికి యేర్పడినవి. ఇప్పటి మనభూఖండములకు మహాసముద్రములకుగల సామాన్యాకార మాకాలమందేర్పడెను; భూతలముకు సుమారు ఇప్పటి రూపు వచ్చెను. ఈనవజీవయుగ మారంభించి యిప్పటికి 4 మొదలు 8 కోట్ల యేండ్లైయుండును.

అప్పటికి ప్రపంచమింకను చాలచల్లగనే యుండి, తరువాత వెచ్చబడజొచ్చెను. అంతట క్రమముగా, జీవకోటి వృద్ధియయ్యెను; తరువాత చిరకాలముకు తిరుగ క్లిష్టపరిస్థితు లుదయించి, అతిశీతమగు హిమయుగములు కలిగినవి; వానినుండి మన ప్రపంచ మిటీవలనే బయటపడినది.

శీతోష్ణస్థితులిట్లు తారుమారగుటకు కారణము లింకను మనకు సరిగా తెలియవు. అందుచే ముందెట్టి మార్పులు కానున్నవో, మున్ముందు మనకు సూర్యతేజము హెచ్చునో, హిమయుగమే తిరుగ మనభూమిని [illegible]నో, అగ్నిపర్వతములు భూకంపములు సంభవించునో, తగ్గునో, ఇట్టిసమస్యలు పరిష్కరింప దగు శాస్త్రపరిజ్ఞాన మింకను మనకుచాలదు.

ఈమన్వంతరమందే తృణజాతు లంకురించి, భూమిపై పశువుల మేతకు పచ్చిక యేర్పడెను. పాలిచ్చు జంతువులు కలిగి, ఈ తృణముల మేయుచు, వృద్ధిగాంచినవి. ఇంతలో నానాజంతువులకు మించు [illegible] లుద్భవించెను.

తుప్పలను కీటకాదులను తిని, వెనుకటి యుగములో జీవించి చాలవరకు నశించిన సరీసృప జంతువులకును, ఈనూతన జంతువులకును స్వభావభేద మంతగా లేదని, పూర్వపు దినోసారసులకు ఈనస్తనులకు, పూర్వపు [illegible]డాక్టిలులకు ఈపక్ష్యాదులకు, భేద మతిస్వల్పమని, [illegible]ల దృష్టికి తోపవచ్చును. కాని, ఈపోలిక కేవల బాహ్యము; విశ్వమందు ప్రాణులు అనంతముగ, అవిచ్ఛిన్నముగ, భిన్న విచిత్రములగు వివిధరూపములతో కలుగుచున్నవి; సృష్టి

సర్వదా వృద్ధియగుచున్నది. భూమి పూర్వస్థితి ఎన్నడు నొకేరీతిని లేదు. అందుచే సంపూర్ణసామ్య మేర్పడుటను లేదు. మధ్యజీవయుగపు ప్రాణులకును నూతనజీవయుగపు ప్రాణులకునుగల సామ్యముకన్న, భేదమేచాలయధికము.

ముఖ్యముగా నీరెండుకాలముల ప్రాణులకు మనః ప్రవృత్తిలోనే భేదముకలదు. ఈక్రొత్తయుగపు స్తనులు, కొంతవర కపక్షులును, తమపిల్లలవిసర్జింపక, వీనితో సంపర్కము కలిగియుండెను. సరీసృపములు సాధారణ ముగా తమగ్రుడ్లజోలికి బోక, వీనినివిడచి తమదారినిపో వును. ఆగ్రుడ్లు తమంతతామే పొదిగి, పిల్లలుకావలెను. సరీసృప శిశువుకు సాధారణముగా తనతల్లిదండ్రులగూర్చి యేమియు దెలియదు; దానిజ్ఞానము స్వానుభవముతోనే ఆరంభమై, తనతోనే అంతరించును; తనశిశువులకు లభిం పదు; అది తోడిజంతువులతో సంప్రదించుట, వానిననుక రించి వానివల్ల సంగతులు నేర్చుకొని, కలసి పనిచేయుట ఉండదు; అది ఏకాకిజంతువు. అట్లుగాక స్తనులకు, పక్షు లకు, తమశిశువుల పోషణము ముఖ్యలక్షణము. వాని పిల్లలు శైశవమునుండి తమతల్లిదండ్రుల ననుకరించి, వాని చేష్టలను చర్యలను గ్రహించును; వానిధ్వనుల గనిపెట్టి జాగ్రత్తపడుచు, వానితో కలసి మెలసి పనిచేయును. పక్ష

స్పరసహాయముకలిగి, ఒకదానికొకటి లోబడియుండును. ప్రపంచమున బోధ్యజాతిజీవులు నవజీవయుగమందే మొదలిడెను.

నవజీవయుగపు మొదటిస్తనులు మామూలు, [illegible] వెనుకటిమాంసభక్షక దినోసారుల మాదిరిగాను, [illegible] ప్రశస్తముకాదు; కాని ముందువచ్చు శిలాయుగము[illegible] క్షించినకొలదిని, అన్నిస్తనులలోను సామాన్యముగా మెదటిబలను చాలవృద్ధియగుచుండినట్లు కనపడును. ఆయుగారంభమందే, ఖడ్గమృగమువంటి జంతువులుండెను. ఆకాలమందే యుండిన 'టిటానో థెరియము' అను మహామృగము తనచర్యల ఖడ్గమృగమును బోలియుండెను. [illegible] దశయగుటచే, దానిమస్తిష్కమిప్పటి ఖడ్గమృగముల మెదడి పదవవంతుకును తీసిపోవును.

మొదటిస్తనులు తమశిశువులను పాలిచ్చునంతే, వాని విడుచుచుండెను. కాని తల్లిశిశువులు తమపరస్పర భావముల గ్రహించి కలసియుండుటయే లాభకరమని గ్రహించియుండును; తమవెంతవచ్చు స్తనులు సమూహముగా తిరుగుచు, పరస్పరచర్యల గమనించుచు, ఒకొక్కదానికి కలుగు ప్రమాదముల, వానిచేష్టాశబ్దములబట్టి, కనిపెట్టుచుండినట్లు తోచును. ఈబుద్ధివికాసము వెనుకటియుగపు

వంశాస్థికజంతువులలో కనబడదు. సరీసృపములు చేపలు కూడ బృందములుగా నుండుట, వాటి స్వాభావిక-చోటనే పొదిగి ఏకస్థలముందుండుట, సంభవమే; కాని స్తనుల సంఘీభావమునకు కారణము పరస్పర ప్రీతియే గాని కేవల బాహ్యసంపర్కముగాదు.

సరీసృప ప్రపంచమునకు మనస్తనులకుగల యీ ముఖ్యభేదమును, సరిగా గ్రహించుట కష్టము. సరీసృపముల తీవ్రత, తృష్ణ, వాటిభయక్రోధములు, మనయూహల కతీతములు. వాటియుద్దేశము లేక భావ-చోదితములు, సహజోద్రేకరూపములు; మనస్తనుల యుద్దేశములట్లుండక, మిశ్రితములై, అనేకసందర్భముల చర్చచే నేర్పడుచుండును. స్తనజంతువులకు పక్షులకు, కొంతవరకు మనవలెనే, నిదానము, సానుభూతి సాంఘికబుద్ధి యుండును. అందుచే సాధారణముగ అట్టిజంతువులతో మనము సంబంధము పెట్టుకొనవచ్చును; బాధకలుగుచో, అరచియు, ముఖాదిచర్యలచేతను, అవి మనసానుభూతిని సంపాదించును. మనభావముల గ్రహించి లోబడి మనతోనుండునట్లు మనము వానిని పెంచి, మనవిషయమున నిగ్రహాసక్తులు కలిగించి, నేర్పవచ్చును. 'నవజీవయుగ' చిహ్నము గు యీనూతనచిత్తవికాసముచే, వ్యక్తులలో పరస్పర

సహాయము, సంప్రదింపు, మొదలైనవి. ఈ పరిణామము రాబోవు నూతనసాంఘికాభివృద్ధికి పూర్వరంగము.

ఈనవజీవయుగము గడచినకొలదిని, అప్పటి చరాచరప్రాణుల కిప్పటివానితో పోలిక హెచ్చగుచువచ్చినది.

ఇప్పటిప్రాణులతో పోలికలేని వికృతరూపములగు 'ఇంటాథెరస్' మున్నగు అప్పటి క్రూరమహామృగములు క్రమముగా నశించిపోయెను. కొన్ని పూర్వమృగముల స్వరూపము కాలక్రమమున మారుచురాగా, ఇప్పటిగుఱ్ఱములు, నీటిగుఱ్ఱములు, ఒంటెలు, ఏనుగులు, దుప్పులు, కుక్కలు, సింహములు, పులిజంతువులు, కలిగినవి. గుఱ్ఱము క్రమముగా పరిణామము నొందిన విధము, అప్పటి శిలాస్థాణువులచే, బాగుగ తెలియును. నవజీవయుగారంభపు 'ఈయోహిప్పస్' జాతిమృగము క్రమముగా మారి గుఱ్ఱమేర్పడెను; దాని అన్నిరూపముల చిహ్నములు దొరికెను. ఇట్టి 'లామా' జంతువులకును ఒంటెలకును జరిగిన పరిణామక్రమమును తెలిసినది. *

---

* భూమి పరిస్థితులలోను శీతోష్ణస్థితులలోను ఆయాయుగములందు ఇట్లు విపర్యయము కలిగి, తగుపాతవచ్చు యుగస్థితి ఇంతకు మొకటి స్థితికన్న వేరుగానుండుటకు, భూపరిభ్రమణకక్ష్య నియమముగా నుండకపోవుటకు, సౌరమండలములోని స్థితి కొంతకారణమే; కాని ఇంకను వేరేముఖ్య

కారణములుండును; కనుకనే ముందుస్థితి ఎట్లుండునో గ్రహించుటకు మన విజ్ఞానముపయోగించుటలేదు. భూమి తాను గిరగిరతిరుగుచు సూర్యునిచుట్టి వచ్చుచుండుటచే, సాలుకొకసారి సౌరమండలపు అన్ని భాగములను మనము చుట్టివచ్చుచున్నాము. ఇంతేగాక, సూర్యుడే స్థిరుడు స్వతంత్రుడు కాడు; తనచుట్టుతిరుగు మనభూమి అంగారకుడు మొదలగు గ్రహములు సౌరకుటుంబములోనివిగదా! కాని సూర్యుడును, మహాకాశమందలి 'గలక్టిక్ సిస్టం' అనబడు విచిత్రమహాచక్రములో నొక అంశము; ఈఅద్భుతచక్రములో సూర్యునివంటివి ఇంకను లక్షలకొలది నక్షత్రగోళములు పరస్పరాకర్షణగలిగి అగణ్యవేగముతో తిరుగుచుండును. అందుచే సూర్యుడును, (తన అంగములగు) సౌరకుటుంబపు గ్రహములుగూడ, అవశముగ నిరంతరము తిరుగుచు, అసంఖ్యదములకొలది మైళ్లదూరమందున్న ఏదో కేంద్రమువైపు అసంభావ్యవేగముతో పోవుచున్నాడు. (ఈగమనవేగము సెకండుకు అనగా క్షణమునకు 200 మైళ్లు అనియు, అద్భుతవిస్తృతిగల ఈమహాచక్రమున సూర్యుడొకసారి ఆవేగముతోచుట్టి స్వస్థలమునకు వచ్చుటకు 25 కోట్లయేండ్లుపట్టుననియు, సర్ జేమ్సుజీన్సుగారిఅభిప్రాయము) ఈచక్రగతిచే సూర్యునితోబాటు (సౌరకుటుంబపుదగు) మనభూమియు అట్టిమనోవేగముతో మహాకాశమందు మనకు తెలియవీలులేని క్రొత్తప్రాంతములకు పోవుచున్నది. ఇట్లు అమితవేగముతో పోవుచుండగా, కొంతకాలమునకు ఆప్రాంతములనూతనపరిసరముల ప్రవేశించుటచేతను, ఇతరమహాగోళముల సామీప్యముచేతను, సూర్యునిలోను భూమివాతావరణమందును భూమిలోపలను గూడ క్రొత్తపరిస్థితులు కలిగి, అందలి జీవకోటి స్థితిగతులు మారిపోవచ్చును; అందుచే ఆయుగస్థితిమారి, క్రొత్తపరిస్థితిచే నూతనయుగము కలుగవచ్చును. ఈఅద్భుత మహాచక్రగతిచే దీనిని నియమించు (మనకుతెలియని)

మహాకేంద్రపుసామీప్యమో, ఆప్రాంతపు మరియొక మహాశక్తియో, మన వాతావరణస్థితి మార్చి, భూమిపై జీవశక్తిని వృద్ధిచేయువచ్చును. ఆప్రభావముచే ఒక్కొక యుగముదాటిన కొలది క్రమముగా వెనుకటికన్న హెచ్చుమేధాబలము అంతశ్శక్తిగల క్రొత్త ప్రాణిజాలము ఉదయించుచున్నవని ఊహింపవచ్చును. ఇట్టి ప్రభావమున వెనుకటి యుగముల మృగజాతికన్న ఎక్కువజ్ఞానము నైతికశక్తిగల నరజాతి ఈయుగమున కలిగినట్లే, భావియుగములందు సృష్టివికాసమున ఇంతకన్న హెచ్చునైతిక మానసిక శక్తులుకలిగి మనకిప్పుడద్భుతముగ తోచు దేవజాతులు మన భూమిపై కలుగునేమో !

వానరయుగము.

జీవశాస్త్రజ్ఞులు ఈస్తనజాతిని కొన్నిశాఖలుగా విభజించిరి. వీటిలో నగ్రగణ్యమగు 'ప్రైమేటు' లను ప్రథమశాఖలో, 'లెమూరు'లు, కోతులు, తోకలేని వానరములు, మనుష్యకోటియు, చేరును. మొదట నీవిభజన ఆజంతువుల దేహాంగసామ్యమును బట్టియే చేయబడినవి; అప్పటికి వాటి మనస్తత్వముల పరిగణింపలేదు. ఈ ప్రథమశాఖ యెందుండివచ్చెనో, పురాతనశిలాదిపరీక్షచే తేలుట లేదు. ఈశాఖలోని లెమూరుకోతు లరణ్యములలోను, కొండముచ్చులు రాతిస్థలములందును, వసించును. ఈజంతువులు హఠాత్తుగా అణగి శిలాదులందు కప్పబడిపోవుట చాలయరుదు; ఈజాతివి తక్కినజాతులంత హెచ్చుగాను లేవు; అందుచే వీటిదేహశేషములు భూగర్భమున జిక్కి శిలాధాతువులలో జేరి మనపరీక్షకు దొరకుట కష్టము. గుఱ్ఱములు, ఒంటెలు మొదలగు జంతువులతాలూకు దొరికినన్ని దేహశేషములు వీటివి దొరకలేదు. కాని ఈశాఖ పురాతనవానరములు లేమూరులు నవజీవయుగారంభమందే (అనగా 4 కోట్ల ఏండ్లక్రిందనే) ఆరంభించెను; వాని

మెదడు అంగవిస్పష్టత లోటుగా ఉండి, ఇప్పటి యుగానికి తీసిపోవును.

ఈనవజీవయుగపు సంకులప్రాణిలోకము గూడ చివరకు క్షీణించెను. కూర్మయుగపు మహాజంతువులకు కలిగిన గతియే వీటికిని కలిగినది. ఇంకొకసారి మన ప్రపంచము హిమప్రళయముపాలై, చల్లబడిపోయెను; మరల కొంత వెచ్చనై, మరల చల్లబడెను. వెనుకటి ఉష్ణకాలపు నాడు లో తిరుగుచుండిన నీటిగుఱ్ఱములు, ఇతరమృగముల వేట . డిన ఖడ్గదంష్ట్రలగు భీకరశార్దూలములు, హిమప్రళయమున చాలవరకు నశించెను. రోమావృత దేహములుగ నొకజాతి ఖడ్గమృగములు, ప్రాచీనమతులు [illegible] భములు, ధవళమృగములును మాత్రము, [illegible] నిల్వగలిగెను. క్రమముగా శతాబ్దములు గడచి, ఆర్కిటిక్ ప్రాంతపు మంచుగడ్డలు ఉత్తరమునుండి దక్షిణముగా జారి వ్యాపించి, ఇంగ్లండులో థేమ్సునదివరకును, అమెరికాలో ఓహియోవరకు, వచ్చినవి. † తరువాత కొంతకాలము వెచ్చగానుండుచు, తిరిగి దేశములు తీవ్ర శిశిరములకు వచ్చెను.

---

† అనగా మన ఆసియాలో ఈ [illegible] ప్రాంతముతో ఆహద్దు సరిపోవచ్చును.

ఇట్లు మధ్యమధ్య వచ్చుచుండిన ఈ శిశిరకాలములను ప్రథమ, ద్వితీయ, తృతీయ, చతుర్థ, హిమయుగములనియు, వాటిమధ్యనుండిన వెచ్చని కాలములను 'ఇంటర్ గ్లేషల్ పీరియడ్స్' అనగా హిమమధ్యయుగములనియు, భూతత్వజ్ఞులు చెప్పెదరు. మన భూమిపై, ఆ హిమాఘాతచిహ్నములింకను కలవు. మొదటి హిమయుగము ఆరు లక్షల వత్సరములకు పూర్వమును, నాల్గవది 50,000 యేండ్లక్రిందటను, కలిగెను. ఈ దీర్ఘ శీతకాలమందలి పరమహిమముననే నరులభోలు మొదటిజీవు లవతరించెను.

నవజీవయుగమధ్యమందే, దవడలు, కాలినరములు కలిగి తోకలేక, కొంత నరచిహ్నములుగల కోతులుండెను. కాని ఈ హిమయుగములు వచ్చినపుడే, నరులని భ్రమింపదగిన వానరజాతి జనించెనని, అప్పటిపనిముట్లవల్ల తేలును. యూరపుఖండమున, 10 లక్షలు మొదలు 5 లక్షలలోపు ఏండ్లక్రిందటివి, కొన్ని పూర్వపురాళ్లు (పనిముట్లుగాను, ఆయుధములుగాను, ఎవరో చెక్కినవి) కలవు. ఈవస్తువుల 'ఎయొలిత్తు'లు అనగా ఉదయశిలలందురు. యూరపులో వీటి నిర్మాతలదేహశేషములు లేవు. ఆ యుపకరణములేయున్నవి. నరులుకాక, సూక్ష్మబుద్ధిగల వానరములే, వాటిని నిర్మించియుండవచ్చును. జావాద్వీప

ములోని 'ట్రినిల్' అనుచోట, ఆ కాలపు పురాతనవస్తువులలో నొక నరవానర కపాలమును, పళ్లు నరములు కోతుల మెదటికన్న పెద్దమెదడును కలవు. వీనికి నిలిచి నడచినట్లు చిహ్నములుకలవు. 'గచ్ఛన్నగవాసులు' అనబడు ఉదయశిలానిర్మాతలగు ఈ జాతి జీవుల సమా[illegible] అస్థిపుంజము మాత్రము మనకు మిగిలినది.

ఇక రమారమి 2½ లక్షల యేండ్ల క్రిందటికి వచ్చిన తరువాతనే, నరులబోలు జాతిచిహ్నములు మనకు తిరుగ కనబడును. అవి వెనుకటివానికన్న నెక్కువ వృద్ధిపొందినవి; అప్పటిపనిముట్లు ఉదయశిలలకంటె నెక్కువవి, మంచి పనితనముగలవి, ప్రస్తుత మనుష్యజాతులకన్న [illegible]. తరువాత (జర్మనీప్రాంతపు) 'హీడిల్‌బర్గు' నగరమునకు దగ్గర యిసుకగుంటలో, ఆకాలపు గడ్డములేని దవుడయెముక ఒకటి దొరికినది. ఇది నరులదానికన్న చాల బరువుగా సన్నముగా నుండుటచే, ఇతను నాలుక తిరిగి విస్పష్టముగా మాట్లాడుటకు వీలుకలిగియుండదు. ఈ యెముకనుబట్టి, ఆ కాలమున మన నరులకన్న బలీయులై, నరతుల్యులై రోమావృతులు అగు నొక నారసింహజాతివా రుండిరని, వైజ్ఞానికు లూహించుచున్నారు. ఈజాతికి "హీడిల్‌బర్గు" నరు డందురు. ఈదవుడ నరము మనకు వినోదము, ఆవేదము,

కలిగించును. దీనిని చూచిన, అప్పటిపురుషుల ఆకారము, మసిపట్టిన యద్దములోనుండి చూచినట్లుండును. అప్పటి శీతలమహాగహనములలో ఖడ్గదంష్ట్రములగు ఆ ఘోర శార్దూలముల నోటినుండి తప్పించుకొన నిడుములబడుచు, ఈ 'హీడిల్బర్గు' నరుడు నిబిడారణ్యమధ్యమున రోమావృత ఖడ్గమృగముల గనిపెట్టుచు తిరుగుచుండెనని తలప వచ్చును. ఇంతకన్న నితనిగూర్చి తెలియదు; కాని యీతడు భేదించి తయారుచేసుకొన్న పనిముట్లు మాత్రము నిల్చియున్నవి. ఆంగ్లదేశపు సస్సెక్సులోని 'పిల్టుడౌను' వద్ద నింకను చమత్కారమగు జంతుశేషములు కలవు. ఇవి 'హీడిల్బర్గు' నరములకన్న పూర్వపువని కొందరు తలచిరి. కాని, ఇవి ఒకలక్ష లక్షన్నరయేండ్లవే యని తోచును; దీనికపాలము వానరముల పుర్రెకన్న చాల పెద్దది, దీని వద్ద దొరకిన చింపాంజినిబోలు దవుడయెముక దీనిదగునో, కాదో, తెలియదు; ప్రక్కనొక్క యేనుగనరము గబ్బిలపురూపుగా నేర్పుతో చెక్కి, అందులో నొకకన్నము గూడ దొలిచియున్నది. దీనిపై దుప్పితొడ నరమొకటి అమర్చియున్నది. ఇట్లు నరములలో రంధ్రము గావించిన దెట్టిజంతువు ? వైజ్ఞానికులు దీనికి 'ఇయాంథ్రపస్' అనగా 'ఉదయనరుడు' అని పేరిడిరి. ఇది 'హీడిల్బర్గు' వానరుని

కీని తోకలేని కోతులకుగూడ, భిన్నము; ఇట్టిది మరి యొకటి దొరకలేదు; చకిముకిరాతితోను, యితర శిలల తోను వీరుచేసిన చక్కని పనిముట్లు మాత్రము భూమిపై మట్టిలోను, కంకర నేలలోను, లక్షయోగ్యముగా వ్యాపించియున్నవి. ఇందు ఉదయశిలలేకాక, కత్తులు, చేతిగొడ్డళ్లు, బల్లెములు, విసరివేయురాళ్లు, ప్రాచీనవస్తుశోధకులకు దొరకినవి.

ఇప్పుడు మనము నరజాతిని సమీపించితిమి. నరుని బోలియు యథార్థనరుడుగాని 'నియాండర్తలరు' అను ఇంకొక విచిత్రజాతిని రాబోవు అధ్యాయమున గమనించెదము. మన నరజాతివారి 'హోమోసేపియన్స్' [illegible] ఏవంశమునుండిగాని, ఇయాస్త్రపసునుండిగాని, ప్రత్యక్షముగ సంభవించిన [illegible] నికులెవరును చెప్పరు. వీనికి నరులతో [illegible] మాత్ర మున్నది*

*పూర్వముండిన కొన్ని విచిత్రజంతువులు అప్పటిశీతోష్ణపరిస్థితి హఠాత్తున తీవ్రముగా మారగానే నశించిపోవుట సహజము; మన దేశ మునను 'మామతు'లబోలు తెల్లని దీర్ఘవక్రదంతములుగల గజజాతియు కొన్ని మహాజంతువులు, మహోగ్రరూపములగు శరభాదులును, పూర్వ ముండినవి, ఇప్పుడులేవు; పూర్వము హిమాలయసానువులందు ధారాళము గా సంచరించిన మృగరాజగు సింహము మనదేశమున నశించిపోయి నట్లే గుజరాతులో మాత్రము సకృత్తుగా కలదని వాడుక. పూర్వము

పశ్చిమహిమాలయములందును అస్సాములోను తోకలేని కోతులుండి నట్లు శిలాధాతువులలో నిదర్శనములు కలవు. ఇవి ఆఫ్రికాలోనున్న చింపాంజిగొరిల్లాలను మలయాప్రాంతమందలి 'ఒరాంగుటాంగు'ను చాల వరకు బోలియుండును. వాతావరణమున నిట్లు తీవ్రముగ కలుగుమార్పుకు సరుదుకొనలేక అట్టిపూర్వజంతువులు నశించినవి. ఐనను అత్యుష్ణస్థలము లందు వివిధప్రాణు లున్నట్లే అతిశీతస్థలములగు ధ్రువప్రాంతములయొద్దను ఆప్రాంతములకు అనుకూలములగు శరీరనిర్మాణముగల చిత్రవిచిత్ర జంతువులు కలవు. దక్షిణ ధ్రువప్రాంతపు సముద్రమునందు ఇదివరకెన్నడును లోకమునలేనంత మహాకాయముగు తిమింగిలజాతి అక్కడ నాచును క్షుద్రజంతువులను దిని బ్రతుకుచున్నటుల ఇటీవలనే కనుగొనబడినదట; సముద్రపుఅడుగున కాంతియుతములగు విచిత్రజంతువులుకలవు. ఆయా దేశకాలపరిస్థితుల కనుకూలమగు శరీరములతో అన్నిప్రాంతములందును జీవకోటి వ్యాపించియుండుటే భూమిపై అనుభవసిద్ధము.


నియాండర్తలర్, రొడిసియను నరయుగము
(నారసింహాయుగము)

నాల్గవ హిమయుగపు, అనగా సుమారు యేబది వేల యేండ్ల క్రిందటి, ఒక నరసముని దేహావశేషములు, ఆతడు నిజముగా నరుడే యని ఇటీవలివరకు తలచిరి; దాని పుర్రెలు, నరములు దానిపనిముట్లు దొరికినవి. ఆజంతువు నిప్పు గూడజేసుకొని, చలిబాధ లేకుండ గుహాలలో నివసించును. అవి జంతుచర్మములగూడ ధరించి, మనవలె కుడిచేతి అలవాటును కలిగియుండెనని తోచును.

కాని యిదియు నిజమైన మనుష్యుడు కాదని శాస్త్రజ్ఞులు నిర్ణయించిరి. ఇవి ప్రధమశాఖ కాని ఉపశాఖ; వీటిదౌడలు బలుపై బాగుగ ముందుకు వచ్చి యుండును; లలాటము దిగి, దట్టమగు కనుబొమలు కలవు. మన బొటనవ్రేళ్లతోవలె, వానితో మిగిలిన వ్రేళ్లను నొక్కిపట్ట వీలు లేదు. వీని కంఠనిర్మాణమునుబట్టి వెనుకకు మెడవంచి పైకి చూడవీలు లేదు. అవి తల ముందుకు, క్రిందికి, వంచుకొనియుండును. వాటిగడ్డము లేని దౌడవరు ములు నరులవాటివలెగాక, "హీడిల్బర్గు" దౌడనరములు బోలియున్నది; పండ్లలోను చాల భేదముకలదు; దౌడ

పండ్లు మన దౌడపండ్లకన్న క్లిష్టతరముగనున్నవి. వానికి మనకుండు కోరపండ్లు, అట్టి దంతములు, లేవు. పుర్రెవైశాల్యము మనవలెనున్నను, వీని మెదడు వెనుక పెద్దదిగను, ముందర చిన్నదిగను, ఉన్నది. దాని నిర్మాణమును వేరు. అవి నరజాతిజనకములు కావు; వాని మనశ్శరీరములు నరులవానికన్న వేరు. ఈప్రాణులిప్పుడు లేవు. వీనిపుర్రెలు, నరములు, 'నియాండర్తల్'లోను, ఇతరస్థలములందును, దొరికినవి. అందుచే వీనికి 'నియాండర్తల్' నరులని పేరు కలిగినది. ఈరకపువారు యూరపులో చాల శతాబ్దముల వరకుండి యుండిరి.

అప్పుడు మన ప్రపంచపు శీతోష్ణస్థితి భూఖండ విభజన, ఇప్పటికన్న కొంతభిన్నము. యూరపుఖండమున మంచుగడ్డలు (లండనువద్దనున్న) థేమ్సునదివరకును జర్మనీ మధ్యకును, రష్యాలోనికి నావరించియుండినవి. ఆంగ్లభూమి ఫ్రాన్సుతో కలసి మధ్య జలము లేకుండెను. అప్పటికి మధ్యధరాసముద్రమును, ఎర్రసముద్రమును, మైదానపు లోయలుగ నుండినవి. వీనిలో లోతైనచోట్ల మాత్రము సరస్సులేర్పడియుండవచ్చును. ప్రస్తుతపు నల్లసముద్రమునుండి, దక్షిణరష్యాగుండా, మధ్య ఆసియా లోపలివరకు, వేరొక గొప్ప భూమధ్యసముద్ర ముండినది; స్పెయిను, యూరపు


చతుర్థ హిమయుగాంతమున యూరపు పశ్చిమఆసియాల దృశ్యము
(సుమారు 50,000 ఏండ్లక్రితము.)
మంచుగోడలు
భూమి
నీరు
మంచు
ప్రస్తుతతీరము
జగత్కథ

దక్షిణభాగముగూడ, అతిశీతలముగనుండెను. ఉత్తరఆఫ్రి కాకు వచ్చినప్పుడుమాత్రము, సమశీతోష్ణముగ నుండెను. అప్పటి దక్షిణయూరపులో చిన్నసముద్రతీరముల చల్లని మైదానములయందు, రోమావృతములగు హస్తులు ఖడ్గ మృగము, మహావృషభములు, తెల్లనక్కలు, వేసవిలో ఉత్తరముకు, శీతకాలమున నింకను దక్షిణమునకు, వచ్చి పోవుచుండెను.

ఇట్టిపరిస్థితులలో నియాండర్తలు నరుడు చిన్న మృగములజంపియు, కందమూలఫలముల గొనియు, ఎట్లో జీవించుచుండెను. వానిచదునైన కీలదంతములబట్టిచూడ, శాకాహారియై మూలములను మొలకలను ఎక్కువగా తిని, నములుచుండెనని తోచును. కాని వానిగుహాలలో మహామృగముల కొవ్వుగల పెద్దఎముకలు, కొవ్వునిమిత్త మై పగులగొట్టబడియున్నవి. ఆ క్రూరజంతువుల నెట్లాని చంపలేక, ఏనదిమూలనో నక్కియుండి, బల్లెములతో పొడిచిరో, వాటిదారిలో గోతుల ద్రవ్వియుంచి పట్టి రో, లేక భీకరమృగములు తమలో పోరాడి, కొన్ని చనిపోగా, వెనుకనుండి నక్కవలెచేరి, ఆశవముల దనగు హాలలోనికి గొంపోయిరో, తినియుండును; లేక చిర

కాలము శాకాహారియయ్యు, దుర్భరశీతలపరిస్థితులందు, జంతుమాంసముకై వానిజంపి తినియుండవచ్చును.

రోమావృతుడై భీకరుడగు ఈనారసింహుడు, నిల్చి నడుచుటకు కాళ్లు చేతులుగూడ నుపయోగించెను; ఒంటరిగనో చిన్నకుటుంబముగనో సంచరించియుండును; అతని కుండిన దౌడతో మనుష్యులవలె మాటాడ వీలులేదు.

వేలకొలదియేండ్లీనారసింహజాతియే శ్రేష్ఠజాతిగ నుండెను. తరువాత 30 లేక 35 వేల యేండ్లక్రిందట శీతోష్ణస్థితి బాగుపడెను; అంతట దక్షిణమునుండి అంతకన్న జ్ఞానవంతులు సంభాషణశీలురు పరస్పరసహకారులు నగు, ఇతరశాఖవారువచ్చి, వీరిని వీరిగుహాదులనుండి లేవగొట్టిరి. ఉభయజాతుల కొకేరీతి యాహారమగుటచేకూడ, పోటీ అధికమైయుండును. ఈక్రొత్తవారు దక్షిణపువారో తూర్పువారోగాని, 'నియాండర్తలరు'ల వెంబడించి, రూపుమాపిరి. వారు నరజాతివారే; వారిమెదడు, బొటనవ్రేళ్లు, మెడలు, పండ్లు, కేవలము మన అవయవముల పోలియున్నవి. 'క్రొమాగ్నను' వద్దను, 'గ్రిమాల్టు' వద్దను కనపడిన వీరి అస్థిపంజరములు, ఇప్పుడున్న ప్రథమ నరశేషములు; ఈరీతిగా శిలాశేషములందు మనజాతి స్పర్శకలిగి, ఇకనుండి మానవచరిత్ర ప్రారంభమైనది.

అప్పటికింకను శీతముగనున్నను, ప్రస్తుతపు ప్రకాంత ముసకు కొంతపోలిక కల్గినది. హిమయుగకాలపు మంచు మరల తగ్గి, ఫ్రాంసు స్పెయిను దేశములందావరించిన ఘనశిఖారిణములుపోగా, ఆస్థలములు తృణసస్యయుతములై సమ్మతముల కొలది, ఆప్రాంతములందు అశ్వబృందములు వ్యాపించినవి. ఇదివరలోనుండిన 'మ్యామత్' మృగములు ఉత్తరప్రాంతము లకు తొలగి, క్రమముగా క్షీణించిపోయినవి.

శుద్ధనరజాతి భూమిపై మొదట నేప్రాంతమునజనించెనో తెలియదు. దక్షిణాఫ్రికాలోని 'బ్రోకెన్ హిల్' అను చోట విచిత్రరూపముగు పుర్రె, కపాలశకలములు, 1921 వేసవిలో దొరికినవి. ఇవి యింతవరకుగల 'నియాండర్తలు' లకును,: శుద్ధమనుజులకును, మధ్యరకముగు నొకమానవ జాతివి. మెదడు నియాండర్తలను దానికన్న ముందరపెద్ద దిగను, వెనుకటిభాగము చిన్నదిగను నుండి, మనవాటిని పోలియున్నవి. కపాలమును మనదానివలెనే, వెన్నెముకపై సరిగా నిలచియున్నది; పండ్లు, నరములు, మనలకువలెనే యున్నవి; కాని మొగము పెద్దకనుబొమలతో నమునర్తల నుండి, రోమపంక్తితో కోతికివలెనుండియుండును. ఈ రొడీసియను నరుడు 'నియాండర్తలు'నికన్న శుద్ధనరునకువ పోలియుండును. ఈరొడీసియను శాఖగాక, నరవానర

జాతులమధ్య నింకనెన్నియో ఉపశాఖలు, హిమయుగారం
భము మొదలీమధ్యభాగమున, కలిగి యుండవచ్చును.
శుద్ధనరుడు వీరందరికి వారసు, వీరి వినాశకుడు అయ్యెను.
ఈరొడీసియను కపాలము మిక్కిలి పురాతనము కాదే
మో; ఇప్పటికింకను దానిసరియగుకాలము నిర్ధారణ
కాలేదు. ఈజాతి దక్షిణఆఫ్రి. కాలో నిటీవలివరకు నశింపక
మిగిలియుండవచ్చును.



నరజాతియారంభము (పాషాణయుగము.)

వైజ్ఞానికుల కిప్పటికి తెలిసినంతవరకు, కేవలనరుల మొదటిచిహ్నము పడమటి యూరపులో (అందుముఖ్యముగ ఫ్రాంసు, స్పెయినులలో) దొరికినవి. ఈ రెండుదేశములలో, ప్రధానముగ స్పెయినులో, 30 వేలయేండ్లక్రిందటి నరుల నగములు ఆయుధములు, రేఖలుచెక్కి తయారుచేసిన ఎముకలు, శిలాచిత్రములు కనబడినవి.

అనేకపరిశోధకులు అన్నిశాపటుల పురాతనవస్తువులను పూర్తిగ పరీక్షించినమీదట, ప్రసానమునకు పురాతత్వజ్ఞులింకను ప్రవేశింపని ఇతరదేశములలోనుగూడ పరిశోధనలు జరిగినమీదట, ఇంకను చాలఋజువులు దొరకును. ఇప్పుడున్నవి బహుస్వల్పము. ఈవిమర్శలింకను ప్రారంభదశలోనే యున్నవి. ఆఫ్రికా ఆసియాలలో చాలభాగములింతవరకు విజ్ఞులెవరును చూచి పరిశోధింపలేదు; కొన్నిప్రదేశములకు వెళ్ళనేలేదు. అందుచే నరజాతి పశ్చిమయూరపులోనే ఆరంభించెనని నిశ్చయించుట పొరపాటు. అన్నిటికన్న ప్రాచీనములగు నరదేహచిహ్నములు ఆసియా ఆఫ్రికాలలోను, ఇప్పుడు సముద్రమగ్నములై యున్న ప్రాంతములందును ఉండవచ్చును. ఒక్క పన్నుమాత్రమే తప్ప

ప్రథమశాఖజీవులు అనగా తోకలేనికోతులు మహావాన రులు నియాండర్తలీయులు ప్రథమనరులు అమెరికాలో నుండిన చిహ్నమేమియు దొరుకలేదు. అందుచే నిచ్చట అమెరికావే రెత్తలేదు. పూర్వార్ధప్రపంచమందే యీజాతి యంతయు నుదయించెను. ప్రాచీన శిలాయుగాంతపు నరులు బెహరింగు జలసంధివద్ద పూర్వముండిన భూభాగముమీద (ఆసియాలో ఆగ్నేయమూల) నుండినడచి, అమెరికా ఖండములోనికి ప్రవేశించియుందురు. యూరపులోని యీ మొదటి నరజాతిలో, ఆనాటికే అధమము రెండు ముఖ్య శాఖలుండినట్లు కనపడును. వీరిలో నొకశాఖవా రున్నత కాయులు; వీరిమెదడు పెద్దది; వీరిలో నొక స్త్రీపుర్రె ఇప్పటి మామూలుమనుష్యుల కపాలముకన్న పెద్దది. ఒకపురుషుని కంకాళపుఎత్తు ఆరడుగుల పైగానున్నది, వారి శరీరాకారము ఉత్తరఅమెరికా ఇండియనుల బోలి యున్నది. ఈనరదేహశేషములలో మొదటివి 'క్రొమగ్న ను' అనుచోట దొరకినందున, ఈశాఖనరులకు 'క్రొమ గ్నర్డు'లని పేరిడిరి. వా రనాగరకులైనను, ఉన్నతులై యుందురు. గ్రిమాల్ట్ గుహాలోని రెండవజాతివారు నీగ్రో జాతివారు, ఇప్పటి ఆఫ్రికను 'బుష్మనులు' 'హాటెంటా టు'లు ఈశాఖవారు. మనకు తెలిసియున్న ప్రారంభదశ

లోనే మనుష్యులెల్లు రెండు భిన్నజాతులవారుగా నుం డుట చిత్రము; వీరిలో మొదటిశాఖ ప్రపంచపు తూర్పు ఉత్తరభాగములనుండి వచ్చిరని గోధుమవన్నెవారని, రెండవశాఖవారు దక్షిణ మధ్య ప్రాంతములనాగు నల్లని వారని, ఊహింతురు. కాని అట్లు నిర్ణయించుటకు ఆధా రము లేదు. సుమారు 40 వేలసంవత్సరముల క్రిందనుండిన యీ అనాగరకులు నత్తగుల్లలతో కంఠహారముల జేసికొనిరి; దేహమున పచ్చలు పొడుచుకొనిరి; అస్థిమూర్తులను శిలా విగ్రహములను తయారుచేసుకొనిరి. వానిపైనను, చక్కని రాతినేలలపైనను, వారుచెక్కిన విగ్రహాదిచిత్రములు వి కృతములుగ నున్నవి; వానిలో నేర్పు పనితనము మాత్ర ముగలవు. వీరియుపకరణములు నియాండర్తలులు వాని కన్న చిన్నవై, రకరకములుగానున్నవి. వీరప్పటికి మచ్చిక బయళ్ల చరించు గడ్డముగల అశ్వములను, అడవిదున్న లను, వేటాడి జీవించుచుండిరి. వారు 'మామత్తు'లను రోమావృత గజముల మనోహరచిత్రముల లిఖించిరి. ఒక సందిగ్ధచిత్రము బట్టిజూడ వాని నీనరులు మాటువేసి చంపి నట్లు తోచును.

వారీటెలతో రాళ్లతో వేటాడిరి; కాని విలు విద్య అలవడినట్లులేదు. అప్పటికి వారు జంతువుల మచ్చిక

చేయుటయు లేదేమో! వీరికి కుక్కలు లేవు. కఱ్ఱము పెట్టినట్లుండు గుజ్జమునకు చర్మము చుట్టినట్లు కొన్నిచిత్రములుకలవు; కాని, ఆదేశకాలముల గుఱ్ఱములు నరవాహనము లగుటకు వీలుండదు. అవి పెంపుడువైనను, వానిని వెంటదీసికొని పోయియుందురు; జంతుక్షీరము త్రాగు ప్రకృతివిరుద్ధాభ్యాసముకూడ వారికింకను కలిగియుండదు. వారు గృహముల నిర్మింపక, చర్మములతో డేరాలు వేసుకొనియుండిరు; మట్టిబొమ్మలుచేసుకొన్నను, కుండలు చేసుకొనుటలేదు; పచనపాత్రలు లేనందున, వంట యింకను లేదో, లేక, అగ్నిలోనే వేపుచుండిరో! వారికి వ్యవసాయము, గంపలల్లుట, బట్టలనేత, తెలియదు. చర్మము బొచ్చు తప్ప, వేరు దేహాచ్ఛాదనలేదు.

ఈ జాతివారు యూరపుమైదానములలో నిట్లు రమారమి నూరుశతాబ్దులుండి, ఇంతలో శీతోష్ణస్థితి మారగా, ఆస్థలముల విడచిరి. శతాబ్దములు గడచినకొలది, ఎండ, వాన హెచ్చుచుండెను. ధవళహరిణములు, వీని వెనుక కారెనుములు, గుర్రములు ఈశాన్యప్రాంతములకు పోయెను. మైదానములందు మహారణ్యములేర్పడి, ఈజంతువులకు బదులు, ఎర్రదుప్పిలు వచ్చినవి. క్రొత్తపరిస్థితులలో క్రొత్తపనిముట్లు వాడుకలోనికి వచ్చెను. నదులందును,

నరమ్మలందును, నరులు ముఖ్యముగా వేరుల బట్టుచుండిరి. నరములతో చక్కని పనిముట్లు చేయుబడెను. ఆకాలపు నరముల సూమలు తరువాత 'రినాసెన్సు' †కాలమువర కున్న వాటికన్నను, ప్రశస్తములు; అట్టిసామాగ్రి యెవరు లకుగూడ నెన్నడును లేవు, అని 'డిమార్టెట్టి' చెప్పియు న్నాడు.

రమారమి 15 లేక 20 వేలయేండ్లక్రిందట, దక్షిణ స్పెయినులోని కొకసూరసశాఖ మనుష్యులు ప్రవేశించిరి. శిలాతలములపైన వారు చిత్రించిన చమత్కారచిత్రములిప్పటికి నున్నవి. ఈబొమ్మలున్న "మాస్ డ్ అజిల్" అను గుహనుబట్టి వారిని 'అజిలియను' లనుచున్నాము. వీరు ధనుర్ధరులు; శిరములందీకల ధరించిరి. చిత్రలేఖనముగాక సంకేతచిత్రములగూడ వ్రాయుచుండిరి. మనిషిని సూచించుటకు పెద్ద నిలువుగీత, రెండుమూడు చిన్న అడ్డుగీతలును, లిఖించిరి. చిహ్నము లిట్లారంభించినవని తోచును. ఒక తేనెపట్టున కిద్దరుమనుజులు పొగబెట్టుచున్నటు లొక చిత్రముగలదు.

† యూరపులో క్రీ. శ. పండ్రెండవ శతాబ్దముపైబడిన [illegible] విజ్ఞానము శిల్పకళ క్షీణించినవి. తరువాత 16 వ శతాబ్దమున [illegible] జ్ఞానము కలిగెను. ఈపునర్విజ్ఞానమునే యూరపుచరిత్రలో 'రినాసెన్సు' అందురు.

వీనిపనిముట్లు చెక్కిన రాతివగుటచే, వీరిది 'పూర్వశిలా'యుగమని చెప్పుచున్నాము. సుమారు 10, 12 వేల యేండ్లక్రిందట, యూరపున కింకొక క్రొత్తజాతివచ్చెను. ఈక్రొత్తమనుష్యులు పనిముట్లను చెక్కి, వానినినూరి, నునుపుచేసెడివారు. వీరు వ్యవసాయ మారంభించిరి. ఇట్లు 'నవశిలా'యుగము మొదలిడినది.

మారుమూల ఆస్ట్రేలియా ఖండమునకు దక్షిణమున నున్న టాస్మేనియా ద్వీపములో, మనుజులందరికంటె హీనమగు మనశ్శరీరములుగల, ఒక అనాగరకజాతివారు నూరేండ్లక్రిందటి వరకుండుట చిత్రము. ఈజాతివారెవరు నిటీవల యూరపులో లేరు. భూతలపు మార్పులచేత ఇతరులతో నీటాస్మేనియనులకు రాకపోకలు లేక, వీరి యాచారాదు లాస్థితిలోనే నిల్చిపోయినవి. వీరు వృద్ధియగుటకుబదులు, క్షీణింపజొచ్చిరి. యూరపియను అన్వేషకులకు వీరు కనబడునరికి, వీరు నత్తలను నీచజంతువులను బట్టి తినుచు, గృహములులేక చెట్లక్రిందను, తిప్పలమీదను వసించుచు, హీనస్థితిలో నుండిరి. వారు మనవంటి మనుష్యజాతివారే. కాని ప్రథమనరజాతికుండినంతయైన హస్తనైపుణ్యము వీరికిలేదు. *

---

* నరజాతి మొదట ఏప్రాంతమందుండెనో తెలియనట్లే, మొదటి నరజాతి యెట్లుండెనో నిర్ణయించుటయు కష్టమే. మనదేశపు నేపాళము

మున్నగు కొన్ని హిమాలయప్రాంతములందు, ఇంక చాల ఇతర ప్రదేశములందు, ఇంకను పరిశోధనలు జరుగలేదు. నాగరిక కాలమునకు వేలకొలది ఏండ్లక్రిందటనే జనసంచారముండినట్లు దక్షిణ భారతదేశపు (తిరునల్వేలి జిల్లాలోని) అడిచనల్లూరును మద్రాసుపురప్రాంతమును హిమాలయప్రాంతము మొదలగుచోట్లను దొరికిన ప్రాచీన శిలాయుధములు నిదర్శనములు సూచించును. అతిపురాతన కాలమునుండి పశ్చిమపంజాబు ప్రాంతమున మనుష్యజాతి యుండినట్లు కొన్ని నిదర్శనములు కనబడినవి. ఆ ప్రాంతమున పరిశోధనలు జరిగించుటకొరకు అమెరికను పురాతత్త్వవేత్త [illegible] మన భారతదేశమునకు వచ్చెను. మన దేశమున ఈ పరిశోధనలిప్పుడే ఆరంభమైనవి. పూర్వము నరజాతి ఆరంభకాలమునకు ఆఫ్రికాకును మన దక్షిణభారతదేశమునకు భూసంబంధముండెను. ఆ యారంభకాలపు మరుగుజ్జుమనుష్యులు ఆఫ్రికాలో నుండిన చిహ్నములు కలవు. ఆఫ్రికా ప్రాణుల బోలునవి మనదేశమందును కలవని కొందరు సూచించుచున్నారు. సస్తనజాతులు పక్షులు ఆరంభమున చాల చిన్నవిగా నుండినట్లే, మొదటి నరజాతి వారి శరీరములు అల్పములుగనే యుండెడివేమోనని తోచును. అట్టిచో, ఈ ఆదిమనరకాలమును 'వామనయుగ' మని చెప్పవచ్చును.

ఆదిమజ్ఞానము.

ఆదిమజనులు ఊడుపులు కోతలు లేక వేటతోనే కాలక్షేపమొనరించిరి. అట్టివారి ఆలోచనలు వినోదకరములై యుండును; ఆమనోభావములు లిఖితముకానందున నవి కేవలమూహ్యములు.

వానిని వైజ్ఞానికులు శ్రమపడి అనేకాధారములపై నిర్ణయించిరి. చిన్నపిల్లల భావములు అహంకారయుతములు; అవి సాంఘికజీవితపు అవసరములబట్టి నిస్తబ్ధములై మారుచు, మిశ్రితములగుచుండును. ఈసంగతిని క్రొత్తగా చర్చించి తెలుపునది 'సైకో-ఎనాలిసిస్' అనబడు భావపరిశీలనశాస్త్రము. దానివలన ఆదిమజనుల సాంఘికచరిత్రనుగూర్చి కొన్నిసంగతులు తెలసినవి. ప్రస్తుతము అక్కడక్కడ మిగిలియున్న వన్యజనుల భావములను వారియభ్యాసాచారములను చూచియు, కొన్నిసంగతుల గ్రహింతుము; ఆధునికనాగరకులలోను పూర్వపుమూఢవిశ్వాసములు, కొన్నికొన్నిగాథలును, పూర్వకథలునుగూడ, అనుశ్రుతముగా వచ్చుచున్నవి. అవియు ఆదిమజనుల మనోభావము లెట్లుండెనో సూచించును. ఆధునికకాలము సమీపించినకొలది, మనకున్న కొన్నిపురాతనచిత్రములు, శిలావిగ్రహములు.

సాంకేతికచిహ్నములుగూడ, అప్పటి జనుల చిత్తవృత్తి యెట్లుండెనో, వారి కేపదార్థములిష్టమో, తెలియజేయును.

ఆదిమజనులు మనపిల్లలవలె యూహాలచే విస్మయముల దమ మనస్సులో చిత్రించుకొనిరి. ఇప్పుడును పిల్లలు అజ్ఞానులు చేయునట్లే, వారు వస్తువుల యాకారముల మనస్సున భావించి, ఊహించి, అనునుబట్టి చరించుచుండిరి. ఇట్లు కొంతకాలమైనమీదట నే, నరులకు విచక్షణాజ్ఞానము కలిగియుండును. మూడు వేలయేండ్ల కిందటివరకు నరులలో నట్టి జ్ఞానశక్తికి ప్రాముఖ్యము కలిగియుండలేదు. ఇప్పటికిని సామాన్యజనులు ఊహాతు ప్రేరకముగు [illegible], [illegible] మందియో నిర్ణయించుభావము లనుసరింతురు. పూర్వకాలపు స్తనజంతువులు మొదట చిన్నకుటుంబములుగానుండి క్రమముగా మందలుగా నేర్పడెను. అట్లే ఆదిమజనులు, మొదట చిన్నకుటుంబములుగానే యుండియున్నారు. వారు తమ సహజగుణమగు అహంభావము లోబచ్చుకొని, నిగ్రహయుతులు కావలసివచ్చెను; వయస్సునచ్చినవారియెడ గూడ పితృభక్తి కనుబరచవలసియుండెను. తమతమ పిల్లవాండ్రపై సహజముగాకలుగు అసూయను ముసలివాండ్రు తగ్గించుకొనవలసి యుండెను. పిల్లలు తల్లిబోధనలోను

రక్షణలోను ఉంచుట సహజమే; కాని యౌవనము రాగానే తమతల్లిదండ్రుల వదలి స్వతంత్రముగ జీవింపవలెనని తోచును; ఆబుద్ధిమాని, ఏకాకిజీవనము నష్టకరమని వారు గ్రహించిరి. అందుచే యువకులు తల్లిదండ్రులతో ఏకకుటుంబముగనే యుండజొచ్చిరి; ఇట్లు క్రమముగా జనులలో సాంఘికజీవన మారంభించెను. ఇప్పటి వనచరుల 'టాబూ'లను ఆచారనియమములు చాలవరకిట్టి సాంఘికావసరములచే నేర్పడిన సంగతి 'జే. జె. ఆట్కిన్సను' అను ప్రతిభాశాలి యగు నరతత్వజ్ఞుడు తన 'ప్రైమల్ లా' యను గ్రంథమున వివరించెను. ఆతనినిర్ణయము, తరువాత మనఃపరిశీలన శాస్త్రజ్ఞుల సవిమర్శసిద్ధాంతములకు సరిపోయి, అందుచే దృఢపడెను.

పెద్దలపై నేర్పడు భయభక్తులు ఆదిమజనుల స్వప్నమందును ధ్యానమందును వృద్ధియై, క్రమముగా బలపడును; అట్టివి క్రమముగా ఆదిమనరుల మతమునకు గ్రామదేవతల పూజకు మూలకారణమయ్యెనని కొందరు మేధావుల యూహ. ప్రజోపకారులై అద్భుతశక్తియుతులైనవారి యందు, ఆదిమజనులు భయభక్తులతో నుండిరి. ఆశూరులు మరణించినతరువాతగూడ, కలలో జ్ఞప్తివచ్చుచుండుటచే, ఆభయభక్తులు వృద్ధియై, మహావీరుడగు తమనాయకుడు

చనిపోలేదనియు, ఐహికజీవితము మాత్రమే త్యజించి, దూరస్థలమున ఇంతకంటె అధికతరసౌఖ్యము అనుభవించుచు నున్నాడనియు, వాడు సహజముగ నమ్మును. నిద్రాస్వప్న భ్రాంతి, భయములు, పెద్దలకుగలుగు వానికన్న స్థిరముగాను స్ఫుటముగాను ఉండును. ఆదిమజులమనస్సును మన చిన్న పిల్లల మనస్సువలె నుండెను. ఇదిగాక వృక్షగిరిసీమావాసముచే, అట్టియుద్దేశములు ప్రతీకారబుద్ధులు జంతువులకును నుండుననియు, వానిలోను తమకు మిత్రులు శత్రువులగు అధిదేవతలుందురనియు, వారికి తోచియుండును; విచిత్ర విస్తృతాకారములగు శిలలు, కొండముఖములు, వివిధవృక్ష ములవంటివి, విశిష్టములుగాను భావనాప్రధానములుగాను తోచి, విరోధిగానో యిష్టములుగానో కనబడును; వానిని గూర్చి కలలు ఊహలు కలిగి, అనేక వానినిగూర్చి కథలు గాథలు ఏర్పడును. ప్రాచీనశిలాయుగపు మనుష్యులకిట్టి నమ్మిక కల్గియుండును; సంతతులు బాల్యమున ఊహా హెచ్చుగనుండినవారు గ్రహింపగలరు. జనులిట్టిగాథల లో కొన్నింటిని జ్ఞప్తియందుంచుకొని, మరలమరల చెప్పు చుందురు. స్త్రీలు తమపిల్లల కథలను చెప్పుచుండుటచే అవి అనుశ్రుతములై, ఐతిహ్యముగ నేర్పడును. ఊహాగల పిల్ల లనేకులు తమకిష్టమగు బొమ్మనో మృగమునో నరసను

ప్రాణినో కథానాయకునిగ నెంచి, కథలనూహించి చెప్పుచుందురు. ఆదిమనరులు నిట్లే చేయుచు, తమకథానాయకుడు యథార్థమైనవాడేయని విశ్వసించియుందురు. మనకు తెలిసిన ఆదిమజనులందరిలో మొదటివారు వాచాలురని తోచును. వారీవిషయమున 'నియాండర్తలు' వారికన్న భిన్నులు సౌకర్యవంతులుగ నుండిరి. నియాండర్తలీయులు కేవలము మూగవారు. ఆదిమనరులు కొన్నిమాటలు చెప్పుచు, అందుకు సంజ్ఞలను తోడుజేసుకొనియుందురు.

అడవిమనుష్యులకుగూడ గొంతకార్యకారణజ్ఞానముండెను; కాని దానికి తగువిచక్షణలేక, వారొకకార్యమును, దానియథార్థకారణమువిడచి, మరియొకదానితో ముడిపెట్టుచుండిరి. "ఇట్లుచేయుము, అట్లగును" అని ఆతడనును; "మీరొకశిశువున కొక కాయనిచ్చినమీదట, ఆశిశువు చనిపోవును", "వీరశత్రునిగుండెలదినిన, బలముగలుగును"; ఇట్లెక్కడనైన నొకసారి కాకతాళీయముగ జరుగవచ్చును; కాని ఎప్పుడును అట్లేజరుగునను భావము సరికాదు. అడవిజనులకుండు ఈ ఊహ భ్రమయేకాని, ప్రమకాదు. అది విచక్షణజనితముకాక, తరచు తప్పిపోవును; అది తర్కశాస్త్రసిద్ధముకాదు.

ఇట్టివానిలో చాలవరకు సరియైన కార్యకారణ సంబంధములు గ్రహించుట కష్టముకాదు. కొన్నిటిలో అనుభవముచే భ్రాంతి తొలగును. కాని జీవితసంగ్రామమున సమస్యలకు వారు యత్నముపై కొన్ని విచిత్రవిశ్వాసముల నేర్పర్చుకొనిరి; అట్టివి సరికావనుటకు ప్రత్యక్ష నిదర్శనమున్న గాని అవి తొలగవు. తమకాహారమగు జంతువులు మత్స్యములు సమృద్ధిగా దొరకుట ఆదిమ జనుల కవసరము. అట్టి కార్యానుకూలతకై, అనేకమంత్రములు, తాయెత్తులు, శకునములు, ఇత్యాదులందు వారికి దృఢవిశ్వాస ముండెను. వ్యాధి, మరణములు అడవిజనులకు ముఖ్యసమస్యలే. దేశము నంటువ్యాధులు వ్యాపించి యనేకులు చనిపోవుదురు; చాలమంది ప్రత్యక్ష కారణములు లేకయే దుర్బలులగుదురు. అజ్ఞానములో ఆదిమ జనులకు చిత్తవిక్షోభము, ఆతురత, వ్యాకులత, కలుగుచుండెను; స్వప్నములచే దేనినిగూర్చియో అపోహలుకలిగి, వారు పిల్లలవలె భయస్థులై, ఏజంతువో మనుష్యుడో కాపాడవలెనని యపేక్షించిరి. భయశీలురయ్యు వారిలో అనుభవ స్థైర్యయుక్తులైనవారు ఇతరులకు బోధకులు నాయకులునైరి. కొన్ని చిహ్నములు శకునములు శుభప్రదములని, కొన్ని హానికరములని, నిర్ణయించు మంత్ర

తంత్రజ్ఞులు వైద్యనిపుణులు కులగురువు లైరి. ఈనాయకులు స్వప్నఫలితములను భవిష్యత్తును చెప్పుచు, దుర్నిమిత్తముల దోషముల బోగొట్టి యదృష్టలాభము గల్గించుటకై, క్షుద్రమంత్రతంత్రముల నేర్పఱ్చుచుండిరి. ఆదిమమతమునందు ఆచారానుష్ఠానములే ప్రధానములు; కాని అందు యథార్థధార్మికభావము లేదు. అప్పటి మతగురువులు స్వచ్ఛందము అనుభవసిద్ధము అగు సూత్రములనే విధించుచుండిరి. *

* అనాగరికదేశములం దిప్పటికిని పైన చెప్పినభావములు ప్రబలముగా నున్నవి; అవి వారిసాంఘిక ధార్మికవిషయములందు ముఖ్యముగ గూడనున్నవి. ఇతరనాగరికదేశములందు చాలవఱకిని యిప్పుడు తగ్గినవి. కాని మనభారతదేశమందిప్పటికిని కొందరిలో అట్టిభావములు ప్రబలముగానే యున్నవనకతీరదు. ఆర్యులువచ్చునప్పటికే, ఆదిమజనులు ద్రావిడులు కలసి చిరకాలముండిరి; అందుచే, ద్రావిడులందరిలోను ఆదిమజనుల నమ్మకలు, భావములు పూర్తిగా వ్యాపించినవి; ఈమిశ్రితద్రావిడ నాగరికత భౌతికముగా చాల యుచ్చదశలో నుండుటచే, ఆర్యులనాగరికత దీనిని తొలగింపక, అందుకొన్నిమార్పుల మాత్రము కావించెను. తాయెత్తులవిశ్వాసము, శిలలందును కర్రదిమ్మలందును చెట్లయందును మనగ్రాములలో అజ్ఞానులకుండు మూఢభయభక్తులు, దయ్యములభీతి, అందఱెరిగినవే. మంత్రశాస్త్రములందలి కొన్నిభావములు శత్రుసంహారమునకై చేయు మంత్రోచ్చాటనలు, అభిచారహోమములుగూడ,ఇట్టివే. అధర్వవేదమందలి చాలమంత్రతంత్రములం దీభావములు ప్రాముఖ్యము వహిం

-చియున్నవి. (అథర్వసంహితలో చాలప్రాచీనమైన ప్రాచీనార్యులలో గూడ క్రిందితరగతులలో కొంతవరకు క్షుద్రమతములు మొదలగునవి కొలదిగా నుండినవి; కానిచాలవరకు ఆదిమజ్ఞానమునకు చెందిన యజ్ఞాదులందు ప్రభావము గూడ ఈగ్రంథమునందు స్పష్టముగా నున్నదని విమర్శకుల అభిప్రాయము. ఇతరనాగరిక దేశములలో వలెనే, మనదేశమున నూటికి 92 మందికి అక్షరజ్ఞానముగూడ లేదు. విద్యలేని వారిలో గూడ నేటికి విద్యావంతులు చాల తక్కువ కనుక ఇట్టి అజ్ఞానము మూఢవిశ్వాసములు మన దేశమందలి కొండజాతులలో, (ముఖ్యముగా మధ్యమాంధ్రదేశములో నున్న జాతులలోను కోయలు మొదలగు ఆటవికులలోను), చాలప్రబలముగా నున్నవి. అనేక దురాచారములింకను మనజాతిలో వ్యాపించియున్నవి. ఆభావములు ఆచారములు వారితో సాంఘికసంపర్కముగల ఇతరజాతులకును వ్యాపించుచు నవి జాతము. కొందరు విద్యావంతులలో గూడ అక్కడక్కడ ఇట్టిభావములు నేటికిని లేకపోలేదు.

కృష్యారంభము.

ప్రపంచమున వ్యవసాయము మొదలుపెట్టఁబడిన విధముగూర్చి, 50 యేండ్లనుండి చాల పరిశోధన జరిగెను; కాని ఇంతవరకు అది సరిగా తేలలేదు. క్రీ. పూ. 12 వేలు 15 వేలు మధ్యను 'అజిలియనులు' అనువారు స్పెయినుదక్షిణమునుండిరి; అంతకు పిమ్మట వారు ఈశాన్యసీమలకు దొలగుచుండిరి; అప్పుడు పశ్చిమ ఆసియాఖండమందో ఉత్తరఆఫ్రికాలోనో, ఇప్పటి మధ్యధరాసముద్రముగానున్న అప్పటి లోయలలోనో, ఆనాటి జనులు వ్యవసాయమును జంతువులమచ్చికను ఆరంభించిరని తలపవచ్చును. అంతకు పూర్వపుమనుష్యులు చెక్కుడురాళ్లనేగాక, నునుపుచేసిన రాతి పనిముట్లనుగూడ వాడుచుండిరి. గంపలల్లుట, నారపోగులతో ముతకపంచలనేయుట, మోటురకపు కుండలఁజేయుట కూడ, వారు నేర్చుకొనిరి.

ఇప్పుడు మానవసంస్కృతిలో నొకనూతనశకమారంభమైనది. ప్రాచీనశిలాయుగపు పూర్వార్ధమగు ఉదయశిలాకాలము, ఉత్తరార్ధమగు ఆదిమనరకాలము, అనగా "గ్రిమాల్డీ"లు "క్రోమాగ్నర్డు" లు "అజిలియనులు"

అనబడువా[illegible] [illegible] [illegible] [illegible] యుగపు జనులు ప్రపంచమం[illegible] [illegible] [illegible]సించిరి. వా రభ్యసించిన [illegible], [illegible]చిన [illegible], జంతు వులు, ఇత[illegible] [illegible]సించిరి. [illegible] పూ. 10 వేల [illegible] నుండిరి.

[illegible] [illegible] ఆదిమను లకు దో[illegible], [illegible] [illegible] విత్తనములు జల్లి, కోత కోసి, [illegible], [illegible], సమాజ[illegible] మన కు తోచును. [illegible] [illegible] [illegible] మన[illegible] రడుగవచ్చును. [illegible] [illegible] [illegible] సమాజము [illegible] తోచు [illegible] [illegible], 20 వేల [illegible] ఆదిమజనుల[illegible] [illegible] [illegible]. [illegible] అనవ సర శ్రమ [illegible] [illegible], [illegible] సమయముతో సవరించు కొనుచు[illegible], [illegible] దినదిను కృతకృత్యులైరి. వారు మధ్య ధరాప్రాంతపు [illegible] సహజముగా పండిన గోధుమల పిండిగా నలుగగొట్టి దానిని భక్షింప నేర్చియుండురు. తరు వాత కొంతకాలమునకే [illegible]జలు జల్లి, పండించ నేర్చిరి. ఇట్లా ప్రథమసరులు కోతకు తరువాతనే విత్తులజల్లిరి.

ప్రపంచమంతటను విస్తృతరీతిగ [illegible] మనము, అప్పుడు యాగము, అనగా [illegible] ముగూడ, జరిగియుండుట గమనింపవలెను†. ఈ [illegible] కలిగిన విచిత్రసంబంధమును దానికారణమును సర్. జె. జి. ఫ్రేజరుగారు 'గోల్డెన్‌బవ్' అను తమ గ్రంథమున [illegible] ముగ విమర్శించిరి. పిల్లలవలె కలగనుచు [illegible] చు ఆదిమనరులు తమ [illegible] చే [illegible] దాని కార్యకారణభావము మనకు స్పష్టము గాదు. కాని నవశిలాయుగపు ప్రాచీననరులు [illegible] నపుడెల్ల నరబలి నిచ్చుచుండిరి; మఱియు, [illegible] వానినో గాక, చాలమాన్యుడు [illegible] కునే బలియిచ్చెడువారు. వానిని [illegible] ప్రభువుగా భావించి, [illegible]

† మనభారతదేశమునగూడ [illegible] లగు ఆటవికజనులలో [illegible] నరబలియిచ్చుపద్ధతి యుండెడిదని [illegible] పోతేరమ్మ, ముత్యాలమ్మ, గంగానమ్మ మున్నగు గ్రామదేవతలకు [illegible] జంతుబలికి ప్రాధాన్యమీయబడును. మద్రాసు ప్రాంతమున మాలమాదిగలు జరుపుచుండు 'పోతురాజు' ఉత్సవములోను, నీలగిరి ప్రాంతపు బడగలు మొదలగు ఆటవికుల ఉత్సవములలోను ఇట్టివి కలవు.

ప్రకారము [illegible] నా [illegible] యుపలేన్ బది
యిచ్చుచు [illegible].

[illegible] స్వభావము
కు [illegible].
ఆకాలపు [illegible] ! [illegible]
[illegible]
[illegible] వర్ణన
ము [illegible]
[illegible] వదమూడు
[illegible] దిరని [illegible]
చును. [illegible]
టికిని [illegible], ఆ
యన [illegible]
[illegible] జరుపుట
విధ్యగము. [illegible]
చంద్రగతినిబట్టి [illegible].

మొట్టమొదటి సిద్ధాంత నక్షత్రస్థానముల గమ
నించిరని చెప్పలేము. దిక్కులు తెలియుటకు నక్షత్రస్థానములు
సహాకారులు; కనుక, సంచారశీలురగు గోపాలకులు నక్ష
త్రముల మొదట గమనించియుందురు. అయితే నక్షత్ర

స్థానములబట్టి ఋతువుల నిర్ణయింపవచ్చునని తెలియగానే, వ్యవసాయమునకు నక్షత్రముల ఉపయోగము బోధపడియుండును. ఫలానా ముఖ్యనక్షత్రము ఫలానా దిక్కుగా నున్నపుడు విత్తుల జల్లునప్పటి యజ్ఞముకావలెనని స్థిరపరచిరి. అందుచే ఆ నక్షత్రకథలు నక్షత్రపూజలు ఆదిమనరులలో నారంభించుట సహజమే. మఱియు నీ నవశిలాయుగమున నక్షత్రజ్ఞానముకల్గి ఆబలివిధి తెలిసిన వాడు ప్రముఖుడై, తక్కినవారికి సహజముగా నాయకుడగుచు వచ్చెను.

మైల, అపరిశుద్ధత, ప్రమాదకరములు; అందుచే, శుద్ధికవసరమగు పద్ధతుల నేర్పరచుటకు, వారిలో జ్ఞానులనబడువారు ఉద్యుక్తులైరి. మొదటినుండి మాంత్రికులలోను గురువులలోను పురుషులు స్త్రీలు కూడ నుండిరి. మొట్టమొదటిగురువులు ముఖ్యముగా సంప్రదాయజ్ఞులేకాని, ఆధ్యాత్మికజ్ఞానులుకారు. కేవల అనుభవజ్ఞానము, నిర్దుష్టముగా నుండదు; ఆజ్ఞానమును గురువులు గూఢముగ నుంచుచుండిరి. అయినను ఆ గురువు లప్పటి సాంఘికావసరముల కుపయోగించుచుండిరి.

సుమారు 12 లేక 15 వేల యేండ్లక్రిందట, పూర్వార్ధప్రపంచమున జలాతపసమృద్ధిగల ప్రాంతముల 'నవ

శిలా' యుగజనులు తమ పూజాదులు నియమములను మతాచారములతో వ్యాపించుచు, అస్ఫటికభూముల వ్యవసాయముచేయుచు, గ్రామములను చిన్నపురములను స్థాపించుచోని, తరుచు ఆపురముల రక్షణకై ప్రాకారముల నిర్మించుచుండిరి. కొంతకాలము గడచి వారిసంఘముల సమ్మేళనములు జరిగినపుడు, పరస్పరము సంఘర్షణలు జరుగుచుండెను. ఈ మొదటి కర్షకుల సంస్కృతికి 'హీలియోలితిక్' (సూర్యశిల) నాగరికత అని ఎలియట్ స్మిత్, ఇతరులు పేరిడిరి. ఆ పేరీజనుల కంతయుక్తముగా లేదు; కాని వైజ్ఞానికు లింతకన్న యుక్తతరమగు పదమును నిర్ణయించువరకు, దీనినే వాడుచుందుము. మధ్యధరాసముద్రప్రాంతముననో, పశ్చిమ ఆసియాలోనో, ఉత్పన్నమైన యీ నాగరికత కాలక్రమమున తూర్పునకును, పసిఫిక్ సముద్రపుదీవులలోనికిని, వ్యాపించినది. ఇది ఉత్తరప్రాంతములనుండి అమెరికాలోనికి వచ్చి, అంతకుముందే ఆసియానుండి మునువచ్చిన వనచరులతో కలసిపోయి యుండును.

ఈ గోధుమవర్ణులగు "సూర్యశిలా" జనులేగు వెళ్లిన ప్రతిస్థలమునను, వారి ఆచారవ్యవహారములు వ్యాపించెను. వీనిలో కొన్ని విచిత్రమైన వెట్టుపట్లనో, మన శాస్త్రజ్ఞులు వివరింపవలె. వారు పిరమిడ్లను సూర్య

గ్రమందిరములను, గొప్ప బిబ్బెలను, గట్టిగా మహాపాషాణములతో వలయముల నేర్పరచిరి; వీటిని జ్యోతిశ్శాస్త్ర పరీక్షకై చేసియుండవచ్చును. వారు సాధారణముగ తమ మృతుల శరీరములన్నిటిని తైలాదులంటించి, భద్రపరచెడి వారు. వీరిలో పచ్చపొడుచుటయు, సున్తీచేయుటయు, ఉండెను. శిశువు జనించగానే తండ్రి దాని ప్రక్కలో పరుండెడు "కోవాడె" అను ఆచారముగూడ వీరిలో యుండెను. వీరిలో 'స్వస్తిక' అను అదృష్టచిహ్న వస్తువుండెడిది.

వీరిఆచారవ్యవహారము లెంతవరకు వ్యాపించెనో, గుర్తు వేసి చూపినచో (ఇంగ్లాండులోని) 'స్టోనుహెంజి' స్పెయినుదేశము ప్రపంచములోని సమశీతోష్ణపు ప్రదేశములు దాదాపు అన్నియు, అనగా అమెరికాలోని 'మెక్సికో' 'పెరూ' దేశములవరకు నిందు చేరును. ఆఫ్రికాలో భూమధ్యరేఖకు దక్షిణప్రాంతమును, మధ్య యూరపులోని, ఉత్తరభాగమును, ఉత్తర ఆసియాయు, చేరవు. అందు వేరు సంస్కృతిగలవా రుండిరి. *

* సూర్యశిలా నాగరికత, గోధుమపంటలు, చిరకాలముక్రిందనే భారతదేశపు పశ్చిమభాగపు గాంధారప్రాంతమున నుండిన నిదర్శనములు గలవు. అందుచే సూర్యశిలా నాగరికత మొదట ఏదేశమం దారంభించెనో లేక భారతదేశమందును పశ్చిమమందును వేరువేరుగా ఏక

కాలమందే ఆరంభించెనో, ఇంకను నిర్ణయము కాలేదు. మన దేశమునందు ప్రాచీనకాలమున చంద్రగతినిబట్టియే కాలనిర్ణయము చేసుకొనుచుండిరి నిదర్శనములు గలవు. నేటికిని మన ఆంధ్ర కృష్ణదేశములందు చాంద్రమానమే వాడుకలో నున్నది. కృష్ణాజిల్లాలో రోహిణి కార్తె మృగశిరకార్తె మొదలగు నక్షత్రములనుబట్టి వ్యవసాయము చేయుట నేటికిని అనుశ్రుతముగ జరుగుచున్నది.

ఐత్తుంబజల్లు కాలమందు రోమలలోను మందిపండుగ ... నిచ్చుపద్ధతి మన భారతదేశములోను ఓఢ్ర ప్రాంతమునందున్న 'ఖోండు'లను అడవికొండ జనులలో ఇటీవల వరకుండెను. ఇప్పటికిని ఆయా ఋతువులందు పోతరాజు ముత్యాలమ్మ గంగానమ్మ మున్నగు ఆయా గ్రామదేవతలకు నిర్ణయకాలముల జేయు ఉత్సవములందు గొర్రెలు మేకలు చంపబడును; అందు పంటలకొరకు ప్రార్థనము. ... ప్రాంతములందు మాలమాదిగలు చేయు 'పోతురాజు' ఉత్సవములందును, మైసూరు ప్రాంతపు 'బడగ'లు మొదలగు వన్యజనుల ఉత్సవములయందును ... కలవు. జీవహింసలేకుండ ఉత్సవములలోను పండుగలలోను ... చేయు కొనుట ఆర్యులలోను ఉన్నదని కొందరు ... కల్పితములు ప్రారంభమున ఇందుకే ఉద్దేశించినవై యుండునని కొందరి అభి. కాని వాటికి పంటలతో సంబంధము ప్రధానముకాక, సూర్యగతిలోను అయనములోను మార్పును సూచించుటయే ముఖ్యోద్దేశము కావచ్చును.



ఆదిమ 'నవశిలా' నాగరికత.

క్రీ. పూ. 10 వేల సంవత్సరముల క్రిందట భూమి పరిస్థితి దాదాపు ఇప్పటిరీతినే యుండినది. స్పెయినుకుదక్షిణాగ్రమందున్న జిబ్రాల్టరు ప్రాంతపు సన్నని భూప్రదేశమును నీరు అప్పటికి ఛేదించినందున జలసంధియేర్పడి, సముద్రపు నీరు మధ్యధరాతలపు లోయలలో వ్యాపించి, ప్రస్తుత మధ్యధరాసముద్ర మేర్పడినది. కాస్పియనుసముద్రమింకను చాల పెద్దదిగనుండి, కాకసనుపర్వతముల కుత్తరమున, ఇప్పటి నల్లసముద్రముతో కలసిపోయియుండును. ఈ సముద్రము చుట్టునుండిన (మధ్యఆసియాలో నిప్పుడెడారిగానున్న) దేశము లప్పుడు ఫలవంతమై, వాసయోగ్యమై యుండెను. సామాన్యముగా అప్పటినేల యెక్కువ తేమగా ఫలవంతమై యుండెను. యూరపులోని రష్యా యం దిప్పటికన్న సరస్సులు మురుగుడు స్థలములు హెచ్చుగా నుండెను. అప్పటి కింకను ఆసియా అమెరికాలు ఉత్తరభాగమున కలసియేయుండి, బెహిరింగు జలసంధి ఏర్పడలేదని తోచును.

ప్రస్తుతపురీతినే నరజాతులలో భేద మప్పుడుగూడ నుండినది. తృణకాష్టజలసమృద్ధిగల సమశీతోష్ణదేశము

‘జగత్కథ’

నరజాతులసంబంధము
పూర్వప్రాచీనజాతులు
నియాండర్తలులు
హైడెల్బర్గనులు
పిల్టుడవున్ నరుడు
పిథికాంత్రపస్
టాస్మేనియనులు
బుష్మనులు
ఆస్ట్రాలాయిడులు
ఆసియానిగ్రోలు
పాలినీషియనులు
న్యూజిలండ్ వారలు
ములనీషియనులు
ఎస్కిమోలు
అమెరికాఇండియనులు
మధ్యధరాప్రాంతీయులు
నీగ్రోలు
బెర్బరులు
?

లందును, తీరస్థలములందును, "సూర్యశిలా" సంస్కృతి గల యీగోధుమవర్ణులు వ్యాపించియుండిరి. మధ్యధరా ప్రాంతమందిప్పుడున్న ఐబీరియనులు, బెర్బర్లు, ఈజిప్టియులు (=మిశ్రదేశీయులు) ప్రాచ్యదక్షిణాసియాలోని భారతదేశపు ద్రావిడులు మొదలగువారు సుమత్రా, జావా, బోర్నియో, మొదలగు బృహద్భారతవాసులును, పాలినేషియను మొదలగు శాంతమహాసముద్రపు ద్వీపవాసులు, మయోరీలు కూడ నీమహాజాతిశాఖలవారే. ఈ గోధుమవర్ణజాతి నుండి విడిపోయి, ఇంతకన్న కొంత తెల్లని సలికంపుగల, ఒకశాఖవా రుత్తరయూరపునున్న అడవులలో గలరు. వీరిని నార్డిక్ (ఆర్య) జాతీయులనెదరు. ఆసియాఖండపు ఈశాన్యదేశమందు (వామనేత్రములు, లొట్టవ్వమబుగము స్వర్ణదేహచ్ఛాయ, దీర్ఘశ్యామశిరోజములుకల) మంగోలియనులను మరియొకజాతివారుండిరి. దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా, దక్షిణాసియాలలోను, ఉష్ణదేశద్వీపములందును నీగ్రోజాతీయ లుండిరి. ఆఫ్రికా మధ్యప్రాంతమున అప్పటికే జాతిసాంకర్యము కలిగెను; ఆఫ్రికాలో చాలమంది గోధుమ వర్ణపు ఉత్తరజాతి, శ్యామవర్ణపు నీగ్రోజాతి, పీటి మిశ్రితులుగా నున్నారు.

వేర్వేరు జాతులవారైనను స్త్రీ పురుషనరులు పరస్పరసంయోగము కలిగి నిరాటంకముగ సంతానము గనవచ్చును; అది ప్రకృతిసిద్ధము. అందుచే, ఆకాశమున మబ్బులు విడిపోయి తిరిగి కలియుచుండునట్లే, మనుష్య జాతులును కాలక్రమమున విడిపోయి, తిరిగి సమావేశమై, మిశ్రితులగుచుందురు. మానవజాతులు శాఖలుగా విడినను, వృక్షశాఖలవలె తిరిగి కలియ వీలులేకపోదు. అవకాశము కలిగినప్పుడు భిన్నజాతులు కూడ కలుసుకొని, సంకరమగుచుందురు. ఈసంగతి మనస్సునందుంచుకొన్నచో అనేకభ్రమలు దురభిమానములు తొలగిపోవును. జనులు 'జాతి' శబ్దము నపార్థముగా నశ్రద్ధతో నుపయోగించుచు, అందుపై విపరీతమగు తరగతుల నేర్పరచుచు, 'బ్రిటిషు' జాతి 'యూరపియను' జాతి మున్నగు సంగతుల జెప్పుచుందురు. యూరపులో రమారమి అన్ని జాతులును గోధుమ, చామనచాయ, తెలుపు, మంగోలియను, జాత్యంశముల సాంకర్యముగల మిశ్రజాతివారే.

ఇట్లు నరులు వ్యాపించుటలో నవశిలాయుగమున కొందరు మంగోలియనులు ప్రథమమున అమెరికాకు వెళ్ళిరి. వీరు బహుశః ఉత్తరమందలి బెహిరింగు జలసంధి ప్రాంతమున బ్రవేశించి, అక్కడనుండి అమెరికాలో దక్షి

ణముగా వ్యాపించియుండెను. ఉత్తరమున అచ్చటి కొల్ల దుప్పులను, దక్షిణమున కాంగరుముల మునసలను, గాంచిరి. దక్షిణ అమెరికా చేరునప్పటికి అచ్చట భీమకాయములగు 'గ్లిప్టాడన్' అను నఖమృగములను, 'మెగథీరియం' అను వికృతాకారములు, గజతుల్యములు అగు భీకరజంతువులను జూచిరి. ఈమెగథీరియం పెద్దదైనను మానవమూకలచే దానిని వీరు కడతేర్చియుందురు.

ఈ అమెరికనులలో చాలమంది సంచారశీలురై, వేటాడుచు, నవశిలాయుగపు సంస్కృతిలోనే యుండిరి; మెక్సికో యూకటన్ పెరూదేశములందు స్థిరనివాసము వ్యవసాయము కలిగినవి. అందుచే పూర్వార్ధగోళమునందువలె నిచ్చటను, క్రీ. పూ. 1000 సంవత్సరముల క్రిందట, వ్యవసాయనాగరికత వ్యాపించినది. అంతకుపూర్వము మన పూర్వార్ధగోళమందువలె నిచ్చటగూడ, విత్తులుజల్లుడు కోతలకాలములందు నరబలి యుండెను; అయితే మనప్రాంతములందీ నరమేధాది దురాచారములు, క్రమముగా క్షీణించి, వాటిస్థానే యితరపద్ధతులువచ్చెను. అమెరికాలో మాత్ర మీనరబలులప్పుడు తగ్గుటకుబదులు హెచ్చెను; వాటికర్మకాండకూడ పెరిగినది. నాగరికులై సాంప్రదాయికులైన ఈ అమెరికనులపై గురువులు విశేషాధికారము

చలాయించుచుండిరి. ఈజాతిరాజులు సేనానులు తీవ్ర మతభావములకు శకునములకు బద్ధులైరి.

వీరిగురువులు జ్యోతిర్గణితమున జాలవివరముల సరిగా గ్రహించిరి: బ్రాబిలోనియనులకన్నను కాలనిర్ణయము వీరికెక్కువ బాగుగా తెలియును. అందు యూకటనులో విచిత్రము చాల క్లిష్టము అగు 'మయలిపి' అను వ్రాత కూడ ఉండెను. ప్రజ్ఞావంతులగువీరిగురువులు అతిక్లిష్టముగా పంచాంగపు లెక్కలజేసి యీలిపిలో వ్రాయుచుండిరని తోచును. క్రీ. త. 700 సం॥ 800 సం॥ ఆప్రాంతమున ఈ మయనాగరికత ఉచ్చదశలో యుండెను. † వీరిశిలాచిత్రణము శిల్పసామర్థ్యము మనోహరమై ఆధునికుల ముగ్ధుల చేసెను. కాని యీచిత్రవుల క్లిష్టసాంకేతికభావములు విపరీతములు, సంభ్రమకరములు; మన పూర్వార్ధగోళమందిట్టి వెక్కడను లేవు; ప్రాచీనహిందూదేశీయుల చిత్తరువులకు మాత్రము వాటితో గొంతపోలికయుండును. ఎక్కడ జూచినను అల్లిబిల్లిగనల్లిన ఈకలును, చిత్రముగ మెలికలు

† ఈశిల్పకారకుడగు మయుడెవడో యెవరికిని తెలియదు. మన భారతదేశమునగూడ మయుడనుమహాప్రతిభాయుతుడగు అసురరాక్షస శిల్పియొకడుండెనని, అతడు నిర్మించిన అద్భుతభవనమందే పాండవులు రాజసూయయాగముచేసిరని, ఆభవనవైచిత్రికి రాజరాజగు దుర్యోధనుడుగూడ దిగ్భ్రమజెంది అసూయావిష్టుడయ్యెనని, భారతకథ.

వేసిన సర్పములును, వీనిలో గన్పడుచుండును. ఈమయ లిపిలోని కొన్ని శిలాశాసనములు యూరపులోని యితర లిఖితములకన్న పిచ్చిఆస్పత్రులలోని పిచ్చివాడు అతిశ్రమతో గీసినవానివలె కాన్పించుచుండును. ఈమయుమనస్సు మన ప్రాచ్యార్థప్రపంచజనుల మనస్సునకు భిన్నము; వారి భావములును వక్రముగానుండినవని తోచును. ఈపురాతనపు అమెరికనుల నాగరికత వక్రభావపూరిత మనుటకు వారు విశేష నరహత్యలజేయుట కూడ నిదర్శనము; ముఖ్యమగు మెక్సికను నాగరికతలో, నరబలి, జాతరలు, విపరీతముగ నుండెను. సాలీనా వేలకొలది మనుజుల జీవించియుండగనే ఖండించి బలియిచ్చుచుండిరి; వారి నాగరికచర్యలచ్చటి విచిత్రగురువులకు నిత్యకృత్యములుగ నుండెను. సాంఘికసమయములందు, జాతీయోత్సవములందు గూడ, ఇట్టి ఘోరహత్య ముఖ్యచర్యగా నుండెను.

ఈసంఘమందలి సామాన్యజనుల నిత్యజీవనము ఇతరజనుల జీవనమువలెనే యుండెను. వీరి మృణ్మాత్రనిర్మాణము, నేత, రంగులుచేయుట, చాల బాగుగ నుండినవి. వీరు మయాక్షరముల రాతిపై చెక్కుటయేగాక, చర్మములు మొదలగువానిపైన వ్రాసి, చిత్రించుచుండిరి. యూరపు అమెరికాలలోని అనేక చిత్రవస్తుశాలలలో, ఈ

నిగూఢమయలిపితోనున్న వస్తువులెన్నియో కలవు, వీటి లోని తారీఖులుతప్ప మిగిలినవన్నియు మనకు బోధపడవు. పెరూదేశమునగూడ నిట్టివ్రాత యారంభమైనది. కాని యింతలో దారములు ముడివేయుపద్ధతి రాగానే యీలిపి పోయినది; దారపుముడులచే సంగతుల తెలుపు యీ పద్ధతి కొన్ని వేలసంవత్సరముల క్రింద చీనాదేశములోగూడ నుండినది. ఈపూర్వఅమెరికనుల నాగరికతవంటి నాగరికత మన ప్రాచ్యార్ధప్రపంచమందు గూడ ఇంతకన్న 3, 4 వేల యేండ్లక్రితమే, అనగా క్రీ. పూ. 4, లేక 5 వేల సంవత్సరము లప్పుడు ఉండెను. ఇచ్చటను గుళ్లు, అందు జంతువుల జాతరలు, జ్యోతిశ్శాస్త్రజ్ఞులగు పూజారుల ప్రాబల్యమును, ఉండినవి. కాని మన పూర్వార్ధలోకమందలి నాగరికతలు మిశ్రితములై, ఒక్కొక నాగరికత వారు తక్కినవారినిబట్టి అనేకసంగతులనేర్చి వృద్ధినొందుటచే, ఆధునిక నాగరికతకలిగినది. అమెరికాలో మాత్రము వారి ఆదిమవికృతస్థితి అట్లేయుండి, ప్రత్యేకలోకముగా నుండిపోయెను. యూరపియనులమెక్సికాలోనికి వెళ్లువరకు, ఆఖండములో పెరూదేశముసంగతి మెక్సికోవారికి అసలే తెలియదు; పెరూవారి ముఖ్యాహారపదార్థమగు బంగాళాదుంపలసంగతి మెక్సికోవా రెరుగరు. తరతరములుగా

వారట్లు జీవించుచు తమదేవతల దలచి నిర్భ్రాంతులై, బలుల నిచ్చుచు, జీవనము గడుపుచుండిరి. మయశిల్పమున మంచి చమత్కృతి అందము కలవు.

వారావేశముతో యుద్ధము లొనర్చుచుండిరి. అతి వృష్టి, అనావృష్టి, అంటువ్యాధులు, ఆరోగ్యభంగి, కాల క్రమమున గలుగుచుండినవి. అచ్చట గురువు [illegible] కిషగణితములతో పంచాంగముల గుణించుచు, యజ్ఞములు కర్మకాండ వృద్ధిజేయుచు నుండిరి. కాని యితరవిధమగు యథార్థాభివృద్ధి యేమియు వారిలో లేకపోయెను.

సుమేరియా, మిశ్రదేశము, లేఖనము.

పశ్చిమార్ధగోళము (అనగా అమెరికా)కన్న, పూర్వార్ధలోక మెక్కువవిశాలము. మఱియు అందవాంతరభేదములు చాలకలవు. (అమెరికాలోని) పెరూదేశస్థితి సమీపించు నాగరికత, ఆసియాఖండములోని ఫలవంతములగు అనేకదేశములందు, ముఖ్యముగా ఈజిప్టుదేశపు నైలు నదీతీరమందు, క్రీ. పూ. ఆరేడువేల సంవత్సరముల క్రిందనే యుండినది. ఆకాలమున ఉత్తరపర్షియా, పశ్చిమతుర్కీస్థానము, దక్షిణఅరేబియా దేశము లిప్పటికన్న చాల ఫలవంతముగ నుండినవి. ఈప్రాంతములందు చాల పురాతనకాలమున జనులుండినట్లునిదర్శనములు కలవు. దక్షిణమెసపోటేమియాలోను ఈజిప్టు అనబడు మిశ్రదేశములో మాత్రము, ఇతరదేశములకన్న ముందే, నగరములు దేవాలయములు మంచిపద్ధతులతో పల్లపువ్యవసాయము, కొంత నాగరికస్థితి, ఉండినవి. ఆకాలమున యూఫ్రటీస్ టైగ్రీసు నదులు వేరువేరుగానే పారసీకసముద్రములోనికి ప్రవహించుచుండెను. ఈరెండునదుల మధ్యదేశమందు, సుమేరియనులు తమ ప్రథమనగరముల నిర్మించుకొనిరి. ఆకాలము

నిర్ణయించుట కష్టము; కాని సుమారా కాలమందే ఈజిప్టుచరిత్ర ప్రారంభించెను.

ఈసుమేరియనులు దీర్ఘనాసికులు, గోధుమవర్ణులు; వీరిలిపి యిప్పుడు కొంత బోధపడి, సుమారుగ తెలిసినది. వీరు కంచువాడుక కనిపెట్టిరి; పచ్చియిటుకలతో ఉన్నతగోపురములతో దేవాలయముల నిర్మించిరి. వారు ప్రసిద్ధమగు రేవడిమట్టిపై వ్రాయుటచే, వారిశాసనము లిప్పటికిని భద్రముగా నిల్చియున్నవి. వారికి పసువులు, గొఱ్ఱెలు మేకలు గాడిదలు నుండినవి; కాని గుఱ్ఱములులేవు. వారు బల్లెములు చర్మపుడాలుధరించి, దృఢముగ వ్యూహములతో పదాతులుగనే యుద్ధముచేయుచుండిరి. వారికి శ్మశ్రువులు ఉన్నవి; తలకు క్షౌరము చేసుకొనుచుండిరి.

ప్రతిసుమేరియను పురమును ఒక స్వతంత్రరాజ్యమై యుండెను. దానికి వేరే పురదేవత గురువులు నుండిరి. కాని ఒకప్పుడొక నగరపువారు తక్కినవాటిని జయించి, ఆపౌరులనుండి పన్నులు వసూలుచేయుచుండిరి. సుమేరియనుల ‘ఎరక్’ పురరాజ్యమొక సామ్రాజ్యముగా నుండినట్లు, ‘నిప్పూరు’లోని అతిప్రాచీనశాసనమొకటి తెలుపుచున్నది; ఇదే లిఖితనిదర్శనముగల ప్రథమసామ్రాజ్యము.

ఈరాజ్యపుచక్రవర్తి పారసీక సింధుశాఖ మొదలు ఎర్ర సముద్రమువరకు పాలించెను.

ప్రప్రథమమున చిత్రవుల వస్తురూపమునగీసి సంగ్రహాసంజ్ఞలిచ్చుటతో వ్రాత ఆరంభించినది. నవశిలాయుగముకు పూర్వమందే మనుష్యులు వ్రాయ మొదలిడిరి. ఇదివరలో చెప్పిన 'అజీలియను' శిలల చిత్తరువులలో, ఈ పద్ధతిసూచన కలదు; వాటిలో చాలవరకు వేటలు, దండయాత్రలు, చిత్రించిరి. ఇందు చాలవరకు నరుల విగ్రహములు పూర్తిగా లిఖింపబడుచుండెను; కాని కొన్నిటిలో లేఖకులు తల, కాళ్లు, చేతులు, వివరముగా చిత్రింపక, మనిషిఅని తెలుపుటకు ఒక నిలువుగీత దానిపై అడ్డుగ రెండు చిన్నగీతలు గీసిరి.

దీనినుండి చిత్రలిపి యేర్పడుట సులభమయ్యెను. రేవటిమట్టిలో కర్రతో వ్రాయుటచే, సుమేరియా మట్టిఅక్షరముల ఆకారము కొంతకాలముకు అసలు వస్తువుల పోలిక లేకుండ పోయినది. కాని ఈజిప్టుజనులు గోడలపైనను, కాకితముచేయు రెల్లుపైనను, చిత్రించిరి, అందు ఆవస్తువులపోలిక నిల్చియున్నది. సుమేరియాలో వ్రాతలో కర్రగంటముల నాట్లుండుటచే, సుమేరియను వ్రాతకు 'కునిఫారం' వ్రాతలని పేరువచ్చినది.

తరువాత చిత్రాక్షరములను ఆచిత్రముల అసలు వస్తువులకేగాక, ఆమాదిరి యితరవస్తువులకుగూడ వ్రాసిరి; అంతట లేఖనపద్ధతిగూడ సులభమయ్యెను; కొన్ని చిత్రలేఖనస్థలములందిప్పటికిని అట్లు చేయుదురు. అవి పిల్లలకు ప్రీతికరముగనుండును. 'శిబిర'మనుటకు డేరా, గంట, చిత్రించిరి; దానినిజూచి అసలుసంగతి గ్రహించగానే, పిల్లలకానందముకల్గును. ఈసుమేరియను భాషలో విడి అక్షరములుగాక, కొన్ని హల్లులు ఒకఅచ్చుతో కలసిపోయి ఏకాక్షరముగా భావింపబడుచు, అమెరికాఖండపు ఇండి యనుభాషలవలెనున్నవి; ఈరీతిని ఆభాషలో సంగతులు వ్రాసి భావముల దెలియజేయుట సులభమయ్యెను. హస్త వ్రాతయు ఈరీతినే వృద్ధియయ్యెను. ఇట్లు సంయుక్తాక్షరములనేకఅక్షరముగ నెంచుభాషలుగల యితరజాతులవారు ఈచిత్రాక్షరలిపి నేర్చుకొనినపుడు, దానియందు కొన్ని అవసరమగు మార్పులజేసిరి. సుమేరియనుల 'కునిఫారం' ఈజిప్టుదేశీయుల 'హీరాగ్లిఫికు' (గురులిపి) ఫినీషియాసాంగత్యముచే, ఆధునికప్రపంచపు అక్షరమాలలేర్పడెను; చీనాదేశమున మాత్రమిప్పటికి ప్రత్యేకధ్వని కొకయక్షరముండు స్థితిరాలేదు.

మానవ సంఘాభివృద్ధికి లిపిజ్ఞానము చాలముఖ్యము. లిపిచే జనుల నిబంధనలు ఏర్పాట్లు న్యాయశాస్త్ర నియమము లిఖితములై, చిరస్థాయిమైనవి. ఒక్కొక్క నగర మొక రాజ్యముగ నుండక, ఒక్కొకరాజ్యము విస్తరించి వ్యాపించుటకును, లిపిసహాయకమాయెను. అందుచే అవిచ్ఛిన్నచారిత్రకజ్ఞానము కలుగ వీలయ్యెను. గుర్వాజ్ఞయు రాజశాసనము వారిదృష్టిమేరకేగాక, దూరస్థలములకు వ్యాపించి, వారియనంతరముగూడ నిల్చుట సాధ్యమాయెను. ప్రాచీనసుమేరియాలో పాలకులు రాజవంశీయులు వర్తకులు తమముద్రలను చిత్రముగా మనోహరముగా చెక్కించుకొని, తమ రేవటి పత్రములపైన ఆసీళ్లను ముద్రించుచుండిరి. ఆరువేలయేండ్లక్రిందనే, అప్పటినాగరికులలో అచ్చుపద్ధతి సమీపించెను. ఆమట్టి ఆరగానే, గట్టిపడును. ప్రాచీనమెసపొటేమియాలో చాలకాలమిట్లు ఉత్తరములు, శాసనములు, పత్రములు, జమాఖర్చులెక్కలు మొదలగునవి, గట్టిఇటుకలపైన పెంకులపైన లిఖింపబడినవి; అందుచే, ఆకాలపుసంగతుల మనము తెలిసికొనగలిగితిమి. అతిప్రాచీనకాలమందే, సుమేరియా ఈజిప్టు దేశీయులకు, కంచు, రాగి, బంగారము, వెండియు, తెలిసియుండినవి. ఇనుమప్పుడు ప్రియమగు విచిత్రపదార్థముగ నుండెను.

ఆదేశముల ప్రాచీననగరస్థుల దినచర్య లోకేకరీతిగ నుండి యుండును. పశువులు, గాడిదలు, మచ్చికనై యుండుట తప్ప, ఇతరవిషయములందు అప్పటి సామాన్యజీవనము అమెరికాలో తరువాత 3, 4 వేల [illegible] వెలసిన 'మయ' పురములరీతినే ఉండియుండును. [illegible] గి, జనులుత్సవదినములుతప్ప తక్కినదినములందు చాల వరకు ఊడ్పులు కోతలు చేసుకొనుచుండిరి. వారికి నాణెములు లేవు; అప్పుడు వాటి అవసరమును లేదు. అప్పటి స్వల్పవ్యాపారము వినిమయము (అనగా సాటాబేరము)చే జరిగెను. కొద్ది ఆస్తిగలవారినతెగాక, చాల ఆస్తిగల రాజులు ప్రభువులుమాత్రము, తమ [illegible] నిమిత్తమై వెండిబంగారు కడ్డీలను [illegible] నుచుండిరి. అప్పటిజీవితమున గుడికి ప్రాముఖ్యముండెను; సుమేరియాలోని దేవాలయముల దీర్ఘ గోపురముల పైనుండి, నక్షత్ర పరీక్ష చేయుచుండిరి. ఈజిప్టు ఆలయములు అంతస్తులు లేకమహాభవనములుగ నుండెడివి. సుమేరియాలో గురువే అధికారియై, ఇతరులందరికంటె ముఖ్యుడు సర్వోత్తముడుగ భావింపబడెను. ఈజిప్టుదేశమున మాత్రము గురువులకన్న రాజే అధికుడు; అతనిని దేవునిఅవతారముఅని భావించి, 'ఫారో' అనగా దేవప్రభువని పిల్చుచుం

డెడివారు. ఆకాలపు ప్రపంచమున నంతగామార్పులు లేవు. ఆదేశములందు వెచ్చదనము హెచ్చుచుండెను. జనులు కష్టజీవులై సంప్రదాయబద్ధులై యుండిరి. ఆదేశములోనికి తరదేశీయు లంతగావచ్చుచో చిక్కు పడుచుండిరి.

సంప్రదాయప్రకారము జీవిత నిబంధనల నేర్పరచుచు, ఆకాశమందు నక్షత్ర స్థానమునుబట్టి విత్తులజల్లు కార్తిని యాగాదుల ముహూర్తములను శకునములను గమనించి, కలలకర్థము చెప్పుచుండిరి. సామాన్యులుభూత భవిష్యత్ స్థితుల దలపెట్టక, తమ పనుల జేసికొనుచు, ప్రేమసుఖము లనుభవించి గతించుచుండిరి. కొందరు రాజులు మంచివారై యుండిరి. ఈజిప్టులో 90 సం॥లు పాలించిన 2 వ 'పెపి' అట్టివాడే. ఒక్కొకరాజు అధికారవాంఛావేశముచే, తనరాజ్యపు యువకుల ప్రక్కపుర రాజ్యములపై యుద్ధము, దోపిడులు చేయుటకు యోధులుగా పంపుచుండెను; లేక వారిచే కూలిచేయించి, మహాభవనముల కట్టించుకొనుచుండెను. 'గిజె' వద్దనున్న ఉచ్చశిఖరములగు గోరీకట్టడములు కట్టించిన 'చియోప్సు, సెరినస్, చఫ్రీన్' గార్లిట్టివారే; ఈకట్టడములన్నిటిలో పెద్దది 450 అడుగుల యెత్తుండును; అందలి రాళ్ళమొత్తపు బలువు 48, 83,000 టన్నులుండును. అందుల సామగ్రులన్నిటిని

నైలునదిద్వారా పడవలలో తెప్పించి, ముఖ్యముగా రాయి కట్టము మూలముననే, ఆస్థలములందుంచి కట్టించిరి. ఒక మహాయుద్ధమువలన గలుగు శ్రమకన్న, కట్టడములు కట్టుటచే నాదేశీయుల కెక్కువ శ్రమ ఆయాసము కల్గి యుండును.*

* (పురాతనములగు సుమేరియన [illegible] దును నిర్మింపబడి కాలక్రమమున శిథిలములై భూమిలో కప్పబడిపో యెను. యుద్ధశ్రమవలన జనులకును దేశమునకును అపారముగు నష్టము కలుగును. కట్టడములవలన అట్టినష్టములు లేకుండుటయేగాక, [illegible] ము వాటికై ప్రజలకు వెచ్చింపబడి, చాలమందికి జీవనోపాధి యేర్పడును.)

సుమేరియా యీజిప్టుదేశీయుల 'కునిఫారం' '[illegible]' లిపులనుండియే, పాశ్చాత్యదేశముల ఇంగ్లీషు మొదలగు భాషలకు [illegible] గించు రోమను లిపి మొదలగునవేర్పడినవి. (ఈ రోమను లిపి [illegible], అమెరికా, ఆస్ట్రేలియా, మున్నగు ఖండములలో వాడుకలో వ్యాపించి యున్నది.)

మనభారతీయలిపులెట్లు వచ్చినను సంగతి సందిగ్ధముగ నున్నది. అదియెట్లున్నను ఈ 'కునిఫారం' రోమను, ఉర్దూ మొదలగు పాశ్చాత్య లిపులన్నిటిలో 26 అక్షరములే యుండగా, అరవములిప్ప మిగిలిన మన భారతీయలిపులన్నిటిలో సుమారు 46 అక్షరములున్నవి; [illegible] వేరు. వేదములందు లిపిప్రశంస లేకపోవుటయు, గురుముఖమునుండియే విద్యాభ్యాసముచేయుట వేదకాలమునుండి మనకు సంప్రదాయముగనుండుటయే కారణము. అంతమాత్రమున, అప్పుడు మనదేశమున లిపి లేదనుటకు వీలులేదు. ఆర్యులు మొదట వ్రాతకుపయోగించిన భూర్జపత్రములు

'భూర్జ' సంబంధికశబ్దములే యూరపియను ట్యూటను భాషలో నున్న వి. గ్రంథము అను అర్థపు 'బుక్' పదము 'భూర్జ'కుసంబంధించినదే. అందుచే భారతీయార్యులు యూరపుఆర్యులు విడునప్పటికి ఆర్యులకు వ్రాతయుండెననియో భారతీయార్యులనుండియే పాశ్చాత్యులకు గ్రంథ పద్ధతి వ్యాపించెననియో సూచితమగును. క్రీ. పూ. సుమారు ఏడవ శతాబ్దమునందుండిన పాణిని ముని రచించిన అష్టాధ్యాయి సూత్రముల నాటికి చాలపూర్వమే, మన 46 అక్షరములు శాస్త్రీయముగ సమర్పబడి, మనదేశమున బాగుగ అమలులోనుండినటుల పాణిని అష్టాధ్యాయి, దానికాధారమగు 'మహేశ్వరసూత్రము', వల్లనే స్పష్టము. పాణినికిపూర్వమే శాకల్యశాకటాయనాదుల వ్యాకరణములు ప్రాచ్యోదీచ్యాదుల వేరువేరుసిద్ధాంతములుగూడ నుండినవి. అప్పటికి యవనలిపికూడ నిచ్చట తెలసి, అది 'యవనానీ' అనబడినట్లు "ఇంద్రవరుణ............... యవ నమాతులాచార్యాణామానుక్." (పా. అ. 4-1-49) అను సూత్రమువలనను "యవనాల్లిప్యాం" అనువరరుచి వార్తికమువలనను స్పష్టమగుచున్నది. అప్పటికే చాలశాస్త్రములందు ఏర్పడి యుండిన అద్భుతసూత్రవాఙ్మయమునకు లిపిలేకుండుట అసంభవము. క్రీ. పూ 3 శతాబ్దపు 'అశోక' శిలాశాసనములు, మనదేశపు ఆయాప్రాంతపు వేరువేరు లిపులలో వ్రాయబడినవి. సుమేరియాలోవలెగాక మనదేశమున మొదటినుండియు సులభముగా శిథిలమగు భూర్జపత్రములు తాటియాకులుమాత్రము వ్రాతకువాడుటచే, అంతకుపూర్వపు లిఖితగ్రంథములు నశించిపోయినవి. మనపూర్వపులిపులలో గాంధారమందు వాడుచుండిన 'ఖరోష్ఠి'తప్ప, తక్కినప్రాంతములందలి 'బ్రాహ్మి' లిపి యెడమవైపు నుండి కుడివైపుకే వ్రాయబడెను. ఈబ్రాహ్మిలిపి ఉత్తరశాఖనుండి గుజ్జరాతి దేవనాగరి బంగాలీ మొదలగు ఉత్తరభారతలిపులును, దక్షిణశాఖ

నుండి కన్నడము తెలుగు మొదలగునవి [illegible] ఏర్పడినవి. మొత్తముమీద ఉర్దుతప్ప మిగిలిన యిప్పటి భారతీయలిపులన్నియు [illegible] బ్రాహ్మీలిపినుండియే కలిగెను. ఓఢ్రులు, ఆంధ్రులు, కన్నడులు [illegible] గుండ్రము కు ఊకకలముకు బదులు [illegible] అడుగీతలు చాలతక్కువగను గుండ్రముగను [illegible] నందురు. దేవనాగరి అనబడు [illegible] లిపులు చాలవరకును, ఆంధ్రము [illegible] [illegible]యున్నవి. మరియు [illegible] మహారాష్ట్రములకును చాలవరకు [illegible] [illegible]వ్యాప్తి తక్కినవాటికన్న చాల [illegible] [illegible]లిపి; మహమ్మదీయుల [illegible].

యూరపుఖండమున [illegible] ములందున్నను, సుమా [illegible] ముక్కటే. మనదేశ [illegible] అరవము కన్నడము మొదలగు [illegible] లిపుల వాడుదురు; అందుచే మనదేశ [illegible] [illegible]నుటకు ఎక్కువశ్రమపడవలసివచ్చుచున్నది. [illegible] దేశములలో పరస్పరసమావేశము కొంతవరకు కలుగును. ఏకలిపి ఏర్పడినచో శ్రమ చాలతగ్గును.

ఆదిమ సంచారులు.

క్రీ. పూ. 6 వేలు 3 వేలు సంవత్సరమధ్యను మెసపొటోమియా ఈజిప్టుమొదలగుదేశములందు జనులు వ్యవసాయమారంభించి, పురరాజ్యములు స్థాపించిరి. నీటిపారుదల సకాలపుపంట వీలగుచోట్ల, సందిగ్ధము శ్రమయుతము అగు వేట సంచారము మాని, జనులు స్థిరనివాస మవలంబించిరి. ఆసియామైనరులోని టైగ్రిసునది పైభాగమునందు, అస్సిరియనులు పురముల నిర్మించిరి. అప్పటను మధ్యధరా ప్రాంతమందును ఉండిన జనులు, నాగరికులైరి. ఈకాలమున భారతదేశమందును చీనాలోను అనుకూలస్థలములందు నాగరికత వ్యాపించెను. యూరపులోగూడ మత్స్యసమృద్ధిగల సరస్తీరములందు, వేటాడియు చేపలబట్టియు, జనులు జీవించిరి; కాని అచటి నేల ఇంకను కర్కశము, గహనములచేతనో జలములేకనో, స్థిరవాసమున కయోగ్యమై యుండెను; ఋతువులు స్థిరముగాకుండెను. అందుచే నా జనులు తమ యల్పపరిజ్ఞానముతోను స్వల్పోపకరణములతోను స్థిరవాసము చేయలేకుండిరి.

అట్టిచోట్ల ఆకాలపు జనులకు, జంతువులుండుచోట్ల వేట, పచ్చికయుండుచోట్ల పశుపాలనము, శరణ్యము

లయ్యెను. మృగయావృత్తినుండి గోపాలవృత్తి క్రమముగానే వచ్చియుండును. అడవులలో హయములను (ఆసియాలో అశ్వములను) పెంచుకొను జనులు, ఆ జంతువులు తమ సొత్తు అను భావము కలిగి, అందు తమవారికిని ప్రదానము లందుపట్టి కట్టియుంచి, హింసాప్రియమృగముల బారినుండి వానిని కాపాడుచుండిరి.

ఇట్లు నదీప్రాంతములందు కృషిసంస్కృతి వ్యాపించిన ఆయాదికాలముననే, శీతలమనుభూములనుండి ఉష్ణశాద్వలస్థలములకు, మంగోలసంచారిజాతి బయలుదేరెను. కృషీవలులకన్న సంచారులు సాధారణముగ నెక్కువదృఢదేహులు. వారిసంతానోత్పత్తి, జనసంఖ్యయు, తక్కువగా నుండెను; వారికి స్థిరమగు గృహములు లేవు; పురోహితుల ప్రాబల్యము లేదు; సామానులు, వస్త్రములు తక్కువ. అంతమాత్రమున వారిసంస్కృతి కర్షకులస్థితికన్న హీనముకాదు. స్వైరవిహారముచే వారిలో స్వేచ్ఛ ఆత్మవిశ్వాసము ప్రశంసానుభవము హెచ్చుగనుండెను. వారినాయకుని అధికారము హెచ్చుగా నుండెను; కాని వారారోగ్యవంతులగుటచే, వైద్యులప్రాబల్య ముండియుండదు.

ఈసంచారశీలురు, స్థిరవాసుల పురములకు వచ్చి [illegible] తిరుగ నితరస్థలములకు పోవుదు, చిత్రవిచిత్రజనుల[illegible]

చు, ఇతరజనులతో జోడి వ్యాపారములన్ని పచ్చిక బయళ్ళ నెతకగనుకొనుచుండిరి. ఎల్లప్పుడును నిరంతరము సంచరించు ఈజనులకు స్థిరనివాసులకన్న ఖనిజలోహజ్ఞానమధికము; కనుక సంచారులే కంచు లోహము తయారుచేయుట మొదట కనిపెట్టియుందురు. లోహపు మట్టి నుండి చేసిన ఇనుపపనిముట్లు మధ్యయూరపులో నాగరికులు లేనిచోట్లనే దొరికినవి.

అయితే స్థిరవాసులకు వస్త్రములు, పాత్రలు, ఇట్టినితరోపయోగులగు వస్తువులు చాల యుండెను. ఇట్లు, వ్యాపించిన యీభిన్నసంఘములమధ్య కొంతవ్యాపారము, కొంతసంఘర్షణమును, తప్పదయ్యెను. ముఖ్యముగా సుమేరియాలో సమీపమందే వ్యవసాయభూములు మెదానులు సరిహద్దులో నుండుటచే, సంచారులగుంపు లాసాగుభూములప్రక్కనుదిగి చోరీ, వ్యవసాయము, (మరియు జిప్సీజాతి వారిప్పటికిని జేయునట్లు) ఒకప్పుడు లోహపాత్ర పరిశ్రమను, జేయుచుండెడివారు.

కోళ్ళింకను మచ్చిక కానందున, వారికి పెట్టలు దొరకలేదు. ఈకోళ్లు అసలు హిందూదేశాటవులలోనుండి క్రీ. పూ. 1000 ఆప్రాంతమున మచ్చిక కానారంభించినవి. భారతీయులు లోహవస్తువులను, తోళ్ళను, అమూల్య

రత్నమాలను ఇచ్చిరి. వ్యాపారులు బాగుచేయని తోళ్ళ దెచ్చెడివారు; వారికి బదులుగా [illegible]ములు, గాజువస్తువులు, పాత్రలు, నగలు మొదలగు తయారైనవస్తువులు సంచారి జనులు గొనిపోవుచుండిరి.

సు[illegible] [illegible] సంఘమునాగరకత వ్యాపించెను; కాలముసు, ముఖ్యముగా మూడుసంచారి జాతుల సంబంధములు [illegible]ను. [illegible] దూరపు టడవు లందు వేట [illegible] చేయు అనాగరకులగు ఒక జాతి నుండి ఆర్యులు [illegible]. క్రీ. పూ. 1500 లకు పూర్వము ఈజాతినిగూర్చి అప్పటినాగరికులకు [illegible]. [illegible] ఆసియాలో [illegible] ధుడై, వేసవిలో కొన్ని [illegible]ములకు [illegible]దూరము సంచరించుచుండిరి. [illegible]మధ్య, అప్పటిరష్యా లోనిముఖ్యప్రదేశములు [illegible]ముగు కాస్పియనుసముద్రము నుండెను. [illegible] సమావేశముకలిగియుండదు. అప్పటికి రష్యా చాలవరకు జలావృతమైయుండెను; సిరియా [illegible] ఎడారులు క్రమముగా నింకను నిర్జలములయ్యెను; అంతట అందలి గోధుమవర్ణులగు 'సెమిటిక్' జనులు తమ మేకలు, గొర్రెలు, గాడిదలు, పచ్చికబయళ్లుండు ప్రాంతములకు తోలుకొనిపోవుచుండిరి.

ఈ సెమిటికుగొల్లలును, ఎలమైటు అనబడు దక్షిణాసియా లోని నీగ్రోజాతివారును, ఆదిమ నాగరికజాతుల స్థలమునకు ప్రథమమున వచ్చిన సంచారిజాతులు; వీరు వ్యాపారమును, దాడికూడ, చేయవచ్చిరి. చివరకు వీరినేతలు కొందరు దేశముల జయింపనారంభించిరి. క్రీ. పూ. 2750 ప్రాంతమున 'సార్గను' అను గొప్ప సెమిటికు నాయకుడొకడు సుమేరియా ప్రాంతము జయించి, పారసీక సింధుశాఖ మొదలు మధ్యధరాతీరప్రాంతమువరకున్న దేశముల కన్నిటి కధికారి యాయెను. చదువు నాగరికత లేని యితనిపరివారమువా రగు 'అక్కేడియనులు' సుమేరియనుల లిపిని నేర్చుకొని, తమ రాజకీయములకును, విద్యావిషయములకును, సుమేరియనుల నియమించుకొనిరి. తరువాత రెండుశతాబ్దముల కాసామ్రాజ్యము క్షీణింప, 'ఎలమైటు' జాతివారు విజృంభించిరి. ఆపైన 'అమరైట్ల'ను వేరొక సెమిటికుజాతివారు క్రమక్రమముగా సుమేరియా కధికారులై, యూఫ్రటీసు నదీముఖమునొద్ద, అప్పటికి చిన్నపురమగు 'బాబిలను'తమ రాజధానిగా జేసుకొనిరి. వారిరాజ్యము మొదటిబాబిలను సామ్రాజ్య మనబడుచున్నది. క్రీ. పూ. 2100 ప్రాంతమున ఈరాజ్యమును 'హమ్మురబి' చక్రవర్తి స్థాపించి కొన్నిచట్టముల నేర్పరచెను. ఇవియే చరిత్రలో మనకు

తెలిసియున్న మొదటి వృత్తాంతము. దక్షిణప్రాంతపు యిరు కుళోయులు మానవశాస్త్రమునకు సంబంధముగా సంతారిజాతుల పాలబడలేదు; కాని 'హరప్పా' పాలకుల మందే, యిప్పటికిని సమాధులు లభించినవి. అంతను గోపరాజులు అని అనుకొన్న 'హిక్సోసు' రాజవంశ మేర్పడినది. పూర్వపు ఈజిప్టు రాజులకు 'ఫరో' లని పేరు గలదు. మహాసామ్రాజ్యము నిర్మింపబడెను. ఈజాతివారున్నను ఈజిప్టువారి ఆచారభాషాదు లభ్యసింపలేదు. ఈజిప్టుజనులు హిక్సోసువారి ననాగరికు లగు విదేశీయులుగ నెంచిరి, వీరిని క్రీ. పూ. 1000 ప్రాంతమున తిరుగబడి, వారిని తమదేశమునుండి తరిమి వేసిరి.

సుమేరియాలో సెమిటికుజాతివారు స్థిరులై, ఆ దేశీయులలో కలిసిపోయిరి; బాబిలను సామ్రాజ్యమున సెమిటికువారి వేషభాషలే వ్యాపించెను.

— —

మొదటి సాగరికులు.

పడవలు సాగరనౌకలు సుమారు 25 లేక 30 వేల యేండ్లక్రిందట ప్రపంచమునను ప్రారంభమై యుండును. నవశిలాయుగారంభమునకే జనులు వెదురుతెప్పలతోనో, మొద్దుల సాయముననో తెప్పలు త్రిప్పుచు, నీదుచు తిరుగ మొదలిడిరి. ఈజిప్టు సుమేరియాదేశములందు గుండ్రని పాత్రవలె అల్లి చర్మముకప్పుతోను తాటాకులతోను నిర్మించిన పడవలు మొదటినుండి వాడుకలో నుండెను; అట్టి పడవ లిప్పటికిని ఆదేశములందును ఐర్లండునందును, వేల్సునందును కూడ గలవు. సీలు అను మహాతిమింగలపు చర్మముతో చేసిన పడవలతో, అమెరికా ఆసియాలమధ్యనున్న బేరింగు జలసంధిపైన, మనుజు లిప్పటికిని దాటుచున్నారు. క్రమముగా ఉపకరణములు బాగుపడి, పెద్దగుల్లదుంగలు వాడుకలోనికి వచ్చెను. తరువాత సహజముగ పడవలును, ఆపైన ఓడలును, నిర్మింపబడినవి. ప్రపంచమంతటను జలప్రళయగాధ, మధ్యధరాతలపు సముద్రవ్యాప్తిని సూచించునట్లే, 'నోవా' పడవగాధ పురాతనకాలపు నౌకానిర్మాణమునకు జ్ఞాపికఅయిన గావచ్చును.

[illegible] పూర్వము ఎఱ్ఱ సముద్రమునందును, క్రీ. పూ. 7 వ [illegible] పారసీక సింధుశాఖలోను, [illegible] నావలుండినవి. ఇవి [illegible] [illegible] పారనావలు [illegible] [illegible] నుండెను. మొట్టమొదట సముద్రనావికులు [illegible] వరకు [illegible], [illegible] వ్యాపారము చేయుచు [illegible].

[illegible] నావికులు స్థలమధ్యసముద్రములపై [illegible] గాలివలన, తరువాత [illegible], సముద్ర[illegible] తీరము [illegible]. [illegible] ప్రా[illegible]కలిగి, [illegible] నావలు, ఇంకవల 4 శతాబ్దముల [illegible], [illegible] వచ్చినవి. ప్రాచీననావలు [illegible], తుపాను పొడగట్టగనే [illegible] చేర్చవలసి యుండెను. తెరచాపలు బాగు చేయబడి, పెద్దయోడలయ్యెను. ఇంతలో యుద్ధపుబాదీలు [illegible]లై, ఆయోడలలో పనిచేయ మొదలిడిరి.

సిరియా, అరేబియా ప్రాంతములందు నివసించు సంచారిజాతివారు ప్రవేశించి, సుమేరియాను జయించి,

అందు మొదటి అక్కేడియను సామ్రాజ్యమును, తరువాత మొదటి బాబిలోనియను సామ్రాజ్యమును, స్థాపించిరి గదా! ఈసెమిటికులే పశ్చిమప్రాంతమున సముద్రయాత్ర జేయుచు, మధ్యధరాసముద్రపు పూర్వతీరములందు టైర్, సిడన్, మొదలగు రేవుపట్టణముల వరుసగా స్థాపించిరి. బాబిలనులో హమ్మురబీ పాలించునప్పటి కీసెమిటికులు వర్తకులుగ యాత్రికులుగ వలసజనులుగను వెళ్ళి, మధ్యధరాసముద్రమున కన్నివైపుల వ్యాపించిరి. సాగరికులగునీసెమిటికువారికి 'ఫనీషను'లని పేరు; వారు స్పెయినుదేశమువచ్చి, అందంతకుపూర్వ ముండిన 'ఐబీరియను బాస్కు' జాతులను ఆదేశమధ్యమునకు నెట్టి, జబ్రాల్టరు జలసంధిద్వారా తీరస్థలము లన్నిటిపై దాడి సల్పుచుండిరి. ఉత్తరాఫ్రికాతీరములందు వీరు స్థాపించిన వలసపట్టణములలో ముఖ్యమగు 'కార్తేజి'ని గూర్చి ముస్ముందు చెప్పబడును.

కాని మధ్యధరా నావికులలో ఫనీషనులే మొదటివారుకారు. ఆసముద్రతీరములందును, ద్వీపములందును, అప్పటికే అనేకపురములను మహానగరములను, పశ్చిమప్రాంతపు 'బాస్కు'లు దక్షిణప్రాంతమందలి 'బెర్బర్లు' ఈజియనులు, మిశ్రదేశీయులు మున్నగు సన్నిహిత భాషా

రక్తసంబంధముగల ఒకజాతివారు స్థాపించిరి. వారు తరువాత మనదేశమునకు వచ్చిన గ్రీకులకన్న పూర్వులై, గ్రీసు ఆసియామైనరు ప్రాంతములందుగూడ 'మైసీని, ట్రాయ్' మొదలగు పట్టణములు నిర్మించిరి; మరియు క్రీట్ ద్వీపమందలి 'నోసస్' అనుచోట నొక మహానగరము కూడ నిర్మించిరి.

ఈనాగరికతాప్రాంతమును, పురాతత్త్వజ్ఞులు అచటి ప్రాచీన శిథిలముల త్రవ్వించి, కాపాడి, ఈజియను జనుల వ్యాప్తిని నాగరికతను గ్రహించిరి; నోసస్ పూర్తిగా శోధింపబడినది. ఆప్రాంతమున తిరుగ మానవకాపుర మేర్పడలేదు. అందుచే నోసస నగర శిథిలములున్నట్లుగనే నిల్చి, ఆ విస్తృత నాగరికతనుగూర్చి మనకు తెలియుటకు ముఖ్యాధారమైనవి.

నోసను యూజిప్టుల చరిత్ర అతిప్రాచీనము; క్రీ.పూ. 4000 ప్రాంతమున, ఈరెండు దేశములును సముద్రముపై తీవ్రముగా వ్యాపారము సాగించుచుండెను. క్రీ. పూ. 2500 నాటికి, అనగా మొదటి సారగను ప్రభువు హమ్మురబీచక్రవర్తి వీరి మధ్యకాలమున, క్రీటునాగరికత అత్యుచ్ఛదశలో నుండెను.

నోసనును ఒకనగర మనుటకంటె, అది క్రీటనురాజులయొక్కయు, ఆతని ప్రజలయొక్కయు, మహాప్రసాదమని చెప్పదగును; దానిచుట్టును అప్పుడు కోట లేదు; తరువాత ఫినీషనులు, బలవంతులై సమీాదట, కొల్లగా ఓడదొంగలుగావచ్చు గ్రీకులబాధలవలనను, ఈక్రీటుప్రాసాదమగు 'నోససు'నకు ప్రాకారము కట్టబడెను. ఈజిప్టురాజుకు 'ఫారో' వలె, ఈక్రీటురాజులకు 'మినోస' అను బిరుదుండెను. ఆతని ప్రాసాదములోనికి ఇతరులకప్పటి కలభ్యములగు ప్రవాహోదకము, స్నానపుగదులు, మొదలగు సమవాయములుండెను; అందు పెద్ద ఉత్సవప్రదర్శనములు, గూడ జరుగుచుండెను. స్పెయినుదేశమున యిప్పటికిని జరుగు ఋషభయుద్ధము అప్పటి క్రీటులో జరుగుచుండెను. ఆ యోధుల దుస్తులలోగూడ పోలికయుండెను; దేహపరిశ్రమాలయములుండెను. ఆస్త్రీలదుస్తు లిప్పటిస్త్రీలదుస్తుల రీతినేయుండెను. వారు రవికలను కుచ్చుల దుస్తులను ధరించుచుండిరి. ఈక్రీటనుల కలశములు, బట్టలు, రాతి కట్టడములు, చిత్తరువులు, నగలు, దంతపుసామానులు, లోహములు, చమిాకపనులు, ఇట్టివి తరుచు అతిమనోహరములై యుండెను. వారిలిపి ఇంతవరకును బోధపడుట లేదు. ఈసుందరనాగరకత యిట్లు సుమారు రెండువేలేం

ప్పుగడచెను. క్రీ. పూ. 2000 సంవత్సర ప్రాంతమున నోసను లోను బాబిలనులోను, జనులు నానావిధ ప్రదర్శనములను ధారుణీ శిల్పనైపుణ్యము మొదలగువానిచే, బాదిసేలు ఇంటిచాకిరిని తొలగించియు సౌకర్యముల నొసంగి వేయు చుండ క్రీటనువారలు ఆనందించుచుండిరి. వస్తునిర్మాణమున నిర్మలాకాశముగల అక్రీటనులోను జీవనము చాలాభద్రముగ దొరికియుండెను. ఆనాగరికతను గోపరాజపాలితమగు ఈజిప్టు దీనియొక్క ప్రతిబింబమును బోలియుండెను. రాజకీయముగ, మినోసుకుటుంబము ఈజిప్టును బాబిలనును గూడ పాలించెను, గ్రీసుదేశభాగమున 'నినేవా' నగరము నిర్మించెను, పశ్చిమమున హెర్క్యులిసుస్తంభము లనబడిన జిబ్రాల్టరు జలసంధి వరకును నావలపై బోవుచు, ఆదూరదేశతీరములందు తమవలస పురముల నిర్మించిరి. నోసస్‌లో కొందరు బుద్ధిశాలురగు మహాశిల్పులు నుండి యుండిరి. 'డేడలస్' అను క్రీటను విశ్వకర్మ యొక డోలా విమానమును తయారుచేయుచుండినట్లు, అదిచివరకు చెడిపోయి సముద్రములో బడినట్లు, తరువాత గ్రీకులు గొన్నిగాథల చెప్పుచుండిరి. అదిగ్లైడర్ల నబడు చిన్నవిమానజాతివి కావచ్చును. నోసస్‌లోని అప్పటిజీవితమునకు మన ప్రస్తుతజీవితమునకు గల సామ్యభేదముల గమనింతము.

క్రీ. పూ. 2500 కు పూర్వముండిన క్రీటను మహాశయులకు యినుము ఆకాశమునుండి విచిత్రముగపడు వస్తువుగా తోచెను. ఇనుము, ఉల్కలనుండి దొరకుచుండుటయే గాని, అప్పటికింకను గనులలోనుండి త్రవ్వి తీయుట చేయుట లేదు; ప్రస్తుత జీవితమో సర్వత్ర ఆయసప్రధానమై యున్నది. క్రీటనులకు గుఱ్ఱము విచిత్రపు జాతిజంతువుగనని, నల్లసముద్రమున కావలి శీతదేశములందుండు గార్దభ విశేషమని, తోచియుండును. ఈజియను గ్రీసు ఆసియామైనరులు మాత్రమే, వీరినాగరిక ప్రపంచము ఈదేశములందలి లిడియనులు, కేరియనులు, ఫ్రిజియనులు, ఒకే వేషభాషల గలిగియుండిరి. స్పెయిను ఉత్తరాఫ్రికాలలోని ఫినీషనులు, ఈజియనులు, క్రీటనులకు దూరస్థులు. ఇటలీ అప్పటికింకను నిబిడారణ్యమయమై, నిర్జనమై యుండెను. గోధుమవర్ణులగు ఎట్రస్కనులు ఆసియామైనరునుండి అక్కడికింకను వెళ్ళలేదు. ఈక్రీటను పౌరుడు తనరేవుకు వెళ్ళినపుడు ధవళసుందరదేహులై నీలనేత్రులగు విచిత్రదాసజనుల జూచియుండవచ్చును. ఆబానిసల భాష క్రీటనులకు బోధపడియుండదు. వారు నల్లసముద్రపుటావలి అనాగరిక వనచరులని తోచియుండును. కాని యీ నూతనజనులు మున్ముందు మనము చర్చించబోవు ఆర్య

జాతియులు వారి విధిని భావము చేసి సంస్కృతము, పారసీ, గ్రీకు, లాటిను, జర్మను, ఇంగ్లీషు, మొదలగు ప్రపంచమందలి ముఖ్యభాషలు [illegible] యేర్పడినవి. నాసను ఉచ్చదశలో నున్నప్పుడు, అప్పటి సింధు ప్రజలు [illegible] నాగరికులై ఉత్కృష్టస్థితి నొందియుండిరి; కాని క్రీ. పూ. 1400 ప్రాంతమున హఠాత్తుగా నశించిరి, వారి మహా ప్రాసాదమంతయు నిర్మూలమాయెను. అప్పటినుండి ఏ మహాపురమేర్పడలేదు; జనులప్పటి నుండిగ ఇట్టిపట్టణ నాసముచేయలేదు. ఈవినాశ మెట్లు సంభవించెనో, మనకు తెలియదు. పరిశోధకు లచ్చటి ప్రాచీనవస్తువుల బయల్పరచ, ఆపదాగములు చెదరియుండి, కొంతవరకు విడిచిన్నములు, అగ్నిప్రమాదచిహ్నములుగూడ, గానబడుచున్నవి. ఇవిగాక ప్రధ్వంసకమగు భూకంపము కలిగినట్లు తోచును. ఈనగర వినాశము ప్రకృతిచే జరిగించెనో, లేక భూకంప మారంభించిన నష్టమును గ్రీకులు పూర్తి చేసిరో తెలియదు.*

---

* పురాతనకాలమున పాశ్చాత్యదేశములందుండినట్లే మనదేశమందును చిన్నినాణెములుండెను. 'పుట్టి' అనుపేరుతో చిన్నినాణెలిప్పటికిని మన దక్షిణహిందూదేశముననూడ నక్కడక్కడ వాడుకలోనున్నవి. 'పుట్టిమునుగుట' అనగా ప్రమాదము అనుఅర్థము [illegible] కారణమైయుండును.

మనభారతదేశమునందును, చుట్టుపట్ల ద్వీపములందును, ఆర్యకాలపు నీల గోధుమవర్ణులగు కొన్నియితరజాతులవారు చారిత్రకకాలము

కు కొలది వేలసంవత్సరములకు పూర్వమే [illegible]. [illegible] నల్లనివారుండి రని, వా [illegible] [illegible] కల వాసులలో [illegible] [illegible] విశదింప బడినది; వా [illegible] [illegible]. శ్రీ [illegible] మున, వానరులని రాక్షసులని [illegible] [illegible] రుండిరిగదా? వీరు నరజాతివారే; [illegible] రాక్ష సులు యింకొక ఆదిమజాతివారు, [illegible] [illegible]. రాక్ష సులు నల్లవారు, బలిష్ఠులు, నిష్ఠుర [illegible], [illegible], నిశాచ రులు, నరభక్షకులు, పచ్చిమాంసము తినువారు, [illegible] నుండిరి. దక్షిణమున నీప్రాంతమున [illegible]; ఇట్టివా రిప్పటి కిని, మధ్యఆఫ్రికాలోను ([illegible]) [illegible] కొన్ని ప్రాచ్యదీవులలోను ఉన్నారు. నీగ్రోలని [illegible] ఉందురు. పూర్వము మన దక్షిణదేశమునకు [illegible] ఆఫ్రికాకును మధ్యమధ్య భూసంపర్కమధికముగా ఉండెను. [illegible] తులు. అందుచే నీ ఆదిమద్రావిడజాతులవారికి [illegible] రాకపో కలధికముగనుండెను. ఆ మధ్యభాగములన్నియు భూకంపములచే క్రమముగా సముద్రములోనికి దిగుచుకొనిపోయి, భూసంబంధము తగ్గిపోయెను. (తూర్పుదీవులందును జపానుదీవులందుగూడ అగ్నిపర్వతప్రకోపముచేత ను భూకంపమువలనను ఆప్రాంతముల భూస్వరూపము [illegible] చెను యిప్పటికినిగూడ మారుచునేయున్నది. సుమారు [illegible] క్రిందట ప్రాచ్యదీవులలోని 'క్రకటవ్' అనుద్వీపమున గొప్పఅగ్నిపర్వతప్రకో పము వందలకొలది మైళ్లవరకు మహాకల్లోలము కలిగి, ఆద్వీపమే మూడు వంతులు కనబడకుండ మునిగిపోయెను. సముద్రమధ్యమునందిరితిని దూర మునకనబడిన అగ్నిజ్వాలలనే 'బడబానల' మని మనపూర్వులనుచుండిరే మో తెలియదు. ఆభూసంపర్కము పోయినతరువాతగూడ, మనదేశము

లకును ఆప్రాంతములకును సముద్రమార్గములపై రాకపోకలు జరుగుచునే యుండెను. వా: [illegible] ప్రత్యేకభాషగూడ నుండెను. ఆభాషాకుటుంబమునకు 'ముండా' భాషలని పేరు. ఇప్పటి కొండజాతులు అటవికులువాడు విద్రావిడభాషలలో కొన్ని ఈభాషాకుటుంబములోనివే. కోటికిని పైబడి జనము [illegible] గాని విద్యగాని లేకుండును. ఇప్పటికి [illegible] శ్రేష్ఠ [illegible] జనము ఆ జనులకు [illegible] ఆదిమ [illegible] జాతి గ్రామదేవతా [illegible] మిశ్రమగు [illegible] యుండును. 'రాక్షసులు' [illegible] మొదలగు [illegible] తొలగిపోయెను. [illegible] పురాతనప్రాసాదములనుగూడ కట్టుచుండిరి. సింధు [illegible] పూర్వచరిత్ర [illegible] 'మహేంజదారో' [illegible] హరప్పా [illegible] ఇది ఆర్యులకు [illegible] శిల్పము [illegible] కార్యముల కలిగి [illegible] మునచెప్పిన విశేషములన్నియు [illegible] 'మహేంజదారో' [illegible] యుండెను. మహేంజదారో [illegible] ధర్మశాస్త్రములలో [illegible] త్తుగానే నశించి యుండవచ్చును. కొన్నాళ్ళకు అప్పటి భారతదేశమున గూడ నాయుడిమాయముచేసినట్లు ప్రాచీనసంస్కృతపాళీ గ్రంథముల బట్టి కనబడును. వీటి నిర్మాణము [illegible] గలములునుకూడ కొన్ని ప్రాచీనశిల్పగ్రంథములలో మాత్రము [illegible]. మహేంజదారో కాలము కన్న చాలప్రాచీనములు మన దేశపు కొన్ని ప్రాంతములందుండినట్లు నిదర్శనములు గలవు. మధ్యభారత ప్రాంతము సు [illegible] ప్రాంతముల కన్న పూర్వమే గాంధార దేశమున గోధుమపంట విశేషముగ నుండినట్లు జీవశాస్త్రజ్ఞులగు డా॥ [illegible] గారు తెలుపుచున్నారు. [illegible]

9

దేశమందుగూడ ఆర్యేతరులగు ఆదిమద్రావిడులు [illegible] పురాతన కాలముననే వ్యాపించియున్నట్లు, [illegible] మద్రా సు రాష్ట్రములలోని [illegible] ములు సూచించుచున్నవి. ఈ ఆదిమద్రావిడులకు [illegible] బాబిలో ను రోము ఆఫ్రికా మొదలగు దూరదేశములతో [illegible] విశేష వ్యాపారముండెను. ఈ ద్రావిడులకు [illegible] పూర్వపు అరవమున స్వతంత్రముగు ప్రాగితిహాస [illegible] యుండెను.

ఇట్టిస్థితిలో ఆర్యులు బుగ్వేద [illegible], [illegible] భరద్వాజ పరశురాములు నాయకత్వమున [illegible] వింధ్యపర్వతము నతిక్రాం తపు ప్రదేశములందుగూడ ఆశ్రమములను [illegible] ఏర్పరచు కొని, చివరకు మహాభారత [illegible] భారతదేశ మంతట వ్యాపించిరి. మొదట ఆర్యులకు ఆదిమద్రావిడులకు మధ్య తీవ్రసంఘర్షము జరిగినను, కాలక్రమమున [illegible] పరస్పరసంబంధ మధికమయ్యెను. [illegible] కలిగినట్లు మహాభారతాదులందుగూడ [illegible]. క్రమముగా ఆర్యనాగరికత ద్రావిడాదులలోను, ద్రావిడనాగరికత ఆర్యులలోను వ్యాపించి, ప్రస్తుతపు (ఆర్యద్రావిడ) భారతీయనాగరికత ఏర్పడెను. విపులదేవాలయనిర్మాణము విగ్రహారాధనము శ్రీదేవతాపూజ మొద లగునవి వేదసంహితలు మొదలగు ఆర్యుల అతిప్రాచీన గ్రంథములం దెక్కడను ఉదహరింపబడలేదు. ఈసంస్థలును, తాంత్రిక విజ్ఞానము, కృషిలో ప్రత్యేకకౌశలము, శిల్పసామర్థ్యము, మహోదధియాత్రాపద్ధతి, కొన్ని వివాహపద్ధతులు మొదలగునవి ద్రావిడులనుండి ఆర్యులలోని వ్యాపించి యుండునందురు. శివపూజ, వృషభసర్పాదులపూజగూడ, ఆదిమద్రావిడజాతుల నుండియే ఆర్యులకును వచ్చెననియు, కొందరు

విమర్శనము [illegible]
లయందు [illegible]
ధము [illegible]
ములం [illegible]
అవాగము [illegible]
దేశమునందు [illegible]
దక్షి [illegible]
వివాహము [illegible]
సిద్ధము [illegible]
వారిగల [illegible] ([illegible] సంపూర్ణము
గల [illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
ప్రాంతమున [illegible] విస్తృతము
లై యున్నది. [illegible] భాగములు [illegible]
ఇట్లు విస్తృతమై [illegible] అన్నిటి [illegible]
[illegible] వ్యాఖ్యానించెదము.

ఈజిప్టు, బాబిలను, అస్సీరియా.

సినాయిను [illegible] సామ్రాజ్య యుతెన్నడును విదేశీయులతో [illegible] క్రీ. పూ. 1600 ప్రాంతమున నాగరిక [illegible] బయలు దేరి, ఆవిదేశీయుల [illegible] (ఈజిప్టులో) నూతననాగరికత ప్రారంభ మాయెను. ఈకాలమును ఈజిప్టు చారిత్రకులు "నవసామ్రాజ్య" మని చెప్పుదురు. హిస్కాసుదండయాత్రను ప్రతిఘటించి [illegible] కూడిన ఈజిప్టు యిప్పుడు ఐకమత్యముగలదేశ మాయెను. పరపాలకులపై జరిగిన విప్లవముచే, దేశమున యుద్ధోత్సాహము ప్రబలెను. 'ఫెరో' చక్రవర్తులు దండయాత్ర లారంభించిరి. హిస్కాసు తెచ్చిన రథాశ్వములను యుద్ధకళములనుగూడ వీరికి తోడ్పడెను. 3 వ థాట్మస్, 3 వ అమెనాఫిస్ రాజులక్రింద యీజిప్టుసామ్రాజ్య మాసియాలో యూఫ్రటీసు నదీతీరమువరకు వ్యాపించెను.

ఇంతవరకును సంపర్కము లేకుండిన మెసపొటోమియా నాగరికతకును నైలుప్రాంతపు నాగరికతకును యిప్పటినుండి సంఘర్షము ప్రారంభించెను. మొదట యీజిప్టే పై చేయిగా నుండెను. 17 వ రాజవంశమున

'ఫ[illegible]' [illegible] గారును 'హాలను' [illegible]. 10 వ గాథ వంశమున [illegible] 67 [illegible] వేసి, [illegible] కొందఱు [illegible] లో [illegible] వచ్చి జయింప, [illegible] ([illegible]) నుండి 'మ[illegible] [illegible] వచ్చి, [illegible] మి[illegible] [illegible] [illegible] [illegible] యనుట [illegible] దా[illegible] మాత్రాలు [illegible] మిశ్రదేశీయులు [illegible] [illegible] రాజ్యసేనలు, [illegible] వచ్చి[illegible] కప్పుడు [illegible] నుండెను. అప్పటి [illegible] లను మధ్యాసియానుండి [illegible] వచ్చిన నాగరికదేశము

లకు రప్పించి, యుద్ధములకును గౌరవకార్యములకును వా
డుచుండిరి.

ఆ కాలమందు నినేవానగరవిజేత 'మితన్ని' పురరాజు అగు 'తుశ్రట్టా' ప్రభువు, బాబిలను జయించిన అస్సీరియారాజగు మొదటి 'తిగ్లత్ పిలేసరు,' మొదలగు జయశీలురగు మహారాజులుండిరి; చివర కస్సీరియనులందరికన్న నధికబలవంతులైరి. వీరి '3 వ తిగ్లత్ పిలేసరు' రాజు క్రీ. పూ. 745 వ సం॥ మున బాబిలనును జయించి, నూతన అస్సీరియా సామ్రాజ్యము స్థాపించెను. అప్పటి కుత్తరప్రాంతములనుండి, నాగరకదేశమునఇనుము కూడ వాడుకకువచ్చెను; ఆ గ్రీసియనుల పూర్వికులగు 'హిట్టైటు'జాతివారు ఇనుమును మొదట దెచ్చుకొని, అస్సీరియనుల కందజేసిరి. ఈ చరిత్రనుండి అస్సీరియనువిజేత అయిన 'రెండవసార్గను' తన సేనలకు ఇనుపఆయుధముల నిచ్చెను. ఇట్లు అయోమయాయుధములతో రక్తపాత మొనర్చుపద్ధతి నస్సీరియనులే ప్రారంభించిరి. ఈసార్గను పుత్రుడగు 'సెనాచెరిబు' తన సేనలను ఈజిప్టు సరిహద్దులకు నడిపించి, అచ్చోశత్రుబలముచేగాక, ప్లేగువ్యాధిచే నోడెను. సెనాచెరిబుపౌత్రుడగు 'అస్సుర్బానిపాల్' క్రీ. పూ. 670 లో ఈజిప్టును జయించెను. (చారిత్రకు లితనిని 'సర్ద

నపాలసను (గ్రీకునామమును బట్టి వ్యవహరింతురు.) కాని ఈజిప్టు అప్పటికి 'ఎథియోపియనుల' చేతిలో, పరాధీనమై యుండెను. 'సమ్మెటికస్' అను నాయకుడే, ఈజిప్టునకొక పరరాజపాలనము, మాన్పినవాడు. ఇతనియొక్క దీర్ఘకాలమునను, అప్పటి రాజకీయపరిస్థితులు విగ్రహములవలె వెంటవెంటనే మారుచుండెను. అప్పటి ఈజిప్టురాజ్యము, సూర్యదగ్ధమైన (గ్రీకుపురాణములలోని) అగ్ని సూర్యకీర్తులవలె, హెచ్చుచు తగ్గుచు కానబడుచుండెను. బాబిలను, అస్సీరియను, హిట్టైటు, సిరియను, సెమిటికు రాజ్యములు వృద్ధియగుచు, క్షీణించుచు, ఒకదానికొకటి లొంగుచు, తిరుగబడి క్రొత్తలు వేయుచు కొట్లాడుచు, పోరాడుచుండెను. ఆసియా మైనరుకు పశ్చిమమున, 'ఎఫెసస్' నగరము రాజధానిగా గల 'లిడియా' 'కారియా' మొదలగు ఆసియను రాజ్యములుండెను. క్రీ. పూ. 1200 లో, అతరువాతనో యూరోపునో, కృష్ణసముద్రమునకో ఈశాన్యవాయవ్యములనుండి క్రొత్తజాతులు వచ్చెను. ఈనవీనజనులు ఇనుప ఆయుధముల ధరించి, అశ్వరథములతో, ఉత్తర ప్రాంతములనుండి వచ్చి, ఆసియను సెమిటికు నాగరక జాతులకు ప్రమాదము కల్గించుచుండిరి. ఈజాతి భిన్న

భిన్న శాఖీయులందరు ఒకే ఆర్యభాషను, ప్రాంతీయ స్వల్ప భేదములతో, మాటలాడుచుండిరి.

వీరిలో, నల్లసముద్రము కాస్పియను సముద్రముల ఈశాన్యప్రాంతములచుట్టును, మీడులు పెర్షియనులు చేరుచుండిరి. (అప్పటి 'సితియను'లు 'సాక్సనియను'లు కూడ ఆజాతివారని భ్రమకల్గెను.) ఈశాన్యమునుండియో నాయవ్యమునుండియో ఆర్మీనియనులును, సముద్రప్రాంతమునకు వాయవ్యమునుండి బాల్కను ద్వీపకల్పమునుండి సిమ్మేరియనులు, ఫ్రిజియనులు, హెల్లెనిక్ (గ్రీకు) జాతివారు, వచ్చిరి. ఈ ఆర్యులు పూర్వపశ్చిమదిశల పురములను దోపిడిచేసి, కొల్లగొట్టుచుండిరి. వీరందరు సామాన్య లక్షణములు పోలికలు గల్గి, దోపిడులచే జీవించుచు, గోపాలకజాతివారై యుండిరి; వారిలో ప్రాచ్యదేశీయులింకను పైపై దోపిడిగాండ్రై యున్నను, పశ్చిమమున పట్టణముల నాక్రమించి, నాగరికులగు ఈజియనుల వెడలనడచిరి. ఈయుత్తిడిచే ఈజియనులు, ఆర్యుల కందకుండ, కొత్త దేశములకు వలసపోయిరి; కొందరు నైలుడెల్టాలో వసింప యత్నించి, మిశ్రదేశీయులచే తరుమబడిరి. 'ఎట్రుస్కను'లను మరికొందరు, ఆసియామైనరునుండి నౌకలపై మధ్య ఇటలీదేశపు నిబిడారణ్యములలో రాజ్యము స్థాపించిరి.

మఱికొందఱు మధ్యధరాసముద్రపు పూర్వతీరస్థమైన నగరముల నిర్మించి, తరువాత చరిత్రలో 'ఫినీషియను'లని ప్రసిద్ధి జెందిరి.

పూర్వపు నాగరికదేశములపై సాగి వచ్చిన యీయార్యులనుగూర్చి ముందుగను వివరించెదను. క్రీ. పూ. 1600-600 మధ్య ఈ సహస్రాబ్దములనుండి క్రమముగా నిరంతరము వ్యాపించు ఈ ఆర్య ఝంఝానిలముచే, ప్రాచీననాగరికతలన్నియు సంక్షోభమొందుచు, అన్యత్ర వలసపోవుటమాత్ర మింకా గమనింపుడు.

ఆకాలమున నదివరకు ఫినీషియను తీరములు వెనుక నున్న కొండలందలి, 'హీబ్రూ' లను గొల్లవారలు అప్పుడే కొంత కొంత ప్రసిద్ధికివచ్చిరి; వారినిగూర్చి, ముందుగను కొంత చెప్పెదను; వారు తరువాత బైబిలు అను ప్రసిద్ధమైన జ్ఞానదాయక చరిత్ర గ్రంథమును రచించిరి.

క్రీ. పూ. 600 వఱకును మెసపొటేమియా ఈజిప్టులలో, ఆర్యులరాకచే ముఖ్యమగు మార్పులుగలుగలేదు. గ్రీకులముందు ఈజియనులు పతనమొందుట, నీనవె విధ్వంసము, ఈజిప్టు బాబిలన్ ప్రజలకు మారదేశపు కలహాముగ తోచియుండును. ఈ మొదటి నాగరికరాజ్యములలో అనేక రాజవంశములు వచ్చుచు పోవుచున్నను, నానాటికి అభి

వృద్ధిమాత్ర మత్యల్పము; సరుల జీవితపద్ధతి అట్లేయుం డెను. అత్యంత ప్రాచీనములగు పిరమిడులుకూడను (అప్ప టికే ఈపిరమిడులు నిర్మింపబడి 2000 సంవత్సరములైనది, నేటి ప్రజలకు వలెనే యాత్రస్థలములుగ నుండెను.) ఈజిప్టు లో విశేషించి 17, 19 వ రాజవంశముల కాలములో నూతనమగు అద్భుత భవనములను గూడ నిర్మించిరి. 'కార్నక్' 'లక్సార్' దేవాలయములు ఆనాటివే. సినీవాలిలోని గొప్పదేవాలయములు, మనుష్యశిరమును గల్గియుండుగల వృషభములు, రాజులు, రథములు, సింహాపు వేటలు మొదలగువాటి ఇప్పుడున్న ప్రతిమలును, క్రీ. పూ. 1600-600 మధ్యకాలమున నిర్మించినవే. బాబిలోను పురభవనము చాలవరకీకాలపుదే. మెసపొటేమియానుండియు, ఈజిప్టు నుండియు, ఆకాలపు వ్యాపారపులెక్కలు కథలు కావ్యములు ఉత్తర ప్రత్యుత్తరములు వ్యవహారగ్రంథములుమన కుదొరకినవి. బాబిలను ఈజిప్టులోని 'థీబ్సు' మొదలగు నగరములందలి శ్రీమంతులగు ప్రముఖులు రమారమి ప్రస్తుతపు ధనికులంత నాగరికులై, సుఖులై యుండిరి. అట్టి వారు అలంకృతమై పరికరయుతమగు సుందరభవనము లందు, సర్వసంస్కారములతో క్రమజీవనము జేయుచు, సుందరాభరణములను అమూల్యవస్త్రములను ధరించి,

వింధులు [illegible] సంగీత
నాట్య [illegible] [illegible] శాస్త్ర [illegible]
పదీర [illegible]
పై, [illegible]
తకు గాడీవ [illegible]
యుద్ధరథ [illegible] ను [illegible]
ఉపయోగి [illegible]
ఒంటెలు [illegible]
రాలేక. [illegible]
కంచు, ముఖ్య [illegible]
బట్టలు [illegible]
అద్దములు [illegible]
అద్దములు [illegible] లేవు. [illegible]
దారములు [illegible] నాసికల పై [illegible]
ములు లేవు. [illegible] లేవు. [illegible]
లను జీవిత [illegible]
ముఖ్య భేదము; [illegible]
(అనగా సాటూ) మూలముగ నే జరుగుచున్నది. [illegible]
ఖాబిలను ఎక్కువ సిరిలోనుండెను. వస్తువులకొనుట కచ్చడ

వెండిబంగారు కడ్డీలను ముద్దలను ఉపయోగించుచుండిరి. నాణెముల వాడుకకు పూర్వము కొందరు సాహుకార్లు వెండి బంగారు ముద్దలపై, వాటియొక్క తమ పేరు ముద్రించి, వాడుచుండిరి. వీటిని అమూల్యరత్నాదులను తమ అవశ్యకవస్తువులను కొనుటకును, అప్పగముగను వర్తకులు ప్రయాణీకులు తమతో నుంచుకొని, వాడుచుండిరి. నౌకర్లు, పనివాండ్రు చాలవరకు బానిసలే. వారికి సామ్రాయక వస్తువులే యిచ్చుచుండిరి. సొమ్ము చలామణి వ్యాపించినకొలదిని, బానిసపద్ధతి అంతరించెను; ప్రాచీననగరరాజ్యములకు ఇప్పటివారు దయచేసినచో, కోడిపెట్టలు కోడిగ్రుడ్లు అచట దొరికెడివి కావు; బాబిలను నగరము నేటి ఫ్రెంచివంటువాని కసంతృప్తిగనుండెడిది. ఈ రెండువస్తువులును, ఆఖరు అస్సీరియను రాజ్యము అసుమారున, ప్రాచ్యదేశములనుండి వచ్చెను. ఇతరవిషయములందు వలెనే మతవిషయములందుగూడ, నాగరికత బాగుపడెను. నరబలులు చాలకాలము క్రిందనే నశించెను; నరులస్థానే పిష్టపశువులను జంతువులను ఉపయోగించుచు వచ్చిరి. కాని ఫనీషనులు, అందు ముఖ్యముగా ఆఫ్రికాలో వారిముఖ్యస్థానమగు 'కార్తేజ్' పురవాసులు, నరమేధము లొనరించిరని వదంతికలదు. ప్రాచీనకాలమున నొక మహానాయ

కుడు పోయినప్పుడు, [illegible] మరణానంతరము కొంత లేకుండునట్లు, [illegible] యగాని బహి[illegible] నిచ్చి, అతనిబంధువులను [illegible] ఆసనమర్పిం[illegible] విరచి కుడ[illegible] [illegible]. [illegible] మహా చారశీలమని, [illegible] దిక్కు [illegible] కాణము [illegible] కనిపించు, [illegible] ములు [illegible] లయాను చేసి, [illegible] కప్పి వేయుచుండిరి. ఇట్టి నాగరికతను చూచుటచే, సుమారు 3000 సంవత్సరములకు పూర్వకాలమునాటి యీప్రాచీన జనుల చరిత్ర స్పష్టముగ తెలియుచున్నది.

ఈ ప్రకారముగా [illegible] ఆర్యు యులు వచ్చి వ్యాపించకపూర్వము, ప్ర[illegible] కీర్తినుండెను. హిందూదేశమునందు [illegible], [illegible] నాగరికత వ్యాపించియుండెను. ఈ రెండు దేశములందలి విశాల నదీప్రాంతములందు, వ్యవసాయము వృద్ధిలో నుండుటయేగాక, గోధుమపంట జనులు స్థాపించిన పట్టణరాజ్యములు వృద్ధిగుచుండినవి. కాని [illegible] మరియూ యీ[illegible] జరిగినంత శీఘ్రముగా భారతదేశమున ఈరాజ్యములు వ్యాపించి పరస్పరము సమావేశమైనట్లు తోచదు. వానిది ప్రాచీనసమేతమును అమెరికాల

లోని మయనాగరికత [illegible] చీనుల
ప్రాచీనచరిత్ర గాథామయ[illegible] యథార్థ
చరిత్రభాగమును విడదీసి, [illegible]నిక
పద్ధతులపై పునర్నిర్మాణము [illegible]లమున
చీనా హిందూదేశముకన్న [illegible]నుండె
నేమో! ఈజిప్టుదేశపు 17 వ [illegible] కాల
మున,చీనాదేశమున 'షాంగ్' వ[illegible]లుగ
గూడ నుండిరి. ఆసామ్రాజ్యము [illegible]ముతమై
శిథిలమైయుండెను. [illegible] భాగముల
జేయుట యీప్రాచీనచరిత్రవస్తుల ముఖ్య[illegible]ను.
'షాంగు'వంశమునాటి [illegible] గలవు.
వీనిఅందమును పనితనమునుజూచి, [illegible]చేయు
పూర్వము చాల శతాబ్దములనుండియు [illegible] నాగరి
కులుగా నుండిరని మనము గ్రహింపవలసి యున్నది.

[illegible]

నాలుగు [illegible] క్రీ. [illegible] 2000 లకు [illegible], మధ్య [illegible] సమ్మ [illegible] సుందర [illegible] 'ఆర్యు' [illegible], సంచారము [illegible] ముందు [illegible] సముద్రమునకు [illegible] దేశమునకు [illegible] ప్రాంతీయ [illegible] మార్గమున, [illegible] స్వదేశ [illegible] వి కల్పసంధ్యా [illegible] బిలను [illegible] ప్ర [illegible] లోబడిన [illegible] దేశములకుగాని, [illegible] తెలియును.

ఈయార్యులు తరువాత ప్రపంచమున చాల ముఖ్యులైరి. వీరు మొదట మృగసంకులస్థలములందును, వనభూమి బాగుచేసియు, జీవించుచుండిరి. అప్పటికి వీరి కశ్వములు లేవు; పసువులుమాత్రముండినవి. వారు తరుచు సంచారము చేయుచు, తమ డేరాలను తప్పి సాగూను

లను మోటయెడ్లబండ్లలో వేసుకొని వెళ్లుచుండిరి; కొంత కాలమొకచోటనే నివాసమేర్పఱచుకొన్నపుడు చెట్లకొమ్మలతోను, మట్టితోను, గుడిసెలకట్టుకొని యుందురు. తమ మృతనాయకుల శరీరములు దహనము జేయుచేగాని, నీల గోధుమవర్ణులవలె ఖననముచేయుట వీరి యాచారముగాదు. దగ్ధశేషము నాస్థలమున నొక మట్టిగిన్నెలో బెట్టి దానిపై గుండ్రగా నొక రాతిదిబ్బను గట్టుచుండిరి. ఉత్తర యూరపులో నిప్పటికిని ఈగుండ్రగోరీదిబ్బలున్నవి. వీరి పూర్వికులగు, నీలగోధుమవర్ణులు, తమ మృతుల ఖననమే చేసి, భూమిలో అధిష్టించినట్లుంచి, అందుపైన పొడుగు దిబ్బలగట్టుటచే, వాటిని పొడుగు గోరీలనుచున్నారు. ఆది మార్య్యలెడ్లతో భూమి దున్ని గోధుమ పండించిరి; కాని కోతలు కాగనే, అక్కడనుండి మరియొక ప్రాంతమునకు పోవుచుండిరి. వారికి కంచు ప్రథమమునుండి యుండెను; తరువాత వారు క్రీ.పూ. 1500 ప్రాంతమున ఇనుము కరగించుట నేర్చియుందురు. సుమారాసమయముననే వారు గుఱ్ఱముల సంపాదించిరి; మొదట వానిచే సామానులు మాత్రము మోయించిరి. మధ్యధరాప్రాంతజనుల కున్నట్లు, వీరి సంఘము గుడులచుట్టు నేర్పడినదికాదు. వీరి ప్రధాన పురుషులు నాయకులే కాని, గురువులుకారు. దైవాత్మ

రాజాంశములకన్న, ఉన్నతకులోత్పత్తిగలవారికి గౌర వార్హమయ్యెను; మొదటినుండియు తమజాతిలో కొందరు కులీనులను నాయకులుగా నున్నించుచుండిరి.

వారికి వాగ్ధోరణి అధికము; తమ సంచారములలో తరుచు విందులు విశేషమధుపానము గూడ జేయుదురు, తమకవులు గాయకులు జెప్పు కావ్యముల వినుచుండెడి వారు. నాగరికజాతులతో కలుసుకొనువరకు, వారికి లేఖనము తెలియదు. గాయకులే వారి వాఙ్మయము జ్ఞప్తితో భద్రపరచుచుండిరి; ఆనందగీతముల బాడి, వానిని మననము జేయుటచే, వారిభాషకు చక్కని మాధుర్య మేర్పడినది. ఆర్యభాష లితరభాషలకన్న నెక్కువ ప్రశస్త మగుటకు గొంతవరకిది కారణము. ప్రతి ఆర్యజాతీయులు తమ పూర్వగాధల హృద్గతము చేయుచుండిరి. అవి వేదములు మహాకావ్యములు మొదలగు పేళ్లతో బరగుచున్నవి.

ఈజనుల సాంఘికజీవనమునకు వారి నాయకజనుల భవనము ముఖ్యస్థానముగ నుండెను. ఈజనులు కొంతకాలము మకాము చేయుచోట్ల, నాయకునిమాత్రము, కలపతో మిక్కిలి విశాలమందిరము గట్టుచుండిరి. పశ్వాదులకై కొన్నిగుడిసెలు సాలలు వ్యవసాయపు

పాకలుగూడ నుండెను; కాని సామాన్యజనులకు సాధారణముగ ఈనాయకుల గృహాంగణమే ముఖ్యసమావేశస్థానముగ నుండెను. అందరును అక్కడనే కలసి భుజించి, ఆగాయకకవుల గీతములువిని, వారిచర్యలలో ఆటపాటలలో పాల్గొనుచుండిరి. నాయకుడును అతనిభార్యయున్నగువారు కొంచె మున్నతస్థలమందో పై అంతస్తుననో నిద్రింప, మిగిలిన సంఘజనులందరును ఏదో పీఠైనచోట నిద్రించుచుండిరి. ఇప్పటికిని హిందూదేశమున జనులట్లు నిద్రించుటకలదు. ఆయుధములు, ఆభరణములు, పనిముట్లు మొదలగు ఆ యా జనుల ప్రత్యేకవస్తువులుతప్ప, పశువులు భూములు బీళ్ళు మున్నగునవన్నియు జనులందరికి జెంది, వారితరపున నాయకుని యాజమాన్యమున నుండెను. అడవులు నదులు జనుల సొత్తుగానుండక, ప్రకృతిలో భాగమై యుండినవి.

మెసపొటేమియాలోను, నైలునదీతీరమందును, నాగరికత వృద్ధినొందిన కాలమున, మధ్యయూరపులో పశ్చిమమధ్య ఆసియాప్రాంతములలో ఆర్య లీరీతిగనుండి వ్యాపించుచు, సూర్యశిలానాగరకులపై నెల్లెడల క్రీ. పూ. వేదేండ్లకు పూర్వమున నొత్తిడిజేయుచుండిరి. వారు ఫ్రాన్సు బ్రిటను స్పెయిను దేశములలోనికి రెండుతెగ

లుగా వెళ్లిరి. మొదటి తెగవారు కంచు ఆయుధములు కలిగి, బ్రిటను ఐర్లండు దేశములకు చేరి; వారచ్చట బ్రిటనీలోని 'కార్నే'లో మహాశిలతో స్మారక చిహ్నములను, ఇంగ్లండులో 'స్టోనుహెంజి'ని 'అవబరీ'ని స్థాపించిన ఆదేశీయుల గొంతవరకు వశపఱ్చుకొని, మిగిలిన వారిని నిర్మూలముజేసిరి. ఈ తెగ ఆర్యులకు 'గొయిడెలిక్ కెల్టు' లని పేరు. వీరి కత్యంత సన్నిహితులై, బహుశః ఇతరులతో మిశ్రితులైన రెండవ తెగవా రాంగ్లదేశమున కినుము దెచ్చిరి. వీరిని 'బ్రితోనికు కెల్టు'లందురు. వీరినుండియే ఆంగ్లదేశపు 'వేల్సు' జనుల 'వెల్షు'భాష వచ్చినది.

ఇట్టి కెల్టికు జాతివారే కొందరు దక్షిణముగ స్పెయిను లోనికి దూరి, ఆదేశీయులగు సాగ్నెయిలాజాతి బాస్కులతోను, తీరవాసులగు ఫినీషనులతోను, గలసుకొనిరి. వీరిసంబంధులగు ఇటాలియను ఆర్యులప్పటి కింకను మహాగహనమైన ఇటలీద్వీపకల్పములోనికి ప్రవేశించుచుండిరి. వారంతటను విజయులే కాలేదు. క్రీ. పూ. 8 వ శతాబ్దిలో ఇటలీలో టైబరునదియొద్ద వ్యాపారస్థలముగు రోమునగరపు లాటిను ఆర్యులు, ఎట్రస్కను జాతిపాలకులక్రింద నుండిరి. కొందరార్యులు తూర్పుప్రాంతములందు, ఇట్లే దక్షిణముగా, ఒత్తిడిచేసి, క్రీ. పూ. వేయేండ్లకన్న

ఇంకను చాల పూర్వమే హిమాలయపు పడమటి కొండకనుమలద్వారా ఉత్తర హిందూదేశములోనికి ప్రవేశించిరి. వారిట్లు భారతదేశము ప్రవేశించునప్పటికి, ఆదేశమునందుండిన నీలగోధుమ వర్ణులగు ద్రావిడుల సంస్కృతితో వారికి సంబంధము కలిగెను; దానినుండి ఆర్యులుచాల నేర్చుకొనిరి.

ఈఆర్యులలో కొంద రితరశాఖలవారు, మధ్య ఆసియాలోని మహాపర్వతములమీద నుండి ఇంకను తూర్పునకు వ్యాపించినట్లు కనబడును. తూర్పు తుర్కీస్థానములో నిప్పటికిని, నీలనేత్రులగు తెల్లవారు కలరు. కాని వా రిపుడు మంగోలియనుభాషల మాటాడుచున్నారు.

నల్లసముద్రము కాస్పియను సముద్రము మధ్య నుండిన హిట్టైటుజనులు, క్రీ. పూ. వేయేండ్లకే, ఆర్యులగు ఆర్మేనీయులతో కలసిపోయిరి. అప్పటికి అస్సీరియను బ్రాబిలోనియను జాతులను ఈశాన్యదిశవైపున సిథియనులు మీడులు పారసీకులు మొదలగు మహాశూరులగు ఆర్య ప్రత్యర్థు లెదుర్కొనుచుండిరి.

కాని ప్రాచీననాగరికుల మధ్య భాగములోనికి ఆర్యులు ప్రథమమున ప్రవేశించిన స్థలము, బాల్కను

ద్వీపకల్పము; క్రీ. పూ. 1000 కి చాల పూర్వమే వారు దక్షిణమున ఆసియామైనరుదేశము దాటి వచ్చిరి. మొదట వచ్చిన తెగలలో ఫ్రిజియనులు ముఖ్యులు; పిదపవారి అయోలికు, అయోనియను (యవన), డోరియను, అను గ్రీకుతెగలవారు వరుసగా వచ్చిరి. గ్రీసునందును ఆప్రాంతపుదీవులందును, అంటియుండిన ప్రాచీన మైసీనియను నాగరికతను క్రీ. పూ. 1000 నాటికే, ఈ ఆర్యజాతీయులు స్వరూపనాశము గావించి, తుడిచిపెట్టిరి. ఈజియనుల 'మైసిని' 'టిరిన్స్' నగరములు ధ్వంసముచేయబడినవి. నోసను నామావశిష్టమైనది. గ్రీకుఆర్యులు క్రీ. పూ. 1000 పూర్వమే సముద్రయానమారంభించి, గ్రీసు, రోడ్సు లో నివాసము నేర్పరచి, సిసిలీద్వీపమునను దక్షిణఇటలీ లోను గూడ అంతకుపూర్వము ఫినీషియనులు మధ్యధరా సముద్రముచుట్టును వ్యాపారపట్టణముల గట్టినట్లు, తాము ను వలసనగరముల నిర్మించిరి.

ఈరీతిగా మూడవ టిగ్లతుఫిలేసరు రెండవసార్గను సర్దనపాలసు రాజులు అస్సీరియా పాలించుచు, బాబిలోను సిరియా ఈజిప్టు రాజులతో పోరుచున్నప్పుడే, ఆర్యజనులు నాగరకపద్ధతుల నేర్చుకొని, వాటినిమార్చి, ఇటలీ గ్రీసు ఉత్తరపర్షియాలలో వృద్ధిజేయుచుండిరి. క్రీ. పూ. 9 వ

శతాబ్దము మొదలు ఆరుశతాబ్దములలో, ఈఆర్యజాతీయులు క్రమముగా శౌర్యోత్సాహములతో వ్యాపించుచు, చివరకు సెమిటికు ఈజియను ఈజిప్టుల పూర్వనాగరిక లోకమంతను వశపరచుకొనిరి. ఆప్త్యలీకార్యమున పైకి సంపూర్ణవిజయులైరి; కాని తరువాత గూడ వారికిని సెమిటికు మిశ్రదేశీయులకును భావములలోను, పద్ధతులలోను, మాత్రము చారిత్రక కాలమంతయు, నేటికినిగూడ, ఈ సంఘర్షము జరుగుచునే యున్నది.*

* ఒకేభాష మాట్లాడునారు విశాలదేశము వ్యాపించియున్నప్పుడు, ఆభాషలో ప్రాంతీయభేదములుండును; కొండలు, మరుభూములు మొదలగు ఆటంకములచే, వారిలోసమావేశము రాకపోకలు తగ్గినప్పుడా భేదములు హెచ్చును. ఆయాప్రాంతీయులు, వేర్వేరుదళములకు పోయినప్పుడు, ఆయాశీతోష్ణపరిస్థితులు ఆప్రాంతీయవాసులభాషలతో సంపర్కము జాతిమిశ్రణము మొదలగు కారణములచే, ఆ ప్రాంతీయభేదములు విస్తరించి, కొన్నిశతాబ్దములకాభాషాభేదములధికముకాగా, అవివేరువేరుభాషలుగ నేర్పడును. అయినను వాటిపరస్పరసంబంధముచే నవియన్నియు ఏకకుటుంబపువే అనియు, పూర్వమొకే జాతి ఒకేభాష కలవారే ఆయామార దేశములకు వ్యాపించినట్లును, మన మూగ్రహింపవచ్చును. ఇప్పటి ఇంగ్లీషు, ఫ్రెంచి, జర్మను, స్పానిషు, ఇటాలియను, గ్రీకు, రష్యను, ఆర్మేనియను, వీటిపూర్వకాలభాషలు ప్రాచీనపారసీకము, మనసంస్కృతము, ఇప్పటి మనదేశపు హిందీ, మహారాష్ట్రము, గుజరాతి, బంగాళీ, ఓఢ్రము, వీటిపూర్వస్థితిలో ఒకేభాషయై సుమారైదారువేలయేండ్లక్రిందట ఆ"ఇండో యూరపియను"మూల

భాషనుండి పరిణమించినవని భాషాశాస్త్రజ్ఞులు నిర్ణయించిరి. ఈభాష లన్నిటిలోను, ముఖ్యమైన సర్వనామములు అంకెలపేర్లు నిత్యోపయోగములోనిమూలశబ్దములు క్రియలుపోల్చినచో, చాలవఱకు కలిసియుండును; వాటికి చాలసన్నిహితసంబంధముకలదని ఇట్లు స్పష్టమగును; పైన చెప్పినవన్నియు ఆర్యభాషలే. 18, 19 శతాబ్దములందు, యూరోపియను లుమనసంస్కృతమును(అందుముఖ్యముగా ఋగ్వేదసంహితను) అభ్యసించినమీదట, ఆర్యులందరు ఏకజాతీయులు ఏకభాషికులు అనుసిద్ధాంతము ను, తారతమ్యభాషాశాస్త్రమును ఏర్పడెను; ఇట్లే ఆర్యావర్తమున హింది, బెంగాళీ, గుజరాతి, మహారాష్ట్రము మొదలగునవి వేదకాలపు జనులవాడుక సంస్కృతమునుండి, క్రమముగా ఆయాప్రాంతముల ప్రాకృతములద్వారా పరిణామమొంది ప్రత్యేకభాషలుగా ఏర్పడెను. మన దక్షిణదేశమున ఒకమూలద్రవిడభాషయుండి, దానిసంతతి ఇప్పటి అరవము, కన్నడము, మళయాళము మొదలగునవి ద్రావిడ వేర్వేరుభాషలైనవి. (అరవమునుండి మళయాళము, పశ్చిమహిందీనుండి గుజరాతి తూర్పుహిందీనుండి బంగాళి ఇటీవల సుమారు మూడువందలయేండ్లక్రింద నే విడి వేరుభాషలైనవి.) మనఆంధ్రమునూడ అసలు ఈ మూలద్రవిడ మునుండియే వచ్చినను, పురాతనకాలమందే తక్కినవాటినుండి విడిపో యెను; సుమారు 25 వందల యేండ్లనుండి అది ప్రాకృతసంస్కృతాది ఆర్యభాషలతో ప్రత్యక్షసంపర్కముకలిగియున్నది; అందుచే దానిద్రా విడస్వరూపము చాలవరకు మారినది. ఈసంగతులన్నియు భాషాశాస్త్ర ముచే స్పష్టమైనవి.

ప్రాచీనార్యులగూర్చిన శ్రీవెబ్బుగారివర్ణనము హోమరను గ్రీకుల ఎపిక్కులనబడు ఒడెస్సే యిలియడు అనురెండు మహాకావ్యములం దలి సంగతులపై నాధారపడినదనితోచును; వీటికన్న భారతీయార్యుల

ఋగ్వేదసంహిత అత్యంతప్రాచీనము; వేదసంగతులబట్టి చూడగా, ఆ ప్రాచీనకాలముననే భారతీయార్యులు సంచారిపద్ధతులు చాలవరకు వదలి, స్థిరజీవనమునకు వ్యవసాయాదులకు అలవడి చక్కని నాగరికతకలిగి, పాశ్చాత్యులకన్న ఎక్కువఆధ్యాత్మికజ్ఞానము కలిగి యుండినటుల కనబడును. వేదముల గాయకసంబంధము సామగానముచే స్పష్టము.

అర్యుల ఆదిమస్థలము మధ్య ఆసియాయని, బాల్టిక్ప్రాంతము అని, స్కాండి నేవియాఅని, రష్యాఆగ్నేయమూలఅని, విమర్శకులు చెరి యొకవిధముగా జెప్పుదురు. ఆర్యులు యూరపునుండి తూర్పుగావచ్చినట్లు నిదర్శనములులేవు. భారతదేశమున ఆర్యులు నాలుగు వేల యేండ్ల పైనుండి వసించినట్లు స్పష్టనిదర్శనములుకలవు. అప్పటికి యూరపులో ఆర్యులు నివాసముగా నున్నటుల ఇతిహాసమున కనబడదు. అప్పుడు రష్యాలో విశేషభాగమును, మధ్యఆసియాలో చాలవరకును, జలమయముగనో, మరుగుడు నేలగనో, ఉండెను. అందుచే యూరపునుండి ఆర్యులువచ్చిరనుటకు వీలులేదు; ఆర్యులు ఉత్తరధృవప్రాంతములనుండివచ్చిరని శ్రీతిలకుగారు "ఆర్క్టిక్ హోం ఆఫ్ ది ఆర్యన్స్" అను గ్రంథమున వ్రాసిరి. కాని ఇటీవలకొందరు విద్వాంసులు, ఆర్యులమూలస్థలము భారతదేశపు వాయవ్య దిశ హిమాలయప్రాంతమే యని భావించిరి. ఇతరార్యుల ఒడిస్సీ ఇలియడు మున్నగు గ్రంథములకన్న అధికప్రాచీనముగు ఋగ్వేదసంహిత క్రీ. పూ. రెండువేలేండ్లక్రిందటనే ఏర్పడియుండవలెనని చాలమంది ప్రామాణికులునిర్ణయించిరి. అదియింకను చాలపూర్వపుదని కొందరందరు; భారతీయార్యులలో నొకశాఖయు ఇరానుఆర్యులును చాలకాలముకలసి, ఇరుగుపొరుగుగా గాంధారదేశప్రాంతము (ఇప్పటి ఆఫ్గనిస్థానములోని ఖాందహారు) కావల ఉండ, ఈరెండు తెగలమధ్య కలహము సంభవించెను. (ఇదియేసురాసురయుద్ధమని ప్రాచీ

న వాఙ్మయమున జెప్పబడెనందురు.) అంతట ఇంగ్లీషువారు పాశ్చిమము వైపుకు, భారతీయార్యులు సింధునదిదాటి తూర్పునకు, వ్యాపించిరట; వీరేక్రమముగా గంగాయమునాతీరములకువచ్చిరని కొందరును, ఇంకొకతెగ ఆర్యులు ఉత్తరమువైపు హిమాలయములదాటి, టిబెటుదేశ ప్రాంతమునుండియో, నేపాళప్రాంతమునుండి [illegible] కోసల మగధ పాంచాల దేశములకు వ్యాపించినట్లుకొందరును, చెప్పుచున్నారు. మొత్తముమీద భారతీయార్యులు హిమాలయపర్వతములందు చాల కాలమువసించినట్లు, వారుదానిని తమవారి దేవభూమి అని పిల్చిరని, ఆప్రాంతము నతిపవిత్రముగానుంచినట్లు, కన్పడును. ఆ కాలపు హిమాలయమునందు ఇప్పటున్నంతవిపరీతపు చలి, అంతమంచు లేదు. కైలాసగిరి మానససరోవరాదులు, హిమాలయములమధ్యనే కలవు. ఋగ్వేదమున మనోహరముగ జేయబడిన ప్రకృతివర్ణన చాలవరకు హిమాలయపర్వతములకు సింధునదికి సరిపోవును; గాంధారమునుండి మధ్య హిమాలయములవరకును, ఉత్తరకాశ్మీరప్రాంతమున కలియును; కాశ్మీరము ప్రసిద్ధమైన ప్రకృతిసౌందర్యముకలదని, అచ్చటి స్త్రీపురుషులును అన్నిజాతులకన్న అందమైనవారని, పాశ్చాత్యులును ఎంచుచున్నారు. మధ్య ఆసియాగాని గాంధారదేశముగాని ఉత్తరకాశ్మీరప్రాంతమే భారతీయార్యుల ఆదిమస్థలమని తోచును. ఇరాను ఆర్యులవేదమనదగు 'జండ్ అవస్తా' అను ప్రాచీనగ్రంథములు భాషయందును సంగతులయందును చాలవరకు మనఋగ్వేదము ననుకరించును. వేదములందనేకసంగతులను తమకాలపు మతములను సోమపానమును మనోభావములను భారతీయార్యఋషులు నిష్కపటముగ తెలియపరచిరి; కాని వారిపూర్వులన్యదేశములనుండి హిమాలయప్రాంతములకు భారతదేశమునకు వచ్చినట్లు వేదములందుసూచింపబడలేదు. మనభారతదేశమునకు హిందూదేశమను పేరార్యులుగాని ద్రావిడులుగాని పెట్టినది కాదు. పా

సీకాది పాశ్చాత్యులు తాము వచ్చినప్పుడీదేశపు మొదట సింధునది తగు లుటచే అచ్చటివారి నాపేరపిల్చుచుండిరి. (పూర్వపారసీకభాషలో 'స' కు 'హ' కారముచ్చరించుటవాడుక); అందుచే "హిందూ" శబ్దము వచ్చెను. గ్రీకులు మొదలగు యూరపియనులనోట 'హిందు' శబ్దమే "ఇండాయి" "ఇండియా" అని మారెను. మనుస్మృతికాలమునకు ఈ దేశము భరతఖండమని అది భారతవర్షములో ఒకభాగమని, చెప్పబడెను. వింధ్యహిమాచలమధ్యభాగము (అనగా ఉత్తరహిందూదేశము) ఆర్యావర్తమనబడెను. అప్పటికి ఆంధ్రద్రావిడదేశములు దక్షిణాపథమనబడెను; అందు ఆర్యులకు అప్పటికి ప్రాబల్యముకలిగియుండదనితోచును.

కడపటి బ్బాబిలను రాజ్యము - పెరయను రాజ్యము.

3 వ తిగ్లతుపిలెసరు 2 వ సార్గను రాజుల క్రింద, అస్సీరియారాజ్యము బలీయమయ్యెనుగదా! ఈ రెండవ రాజు అసలుపేరు 'సార్గను' కాదు. ఐనను ఆ బ్బాబిలను ప్రజలకు అంతకు రెండువేలేండ్ల క్రిందట చక్రవర్తియైన అక్కేడియనగు 1 వ 'సార్గను' పేరుచే బ్బాబిలను జనుల సానుభూతి సంపాదించుటకై, అత డా'సార్గను' పేరు వహించెను. బ్బాబిలనునగరము పరరాజవశమైనను, విజేతల అసలురాజధానికన్న పెద్దదై ప్రధానమైయుండెను. ఆనగరదేవతయగు 'బెల్మార్డుకు'ను అచ్చటి వర్తకులను గురువులను ఆదరింపవలసియుండెను. శత్రువులు పురములు పట్టుకొన్నప్పుడు దోపిడిచేసి, అందరిజనుల చంపివేయు మోటురోజులు మెసపొటేమియాలో క్రీ. పూ. 8 వ శతాబ్దమునాటికి చాలపూర్వమే గతించెను. విజేతలు, ఓడినజనుల మంచిచే తృప్తిపరచి, వారిసానుభూతి పొంద యత్నించిరి. సార్గను తరువాత సుమారు 150 సంవత్సరముల వరకీనూతన అస్సీరియను సామ్రాజ్యము నిలిచియుండెను. ఈ వంశపు అస్సుర్బానిపాలు ఈజిప్టు దక్షిణభాగము వశపరచుకొనెను.

కాని తరువాత శీఘ్రమే, అస్సీరియా రాజ్యము క్రుంగెను. ఈజిప్టుదేశము మొదటి 'సమేటికసు' అను ఫారోనాయకత్వమున, పరరాజుల పారద్రోలి, 2వ 'నెకో' క్రింద సిరియా గూడ జయింప యత్నించెను. ఆసమయమున కస్సీరియావారు తమ సమీపవిరోధులతో పోరుచుండుటచే, 'నెకో' దాడి నెదుర్కొనలేకపోయిరి; మెసపొటేమియా ఆగ్నేయమూలనుండి వచ్చిన సెమిటికు జాతీయులగు చాల్డియనులుతోను, ఈశాన్యపు పర్షియనులతోను, ఆర్యమీడుజాతులవారితోను కలసి, నినేవాపై దాడివెడలి, 'నెకో' క్రీ. పూ. 606 లో ఆపట్టణము నాక్రమించెను.

అస్సీరియా విజయలాభము నందరు పంచికొనిరి. ఉత్తరమున 'సియకాసారుసు' ఆధిపత్యమున నినేవా చేర్చి భారతదేశపు సరిహద్దువరకున్న మీడియను సామ్రాజ్యము, 'ఎక్బటనా' రాజధానితో ఏర్పడెను. దీనికి దక్షిణమున నెబూకడ్నెజ్జారు సార్వభౌముని కాలమున గొప్ప ఐశ్వర్యాధికారముల సంపాదించిన నూతనచాల్డియను సామ్రాజ్యము. ఇది రెండవ బాబిలోనియను సామ్రాజ్యము. అప్పుడు బాబిలను సామ్రాజ్యములో మహోత్కృష్టమగు అంత్యదినము లారంభమాయెను. కొంతకాల మీరెండు

సామ్రాజ్యముల మధ్యను శాంతి ప్రబలెను; నెబూకడ్నెజ్జారు కుమార్తెను సియకార్సరుడు వివాహమాడెను.


ఇంతలో రెండవనెకో సిరియాను సులభముగా జయించుచుండెను. అతడు క్రీ. పూ. 608లో 'మెగిద్దో' యుద్ధమున యూదరాజగు 'జోషియా' నోడించి చంపి, యూఫ్రటీసుప్రాంతములకు వ్యాపించెను; కాని అవల క్షీణమగు అస్సీరియా బదులు, పునరుజ్జీవితమగు బాబిలను వారి నెదుర్కొనెను. ఆచాల్డియనుపీరులు 'నెకో' నోడించి, ఈజిప్టుకు తరిమిరి. బాబిలనురాజ్యము ప్రాచీన యీజిప్టు సరిహద్దులవరకు విస్తరించెను.


ఈరెండవ బాబిలను సామ్రాజ్యము క్రీ. పూ. 606-539 వరకు, అస్థిరముగనే వృద్ధిబొందుచుండెను. ఉత్తరమున బలీయము ధృఢము అగు మీడియను సామ్రాజ్యముతో మిత్రముగ నున్నంతవరకది ప్రబలెను. ఈ 67 ఏండ్లలోను, ఆప్రాచీననగరమున జీవితము విద్యగూడ నభివృద్ధిజెందెను.

అస్సీరియను రాజులకాలమందు (విశేషించి సర్గను పాలసు కాలములో) బాబిలనులో చాల జ్ఞానాభివృద్ధి కలిగెను. సర్గనుపాలసు అస్సీరియనైనను, బాబిలను జాతీయుడయ్యెను. ప్రాచీన సుమేరియాదినములనుండియు,

మెసపొటేమియాలో వ్రాత కుపయోగించిన మట్టిపెళ్లలపై లిఖించిరి; ఆగ్రంథముల నతడు భాండారముగ నేర్పర్చెను. దాని నిపుడు త్రవ్వి పైకెత్తిరి. అది యిప్పుడు ప్రపంచమందలి చారిత్రకవస్తువులన్నిటిలో బహుశః చాలవిలువగలది.

బ్రాబిలనుచక్రవర్తులలో చాల్డియను వంశపు తుదిరాజగు 'నబోనిడస్' ఇంకను చాల విద్యాసక్తిగలవాడై ప్రాచీనపరిశోధనను ప్రోత్సహించెను; మొదటిసార్గను అభిషేకకాలము నిర్ణయించి, ఆసంగతి శాసనములో చెక్కించి చిరస్థాయిగా జేసెను. కాని అతని సామ్రాజ్యములో విభేదచిహ్నము లెక్కుడుగా నుండెను. ప్రాంతీయదేవతలన్నిటిని బ్రాబిలనునగరమునకు తెచ్చి, వీటి కాలయముల నిర్మించి, సామ్రాజ్యమును కేంద్రీకరించుట కాతడు యత్నించెను. (దరిమిలాను రోమనులు ఈయుక్తినే జేసి జయమొందిరి.) కాని బ్రాబిలనులో ప్రధానదైవమగు 'బెల్ మార్డుకు' పూజారు లసూయావిష్టులై, నబోనిడసుకు బదులు మఱియొక రాజుకై వెదకి, తమ ప్రక్కనున్న మీడియనుపారసీకచక్రవర్తియగు సైరసు నాహ్వానించిరి; అప్పటికే ఇతడు తూర్పు ఆసియా మైనరులోని లిడియారాజు శ్రీమంతుడు అగు 'క్రోయిసస'ను జయించి ప్రసిద్ధు డయ్యెను. సైరసు బ్రాబి




'జగత్కథ'
సమర్కండ్
ఎక్బటనా
మీదియా
పార్థియా
సుసా
పర్షియా
ఈజిప్టు
అరేబియా
భారతదేశము
డరయాను సామ్రాజ్యము (ఉచ్ఛదశ)
సార్డిస్‌నుండి సుసాకు ఆర్మీనియాగుండా పోవు రహదారి 1600 మైళ్లు పైగానుండును

లనుపై దాడివెడలి, పురప్రాకారము వెలుపల యుద్ధము చేసెను. నగరద్వారము లాతనికై తెరువబడెను; (క్రీ.పూ. 538.) యుద్ధము లేకయే, ఆతనిసైనికులు నగరము [illegible]గ్గిరి; యువరాజు నబోనిడసు కుమారుడగు 'బెల్షజ్జరు' ఆసను ముమున విందు లారగించుచుండ, ఒక [illegible]ంచి గోడపై ఆగ్నేయాక్షరములతో "మెనె, మెనె, టెకెల్, ఉఫర్సిన్" అను గూఢపదముల వ్రాసినట్లును, యువరాజు కబురంపగా ఈ గుప్తవిషయము చదువవచ్చిన 'డేనియలను ప్రవక్త దానికి "దైవము నీసామ్రాజ్యము లెక్కించి స్వస్తిచెప్పెను; తులతూచగా నీవు తేలిపోతివి; నీరాజ్యము మీడులకు పర్షియనులకు నీయబడినది" అని అర్థము చెప్పినట్లును, బైబిలులో కలదు. బహుశః బెల్ మార్డక్ పూజారుల కీవ్రాతగురించి తెలిసియుండవచ్చును. ఆరాత్రియే బెల్షజ్జారు చంపబడినట్లు బైబిలు చెప్పుచున్నది. నబోనిడసు ఖైదీయయ్యెను; బెల్ మార్డక్ పూజలు నిరాటంకముగా జరిగెను; శాంతముగ పట్టణ మాక్రమింపబడెను.

ఇట్లు బాబిలను మీడియనుసామ్రాజ్యములు గల సైరసు, సైరసుకుమారుడగు 'కేంబిసిస్' ఈజిప్టును వశపరచుకొనెను. కేంబిసిస్ పిచ్చియెత్తి హఠాత్తుగా మృతు

డయ్యెను. అంతట సైరసు ముఖ్యమంత్రులలో నొకడగు హిస్టాస్‌పెస్ పుత్రుడు మొదటిడెరయసు రాజయ్యెను.

ఈడెరయసు పారసీకరాజ్యము ప్రాచీననాగరికస్థానములందు ఆర్యుల నూతనసామ్రాజ్యములలో మొదటిది. అది అప్పటి ప్రపంచపుసామ్రాజ్యములన్నిటిలో గొప్పది. ఆతనిరాజ్యమున ఆసియా మైనరంతయు, సిరియా, ప్రాచీన అస్సీరియా, బ్రాబిలనుసామ్రాజ్యములంతయు, ఈజిప్టు, కాకసస్ కాస్పియనుప్రాంతములు, మీడియా, పర్షియాదేశములు చేరెను; హిందూదేశమున సింధునదివరకును వ్యాపించెను; అప్పటికచట గుఱ్ఱపుశౌతులు, రథయానము, చక్కనిరోడ్లు, ఉండుటచే అంతటిసామ్రాజ్యముసాధ్యమాయెను. ఇంతవరకు, ఎడారులలో శీఘ్రప్రయాణమునకు సరఫరాలకు, గాడిదలు, ఎద్దులు, ఒంటెలునే ఉపయోగింపబడినవి. పర్షియను సార్వభౌములు తమసామ్రాజ్యరక్షణకై పెద్దరాస్తాల నిర్మించి, రాజచారులకును అనుమతయాత్రికులకు ప్రతిమజిలీయందును అంచెగుఱ్ఱముల సిద్ధముగ నుంచుచుండిరి. దీనికిదోడు నావలవాడుక మొదలిడి, పరస్పరసంబంధమునకు వర్తకమునకు సహాయమయ్యెను. కాని ఈవిశాలసామ్రాజ్యమునకు రాజధానిగ నుండుగౌరవము బ్రాబిలనునకు లభింపలేదు. బెల్‌మార్డక్ పూజారులు

తమద్రోహముచే తుద కేమియు లాభము పొందరైరి. బ్రా[illegible] లను ఇకను ముఖ్యముగనున్నను [illegible]చ్చెను. ఆ నూతన సామ్రాజ్యమునకు [illegible] [illegible]నాలు ముఖ్యపట్టణములై యుండెను. [illegible] [illegible]గ నుండెను. నినేవా [illegible] [illegible], [illegible] చుండెను. *

---

* పెరయసు సామ్రాజ్యమున్నిటికన్న గొప్పదే; [illegible] దటి ఆర్యసామ్రాజ్యమేనా ? భారతదేశపు ఆర్యుల[illegible] చాల పూర్వము వేదకాలమునుండియు కురుపాంచాల[illegible] లు, సింధునదికి పడమటి న[illegible] గాంధార రాజ్యము[illegible] ఉండెను. ఇంకు ముఖ్యముగా నొకప్పుడు [illegible] [illegible] రాజ్యములగూడ జయించి సామ్రాజ్యము [illegible]. శ్రీరామపాలనమున దక్షిణభారతదేశపాలకులకు సుగ్రీ[illegible] [illegible] ధిపతియగు విభీషణుడు గూడ సామంతులగుటచే, భా[illegible] ఆర్యసామ్రాజ్యము వ్యాపించెను. ఇక్ష్వాకు [illegible], [illegible] రాజరాజులై, ఇతరరాజ్యములపై గూడ [illegible] [illegible]. అప్పటి భరతఖండమున ఇప్పటి బెలూచిస్థానము ఆఫ్ఘనిస్థానము మధ్య హిమాలయప్రాంతము గూడ చేరియుండెను; ఇవి ఆర్యసామ్రాజ్యము[illegible].

21.

యూదుల పూర్వకథ.

మన మిప్పుడు సెమిటికుజాతిలోని 'హీబ్రూ' లను యూదులగూర్చి చెప్పుకొందము. వీ రంతగా ప్రముఖులు గారు; కాని తరువాత ప్రపంచచరిత్రము వీరివలన మారి నది. వీరు క్రీ.పూ. 1000 కు చాలపూర్వమే 'జూడియా' అను యూదదేశమున నుండిరి. అప్పటికే 'జెరూసలెం' వారి ముఖ్యపట్టణము. వారిచరిత్ర వారిదేశమునకు దక్షిణ మందలి ఈజిప్టు, ఉత్తరమున సిరియా అస్సీరియా బాబి లనుల కనుబంధమై యుండెను. ఈ ఉత్తరరాజ్యములకు యీజిప్టుకు యిది ముఖ్యమగు రస్తాగానుండెను. క్రైస్తవ ప్రపంచమున 'ఓల్డ్ టెస్టమెంటు' (ప్రాతనిబంధన) అనబడు హీబ్రూభాషబైబిలు వారు రచించినదే. అందు ప్రపంచ వర్ణనము అప్పటి చట్టములు, చారిత్రకవివరములు, సువా ర్తలు, జ్ఞానబోధకకథలు, రాజకీయవక్తృత, కలవు. ఇవి యూదులకు ప్రాముఖ్య మిచ్చెను. ఈవాఙ్మయము క్రీ.పూ. 4, 5 శతాబ్దులం దుత్పన్నమై, బాబిలనులో ప్రథమప ర్యాయ మొకగ్రంథముగా నేర్పడెను; మీడుపారసీకచా ల్డియనుజాతులవారితో అస్సీరియనులు తమస్వత్వరక్షణ కై పోరాడుచుండ, ఈజిప్టు 'ఫారో' అగు రెండవ 'నెకో'

అస్సీరియనుసామ్రాజ్యముపై దాడివెడలెనని, మనముచూచి యుంటిమి. అప్పుడు యూదప్రభువగు జోసియా అతనిని ప్రతిఘటించి పరాజితుడై, క్రీ. పూ. 608 వ యేట 'మగిడ్డో'వద్ద హతుడయ్యెను; జూడియా యీజిప్టునకు సామంతరాజ్యమయ్యెను. తరువాత బాబిలనులోని సామ్రాజ్యాధిపతి యను పాలకుడగు 'నెబూకడ్ నెజ్జరు' నెకోను తిరిగి యీజిప్టునకు తరిమెను. ఆతడంతట జెరూసలెంలో అవినీతిపరులగు రాజుల తోలుబొమ్మలవలె నిలువబెట్టి, యూదుల బాలింప యత్నించెను. కాని అట్లు జరుగక, బాబిలనులో నీతనియుద్యోగులను యూదులు చంపివేసిరి. చిరకాలము నుండి యీజిప్టుకు ఉత్తరరాజ్యములపై [illegible] వులుపెట్టుచున్న యీయూదులరాజ్యము [illegible] యుడై, అతడు జెరూసలెము పట్టుకొని, దగ్ధముచేసి, అందలిప్రజల ఖైదీలుగా బాబిలనుకు గొనిపోయెను.

క్రీ. పూ. 538 లో సైరసు బాబిలనునుపట్టుకొని ఈప్సితిలోనియూదు లందరిని పోగుచేసి, వారి స్వదేశమునకంపి, 'జెరూసలెము'లో వారిగుడిని పురస్సాకారమును, తిరుగ గట్టుకొన ననుజ్ఞనిచ్చెను. అంతటివరకు యూదులు ఐకమత్యము నాగరికత అంతగాలేక, విద్యాహీనులై యుండిరి. బైబిలుగ్రంథపు పురాతనభాగముల పఠించినట్లు

వారిచరిత్రలో నెచ్చటను చెప్పలేము. ఆ గ్రంథముల గూర్చిన ప్రథమ ప్రశంస జోషువాకాలముననే కల్గెను. బాబిలనులో దాస్యము నుండినపుడు, వారిలో నాగరికత ఐకమత్యము కలిగినవి. తిరుగ స్వదేశమునకు వచ్చునప్పటికి వారికి వాఙ్మయజ్ఞానము, ఆత్మవిజ్ఞానము, రాజకీయపరిజ్ఞానము కల్గెను.

అప్పటికి వారి బైబిలులో 'పెంటటుక్' అనబడు పాతనిబంధనలోని మొదటిపంచాధ్యాయిమాత్రముండెను, దానిదరిమిలాభాగములు అప్పటికి ప్రత్యేకముగ నుండియుండును. క్రానికిల్స (గాథలు) సామ్స (సువార్తలు) ప్రావెర్బ్స (సామెతలు) అనున విట్టివే.


బైబిలు గ్రంథారంభములోని సృష్టివివరణము, ఆదాముయీవులు జలప్రళయము మున్నగువివరములు, బాబిలనులోని అప్పటి గాథలరీతినే యున్నవి. సెమిటికుజాతులందరిభావము లట్టియుండెనని దోచును. ఇట్లే మోసెసు సాంసనుల కథలునుమేరియూ బాబిలనులలోను ఉండినవి. కాని అబ్రహాముకథ మొదలు తరువాతభాగము ముఖ్యముగా యూదులకే సంబంధించినది. బాబిలనులో 'హమ్మురబి'రాజు కాలముననే సెమిటికుజనుల గురువగు అబ్రహాము జీవించియుండును. ఆతనిసంచారము, వంశచరిత్ర

వారీజిప్టులో నెట్లుఖైదీలైనది బైబిలులోని 'బుక్ ఆఫ్ జెని సిస్' (=సృష్టిక్రమభాగము) లో [illegible] చూడ వచ్చును. అతడు కనానులో ప్రయాణముచేసెను. [illegible] పురములతో నొప్పు సుందరదేశమును ఆతనికి ఆతనిసంతాన మునకు అబ్రహాందేవుడు వాగ్దత్తముచేసెనని బైబిలులో కథకలదు.

ఈజిప్టులో దీర్ఘప్రవాసులై, మోసెస్ నాయకత్వమున నలుబదేండ్లరణ్యవాసముచేసి, అబ్రహాంవంశీయులు పండ్రెండు తెగలై, అరేబియా యెడారులనుండి [illegible] వచ్చి, కనానుదేశముపై దండయాత్ర సలిపిరి. ఇది క్రీ.పూ. 1600—1300 యేండ్లమధ్య జరిగియుండును. ఈవిషయము సరిగా తెలియుటకు మోసస్నుగూర్చిగాని, కనానునుగూర్చిగాని ఈజిప్టుదేశపు లిఖితాధారము లేమియు లేవు. కాని వారి వాగ్దత్తములలో కొన్ని కొండనేలలకన్న ఇంకేమియు వారికి వశమైనట్లు కనబడదు. సముద్రప్రాంత మప్పటికి కనానులో జేరక, ఈజియను తెగవారగు ఫిలిస్టైనుల వశమైయుండెను. వారినగరములగు 'గాజా, గాత్, అష్డాడ్, ఆస్కలన్, జొప్పా'లు, యూదుల ముట్టడి నెదుర్కొని [illegible] గెల్చెను. తరు వాతకొన్నితరములవరకు, అబ్రహాంవంశీయులు కొండనేల

లంను ఫిలిస్టైనులతోను ప్రక్కనున్న మోౌబైట్లు, మిాడి యనైట్లు మొదలగు యితరులతోను, సర్వదా తగవులు పడుచు, నామరూపములు లేకుండిరి. ఆతగవులు అపజయ ములు బైబిలులోని 'బుక్ ఆఫ్ జడ్జెస్'లో నిష్కపటముగ వర్ణింపబడియున్నది. ఆకాలమున చాలవరకు వారు తమ పెద్దలెన్నుకొనిన ధర్మాధికారులచే పాలింపబడుచుండిరి. కాని చివరకు క్రీ. పూ. 1000 ప్రాంతమున తమ్ము యుద్ధ మున నడుపుటకు 'సాలు'ను రాజుగా నెన్నుకొనిరి. ఆతని నాయకత్వమునగూడ విశేషలాభముగలుగ లేదు. 'గిల్బో' కొండవద్ద యుద్ధములో సాలు ఫిలిస్టైనుల బాణవర్షముచే హతుడాయెను. ఆతని కవచము ఫిలిస్టైనుల బుద్ధదేవాల యమున పెట్టబడెను; ఆతనిశరీరము 'బెత్షాన్'పురప్రాకార మున మేకులు కొట్టియుంచబడెను.

ఆతనితరువాత రాజైన డేవిడు ఎక్కువ జాగ్రత్త గలిగి, 'సాలు'కన్న కొంతజయము బొందెను. అప్పుడు యూదులకు గొంత ఐశ్వర్యము గలిగినది. మహామేధావి ప్రజ్ఞావంతుడునగు 'హిరాం' అను టైరురాజుతో డేవిడు మైత్రి చేసుకొనెను. హిరాము యూదుల కొండదేశము ద్వారా, ఎర్రసముద్రమునకు వ్యాపార మేర్పఱ్చుకొనదలచి


హీబ్రూలదేశము
ఫనీషియానుండి ఎఱ్ఱసముద్రము
వరకు దలస్తైనుగుండా రహదారి
ఒరుమండి తెయూసలెండు సుమా
రు 100 మైళ్లుండును.

చెను. ఆకాలమున యీజిప్టులో అశాంతి ప్రబలియు, ఇతర కారణములచేతను, ఆమార్గమున ఫినీషనులకు ఇదివరలోవలె వ్యాపారపు రహదారి లేకుండెను. హీరాము రాజు డేవిడుతోను అతనికుమారుడును వారసుడును అగు సాలమనుతోను మైత్రిగలిగి, సహాయమునిచ్చి, యెరూసలేము పుర ప్రాసాదము దేవాలయము ప్రాకారము కట్టుటకు తోడ్పడ నిచ్చెను. ఆమైత్రిచే హీరాము ఎర్రసముద్రముపై నౌకల నేర్పర్చుకొని, జెరూసలెంద్వారా దక్షిణముకు ఉత్తరముకు విశేషముగా వర్తకము సాగించెను. అందుచే సాలమను తన ప్రజల కిదివర కెన్నడు లేని ఐశ్వర్యమును ఉన్నతిని సంపాదించి, ఈజిప్టు రాజపుత్రిని వివాహమాడెను.

కాని సాలమను అత్యుచ్ఛదశలో నుండుట యొక చిన్నపట్టణపు సామంతరాజ్యపు; ఆయధికారమును తాత్కాలికమే. అతడు పోయిన కొన్నియేండ్లకే, ఈజిప్టులోని 22 వ రాజవంశపు మొదటి ఫారోయగు 'షిషాకు' జెరూసలెమును పట్టుకొని, అందలి విలువగల వస్తువులను చాలవరకు హరించెను. సాలమను విభవముగూర్చి బైబిలులోని రాజకథాగ్రంథమున వ్రాసిన వివరములు, దానిలోని లేఖకులు స్వదేశాభిమానముచే జేర్చిన అతిశయోక్తి వర్ణనలని, కొందరు విమర్శకు లాక్షేపించిరి. కాని బైబిలులోని

వివరములవల్లనే ఆవిభవము మొదట తోచునంత యధికముకాదని తెలియగలదు. ఆగ్రంథమున యిచ్చినకొలతలనుబట్టి, 'సాలమను' దేవాలయము ఇప్పటి ఉపపురముల చిన్న చర్చిలో నిమిడిపోవును. సాలమను తరువాత రాజైన ఆహాబు అస్సీరియనుసేనకు రెండువేలరథముల బంపెనని, ఒక అస్సీరియను గోపురపు శాసనముకలదు. ఇందునుబట్టి సాలమను కుండినట్లు బైబిలులో వర్ణించిన మొత్తం 14 వందల రథము లల్పములేయని తోచును. మరియు సాలమను తన ఐశ్వర్య ప్రదర్శనముకై విశేషద్రవ్యము ఖర్చుపెట్టుచు, ప్రజలపై దుర్భరమగు పన్నులవిధించి, వారిచే విశేషముగ చాకిరీచేయించుకొను చుండెనని, బైబిలు వ్రాతలబట్టి స్పష్టపడుచున్నది. సాలమనుపోగానె, ఆరాజ్యపు ఉత్తరభాగము జెరూసెలంనుండి విడిపోయి, ఇస్రయిలు అను ప్రత్యేకరాజ్యమయ్యెను.

యూదజనుల ఐశ్వర్యము చాల స్వల్పకాలమేయుండెను. హీరాం కాలముచేయగనే, జెరూసలెముకు టైరురాజ్య సహాయము పోయెను. ఈజిప్టు తిరుగ బలీయమయ్యెను. ఆయూదరాజ్యము 'ఇస్రెయిలు' 'జూడా' అని విడెను; ఆరెండు చిన్నరాజ్యములు ఉత్తరదిశను మొదట సిరియా తరువాత అస్సీరియా బాబిలనురాజ్యములు, దక్షి

ణమున మిస్ర దేశము, వాటిమధ్య చిక్కినదై నలిగిపోవుచు, తరుచు ఓడుచుండెను. ఆదేశీయులు, పాలకులు కూడ, అనాగరికులే. క్రీ. పూ. 721 లో ఇస్రాయేలు రాజ్యము అస్సీరియనులచే నిర్మూలితమై, అప్పటి గోత్రములు భ్రష్టులైరి. తరువాత వారిస్థితి తెలియదు. దక్షిణమునను 'యూదా' దేశమింకను కొంత ప్రతిఘటించినను, క్రీ. పూ. 604 లో దానికిని ఇస్రయిలుగతియే పట్టెను. బైబిలులో న్యాయాధిపతుల కాలమునుండి యూదుల చరిత్రగూర్చి వ్రాసినసంగతులలో కొన్ని వివరము లభించుచున్నవే. కాని మొత్తము మీద అందలి చారిత్రకవిషయములు యథార్థములని గత శతాబ్దములో ఈజిప్టు అస్సీరియా బాబిలోనియా దేశముల పురాతత్వపరిశోధనచే దృఢపడుచున్నవి.

యూదులకు బాబిలోనులో చెరయున్నప్పుడు స్వప్రజాయజ్ఞానము కలిగెను; వారప్పుడైనను అక్కడనుండి యెరూసలేముకు తిరిగి వచ్చునప్పటికి, వెనుకటిమాంద్యము కలహములు పోయి సంస్కారము నొందిరి; ముందు చెప్పబోవు మత ప్రవక్తలింపను చాలవరకు కారకులైరి. మానవసంఘపు క్రమాభివృద్ధిలో నూతనమహాశక్తులుకల్గుట మహాప్రవక్తల యుదయముచే గోచరమగును.

యూదులగురువులు, ప్రవక్తలు.

అస్సీరియా బాబిలనుల పతనముతో, సెమిటికుజాతుల విపత్తులారంభించెను. క్రీ. పూ. 7 వ శతాబ్దిసిద్ధిని బట్టి నాగరికత లోకమంతయు సెమిటికురాజుల యధీనమగునట్లుండెను. అస్సీరియాచక్రవర్తులగు సెమిటికురాజులు ఈజిప్టునుగూడ జయించిరి; బాబిలను సిరియనుజనులతోబాటు, సెమిటికుజాతివారు ఒకేరీతిభాషల మాట్లాడుచు, ప్రపంచవ్యాపారమంతయు జరుపుచుండిరి. సముద్రతీరమున మాతృస్థానమునహించిన 'టైరు' 'సిడను' పురముల ప్రజలు, స్పెయిను సిసిలీ ఆఫ్రికాలలో, ఇంకను పెద్దపురముల స్థాపించిరి. క్రీ. పూ. 8 వ శతాబ్దులక్రితమే వీరుస్థాపించిన కార్తేజినగరము 10 లక్షలకు పై జనసంఖ్య కలదై, కొంతకాలమన్నిటికన్న మహాతరమై యుండెను. ఆరాజ్యపునావలు ఇంగ్లండుకు, పైగా అట్లాంటిక్ మహాసముద్రములోనికిని, పోవుచుండెను. అవి 'మడీరా' ద్వీపములుగూడ చేరియుండవచ్చును. సాలమను సహకారముతో, ఎర్రసముద్రమున 'హీరాం' రాజు నౌకల కట్టించి, ఆనావలందు అరేబియాతోను, బహుశః భారతదేశముతోను, వ్యాపారము జరిగించెను. నెకోరాజుకాలమున

గొందరు ఫినీషియయాత్రికులు ఆఫ్రికాఖండము నంతను చుట్టివచ్చిరి. అప్పటికి ఆర్యజనులింకను అనాగరకులు; వీరిలో గ్రీకులు, తమధాటిచే నశించిన నాగరికతకుబదులు, నూతననాగరికత స్థాపించుచుండిరి. మీడులు మధ్యఆసియాలో మహాశూరులుగ నుండిరని, ఒక అస్సిరియను లేఖనములో నున్నది. కాని క్రీ. పూ. 3 వ శతాబ్దము లోగానే సెమిటికురాజ్యము లన్నియు ఆర్యజాతులచే రూపుమాపబడునని, అన్నిస్థలములందును సెమిటికు లందరు సామంతులయిరో, పూర్తిగ చెదరిపోయిరో, పరాధీను లగుదురని, క్రీ. పూ. 800 లో నెవరూహించియుందురు? ఒకఉత్తరఅరేబియాలో తప్ప మిగిలిన అన్ని దేశములందును, సెమిటికువారు మొదటిసారిగనుకు అక్కేడియనులకు పూర్వముండిన తమప్రాచీనపద్ధతుల మార్చుకొని సుమెరియాను జయించునట్లుండిరి. ఉత్తరఅరేబియాలో మాత్రము, బెడోయినులు తమసంచారజీవనము విడనాడకుండిరి. ఈ ఆరబుబెడోయినులు ఎన్నడును ఆర్యులకు వశపడలేదు. ఈ 5 సంకులశతాబ్దులలోను పరాధీనులయిపోయిన సెమిటికులందరిలో, పారసీకరాజగు సైరసు [illegible]కంపిన యూదులుమాత్రము బాబిలనులలో తమ [illegible] వాఙ్మయమును భద్రపరచుకొని, ఆసంప్రదాయమును [illegible]

మును నిలుపుకొనిరి. యూదులు బైబిలునిర్మాతలనుట కంటె, బైబిలే యూదుల నిర్మించెననుట సత్యము. అందలి కొన్నిముఖ్యభావములు అచ్చటి యితరుల భావములకన్న నధికధైర్యోత్సాహకరములు; గత 2500 సం॥ లుకూడ తమ కెన్నినష్టకష్టములు గలిగినను, యూదు లా ముఖ్య భావముల విడువలేదు.

దేవుడు నరులునిర్మింపని స్వర్గదేవాలయమున అదృశ్యుడై యుండి భూమిపై ధర్మము పాలించుననుట యీ యూదుల ముఖ్యభావము. ఇతరజాతు లందరు తమతమ జాతులగుడివిగ్రహములపై నాధారపడిరి; ఆవిగ్రహమును గుడిని ధ్వంసముచేయగనే, ఆదేవతయు నశించుచుండెను. కాని దేవుడంతరిక్షమందు గురువులకు బలియజ్ఞములకు అందకయుండునను యూదులభావము నూతనము. అబ్రహాంభావించిన యీదేవుడు యూదులను స్వజనులుగజేసి, జెరూసలెమును వీరికి తిరుగ అందజేసి, దానిని ప్రపంచపు ధార్మికరాజధానిగ జేయునని, యూదులు నమ్మిరి; ఈవిశ్వాసము వారికున్నతాదర్శమిచ్చెను. బాబిలనునుండి వారు జెరూసలెముకు చేరినపుడు, వారందరి కీభావముకలిగెను.

ఈ కల్లోలకాలమున ఏకభాషాజాతీయులయ్యు భిన్నాచారసాంప్రదాయులైన ఈబాబిలనువాసులు సిరి

యనులు, దరిమిలాను అనేకస్నీమనులును, ఉత్తేజకమగు ఈనూతనభావముచే నాకృష్టులై, అందుచే సంస్థాపకార్య ములనొందనారంభించిరి. హిల్లెల్, సిమన్, శామ్మై నగరి, స్మి యునునందలి ఘనీమనుపురములును మొదలగువారు, 'ఘనీమను'లు పేరు లేకుండ బోయిరి. కాని శాస్త్రములగా ను, జెరూసలెంలోను, యూదసంఘములు ఏర్పడినను. వీరికందరికి బైబిలుపఠనముచే సమిష్టిభావము కలిగెను. మొదటినుండి వారికి పేరుకు జెరూసలెం రాజధానియైనను, బైబిలేవారిముఖ్యరాజధాని (అనగా భావ కేంద్రము). ఇట్టిది చరిత్రమున నూతనవిషయము; చాల కాలముక్రిందనే అనగా సుమేరియనుల దినములనుండి లేఖనకళను నేర్చుకొన్నప్పటికే, ఇట్లను దీనిమర్పడి నది. రాజు గుడిలేని యూదుల పరిస్థితి నూతనము; క్రీ. శ. 70 కి జెరూసలెమే విచ్ఛిన్నమాయెను. భిన్నప్రకృతులు కలవారగు వీరందరకు లిఖితగ్రంథమగు బైబిలే పరిబంధ మయ్యెను. యూదుల యీమానసికైక్యము గురువులు రాజకీయపరిజ్ఞాతలు మరెవరు ఉద్దేశించియేర్పరచినదికాదు. ఈయూదుల వ్యాప్తిచే ప్రపంచమున సంఘీభావము నూతనమానవత్వము గూడ గలిగెను. పాలమనుకాల మున యూదులుకూడ ఇతరజాతులవలె రాజ్యస్థానమును

గుడిని ఆశ్రయించి, గురువులచే నియమితులై, జయాపేక్ష గల రాజునడుపు చిన్న సంఘముగా నుండిరి. కాని అప్పుడే ప్రవక్త రాబోవు చిహ్నములుండినట్లు బైబిలువల్ల సూచిత మయ్యెను. యూదులలో కష్టము లధికమైనకొలదిని, ఈ ప్రవక్తల ప్రాముఖ్యము హెచ్చెను.

ఈప్రవక్తలెవరు ? భిన్నకుటుంబములవారు; 'ఎజికియల్' పురోహితుడు, కులీనుడు; 'ఆమస్' గోపాలకుడు, అజచర్మధారి. కానిచిల్లరగ్రామదేవతలందు విశ్వాసముంచక ధర్మరూపుడగు దేవునే నమ్మి ఆదేవునికే విధేయులు గావలె ననుట వీరందరిసామాన్యసూత్రము. వీరాజ్ఞాపత్రధారులు; అభిషిక్తులు కారు. "దేవవాణి నాకు గోచరించినద"నుటయే వీరిమంత్రము. వారికి తీవ్రరాజకీయజ్ఞానముండెను. పతితస్థితిలో జనులను ఈజిప్టుపైనను, అస్సీరియాపైనను, వారు పురికొల్పుచుండిరి. పూజారుల అలసత్వమును, రాజుల పాపకార్యములను, వారునిరసించిరి; సాంఘికాభివృద్ధికై గూడ, వారిలో కొందరు శ్రద్ధతో యత్నించుచుండిరి; ధనికులు బీదల పీడించి నిరాహారులజేసి స్వార్థముకై దుబారా వ్యయముల జరిగించుటను, అన్య దేశీయులతో చెలిమిజేసి వారిదుర్వ్యయములను దురభ్యాసములను అనుసరించుటను, ఈఅబ్రహాముదేవుడగు జెహోవా

ద్వేషించుననని, ఆదేశమునకు తగుశిక్ష జేయునని, వారు బోధించిరి.

ఈతీవ్రభావములు లిఖితములై యూదప్రదేశము లంతటను వ్యాపించెను; యూదులందరు వానినభ్యసించిరి; గుప్త రాజాస్థానము గాని ఈ సమయములో నిమిత్తము లేకుండ, ఈ ప్రవక్తలు సామాన్యజనుల ధర్మమే జయించునను భావముపదేశించి, అందులకగ్రముఖుల జేసిరి. మానవశాస్త్రలో వారివిశేషమిదే. మున్ముందు ప్రపంచమంతయు ఏకేశ్వరభావముతో ఏకమై శాంతమై మహోన్నతస్థితికి వచ్చునని, ప్రవక్త గంభీరముగ ప్రకటించెను. ఇంతేగాక యూదుల ప్రవచనముల ఆధిక్యము కలదు. ప్రవక్తలందరు నుదారభావులుకాలేరు; వీరిలో కొందరికి ద్వేషము సంకుచితము దసహనము అల్పబుద్ధియుండినట్టుల, వారిగ్రంథములలో సూచనలు కలవు. అయినను అంతవరకు మనమానవజాతికి బంధకములుగా నుండిన జంతుబలియాగముల కర్మకాండను భావదాస్యమును భేదించి, మానవులందరకు స్వాతంత్ర్య ముండవలెనని నైతికజీవన ముత్కృష్టమనిబోధించి, వీరా కాలమున నూతనశక్తిగలిగించిరి.*

*ఆశతాబ్దులందు భారతదేశీయులు భారుకచ్ఛము (బ్రోచి) మొదలగు రేవుస్థలములనుండియు, నేలపై పారసీకము ద్వారాను, యూదుదేశముతో వ్యాపారముసాగించుచుండిరి. యూదభాషకూడ భారతీయుల

కప్పుడు తెలిసియుండెను. పైనచెప్పిన విగ్రహపూజ జంతుబలిసంగతులు యితరజాతుల విగ్రహదేవతలకు అప్పటి ఆదేశముల దేవతారాధనమునకు భారతదేశమునగూడ ఆదిమదేశీయులద్వారా వ్యాపించి నిమ్నజాతులలో గ్రామములందు జరుగు అశ్మవాదమున్నగు క్షుద్రదేవతలపూజకును, వర్తించును, కాని వేదమతమునకు వర్తింపదని తోచును. వేదములందు గీతలలో వేదాంతసూత్రములందుగూడ, దేవాలయవిగ్రహములప్రశంసయే లేదు. ఆర్యహిందువులెవరును గుళ్ళలోనే దేవుడున్నట్లు, ఒక్కొక్క ప్రాంతమునకు ప్రత్యేకపుదేవుడున్నట్లు, భావింపరు. మఱియు యూదులు క్రైస్తవులు తలచునట్లు దేవుడంతరిక్షమున వెచ్చటనో ఉన్నాడనుభావముగూడ తప్పనియు, దేవుడు మహావిశ్వమంతటను సర్వభూతములలోపలనుకూడ ఉన్నాడనియే, హిందూమతసిద్ధాంతము. హిందూమతము వ్యక్తిస్థాపితముకాదు; అది తక్కినమతములకన్న ఎక్కువ విశాలము. యూదమతములోను అందుండివచ్చిన క్రైస్తవమతములోను ఉన్నధర్మదేవతాసూత్రము పశ్చిమ ఆసియాకు యూరపునకు నూతనమే; కాని అప్పటికి పూర్వమే మన వేదములందాసిద్ధాంతము స్పష్టముగా నిర్దేశింపబడినది. "సత్యంవద, ధర్మంచర..............ధర్మాన్నప్రమదితవ్యం" (తై. ఉ. శిక్షావల్లి) "ఏతస్మాజ్జాయతే..............ఖంవాయుర్జ్యోతిరాపః.........) (ముం. ఉ. 2-1-3) అగ్నిర్మూర్ధా......(ముం. ఉ. 3-4) మున్నగు వేదవచనములజూడుడు. మఱియు "ఏకోవశీసర్వభూతాంతరాత్మా......"(క. ఉ,)" ఏకోదేవస్సర్వభూతాంతరాత్మా......" (శ్వే. ఉ.) మొదలగు వేదవచనములలో దేవుడాకాశమందే గాక సర్వభూతములందును ఒక్కడేఅయి వ్యాపించియున్నసంగతి ప్రపంచమున ప్రథమపర్యాయము తెలుపబడెను. క్రీస్తు పుట్టుటకు చాలశతాబ్దములముందే అనేకబ్రాహ్మణవిద్వాంసులు గాంధారప్రాంతమునుండి, పారసీకదేశము బాబిలను యూదదేశప్రాంతములకు వెళ్ళియుండిరి. వేద

మతములోని సిద్ధాంతములు ఆయా దేశములందలి జ్ఞానవంతులకు తెలియుటచే క్రైస్తవమతసిద్ధాంతము లేర్పడుటకు సహాయకములయ్యెనని కొందరు విమర్శకుల అభిప్రాయము. ధార్మికభావములందును, వ్యాపారమందును, అప్పుడు క్రైస్తవమతోత్పత్తి యయిన దేశములకును భారతదేశమునకును మధ్య పరస్పరసంబంధము చాల కలిగి యుండెను.

ఈ అధ్యాయమున సూచించిన బౌద్ధుల సంఘోద్యమమునకు పూర్వము దేవతల క్రోధశాంతికని పశువుల బలుల నుద్దేశించిరి. మన [illegible] ఆదిమద్రావిడజాతు లట్టి బలులనిచ్చుచుండిరి; ఇప్పటికిని గ్రామదేవ కట్టిబలులు జాతరలు నిమ్నజాతులలో కలవు. జీవహింసకు యజ్ఞము అట్లుగాక ఆత్మార్పణసిద్ధాంతముపై ఆధారపడినది. వేదయజ్ఞములలోను జంతుహింస కూడ కొంచముగా నుండెను; కాని అది క్రూరమైనను అభిచారబుద్ధిచేతను చేయబడలేదు; సంతోషముతో స్వార్థత్యాగముతో ఈశ్వరార్పణ రూపముగా జనులందరి సేవకే యిది సిద్ధముచేసినదే కము. అప్పటికి ఆర్యబ్రాహ్మణులు ఇంకను మాంసాహారము విసర్జింపలేదు. తరువాత గంగా యమునా ప్రాంతవాసుల కాలములో, జీవహింసాయజ్ఞమును బుద్ధాదులు గర్హించిరి; జీవహింస ఉపనిషత్తులయందును, తరువాత భగవద్గీతాదులందును గూడ, నిందింపబడెను. దీనిని గమనింపక కేవల శాకాహారులగు ఈ కాలపు బ్రాహ్మణులు జీవహింసయను భావముచే యాగములచ్చటచ్చట జీవహింసారహితముగనే చేయుచున్నారు. ఇటీవల కుంభకోణాదులలో జరిగిన యాగములందు శ్రోత్రియ బ్రాహ్మణులు అభినివేశముతో జరిగించిన అధిక జీవహింస ఆర్యయాగములను గాక, ప్రాచీనద్రావిడసంప్రదాయవాసననే సూచించునేమో !

గ్రీకులు.

క్రీ. పూ. సుమారు 960 ప్రాంతమందుండిన సాలొమనుకు తరువాత, యూదుల, ఇస్రేయిలు, జూడా అను విభక్తరాజ్యములు క్షీణించుచుండెను; బాబిలనులో దాసులైన యూదులు తమ నూతన సంప్రదాయ మారంభించుచుండిరి. నరులకు మనోవికాసమిచ్చు గ్రీకు సంస్కృతి గూడ నప్పుడే ఉదయించుచుండెను. నిత్యుడు సర్వవ్యాపి ధర్మస్వరూపుడునగు దేవునికి జనులు నైతికముగ బాధ్యులను ప్రత్యక్షసంబంధమును యూద ప్రవక్తలు నిర్ణయించుచుండిరి; గ్రీకుతత్వజ్ఞులు నరులమనస్సులకు తార్కిక చర్చాపద్ధతి నలవరచుచుండిరి. ఈ గ్రీకు లార్యశాఖీయులు; వీరు క్రీ. పూ. 1000 కి కొన్ని శతాబ్దులు పూర్వమే ఈజియనుల పురములలోనికి ద్వీపములలోనికి ప్రవేశించిరి. 'థాథ్మెసు' అను ఫారో తాను జయించిన యూఫ్రటీసు నది కావలిప్రాంతమున గజదళమును మొదట నెదుర్కొనునప్పటికే గ్రీకులు దక్షిణదిశకు బయలుదేరియుండురు. ఆ రోజులలో మెసపొటేమియాలో గజములు గ్రీసులో సింహములు గూడ నుండినవి.

నోసను దగ్ధమగుటకు గ్రీకు ధాటి కారణము కావచ్చును. ఐతే 'మినాసు' గూర్చియు, ఆయన ప్రాసాదమును లేబిరిన్తును గూర్చియు, క్రీటనుల కళానైపుణ్యమును గూర్చియు, గ్రీకుకథలు కలవు; గాని వారిని గ్రీకులు జయించినట్లు, గ్రీకుగాథ లేమియు లేవు. ఇతరాస్యలలోవలెనే, గ్రీకులలో గూడ కవులు గాయకులు నుండిరి. సాంఘిక సమావేశములందు వీరి గానాదులు ముఖ్యమయ్యెను. కొన్ని గ్రీకుతెగలవారు కలసి, ఆసియామైనరులో ట్రాయ్‌నగరమును ముట్టడించి పట్టుకొని కొల్లగొనిన విధమును ఇలియడ్ కావ్యములోను, ట్రాయ్‌నుండి తన స్వదేశమునకు వచ్చుచో ఆయనకు కలిగిన యాత్రానుభవములను ఒడెస్సెకావ్యములోను గ్రీకుగాయక కవులు, వ్రాసిరి. క్రీ. పూ. 7, 8, శతాబ్దములలో తమసమీప నాగరికుల నుండి, అక్షరమాలను గ్రీకులు నేర్చుకొనిన మీదట, ఈ రెండు ఇతిహాసకావ్యములు వ్రాయబడినవి. కాని అంతకు చాల పూర్వమే యివి ముఖస్థముగనుండి యుండును. ఆంగ్లాంధకవియగు మిల్టను 'పారడైజ్ లాస్టు'ను రచించినట్లు, హోమరను నొక అంధకవి ఆరెంటిని రచించెనని కొంతకాలము భావింపబడెను. అట్టికవివ్యక్తి యొకడుండెనో లేదో ఉన్నను గ్రంథ మాతడే రచించెనో, లేక అప్పటికి వాడు

కలో నున్నదానినే సవరించి, లిఖితరూపముచేసెనో, అని పండితవర్యులు వినోదచర్చల జేయుచున్నారు. క్రీ. పూ. 8 వ శతాబ్దమున గ్రీకు జాతి జనులందరిలో నీరెండు ఇతిహాసములు వ్యాపించి, అందుచే తామొకేజాతివారు, ఇతరులు పరజాతివారు అను భావము గల్గుచుండెను. ఏక భాష ఏకవాఙ్మయముగలిగి ఆచారవ్యవహారయుద్ధాదులం దేకాదర్శము అన్యోన్యత గలిగిన గ్రీకుల సంఘీభావ మిందుచే వృద్ధిఅయినది.

ఈగ్రీకుల కప్పటి కినుము తెలియదు; లేఖనశక్తి లేదు. వా రనాగరికులుగనుండినట్లు ఆ మహాకావ్యములు తెలుపును. మొదట తమచే నశించిన ఈజియనుపురముల ప్రదేశములందు కుగ్రామములందు వారు తమనాయకుల కోలుపుకూటముచుట్టును వసించుచుండిరి. తరువాత తమ పురములచుట్టు ప్రాకారములగట్టి, తాముజయించిన జనులనుండి దేవాలయ పద్ధతినిగూడ అలవర్చుకొనిరి. ప్రాచీన నాగరికుల పురము లాయాజనుల గుడులచుట్టును క్రమముగాకట్టబడెనని, తరువాత ప్రాకారపుగోడ చేర్చబడుచుండెనని, చెప్పుదురు; కాని గ్రీకులపురములో మాత్రము ఆలయముకన్న ప్రాకారమే ముందేర్పడుచుండెను. వారు వర్తకము జేయుచుండిరి, వలస పోవుచుండిరి. క్రీ. పూ.

7 వ శతాబ్ది వరకుండిన ఈజియనునగరములు, వాటినాగరికత, మరువబడెను; వాటికిబదులు గ్రీసులోను ఆస్యాంతపు ద్వీపములలోను కొత్తపురములు బయలుదేరెను. వీటిలో ముఖ్యమైనవి ఆథెన్సు, స్పార్టా, కోరింథు, థీబ్సు, 'సామోస్, మైలిటస్; నల్లసముద్రపుతీరమున [illegible] ఇటలీ సిసిలీలలోగూడ నప్పటికి గ్రీకునగరము వెలిసెను. ఇటలీదేశపు పాదభాగము మహాగ్రీసు (మగ్నాగ్రేసియా) అని పిలువబడుచుండెను. ఫ్రాంసు దేశమందలి మార్సెల్సు నగరమును, అంతకుపూర్వ మాస్థలమునందుండిన ఫినీషను పురస్థానమున గ్రీకులే కట్టిరి. పెద్ద [illegible] యూఫ్రటీసు నైలునున్నగు మహానదీ [illegible] గల దేశము లొకేపాలకునిక్రింద నొకసామ్రాజ్యముగా [illegible] చుండెను. ఈజిప్టుపురములు, సుమేరియను నగరములు, ఇట్లేకరాజ్యపద్ధతిలోనుండినవి. కాని, గ్రీకునగరములు కొండలోయలలోను, ద్వీపములందును, చెదిరియుండెను. గ్రీసు 'మహాగ్రీ'సనబడు దక్షిణాగ్రముగూడ, పర్వతమయములు; గ్రీకులధోరణియు నిట్టిదే. వారిచరిత్రారంభమునకే, వారు చిన్నపిడిరాజ్యములలోనుండుచు, ఏకీభావము లేకుండిరి. వీరిలో గొంతజాతిభేదముగూడ నుండినది; అయోనియను (యవన) అయోలికు డోరికు, అను గ్రీకులమూడు

శాఖలలో నొక్కొకశాఖవారు కొన్ని వేరునగరములందుం డిరి. కొన్నిటిలో కొందరు గ్రీకులు మధ్యధరాప్రాంతపు పూర్వజాతివారు కలిసియుండిరి. కొన్నిటిలో అచ్చటిపరా ధీనజనులపై కొందరు గ్రీకువీరు లధికారులై యుండిరి.

స్పార్టానగరమందలి 'హిలట్లు'ఇట్టిబానిసలే; కొన్ని పట్టణములందలి ప్రాచీనార్యకుటుంబములు ఇతరసంబంధ ములేని కులీనవంశములుగా నేర్పడినవి; కొన్నిటిలో అంద రును ఆర్యజాతీయులై, ప్రజాసత్తాకపద్ధతిలోనుండిరి. కొన్ని టిలో ఎన్నికరాజులు, వంశపారంపర్యరాజులును, కొన్ని టిలో బలవంతముగ ఆక్రమణచేసినరాజులు సర్వాధికారు లు అగు క్రూరరాజులు నుండిరి.

ఈగ్రీకురాజ్యములు విడిగానుండుట కచ్చటి భౌతి కస్థితి ముఖ్యకారణము. అందలి పెద్దరాజ్యములుకూడ చాల యింగ్లీషు జిల్లాలకన్నను చిన్నవి; అందే రాజ్యపు జనసంఖ్యయు సుమారు 3 లక్షలదాటి యుండదేమో! అందులోచాలపట్టణము లేబదివేలలోపు. ఆయాపౌరులు పరస్పరాభిమానులై ఏకకార్యపరులైనను, ఆయానగరము లేకరాజ్యములో కలసిపోవుధోరణి లేదు. వ్యాపారము వృద్ధిఅయినకొలది, ఆ యాపురములవారు పరస్పరము సంధులు సమాఖ్యలు చేసికొనుచుండిరి. మిక్కిలి చిన్న

వగు పురములు రక్షణకై పెద్దవాని నాశ్రయించెను. ఆ వాఙ్మయ సంప్రదాయమును, నాలుగేండ్ల కొకసారి 'ఒలింపియా' అనుచోట పోటీఆటలు జరుపుటయు, గ్రీకురాజ్యములన్నిటికిని సంఘీభావము కలిగించెను. వారిలో వారికి తగవులు యుద్ధములు లేకపోలేదు; [illegible] క్రూరత అనాగరికత తగ్గియుండెను. ఒల్యంపియా వినోదములకు వచ్చిపోవు యాత్రికులకు ఎట్టి ప్రమాదము లేకుండ యుద్ధవిరామముండెను. కాలముగడచిన కొలది ఏకసంస్కృతిభావము, ఒలింపికు ఆటలలో పాల్గొనుటయు, హెచ్చెను; చివరకు గ్రీకురాజ్యములన్నియును, వీటితో సంబంధించిన 'ఎపిరస్' మాసిడోనియా రాజ్యములును, ఆఆటలపోటీలలో పాల్గొనుచుండెను.

క్రీ. పూ. 6, 7 శతాబ్దములందు గ్రీకుల వ్యాపారము ప్రాబల్యము హెచ్చి, వారినాగరికతగూడ చక్కబడినది. వారిజీవనము ఈజియనులు నదీప్రాంతీయులు చేయు జీవనముకు కొన్నివిషయములందు భిన్నమైయుండెను. గ్రీకులకు గొప్పదేవాలయములుండినవి; కాని ఆగురువులకు వెనుకటి గురువులవలె సర్వాధికారము లేదు. గ్రీకులకు నాయకులు యజమాని కుటుంబములు ఉండినను, [illegible] రాజపద్ధతిచే గల్గు ఆడంబరము వారిలో లేదు. వారి సంఘ

మున కొన్ని 'కులీన' కుటుంబములుండి, వారిలోనొకరి నొకరు యుక్తస్థితిలో నుంచెడివారు; వారి ప్రజాప్రభుత్వము గూడ కులీనకుటుంబముల ప్రభుత్వమే. సామాన్యసభలలో ప్రతిపౌరుడును వచ్చి సార్వజనికవిషయచర్చలలో పాల్గొనవచ్చును. ఈనాటి ప్రజాసత్తాక ప్రభుత్వమున ప్రతినరునకు యెన్నికల అధికారమున్నటుల, గ్రీకు ప్రజాప్రభుత్వములో ప్రతినరునికి హక్కుండుట లేదు. అనేక గ్రీకు ప్రజారాజ్యములందు, కొన్ని వందలో కొన్ని వేలో మాత్రము పౌరత్వపుహక్కుగలవారుండిరి. వేలకొలది బానిసలు దాస్యవిముక్తులు మొదలగువారు రాజ్యాంగవిషయములందెట్టి ప్రసక్తియు లేకుండిరి. గ్రీసులో సాధారణముగా ముఖ్యవిషయములు కొందరు సమర్థులవశముగా నుండెను. జనసామాన్యమునకు ప్రముఖనాయకులైనవారే రాజులు పాలకులు అగుచుండిరి; వారు 'ఫారో' 'మినోస్' లవలె మెసపొటేమియారాజులవలె దైవాంశగలవారనుభావము లేదు. ఆశ్యేతరులలోవలెగాక, గ్రీకుజనుల మనోభావములందు, పరిపాలనక్రమమందు, నూతనస్వేచ్ఛ యుండెను. ఉత్తరాటవుల సంచారకాలమందార్యులకుండిన వ్యక్తిస్వాతంత్ర్యము గ్రీకునగరములందును కలిగెను. ఈ ఆర్యులే చారిత్రకకాలమున ప్రజలే తమ్ము పాలించుకొను పద్ధతి నారంభించిరి.

అనాగరకయుద్ధములు వదలునప్పటికి, గ్రీకులలో విచక్షణజ్ఞానము కలిగినది. వారిలో మతగురువులున్నను గ్రీకులు స్వయముగా జ్ఞానార్జనచేయుచు, జ్ఞానము నితరులకు బోధించి గ్రంథస్థము చేయుచు, సృష్టిస్వభావమును గూర్చియు చర్చించుచుండిరి. ఇట్టి సమస్యలు [illegible] తమకుతో చినట్లు గురువును, రాజులు ఆజ్ఞాపించినట్లుగ [illegible] విచ్చుటయే గాని, సామాన్యజనులు చర్చించుటలేదు. క్రీ. పూ. 6 వ శతాబ్దముననే, అనగా ఈసయ్య బాబిలనులో భవిష్యత్తును గురించి బోధించుకాలముననే, మిలిటసునగరపు థేల్సు అనక్జిమాండరు, 'ఎఫెసను' నగరపు 'హెరాక్లిటసు' మొదలగు స్వ[illegible]ములు, [illegible]స్వభావము వానియుత్పత్తి భవిష్యత్తు మున్నగు సమస్యలను గూర్చి, యుక్తితో స్వతంత్రముగ విమర్శించిరి. సృష్టి విషయమై గ్రీకులారంభించిన చర్చలనుగూర్చి ముందు కొంత చెప్పబడును. క్రీ. పూ. 6 వ శతాబ్దమునుండియు గ్రీకు విమర్శకులే ప్రపంచమున మొదటి జ్ఞానాభిమానులు, తత్వజ్ఞులు. మానవచరిత్రలో, క్రీ. పూ. 6 వ శతాబ్దము చాలముఖ్యము. అప్పుడు సృష్టిస్వభావమును గూర్చి, విశ్వమందు నరునిస్థానమునుగూర్చి, పరిశోధన ఆరంభించెను. యూదప్రవక్తయగు ఈసయ్య అత్యుదారవచనము

లతో తనసందేశము నిచ్చెను. ఆసమయముననే భారత దేశమున గౌతమబుద్ధుడు తననూతనోపదేశమును, చీనాలో 'కన్ఫ్యూషియసు' ను 'లోత్సే' యును తమకొత్తసిద్ధాంతములను, ప్రారంభించిరి. గ్రీసులోని ఆథెన్సు మొదలు ఆసియాచివరనున్న శాంతమహాసముద్రమువరకు అంతటను నరులమనస్సులో నూతనవికాసము కలిగినది.†

† గ్రీకుశాఖలలో అయోనియను లదిముఖ్యమైనది. ప్రాచీనగ్రీకుల లో నాగరికతకు జ్ఞానవిద్యలకు ప్రసిద్ధికెక్కిన ఆథెన్సురాజ్యవాసులయోనియనులే. ఇట్టి విద్వాంసులు జ్ఞానులు అలెగ్జాండరుతోను తరువాతను భారతదేశమునకువచ్చి, ఇచ్చటిపండితులను గలసికొని, కొంత జ్ఞానార్జనచేసి వెడలిపోయిరి. అయోనియనులబట్టి పూర్వపుగ్రీకులు, ఆ ప్రక్కవారుగూడ, పూర్వపుసంస్కృతగ్రంథములందు 'యవను'లనుబడుచుండిరి; వారిలిపి 'యవనాని'యనబడెను. తరువాత మధ్యకాలమునుండి యవనశబ్దము ముసల్మానులకు అరబ్బులకు మ్లేచ్ఛార్థమున వాడబడుచున్నది. ఆర్యులస్వతంత్రాలోచన స్వాతంత్ర్యేచ్ఛ ప్రాచీనభారతీయార్యుల చరిత్రమునగూడ కనబడుచున్నది.

భారతదేశమునగూడ గొన్నిప్రాంతములందు రాజత్వపద్ధతి లేకుండ, ప్రాచీనకాలమున ప్రజాప్రతినిధులే పాలించుచుండినసూచనలు కలవు.

క్రీ. పూ 6 వ శతాబ్దము మొదలు గ్రీకులుపొందిన వైజ్ఞానిక భావములు కొంతవరకు భారతీయార్యులనుండి గ్రహించినవే. ఆకాలమున భారతవర్షమనబడు బృహద్భారతదేశము పారసీకప్రాంతమువరకుండెను. సింధుప్రాంతమందలి 'తక్షశిల' గాంధారదేశపు 'పుష్కలావతి' విజ్ఞానపరిశో

ధనస్థానములుగానుండెను. అప్పటిభారతీయులనుండి గణితతత్త్వశాస్త్రా దుల నూతనరహస్యముల యవనులు పాశ్చాత్యులు గ్రహించిరి. దశాంశము (=డెసిమలు) కొన్ని జ్యామితిసిద్ధాంతములు, ప్రస్తుతపు అంకెలు భారతీయులనుండియే పాశ్చాత్యులు గ్రహించిరి. వైద్యవిద్యగూడ అప్పుడు భారతదేశమున జాలవృద్ధిలో నుండెను. మరియు నీతులు, కథలు, కొన్ని వాఙ్మయవిషయములు, పంచతంత్రాదికథలు, అప్పటినుండి పాశ్చాత్యదేశ ముకు యూరపుకు వ్యాపించెను. మరియు గ్రీకులలో స్వతంత్రముగా తత్త్వజ్ఞానము ఆరంభించుటకు చాలశతాబ్దములపూర్వమే, వేదకాల మందు, మనదేశమందలి ఆర్యవిద్వాంసులు సృష్టిస్వరూపము దాని ఉత్పత్తి మొదలగు అనేకసమస్యలనెత్తి, వాటిని సమగ్రతతో చర్చించిరి. అనేకతత్త్వవిషయములగూర్చి ఋషులు స్వతంత్రాభిప్రాయముల వివరించిరి. [ఉ. "నాసదాసీన్నో సదాసీత్తదానీం నాసీద్రజో నో వ్యోమాపరోయత్; కిమావరీవఃకుహకస్యశర్మన్నంభః కిమాసీద్గహనంగభీరం; సోఅంగవేద యదివా నవేద" (ఋ. సం. [illegible] 10-11-2), "హిరణ్య గర్భః సమవర్తతాగ్రే.....పతిరేక ఆసీత్" ([illegible] 10-10-10) "కోయమాత్మేతి......" (ఐత. ఉ. 2-6); "కేనేషితం పతతి ప్రేషితం......" (కే. ఉ. 1-1)

"స్వభావమేకే కవయోవదంతి......" (శ్వే. ఉ. 6-1)

"అస్యలోకస్య కా గతిః......" (ఛాం-ఉ. 6-8)

ఇట్టి అనేకవేదప్రకరణములందున్నరీతిని మరికొన్ని ప్రాచీనవాఙ్మయమునందును అధ్యాత్మతత్త్వవిషయములు చర్చింపబడెను. సృష్టి స్వభావమునుగూర్చి భౌతికశాస్త్రములగూర్చిగూడ ప్రాచీనభారతీయులు విమర్శించిరి. ప్రధానోపనిషత్తులేగాక షడ్దర్శనములుగూడ క్రీస్తు పూర్వము పదవశతాబ్దము ప్రాంతమునకే ఏర్పడెను. ఇందు సేశ్వరమత

ములకు భిన్నమగువాటికిగూడ స్థానముండుట భారతీయుల చర్చా స్వాతంత్ర్యమును సూచించును.

"ఒడిస్సే, ఇలియడు" వలెనే వాటికన్న ప్రాచీనములగు మనవేద సంహితలు ఉపనిషత్తులు మొదలగు అతిప్రాచీనవాఙ్మయ మెవరు రచించిరో నిర్ధారణలేదు. వేదసంహితలలోని కొన్నికొన్ని భాగములు వసిష్ఠుడు విశ్వామిత్రుడు మొదలగు వేరువేరుఋషులకు గోచరించెనని ఐతిహ్యము. కొన్ని ఆధ్యాత్మికవిషయములను అరుణయాజ్ఞవల్క్యాది ప్రాచీన మహర్షులు తమతమ శిష్యుల కుపదేశించిన ట్లాయాఉపనిషత్తులందు చెప్పబడినది. కొంతకాలమునకు వ్యాసమహర్షి వేదము లన్నిటిని విభజించి, వాటికి సరియగు క్రమమేర్పరచుటచే ఆయనకు వేదవ్యాసుడని పేరు కలిగెనందురు; ఈయన చాలగ్రంథములుగూడ రచించెనందురు. ఇప్పటిబ్రహ్మ (=వేదాంత) సూత్రములను, మహాభారతమును అష్టాదశ పురాణములనుగూడ వ్యాసుడే రచించెనని ప్రతీతి; ప్రస్తుతమున్న మహాభారతమునందు వ్యాసునిచర్యలేగాక ఆయనవంశీయులచర్యలు వారిశిష్యుల భావములుగూడ వివరింపబడినవి. అనేకసంగతులందు పరస్పరభిన్నాభిప్రాయములుగలపురాణము లన్నిటిని ఒకరే రచించిరనుటయు భావ్యముగా తోపదు. వేర్వేరుకాలములందు 'వ్యాస'నామము కలవారనేకులుండిరేమో తెలియదు. శ్రీమద్రామాయణగ్రంథమును వాల్మీకి మహర్షియే రచియించెనని ప్రసిద్ధి. కాలక్రమమున అందుకొన్ని ప్రక్షిప్తశ్లోకములుమాత్రము చేరియుండునని విమర్శకుల అభిప్రాయము.

గ్రీకుపారసీకయుద్ధములు.

ఇట్లు గ్రీసుపురములలోను దక్షిణఇటలీలోను, ఆసియామైనరులోను, గ్రీకులు స్వతంత్రవిజ్ఞానాన్వేషకులైయుండ, జెరూసలెంలోను బాబిలనులోను, యూదుమహాప్రవక్తలు ఆధ్యాత్మికస్వాతంత్ర్యము గల్పించుచుండ, పారసీకులు మీడులు అను సాహసికులు నాగరికులు ఆర్యజాతులవారు అప్పటిసామ్రాజ్యములందెల్ల విశాలమగు పారసీకసామ్రాజ్యము స్థాపించుచుండిరి. సైరసు ప్రభుత్వమున బాబిలనుతోపాటు ఐశ్వర్యవంతమగు 'లిడియా'యు పారసీకసామ్రాజ్యమున చేరెను; మధ్యధరాసముద్రపు తూర్పు తీరముననున్న ఫినీషియనగరములును, ఆసియామైనరులోని గ్రీకుపురములన్నియు, పారసీకులసామంతరాజ్యములైనవి. 'కాంబిసెసు' ఈజిప్టును వశపరచుకొనెను. పారసీకసార్వభౌములలో మూడవవాడు మీడువంశీయుడు అగు మొదటిడెరయసు (క్రీ. పూ. 52) అప్పటి లోకమంతటికి పాలకుడైనట్లుండెను. అతనియుద్యోగులు రాజాజ్ఞలతో డాన్యూ నల్పు మొదలు సింధునదివరకును ఈజిప్టుమొదలు మధ్య ఆసియా వరకును తిరుగుచుండిరి.

యూరపులోని గ్రీకులు ఇటలీ కార్తేజి సిసిలీ స్పెయిను లలోని ఫినీషనులు, పారసీకసామ్రాజ్యమున చేరలేదు; కాని దానిని గౌరవించెడివారు. దక్షిణరష్యామధ్య ఆసియాలలోని ప్రాచ్యార్యులగు సిథియనుల దండులుమాత్రము ఈశాన్యపు సరిహద్దులపై తరుచు దండెత్తుచు, బాధించుచుండిరి.

ఈవిశాలసామ్రాజ్యపు జనులెల్లరు పారసీకులు కారు. దాని విజేతలగు కొలదిమంది మాత్రమే పారసీకులు; మిగిలినవారందరు ఆయాదేశములవారే. అందు పారసీ రాజకీయభాషగా నుండెను. వర్తకము ఆర్థిక పరిస్థితులు ఇంకను విశేషముగా సెమిటికుపద్ధతులపైననేజరుగుచుండెను. మధ్యధరాసముద్రమున పూర్వపుతీరు సిడను పట్టణములే ముఖ్యమగు రేవుపట్టణములై యుండెను. సెమిటికు నౌకలే సముద్రముపై దిరుగుచుండెను. ఈసెమిటికు వర్తకులు కోస్తా ప్రయాణము చేయుచు, ఒకేమత గ్రంథాధారమున సమానమగు ధర్మములు, మనోభావములు, ఆచారములు, కలిగియుండిరి. ఇట్టి సామ్రాజ్యమున నూతనముగా గ్రీకులు వ్యాపింపదొడగిరి. సముద్రమున గ్రీకులు సెమిటికులతో పోటీచేయుచు తమతీక్ష్ణబుద్ధిచే మంచివ్యవహార్తలగుచుండిరి.

మొదటి డెరయసు యూరపుదాడికి సితియనులు కారణము. సితియనుజాతుల స్వస్థలమగు దక్షిణ రష్యా నతడు చేరదలచెను. పెద్దసైన్యములతో (నావ వంతెనపై బాస్ఫరస్ దాటి, బల్గేరియాదాన్యూబు నదిని చేరి, నౌకలపై ఆనదినిదాటి, ఉత్తరముగాపోయెను. కాని ఆతనిసైనికులు కేవలపదాతులు; సితియనులు అశ్వికులైనందున, ఆహారాదిసామగ్రిలేనందున, ఒక చో నిల్చి యెదుర్కొని యుద్ధముచేయక, ఆతనిసైన్యము నంతను చికాకుపర్చిరి; అంతట డెరయసు విధిలేక వెను కకుదిరిగెను; తానుమాత్రము రాజధానియగు 'సుసా'కు మరలిపోయి,కొంతసైన్యమును గ్రీసునందు ... వదలెను. మాసిడోనియా ఆతనికు లొంగెను. ... ఓటమిజూచి ఆసియాలోని గ్రీకుపురరాజ్యములు తిరుగ బడెను; యూరపులోని గ్రీకులుగూడ అందుచేరిరి. డెర యసు యూరపులోని గ్రీకుల నణచివేయ నిశ్చయించు కొని, ఫనీషనునౌకల తోడ్పాటుతో ఆపట్టణముల వరు సగా పట్టుకొని, తుదకు క్రీ. పూ. 490 ఆథెన్సునగరము పైబడెను. ఆసియామైనరు తూర్పు ఆసియా రేవుపట్టణ మునుండి, గొప్పనౌకాదళము వచ్చి ఆథెన్సుకుత్తరమున మారథనువద్ద సైన్యములదింపెను. కాని ఆసైనికులచట ఆథెన్సుపౌరులచే పూర్తిగనోడింపబడిరి.

ఈసమయమున నొక విచిత్రముజరిగెను. అంత వరకు గ్రీసులో ఆథెన్సుకు స్పార్టా ప్రబలవిరోధి; కాని అప్పుడు గ్రీకులు మోటు విదేశీయుల బానిసలుగాకుండ కాపాడుమని ఆథెన్సు స్పార్టాకు వార్తాహారి నంపెను. మహావేగముతో నాదూత నాటుదారిని రెండుదినముల లో నూరుమైళ్ళకు పైగా పరుగిడి స్పార్టా చేరెను. స్పార్టా వా రుదారులై వెంటనేతోడ్పడిరి. మూడుదినములలో స్పార్టను సైన్యము ఆథెన్సు చేరెను. కాని అప్పటికి పారసీకుల శవములే మిగిలెను; పారసీక నౌకాదళము ఆసియాకు మరలిపోయెను. గ్రీసుపై ప్రథమ పారసీక దండయాత్ర ఈరీతిని ముగిసెను.

రెండవది మిక్కిలి తీవ్రముగ నుండెను. మారథను పరాజయము వినినతరువాత డేరయసు మరణించెను. ఆతనిపుత్రుడు వారసు అయిన 'క్సర్క్సెసు' నాలుగు వత్సరము లతిదీక్షతో నక్షౌహిణుల సిద్ధపరచెను. కొంత కాల మీభయముచే గ్రీకులందరు ఏకమైరి. ప్రపంచమం దప్పటి సైన్యములందెల్ల క్సర్క్సెసు సైన్యము చాల పెద్దది. కాని అందు సామరస్యము లేకుండెను. క్రీ. పూ. 480 లో ఆసైన్యము నౌకలపై డార్డెనల్సు దాటి, తీరము వెంట నడుచుచుండ, యుద్ధసామగ్రితో నౌకాదళముకూడ

బయలుదేరెను. 'థర్మాపిలే' వద్దనున్న ఇరుకుమార్గమునొద్ద సుమారు 1400 మందియే యోధులుగల కొద్ది స్పార్టనులా మహావాహిని నెదుర్కొని, అతికష్టభీషణముగ నిలువర్చి, ఆరణరంగమున పూర్తిగా హతులైరి; కాని వారు పారసీకసైన్యమునకపారనష్టము గలిగించిరి. [illegible] క్సర్క్సెసు సైనికులు దెబ్బలు తిన్నను, థీబ్స్ [illegible]లపై బడిరి. థీబ్స్ లొంగిపోయి సంధి యొనర్చుకొనెను. ఆథెన్సుప్రజలు పురమువదలి పారిపోగా, ఆనగరము తగులబెట్టబడెను.

గ్రీసుఅంతయు క్సర్క్సెసు హస్తముల జిక్కినట్లుండెను. కాని హఠాత్తుగా గ్రీకులకు మరియొక విజయము లభించెను. పారసీక నౌకాదళమున మూడవవంతు కూడ లేని గ్రీకునౌకాదళము 'సలమిస్' అఖాతమున పారసీక నౌకల నెదుర్కొని, వానిని ధ్వంసమొనరించెను. అంతట క్సర్క్సెసు సైన్యములకు సాధనసామగ్రి సరఫరా ఆగిపోయెను; అతడు మిక్కిలి భీతిచెంది, తనసైన్యమున అర్థభాగమును తీసికొని, ఆసియాకు మరలిపోయెను. మిగిలిన సైన్యము తిరిగి (క్రీ. పూ. 479) ప్లటియా వద్ద నోడింపబడెను. చెదిరిన పారసీకనౌకలు గ్రీకులచే తరుమబడి, ఆసియా మైనరులోని 'మైకేలు' వద్ద ధ్వస్తమయ్యెను.

పారసీక భయమంతటితో నంతరించెను. ఆసియా లోని గ్రీకుపట్టణములు చాలవరకు స్వతంత్రము లాయెను. ఈవిషయమంతయు అతివిరళముగ రసపుష్టితో హెరోడోటస్ వర్ణించి, ప్రథమచారిత్రకగ్రంథము వ్రాసెను. హెరోడోటసు క్రీ. పూ. 484 ప్రాంతమున ఆసియా మైనరులోని యవననగరమగు 'హెలికార్నససు'లో జనించి, బాబిలను ఈజిప్టుమున్నగు ప్రదేశములను, సరియగు వివరములకై, దర్శించెను. మైకేలుయుద్ధానంతరము, పర్షియా అంతఃకలహముచే అల్లకల్లోలమున బడెను. క్రీ. పూ. 465 లో, క్సర్క్సెసు చంపబడెను. ఈజిప్టు సిరియా మిడియాలలో విప్లవములు బయలుదేరి, ఆసామ్రాజ్యము విచ్ఛిన్నమాయెను. హెరోడోటసు తనచరిత్రలో పర్షియా దౌర్బల్యమును వర్ణించి, గ్రీకులందరుకలసి పర్షియాను జయింపవలెనని ప్రచారముచేసెను. 'ఎరిస్టానగరస'ను వాడప్పటికి తెలిసియున్న ప్రపంచపు పటముతో స్పార్టాచేరి, అచ్చటివారితో నిట్లుచెప్పినట్లందు వ్రాయబడెను:

"ఈవెహాటు విదేశీయులు శూరులుకారు. వారో యుద్ధమున నతికుశలురు...... వెండి బంగారము, కంచు, విలువగల అల్లికదుస్తులు, జంతువులు, బానిసలు మొద

లగు నాసంపత్తు మరెచ్చటను లేదు. మీరు తలచుకొన్నచో నిదంతయు మీావశమగును." *

---

* అప్పుడు పారసీకసామ్రాజ్యమునఁ జేరియుండిన గాంధారులు మున్నగు కొద్దిమంది భారతీయులుగూడ పారసీకసైన్యములో జేరియుండిరని కొందరు తెల్పిరి. కొన్నిపారసీక ప్రాంతములును ముఖ్యముగ భారతదేశమును అమూల్యములగు అనేకపదార్థములకు యూరోపులో చాలప్రసిద్ధమై యుండెను. గ్రీకులు తమకు విదేశీయులగువారిని 'బార్బేరియను'లు అనుచుండిరి. పూర్వపు గ్రీకులు తమ నాగరికతయే అత్యుత్తమమని తలచుటచే, అనాగరికతసంప్రదాయమున వృద్ధియైన యూరపియనులకును 'బార్బేరియను' శబ్దము 'విదేశీయులు' అనియేగాక 'మోటువారు అనాగరికులు' అనియు సూచకమయ్యెను. హిందువులు పాశ్చాత్యుల 'యవనులు మ్లేచ్ఛులు హూణులు' అనుచుండిరి; తరువాత మహమ్మదీయులు యితరులను 'కాఫరు'లనుచుండిరి; ఈ పదము లన్నిటిలోను క్రమముగా కొంతనీచత్వసూచన ఏర్పడెను. ఆర్యజాతి వారుచాల నాగరికులు అయిన పారసీకులను మన భారతీయులనుగూడ అప్పటి గ్రీకులు మోటుజాతివిదేశీయులు అనుసూచనగల 'బార్బేరియను' లనుచుండిరి.

గ్రీసు విభవము.

పర్షియా దాడితొలగినపైన, ఒకటిన్నర శతాబ్దము గ్రీకునాగరకత యుచ్ఛస్థితిలోనుండెను; ఆకాలములో క్రీ. పూ. 431 మొదలు 404 వరకు 'పెలపనీషను' యుద్ధమున, ఆథెన్సు స్పార్టా మొదలగు గ్రీసురాజ్యములు అధికారప్రాప్తికై పరస్పరముకలహించెను. క్రీ. పూ. 338 లో ఉత్తరప్రాంతపు మ్యాసిడోనియా దేశీయులు గ్రీసునుజయించిరి; కాని యీకాలమందే గ్రీకుల జ్ఞానవికాసమును నిర్మాణకళాకౌశలమును వృద్ధియై, భావిమానవజాతికి ప్రబోధమిచ్చెను.

ఈజ్ఞానవికాసమునకు నాయకమణి ఆథెన్సునగరము. క్రీ. పూ. 466 మొదలు 428 వరకు ముప్పదియేండ్ల పైకాలము ఆథెన్సు పాలకుడు మహాశక్తియుతుడు విశాలహృదయుడునగు పెరికిల్సు పారసీకనాశితమగు ఆనగరమును మరలనిర్మించెను. ఇప్పటికిని తమ సుందరశిథిలములచే ఆథెన్సునకు కీర్తినిచ్చుచక్కనిప్రాచీనభవనము లీతడు కట్టించినవే; ఇట్లుసమర్థులగువాస్తుశిల్పులనుశిలాశిల్పులనురప్పించి భవనములచే భౌతికముగనే గాక, గొప్పగొప్పకవులను నాటకకర్తలను తత్వశాస్త్రజ్ఞులను బోధకులనుప్రోత్సా

హాపరచి, ఆనగరపుజ్ఞానాభివృద్ధికికూడ కారకుడయ్యెను. క్రీ. పూ. 438 వ యేట, హిరొడోటసను ఈపురము వచ్చి అచ్చటచరిత్రను లిఖించెను. అనక్సాగొరసు ఇచ్చోటి కువచ్చి, సూర్యగోళముకు నక్షత్రములకు ప్రకృతిసిద్ధకారణము ల నారంభించెను. అయిస్కిలసు సొఫొక్లీసు యూరిపిడీసులు వరుసగా గ్రీకునాటకసాహిత్యమును మనోహరముగను [illegible] స్వంతముజేసి, అత్యుచ్ఛదశకుదెచ్చిరి. పెలపొనీషను యుద్ధ మువల్లను రాజ్యాధికారకలహముల చేతను గ్రీసుయొక్క శాంతి చెడినను, ఆథెన్సులో పెరిక్లీసు ప్రోత్సాహముచే, తరు వాతకూడ జ్ఞానాభివృద్ధి యగుచునేయుండెను. రాజకీయ వాతావరణమంధకారబంధురమైనను బుద్ధివికాసము [illegible] చురుకుగలిగెను. పెరిక్లీసుకు చాలపూర్వమే మహాస్వా తంత్ర్యప్రియులగు గ్రీకులసంస్థలు చర్చాశక్తికి ప్రాము ఖ్యమునిచ్చెను. తీర్పుచేయు అధికారము రాజుది గురువులది గాక, సభికులది ప్రజానాయకులదియునై యుండెను. వక్తృ త్వము వాదశక్తి ప్రవీణులకుగావలసియుండెను. యువకులకీకళ లునేర్ప, సోఫిస్టులను తార్కికులుగూడ బయలుదేరిరి. విషయజ్ఞానమున సారములేక విపులవచ్చునుగాని లేదు; కనుక, వాగ్ధోరణితోబాటు విషయజ్ఞానముకూడ నభివృద్ధి నొందెను. ఈసోఫిస్టులుచేయుకృషిచే, వాదములయు ప్రా

మాణ్యము ఆలోచనపద్ధతులు శైలి వీటినిగూర్చిసహజముగ తీవ్రవిమర్శనజరిగెను. పెరికిల్సుతరువాత ఆథెన్సులోనుండిన సోక్రటీసుపండితుడు ఈసాఫిస్టుల వితండ వాదముల విమర్శించి ప్రసిద్ధుడయ్యెను. ధీమంతులగు కొంతమంది యువకులు సోక్రటీసుకు శిష్యులైరి. జనులమనస్సులకలవరపర్చెనను నేరముమోపి, క్రీ. పూ. 399 వ యేట, సోక్రటీసుకు మరణశిక్షవిధించిరి; ఆథెన్సులో అప్పటి గౌరవపద్ధతిని, ఆయనచే ఆయనయింటమిత్రులమధ్యవిషముద్రావించి, ఆశిక్షనములుజరిపిరి. కాని జనులమనస్సులోని కలవరముపోలేదు; ఆయనశిష్యులద్వారా ఆబోధలువ్యాపించెను. వీరిలో ముఖ్యుడగు ప్లాటో (క్రీ. పూ. 427 మొదలు, 347 వరకు) 'అకాడమీ' అను కళాలయములో తత్వశాస్త్రముబోధించెను. ఆయనచేసిన రెండుబోధనలలో, నరులమనఃప్రవృత్తుల మూలసూత్రముల విమర్శించుట మొదటిది; రెండవది రాజకీయసంస్థలవిమర్శ; మనముచూచు సంఘములన్నిటికన్న ప్రశస్తమగు ఆదర్శసంఘపద్ధతినిగూర్చి యీాయన 'ఉటోపియా'ను రచించెను. అది ఈవిషయమును గూర్చిన మొదటిగ్రంథము. ఇంతవరకు సాంఘిక కులాచారముల ప్రశ్నింపక శిరసావహించు జనులకిందుచే నూతనధైర్యసాహసములు కలిగెను. "మీాకుతగు ధైర్యసాహసములున్న

చో, చాలవరకు మీకున్న సాంఘిక రాజకీయ బాధలన్నియు మీయన్వయముగా వారింపఁబడగునవే. మీసామర్థ్యమును మీరెరుగరుగాని, మీరు నిశ్చితులై కార్యపరులైనచో, ఇంతకన్న చక్కగా మీరు జీవింపవచ్చు" నని 'ప్లేటో' జనులకు విశదపరచెను; ఇట్టి యుదారసహాపదేశము స్ఫుటిసామాన్యజనులకు బోధపడలేదు. ప్రజాస్వాతంత్ర్యతక్రింద గూర్చిను లపాలననుసూచించు "రిపబ్లిక్" అను గ్రంథమునంతకుముందే ప్లేటో రచించెను; ఇట్టి ఊహాతో రాజ్యమునకు న్యాయనిబంధనల నిర్ణయింప 'లాజ్' అను గ్రంథమును చివర వ్రాసెను; కాని అది పూర్తి కాలేదు. ప్లేటో అనంతరమాతని శిష్యుడగు 'అరిస్టాటిల్' తాత్త్విక రాజకీయ పద్ధతులవిమర్శింపసాగించెను. ఆయన మాసిడోనియాలోని 'స్టగీరా' నుండివచ్చి, లిసియంలో బోధించుచుండెను. ఈయన తండ్రి మాసిడోనియాలో ఆస్థానవైద్యుడు; మహాపురుషుడును, భావియువరాజగు అలెగ్జాండరుకు అరిస్టాటిలు కొంతకాలముపాధ్యాయుడుగానుండెను. అనుమానపద్ధతుల గూర్చి, అరిస్టాటలు రచించిన గ్రంథము తర్కశాస్త్రమును సుస్థిరముగ తెచ్చెను. తరువాత ఆసమస్యలట్లేయుండెను; మధ్యకాల పండితులు వాటిని చర్చింపనారంభించిరి. ప్లేటోవలె "యుటోపియా"లను రచింపక, అరిస్టాటిలు, నరులింకను విజ్ఞాను

లైనగాని తమభావిస్థితిని వశపర్చుకొనలేరని, కనిపెట్టెను. అందుచేనతడు శాస్త్రీయజ్ఞానమును, క్రమపద్ధతిని సంపాదింపదొడగెను; యథార్థస్థితులగ్రహింప బరిశోధకుల బంపెను. జీవప్రకృతిచరితము రాజ్యాంగశాస్త్రము గూడ నాతడే ప్రారంభించెను. "లిసియం" వద్ద ఆయన శిష్యులు 158 వేరువేరురాజ్యముల రాజ్యాంగ నిర్మాణమును పరీక్షించి, వాటితారతమ్యమును చర్చించిరి. క్రీ. పూ. 4 వ. శతాబ్దియందే, మన ఆధునికవిమర్శకుల బోలువా రుండిరి. పిల్లలఆలోచనవలెను స్వప్నసంగతులవలెనుండిన ఆదిమాలోచకులపద్ధతులుపోయి, జీవితసమస్యలగూర్చి కట్టుదిట్టమగు విమర్శలిట్లువచ్చెను. అంతకువెనుకటిమాయికవికృత దేవతలవిగ్రహములు, సాంకేతికచిహ్నములు కులశిక్షలు మనోవికారబంధకములన్నియు నింతుతోపూర్తిగా తొలగెను; క్రమపద్ధతులపైన స్వతంత్రచర్చమొదలిడెను. ఉత్తరారణ్యములనుండివచ్చిన ఈనవీనుల స్వతంత్ర మనోభావము గుడుల గూఢాంధకారము భేదించి వెలుగునిచ్చెను.

అలెగ్జాండరు సామ్రాజ్యము.

క్రీ. పూ. 431- 404 వరకు 'పెలపనీసుు' యుద్ధమున గ్రీకులు నష్టమొందుచుండ, గ్రీకు కుత్తరమునుండి 'మాసిడోనియను'లు బలీయులై నాగరికులగుచుండిరి. మాసిడోనియావారి భాష గ్రీకుకు సంబంధించినదే. ఒలిం పికు ఆటలలో మాసిడోనియాజనులుగూడ చాలసార్లు పోటీచేసిరి. క్రీ. పూ. 359 వ యేట సామ్రాజ్య కాంక్షి యగు 'ఫిలిప్' అను మహాశూరుడు చిన్నరాజ్యప్రభు వయ్యెను. అతడిదివరలో గ్రీసులో పట్టుబడి, ఖైదీగా ఉంచబడి, అచ్చటి గ్రీకుసైన్యను చక్కగా గ్రహించెను. గ్రీసుదేశ మేకీభవించినచో ఆసియాను జయించవచ్చునని, 'హెరోడోటస్' వివరించిన భావముల నాతడు గ్రహించియుండును. అతడు ముందుగా తనరాజ్యమును సైనను చక్కబెట్టుకొనెను. అప్పటికి వేయేండ్లనుండి చతురాశ్వయుతములగు రథములు, వాటికి వెంటతోడగు పదాతులును, యుద్ధములందు భయసాధనములుగ నుండెను. ఆశ్వికులు యుద్ధములందు పాల్గొనుచుండినను, అంతవరకు వారు పరస్పర సహాకారము కట్టుదిట్టములేక, యుద్ధమున అప్రధానులుగ నుండిరి. ఫిలిపు పదాతి జనులాకలినంటి

యొకరుగ మధ్యనెడములేని దట్టనిదళముగ యుద్ధమున కమర్చి, వారిప్రక్కలను ఆశ్వికులు యుక్తితోను కట్టుబాటుతోను పోరునట్లు తరిఫీయతుచేసి, గుర్రపుదళముల నేర్పరచెను. ఇతడు ఇతనికుమారుడు అలెగ్జాండరు తమ యుద్ధవ్యూహములందు జేసిన పద్ధతులలో, ఆశ్వికదళపు ముట్టడియే ముఖ్యము. ఎదుటను దట్టని పదాతిదళము శత్రువులకు పూర్తిగా పనిగల్పించుచుండ, ప్రక్కలనుండి గుర్రపుపటాలము శత్రువులఆశ్వములదరిమి, శత్రుపదాతులను ప్రక్కలనుండి, వెనుకనుండి, ముట్టడించుచుండిరి. మరియు వీరి సేనలోని ధనుర్ధరులు తమబాణములతో శత్రువుల రథాశ్వములను గురిపెట్టి చంపుటచే, ఆశత్రు రథములు నిరుపయోగము లగుచు వచ్చెను.

ఈనూతనసేనతో ఫిలిపు థెసలీగుండ గ్రీసువరకు తనరాజ్యము విస్తరింపజేసెను. అతడు క్రీ. పూ. 338 నందు 'చరోనియా'వద్ద ఆథెన్సుతోను వారి మిత్రరాజ్యములతోను చేసినయుద్ధపు ఫలితముగ, గ్రీసుయంతయు అతని పాదాక్రాంతమాయెను. చివరకు హెరొడోటసు ఆశాస్వప్నము ఫలించి, గ్రీకురాజ్యప్రతినిధులందరు గూడి గ్రీకు మాసిడోనియా రాజ్యములసమితి పారసీకదేశముపై దాడి చేయ నిశ్చయించిరి; అందుకు ఫిలిపును సర్వసేనానిగా

నియమించిరి. చిరకాలసన్నాహముజరిగి, ఆతని సేనాముఖుము, క్రీ. పూ. 366 వయేట డార్డెనల్సు జలసంధిదాటి, ఆసియాలోనికి ప్రవేశించెను. కాని ఫిలిప్పు ఆజయప్రాప్తి లేకుండనే హత్యజేయబడెను. ఫిలిపు ద్వితీయవివాహము జేసికొనెను; అందుకీర్ష్యవహించి ప్రథమభార్యయగు అలెగ్జాండరుతల్లి ఈహత్య జేయించియుండును.

ఫిలిప్పు తన కుమారునివిద్యవిషయమై ప్రత్యేక శ్రద్ధవహించెను. అప్పటి తత్త్వజ్ఞులలో శ్రేష్ఠుడగు అరిస్టాటిలును ఆ బాలునికి గురువుగా నేర్పరచెను; తన భావములను యుద్ధానుభవములను అలెగ్జాండరును కూడ నేర్పుచు, అతనితో చర్చించుచుండెను. చెరోనియా యుద్ధమున అప్పటికి 18 యేండ్ల బాలుడయ్యు, అలెగ్జాండరే అచట అశ్వదళనాయకుడై యుండెను. అందువల్లనే తాను రాజగునప్పటి కిరువదేండ్ల యువకుడే అయినను, తన తండ్రి యుద్దేశించిన పారసీక దండయాత్ర నాతడు వెంటనే ప్రారంభింపగల్గెను.

మాసిడోనియాలోను గ్రీసులోను అలెగ్జాండరు అధికారస్థాపనకు మొదటిరెండేండ్లు పట్టెను; అంత నతడు క్రీ. పూ. 334 లో ఆసియాలోనికి ప్రవేశించి, 'గ్రానికసు' వద్ద సుమారు తనసేన యంతయున్న పారసీకసేన

నోడించి, ఆసియామైనరులో కొన్ని పురముల స్వాధీన పరచుకొనెను. రేవుపట్టణములగు టైర్ సిడోనుల నావికా దళములును సముద్రాధికారమును అప్పటికి పారసీకుల వశమం దుండినందున, ముందుగా తీరనగరముల లోబరచుకొని, తన రక్షకసేనల నంపుంచెను; అచ్చట రేవుపట్టణ మేదైన పారసీకుల వశముననే మిగిలిపోయినచో, వారు సముద్రముపై స్వదేశముతో తన రాకపోకల నరికట్టియుం దురు. క్రీ. పూ. 333 న ఇస్ససువద్ద, మూడవ డెరయసు అను పారసీకరాజు నడపిన నానాజాతి సంకులమగు మహా సేన నలెగ్జాండ రోడించెను. ఆ పారసీకసేనయు, $1\frac{1}{2}$ శతాబ్దము క్రిందట గ్రీసుకు వచ్చిన 'క్సర్క్సెసు' సేనవలె సమన్వయము లేకుండెను; యుద్ధసంబంధము లేని రాజ సభికులు, అంతఃపురస్త్రీలు, అనుచరులునుగూడ, అం దుండిరి. వారిరక్షణ పారసీకసేనకు యుద్ధసమయమున మరింత భారమయ్యెను. 'సిడను' వెంటనే లొంగెను; కాని 'టైరు'పుర మలెగ్జాండరును పట్టుదలతో నెదిరించి, చివరకు సంకులరణమున బట్టువడి, దోపిడియై, విధ్వస్త మయ్యెను. "గాజా" నగరము గూడముట్టడిపైనపట్టుబడెను. క్రీ. పూ. 332 చివరకు, అలెగ్జాండరు విజయియై, ఈజిప్టు ప్రవేశించి, ఆదేశమును పారసీకులనుండి వశపరచుకొనెను.

'మిశ్ర'జనులు తనపై తిరుగుబాటు చేయకుండ, భూస్థలినుండి అందుబాటులో నుండు స్థలములందు, 'అలెగ్జాండ్రెట్టా' 'అలెగ్జాండ్రియా' అను రెండు నగరముల నిచ్చట్లలో నలెగ్జాండరు కట్టించెను. పశ్చిమ మధ్యధరాప్రాంతములందలి ఫినీషను యూదవర్తకు లాప్రదేశముల వదలి ఈ నూతననగరములందు నిండిరి; ఆపశ్చిమరాజ్య వ్యాపారమంతయు నీ నగరములకు జేరెను. క్రీ. పూ. 331 లో అలెగ్జాండ రీజిప్టునుండి, అంతకుపూర్వపు 'తాత్మోసు, రామ్‌సెస్, నెకో' రాజులవలె, బాబిలనుపై దైత్రయాత్రకు బయలుదేరెను. అయితే ఈయన టైరసపురముద్వారా వెళ్లెను. అప్పటికి విస్మృతమైపోయిన 'నినేవా' శిథిల సమీపమున ఆర్బెలావద్ద, డెరయసు నత డెనస్సాని, మహా యుద్ధము జేసెను. అందు పారసీకుల రథములదాడి నిరుపయోగమై, నానాజాతి సంకులమగు వారిసేనలు మ్యాసిడోనియనుల అశ్వదళముల పార్శ్వపుముట్టడిచే చెదిరెను; అంతట ఎదుటనున్న గ్రీకు కాల్బలముచే పారసీకులు పూర్తిగ నోడింపబడిరి. పలాయితులలో డెరయసే ముఖ్యుడై, ఇంక శత్రువు నెదుర్చుటకు యత్నింపక, ఉత్తరముగా మీడులదేశములోనికి పోయెను. అప్పటి కింకను గొప్పదై సుప్రసిద్ధమగు బాబిలనును, అచ్చటినుండి తరువాత

'సుసా' 'పెర్సిపోలి' పురములను, అంతట అలెగ్జాండరు ప్రవేశించెను. అచ్చట ఉత్సవము మద్యపానము జరిగి, అందు రాజరాజగు డెరయాసు ప్రాసాదము దగ్ధముచేయ బడెను.

అంతట అలెగ్జాండరు మధ్యఆసియాలో పారసీక సామ్రాజ్యపు ఉత్తరసరిహద్దు వరకు జైత్రయాత్ర సాగించెను. మొదట ఉత్తరముగా పోయి డెరయసును వెంబడించి, ఉదయవేళ నాతని నందుకొనెను; అలోగా డెరయసు అనుచరులే తమ రాజును హత్యజేసిరి. గ్రీకు సేనాముఖము వచ్చునప్పటికి జీవించియున్నను, అలెగ్జాండరు చేరునప్పటి కాతడు చనిపోయెను. అలెగ్జాండ రంతట కాస్పియను సముద్రముచుట్టి పశ్చిమతుర్కిస్థానపు కొండల నెక్కి, దక్షిణముగ వచ్చి, 'హీరటు' నగరమును స్థాపించి, ఆఫ్ఘనిస్థానములోని కాబూలు వచ్చి, అచ్చటనుండి. కైబరు కనుమలగుండ భారతదేశము జేరెను. అచ్చట పంజాబులో రాజగు 'పోరసు' అను పురుషోత్తమునితో సింధునదీతీరమున నొక మహాయుద్ధము జరిగెను; ఈ రణరంగమున ప్రథమపర్యాయము మాసిడోనియనులు గజబలము నెదుర్కొని గెల్చిరి. తరువాత నలెగ్జాండరు నౌకలపై సింధునదీముఖద్వారమువరకు వెళ్ళి, బెలూచిస్థాన

తీరము వెంట వెనుకకుబోయి, క్రీ. పూ. 324 వ యేట, అనగా ఆరేండ్లకు, తిరుగ సుసానగరము చేరెను. అంత నాతడా మహాసామ్రాజ్యమునకు బలస్థైర్యములు చేకూర్ప యత్నించెను; తన నూతనప్రజల అనురాగము సంపాదించుటకై, పారసీకరాజవేషములను పరిధించి యాచారము ధరించెను; అందుచే మాసిడోనియను లసూయవహించిరి. మాసిడోనియను సేనానులకు ఆ ప్రాంతపు పారసీక బాబిలను స్త్రీలకు మధ్య వివాహములు జరిపి, ప్రాచ్యపాశ్చాత్య సంయోగము గలిగింప నాతడు యత్నించెను. కాని యిట్లు సామ్రాజ్యైక్యము గలుగదగువరకు నాతడు జీవింపలేదు; బాబిలను నగరమున విశేష మధుపానము చేసి, జ్వరపీడితుడై, క్రీ. పూ. 323లో మరణించెను.

వెంటనే ఆ మహాసామ్రాజ్యము విచ్ఛిన్నమైపోయెను. అతని సేనానులలో సెల్యూకస్ అందలి ప్రాచ్యసామ్రాజ్యమును (అనగా సింధునది మొదలు ఎఫెససువరకు) దేశమంతను స్వాధీనమందుంచుకొనెను; 'టాలమీ' అను సేనాని యీజిప్టు వశపరచుకొనెను; 'ఆంటిగోనసు' మాసిడోనియా ప్రభువయ్యెను. ఆ మహాసామ్రాజ్యపు ఇతర ప్రదేశములు, స్థిరరాజ్యము లేక, ఆ యా ప్రాంతపు సాహసికుల హస్తగతమగుచుండెను. ఇంతలో ఉత్తర ప్రాంతముల

నుండి సంచారిజాతుల దాడు లారంభమై, క్రమముగా ముట్టడులు వృద్ధియయ్యెను. చివరకు నూతనశక్తి యుతు లగు రోమను ప్రజాప్రభుత్వమువారు పశ్చిమదిశనుండి వచ్చి, ఒక్కొక ప్రాంతమును జయించి, వశపఱచుకొని, చిరస్థాయియగు నొక నూతన సామ్రాజ్యము స్థాపించిరి.

అలెగ్జాండ్రియా కళాలయము, గ్రంథాలయము.

అలెగ్జాండరుకు పూర్వమే పారసీకరాజ్యములందు చాలచోట్ల, గ్రీకులు వర్తకులుగను శిల్పులుగను ఉద్యోగస్థులుగను జీతపుయోధులుగను వ్యాపించిరి. క్సర్క్సెసు అనంతరము కలిగిన రాజ్యాధికారపు తగవులలో, ద్రవ్యాపేక్షతో పదివేల గ్రీకుసైనికుల జట్టొకటి 'జెనఫన్' నాయకత్వమున పనిచేసి, బాబిలనునుండి ఆసియాలోని గ్రీకునగరములకు మరలుటను గూర్చి, "రిట్రీట్ ఆఫ్ ది టెన్ తౌజండ్" అను కావ్యము నాసేనాని స్వయముగ రచించెను; ఇదే సేనాని స్వరచితమగు మొదటి యుద్ధకథ. కాని అలెగ్జాండరు విజయములు, ఆయన సామ్రాజ్యము నతని సేనానులు పంచుకొనుట, వీటిచే, ఆప్రాంతములందు గ్రీకుల వేషభాషలు సంస్కృతి బాగుగ వ్యాపించెను. ఈగ్రీకు వ్యాప్తిచిహ్నములు దూరస్థములగు మధ్య ఆసియాలోను, హిందూదేశపు ఈశాన్యప్రాంతమున గూడ, కన్పడుచున్నవి. భారతీయ కళాపరిణామమునను గ్రీకుల కళాస్పర్శ కనబడును.

చాల శతాబ్దములవరకాథెన్సే గ్రీకుకళలకు సంస్కృతికి నాయకమణిగా నుండెను. క్రీ. శ. 529 వరకు,

అనగా రమారమి వేయేండ్లు,అచ్చట విద్యాలయములుండె ను. కాని కొంతకాలముకు అలెగ్జాండరు స్థాపించిన నూతన వ్యాపారస్థానమగు అలెగ్జాండ్రియాయే విజ్ఞానకృషికి కేంద్రమయ్యెను. ఈనగరరాజమున గ్రీకుసేనాని అగు టాలమీ ఆస్థానమున గ్రీకుభాషనే మాట్లాడుచుండిరి. అంతకుపూర్వ మీటాలమీ అలెగ్జాండరుకాంతరంగికుడై, ఆరిస్టాటిలు భావముల బాగుగ గ్రహించియుండెను; అందుచే నితడు విజ్ఞానపరిశోధనల బహుసమర్థతతో సాగించెను. అలెగ్జాండరు యుద్ధముల గూర్చిన యితని గ్రంథము ఖిలమైపోయెను.

ఆరిస్టాటిలు జరిగించిన శాస్త్రీయచర్చలకై, అలెగ్జాండరు కొద్దిగ ద్రవ్యసహాయము చేసెను; కాని విజ్ఞాన సహాయమునకై టాలమీ స్థిరనిధి నేర్పర్చి, దాని నలెగ్జాండ్రియాలో కళాలయముకు కళాదేవతలకును దత్తము చేసెను. రెండుమూడు తరములవర కీనగరమున చక్కని వైజ్ఞానిక పరిశోధనలు జరిగెను. అచ్చటి వైజ్ఞానిక రత్నములలో యూక్లిడు జ్యామితీ అనగా క్షేత్రగణితము రచించెను; ఎరటస్థనిసు భూపరిమాణమును యేబదిమైళ్ళ వ్యాసపుభేదముతో నిర్ణయింపగలెను; 'అపలోనియసు' సూచ్యగ్రవస్తువులగూర్చిలిఖించెను;'హిపార్కసు'ఆకాశపునక్షత్ర

పటమును సూచీ పత్రమును ప్రథమమున రచించెను. 'హైరో' ఆవిరియంత్రపు పద్ధతిని మొదట కనిపెట్టెను. అప్పుడే సిరాక్యూసునుండి అచ్చటికి సుప్రసిద్ధపదార్థ విజ్ఞానవేత్తయగుఆర్కిమిడీసు వచ్చి, తరుచు ఇచ్చట పరిశోధన సలుపుచుండెను. గ్రీకులలో జీవాంగవిభాగజ్ఞుడగు 'హెరోఫిలసు', జీవ్యాంగ శస్త్రచికిత్స గూడ చేసెడి వాడని చెప్పెదరు.

మొదటి రెండవ టాలమీల కాలమున జరిగినంతటి విజ్ఞానాభివృద్ధి తిరుగ క్రీ. శ. 16 వ శతాబ్దమువరకు జరుగలేదు. కాని ఆయభివృద్ధి చిరస్థాయిగాక, మూడుతరము మాత్రముండెను; అంతత్వరలో క్షీణించుటకు కారణములనేకములు. ఆకళాలయము రాజస్థాపితమై, అందలి పండితులందరు రాజాదరణపైననే ఆధారపడవలసివచ్చుట ముఖ్యకారణమని 'మహాఫీ' పండితుడు సూచించెను. అరిస్టాటిలుకు విధేయమిత్రుడగు మొదటి టాలమీ దానినాదరించినను, కొన్నితరములైనంతట ఆరాజవంశీయులు ఈజిప్టుమతగురులకు లోనై, వెనుకటి విజ్ఞానార్జనకు ప్రోత్సాహమొసగక, పరిశోధన పద్ధతిని నిలుపుచేసిరి. ఆకళాలయ మారంభమైన ఒక శతాబ్దముకే, పరిశోధన నిల్చిపోయెను. మొదటిటాలమీఅలెగ్జాండ్రియాలో శాస్త్రీయ

విద్యల కాలవాలమగు గ్రంథాలయమును గూడ స్థాపించెను. అందు గ్రంథములకు నకలు ప్రతులగూడవ్రాసి అమ్ముచుండిరి. అందుచే ననేక లేఖకు లందుపనిచేయుచుండిరి. ఇప్పటి మన విజ్ఞానాభివృద్ధి కీరీతిగా అప్పటి జ్ఞానాంకురము కలిగినది. ఈకళాలయ గ్రంథాలయముల స్థాపనము మానవచరిత్రపు ముఖ్యసంగతులలోనొకటి; అది ఆధుని కేతిహాసమునకు ఆరంభకము.

ఆపరిశోధనకును జ్ఞానవ్యాప్తికిని గొప్ప ప్రతిబంధకములుండెను; అప్పటి వైజ్ఞానికులకు వర్తకులతోను, శిల్పులతోను, సాంఘికసంబంధము లేకుండెను. అద్దపుపనులు లోహపుపనులు చేయు శిల్పులకు వైజ్ఞానికులకు ఆవిషయమున సంప్రతింపులు లేకుండెను. చిత్రవిచిత్రములగు రంగులగాజుపూసలను డబ్బీలనేగాని, అప్పటిగాజుపనివాండ్లు 'ఫ్లారెంసైనుఫ్లాస్కు' అనగా ఉష్ణరక్షకములగు సీసాలు 'లెన్సు' అనగా దుర్భిణిఅద్దము ఇట్టివానిని చేయలేదు. సాదా అద్దము మంచిదని వారికి తోచలేదు; లోహకారు డాయుధములను నగలనేగాని సున్నితమగు త్రాసులనెవ్వడు చేయలేదు. శాస్త్రజ్ఞులు పరమాణువులనుగూర్చి పదార్థతత్వమునుగూర్చి దీర్ఘాలోచనల జేయుటేగాని, నిత్యకృత్యములకుపయోగించు ఎనామలురంగు తయారు

మొదలగువానినిగూర్చి వాని కనుభవము లేకుండెను. అందుచే ఆకాలపు అలెగ్జాండ్రియావారు సూక్ష్మదర్శనియంత్రములగాని, రసాయనశాస్త్రముగాని, కనిపెట్టలేరు. ఆవిరియంత్రమును కనిపెట్టిన హీరో ఆయంత్రమును కగపులకుగాని ఓడలకుగాని ఉపయోగించలేదు; అది నిరుపయోగమయ్యెను. ఒకవైద్యముతప్ప యితరసంగతులందు వైజ్ఞానికావిష్కారములను నిత్యోపయోగకరమగు మామూలుపనుల కుపయోగించనందున, జనుల కందుశ్రద్ధ లేక విజ్ఞానాభివృద్ధికి తగుప్రోత్సాహము లేకుండెను. అందుచే మొదటి రెండవటాలమీలతరువాత విజ్ఞానవికాసమునకు సహాయము లేక, ఆకళాలయపు ఆవిష్కారములు పురాతనగ్రంథములందే నిలచిపోయెను. 'రినసన్సు'నబడు 16 వ శతాబ్దపు పునర్వికాసముచే, ఆవిజ్ఞానములకుజ్జీవము కలిగి, జనసామాన్యమునకు దానివాసన తగిలెను.

ఆగ్రంథాలయమున క్రొత్తపుస్తకముల దయారుచేయువిధమును బాగుపడలేదు. పేలికలనుండి పొందికగా కాకితముల జేయుట ప్రాచీనజనులకు తెలియదు. కాగితముల ప్రప్రథమమున చీనావారు తయారుచేసిరి; అది క్రీ. శ. 9 వ శతాబ్దమువరకు పాశ్చాత్యులకు చేరక, తోళ్లు పెపైరస్‌బెరడు చెక్కలుమాత్రమే వ్రాత కుపయోగిం

చిరి. వీటిముక్కలను చుట్టుటకును, తీసి చదువుకొనుటకును, చాలచిక్కుగానుండెను. అందుచేపత్రములను అచ్చుపుస్తకములను తయారుచేయ వీలులేకపోయెను. పురాణశిలాయుగకాలముననే, జనులకు అచ్చువేయుటగూర్చి తెలిసియుండెను; ప్రాచీనసుమేరియాలో ముద్రికలుండినవి. కాని సమృద్ధిగా కాగితములు లేనందున, అచ్చువలన లాభము లేకపోయినది. ప్రతులువ్రాయు లేఖకులును అచ్చుపద్ధతికి వ్యతిరేకులై యుందురు. అలెగ్జాండ్రియాలో గ్రంథములు చాలప్రియముగ నుండెను. అందువల్ల శ్రీమంతులు పలుకుబడికలవారు తప్ప మిగిలిన ప్రాచీనులలో జ్ఞానవ్యాప్తి లేకపోయెను. మొదటి యిద్దరి టాలమీల వద్దనుండిన తత్వజ్ఞుల సంబంధికులకు దప్ప, మిగిలినవారికి ఆజ్ఞానరశ్మి సోకలేదు; అది బాహ్యప్రపంచమునకు గనబడకుండ, మసిబారిన లాంతరుదీపమువలె లోనవెలుగుచున్నను, బయటకు గోచరింపలేదు. ముందువైజ్ఞానిక విద్యలో సంపూర్ణపరివర్తనము గలిగించు బీజమప్పుడు నాటబడినదని తెలియక, మిగిలినవారందరు పూర్వపద్ధతినే సంచరించుచుండిరి. ఈలోగా అలెగ్జాండ్రియాయే ఒకమూఢవిశ్వాసపు అంధకారముపాలబడెను.† తరువాత వేయేండ్ల

† ఏడవశతాబ్దమున అరబులు అలెగ్జాండ్రియాలోని ప్రసిద్ధగ్రంథాలయమును తగులబెట్టిరనుట ఈవాక్యమున సూచితమనితోచును.

వరకు, ఆరిస్టాటిలు నాటిన బీజము లీనముగనే యుండి, ఆతరువాత కదలి మొలకరించి, కొన్ని శతాబ్దములలో ఆధునికజ్ఞానముగను భావములుగను పరిణమించెను; అవి ఇప్పుడు మానవజీవితము నంతనుమార్చి వేయుచున్నవి.

క్రీ. పూ. 3 వ శతాబ్దములో అలెగ్జాండ్రియాలో గాక, ఇతరనగరములలో (అచ్చటి రాజ్యము ఛిన్నమగు చుండినను) ప్రతిభావంతులు జ్ఞానవ్యాప్తి చేయుచుండిరి. సిసిలీద్వీపములోని సిరాక్యూసు అను గ్రీకునగరమున విద్యాజ్ఞానము లభివృద్ధిలో నుండెను. ఆసియామైనరులోని 'పెర్గమం' అనుచోట నొక పెద్ద గ్రంథాలయము కూడ ఉండెను. కాని యీయవనసరాజ్యముప కష్టనదీకలుగు దాడిచే ముప్పుగలిగెను. ఇదివరలో గ్రీకు గ్రామమును మాసిడోనియను జనుల పూర్వికులు వచ్చినమార్గముననే, గాలు లను ఆర్యజాతి నూతనవన్యజనులు దాడివెడలి, అనేకపురములు ముట్టడించి ధ్వంసముచేసిరి. వీరివెనుక ఇటలీ నుండి రోమనులను మరియొకతెగ విజృంభించి, క్రమముగ అలెగ్జాండరుల మహాసామ్రాజ్యపు పశ్చిమార్ధభాగమును తమస్వాధీనముచేసికొనిరి. వారు సమర్థులు న్యాయశాస్త్రజ్ఞులు; ఐనను, విజ్ఞానకళాశాలలందు వారికభిరుచి లేదు.

మరియు మధ్యఆసియానుండి పార్థియనులను అశ్వారూఢు లగుసైనికులు చాపహస్తులై సెల్యూకసుపాలించినరాజ్యముపై క్రొత్తగా దాడివెడలిరి. వారు, క్రీ. పూ. 6, 7 శతాబ్దములందు మీడులు పారసీకులవలె క్రీ. పూ. 3 వ శతాబ్దియందు 'పెర్సిపోలిస్' 'సూసా' నగరములనుండి పాలింపబడు గ్రీకు పారసీకసామ్రాజ్యము నాక్రమించి, తదితరదేశముకు పాశ్చాత్యదేశములతో సంబంధము విడగొట్టిరి. మరియు ఈసమయమున స్ఫురద్రూపులై ఆర్యభాషకులగు నార్డికు జాతివారేగాక, ఈశాన్యప్రాంతమునుండి స్వర్ణ దేహచ్ఛాయ నీలశిరోజములు గల్గిన మంగోలియను భాషికులగు కొందరు సంచారిజాతివారు గూడ రాదొడగిరి. ఈజనులఁ గూర్చి ముందు వివరింపబడును. *

---

* గ్రీకులనుండి కొన్ని విషయములు భారతీయులు గ్రహించినట్లే, భారతీయవిద్వాంసులనుండియు గ్రీకులు చాలవిషయముల గ్రహించిరని టాలమీ మొదలగు గ్రీకుప్రముఖులే స్పష్టపరచిరి. ఈఉభయజాతులవైజ్ఞానికులమధ్య అలెగ్జాండరుకు పూర్వమును, అలెగ్జాండరువచ్చినప్పుడును, తరువాతనుగూడ, తరుచు పరస్పరసమావేశముకలిగి, అందుచే నుభయ జాతుల శాస్త్రవిజ్ఞానము వృద్ధియయ్యెను. అయితే భారతీయుల ప్రాచీన వైజ్ఞానికగ్రంథములు తరువాత చాలవరకు నశించుటచేత, అప్పటివైజ్ఞానికాభివృద్ధిస్థితిని సరిగా నిర్ణయింప సాధ్యమగుటలేదు. తక్షశిలావిశ్వవిద్యాలయము అలెగ్జాండ్రియాకుపూర్వమే మహోచ్ఛదశయందుండెను.

ఇట్లు పాశ్చాత్యుల ప్రాచీననాగరికత వివరింపబడినది; ఇక ౨౯వ అధ్యాయమున భారతదేశపు బుద్ధుని సిద్ధాంతరహస్యము చెప్పబడును. దానిని గ్రహించుటకు ముందు అప్పటికి మనదేశస్థితి యెట్లుండెనో, క్లుప్తముగ గమనింపదగును.

భారతీయార్యుల ముఖ్యప్రాచీనగ్రంథములు వేదవాఙ్మయముచే, వారిపరిస్థితులు ప్రపంచమునకు కలిగినలాభములు, ప్రపంచమున ఆవాఙ్మయపు స్థానమునుగూడ, సూక్ష్మముగ గమనింపవచ్చును. ఆర్య జాతులందరి వాఙ్మయములలో ఋగ్వేదసంహితయే అత్యంతప్రాచీనము, ప్రధానము; మరియు నీవేదమంత్రము లన్ని వేలయేండ్లనుండి యెట్టి మార్పులు కలుగకుండ, పదక్రమముల ఏర్పాటుతో నతిజాగ్రత్తగా కాపాడబడి, అందలిభావము గ్రహించుటకు శిక్షానిరుక్తాది వేదాంగములుగూడ వ్రాయబడినవి. అందుచే గ్రీకులాటినుమొదలగు ఇతరార్య జాతుల ఇలియడ్ ఒడెస్సి మొదలగు వాఙ్మయగ్రంథములకన్న, ఋగ్వేదసంహితయందే, ప్రథమార్యజాతియొక్క, మూలభాష, మూల భావములు ఆచారములు బాగుగా గోచరించును. అందుచే, మూల ఆర్యజాతియొక్క యథాస్థితి ఋగ్వేదమువలననే స్పష్టముగా తెలియును. మరియు ఆర్యభాష ఋగ్వేదభాషయందే అనేకపరిణామములులేని సహజస్థితిలో నుండుటచే, దానిభాషకు యితరార్యభాషలలో పోలిక విస్పష్టముగానున్నది. గ్రీకు లాటిను ఇంగ్లీషు సంస్కృతము మొదలగు భాషలపరస్పరసంబంధమును, భాషలన్నియు కాలక్రమమున వృద్ధిపొంది పరిణామమొందురీతులను, తెలియజేయు శాస్త్రమగు 'కంపారిటివ్ ఫిలాలజీ' అను తారతమ్యభాషాశాస్త్రము సంస్కృతసహాయమువలన (ముఖ్యముగ ఋగ్వేదమువలన) నే యేర్పడెను. మరియు ఆదిమమానవుల మనో భావము లెట్లు వృద్ధియగుచుండునో, సాదృశ్యములచేతను, ఉత్ప్రేక్షారూపకాదులచేతను కవివర్గము లెట్లు కాలక్రమమున మార్పుచెంది

ఐతిహ్యము లేర్పడునో, తెలియజేయు 'కంపారటివ్ మిథాలజీ' అను తారతమ్యగాథాశాస్త్రమునుగూడ, ఋగ్వేదసంహితబట్టియే 'మాక్సు ముల్లరు' మొదలగు పాశ్చాత్యవిద్వాంసు లేర్పరచిరి. పాశ్చాత్యగ్రంథములలోవలెగాక, ఋగ్వేదసంహితలోని ఈకథలు గాథలు నిష్కపటమగు సహజశైలిలో, అందలి యథార్థభావములు పూర్తిగా మరుగుపడకుండనే, కనబడుచున్నవి. (యాస్క కుమారిలాదుల గ్రంథములీ గాథల ఉద్దేశముల కొంతవరకు తెల్పుచున్నవి). వీటి సహాయముచే పాశ్చాత్యులు హోమరు మొదలగు వారి తమనూలగ్రంథముల గాథల భావములగూడ సమన్వయముచేసి, గ్రహింపగలిగిరి. ఇంతేగాకమతవిషయమున వాయువు అగ్ని ఆకాశము (ద్యౌః) జలము (వరుణుడు) సూర్యుడు (మిత్రుడు) మొదలగు ప్రకృతివస్తువుల తేజస్సును మొదట వేర్వేరుగా ఈశ్వరునిగాభావించి, తరువాత వీటిఅన్నిటి అంతర్యామియగు పరమేశ్వరు డొక్కడేయనియు, అట్టిపరమాత్మ విశ్వమంతటను వ్యాపించియుండుననియు, జీవేశ్వరులకు ప్రకృతిఆత్మలకుఉండు సంబంధమును గూర్చిన నరులభావములు, విమర్శలు, వాటిలో క్రమపరిణామము, ప్రపంచపు ప్రాచీన వాఙ్మయములలోనెల్ల మన వేదసంహితలందు ఉపనిషత్తులయందు మాత్రమే సరిగా కాననగును. ఇట్లే అనాగరికులగు ఆదిమజనులభావము లెట్లుండునో ఎట్లు, మార్పుచెందునో, ఆసంగతికూడ అథర్వవేదమున తెలియనగును. (అథర్వసంహితలోని సంగతులు కొంతవరకు ఆదిమద్రావిడ సంపర్కమున వారిభావముల ద్యోతనచేయుచు రచింపబడినదని చాలమంది విమర్శకుల అభిప్రాయము) ఈ సిద్ధాంతములచే నూతనముగ నేర్పడిన "కంపారటివ్ రెలిజియన్" అను తారతమ్య మతశాస్త్రముగూడ, మనవేదములందలి సంగతుల గ్రహించుటవలననే 19 వ శతాబ్దమున ఉత్పన్నమైనది. ఆధ్యాత్మిక విషయములగూర్చి యితరదేశముల ప్రాచీనార్య గ్రంథములలో స్పష్టభావము

లేవియు లేవు. ఇతరదేశార్యులు ప్రపంచమునకు ప్రత్యేకమతము నీయ లేదు. సరిగదా, తాముస్వతంత్రమతములేక, చిరకాలముక్రిందనే అన్యజాతీయము అన్యదేశీయము అగు క్రైస్తవమతమును (కొందరు మహామ్మదీయమతమును) అవలంబించిరి. ఒక్క భారతీయార్యులే, మొదటి నుండి ఆధ్యాత్మికవిషయములందు ఇతరుల సంబంధములేకుండ స్వతంత్ర కృషిచేసి స్థైర్యము ప్రత్యేకవ్యక్తిత్వము గల హిందూసనాతన ధర్మమును స్థాపించి, దానిని అయిదువేలయేండ్లనుండి పోషించుచుండిరి, ప్రపంచచరిత్రలో విశేషపరిణామము గావించి నేటికిని ప్రపంచపు ముఖ్యమతములలో నొకటిగా నెంచబడు బౌద్ధమతస్థాపనకు గూడ కారకులైరి.

క్రీ. పూ. 3000, 2000 ఆ ప్రాంతమున, ముఖ్యముగా సింధునది కాశ్మీరప్రాంతములందే, ఆర్యులుండిరి. అప్పటికి చాలపూర్వము నుండియే ప్రదేశ లోనుండి, ఆదిమజాతివారితో మిశ్రితులై, నాగరికులగు ద్రావిడులు మనదేశమంతటను వ్యాపించియుండిరి. క్రీ. పూ. 1000 నాటికి, ఆర్యులును వారిభాషయు ఆర్యావర్తమంతయు వ్యాపించుచుండగా, అగస్త్య పరశురామాదుల నాయకత్వమున దక్షిణదేశమునకూడ, సాత్త్వికులగు కొందరార్యులు ఆశ్రమములద్వారా ఆర్యనాగరికత వ్యాపింపజేయుచుండిరి. అయినను ఆర్యద్రావిడ సంఘర్షణమునను యితరకారణములవల్లను ప్రాచీనార్యమతమున చాలపరిణామము కలుగుచుండెను. ఋగ్వేదసంహితలోని ఆయామండలముల ద్రష్టలగు విశ్వామిత్ర వసిష్ఠాదుల ఆయాఋక్కుల వివరములనుబట్టి, ఆఋషిసత్తములు ఆధ్యాత్మికవిషయములందును ముఖ్యముగా తమ సంఘశ్రేయమందును చాలశ్రద్ధవహించుచు, తమరాజులకు సంఘములకు తోడ్పడుచుండిరనుటకు [illegible] గాయత్రీమంత్రమును మొదట కనిపెట్టిన విశ్వామిత్రుడు క్షాత్రమందును సాహసమందును మరి యెవరికిని తీసిపోలేదు. వారార్యేతరులలో ఆ

గ్యనాగరికత శ్రద్ధతో వ్యాపింపజేసిరి. అప్పటిఆర్యులమధ్య జన్మచేకులా-చారభేదములుగాని, వారిలో అంతర్వివాహము అంతర్భోజనములు నిషే-ధించుటగాని, కనబడదు. సంఘమం దేకీభావ మధికముగా నుండెను. అప్పటిభారతీయార్యులు హిమాలయముల అద్భుత ప్రకృతిసౌందర్యము-నందు ఈశ్వరుని చిద్విలాసముననుభవించుచు, ఈశ్వరు నారాధించుచు, తమజాతియొక్క ప్రపంచముయొక్క భావి అభివృద్ధియందు విశ్వాసము కలిగి, ఉత్సాహసాహసపూరితులు ఆనందాన్వితులునై, లౌకికవృద్ధిని గూడ నపేక్షించుచు, ప్రకృతిరహస్యములగూడ గ్రహించుచుండినట్లు కన్పడును. ఆశీతలపర్వతములందు వారు మాంసభోజనము సోమపాన ముచేయుచు యజ్ఞాదుల నిర్వర్తించుచు నిత్యాగ్నిహోత్రములనుంచు-కొనుచుండిరి. బదరికాశ్రమము నైమిశాదులు ఇట్టివి పురాణవిద్యాకేంద్ర ములుగనుండెను. తరువాత యజుర్వేదము ఆయాబ్రాహ్మణములు ఆరణ్యకములుఏర్పడిన కాలమునకు, ఆర్యులు కోసల విదేహ కురుపాం-చాలాది దేశములందుండినట్లును యాజ్ఞవల్క్యాది జ్ఞానపరిశోధన తత్ప-రులు కొందరు ఆధ్యాత్మికవిషయములందును జ్యోతిశ్శాస్త్రాదులందును ప్రత్యేకపరిశోధన సల్పుచుండినట్లును, గన్పడును. అప్పటికి మొదట-ఇక్ష్వాకు హరిశ్చంద్రసగరదిలీప శ్రీరామాదులక్రింద కోసలరాజ్యము-ను, తరువాత మహాభారతయుద్ధకాలమున కురుపాంచాలరాజ్యమును, హస్తినాపురాది నగరములును, ప్రధానముగనుండెను. కోసలరాజ్యము వృద్ధిలోనుండిన శ్రీరాములకాలముననే, మిథిలాధిపతియగు జనకుడు పాలించిన విదేహరాజ్యమాధ్యాత్మికపరిశోధనకు ప్రసిద్ధికెక్కియుండెను. జనకుడును ఆయనగురువగు యాజ్ఞవల్క్యుడును జ్ఞానులయ్యు మహా కర్మయోగులుగగూడ నుండిరి. బ్రాహ్మణముల తరువాత వచ్చినసూత్ర వాఙ్మయకాలమునకును, శిక్షా వ్యాకరణ జ్యోతిశ్శాస్త్రాది వేదాంత-

గ్రంథములేకాక, సాంఖ్య, యోగ న్యాయ వైశేషిక పూర్వోత్తర మీమాంసలు, షడ్దర్శనములు (మూలగ్రంథములు), గూడ గ్రంథింపబడి, తత్వశాస్త్రము న్నతదశకువచ్చెను. అందుచే, విద్వాంసులలో ఆయామతములవారి మధ్య అభిప్రాయభేదములు కలిగెను. వేదాంత (ఉత్తరమీమాంస) జ్ఞులలో కొందరు వేదసంహితలందలి మిత్రవరుణాగ్ని వాయ్వాదులచేత నుద్బోధింపబడిన యీశ్వరు డొక్కడేయనుటయేగాక, ప్రకృతిసత్పదార్థము కాదనియు, యెవనిమట్టుకు వాడు ప్రయత్నమున జ్ఞానియై కర్మలత్యజించి, ఈశ్వరుని సాక్షాత్కరించి వీరైనంత వెంటనే ఇహలోక సంబంధములేకుండ జేసికొనవలెననిరి; (ఇదియే అద్వైతసిద్ధాంతము.) వేదాంతులలోనే, ప్రకృతి సత్పదార్థమేయనియు, ఈశ్వరుడు చిదచిత్తులన్నిటి కంతర్యామియైయుండుననియు, కేవల జ్ఞానార్జనమేగాక, ప్రపన్నులై నరులుఈశ్వరప్రీత్యర్థమైలోకహితకరమగు కర్మలను చేయుచునే యుండవలెననియు, బోధాయనాదిఋషులు కొందరు భావించిరి; (ఇది విశిష్టాద్వైతము). వీరిలో తరువాత కొందరువేదాంతులు, జీవునికి ఈశ్వరునికి ప్రత్యక్షసంబంధములేదని, భక్తియే ముఖ్యనిశ్రేయస సాధనమని భావించిరి; (ఇది ద్వైతము). ఈసిద్ధాంతములకు తరువాత వేయేండ్లు పైగా దాటినతరువాత, వేర్వేరుగాదక్షిణభారతదేశపు శంకరరామానుజ మధ్వాచార్యులు మరల ప్రత్యేకమతసిద్ధాంతములుగ ప్రతిపాదించిరి. ఈ ఆధ్యాత్మికభావము లతిగూఢముగానుండుటచే, సామాన్యజనులకు, అందుకొత్తగా ఆర్యసంపర్కముకలిగిన ద్రావిడజాతులవారికి, అవి వెంటనే బోధపడకపోవుట ఆచరణకు వీలుగాకుండుట ఆశ్చర్యము కాదు.

ఇక పూర్వమీమాంసవారు యజుర్వేదమునందలి యజ్ఞములందువర్ణించిన ప్రకారము చేయుటవలననే అపూర్వమనబడు నొక ఫలము (అనగా మోక్షమును) కలుగుననియు, ఈశ్వరప్రశంసగాని జ్ఞానముగాని అవసరములేదని వాదించి, కేవల కర్మఠులైరి. ఈమతమును వైదిక

యుపపాదించెను. వేదకాలపు పరిస్థితులన్నియు మారి, ఇప్పుడార్యులకు మాంసాశన మద్యపానాదులు నిషేధింపబడినను, శీతోష్ణ పరిస్థితులు దేశపరిస్థితులు మారినను, ఆశబ్దముల నేకాని అందలితాత్పర్యమును వీరు గ్రహింపరైరి. కణాదస్థాపితమగు వైశేషికమతమున ప్రకృతివస్తువుల తత్వనిరూపణము, అందుముఖ్యముగా 'అణు' సిద్ధాంతము, చర్చింపబడెను; కాని దాని యథార్థరహస్యమును గ్రహించుట కష్టసాధ్యమయ్యెను. (పరమాణువును ఛేదించి దాని యథార్థమును పూర్తిగా గ్రహించి దానిని వశమొనర్చుకొని అందలి అమితశక్తిని వినియోగించుట కిప్పటి ప్రకృతిశాస్త్రజ్ఞులు విశేషముగ పరిశోధనలజేసి శ్రమపడుచున్నారు. ఐతే అది యింకను సాధ్యముకాలేదు.) గౌతమప్రతిపాదితమగు న్యాయదర్శనమున తర్కవాదమే ప్రధానము; కేవలతర్కవాదముచే ఈశ్వరనిరూపణము మోక్షముసాధించుట దుస్సాధ్యమని సామాన్యులకందరికిని తోచును. పాతంజలమగు యోగశాస్త్రమున శరీరమును ఇంద్రియములను నరుడువశమొనర్చుకొని, ఆరోగ్యవంతుడై, అందుచే నైతికకర్మను ఆత్మసాక్షాత్కారమును సులభసాధ్యమగునట్టుల చేయుట కర్తవ్యము; కాని యోగాభ్యాసమున శరీరబలమును సంపాదించుటయో లేక శరీరశోషణమో ముఖ్యాదర్శమనియు, అందుచేతనే గొప్ప ప్రయోజనము కలుగుననియు, దరిమిలాను కొందరుజను లపోహపడజొచ్చిరి. ప్రకృతి ప్రత్యేకస్థిరపదార్థమేయనియు, పృథివ్యప్తేజోవాయ్వాకాశాదులు అందలి యంతర్భేదములనియు, లోకమునకనబడు అనేకవిధములగు భౌతికమానసిక పరిణామములన్నియు ప్రకృతివేగాని పురుషునికి వాటిస్పర్శయుండదనియు, పురుషుడు వాటినిగమనించు సాక్షిమాత్రమేయనియు, కర్మఫలములు మనోదేహములు పొందుచుండుననియు, యథార్థజ్ఞానమును పురుషుడు పొందుట నిశ్శ్రేయసమున కావశ్యకమనియు, సాంఖ్యదర్శనసిద్ధాంతము.

ఇది కపిలమహర్షి ప్రతిపాదితము. ఇందు ఈశ్వరుఁడున్నాఁడనిగాని లేడని గాని నిరూపణయుండదు. ఆనిరూపణకవసరము లేదని నైతికశ్రద్ధయే ప్రధానమని కపిలునిభావమైయుండును. తక్కిన వేదాంతయోగాదివైశేషిక దర్శనముల కీశ్వరప్రతిపాదనసిద్ధాంతము ముఖ్యము. (ప్రాచీనభారతదేశ మున జాబాలిచార్వాకాదులు కేవలనాస్తికవాదులుగూడ [illegible] నుండి నట్లు కనబడును).

క్రీ.పూ. 6వ శతాబ్దమునాటికున్న యుపనిషత్తుల [illegible] సామాన్యజనులు సరిగా గ్రహింపలేరైరి. దేశకాలములకు ప్రస్తుతస్థితులకు [illegible] రణలో మార్పు కావలసివచ్చెను. అప్పటికి [illegible] గ్రంథ [illegible] దేవభాషలోనే మతబోధ జరుగుటచే, అది జనులకు, అందుముఖ్యముగా ప్రాకృతభాషయే తెలిసిన అప్పటిజనసామాన్యమునకు, ఆర్యేతరభాషలగు ద్రావిడ జాతివారికి, సుబోధము కాకపోయెను. నానాసంప్రదాయములు భిన్నములు; దేశమున యుద్ధములు కలహములు అధికమయ్యె, ఏకీభావము లేక, జనులు యెవరియిష్టముచొప్పున వారు [illegible]; [illegible] పోయెను. ఇట్లు సంఘము చెడిపోవునాటికి [illegible] ముఖ్యముగ [illegible] లలో విభేదములు తొలగించి, సర్వశాస్త్ర [illegible], [illegible] దేశభాషలో బోధించు మార్గదర్శకుఁ డవసరమయ్యెను.

అట్టి పరిస్థితిలో క్రీ. పూ. 6 వ శతాబ్దమున ఆదర్శజీవనమునకు వినుతికెక్కిన శ్రీరామవంశీయులగు కోసలరాజులకు సామంతులై ప్రజాప్రతినిధులుగ ఎన్నుకొనబడి పాలించు శాక్యుల వంశమున (ఇప్పటి నేపాళరాజ్యసమీపమున) బుట్టి, శార్యతత్పరతకు సార్థకనామధేయముగ పేరొంది) మొదట విదేహనామమున జనకునిచేతను తరువాత ఆర్యేతరు లగు జరాసంధాదులచేతను పాలింపబడిన) ఆర్యానార్యజాతుల విశేష సమ్మేళనముకలిగిన మగధరాజ్యమున పెరిగిన బుద్ధుడే ఈమహాకార్యము ను నిర్వహించుట కెంతయు దగియున్నది.

అప్పటికి శిశునాగవంశీయుడగు బింబిసారుడును అతని అనంతర మాతనికుమారుడగు అజాతశత్రువును మగధరాజ్యమునకు రాజులై "రాజగృహ' నగరమునుండి పాలించుచుండిరి. మహాభారతకాలమున మగధరాజధానియగు గిరివ్రజపురము దానియభేద్యమగుకోట బుద్ధుని కాలమునకు ప్రాధాన్యముగోల్పోయి శిథిలమైనటుల తోచును.

అప్పటిభారతదేశపు ఆర్యనాగరికతకుముందే ఈదేశమున వేరే యితరజాతులు, వారినాగరికతగూడ, ఉండెను. వారిస్థితి యీక్రింద కొంతగమనింతము. మనదేశమున పూర్వము నీలవర్ణులగు కొలేరియనుల లేక కోలులుఅనబడు ఆదిజనులు, గోధుమవర్ణులగు ద్రావిడజాతి, ఈరెండు జాతులు కొంతవరకు మిశ్రితులైరి. (ఆర్యులు వ్యాపించినకాలది) వీరి లో కొందరు వింధ్యగిరివంటి కొండలలోనికి అప్పటిదండకాటవిమొద లగు భయానకారణ్యములలోనికి మన్యప్రదేశములలోనికి పోయి, స్వ తంత్రులుగానే యుండిరి. కొందరార్యపాలన మంగీకరించిరి. ఆదిజనుల లో కొందరార్యాధికారమంగీకరింపక, ప్రత్యేకగ్రామముల నేర్పరచు కొని అందునివసించుచుండిరనియు, వారికిఆర్యస్పర్శ తక్కువగానుండె ననియు, వారిసంతతివారే యిప్పుడు అస్పృశ్యులనబడు మాల, మాదిగ, పరయ, హోళియ, మహర్, మెహతర్, ఇత్యాదినామములవారనియు, కొందరి అభిప్రాయము. అస్పృశ్యులు బ్రాహ్మణీశూద్రసంకరజాతి పతిత జాతియనుటకన్న నిదియే ఎక్కువత్రుప్తికరముగ కన్పడును. చరిత్రకాల మునకు పూర్వమే గాంధారము (అఫ్ఘనిస్థానము) మొదలు కామరూపము (అస్సాము) వరకు ఉత్తరహిందూస్థానమంతయు ఆర్యరాజ్యములు స్థాపింపబడి, అప్పటిసంస్కృత ప్రాకృతముల శౌరసేని, మాగధి, అర్ధ మాగధి, సౌరాష్ట్రి, ఇత్యాదులును, అందుండి చివరకు ఇప్పటిహిందీ, బెంగాలీ, అస్సామీస్, ఓఢ్రము, మహారాష్ట్రము, గుజరాతీ సింధీలును,

కలిగినట్లే, దక్షిణదేశపు ఆంధ్రద్రావిడుల ఆంధ్రపాండ్యాదులేలిన తెగ ల రాజ్యములందలి ద్రావిడభాషకు ఆర్యసంపర్కము క్రమముగా కలిగి, అందును ప్రాంతీయభేదములేర్పడి, చివరకు ప్రస్తుతపు ఆంధ్రము, అరవము, మళయాళము, కన్నడము, ఇత్యాదులేర్పడినవి. ఆంధ్రభాషకు ప్రకృతి సంస్కృతప్రాకృతములేయని సాంప్రదాయికులందురు. కాని ఆంధ్రము అసలు ద్రావిడకుటుంబములోనిది అని భాషాశాస్త్రజ్ఞుల సిద్ధాంతము. అయితే చరిత్రకాలమునకు చాలపూర్వమే ఆంధ్రము ద్రావిడమునుండి విడిపోయి, ఆంధ్రచాళుక్యరాజులపాలనమున ఆర్యభాషలతో ఎక్కువ సంబంధముకలదై, సంస్కృతప్రాకృతముల దత్తపుత్రికగా పెరిగినట్లు తోచును. ఇప్పటి ఆంధ్రమందు చాలవరకు సర్వనామములు అంకెల పేర్లు నిత్యావసరముల పేర్లగు పాలు ఉప్పు తల కాలు చెట్టు పిల్ల ఇత్యాదులు ద్రావిడపదములే అయినను, మొత్తముమీద ప్రస్తుతాంధ్రములో నూటికి 70 పైగా సంస్కృతప్రాకృతసంబంధమైనవి. కనుక ఆంధ్రజాతి ఆర్యులే అనికాని, ఆర్యేతరులని కాని, నిర్ణయించుట కష్టము. భాషనుబట్టియే అనార్యద్రావిడులనుటకు వీలులేదు. ఆర్యభాషయైనను బెంగాలీవారు శరీరనిర్మాణమునుబట్టి ద్రవిడమంగోలుజాతిమిశ్రులని నిర్ణయింపబడినది. మొత్తముమీద ఆంధ్రులు (చాలవరకితరులును) ఆర్యద్రావిడాదిమిశ్రితులని చెప్పవచ్చును. ఆంధ్రదేశపు వేంగికళింగ రాజ్యములు ఆర్యద్రావిడరాజ్యములమధ్యనుండి ఉభయసంపర్కము కలిగియుండెను. ప్రాచీనకాలమున హిందూస్థానమందు హిమాలయప్రాంతమందు కూడ చాలతెగల జనులుండినట్లు, 6 వ శతాబ్దపు అమరసింహుని నిఘంటువులోని "విద్యాధరోఽప్సరోయక్షరక్షోగంధర్వకిన్నరాః । పిశాచో గుహ్యకస్సిద్ధో భూతోఽమీ దేవయోనయః" అనుశ్లోకము సూచించును. వీరందరు ఆర్యులో కారో తెలియదు. చారిత్రకకాలమున అలెగ్జాం

వివాహముల నిషేధ మధికమయినను అంతకుముందే అనులోమ వివాహములవలనను, కొన్ని తెగలు యితరప్రాంతములకు పోవుటవలనను, ఇతరకారణములవల్లను,వసిష్ఠవ్యాసాది మహాత్ములకాలమునందే జాతిమిశ్రణము కలిగినట్లు, భారతాదులవల్లనే కనుపడును. ఇట్లు బుద్ధుడు జనించు కాలమునకు ఆర్యద్రావిడాదుల నాగరికత మిశ్రితమగుటయేగాక కొంత వరకుజాతులుగూడ కలసిపోయెను.

గౌతమబుద్ధుని జీవితము.

మహా ప్రవక్తయగు గౌతమబుద్ధుడు ఆసియాఖండ మంతటను మతధర్మములను భావములను పరిష్కరించెను. ఆసంగతి తెలుపుట కిప్పుడు మనకథలో మూడుశతాబ్ద ములు వెనుకకు వెళ్లవలసియున్నది. బాబిలనుచెంత యూదులలో ఈసయ్యా ప్రవచనము ఎఫిససులో పదార్థ పరిశోధన జరిగినప్పుడే, భారతదేశమందలి వారణాసీనగర మున శ్రీబుద్ధమహోదయుడు తనశిష్యుల కుపదేశించు చుండెను. ఇట్లు క్రీ. పూ. 6 వ శతాబ్దిలో సియుగపురు షులు పరస్పరసంపర్కము లేకయే వేర్వేరుదేశములందు" ఒక్క సారి అవతరించి బోధించుట ఆశ్చర్యకరము. ఆకాలమం దన్ని ప్రాంతములందును నూతనమనోవికాసము ధైర్యము ఆవిర్భవించెను. చీనాలోగూడ నిట్లే జరిగెనని ముందు తె లియగలదు. అన్ని ప్రాంతములందును రాజుల గురువులు నడిపించు జీవహింసాయుతయాగముల సంప్రదాయముల నుండి జనులు మేల్కొని, తీవ్రస్వతంత్రజ్ఞానాన్వేషణ నారం భించిరి. 2,000 యేండ్ల బాల్యదశ అంతటితో గతించి, మానవజాతికి యువకత్వ మంకురించెను.

భారతదేశపు ప్రాచీనచరిత్ర ఇప్పటికిని చాల సందిగ్ధముగ నున్నది. క్రీ. పూ. రెండువేలేండ్లప్రాంతముననో మరిప్పుడో, ఆర్యులలో నొకశాఖవారు వాయవ్యదిశ నుండి, హిందూదేశము ప్రవేశించిరి. వీరొకేతరంగముగ వచ్చిరో, లేక వేరువేరు తెగలుగా దండెత్తిరో, తెలియదు; కాని వారిభాష సంప్రదాయము ఉత్తరహిందూదేశ మంతయు, వ్యాపించెను; ఆర్యభాషలో వీరి ప్రత్యేకశాఖయే సంస్కృతము. ఈఆర్యులు హిందూదేశములో బ్రవేశించునప్పటికి, అచ్చటి సింధు గంగానదీతీరములందు గూడ, ఆర్యులకన్న మహావైభవము కలిగి ఉత్సాహశక్తియందు మాత్ర మార్యులకు తీసిపోవు నీలగోధుమవర్ణులగు వేరొక జనులు వసించుచుండిరి. గ్రీకు ఆర్యులును పారసీకార్యులును ఆయాప్రాంతపు పురాతనజనులతో కలసిపోయిరి; కాని, భారతీయార్యులు హిందూదేశపు ఆదిమజనులలో కలసిపోక, ప్రత్యేకముగ నుండినట్లు కనబడును. భారతదేశపు ప్రాచీనచరిత్ర మనకు గోచరింపమొదలిడునాటికే, భారతీయులు కొన్ని తెగలుగా విడిరి; కులభేదములుగూడ ఏర్పడెను. ఈతెగల జనులు పరస్పరభోజనము అంతర్వివాహము చేయనందున, చరిత్రకాలపు ఆరంభమునుండియు వారిలో జాతిభేదము స్థిరమై నిల్చినది. ఇట్టి నిర్బం

ధములు లేక స్వేచ్ఛగా వివాహమాడుచు సంయోగ మొందు యూరపియనులకు, మంగోలియనులకు, భారతీయులతో నీకారణమున ఆచారాదులందు భేదము కలిగినది. భారతజాతిలో నిట్టి నియమములవలన కులభేదములు చాల యేర్పడియున్నవి.

గౌతమబుద్ధుడనబడిన సిద్ధార్థుడు హిమాలయ దక్షిణప్రాంతమునందలి యొక చిన్న రాజకుమారుడు;† ఆ రాజపుత్రుడు తన 19 వ యేట సమీపబంధు యశోధరను వివాహమాడెను. ఆయన తన యౌవనమున మృగయాదివినోదముల ననుభవించి, తనరాజోద్యానములందును సుందరారామములందును సస్యసమృద్ధిగల క్షేత్రములందును విహరించుచుండెను. ఇట్లు సుఖకరమైన పరిస్థితులలో జీవితమును గడుపుచుండగా, ఆ యువకుని హృదయమున నొకగొప్ప యసంతృప్తి జనించెను; కార్యశూరుడు కుశాగ్రబుద్ధియు అగు ఆతడాందోళనమున బడెను. తనప్రస్తుతజీవనము యథార్థమైనది కాదని, ఇప్పుడు అమూల్యజీవితమును వ్యర్థముగ గడపుచున్నట్లు, ఆయనకు స్ఫురించెను. నరదేహములు వ్యాధులకు మృత్యువునకు

† సిద్ధార్థుడు నేపాళదేశసమీపపు లుంబినియొద్ద శాక్యవంశీయుడగు శుద్ధోదనునికి మాయాదేవీగర్భమున జనించెను.

లోనగుచుండుట తప్పదని, భౌతికసౌఖ్యములన్నియు తాత్కాలికములు సందిగ్ధములు అసంతృప్తికరములు అని, గౌతముని విశాలహృదయమునకు విదితమయ్యెను. ఆయన ఇట్లు పరితపించుచు, దేశసంచారులగు సన్యాసులలో నా కనితో సహవాసము చేసెను. భారతదేశమున నిట్టిసన్యాసులనేకులు తిరుగుచు, తమనిత్యజీవనమును అనేక నిబంధనలప్రకారము నడుపుకొనుచు, ఆధ్యాత్మికచర్చలందు ధ్యానతపస్సులందు కాలము వినియోగించుచుండిరి, వారు జీవితమర్మమును తథ్యస్థితిని గ్రహింపయత్నించుచుండురని వాడుక. తానునట్లే చేయవలెనని గౌతముడు దృఢనిశ్చయుడై, అందుకై తదేకధ్యానము చేయుచుండెను. అప్పుడే ఆయనభార్య ప్రసవించి, ప్రథమపుత్రుడు జనించెను; ఈవార్తవిని ఇదియొక నూతనబంధము, దీనిని ఛేదింపవలెను, అని గౌతముడు భావించెను. స్వగ్రామమునకు తిరుగవచ్చుసరికి, తాను నూత్నబంధకమని యెంచిన రాజపుత్రజననమునకై జనులందరు మహోత్సవము జేయుచు విందులలోను నృత్యనాట్యములందును మగ్నులైయుండిరి, గౌతము డర్ధరాత్రమున మేల్కాంచి, 'తనభవనము అగ్నిపరీతమయ్యెనని విన్నమనుష్యునివలె' దారుణపరితాపము పొలెయెను. ఇంద్రియసౌఖ్యపూరితము నిరాధారము నిరు

దేశము అగు ఆజీవితపద్ధతిని తత్క్షణమే విడువ నిశ్చయించి, ఆయన వెంటనే లేచి తనభార్య అంతఃపురమునొద్దకు నిశ్శబ్దముగ వెళ్ళి, అచ్చట చిన్నదీపకాంతిని పుష్పాలంకృత శయ్యపై చిన్న శిసువును అంసములమధ్యనిడికొని సుఖనిద్రజెందు భార్యను జూచెను; పిదప నిసోప్పునదు ముగ్గదాశిశువు నొక్కసారి తనచేత నెత్తుకొని కడసారి కౌగిలింపవలెనని ఆయనకు సహజావేశము కలిగెను. కాని భార్య వెంటనే మేల్కొనునను భయముచే నట్లుచేయక, దృఢహృదయుడై గౌతము డచటినుండి మరలి, రాజమందిరమును పురమును వీడి, భారతీయాకాశపు నిండువెన్నెలలో బయలుదేరి అశ్వారూఢుడై చనెను; ఆరాత్రి చాలదూరముపోయి, ఉదయమునకు తనరాజ్యపు పరిహద్దులదాటి, గౌతము డొకనదీసైకతస్థలమున దిగి, తన సుందరకేశములను చేతిఖడ్గముతో ఛేదించి, తన శరీరాభరణముల నన్నిటిని తీసి, వాటిని తన అశ్వమును ఖడ్గమును గూడ అటనుండి స్వగృహమునకు బంపివైచెను. అంతట బయలుదేరి పోవుచు, సిద్ధార్థుడొక జీర్ణవస్త్రధారిని కలుసుకొని, అమూల్యమగు తన దుస్తుల వానికిచ్చి, వాని చిరుగుగుడ్డల ధరించి, లౌకికబాధను విసర్జించి, దక్షిణాభిముఖుడై జ్ఞానాన్వేషణకై బయలుదేరెను. అతడు

వింధ్యపాదములవద్ద కొందరు ఋషులు సన్యాసులుఉన్న ఆశ్రమముచేరెను; అచ్చట తపస్వులగు కొందరుమును లాగిరిగుహాలలోనుండి అవసరమగు ఆహారాదులకై పుర ములోనికి బోయి, అచ్చట తమవద్దకు వచ్చువారికాశువు గా హితబోధచేయుచు, కాలక్షేపము చేయుచుండిరి. గౌతము డాకాలపు తత్వవేదాంతశాస్త్రము లన్నిటినభ్య సించి, అందు ప్రవీణుడాయెను; కాని అందలి సిద్ధాంతము లాయనకుశాగ్రబుద్ధికి తృప్తి కల్గింపలేదు. తీవ్రతపస్సు నిద్రాహారత్యాగము ఆవేదన జ్ఞానశక్తుల నిచ్చునని, భారతీయులు నమ్ముచుందురు. దానిని గౌతముడు స్వయముగా పరీక్షించుటకై అయిదుగురు సహచరులతో నొక వనములోనికిబోయి, అచ్చట నుపవసించుచు, తీవ్ర ముగ ధ్యానించుచుండెను. 'ఆకాశవితానమున వ్రేలాడు మహాఘంటానినాదము' వలె, సిద్ధార్థుని కీర్తి అంతటను వ్యాపించెను. కాని అందుచే యథార్థజ్ఞాన మాయనకు లభింపలేదు. ఒకరోజున ఆసీరసస్థితిలో సిద్ధార్థు డిటు నిటు నడచుచుండి, హఠాత్తుగా నేలపై బడి స్మృతిదప్పెను. తనకు తిరుగ జ్ఞప్తికలుగునప్పటికి, ఆశోషణపద్ధతులన్నియు మాయికములు అస్వాభావికములు అసంగతములు అని, అది సత్యమగు జ్ఞానమార్గము కాదని, ఆయనకు వ్యక్త

మయ్యెను; అంతట మామూలు ఆహారము దెమ్మని, ఆ యన తన ఘోరతపమును శరీరమునశ్యింపజేయు నిలిపి వేసెను; సహచరు లది చూచి విభ్రాంతులై. అనేక శరీరముతోనే మనోబలమును వృద్ధిచేసికొనుచు సత్య జ్ఞానసంపాదన చేయదగునని ఆయన పూర్తిగా గ్రహించె ను. ఆదేశకాలభావన కీనూతన సిద్ధాంతము విచిత్రముగ నుండెను. అందుచే సిద్ధార్థునిశిష్యు లాతని త్యజించి, విచా రముతో కాశికి వెడలిపోయిరి. గౌతముడుమాత్ర మొంటరి గా సంచరించెను. ఏదైన క్లిష్టసమస్య మనస్సుకు తట్టి క్రమక్రమముగనే బోధపడుచున్నను, ఆసంగతి అవగాహ మగుచున్నసంగతి కొంతకాలము తెలియకనే యుండును; పూర్తిగా నదిపరిష్కారమైనపుడు, హఠాత్తుగా భానునిగాం తి చే వికసించినట్లుగా సంపూర్ణజ్ఞానోదయము గలిగి, తటాలున విజయమునొందినట్లగును; గౌతమునకట్లు తట స్థించెను. అతడొక నదీతీరమున నొక మహావృక్షముక్రింద భుజింపబోవుచుండ, తన జ్ఞానచక్షువు కాదివ్యదృష్టి హఠా త్తుగా కలిగెను. జీవితరహస్యమంతయు ఆయనకు స్పష్టము గా గోచరించినట్లాయెను; అట్లు రాత్రి తీవ్రధ్యానము చేయుచు బుద్ధుడై, అచ్చటనుండి లేచి, తనకుప్రత్యక్షమైన నూతనజ్ఞానము నితరులకు బోధింప నుద్యుక్తుడయ్యెను.

బుద్ధు డచ్చటినుండి కాశికి వెళ్ళి, తన పూర్వశిష్యుల గలుసుకొని, వారి కానూతనవిజ్ఞానము బోధించెను. వారాణసియొద్ద ఒక ఆరామమున వారందరు పర్ణశాల నేర్పరచుకొని, అచ్చటకు జ్ఞానార్థులై వచ్చు జనులందరికి బోధించుచుండిరి. (ఆతోట ఇప్పుడు 'కింగ్స డియర్ పార్కు' అనబడుచున్నది.) 'నాకు సంపూర్ణసౌఖ్యము మెందుచేత లేదు ?' అని ఆయనకు కౌమారదశయందు కలిగిన ప్రశ్నయే ఆయన బోధలో ప్రారంభవిషయము; ఈ ప్రశ్న ప్రతివానికిని హృదయశోధనకరము. థేల్సు, హిరాక్లిటస్ అను గ్రీకు తత్వజ్ఞులు సృష్టిసమస్యల చర్చించుచో జేసిన విమర్శలు కేవల బాహ్యవినోదకారులు; అందు ఆత్మజ్ఞానము శూన్యము; ఇస్రేలు యూదులు అచ్చటి మహాప్రవక్తలుచేసిన నీతిబోధలును ఆత్మవిజ్ఞానము లేనివి; వాటికిని శ్రీబుద్ధమహాశయునిబోధకును చాలభేదముకలదు. భారతీయబోధకుడగు బుద్ధు డాత్మను మరువక, ఆత్మపై తన జ్ఞానమును కేంద్రీకరించి, అహంభావమును నశింప జేయ యత్నించెను. జనుల బాధలన్నియు వారి దురాశాపేక్షలవలననే కలుగుచున్నవనియు, కామలోభాదుల నరుడు జయించువరకు జీవితము బాధామయమై శోకాంతముగనే ఉండుననియు, బుద్ధు డుపదేశించెను.

ఈకామము మూడుపద్ధతులుగా నుండును; ఈ మూడును దోషభూయిష్ఠములే; జిహ్వాచాపల్యము, ధనాశ, ఇంద్రియలోలత్వము, మొదటితరగతివి; రెండవది గర్వాహంకృతియుక్తము; వ్యక్తుల అమృతత్వాపేక్ష [illegible]ముకొరకు భౌతికాధిపత్యముకొఱకు గలుగు లోభము మొదలగునవి మూడవతరగతిలోఁ జేరును. వివిధభావముల గు ఈకామగుణము పూర్తిగా జయించినచో, జీవితపు బాధలును ఆశాభంగములును పోవును. అట్లు పూర్తిగా కామము జితమై అహంభావము తొలగినమీదట, ఆత్మకు సహజమగు శాంతి నిశ్శ్రేయసము కలుగును; ఇదియే నిర్వాణము; బుద్ధుని యుపదేశసారమిదే. ఈయుపదేశము మిగుల సూక్ష్మము, ఆధ్యాత్మిక భావాన్వితము. స్వకీయానుభవముచే నిర్భయముగా యుక్తముగా వస్తువుల విమర్శింపవలెనను గ్రీకుల బోధలవలెను, దైవభీతికలిగి ధర్మకార్యములచేయవలెనను యూదుల సిద్ధాంతమువలెను, అదిసులభగ్రాహ్యము కాకుండెను. ఆయుపదేశము అత్యున్నతము, చాల సూక్ష్మము; గౌతముని స్వంతశిష్యులకు గూడ సరిగా తెలిసియుండదు. అట్టిస్థితిలో బుద్ధుని ప్రత్యక్షసంబంధము బోధ తొలగినవెంటనే, అది అపార్థముపాలై సారస్యహీనమైపోయెను; అందు, ఆశ్చర్యములేదు. మధ్యమధ్య చిర

కాలము కొకసారి జ్ఞానధర్మములు భూమిపై నొక ప్ర త్యేకపురుషునిలో నవతరించి వ్యాపించుననియు బుద్ధుడట్టి యవతారమూర్తియనియు, అప్పటిజనులలో నమ్మకయుం డెను. గౌతముడే బుద్ధుడు(బోధిసత్త్వుడు)అని, ఆయనయే చిట్టచివరి బుద్ధుడని, గౌతముని శిష్యులు ప్రకటించిరి. కాని ఆయన తనకట్టి బిరుదును అంగీకరించినట్లు నిదర్శనము లేదు. ఆయన చనిపోగనే, ఆయననుగూర్చి అనేకచిత్ర విచిత్ర గాథలు బయలుదేరెను. మానవహృదయ మెన్న డును నైతికకృషికన్న అద్భుతకథలపైనే అధికముగా నా కర్షింపబడును. అందుచే గౌతమబుద్ధు డత్యద్భుతమూర్తి అయ్యెను.

•

అందుచే ప్రపంచమునకు యథార్థలాభమే కలిగెను. నిర్వాణమతిసూక్ష్మము అత్యున్నతము అయి జనసామా న్యమున కగోచరమైనను, మానవజాతికి సహజమగు అద్భు తకథాకల్పనముచే గౌతముని సాధుజీవితములోని స్పష్టవి షయములు కప్పబడినను, గౌతమబుద్ధుడు బోధించిన అష్ట మార్గములను, జీవితమున కాతడేర్పరచిన ఆర్యపద్ధతిభావ ములను, జనులు కొంతవరకు గ్రహించిరి. పరిశుద్ధహృద యము మనోవాక్కాయములందు సద్వర్తనము నిరాడం బర నిష్కపటమగు నీతివర్తనము ముఖ్యములని బుద్ధుడుపదే

శించెను. అందుచే ఔదార్యమునకు పరోపకారమునకు అహంభావహీనతకు ప్రాముఖ్యముగలిగెను; మానవుల అంతరాత్మకు త్తేజనముకలిగెను.*

* బుద్ధుడు స్వతంత్రమతము స్థాపించుటకు గాక, హిందూమతము నందప్పటికి వ్యాపించిన కొన్ని దురాచారములనుతొలగించి, సంస్కరణ చేసి, పరిశుద్ధసనాతనధర్మము వ్యాపింపజేయుటకే ప్రయత్నించెను. జీవహింసవిడువవలెనని, సత్యాహింసలు ధర్మము శాంతిదయాప్రధానములని, మానవుని ఇంద్రియనిగ్రహమువలనను యుక్తమగు నైతికజీవితమువలనను లోకహితకరమగు సద్వర్తనమువలనను మాత్రము మోక్షము లభించునని, అతడుచేసిన ఉపదేశములు హిందూమతములోనివే; కాని అప్పటికి వేదవిహితమను విశ్వాసముచే ఒకమూల జీవహింసాయుతయాగములను కొందరుచేయుచుండ, కర్మసన్యాసమువంకను బుద్ధితో సన్యాసకర్మత్యాగముల సన్యాసధర్మము నపార్థముగాభావించి కొందరు అకర్మణ్యులై చేయుచుండిరి; అందుచే బుద్ధుడు ధర్మమును తిరుగబోధింపవలసివచ్చెను. బుద్ధుని ఉప దేశమాహాత్మ్యమును తరువాత భారతీయులు క్రమముగా కొన్ని శతాబ్దములుగ్రహించి, భగవంతుని దశావతారములలో ఆయన నొకనిగ భావించిరి. కపిలమహర్షిస్థాపితమగు సాంఖ్యసిద్ధాంతమే బుద్ధమతమునకు మూలాధారము.

కేవలజ్ఞానముతో తృప్తినొందక, లోకహితకరకర్మ మాచరించ వలెనని బుద్ధుడుచేసినబోధనయు హిందూగ్రంథవిహితమే.

"కుర్వన్నేవేహకర్మాణి
జిజీవిషేచ్ఛతంసమాః" } (ఈ. ఉ. 1-2)

"తస్మాదసక్తస్సతతం కార్యం కర్మసమాచర" (భ. గీ. 3-19)

"కుర్యాద్విద్వాన్ తథాసక్తశ్చికీర్షుర్లోకసంగ్రహం" (భ.గీ. 3-25).

ప్రజాసామాన్యముకొఱకు బుద్ధుడు అప్పటి సామాన్యజనులభాషయగు పాలియను ప్రాకృతమందే బోధించెను.

స్వార్థమునకై చేయుకార్యము అనగా 'కామ్య' కర్మ విడుచుటయే నిజమగు సన్యాసమనియు, ఫలాపేక్షవిడుచుటే త్యాగమనియు గీతలో వ్యక్తముచేయబడినది. "కామ్యానాం కర్మణాం న్యాసం సన్యాసం కవయోవిదుః, సర్వకర్మఫలత్యాగం ప్రాహుస్త్యాగం మనీషిణః." (భ. గీ. అ. 18. శ్లో-2) కాని చాలమంది హిందువులాభావమును గ్రహింపక, జ్ఞానమును స్వీయ మోక్షము నే వాంఛనీయములని భావించుసంగతి నిజము.

సర్వభూతసమత్వము ఆత్మజ్ఞానము ఇంద్రియనిగ్రహము అనురెండును మోక్షమునకవసరము లను బుద్ధునిసిద్ధాంతము వేదములందును గీతలందును నిరూపింపబడెను. "యస్తుసర్వాణిభూతాని ఆత్మన్యేవానుపశ్యతి, సర్వభూతేషు చాత్మానం తతోనవిజుగుప్సతే (ఈ. శా. ఉ 1-6)

"ఆత్మావా అరేద్రష్టవ్య శ్శ్రోతవ్యో మంతవ్యో నిది ధ్యాసితవ్యః" (బృ. ఉ. 4)

"ఏషోఽణు రాత్మా చేతసావేదితవ్యః.........(ముం. ఉ. 3-1-9)

"ఉత్తిష్ఠతజాగ్రత...క్షురస్యధారానిశితా దురత్యయా......(క. ఉ. 1-3-13)

విజ్ఞానసారథిర్యస్తుమనః ప్రగ్రహవాన్నరః। సోఽధ్వనః పరమాప్నోతి తద్విష్ణోఃపరమంపదం (క. ఉ. 3-9)

"నహిజ్ఞానేన సదృశంపవిత్రమిహవిద్యతే" (భ. గీ. 4-38)

"ఉద్ధరే దాత్మనాత్మానం నాత్మానమవసాదయేత్......" (భ. గీ. 6-5)

"కామఏషక్రోధఏష......" (భ. గీ. 3-37)

"జహిశత్రుం మహాబాహో కామరూపం దురాసదం" (భ. గీ. 3-43)

"తాంయోగమితిమన్యంతే స్థిరామింద్రియధారణాం" (క. ఉ. 6-4)

"ఇంద్రియస్యేంద్రియ......" (భ. గీ. 3-34)

"అహంకారం బలందర్పం......" (భ. గీ. 16-18-19)

భగవద్గీతలో యుక్తాహారముగూడ విధింపబడినది. అట్టి సాత్త్వికాహారము "ఆయుస్సత్త్వబలారోగ్యసుఖప్రీతి వివర్ధనాః రస్యాస్స్నిగ్ధాః స్థిరాహృద్యా ఆహారాస్సాత్త్వికప్రియాః" అని వివరింపబడినది. (భ. గీ. 17-7)

అప్పుడప్పుడు అవతారములు కలుగుచుండునను హిందూమతస్థుల భావము "యదాయదాహిధర్మస్య......ధర్మసంస్థాపనార్థాయసంభవామియుగేయుగే." (భ. గీ. 4-7,8) అను సుప్రసిద్ధగీతాశ్లోకములందు వ్యక్తముచేయబడినది.

మనభారతదేశమందు అప్పటికిని యీనాటికిని శరీరశోషణముచే యోగసమాధిని మోక్షమును సంపాదింపవచ్చునను దురభిప్రాయమున్న సంగతి, అట్టిభావము మనసంఘమునకు హానికరముగనుండెను, సత్యమే. కాని బుద్ధుడనుగ్రహించిన సిద్ధాంతము సనాతనహిందూమతమునందే లేదనుటకు వీలులేదు. నరులు విషయలోలురు కాకూడదను, కాని శరీరమనస్సుల కృశింపజేయకూడదని, ఆత్మజ్ఞానానుసరణముగు సన్యాసము అనగా కర్మత్యాగము కాక ఫలేచ్ఛాత్యాగమనియు గీతాదులందు చాల చోట్ల స్పష్టముచేయబడినది.

"నాత్యశ్నతస్తు యోగోస్తి నచైకాంత మనశ్నతః, నచాతిస్వప్న శీలస్య జాగ్రతోనైవచార్జున" (భ. గీ.6-16)
యుక్తాహారవిహారస్య యుక్తచేష్టస్య కర్మసు, యుక్తస్వప్నావ బోధస్య యోగోభవతి దుఃఖహా. (భ గీ. 6-17)
"కర్శయన్తశ్శరీరస్థంభూతగ్రామమచేతసః, మాంచైవాన్తశ్శరీర స్థంతాన్ విధ్యాసురనిశ్చయాన్" (భ. గీ. 17-6)

అశోకచక్రవర్తి.

ఆత్మవశీకరణమే మానవునికి నిశ్శ్రేయసపాధనమను గౌతముని ఉదారగంభీరోపదేశములాయనతరువాత కొన్ని శతకములవరకు లోకమునందంతగా వ్యాపింపలేదు. ఆంతట లోకోత్తరుడగు నొకమహారాజుహృదయము నాయుపదేశము భావము లాకర్షించెను. అలెగ్జాండరు చక్రవర్తి భారత దేశమువరకువచ్చి, సింధునదీతీరమున పోరసు రాజుతో యుద్ధము జేసియుండెనుగదా! ఆగోజులలో మౌర్యవంశీయుడగు చంద్రగుప్తుడను యువకుడు అలెగ్జాండరునకడకు వచ్చి, హిందూస్థానమునందంతను జయింపుమని అలె గ్జాండరుకు సూచించెనని గ్రీకుచారిత్రకులు వ్రాసిరి. కాని మాసిడోనియనులు తమకు నూతనమగు నాప్రదేశమునకు పోవనిరాకరించినందున, అలెగ్జాండరా యత్నము జేయ లేదు. తరువాత క్రీ. పూ. 321 లో, చంద్రగుప్తుడు స్వ యముగా యవనసహాయములేకనే కొందరు కొండజాతి వారితో తన యభిలాషను సిద్ధింపజేసికొని, ఉత్తరభారత దేశమందొక సామ్రాజ్యమును స్థాపించెను. తరువాత క్రీ. పూ. 303లో చంద్రగుప్తుడు పంజాబుపాలకుడగు సెల్యూ కసు రాజుపై దండయాత్రసలిపి, అతనినోడించి, భారత

దేశమున యవనాధికారము రూపుమాపెను. చంద్రగుప్తుని పుత్రుడు తత్ప్రతిష్ఠాపించిన మౌర్యసామ్రాజ్యమును విస్తరింపజేసెను. చంద్రగుప్తుని పౌత్రుడగు అశోకచక్రవర్తి క్రీ. పూ. 264 లో రాజ్యాధిపతియై ఇప్పటిఆఫ్ఘనిస్థానము మొదలు మద్రాసురాష్ట్రమువరకున్న తనసామ్రాజ్యము పాలించుచుండెను. సంప్రదాయప్రకార మత డాసామ్రాజ్యము విస్తరింపజేసి, భారతదేశమంతనుజయించి, ఏకచ్ఛత్రాధిపతి కాదలచెను. అందుకై మద్రాసురాష్ట్రపు ఈశాన్యమున నున్న కళింగప్రాంతమును 255వ యేట ముట్టడించి అందుపూర్తిగ జయమునొందెను. కాని అంత యుద్ధముల భయానకస్థితులు ఈతిబాధలు ఆయన స్వయముగాగమనించి, లోకమందలి యితరరాజులవలెగాక నీమహానుభావుడు ప్రజలబాధలు సహింపక, అప్పటినుండి సమరసంపర్కము లేకుండ జేసికొనెను; తరువాత శాంతివ్యాపకములగు బౌద్ధమతసిద్ధాంతముల నవలంబించి, అశోకుడు ఇకముందు ధార్మికవిజయమే యథార్థజయమని స్పష్టపరచెను. లోకోత్తరచక్రవర్తియగు అశోకుని 28 ఏండ్ల శాంతిసుఖప్రదమగు పరిపాలనమువంటిది క్లేశయుతమగు ఈ మానవచరిత్రమందింకెచ్చటను లేదు. అశోకుడు భారతీయుల నీటివసతికై అనేక వాపీకూపతటాకముల త్రవ్విం

చెను; మార్గముల వెంట ఛాయావృక్షముల నాటించెను; ప్రజాసౌఖ్యమునకై దేశమంతట వైద్యశాలలను, ఆరామములను, ఓషధులతోటలను గూడ నెలకొల్పెను; మాయి ఆదిమజనులను పరాధీనజాతులను రక్షించుటకై, ప్రత్యేకమంత్రిక్రింద రాజ్యాంగశాఖ నేర్పరచెను; స్త్రీవిద్యాభివృద్ధికై చాలసదుపాయములఁ జేసెను; బౌద్ధగురువులకును మతసంస్థలకును అనేక దానధర్మములఁ జేయుటయే గాక, బౌద్ధధర్మపువాఙ్మయమును సరిగా గ్రహించి వివరించుటకు సమర్థులగు శ్రమణకుల నియమించెను; భారతీయమత ప్రవర్తకులలో ముఖ్యుడగు బుద్ధుని ఉనంతరము, ఆ గురుని చేసిన పరిశుద్ధబుజుసిద్ధాంతములలోనికి తరువాత వ్యాపించిన అనేకమూఢ విశ్వాసములను గందరగోళములను తొలగించుటకై తగుయత్నముల చేసెను. ఇంతే కాక శాస్త్రీరమును పర్షియాను సింహళమును మిశ్రదేశపు అలెగ్జాండ్రియాను కూడ అశోకుడు శుద్ధబౌద్ధధర్మబోధకై ప్రచారకుల నంపెను. కాని ప్రపంచరాజు లందరిలో నత్యుత్తముడగు అశోకుని యుదారాశయముల నాయన యనంతరమ మలుజరుపగలవారు, తగుసంస్థలు, లేకపోయెను. ఆయన పోయిన శతాబ్దమునకే, ఆయనపాలనలో నేర్పరచిన ఘన కార్యములు నామావశేషమై, భారతదేశమున కలహాము


విస్తరించి, ప్రజలు దుస్థితిపాలుగాజొచ్చిరి. హిందూసంఘమందు బ్రాహ్మణుల కుత్తమస్థానము ప్రత్యేకాధికారము ఉండెను; వారు మతబోధకులు. సాంఘికలోపములబౌద్ధులుబహిరంగముగ వెలిబుచ్చుచుండిరి; ఆబౌద్ధుల బోధలకు మొదటినుండియు వారువ్యతిరేకులై క్రమముగా బౌద్ధుల పలుకుబడిని బలమును క్షీణింపజేసిరి. పురాణదేవతాపూజలును, అసంఖ్యాకములగు జాతికులముల పద్ధతియు, హైందవులలో తిరుగవ్యాపించెను; పూర్వముకన్న కులాచారనిబంధనలింకను తీవ్రములై, క్లిష్టములయ్యెను. చాల శతాబ్దములవరకు హిందూబౌద్ధమతము లొకదానిప్రక్కనొకటి వృద్ధిజెందుచుండెను; కాని చివరకు బౌద్ధమతము భారతదేశమున క్షీణించెను. ఆస్థానమున బ్రాహ్మణప్రాబల్యముగల హిందూమతమే చాల అంతర్విభాగములతో దేశమంతటను వ్యాపించెను. హిందూదేశముకు బయట వర్ణవ్యవస్థలేని దేశములందు మాత్రము, బౌద్ధమతము క్రమముగావ్యాపించెను. ఇప్పటికిని, చీనా, సయాం, బర్మా, జపానుదేశములందు బౌద్ధమతమే ముఖ్యమతము.*

* మౌర్యరాజ్యస్థాపకుడగు చంద్రగుప్తుడు మహావీరుడై ఆర్యావర్తనమునంతను స్వతంత్రముగ జయించుటయేగాక, రాజ్యతంత్రమునందును చాలసమర్థుడై నడపెను. చాణక్యుడితని ముఖ్యమంత్రియని, ఆతడే

అర్థనీతిగ్రంథమును రచించెనని, సుప్రసిద్ధవైయాకరణిఅగు కాత్యాయనుఁడును సుమారాకాలపువాఁడే అని, ప్రతీతి. చంద్రగుప్తుని కాలమున నార్యావర్తమేకసామ్రాజ్యమయ్యెను; అతని పరిపాలనము చాల చక్కఁగ నుండెను; అప్పుడు మన భారతదేశమున్నత దశలోనుండి నాగరికమై సుభిక్షమై యుండెనని, ప్రజలు చాలసుఖముగా నుండిరని, అతని ఆస్థానపుగ్రీకురాయబారియగు మెగస్తనీసు [illegible] వ్రాసినాఁడు; ఆమగధసామ్రాజ్యపు రాజధానియగు పాటలీపుత్రము (ప్రస్తుతపుపాట్నా) మహానగరమై సర్వసంపత్సమృద్ధమై యుండెను. రాజ్యాంగపువివిధశాఖలు సమగ్రతతో నడుపబడుచు ప్రజాహితకరముముగా నిర్వర్తింపబడుచుండెను. అతనిపౌత్రుఁడగు అశోకుఁడు తండ్రిపాలనమందే తాను గాంధారము పంజాబుప్రాంతము జయించి, తక్షశిలానగరమున రాజప్రతినిధిగానుండి, విశేషానుభవము సంపాదించి, తరువాత చక్రవర్తి యయ్యెను. అతఁడు దండయాత్ర చేసి జయించిన కళింగదేశమిప్పటి ఓఢ్రదేశపుదక్షిణభాగమును ఆంధ్రదేశపు ఉత్తరజిల్లాలను సరిపోవును. అశోకచక్రవర్తి హృదయపరివర్తనము, [illegible] సర్వోత్తమపాలకుఁడై బౌద్ధమతమును దేశాంతరములందుఁగూడ వ్యాపింపజేసి ప్రపంచమునకు మహోపకారియగుటయు, మన ఆంధ్రదేశముపై దండయాత్రసందర్భముననే కలుగుట గమనింపదగును.

అశోకునికాలమున భారతీయులు సిరియా చీనా మొదలగు దూరదేశములందుగూడ బౌద్ధమతమునే గాక, అభివృద్ధమైన భారతీయ తత్త్వవిజ్ఞానశాస్త్రము మనవాఙ్మయమును శిల్పకళలనుగూడ, ఆయా దేశములందువ్యాపింపజేసిరి. అశోకుని వంశీయులు అంత [illegible] నుందున్న, మౌర్యసామ్రాజ్యము క్షీణించి, ఆవంశీయులు మగధరాజ్యమును కొన్నిప్రాంతీయరాజ్యములను మాత్రము పాలించుచుండిరి. క్రీ. పూ. 185 లో రాజసేనానియగు పుష్యమిత్రుఁడు మగధాధిపతియై శుంగవం

శము స్థాపించెను. (క్రీ. పూ. 73 లో ఖారవేలునిక్రింద కళింగరాజ్యము సురల స్వతంత్రమై బలీయమయ్యెను.) 75 లో కాణ్వబ్రాహ్మణుడగు వసుదేవుడు (శుంగరాజమంత్రి) రాజయ్యెను. ఈకాణ్వవంశపువారిక్రింద మగధరాజ్యము క్రీ. పూ. 28 వరకుండి, అంతట ఆంధ్రరాజుల హస్తగతమయ్యెను. అశోకునికాలమందు సామంతపాలకులై యుండిన ఆంధ్రరాజులాతని యనంతరమే స్వతంత్రులైరి. (అప్పటిరాజు శ్రీముఖుడు.) తరువాత రాజగు కృష్ణుడాంధ్రరాజ్యమును మహారాష్ట్రదేశమునకుగూడ వ్యాపింపజేసెను. శాతకర్ణి అను ఆనువంశికబిరుదమువహించిన ఈ ఆంధ్రరాజులు క్రీ. పూ. 27 ఆప్రాంతమున కాణ్వరాజునోడించి, మగధరాజ్యమునుగూడ ఆంధ్రసామ్రాజ్యమున జేర్చిరి. వీరిలో ముఖ్యుడగు శాలివాహనుడు (క్రీ. త. 78) నూతనశకకర్త యై వాఙ్మయప్రోత్సాహకుడయ్యెనని ప్రతీతి. ఆసామ్రాజ్యమున ప్రాకృతభాషికములగు ఉత్తరపశ్చిమరాజ్యములు ప్రాధాన్యమువహించినందున, ఆతడా ప్రాకృతవాఙ్మయము వృద్ధినొందించినటుల కనబడును. అసలు ద్రావిడభాషాకుటుంబములోనిదగు మన ఆంధ్రభాష ఆ కాలమునుండియు సంస్కృతప్రాకృతపదభరితమై కొంతసంస్కృతసంప్రదాయ మవలంబించి, సంస్కృతమును తనమాతృభాషగా గనునించుకొనజొచ్చెనని తోచును. ఆసామ్రాజ్యమునాటికి తెలుగులో ప్రత్యేకవాఙ్మయమేర్పడిన నిదర్శనములులేవు. క్రీ. త. రెండవశతాబ్దపు మొదటినుండిపాలించిన ఆంధ్రచక్రవర్తియగు గౌతమీపుత్రశాతకర్ణి విదేశీయులగు 'క్షహరాతు'లరాజవంశమును 119 ప్రాంతమున నిర్మూలమొనర్చి, ఘూర్జర మాళవ కొంకణదేశములగూడ జయించెను. ఈతనికుమారుడగు పులుమాయియు యజ్ఞశ్రీయు తరువాత ఆంధ్రచక్రవర్తులలో ముఖ్యులు. క్రీ. త. 225 ఆ ప్రాంతమున ఈఆంధ్రసామ్రాజ్యము క్షీణించి, అంతమొందెను. ఈఆంధ్రరాజులందరు మొదట శివపూజకులై సనాతనులుగనే యుండినను,


ప్రాచీనభారతదేశము
కపిలవస్తు
మిథిల
అంగ
వంగ
కామరూప
ఆంధ్ర
కృష్ణ
తుంగభద్ర
సింహళం
జగత్కథ

బౌద్ధమతసంస్థలకు తమరాజ్యమంతటను చాలగా దానధర్మములు చేసి, ఆదు
తమును చాలప్రోత్సహించిరి. అంతియు ప్రాగ్భాగము [illegible] లైన అప్పటి ఆం
ధ్రదేశీయుల నేకులు, బౌద్ధమతస్థులైరి. ఆ కాలపు ఆంధ్రసామ్రాజ్య రాజధాని
యగు ధాన్యకటకము (బెజవాడకు 17 మైళ్లదూరమునందలి) ధరణికోట
యని కొందరు, అమరావతియని కొందరు, బెజవాడయే అని కొందరును
చెప్పుదురు. మచిలీపట్టణము (బందరు) కళింగపట్టణము (కోరంగి) మొద
లగు అప్పటి గొప్పనౌకాస్థానములనుండి ఆఫ్రికాయందును, భారుకచ్ఛ
(బ్రోచి) పురాదులనుండి పశ్చిమభాగమునందును, తామ్రపర్ణి [illegible] ముల
నుండి అరవవారును, తామ్రలిప్త్యాదులనుండి వంగీయులును, [illegible]
శ్యామ (సయాం) బ్రహ్మదేశము (బర్మా) లతోను బాలి సుమత్రా
యవద్వీపము (జావా) లతోను తూర్పుఆఫ్రికాతోను విశేషసముద్ర
వ్యాపారము చేసినట్లు, ఆప్రాంతమందును బౌద్ధమతము విశేషముగ అప్పు
డు వ్యాపించినట్లును, కనుబడును. అప్పుడు మనభారతీయులు నౌకా
నిర్మాణమునందును, మహాసముద్రముపై వెళ్లి కోస్తావ్యాపారము చేయు
టలోను, విదేశముల కాశ్చర్యకరములగు అనేకవస్తువుల నిర్మించుట
లోను, చాలప్రజ్ఞావంతులైయుండిరి. అప్పుడు మన ఆంధ్రశిల్పులు నిర్మి
తములైన అత్యద్భుతశిల్పకళగలస్తూపచైత్యబౌద్ధసంఘారాములలో ముఖ్య
భాగములు లండను మద్రాసు మ్యూజియములకు చేర్చబడినవి. ఇప్పుడు
మిగిలియున్న అమరావతీ శిథిలశేషములు అప్పటి ఆంధ్రశిల్పకళానై
పుణ్యమును తెల్పును. జైనమతముకూడ కొంతవరకిందు వ్యాపించిన సూ
చనలు కలవు. మనదేశపు ఇతరప్రాంతములవలె ఆంధ్రరాష్ట్రమునుండి
యు బౌద్ధజైనమతములు క్రమముగా తొలగిపోయినను, శాంతగాంభీ
ర్యమూర్తులగు బౌద్ధజైనశిలాప్రతిమ లిప్పటికిని పూర్వపు [illegible]
వ్యాప్తికి నిదర్శకముగ ఆంధ్రదేశమందనేకస్థలములందు మిగిలియున్నవి.

అశోకుని అనంతరమిట్లే వాయవ్యప్రాంతపు రాష్ట్రములుగూడ స్వతంత్రములయ్యెను. అలెగ్జాండరు సేనానులనుండి చంద్రగుప్తునిచే శ్రమతో జయింపబడి అశోకునిచేగూడ శ్రద్ధాదరములతో పాలింపబడిన పంజాబుగాంధారాదిరాష్ట్రములు మరల పరదేశీయులగు 'ఇండోసిథి యను'లను కుషానువంశీయులగు మిళిందాదిరాజుల పాలనమునబడెను. ఇంతలో 'యూచీ'లను సంచారిజాతిచే నొత్తిడిచేయబడిన 'శకు'లను తెగవారు, మధ్యఆసియానుండి వాయవ్యమూల నీప్రాంతముల జొచ్చి, పంజాబులోని తక్షశిలయొద్దను, యమునాతీరపు మధురలోను, మాళవ మందును, చిన్నరాజ్యముల స్థాపించిరి. వారు పారసీకపు పార్థియనుల సామంతులని తెలియుటకు, శాత్రపులను నామమువహించినను, త్వర లోనే స్వతంత్రభారతీయరాజులుగ ఏర్పడిరి. వీరిలో ముఖ్యుడగు కని ష్కుడు కొందరి అభిప్రాయప్రకారం క్రీ. శ 75, మరికొందరి ప్రకా రం క్రీ. శ. 120 ఆప్రాంతమున, పురుషపురము (పెషావరు)ను రాజధాని గా జేసికొని, ఆపశ్చిమరాష్ట్రము బాలించుటయేగాక, కాశ్మీరమును జయించి, మాళవపాంచాలాదిదేశములపైనగూడ కొంత అధికారము కలిగియుండి, చీనావారి తుర్కీస్థానమున చాలభాగముగూడ జయించె ను; ఈకుషానీయుని కాలమున భారతదేశీయులు రోమకసామ్రాజ్యము తోను చీనాసామ్రాజ్యముతోను వ్యాపారసంస్కృతులందు విశేష సంపర్కము కలిగియుండిరి. భారతీయకళలను విజ్ఞానమును అశోకుని కాలమందువలె వీరితరదేశములకు వ్యాపింపజేసిరి. తక్షశిలావిశ్వవిద్యా లయ మతనిపోషణలో నింకను వృద్ధినొందెను. చరకుడుమొదలగు ప్ర సిద్ధవైద్యులు బౌద్ధపండితుడగు అశ్వఘోషుడు మొదలగు వారిద్వారా పాటలీపుత్రమునుండి వివిధవిద్యలు పాలీసంస్కృతవాఙ్మయములు వృద్ధి గావింపబడెను. కనిష్కుడు బౌద్ధమతవ్యాప్తికి చాలప్రోత్సాహమిచ్చి, తానును బౌద్ధమతమవలంబించెను. బౌద్ధమతము లనేకములగట్టించి,

వాటిపోషణకై చాల ఆస్తినిచ్చెను. సుప్రసిద్ధములగు గాంధారశిల్పశిలాచిత్రములు, అప్పటి దివ్యభవనములును, ఆతని శిల్పకళాభిమానమును స్పష్టపర్చుచున్నవి. కాని క్రీ. శ. 160 ఆప్రాంతమున నాగులు [illegible] చేయగా, ఆతనివంశీయులు సమర్థులు కాకపోవుటచే సామ్రాజ్యము తని యనంతరము క్షీణించిపోయెను. క్రీ. శ. రెండవ మూడవ శతాబ్దము లందు యూరపుఆసియాల క్షోభ నెట్టిన [illegible] [illegible] హిందూదేశమునుగూడ కొంతపీడించి యుండవచ్చును. 3 వ శతాబ్దిలో నిచ్చట స్థిరరాజ్యములుండినటుల లేదు. ఆంధ్రరాజులనుండి స్వతంత్రత నొంది మగధరాజ్యము నాలుగవశతాబ్దమున చంద్రగుప్తుడను గుప్తవంశపురాజు (308) క్రింద మరల నున్నతదశకువచ్చెను. ఈతని కుమారుడగు సముద్రగుప్తుడు అలెగ్జాండరు, నెపోలియనులబోలు చక్రవర్తి యయ్యెను. బాల్యముననే వసుబంధుడను బౌద్ధవిద్వాంసునియొద్ద [illegible] విద్యలనభ్యసించి, రాజుకాగానే (సుమారు 331) ఆతడు ఆ రాజ్యమును సర్వవిధముల వృద్ధిజేసెను. సంస్కృత[illegible] [illegible] డీతని యాస్థానపండితుడే. సముద్రగుప్తుని భారతక్షేత్ర[illegible] కు కొన్ని యాధారములు కలవు. ముందుగా గంగాయమునాప్రాంతభాగముల నతడు దృఢపర్చుకొని, అంతట దక్షిణకోసలరాజ్యమును పశ్చిమవంగమును జయించి, మహానదీతీరమున కళింగాధిపతియగు మహేంద్రు నోడించి, అతనిరాజధానియగు పిష్టపురము (ఇప్పటిపిఠాపురము)ను పట్టుకొనెను. అంత నాతడు వేంగి (ఇప్పటి ఏలూరుసమీపము) రాజును కంచిరాజగు విష్ణుగోపునుజయించి, అటునుండిమరలి పశ్చిమప్రాంతము ను మహారాష్ట్రమును వశముజేసుకొని, 350 ప్రాంతమున పాటలీపుత్రము జేరెను. ఈరాజ్యపు పడమటిహద్దగు యమునకావల చిరకాలము నుండియుండిన అనేక స్వతంత్రప్రజాతంత్ర రాజ్యములుమాత్రము ప్రజాస్వామికములుగనే నిల్చెను. ఈచక్రవర్తి అశోకునివలె ఇతరరాజు

లతో రాయబారముల నేర్పరచుకొనెను; సంగీతసాహిత్యాదుల వృద్ధి నొందించెను. (గుప్తరాజులకాలమున చీనా టిబెత్తు దేశములకు సంస్కృతపండితులువ్యాపించి ఆదేశముల వాఙ్మయముల వృద్ధిజేసిరి. వాటిమూల సంస్కృతగ్రంథము లిప్పుడెక్కడను లేవు; కాని యీతర్జుమాలు కొన్ని అచ్చట ఇప్పటికిని గలవు. సముద్రముపైగూడ పరమార్థాది మహాపండితులు కొందరు శిల్పకళాప్రవీణులు కొందరు చీనాకు ఇతరప్రాంతములకు వెళ్లిరి. ఆకాలమందే బ్రహ్మ (బర్మా) కాంభోజ (కాంబోడియా) శ్యామ (సయాం) దేశములకు బాలి, బోర్నియో, ఫిలిప్పైను సువర్ణద్వీప (సుమిత్రా) యవద్వీప (జావా) సింహళాదులకు, భారతీయనాగరికత వ్యాపించి, అచ్చటిమనోవికాసమునకు సంస్కృతికి చాలయుత్తేజన మిచ్చెను. 5, 6, 7, శతాబ్దులందే బౌద్ధమతము ఆకళావిజ్ఞానములును చీనా నుండి కొరియాకు జపానుకుకూడ వ్యాపింపజేయబడెను. అప్పటిభారతీయుల కోస్తావ్యాపారమధికముగ నుండెను. 375 ప్రాంతమున, సముద్రగుప్తుని కుమారుడగు రెండవచంద్రగుప్తుడు రాజై ఆసామ్రాజ్యమును, మాళవఘూర్జర దేశముల సముద్రతీరమువరకును విస్తరింపజేసి, విక్రమాదిత్యబిరుదము వహించెను. పాశ్చాత్యదేశములతోను ఇతరప్రాంతములతోను, గుప్తసామ్రాజ్యమునకు విశేషవ్యాపారాభివృద్ధికలిగెను; పశ్చిమప్రాంతపు శకవంశమునశించి, ఆరాజ్యమును గుప్తసామ్రాజ్యమున జేరెను. చంద్రగుప్త విక్రమాదిత్యుడు 413 లో చనిపోగా, ఆతని కుమారుడగు 1 వ కుమారగుప్తుడు, తరువాత స్కంధగుప్తుడు, ఆతనియనంతరము 2వ కుమారగుప్తుడు, మొదలగు గుప్తవంశీయులాసామ్రాజ్యమును 6 వ శతాబ్దమువరకు పాలించిరి. ఈగుప్తసామ్రాజ్యమున ఆర్థికసంపత్తి, వాఙ్మయము, విజ్ఞానము, శిల్పకళలుగూడ, భారతదేశమున చాలవృద్ధి నొందెను.

సంస్కృతమహాకవులలో భాసుడప్పటికి కొంచెము పూర్వుడై యుండును. ఇప్పటిరూపుతో రామాయణమహాభారతములును ముఖ్యమైన స్మృతిగ్రంథములును అప్పటికే యేర్పడియుండును, కాని మూడవశతాబ్దపు హరిసేనుడు, కవిసార్వభౌముడగు (4,5, శతాబ్దములు) కాళిదాసు మొదలగువారును, ఆర్యభటవరాహమిహిరాదిజ్యోతిశ్శాస్త్రజ్ఞులును ఈగుప్తకాలపువారే. మన సంస్కృతపురాణవాఙ్మయముగూడ నీకాలముననే ఉత్పన్నమైయుండును. ఈగుప్తులు నలందబౌద్ధవిశ్వవిద్యాలయమునకు ఇతరబౌద్ధసంస్థలకు సహాయమొనర్చిరి; కాని, వీరు చాలవరకు హిందూసనాతనమతస్థులగుటచే, హిందూదేవాలయములగట్టించి, సంస్కృతవిద్యను విశేషముగ పోషించిరి. బౌద్ధులుసనాతనహిందువులు ఇంకను మిత్రులుగనేయుండిరి. పరస్పరము గౌరవముల మార్చుకొనుచుండిరి. దక్కనులోని అజంతాగుహలలోను, బొంబాయికడ్డ 'ఎలెఫెంటా' దీవిలోను, సాంచి ఎల్లోరా కార్లె మొదలగు ప్రాంతములందును, ఇప్పటికి నిల్చియున్న మహాస్తూపములు, చైత్యములు, విహారములు, [illegible] శిథిలములును, అప్పటి అద్భుతశిల్పకళావైశిష్ట్యమును హిందూబౌద్ధమత[illegible]ము లేకపాలింతమందే నెలకొల్పబడుచుండినసంగతిని వ్యక్తీకరించును.

మనదేశమున బౌద్ధమతము క్షీణించుటకు కొద్దియుండి అగు బ్రాహ్మణులప్రాభవమే కాక యితరకారణములు నుండెను. అవి గుప్తసామ్రాజ్యమునాటికే కొంచముగా అంకురించెను. కనిష్కుని కాలముననే బుద్ధుని దేవునిగ భావించి, బుద్ధుని మూలసిద్ధాంతములకు భిన్నముగ బుద్ధవిగ్రహముల బూజింపనారంభించిరి. బౌద్ధులచైత్యవిహారములకు [illegible] విశేషైశ్వర్యము ఆస్తియేర్పడి, క్రమముగా బౌద్ధసన్యాసులలో అలసత విషయలోలత్వము అధికమయ్యెను; బుద్ధునిపరిశుద్ధబోధలు మరుగుపడెను. ఆయనచెప్పిన భూతదయకు అహింసాసిద్ధాంతమునకు విపరీతార్థముల గల్పించిరి; చీమలను దోమలను చంపకుండుట ప్రధానముగ

నెంచిరి, గాని తోటిమానవుల క్షేమమునుగాపాడి సంఘాభివృద్ధికి పాటుబడుట శ్రమణకసన్యాసులయొక్కయు మతాభిమానులయొక్కయు ముఖ్యధర్మమను సిద్ధాంతమును మరచిరి. బౌద్ధమతము భారతదేశమున క్రమముగా తన వ్యక్తిత్వమును గోల్పోయెను. బౌద్ధులలో దురాచారములు వ్యాపించియున్నసమయమందే, పూర్వమీమాంసాచార్యుడగు కుమారిలభట్టుడు శ్రీశంకరాచార్యులవారు, తరువాత 11 వ శతాబ్దమున రామానుజాచార్యులవారు, హిందూమతో పునరుద్ధారణ చేసిరి. ఆర్యహిందువుల భారతరామాయణాదులు దేశభాషలలోని కనువదింపబడెను. ద్రావిడులభావముల కనుకూలముగను వారి కాకర్షకముగను ఉండునట్లు, ప్రాచీనార్యమతమున తగుమార్పులుకలిగి, పౌరాణికహిందూమత మేర్పడెను. బౌద్ధమతాచారములం దప్పుడు ప్రబలముగనున్న లోపములబట్టి, బౌద్ధమతమును హిందూప్రచారకులు ఖండించిరి. ఆస్థితిలో తరువాత మహమ్మదీయులువచ్చి, తమకు కేవలవ్యతిరేకసిద్ధాంతములుగల బౌద్ధులహింసించి రూపుమాపిరి, వారిమతముల నిర్మూలించిరి.

గుప్త చక్రవర్తుల తరువాత, మిహిరకులుని ఆధిపత్యమున హూణులు భారతదేశము ప్రవేశించి, చాలక్రూరకార్యములు చేసిరి; మాలవరాజగు యశోధర్ముడు మొదలగువారిక్రింద హిందూసేనలు కలసి, 528 ప్రాంతమున నతని నోడించిరి; తరువాతనైన హూణులబాధ వెంటనే పూర్తిగా వదలలేదు. కాని 7 వ శతాబ్దమున స్థాణ్వీశ్వర (కురుక్షేత్ర) పురఅధిపతియగు హర్షవర్ధనుడు (606-648) కాన్యకుబ్జపురము (కనోజ్) రాజధానిగా నుంచుకొని, ఆర్యావర్తమంతయు జయించి, పాలించెను. ఈయన పాలనసమయమందు భారతయాత్రజేసి గ్రంథమువ్రాసిన హుయనుత్సాంగువల్లను, ఈయన ఆస్థానకవి 'కాదంబరి' కర్త అగు భట్టబాణుడువ్రాసిన హర్షచరితమను సంస్కృతగద్యకావ్యమువలనను, చాల వివరములు తెలిసినవి. ఈతనికాలమున దేశము సుభిక్షమై జనులు విద్యా

వంతులై యుండిరి. అనేకధర్మశాలలు వైద్యశాలలు ప్రయాణసౌకర్యములు కల్పింపబడెను. హర్షుడు స్వయముగా విద్వాంసుడై సంస్కృతవిద్యాప్రోత్సహించుటయేగాక, సంస్కృతమున స్వయముగా నాటకముల రచించెనని ప్రతీతి. ఇతడు హీనయాన బౌద్ధమతము నాదరించెను; తరువాత బౌద్ధమహాయానము నవలంబించెను. హర్షుడు పశ్చిమచాళుక్యరాజగు 2 వ పులకేశిపైచేసిన దండయాత్రలో నర్మదాతీరమున ఓడిపోయెను. చాళుక్యుడగు ఈరెండవపులకేశి బలిష్ఠుడై, మహారాష్ట్రాది దేశములనేకాక దక్షిణదేశప్రాంతములగూడ జయించి, తనసోదరుడగు కుబ్జవిష్ణువర్ధనుని మన ఆంధ్రదేశపు వేంగిరాజుగాజేయగా, అప్పటి (611) నుండి ఈతూర్పుచాళుక్యులాంధ్రదేశము పాలించిరి.

హర్షుని అనంతరమతని వంశజులు బలహీనులగుటచే, ఆసామ్రాజ్యమంతటితో అంతమొందెను. 10 వ శతాబ్దమున ఆంధ్రరాజగు విష్ణువర్ధనుని రాజధాని మొదట పిఠాపురమందుండినను, తరువాత వేంగికి మార్చబడెను, ఈవంశీయుడగు రాజరాజనరేంద్రుడు (1022-1063) సింహాసనమెక్కుటకుముందే, రాజమహేంద్రవరము రాజధానియయ్యెను. ఈరాజరాజనరేంద్రుడు నన్నయభట్టును పోషించి యాతనిచే ఆంధ్రమహాభారతాదుల వ్రాయించి, ఆంధ్రవాఙ్మయము కుత్తేజనమిచ్చెను. ఈవంశీయులు తరచు దక్షిణమందలి ప్రతాపవంతులగు చోళరాజులతో సంబంధముగలిగి యుండి, ఒకప్పుడు వారిమిత్రులుగను ఒకప్పుడు శత్రువులుగను, ఉండుచువచ్చిరి.

దరిమిలా చాళుక్యులలో ముఖ్యుడగు 6 వ విక్రమాదిత్యుడు (1076- 1127) మహారాష్ట్రదేశములోని తనరాజధానియగు కళ్యాణ నగరమునుండి పాలించుచు, చాలరాజ్యములజయించి, బలియుడగు చక్రవర్తియై, ఆంధ్రదేశముపైనగూడ అధికారముపహించి యుండెను. ఈయనబిల్హణాది మహాపండితుల పోషించెను. ఈచక్రవర్తి కుపదేశకు

డగు విజ్ఞానేశ్వరయతి యాజ్ఞవల్క్యస్మృతికి వ్యాఖ్యానముగ రచించిన మితాక్షరయను ధర్మశాస్త్రగ్రంథము మన ప్రాంతమందేగాక, వంగదేశముతప్ప మిగిలిన భారతదేశమంతటను, పరమప్రమాణముగ నంగీకరింపబడి యున్నది. ఇప్పటి 'హిందూలా' కు గూడ అది ముఖ్యాధారముగ అమలులో నున్నది. అప్పటికే సింధుదేశమంటును భారతదేశపు వాయవ్యప్రాంతమందును పశ్చిమమునుండి మహమ్మదీయులదాడి అప్పుడప్పుడు కలుగుచుండెను. మహమ్మదు ఘజ్నీ కేవలం దండయాత్రకు వచ్చినప్పుడే భారతీయరాజులలో ఐకమత్యముపోయి, అన్యాయ అంతఃకలహములు చాల హెచ్చుగానుండెను. స్వదేశస్వాతంత్ర్యరక్షణకై దేహళి (ఢిల్లీ) అజ్మీరు ప్రాంతపురాజగు పృథ్వీరాజు మహమ్మదు గోరీతో పోరుచుండగా, పృథ్వీరాజునూను కాన్యకుబ్జరాజుఅగు జయచంద్రుడు గోరీకే సహాయముచేసెను. ఆయుద్ధమున పృథ్వీరాజు హతుడై, అప్రాంత మాఘనుల స్వాధీనమయ్యెను. కాని మరుసంవత్సరము మహమ్మదుగోరీ జయచంద్రుపైకే దాడివెడలి, అతనినోడించి, అతనిరాజధానినిగూడ స్వాధీనపరుచుకొనెను. ఇట్లార్యావర్తము తన పూర్వపు ఏకీభావము గోల్పోయి, 12వ శతాబ్దమున ఆఫ్ఘను రాజులగు మహమ్మదీయుల పాలనమునకు వచ్చెను.

కన్ఫ్యూషియసు - లావోత్సే

మానవజాతియువకదశ ప్రారంభించిన క్రీ. పూ. 6వ శతాబ్దిలోనే కన్ఫ్యూషియసు లావోత్సే అను చీనా ప్రవక్తలు జీవించిరి.

ఈచరిత్రగ్రంథమున నింతవరకు చీనాదేశపు పూర్వచరిత్రను గూర్చి ఏమియు సరిగా జెప్పియుండలేదు. చీనాదేశపుప్రాచీనకాలస్థితి యింకను దుర్గ్రాహ్యముగనున్నది. గతశతాబ్దిలో యూరపువాసులు తమప్రాంతపు ప్రాచీనస్థితిగతులగూర్చి చేసినట్లే, నూతనచీనాజనులలోని శాస్త్రజ్ఞులు, పురాతత్వజ్ఞులును గూడ, తమ ప్రాచీనస్థితిని గూర్చి చక్కగా పరిశోధింపవలసియున్నది. చీనాదేశపు మహానదీప్రాంతములందు ఉదయశిలాయుగపు సంస్కృతి చిహ్నములతో, చీనులపురాతన నాగరికత ఆరంభించెను. ఈజిప్టు సుమేరియాలలోని నాగరికతాచిహ్నములే చీనాలోనుండినట్లు తోచును. అచ్చటను ఆయాఋతుకాలములందు జంతుబలినిచ్చుచు, యాగముచేయుచు, పూజారులును మతాధికారులగు రాజులును పాలింప, గుడులచుట్టును జనులు గ్రామములగట్టుకొనియుండిరి. అప్పటి చీనుల పౌరజీవితము క్రీ. పూ. 6, 7 వేలయేండ్లక్రిందటి సుమేరియా ఈజిప్టుల

లోపలెను, మధ్యఅమెరికాలో వేయేండ్లక్రిందటి 'మయ' సంస్కృతిగలిగను, ఉండెను. చీనాలో నరమేధము పూర్వ మెప్పుడైననుండినను, చారిత్రకకాలమునాటికే అదిపోయి, దానిస్థానమున జంతుబలియే యుండెను. క్రీ. పూ. వేయేండ్ల క్రిందనే, చీనాలో చిత్రాక్షరలిపి వాడుకలో నుండెను. యూరపుపశ్చిమఆసియాలలోని సంఘములకు ఉత్తరప్రాంతపుమరుభూముల సంచారిజాతులతో సంఘర్షణ కలిగినట్లు చీనాదేశపు ఆదిమనాగరికులకు చీనాకుత్తరస్థులగుసంచారి జనులదాడిభయముకలుగుచుండెను. ఆఉత్తరప్రాంతజను లాకే వేషభాషలు కలిగి, హూణ మంగోలు తురుష్క తార్తార్ అనిచరిత్ర ప్రసిద్ధిజెందిన వేర్వేరుతెగలకు జెంది యుండిరి. ఉత్తరయూరపు మధ్యఆసియాలలోని నార్డిక (ఆర్య) జాతులవలెనే, పరస్పరముకలియుచు మారుచు, విడిపోవుచు, మరలమిశ్రితులౌచుండి, ఏకస్వభావులైయుండిరి. ఈమంగోలులకార్యజనులకన్న మునుపుగనే గుఱ్ఱములుండెను. క్రీ. పూ. 1000 దరిమిలాను, వీరు (మంగోలియాలోని) ఆల్టాయికొండప్రాంతములందు ఇనుముకరగింపనేర్చి యుందురు. మరియుపాశ్చాత్యసంచారిజనులవలెనే, ఈప్రాచ్యసంచారిజాతులును కొంతరాజకీయైక్యముకలిగి, ఆయాప్రాంతములస్థిరవాసి నాగరికులపై దాడివెడలిజయించి,

ఆయా దేశములందు నూతననాగరికత కలిగించి యుండురు.

యూరపుఖండపు ప్రథమనాగరికత ఈజిప్టులందికాదు; పశ్చిమఆసియాలో మొదటిది సెమిటికులందికాదు; అట్లే, చీనాదేశపు ఆదినాగరికత మంగోలియనులందికాక, నీగ్రసును నలుపురంగులవారిదై ఈజిప్టు సుమేరియాల సంస్కృతిని హిందూదేశపుద్రావిడనాగరికతను బోలియుండును. చారిత్ర కాలమునాటికే, ఉత్తరదేశజనులు చీనాలో దండయాత్రలు సలుపుటచే, అందుజాతిమిశ్రణము కలిగి యుండును. క్రీ. పూ. 1750 ప్రాంతమునాటికే, చీనాలో చిన్నచిన్న రాజ్యములు స్వతంత్రపురములు ఏర్పడెను. ఆరాజులు చీనాచక్రవర్తి ఈశ్వరసుతుడని సర్వోత్తముడని భావించుచు, కప్పముల గట్టుచు, సామంతులుగ నుండిరి. ఆచక్రవర్తుల 'షాంగ్' రాజవంశము క్రీ. పూ. 1125 లో నంతరించి, హిందూదేశమున అశోకుడును మిశ్రదేశమున టాలమీలును ఏలినకాలమున, చీనాలో 'చౌ' రాజవంశము పాలించెను. ఈదీర్ఘకాలమున చీనాదేశము భిన్నభిన్నమయ్యెను; హూణులాదేశముజొచ్చి, అందుగొన్నిచిన్నరాజ్యముల స్థాపించిరి. సామంతరాజులు చక్రవర్తికి కప్పముగట్టుటకూడ మాని, స్వతంత్రులైరి. క్రీ. పూ. 6వ శతాబ్దమున చీనాలో

ఐదారువేల స్వతంత్రరాజ్యములుండెనని ఒకప్రామాణికు డుదహరించెను. చీనులు తమగ్రంథములం దీకాలమును "కల్లోలయుగ" మని పేర్కొనిరి. కాని ఈయుగముననే జ్ఞానాభివృద్ధియు, కొన్నిప్రాంతములందు కళావికాసము, నాగరికతయు, గ్రీకులమైలిటసు ఆథెన్సు పెర్గమం మాసిడోనియాలందువలె, చీనాలోను చాలస్థలములందు వృద్ధినొందెను. అప్పటిచీనాపరిస్థితులగూర్చి మనకు స్పష్టమగు వివరములు తెలియనందున, అందునుగూర్చి కేవలము సంథిగ్థముగనే వ్రాయనలసివచ్చినది.

అంతఃకలహమగ్నమగు గ్రీసులో తత్వజ్ఞులును, పరాధీనమై క్షీణించిన యూదదేశమున మతప్రవక్తలునుండినట్లే, అల్లరిసమయమున చీనాలో వేదాంతులు ఉపదేశకులు ఉండిరి. ఈ అన్నిటియందును ఆందోళనవలన, కొందరు జ్ఞానవంతుల బుద్ధికుత్తేజముకల్గినటుల దోచును. కన్ఫ్యూషియసు చీనాలో 'లు' అను చిన్నరాజ్యమున కులీనవంశజుడగు అధికారియై యుండెను. చీనాలో అప్పుడుండిన అరాజకమును అల్లరులును ఆయనకు హృదయావేదన కలిగించెను. అందుచే సత్పరిపాలనము ఉత్తమజీవనము స్థాపింప గొన్ని యాదర్శనిబంధనల నిర్ణయించెను; వాటి నమలుజరుపదగిన ప్రభువు లభింపలేదు; రాజు దొరకిన

చోటను, రాజానలంబుల కుట్రలు విస్మృకరమయ్యెను. తరువాత 1½ శతాబ్దికి గ్రీసులో ప్లేటో కూడ నట్టి రాజు కై తిరిగి, సిసిలీద్వీపమందలి సిరాక్యూసు ప్రభువగు డయానిససుకు కొంతకాలము సలహాదారిగుట సనోద కరము. కన్ఫ్యూషియసు నిరాశుడై, 'నన్ను మంత్రిగా చేసికొను ప్రాజ్ఞప్రభువు దొరుకలేదు; నాకు కాలము సమీపించినది" అనుచు చనిపోయెను. అతని ప్రాధాన్య మొదిపోయినను, ఆయుపదేశము లధిక జీవశక్తియుతము లై, జనుల ప్రవృత్తిలో గొప్ప పరిణామము కల్గించెను. చీనాలో జ్ఞాను లుపదేశత్రయముగా భావించునవి: టోలో నిదియొకటి, బుద్ధనిదొకటి, లోత్సేది మూడవది. ప్రతి వాడు ఉత్తమకులీన వర్తనము కలిగి యుండవలెననునది కన్ఫ్యూషియసు ఉపదేశసారాంశము. గౌతము డహం కార రాహిత్యముకు శాంతికి, గ్రీకుతత్వజ్ఞులు బాహ్య వస్తు జ్ఞానముకు, యూదులు ధర్మముకును, ప్రాముఖ్య మిచ్చిరిగదా! ఇట్లే కన్‌ఫ్యూషియసు వ్యక్తుల సద్వర్త నము ప్రధానముగా నెంచెను. మహోపదేశకులందరి లో నీతడే యెక్కువ సంఘక్షేమాభిమాని; ప్రపంచపు బాధలను దుఃఖములను దొలగించుటయే ముఖ్యముగా నెంచి, జనుల నుదారులుగ జేయుటకై, ప్రతివ్యక్తియు

నౌదార్యసద్గుణోపేతుడగునట్లు చేయ నాతడు యత్నిం చెను; వ్యక్తి ప్రవర్తన కసంఖ్యాకసూత్రములను, జీవిత మున తటస్థించు ప్రతిసందర్భముకు ఉచితనియమములను, విధించెను. సద్వర్తనము సంఘక్షేమపరాయణత నియమ యుత జీవితము ఉత్తరచీను లాదర్శముగ నెంచుట గ్రహించి, ఆతడు వాటిని వృద్ధిజేసి వాటికి స్థిరరూపమిచ్చెను.

'లోత్సే' 'చౌ' రాజవంశపాలనలో రాజక్రీయగ్రం థాలయమున చాలకాలము నియంత; అతని బోధలు కన్ఫ్యూషియసు ఉపదేశముకన్న యెక్కువ గూఢము సందిగ్ధము అస్పష్టముగ నున్నవి. ఐహికసౌఖ్యములతోను అధికారముతోను నిమిత్తములేకుండ, ప్రాచీనకాలపు ఆ దర్శ నిరాడంబర జీవిత మవలంబింపవలెనని, ఆతని భావ ము. ఆయన వ్రాసియుంచిన గ్రంథములు సూత్రశైలిలో నతిక్లిష్టముగ గూఢముగ నున్నవి. గౌతమబుద్ధుని యుప దేశములకువలె నీతని గ్రంథములకును విపరీతార్థములు చే యబడి, కల్పితగాథలువచ్చి, ఆతని యనుచరులలో అనేక విచిత్రాచారములు, మూఢవిశ్వాసములుగూడ, వ్యాపిం చెను. భారతదేశమందువలెనే చీనాలోను మానవజాతి శైశవదశయందు, మాంత్రికులందు అద్భుతగాథలందు నుం డిన సహజవిశ్వాసము ప్రపంచమందలి నూతనవిజ్ఞానమును

నిరోధించి, ఆనూతనభావములను పూర్వపు విచిత్ర మూఢాచారములచే కప్పివేసెను. చీనాలో నిప్పుడున్న బౌద్ధమతములోను, లోత్సే బోధించిన 'తవో' మతములోను, శ్రమణకులు (సన్యాసులు)ను దేవాలయములు నడుపుచున్న వారలు ప్రధానులు. భావమున పూర్తిగా గాకున్నను, బాహ్యలక్షణమం దీమతములు యోగప్రధానములగు నీచీన మిశ్రసుమేరియా మతములరీతినే యున్నవి. కన్ఫ్యూషియసుమతము మాత్రము ఇంత మూఢాచారమిళితముగాక, సులభగ్రాహ్యమై సరళమై యున్నందున, అంతగా పరివర్తితము కాలేదు.

'హోయాంగ్‌హో' నదీప్రాంతములగు ఉత్తర చీనాలో కన్ఫ్యూషియసు భావములే వ్యాపించెను. 'యాంగిట్సీకియాంగ్' నదీప్రాంతపు దక్షిణచీనాలో తవో మతము వ్యాపించెను. ఉత్తరదేశీయులు అధికారమునందు ఇష్టపడు ప్రాచీనాచారపక్షులు; వీరి ముఖ్యనగరము 'పెకిన్'. దక్షిణదేశీయులు కళాసక్తులు, విచక్షణాయుతులు, స్వేచ్ఛావిహారులు; వీరిప్రధానపురము నాంకిన్; ఈరెండుశాఖల మధ్య, ఇప్పటికిని సంఘర్షము జరుగుచునే యున్నది.

చీనాలో కల్లోలకాలమందలి అనేకమహాపురుషులు క్రీ. పూ. 6వ శతాబ్దమున మిక్కిలి తీవ్రమై, "చౌ" రాజ

వంశము మిక్కిలి బలహీనమై, గౌరవము గోల్పోయెను; అంతట లోత్సే దానిని రాజకీయసంబంధములను గూడ వదలుకొనిపోయెను.

ఆకాలపు చీనాలో మూడురాజ్యములు విశేషాధికారము గలిగి, పేరునకు సామంతరాజ్యములై యుండెను. వీటిలో 'త్సి' 'త్సిన్', అను రెండును ఉత్తరచీనాలోనివి; 'చు' అను యాంగ్ట్సే నదీప్రాంతపు రాజ్యము విశేషసైనికబలము గలిగియుండెను. చివరకు 'త్సి' 'త్సిన్' అను రాజ్యములు కలసి 'చు' రాజ్యమును జయించి, చీనాలో యుద్ధముమాన్పి, శాంతినెలకొల్పెను. 'త్సి' రాజ్యము మిగిలిన రాజ్యములకన్న మిక్కిలి బలవంతమై యుండెను. చివరకు, భారతదేశమున అశోకుడు పాలించు కాలమున, చీనాలో 'త్సిన్' రాజు 'చౌ' చక్రవర్తియొక్క యజ్ఞకలశముల బట్టుకొని, ఆతని యజ్ఞధర్మముల తానే వహించెను. ఆయన కుమారుడగు 'షాంగ్టి' రాజు క్రీ. పూ. 246 లో రాజై, 220 లో చక్రవర్తి ఆయెను. ఆయనయే చీనాచారిత్ర కథలందు మొదటి విశ్వచక్రవర్తి అని పేర్కొనబడెను. షాంగ్టిరాజు అలెగ్జాండరుకన్న ఎక్కువ అదృష్టవంతుడై, 36 సం॥లు చక్రవర్తిగా పాలించెను. ఈప్రతిభావంతుని రాజ్యమున, చీనుల కైశ్వ

ర్యము ఐకమత్యము కలిగెను; నూతనశకము ప్రారంభమాయెను. ఉత్తరమరుభాగములనుండి దాడివచ్చిన హూణజాతులను ఆయన తీవ్రయుద్ధమున నిరోధించెను; వారందరు ముందుకురాకుండ హద్దు నేర్పరచుటకై [illegible] తన సామ్రాజ్యపు ఉత్తరసరిహద్దు పొడుగున 'గ్రేట్ వాల్' అనబడు అతిదీర్ఘమగు మహాప్రాకారపు నిర్మాణము నారంభించెను. *

---

* 'ష్వాంగ్టి' యొక్కస్థానమును [illegible] [illegible] 18 మంది బౌద్ధాచార్యులను బంధించెను; వారు [illegible], చీనా దేశమున బౌద్ధమతమును భారతీయనాగరికతను వ్యాపింప నారంభించిరి. అంతటినుండి బౌద్ధమతము భారతీయ [illegible] జనులలో విశేషముగ వ్యాపించి, వారి ఆధ్యాత్మిక స్థితి[illegible] విజ్ఞానమునకును సంపూర్ణపరివర్తనము గావించెను.

రోముకథారంభము.

భారతదేశపు వాయవ్యదిశనున్న మహాపర్వత పం క్తులవలనను మధ్యఆసియా కొండలవల్లను, ఆప్రాంతపు దేశములు పరస్పరము విడియున్నను, వాటినాగరికత మొ త్తముమీాద నొకరీతినే పరిణమించినది. మొట్టమొదట అప్పటి నదీప్రాంతముల వెచ్చనిదేశములందు కొన్ని వేల యేండ్లవరకు 'సూర్యశిలా' సంస్కృతియే వ్యాపించెను; ఆప్రాంతములందు గుడుల పద్ధతియుండెను; ఆరాజులకు మతాధికారముండెను. వారు యాగసంప్రదాయముల నములు జరుపుచుండిరి. అంతట ఋతుకాలములందు గడ్డి మాత్రము మొలుచు ఉత్తరప్రదేశమునుండి, సంచారిజను లు దాడివచ్చి, కాపురము లేర్పరచుకొని, అచ్చటి ఆదిమ జనులలో తమ సంప్రదాయములను, తరుచు తమ భా షనుగూడ, ప్రాంతీయభేదములతో వ్యాపింపజేసి, ఆప్రాం తముల స్వాధీనము జేసికొనిరి. మెసపొటేమియాలో ముం దుగా ఎలమైట్లు, సెమిటికుతెగవారును, తరువాత ఆర్య జాతి మీాడులు, పారసీకులు, గ్రీకులును, భారతదేశమున ఆర్యభాషీయులును, పరివర్తనముకల్గించిరి. ఈజిప్టులో ఇత ర జాతుల మిశ్రణము తక్కువయై, మతగురువుల అధికా

రము హెచ్చినది. చీనాలో హూణులు వచ్చి దేశీయులతో కలియుచుండ, క్రొత్తతెగ హూణులు వచ్చుచుండిరి. గ్రీసు ఉత్తరభారతములందు ఆర్యులును, చీనాలో మంగోలియనులును, మెసపొటేమియాలో సెమిటికులు ఆర్యులును వసించుచు, అచ్చట తమతమ నాగరికతను వ్యాపింపజేసిరి. ఆసంచారిజాతులు కొంత వినాశము కల్గించిన; కాని ఆచోట్ల స్వతంత్రవిమర్శన జ్ఞానమును నూతనమనోభావములను వ్యాపింపజేసిరి. ఆ యా ప్రదేశములందు చిరకాలానుగతమైన మూఢవిశ్వాసముల నరికట్టి, వారు దేవాలయములలోనికి నూతనప్రభను వ్యాపింపజేసిరి; దేవాంశ మతాధికారము లేకుండ లౌకికనాయకులనే వారు తమ రాజులుగ నేర్పరచుకొనిరి.

అప్పటివరకు బలీయములైయుండిన సనాతనసంప్రదాయములు, క్రీ. పూ. 6 వ శతాబ్దమునుండి శిథిలములై, స్వతంత్రవిమర్శన పద్ధతి యుదయించెను; అప్పటినుండి మానవజాతిలో క్రమముగా విశేషాభివృద్ధి కలిగెను. చదువుట వ్రాయుట జనులలో వ్యాపించెను. పాలకులు శ్రీమంతులును విద్య నేర్చుచుండిరి. జ్ఞానము మతగురువుల దాటి ఇతరులకును వ్యాపించెను. రస్తాలు అశ్వోపయోగాదులు హెచ్చినకొలది, ప్రయాణము కొంతవ్యాపారము

వృద్ధి ఆయెను; క్రొత్తగా నాణెములచలామణి వ్యాపార వ్యాప్తికి తోడ్పడెను.

ఇప్పుడు మనము చీనానుండి మధ్యధరాసముద్రపు పశ్చిమమునకు దృష్టినిమార్చి చూతము. ఇచ్చటిజనుల రంగస్థలమున మున్ముందు ముఖ్యపాత్ర ధరింపనున్న నగర మొకటి బయలుదేరెను. అదియే రోము. మన చరిత్రలో నింతవరకు, ఇటలీదేశముగూర్చి అంతగా నేమియు జెప్ప లేదు. క్రీ. పూ. 1000 కి పూర్వ మాదేశము గిరివనమయ మై యుండెను. జనులు మిక్కిలి కొద్ది. ఈద్వీపకల్పము లోని కార్యభాషీయులు చొచ్చి, గ్రామములను పురము లను నిర్మించుకొనిరి. దక్షిణాగ్రమున గ్రీకులువచ్చి, వలస యుండిరి. అచ్చట 'పేస్టము' శిథిలము లాప్రాచీనగ్రీకు రాజ్యసంపత్తును సూచించును. ఈజియనుజాతి సంబంధు లగు, ఎట్రుస్కనులను ఆర్యేతరజాతి వా రాద్వీపకల్పమధ్య మం దధికారులై, ఇతరప్రాంతములవలెగాక, ఇచ్చటి ఆర్యు ల బాలించుచుండిరి. చరిత్రకాల మారంభించు సరికి, 'రోము' టైబరునదిపై నొక పాటిరేవువద్ద వ్యాపారము చేయు చిన్నపురము; ఆపౌరులు ఆర్యభాషాకుటుంబము లోని లాటిను మాటాడుచు ఎట్రుస్కనుల పాలనులో నుం డిరి. క్రీ. పూ. 753 వ యేట, అనగా ఒలింపికుఆటల

యారంభముకు 23 ఏండ్ల తరువాతను, ఫ్నీసనుల కార్తేజి నగరమేర్పడిన అర్ధశతాబ్దికి, రోమునగర మేర్పడెనని ప్రాచీనకథలందు గలదు. కాని రోములోని చత్వరస్థల మిటీవల త్రవ్వగా, అందు కనబడిన ఎట్రుస్కానుగోరీలు క్రీ. పూ. 753 కు కూడ పూర్వపువి.

విశిష్టకాలమగు క్రీ. పూ. 6వ శతాబ్దిలోని 510 లో, ఎట్రుస్కానులు తరిమివేయబడి, రోమనులలో పెట్రీషనులనబడు కులీనులు 'ప్లెబియను'లనబడు జనసామాన్యముపై నధికారులైరి; ఇట్లు రోము స్వతంత్ర ప్రజారాజ్యమై అచ్చటి గ్రీకు ప్రజారాజ్యములబోలెను. రోమనులభాష మాత్రము లాటిను. అంతటగొన్ని శతాబ్దములవరకు రోమనురాజ్యాంగమున ప్లెబియనులు స్వాతంత్ర్యమై అధికారయుతులగుటకు, తీవ్రముగ కులీనులతో పోరాడిరి. ఇట్టిపోరాటము గ్రీకులలోను కొన్నిచోట్ల జరిగెను. చివరకు ప్లెబియనులు ప్రతిబంధముల క్రమముగాదాటి, కులీనులతో సమమగుహక్కుల బొందగలిగిరి. రోమపౌరత్వపుహక్కులీయుభయకక్షులకుగలెను. ఈపోరాట మిట్లుండగనే, రోమకరాజ్యాధికార మన్యదేశములకు వ్యాపించెను. ఈరాజ్యవ్యాప్తి క్రీ.పూ.5వ శతాబ్దిలో మొదలిడెను. అంతవరకు రోమనులు ఎట్రుస్కానులతో యుద్ధములుచేయుచు, తరుచు ఓడిపోవుచు

వచ్చిరి. రోమునకు కొద్దిమైళ్ళలోనుండిన, 'విరైయె' అను ఎట్రుస్కనుపురమును, రోమనులు పట్టుకొనలేకపోయిరి. కాని క్రీ. పూ. 474 వ యేట, ఎట్రుస్కనుల నౌకాసేన దక్షిణమున సిసిలీయందలి సిరాక్యూసువాసులగు గ్రీకులచే ధ్వంసముచేయబడెను. ఉత్తరమున గాలులను ఆర్యజాతీయులు వచ్చి వారిపైబడిరి; అంతట ఎట్రుస్కనులు చరిత్రనుండి అదృశ్యులైరి. అంతట విరైయెపురము రోమనుల వశమయ్యెను. గాలులు రోమును సమీపించి, దానిని క్రీ. పూ. 390 లో ముట్టడించిరి. కాని అందలి 'కాపిటల్' అనుపెద్దకోటను పట్టుకొనలేరైరి; రాత్రివేళదానిని హఠాత్తుగాబట్టుటకు గూఢయత్నముచేసిరి; కాని బాతులప్పుడు ధ్వనిచేయగా వెల్లడియై, వ్యర్థమాయెను. చివరకుకొంతలంచము పుచ్చుకొని, గాలులు ఉత్తరఇటలీకి మరలిపోయిరి. గాలులదాడి తప్పిపోగానే, రోమనులు శౌర్యముదెచ్చుకొని, ఎట్రుస్కను ప్రాంతములజయించి, ఆర్నో మొదలు నేపిల్సువరకున్న మధ్యఇటలీనంతను క్రీ. పూ. 300 లోగా వశపరచుకొనిరి. మాసిడోనియాలోను గ్రీసులోను ఫిలిఫ్ అధికారముబలమై తరువాత అలెగ్జాండరుచక్రవర్తి ఈజిప్టుసింధుప్రాంతములకు వ్యాపించుసమయమందే, రోమనులు, తమతూర్పువైపు నాగరికలోకమున ప్రబలులైరి. తమకుత్తరమందున్న వీర

యోధులగు గాలులుతిరుగతమస్తికి రాకుండ, ఆసరిహద్దున రోమనుకోటలపంక్తిని కోటపురములను నిర్మించిరి. దక్షిణమున అనగా సిసిలీలోను, ఇటలీపాదాగ్రమునందును, 'టారంటం' మొదలగు గ్రీకురాజ్యములు రోమనులకే భయపడుచు, ఈ నూతనవిరోధులనుండి రక్షింపగొనిన నితర సహాయ మపేక్షించుచుండినవి.

అలెగ్జాండరుసామ్రాజ్యము ఖండఖండములై, అతని సేనానులపాలబడినప్పుడు, అతనిబంధువగు పిర్రస్ అను సాహసియొకడు ఇటలీపాదమున, అడ్రియాటిక్ సముద్రతీరపు ఎపిరస్‌నగరము వశపరచుకొనెను. మాసిడోనియాలో ఫిలిఫ్‌వలెనే, ఇటలీప్రాంతపు గ్రీకురాజ్యములకు తాను నాయకుడుగాదలచి, సమర్థమగు సేనసేకరణ సిద్ధముచేసెను. గ్రీకుకాల్బలము, థెసలీనుండి మాసిడోనియనుండి అశ్వికదళము, మరియు యుద్ధాగ్రమ్ములగు 20 గజములను గూడ సమకూర్చి పిర్రసు ఇటలీపై వెడలి, క్రీ. పూ. 280 లో 'హిరాక్లియా' వద్దను, 279 లో 'అస్క్యులము' వద్దను, రెండు మహాయుద్ధములలో రోమనుల నోడించి, వారినుత్తరమునకు తరిమెను; అంత నతడు సిసిలీపై పు మరలెను. అందుచే రోమనులకన్న బలీయులగు ఆకాలపు మహాత్తరమగు 'కార్తేజి' అను ఫనీషియు నగరపు జనులతో

నతనికి తగవువచ్చెను. కార్తేజి కతిసమీపమగు, సిసిలీద్వీపము నొకశూరుడు ముట్టడించుట, కార్తేజివారి కిష్టముకాదు. తమమాతృస్థానమగు, టైరునగరమునకు లెగ్జాండరు దాడిచే గలిగిన దుర్దశసంగతి కార్తేజిపౌరులకు విదితమే. అందుచే, విశువక పిర్రసుతో పోరాడుచుండురుని రోమనుల ప్రోత్సహించుచు, వీరు తనునావల తోడు పంపిరి; మరియు పిరసుకు గ్రీసునుండి సముద్రముపై సాయము రాకుండ నడికట్టిరి. అంతట నేపిల్సుకు రోముకుమధ్య 'బె నివెంటం' వద్ద జరిగినయుద్ధమున రోమనులు, పిర్రసు నోడించిరి. ఇంతలో గాలులు మరల దాడి నారంభించిరి; రోమనుల సరిహద్దుకోటలు దుర్భేద్యములుగ నుండుటచే, వారు ఇల్లీరియా, (అనగా ప్రస్తుతపుసెర్వియా ఆల్బేనియాల) లోనుండి, మాసిడోనియాకును, పిర్రస్ స్వగ్రామమైనయెపిరస్ పైకిని, వచ్చిరి. రోమనులచే నోడి, కార్తేజివారి ఆటంకము కలిగి, గ్రీసుతో సముద్రసంపర్కము పోయి, పైగా స్వగ్రామమునే గాలులదాడినుండి రక్షింపవలసివచ్చి, పిర్రసుతనజైత్రయాత్రను మానుకొని క్రీ. పూ. 275 లో స్వస్థలమునకు మరలిపోయెను. అందుపై రోమను అధికారము ఇటలీదక్షిణమున మెస్సినాజలసంధి వరకును వ్యాపించెను. ఈజలసంధి కావలిదగు సిసిలీలో

మెస్సినా అను గ్రీకుపురము కొలదికాలము క్రింద కొంద
రోడదొంగలవశ మయ్యెను. దాదాపు సిసిలీద్వీపమంతటి
కిదివరకే ప్రభువులై సిరాక్యూసు ప్రభువునకు మిత్రులైన
కార్తేజివారు ఈబోడదొంగలను క్రీ. పూ. 270 లో ముట్ట
డివేసి, మెస్సినాలో తమ రక్షకసేనను౦చిరి. ఈబోడదొం
గలంతట రోము సహాయ మపేక్షింపగా, రోమనులిందుకు
కిష్టపడిరి. ఈరీతిని మెస్సినా జలసంధికొకవైపు వ్యాపార
కుశలురగు కార్తేజీయులు, రెండవవైపు విజయులైన రో
మనులు, యుద్ధసన్నద్ధులైరి.

రోము, కార్తేజి.

రోము కార్తేజిల మహాసమరము క్రీ. పూ. 264 లోనారంభించెను. ఇదియే 'ప్యూనికుయుద్ధము.' ఆసాలున భారతదేశమం దిపుడు బీహారనబడెడు మగధరాజ్యమున అశోకచక్రవర్తి పాలింపనారంభించెను. అప్పటికి చీనాలో షాంగ్-టి. రాజు చిన్నశిశువు. అలెగ్జాండ్రియాలోని కళాలయమున వైజ్ఞానికకృషి యింకను జరుగుచునే యుండెను. అనాగరికులగు గాలు లాసియామైనరులో పెర్గమమ్ నుండి పన్ను రాబట్టుచుండిరి. ప్రపంచమందలి వివిధప్రాంతముల మధ్య దూరము దుస్తరమై యుండెను. అందుచే స్పెయిను ఇటలీ ఉత్తర ఆఫ్రికా పశ్చిమమధ్యధరా ప్రాంతములందు సెమెటికుల అంత్యరాజ్యమగు కార్తేజికిని, ఆర్యులగు రోమనులకును, 1½ శతాబ్దములు ఘోరసమరము జరిగినను, మిగిలిన ప్రపంచమునకు దూరపు సందిగ్ధ వదంతులే వినబడియుండును. ఆయుద్ధములచే గలిగిన సమస్యలిప్పటికిని ప్రపంచము కాందోళన కల్గించుచున్నవి. ఆయుద్ధమున కార్తేజిపై రోము సంపూర్ణవిజయమొందెను. కాని ఆర్యసెమెటికుల ఈపోటీ తరువాత కొంతకాలమునకు యూదక్రైస్తవ సంఘర్షముగా పరిణమించెను. ఈవృత్తాంత

ఫలితములవలనను సంప్రదాయముల అపార్థములవలనను గల్గిన యుద్రేకము కొంతక్షీణించినను, నేటికిని ఆ కలహాంకురములు సంఘర్షములు నశింపక సందిగ్ధస్థితిని గలుగజేయుచునే యున్నది.


మొదటిప్యూనికు యుద్ధము మొస్సినా ఓడరేవుంగల తగువుకై క్రీ. పూ. 264 లో ప్రారంభమై, సిరాక్యూసు నగరపు గ్రీకురాజ్యముతప్ప మిగిలిన యావత్తు సిసిలీదేశముకొరకగు యుద్ధమయ్యెను. కార్తేజివారికి అప్పటికి బలవత్తరమై అయిదేసి కొయ్యలమర్చిన గొప్పయుద్ధనావలు సముద్రసౌకర్యమునుండెను; అంతకు గతించు శతాబ్దములు పూర్వము సలమిస్ యుద్ధమునాటికి యుద్ధనావలకు మూడేసి తెడ్లుమాత్రముండినవి. రోమనుల కప్పటికి నౌకానుభవములేదు; కాని వా రద్భుతకృషితో కార్తేజివారికన్న ఎక్కువఓడలగట్టి, వాటిని గ్రీకునావికులచే నడిపించిరి. మరియు రోమనులు క్రొత్తగా పెద్దకొక్కెములుగల ఇనుపలంగరులు పెద్దపెద్ద పలకలు తెచ్చిపెట్టి, నౌకానైపుణ్యములేని లోపమును దీర్చివేసిరి. కార్తేజివారు రోమను ఓడల పగులగొట్టుటకు తెడ్లను కత్తిరించివేయుటకు సమీపింపగానే, రోమనులు తమపెద్దయినుప లంగరులను కార్తేజివారి నావలపై విసరివేయుచుండిరి; వాటికొ

క్షైములలో తగుల్కొనిన కార్తేజినావలను గొలుసులతో తమయోడలవద్దకు లాగుకొని, రోమనులు తమపెద్దపల కలమీఁదుగా కార్తేజినావలపై బడిరి. (ఇది జలయుద్ధము స్థలయుద్ధముగా మార్చెను.) క్రీ. పూ. 260 లో 'మైలే' లోను, 256 లో ఎక్నమసువద్దను కార్తేజవారిట్లు పూర్తి గనోడింపబడిరి. రోమనులంతట కార్తేజివద్ద నేలపై దిగగా, వారిని మొదట కార్తేజివారు నిలిపిరి; కాని తరువాత 'పాలెర్మో' యొద్ద యుద్ధములో, కార్తేజివారిని రోమనులు పూర్తిగా నోడించి, అందు 104 ఏనుగుల బట్టుకొని, వాని తో రోములో విజయోత్సవమును జరిపిరి. తరువాత రోమనులు రెండు సారులోడిరి; కాని తిరుగ తేలుకొని, చివరకు క్రీ. పూ. 241 లో ఎగేషియను ద్వీపములయొద్ద యుద్ధములో, కార్తేజి నౌకాదళమును వారు పూర్తిగ నోడించిరి; అంతట కార్తేజివారు బలముడిగి, సంధికోరిరి. అందుపై సిరాక్యూస్ రాజ్యముగాక మిగిలిన యావత్తు సిసిలీ రోమనుల కిచ్చివేయబడెను. తరువాత నుభయులకును గృహకల్లోలములు కలిగి, రోము కార్తేజీలకు 22 యేండ్లు పరస్పరయుద్ధము లేకుండెను. ఇటలీలో గాలులు దక్షిణముగా రోముపై దాడివచ్చి, టెలమన్ వద్ద నోడింపబడిరి. ఆభయావేశములో రోమనులు తమ దేవతలకు నర

బలిగూడ నిచ్చిరి. రోమనులంతట ఆల్ప్సు కొండలవరకు గాలుల దరిమి, ఎడ్రియాటిక్ సముద్రతీరమున ఇల్లీరియా వరకు తమరాజ్యము స్థాపించిరి. కార్తేజి నగరమున అంతఃకలహములు, కార్తేజి వశమందుండిన సర్డీనియా కార్సికాలందు తిరుగుబాటును గల్గెను; అందుచే రోమనులవలె కార్తేజివారికి వెనుకటి శక్తిచేకూర లేదు. తిరుగబడిన యీ రెండు ద్వీపములను రోమనులకారణముగ నాక్రమించి, అన్యాయముగ తమసామ్రాజ్యమున గలుపుకొనిరి. ఈ అసహ్యాచర్యచే కార్తేజివారు రోషపూరితులై, స్పెయినులో తమరాజ్యమునకు తరపు సరిహద్దగు ఎబ్రొనదినిదాటి, క్రీ. పూ. 218 లో 'హానిబల్' అను యువక సేనానితో రోమకరాజ్యము పైదాడికి బయలుదేరిరి. అసహ్యతేజః శీభుడగు నీ 'హానిబల్'సేనాని స్పెయినునుండి తనకార్తేజి సేనతో ఆల్ప్సుకొండలదాటి, ఇటలీలో ప్రవేశించి, నాలుగుమరలను రోమనులపై పుకొల్పి, ఈ రెండవ ప్యూనికు యుద్ధమును ఇటలీలోనే పదునైదేండ్లు సాగించెను; 'ట్రాసిమిర్' సరస్సువద్దను 'కేనే' వద్దను అతడు రోమనుసేనల పూర్తిగా నోడించి, వారికి విశేష నష్టము గలుగజేసెను. ఇటలీలో నాప్రచండ సమరమున రోమను సేనయోధియు నావీరుని యెదుట నిలిచి యాఘాటినెదుర్కొన లేకుండెను.

కాని ఒకరోమను సేన సముద్రముపై ఫ్రాన్సులోని 'మార్షెలు' పురమువద్దదిగి, హానిబలుకు స్పెయినుకు రాకపో కల నరికట్టెను. కోటముట్టడికి వలయు పరికరములు లేనందున, హానిబలు రోము నగరిని బట్టుకొనలేక పోయెను. ఇంతలో కార్తేజివారి స్వదేశములో 'న్యుమిడియను'లను తెగవారు తిరుగుబాటొనర్చిరి; మరియు, ఒకరోమను సేన సముద్రముపై వచ్చి, ఆఫ్రికాలోదిగి, కార్తేజనే ముట్టడించెను; అంత, కార్తేజివా రాత్మరక్షణ జేసుకొనవలసి వచ్చెను. ఆనగరమునొద్ద క్రీ.పూ. 202 లోజరిగిన'జామా' యుద్ధమున, జ్యేష్ఠ 'సిఫియో అఫ్రికానసు' నడిపిన రోమను సేనలచే హానిబలు తమజీవితపు ప్రధమపరాజయ మొందెను: గామాయుద్ధముతో రెండవ ప్యూనికు యుద్ధమంతమయ్యెను; ఆసంధిచే కార్తేజివారు తమస్పెయిను రాజ్యమును యావత్తు నౌకాదళమును చాలద్రవ్యమును నష్టపరిహారముగా రోమనుల కిచ్చుకొనిరి; అంతేగాక, తమ నాయకుడగు 'హానిబలు'ను రోమనులు కసిదీర్చుకొనుటకై రోమనుల కొప్పగించుట కొడంబడిరి; కాని 'హానిబలు' ఎట్లోతప్పించుకొని, ఆసియాకు పారిపోయి, తరువాత కొంతకాలముకు తననిర్దయశత్రువులగు రోమనుల పాల బడకుండ, విషముద్రావి మరణించెను. అంత సర్వామును

క్రీ. పూ. 150 ప్రాంతమున రోమకసామ్రాజ్యము—దానిమిత్రమండలి



గోల్పోయి నిర్వీర్యమైన కార్తేజియు, రోమును, 56 సంవత్సరములు సంధి పాలించెను. ఇంతలో చెదిరిపోయి తగవులు పడు చుండిన గ్రీసును గూడ రోమనులు తమ సామ్రాజ్యమున గలుపుకొని, ఆసియా మైనరులోనికి దండయాత్ర చేసి, అచ్చటి 'లిడియా' దేశమందలి 'మెగ్నీషియా' వద్ద, సెల్యూకసు వంశీయుడగు మూడవ అంటియోకసు నోడించిరి. అప్పటికింకను టాలమీల పాలనక్రింద నున్న ఈజిప్టు, పెర్గమం, చాలవరకు ఆసియామైనరు, వాటిలోని చిన్న చిన్న రాజ్యములును, రోమనుల మిత్రులను పేర సామంత రాజ్యము లాయెను.

పరాజితులై దుర్బలులైన కార్తేజీయులు మరల తమ పూర్వైశ్వర్యము మెల్లగా జేకూర్చుకొనుచుండిరి. దానిని సహింపక, రోమనులు క్రోధపరవశులై, లేనిపోని కారణములగల్పించి, క్రీ. పూ. 149 లో కార్తేజిని ముట్టడించిరి. కార్తేజిమహాధైర్యసాహసములతో చాలకాల మెదిర్చి, క్రీ. పూ. 146 లో పట్టుబడి, ధ్వంసముచేయబడెను. రోమను లానగరవీధులలో జొరబడి, కంటబడినవారి నందరిని ఆరు దినములు హత్యజేసిరి. 2½ లక్షలజనసంఖ్యగల అమ్మహా నగరపుకోట రోమనులకు స్వాధీనమగునప్పటికి అందు 50 వేలే మిగిలిరి. వారిని బానిసలుగా రోమను లమ్మివేసి,

ఆనగరము భస్మావశేషముచేసి, దగ్ధమై నల్లబడిననేలను కూడదున్ని, అందు పైరుజల్లిరి.

ఈవిధమున మూడవ ప్యూనికుయుద్ధ మంతమొందెను. అయిదు శతాబ్దులు వృద్ధిలోనుండిన సెమిటికురాజ్యములన్నిటిలో సెల్యూకసువంశీయులనుండి విమోచనమొంది స్వదేశీయులగు మక్కేబియన్ వంశీయులపాలనలోనుండిన జూడియా అను చిన్నయూదదేశముమాత్రము స్వతంత్రపరిపాలనక్రిందమిగిలినది. అప్పటికి వారిబైబిలుగ్రంథము పూర్తియై, యూదుల ప్రస్తుత ప్రత్యేక సంప్రదాయ ముద్భవించుచుండెను. వీరిసంబంధులగు కార్తేజివారు ఫనీషనులు మున్నగువారు ఏకభాషికులగుటచే, ఉత్సాహకరములగు ఆ బైబిలు వాఙ్మయధోరణిలో యూదులతో నేకాభిప్రాయులై యుండిరి. అప్పటిప్రపంచమున చాలవరకువర్తకము పెట్టుబడి, వడ్డీవ్యాపారము, వారే సాగించుచుండిరి. సెమిటికు జాతి అణచబడినను, నశింపలేదు.

జెరూసలెము యూదమతస్థులకేంద్రముగాకున్నను, వారిసంస్కృతికెప్పుడును చిహ్నమే. అది క్రీ. పూ. 65 లో రోమనులచే పట్టుపడి, కొంతకాలము అర్ధస్వాతంత్ర్యమున సందిగ్ధముగానుండి, తిరుగబడి, క్రీ. శ. 70 లో తీవ్రయుద్ధమున రోమనులచే పట్టుబడెను. అందలిదేవాలయము నాశ

ముచేయబడెను. క్రీ. త. 132 లో మరియొక విప్లవము జరిగి, ఆనగరము మట్టముచేయబడెను. ప్రస్తుతపు జెరూసలెం పురము తరువాత రోమనులయాజమాన్యమునకనుగ కట్టబడినది. అందలి పూర్వదేవాలయస్థలమునను, 'జూపిటర్ కాపిటోలినస'ను రోమకదేవుని కొరకు గుడికట్టబడెను, ఆ పురములో యూదులు ప్రవేశింపకుండ నిషేధింపబడిరి.

రోమక సామ్రాజ్యవృద్ధి.

క్రీ. పూ. మొదటి రెండు శతాబ్దములందు రోమనులే పాశ్చాత్యలోకమున ప్రముఖులుగా నుండిరి; వీరిరాజ్యమునకును అంతకు పూర్వపు నాగరికసామ్రాజ్యములకును అనేకసంగతులందు భేదముగలదు.

రోమకరాజ్యమున కొంతకాలమువరకురాజు లేడు. ఈరాజ్యము జయశీలుడగు నొక మహానాయకుడు స్థాపించినదికాదు. ప్రజాసత్తాకసామ్రాజ్యము లంతకుపూర్వము నుండినవి. పెరికిల్సుకాలమున, కొన్నిమిత్రసామంతరాజ్యములపైన, ఆథెన్సువారధికారులై యుండిరి. ఇట్లు రోముతో తీవ్రయుద్ధమారంభించు కాలమునకు, సర్డీనియా, కార్సికా, మొరాకో, ఆల్జియర్సు, ట్యూనిస్ దేశములపైనను, స్పెయిన్ సిసిలీలంలో చాలవరకును, కార్తేజివారు పాలించుచుండిరి. కాని యంతటితో నశింపక మార్పునొందుచు వచ్చిన మొదటి ప్రజాసత్తాకరాజ్యము రోమనులదే.

ఈనూతనరాజ్యపు కేంద్రము మెసపొటేమియా ఈజిప్టుప్రాంతముల ప్రాచీనసామ్రాజ్యస్థలములకు పశ్చిమమున దూరమందుండెను; ఆప్రాంతముల నూతనరాజ్యములను రోమనులు నాగరికతలోనికి తేగల్గిరి.

రోమనుల యధికారము మొరాకోకు స్పెయినుకు వ్యాపించుటయేగాక, వాయవ్యదిశలోని ఫ్రాన్సు, బెల్జియము దేశములకును, ఇంగ్లాండుకును, మఱియు ఈశాన్యమున హంగరీ దక్షిణమున రష్యాదేశములవరకును గూడ, ఉండెను. అయితే దక్షిణ ఆసియాయును పర్షియాయును రోము కతిదూరమున నుండుటచే, రోమనులా ప్రాంతముం దధికారము చేయలేదు. రోమకసామ్రాజ్యమున ఆర్యజాతివా రనేకు లుండిరి. కొలదికాలముననే గ్రీకులోకమంతయు నందు జేరెను. వెనుకటి సామ్రాజ్యములకన్న సెమిటికు జాతీయు లిందు చాలతక్కువ.

పారసీ గ్రీకురాజ్యముల కతిశీఘ్రముగ గలిగిన దురవస్థలో పడక, రోమకరాజ్య మనేక శతాబ్దములు వృద్ధినొంది యుచ్ఛదశలో నుండెను. మీడుపారసీకరాజు లొకతరములోనే బాబిలను నాగరికతలో నిమగ్నులై, రాజరాజబిరుదమువహించి, దేవాలయాధికారమును గురుత్వమును తమపై బెట్టుకొనిరి; అలెగ్జాండరు అతనిమతగురువులు నాటినే ఆప్రాంతీయ సంస్కృతిలోబడిరి. సెల్యూకసు వంశీయులును నెబూకడ్ నెజ్జారునే యనుకరించిరి; సుమేరియనులను జయించిన సెమిటికుపాలకులవలెనే, వీరందరును తమతమ ప్రాంతీయ నాగరికతలలో లీనులైరి; కాని

రోమనులు మాత్రము తమ కేంద్రమునుండియే పాలించుచు, కొన్ని శతాబ్దములవరకు తమ ప్రాచీన న్యాయశాస్త్రమునే అనుసరించిరి. క్రీ. పూ. రెండు మూడు శతాబ్దములక్రింద తమతోడిజాతివారగు గ్రీకుల మనోభావములు మాత్రమే రోమనుల కలవడెను. ఆర్యపద్ధతిని సామ్రాజ్యపాలన మొదట రోమనులే జరిగించిరి. ఈనూతనపద్ధతి అర్యులప్రజాతంత్రరాజ్యమును విస్తరింపజేసెను.

ప్రత్యేకధాన్యదేవతల యాలయముచుట్టు పెరుగు రాజధానీ నగరమున వ్యక్తివిజేతలు పాలించు పూర్వపు పద్ధతి రోముకు వర్తింపదు. గ్రీకుదేవతలవలె రోమనుదేవతలును మానవప్రకృతిగలిగి,అమృతత్వమును బొందినవారు. పెట్రీషియను కులీనులుకొందరు భగవదవతారముగ భావింపబడిరి. రోమనులకును జంతుబలిగల యజ్ఞములును, ఒకప్పు డనిష్టకాలమునను నరబలి నిచ్చుటకూడ, ఉండెను; దీనినివీరు ఘూర్ణమవర్ణులగు ఎట్రస్కనులనుండి గ్రహించి యుందురు. గాని రోమకరాజ్యము ఉన్నతదశలో నుండువరకు, గుడులు గురువులు రోమకచరిత్రమున ముఖ్యులు కాలేదు. రోమకసామ్రాజ్యము ముందుగా నుద్దేశింపబడక, దానంతట క్రమముగా పెరిగెను. ఇంచుమించు హఠాత్తుగనే రోమనులు సామ్రాజ్యపాలకులైరి;

అదిచివరకు జయప్రదము కాలేదు; ఆపరిపాలనాపద్ధతి క్రమక్రమముగా ప్రతిశతాబ్దములోను మారుచు, చివరకు పూర్తిగా భగ్నమయ్యెను.

వంగదేశమందును మెసపొటేమియాలోను ఈజిప్టులోను వేయేండ్లకన్న, రోమకసామ్రాజ్యమున నూరేండ్లలో నెక్కువమార్పుగలిగెను. ఇట్టినిరంతరపుమార్పుచే, ఆపాలనపద్ధతి స్థిరతతప్పెను. ఇట్లుసమగ్రమైపోయిన లోకపాలన కళారహస్యములనే, నేను యూరపియనులు అమెరికనులు సాధింపబూనినారు. రోమకరాజ్యపాలనమున రాజకీయముగనే గాక సాంఘికనైతికవిషయములగూడ గొప్పమార్పులు కల్గెనని చరిత్రపాఠకులు గ్రహింపవలెను.

మెకాలే "లేస్ ఆఫ్ ఏన్షియంటురోమ్" (ప్రాచీనరోమగీతములు) మొదటి కేటో సిపియోలు జూలియస్ సీజరు డయోక్లిషన్ కాన్‌స్టెంటైనుల వృత్తాంతములు, జీవితకథలు, ఉపన్యాసములు, ద్వంద్వయుద్ధములు ఇత్యాదులన్నిటిని కలగాపులగముజేసి రోమకరాజ్య మత్స్యదానము ఘనము అనుభావమును చిత్రించుచుందురు, 11 వ శతాబ్దపు విలియంవిజేతకాలపు లండనుకును ప్రస్తుత లండనుకును గలభేదముకన్న నెక్కువభేదముగల పరిస్థితులనుండి గ్రహించి అతికిన యీచిత్రాంగములను వాటిసవ్య

స్థలములంపుంచి జూచినచో, రోమక సామ్రాజ్యము మహాఘన మనుభావ మసంబద్ధమని తెలియగలదు.

రోమకరాజ్యవ్యాప్తిలో నాలుగంకములుగలవు. క్రీ. పూ. 390 లో గాలులు రోము ముట్టడించుట మొదలు మొదటిప్యూనికు యుద్ధమంతమైన క్రీ. పూ. 240 వరకు మొదటిది; ఇదిప్రజాసత్తా సమన్వయాంకము; రోముచరిత్రలోనిదియే స్వరూపానుగుణమై యుత్తమమైనది. పెట్రీషియనులకు ప్లెబియనులకు జరిగినచిరకాలసంఘర్ష మీకాలమున సమాప్తముగావచ్చెను; ఎట్రుస్కనులప్రమాదము గడచిపోయెను; జనులలోనెవ్వరు నతిధనికులుగాని అతిదరిద్రులుగాని కాక, చాలవరకు ప్రజాహితపరులై యుండిరి.

ఇది 1900 కు బూర్వపు దక్షిణాఫ్రికా బోయరుల రిపబ్లికును 1800 కు 1850 కు మధ్యకాలపు ఉత్తరమెరికారాజ్యముల సంఘమును బోలి, స్వతంత్రులగురైతుల ప్రజాసత్తాక ప్రభుత్వముగనుండెను. ఈయంకప్రారంభకాలమున నిది యిరువదిచతురపుమైళ్ళ విస్తీర్ణమగు చిన్నరాజ్యము; తమతోడిపొరరాజ్యములతో బోరాడినను, వాటినాశముగోరక వాటిమైత్రికై యత్నించెను.

శతాబ్దులకొలదియంతఃకలహములచే రోమనులకు సామరస్యస్వభావ మలవడెను. విజితపురములలోగూడనీ

త్వమేగలిగి, రోమకరాజ్యపాలనలో ఎన్నికహక్కుగలిగియుం డెను. మరికొన్ని పురములవారు స్వతంత్రులై రోమనులతో పరస్పరవివాహవ్యాపారములు చేసికొనుచుండిరి.

యుద్ధావసరమునుబట్టి ముఖ్యస్థలములందు పౌరజను లే రక్షకసైనికులైయుండిరి. జయించిన దేశములందు గూడ కొన్నిహక్కులతో వలసగ్రామము లేర్పడెను. సరిక్రొత్త రాస్తాలు నిర్మింపబడెను. అందుచే నాటిభాష, సంస్కృతి, దేశమంతటనూ వ్యాపించెను.

క్రీ. పూ. 89వ యేట, ఇటలీదేశస్వతంత్రజనులంద రును రోమనుపౌరత్వపుహక్కును బొందిరి. క్రమేణ రోమక సామ్రాజ్యమంతయు నేకనగరముగా వ్యాపించినట్లాయెను.

క్రీ. శ. 212 లో సామ్రాజ్యపు స్వతంత్రజనులంద రికి పౌరత్వపుహక్కులొసగబడెను. అందుచే అట్టివారంద రు రోముచెళ్ళి ఆపురసభలో వోటుచేయవచ్చును. రాశ పోకలుగల నగరములకును అనేక దేశముల జనులకును గూడ పౌరత్వపుహక్కునిచ్చుట రోమనులు వ్యాపించుట కుచేసిన ప్రత్యేకయుక్తి. ఓడినదేశముల ఆచారములవి జేత లవలంబించి వారిలో కలిసిపోక, పరాజితులే విజేతలలో కలసిపోయిరి.

కాని మొదటి ప్యూనికుయుద్ధము సిసిలీ విజయము తరువాత, ఇదివరలోని సమన్వయముతోబాటు, ఇంకొకపద్ధతి యారంభించెను. పరాధీన దేశమైన సిసిలీని రోమనులు తమ సొత్తుగనెంచి, అతిఫలవంతమగు నాదేశపునేలను, శ్రమజీవులగు నాదేశీయులను, రోమకసంపత్తివృద్ధికై స్వలాభనిమిత్తము వినియోగించుచుండిరి.

కాని ఈయైశ్వర్యము చాలవరకు పెట్రీషియనులకును ప్లెబియనులలో ప్రధానులకును మాత్రము చేరుచుండెను. యుద్ధములచే విదేశీయులు చాలమంది ఖైదీలై బానిసలగుచుండిరి. మొదటిప్యూనికుయుద్ధమునకుపూర్వము ప్రజలలో చాలమంది స్వతంత్రకర్షకులుగ నుండిరి. వలయునపుడెల్ల రోముతరపున పోరుటకు వారికిహక్కు-బాధ్యతలుండెను.

వీరుయుద్ధమునకై దేశాంతరగతులైనపుడు, వారిపొలములు ఋణగ్రస్తములయ్యెను. శ్రీమంతులు పెద్దభూములలోస్వంతకమతముబెట్టి బానిసలచే సాగుచేయింపనారంభించిరి. పౌరయోధులు రణమునుండిరాగా, తమపంటకు ఇటలీసిసిలీలలో శ్రీమంతుల కమతపు భూములందు దాసులచే పండించిన చౌకపంటతో పోటీకలిగెను. కాలపరిస్థితులుమారి, రిపబ్లికు రూపమేమారెను. సిసిలీ రోముకు

పరాధీనమగుటయేగాక, సామాన్యప్రజలు భాగ్యవంతులగు పెట్టుబడిపెట్టు పుంజీపతులకో, పోటీదారులకో, లోబడవలసివచ్చెను. ఇట్లు రోమకరాజ్యమున సాహసిక శ్రీమంతుల కాలమనదగిన రోమన రంగ మారంభించెను. కర్షకయోధులగు రోమకులు స్వపరిపాలనమున రోమనుంల యేండ్లు పోరాడి, దానిని సంగ్రహించిమాత్ర మనుభవించిరి; మొదటి ప్యూనికు యుద్ధముచే వారిశక్తి యుడిగి, ఆస్వాంతహక్కులుకూడ పోయెను.

వారి ఎన్నికహక్కులవలని లాభముగూడ పోయెను. రోమకరాజ్యమున రెండు పాలక సంఘము లుండినవి. అందు మొదటిది సెనేటు అనబడు శిష్టసభ; అందు శ్రీమంతులు, తరువాత అన్ని బాపతుల ప్రముఖులు, సభ్యులుగ నుండిరి. వారు కాన్సలులు సెన్సరులుఅను ఉన్నతోద్యోగులచే మొదట నియుక్తులైరి. ఇప్పటి బ్రిటిషువారి ప్రభుసభవలె, అందును గొప్ప భూస్వాములు రాజకీయ నేతలు వర్తకప్రముఖులు సభ్యులైరి. అమెరికనుసినేటుకన్న అంగ్లేయుల ప్రభుసభతోనే దీనికెక్కువ పోలిక. ప్యూనికుయుద్ధకాలము మొదలు మూడుశతాబ్దులు, ఈసభ రోమనుల రాజకీయ పరిజ్ఞానముకు భావములకు కేంద్రమైయుండెను. రెండవది ప్రజాసభ; ఇందు రోమనుపౌరులందరును సభ్యులు. రోమక

రాజ్య మిరువది యేండ్ల విస్తీర్ణమైనపు డట్టిసభ పీలుగానుం డెను. వారును యితర దేశములునుగూడ రోమకపౌరులైనపుడు, ఈతోంబసభ సరిగా పనిచేయుట అసాధ్య మయ్యెను. పురమందిరమునుండి రోముప్రాకారమునుండి ఆసభజరుగునని ప్రకటింపబడి సభకూడగనే, అందు రాజకీయభ్రష్టులు బస్తీలోని చిల్లరమూక హెచ్చుగా పోగగుచుండిరి. క్రీ. పూ. నాల్గవశతాబ్దపు ప్రజాసభ సామాన్యజనుల కష్టసుఖములను సక్రమముగా జర్చించి ప్రతిపాదించుచు, సినేటుసభను హద్దులో నుంచుచుండెను. ప్యూనికుయుద్ధాంతము కీసభ ప్రజాశక్తిశూన్యమై, నిస్సత్వమాయెను. అందుచే నాయకుల నిరంకుశత అధికమయ్యెను. రోమకప్రజాతంత్రమున ప్రతినిధిప్రభుత్వపద్ధతి ఎన్నడును లేదు. పౌరులయుద్దేశముల దెలుపు ప్రతినిధుల పౌరులెన్నుకొనవలెనని రోమనులకు తోచలేదు; ఇది ముఖ్యవిషయము. అందుచే రోమనుల ప్రజాసభకు అమెరికనుల ప్రతినిధిసభతోను, ఇంగ్లీషు కామన్సుసభతోను, పోలికలేదు. శాస్త్రరీత్యా పౌరసభయయినను క్రియలో నది యెంతమాత్రము గణ్యముకాలేదు.

అందుచేత రెండవప్యూనికుయుద్ధముతరువాత, సామాన్యరోమనుపౌరుడు చాలహీనస్థితిలో బడి నిర్ధనుడై,

తరుచు తనపొలమును గోల్పోయి, బానిసలపోటీలచేవృత్తి హీనుడై, తనకష్టముల దీర్పదగు రాజ్యాధికారము లేక, అల్లాడుచుండెను. పరిపాలనలో హక్కు లేని ప్రజలు తమ భావము ప్రభువులకు నాయినట్లు చేయుటకు—సమ్మె, తిరుగుబాటు—ఈ రెండే సాధనములుగలవు. క్రీ.పూ. మొదటి రెండుశతాబ్దులలో, తిరుగుబాటులు జరిగి, నిరుపయోగము లగుచుండెను. ఆకాలపు తీవ్రసంఘర్షము, శ్రీమంతుల కమతముల విడగొట్టి పౌరులకిప్పించు యత్నము,జనుల ఋణవిముక్తియత్నము, మొదలగువానినిగూర్చి, ఈక్లుప్తచరిత్రమున వివరింపవీలులేదు. దేశమునవిప్లవములు అంతఃకలహములు జరిగెను. క్రీ. పూ. 73 లో స్పార్టకసు నాయకత్వమున బానిసలందరు తిరుగబడిరి; ఇటలీప్రజల బాధ యధికమయ్యెను. బానిసలలో కొందరు ద్వంద్వయుద్ధనిపుణులగుటచే, అది కొంతకార్యకారి యయినది. చల్లారియుండిన "వెసూవియస్"అగ్నిపర్వతపుముఖములోనుండి, స్పార్టకసు రెండేండ్లు ప్రభుత్వము నెరిపెను; గాని చివరకు విప్లవములొంగెను; క్రాంతికారు లతిక్రూరముగ హింసింపబడిరి; స్పార్టకసుఅనుచరులారువేలమంది రోమునుండి పోవుదక్షిణాపథమగు 'అపియన్ వే' వెంట కొరత వేయబడిరి. ఇట్లు తమ్ముపరాధీనులజేసిన ఆనూతనసంస్థల

ధాటికి ప్రజలు నిలువలేరైరి. కాని యీబీదలనణచిన శ్రీమంతులే బీదలపైనను తమపైనను గూడ యధికారులు కానున్న మహాసేనలప్రాబల్యముకు కారకులైరి.

రెండవప్యూనికుయుద్ధకాలమువరకు స్వతంత్రకర్షకులే సైనికులై, అశ్వికులుగనో పదాతులుగనో యుద్ధముజేసిరి. సమీపమందు యుద్ధములు జరుగునపుడు ఈపద్ధతి సరిపోయెను. కాని యన్యదేశములందు దీర్ఘయుద్ధముకాపౌరసేనాపద్ధతి పనికిరాలేదు. ఇదిగాక బానిసల పెద్దకమతములు హెచ్చి, వెనుకటిపరిస్థితులు మారెను. స్వతంత్రకృషీవలజాతి క్షీణించెను. అంతట మారియసను ప్రజానాయకు డొకక్రొత్తపద్ధతి తెచ్చెను. కార్తేజి నాశమైన మీదట, ఉత్తరాఫ్రికాప్రాంతమున న్యూమీడియాయను మోటుజనులరాజ్య మేర్పడెను. దీనిరాజగు జుగుర్తాతో రోమకోద్యోగులకు వైరముకలిగెను. అతనిగెల్చుటకు వారు ముప్పతిప్పల బడిరి. రోముకపఖ్యాతితెచ్చిన యీ యుద్ధమంత మొందింప ఆయధినివేశమున మారియసు కాంసలు అనగా ప్రధానిగా జేయబడెను. ఈతడు జీతములిచ్చి, యోధులచక్కగతరిఫీయతుచేసి, ఆసేనతో జుగుర్తానోడించి, ఆతనిసంకెలలతో క్రీ. పూ. 106 లో రోముకు పట్టితెచ్చెను. కాని మారియసు, తన యుద్యోగకాలము

దాటినను, ఆనూతనసేనల సహాయమున చట్టమునకు భిన్నముగా కాంసలుపని చేయుచునేయుండెను; ఆతని నెవరును వారింపలేరైరి.

మారియసుతో రోమకరాజ్యపరిణామమున సేనాని ప్రాబల్యమనదగిన మూడవయంక మారంభించెను. అప్పటి నుండి జీతపుసేనల నాయకులు సామ్రాజ్యాధికారమునకై కలహ మారంభించిరి. ఆఫ్రికాలో మారియసుక్రింద సహాయసేనానిగా నుండిన కులీనసంఘీయుడగు "సల్లా"కు మారియసుకు పోటీవచ్చెను; వారు తమతమ ప్రతికక్షుల బలవంతముగా జంపించిరి. వేలకొలది జనులాగంతకులచేబడి వధింపబడిరి; వారిభూము లమ్మివేయబడెను. ఇట్టి సేనానుల ఘోరసంఘర్షము స్పార్టకసువిప్లవము గడువగనే, 'లుకుల్లసు' 'పాంపే' 'క్రాససు' జూలియసు సీజరు' అను సేనానులు రాజ్యాధిపత్యముకై కలహించిరి. స్పార్టకసు నోడించినది క్రాససు. లుకుల్లసు ఆసియామైనరు జయించి, ఆర్మీనియాకు వెళ్ళివచ్చి శ్రీమంతుడై, వ్యవహారసంబంధము మానుకొనెను. క్రాససు ఆసియాలో పర్షియాపై దండెత్తి, అందుపార్థియనులచే నోడి, హతుడయ్యెను. పాంపే సీజరుతో చాలకాలము పోరి, క్రీ. పూ. 48 లో సీజరుచే నోడింపబడి, ఈజిప్టులో హతుడయ్యెను; ఇట్లు సీజరు రోమక లోకమున సర్వాధికారియాయెను.

జూలియసుసీజరు కతని గుణప్రాముఖ్యములకన్న నధికఖ్యాతిగల్గెను. అతనినొక పురాణపురుషునిగ భావింతురు. మూడవదగు సైనికాంకమునుండి, నాల్గవదగు సామ్రాజ్యాంకములోనికి మార్పు నాతడు గల్గించెను. ఆర్థిక రాజకీయములందు మహాకోలాహలము కలుగుచు, అంతర్యుద్ధములు జరిగి, సంఘము విపర్యస్తమగుచున్నను, రోమకరాజ్యము క్రీ. త. 100 వరకు ఇంకను వ్యాపించెను. రెండవప్యూనికుయుద్ధము స్పార్టకసుతిరుగుబాటు మారియసుసేనల పునర్నిర్మాణము జరుగువరకు, ఈవ్యాప్తి తగ్గియుండెను. ఇప్పటిఫ్రాన్సు బెల్జియందేశములగు గాలులో సేనానియైన జూలియస్‌సీజరు ఖ్యాతి సంపాదించెను. ఉత్తరఇటలీని కొంతకాల మాక్రమించి ఆసియామైనరుపై దాడివెడలి గలేషియను లనుపేర నందువసించినగాలులబోలు కెల్టికుతెగవారే ఈగాలులో నుండిరి. గాలులోనికి దండయాత్ర జేసిన జర్మనుల సీజరు తరిమి, ఆదేశమును తను రోమకరాజ్యమున చేర్చెను. అతడు రెండుసారులు డోవరుజలసంధి దాటి, ఇంగ్లండులోనికి గూడ క్రీ. పూ. 55—54 లో వచ్చెను; కాని దానిని స్థిరముగ జయింపలేదు. ఈలోగా పాంపే లోగడ తూర్పున కాస్పియను సముద్రమువరకు లోబడినప్రాంతములందు రోమకుల

బలము వృద్ధిచేయుచుండెను. క్రీ. పూ. మొదటిశతాబ్దపు మధ్యకాలమున, సినేటుసభయే కాన్సలులను ఇతరోద్యోగులను నియమించి, అధికారము నిచ్చుచు, సేనలను పాలించుచుండెను. రోమను ప్రజాపాలనపు ఉన్నతసంప్రదాయముల గాపాడుటకై, సిసిరో మొదలగు కొందరు రాజ్యతంత్రజ్ఞులు శ్రమపడుచు, దానిచట్టముల మన్నింపజేయుటకు యత్నించుచుండిరి. గాని స్వతంత్రరైతులతో బాటు ఇటలీపౌరత్వశక్తిగూడ నశించిపోయెను. అందిపుడు స్వేచ్ఛాజ్ఞానమే లేనిదాసులు, నిరుపేదలు, మిగిలిరి. సినేటులోని ప్రజావాదులకు ప్రజలలో పట్టుబలము లేదు. వీరికి పోటీదారులై భీతిగొల్పుచున్న మహాయోధులకు గొప్పసేనాబలముండెను. సినేటుతో సంప్రదింపకయే, క్రాసస్ పాంపే సీజరు మొదటి 'ట్రయాంవిరేటు' (త్రిత్రయము) వారు సామ్రాజ్యపాలనము తమలోతాము పంచుకొనిరి. తరువాత పార్థియనులచే దూరస్థలమగు కార్హే వద్ద క్రాసెస్ చంపబడగా, పాంపే సీజరులలో కలహము కలిగెను. పాంపే ప్రజాసత్తాకపక్షము వహించెను; చట్టమును సినేటుఆజ్ఞను ధిక్కరించిన నేరముకు సీజరును విచారణ చేయుటకు శాసనముచేయబడెను. సేనాని తనయధికార రాష్ట్రపు హద్దును దాటి ఆప్రాంతపుసేనల నితరప్రాంతము

లకు దెచ్చుట నేరమగును; సీజరుపాలనలోని గాలురాష్ట్ర ముకు ఇటలీకి మధ్యసరిహద్దు "రూబికన్" నది; చివరకు సీజరు తెగించి, క్రీ. పూ. 49 లో రూబికన్‌నది దాటి, పాంపేయధీనమగు రోముపై దాడివెడలెను. యుద్ధాపాయసమయమం దొక్కనినే డిక్టేటరుగా, అనగా సర్వాధికారిగా, యెన్నుకొనుట రోములో సంప్రదాయసిద్ధము. పాంపేనుజయించి, సీజరు మొదట పదేండ్లును, తరువాత క్రీ. పూ. 45 లో యావజ్జీవమును, సర్వాధికారిగా జేయబడెను. అనగా సామ్రాజ్యముకు సీజరు యావజ్జీవప్రభువయ్యెను. అతనిని రాజుగాజేయదలచిరి; కాని 5 శతాబ్దముల క్రిందట ఎట్రూస్కనుల నోడించినప్పటినుండి, రాజశబ్దము రోమనుల కసహ్యముగ నుండుటచే, రాజబిరుదమును సీజరు నిరాకరించెను; సింహాసనము రాజదండము మాత్రము స్వీకరించెను. పాంపేనోడించి,సీజరు ఈజిప్టువెళ్ళి, అచట టాలమీవంశపు దేవాంశభావితయగు క్లియోపాట్రా రాణిని ప్రేమించెను. ఆవలపుచే నాతనిమతి తిరిగిపోయెను. ఆతడు రోముకు తిరిగివచ్చినపుడు, దేవాంశరాజత్వపు ఈజిప్టుసంప్రదాయమును రోములో ప్రవేశింపజేసెను. అతనిప్రతిమ గుడిలోనుంచబడి "అజేయదేవునికి" అని లిఖింపబడెను. రోములో నశించిపోవు ప్రజాస్వామ్య

భావము కడసారి అకస్మాత్తుగా జ్వలించెను, సినేటుమందిర మున తన ప్రత్యర్థి అగు పాంపే ప్రతిమవద్ద సీజరు హఠాత్తుగా నిహతుడయ్యెను. ఇట్టివ్యక్తుల దురాశలు కలహములు 13 యేండ్లు జరిగి, లెపిడస్, మార్కుసంటనీ, ఆక్టేవియను సీజరు, అను సేనానులు రెండవత్రితయముస్థాపిరి. తన పిన తండ్రి (జూలియసుసీజరు)వలెనే, ఆక్టేవియను సిరదేశముగు పశ్చిమరాష్ట్రముల గ్రహించెను. క్రీ. పూ. 31 లో, తన ముఖ్య ప్రత్యర్థియగు మార్కుసంటనీని ఏక్టియంవద్ద నావా యుద్ధములో నోడించి, ఆతడు రోమకసామ్రాజ్యపు సర్వాధి కారియయ్యెను. కాని జూలియస్ వలెగాక ఆక్టేవియనుకు దేవాంశపైగాని రాజనామముపైగాని యిష్టము లేకయు, వైభవప్రదర్శనమునకు ప్రియుసియు, లేక. ఆక్టేవియను సినేటుకు రోమకు తిరుగ సర్వాధికారమిచ్చి, తాను డిక్టే టరుగా నుండుటకు నిరాకరించెను. అందుచే బాహ్యచి హ్నములకుబదులు యథార్థాధికారమునే సినేటువారత నికి కృతజ్ఞతతో నర్పించిరి.

రాజశబ్దమునకు బదులుగా, అతనికి 'ప్రిన్సెప్సు' అనగా ప్రధానియనియు, అగస్టస్ అనగా మహనీయుడనియు, పేరిడిరి. ఇట్లగస్టస్ సీజరను పేరనతడు, క్రీ. పూ. 27 నుండి క్రీ. త. 14 వరకు, మొదటి రోమనుచక్రవర్తిగానుండెను.

అతనితరువాత 14 మొదలు 37 వరకు టైబీరియసు సీజరును, ఆపైన కలిగ్యులా క్లాడియస్ నీరో మున్నగువారును, పరంపరగా పాలించిరి. క్రీ. త. 98 లో ట్రాజన్, 117 లో హేడ్రియన్, 138 లో ఏంటోనియసుపయస్, 161 నుండి 180 వరకు మార్కస్ అరీలియస్, చక్రవర్తులైరి. వీరందరు సేనాబలప్రధానులే. వీరిలో కొందరిని సైనికులు నశింపజేసిరి. రోములో క్రమముగా సినేటుసభ క్షీణించెను. ఆస్థానమును చక్రవర్తియు నతని ఉద్యోగులును గ్రహించిరి. అప్పటికాసామ్రాజ్యపు సరిహద్దు లతిదూరముకు వ్యాపించెను. బ్రిటనులో విశేషభాగమును డాసియాయనబడిన ట్రాన్సిల్వేలియాయు ఆసామ్రాజ్యమున చేర్చబడెను. ట్రాజనుచక్రవర్తి యూఫ్రటీసునదిని దాటెను. హేడ్రియను చక్రవర్తి, చీనాలో షాంగ్టివలె, తనసామ్రాజ్యము నుత్తరజనులనుండి రక్షణకై, బ్రిటనులోను, రైనుడాన్యూబునదులకు మధ్యను, ప్రాకారముల గట్టించెను. అతడు ట్రాజను జయించిన కొన్ని దేశముల వదలివేసెను. అంతటితో రోమకసామ్రాజ్యపు వ్యాప్తి నిల్చిపోయెను.

రోము చీనాలమధ్యదేశము.

క్రీ. పూ. మొదటి రెండు శతాబ్దములలో మానవ జాతిపరిస్థితి మారెను. ఈజిప్టుమెసపొటేమియాలింకను సుభిక్షములై సమృద్ధజనములై యున్నను, వానిప్రాబల్యము తగ్గెను. ఆదేశముల పడమట క్రొత్తగా రోమకసామ్రాజ్యము, తూర్పున చీనాసామ్రాజ్యము, ప్రబలములయ్యెను. రోమకరాజ్యము యూఫ్రటీసునదివరకే వ్యాపించెను. దాని కావలిదేశము సెల్యూకసు వంశీయులనుండి తప్పి, క్రొత్త రాజులవశమయ్యెను. చీనాలో షీహ్వాంగ్టి యనునతని 'ట్సిన్' వంశముస్థానే వచ్చినహాను వంశరాజులు [illegible] ఎత్తైన పామరుకొండలకనుమలను దాటి, పశ్చిమతుర్కిస్థానమును చీనారాజ్యమున చేర్చిరి. అప్పటికే చాలదూరము వ్యాపించిన ఆసామ్రాజ్య మంతటితో నిల్చెను.

రోమకసామ్రాజ్యముకన్న చీనారాజ్య మెక్కువ విస్తీర్ణము, సమృద్ధజనము; అదిఅప్పటి సామ్రాజ్యము లన్నిటిలో గొప్పదై, ఎక్కువకట్టుదిట్టములతో నుండెను. కాని నేలపైన సముద్రముపైన రాకపోకలసౌకర్యమింకను సరిగా వృద్ధికానందున, ఈరెండుసామ్రాజ్యములకు పరస్పరము సంఘర్షము లేకుండెను.

అప్పటికొకదానిస్థితి రెండవదానికి సరిగ తెలియును. కాని పారసీకాదులద్వారాను, సముద్రపు టొడ్డుననను, ఆరెండురాజ్యములమధ్యను కొంతవ్యాపారము జరిగెను; మరియు, మధ్య ఆసియాకును భారతదేశమునకునుగూడ వాటి సంస్కృతి తగులుచుండెను. క్రీ. పూ. 66 లో పాంపే నాయకత్వమున, రోమను సేనలు అతిక్రమించిన మార్గమున బయలుదేరి, కాస్పియను సముద్రపు సామీప్యమునకు వెళ్ళెను. క్రీ. శ. 102 లో, పానిచ్ఛ అను చీనానాయకవర్తి పెద్దయాత్రసేనతో కాస్పియనుసముద్రము దాక, రోమను నాయకుల కాసంగతి తెలియజేయుమని దూతలనంపెను. కాని యూరపుకు చీనామహారాజ్యమునకు స్పష్టముగా యెరుకతో ప్రత్యక్షవ్యవహారపుసంపర్కము మొదలగుటకు నింకను గొన్నిశతాబ్దములు పోవలసియుండెను. రెండుసామ్రాజ్యముల కుత్తరదిశను మహారణ్యములుండెను. ఇప్పటి జర్మనీదేశ మాకాలమున చాలవరకు అడవి; ఆ మహారణ్యములు రష్యాలో చాలదూరము వ్యాపించెను; అందు అనేకులను గజసమములగు మహావృషభము లుండెను. ఆసియాలోని మహాపర్వతశ్రేణుల కుత్తరముగ గొన్ని యెడారులు, మైదానములు, ఇంకను పైనడవులు, మంచుగడ్డలు, ఉండినవి. ఆసియాపీఠభూమికి తూర్పునత్రికోణాకారముగ

మూడుమూలలయందేశ మున్నది. దక్షిణరష్యాలోని తుర్కీ-
స్థానము మొదలు మంచూరియావరకున్న యీశాన్యదేశము
లలో, వానకాలపు గాలివలనవర్షము ఎప్పుడును అతిసందిగ్ధము.
అప్పటికి వాన కురిసినను, మానవనివాసమునకు హానికరము;
కొన్ని యేండ్లుగా వచ్చిన బురదనేలములే, అంతలో క్షామ-
ముచే నశించిపోవుచుండును. దీని పశ్చిమభాగము అనగా
జర్మను యుద్ధభూమి పశ్చిమదక్షిణరష్యా తుర్కిస్థానము వర-
కును గోబీ ఎడారి మొదలు ఆఫ్రికాఖండలవరకునుగల
స్వదేశ మహారాష్ట్రజాతుల మూలస్థానము. తూర్పునున్న సై-
బీరియానుండి మంగోలియా ఎడారులు సముద్రములు మంగోలి-
యనులు తూర్పు కొండలు పర్వతములు అను సమీపసంబం-
ధము కలిగిన ప్రాంతములుగల మంగోలుజాతులవారి
యావాసము. ఆర్యమధ్యజనులు హిమాలయాలదాటి
వ్యాపించుచు, పశ్చిమఐరోపామధ్యధరాతీరప్రాంతముల
దక్షిణనాగరికస్థానములను చేరిరి, మంగోలుజాతులు జన-
సంఖ్యపెరిగి, చీనాలోని సమీపస్థ దేశములకు వలసకు,
జయించుటకు, వచ్చుచుండిరి. ఉత్తరప్రాంతములందు జల
సస్యసమృద్ధి కలిగినపుడు జనసంఖ్య యధికమై, తృణసస్య-
ములు లేనపుడు పశువులుగూడ వ్యాధిగ్రస్తములుకాగా,
క్షుధాతురులు పోరాడునట్టి నాజనులు బృందబృందము-
లుగా దక్షిణముగ వచ్చుచుండిరి. అప్పటి బలీయములగు

నీరెండుసామ్రాజ్యములు కొంతకాల మాయనాగరికుల నరికట్టి, అప్పుడప్పుడు వీరిని వెనుకకు తరుమగల్గినవి. ఉత్తర చీనానుండి హాణ్ వంశరాజులు మంగోలియా జయించి, చాలకాలము పాలించిరి. చీనాసైనికులు రైతులుగూడ మహాప్రాకారములదాటి, అచ్చటి పచ్చికబయళ్ళనుపయో గించుకొనుచు, అప్పుడప్పుడు తమపై బడు హూణుల జంపు చుండిరి.

అందుచే ఆసంచారులలో కొందరు అచ్చట స్థిర వాసులై కర్షకులై, చీనారాజులకు పన్నులుచెల్లించుచు, వారిలో కలసిపోయిరి. కాని మరికొంద రచ్చటినుండి, ఈశాన్యప్రాగ్దిశల కొండకనుమలదాటి, పశ్చిమతుర్కి స్థానములోనికి బోయిరి.

క్రీ. పూ. 200 మొదలిట్లు మంగోలు ఆశ్వికులు పడమరగాజని, అచ్చటి ఆర్యజనులపై నొత్తిడిచేయగా, ఆర్యులు రోమనుసరిహద్దులపై నొత్తిడిచేసి, సందుదొరికి నపుడారాజ్యములోనికి జొరయత్నించుచుండిరి. మంగోలి యను మిశ్రితులగు సిథియను పార్థియనులు క్రీ. పూ. మొదటి శతాబ్దమునకు యూఫ్రటీసునదివరకు వచ్చి, అచ్చట తూర్పున పాంపేమహాశయునితో యుద్ధముచేసి, సెల్యూకసువంశరాజ్యమును తప్పించి, అర్సకిడ్ వంశమును పార్థియను వంశమును స్థాపించిరి.

కాని క్షుధాతురులగు నీసంచారి జనులిట్లు తూర్పు పడమరలందలి బలీయమగు చీనారోమను రాజ్యములపై కి వెళ్ళుటకన్న, మధ్యఆసియాలోనుండి ఆగ్నేయమూలగా కైబరు కనుమద్వారా, భారతదేశములోనికిని వచ్చుటసులభ మయ్యెను. తెగతెగగా వీరువచ్చి, పంజాబుద్వారా భారతమైదానములోనికి చొరబడి, లూటీచేసి, చాల నష్టము కల్గించుచుండిరి. అశోకచక్రవర్తి స్థాపించిన సామ్రాజ్యము నామావశేష మయ్యెను; కొంతకాలము హిందూదేశ చరిత్ర మంధకారమయమయ్యెను. దాడివచ్చిన వారిలో నొకభారతీయసితియను జాతివారగు కుషాన్ రాజవంశము వారు కొంతకాల ముత్తరహిందూదేశమును పాలించి, కొంతశాంతిని గల్గించిరి. ఈదండయాత్రల నేకశతాబ్దము లుజరిగెను. క్రీ. శ. 5 వ శతాబ్దములో చాలకాలము యత్నలెట్లను శ్వేతహూణులు భారతదేశపు చిన్నచిన్న రాజులపై పన్నులు వసూలుచేయుచు, భయంకరులై భారతదేశముకు చాలహాని గల్గించిరి. †

† 29 వ అధ్యాయముచివర టిప్పణి చూడుడు. ఇప్పుడు పంజాబులోనున్న జాటులు, కొన్ని రాజపుత్రజాతులు, మాంవ్యాగు గుజరాతుల కొన్నివర్తకజాతులు, ఈహూణ సిథియన్ కుషాను తెగల వంశులవంశీయులని, అప్పటినుండి భారతీయులైనారని, కొందరు విద్వాంసుల అభిప్రాయము.

క్రీ. త. రెండవశతాబ్దమున రోమను చీనాసామ్రాజ్యములలో అతితీవ్రమగు మహావ్యాధి వ్యాపించి, రోము చీనాసామ్రాజ్యముల దుర్బలముచేసెను. అప్పటినుండి వారు సంచారులదెబ్బ తిరిగి తట్టుకొన లేకపోయిరి. ఆవ్యాధి చీనాలో 11 ఏండ్లు చెలరేగి, సంఘమును కల్లోలపరచెను. అప్పుడు హాన్ రాజవంశ మంతరించి, చీనాలో పరస్పరవిభేదములు అల్లరి ప్రారంభించెను. ఇటినుండి క్రీ. త. 7 వ శతాబ్దపు టాంగ్ రాజ వంశపాలనవరకు, చీనా కోలుకొనలేదు. ఆసియానుండి ఆమహామారి యూరపుకువ్యాపించి, రోమక సామ్రాజ్యములో క్రీ. త. 164 నుండి 184 వరకు చెలరేగి, ఆసామ్రాజ్యమును పిప్పిచేసెను; అంతట రోమకరాజ్యపు జనసంఖ్య, పాలనశక్తిగూడ, క్షీణించెను. సరిహద్దుప్రాంతమప్పటినుండి ఇతరుల కచ్చటచ్చట సందునిచ్చెను. స్వీడనుదేశములోని గాత్ లండునుండి మరలివచ్చిన గాత్తులను ఒకకొత్త ఆర్యజాతివారు రష్యాలోనుండి వాల్గానదీప్రాంతములకును, అచ్చటినుండి నల్లసముద్రమువరకునుపోయి, సముద్రయానమునేర్చి, ఓడదొంగలైరి. 2 వ శతాబ్దాంతముకు హూణులు పడమటివైపుజేసిన యొత్తిడి వీరును పొందియుండురు. 247 లో, ఈగాత్ జనులు దాడివెడలి, డాన్యూబునది దాటి, ఇప్పటి సెర్వియాదేశమున నొక

యుద్ధమున డెసియస్ చక్రవర్తి నోడించి, చంపిరి. 236 లో, 'ఫ్రాంకు'లను ఇంకొక జర్మనుజాతివారు రైనునది క్రిందిభాగమున హద్దుదాటి వచ్చిరి; 'అలెమన్ని' అను జాతివారు 'అల్సాసు' లోనికి ప్రవేశించిరి; వారిని గాలు లోని రోమనుసేన లోడించినను, బాల్కను ద్వీపకల్పమును దలి గాత్తులు విడువక ముట్టడించిరి. డేసియాయను రాష్ట్రము రోమనుచరిత్రనుండి పోయెను. రోమనుల గర్వమునకును ఆత్మవిశ్వాసమునకును భంగముకలిగి, అప్పటికి మూడు శతాబ్దములనుండి ఆవరణలేకయే భద్రముగానుండిన రోము నగరికి (ఈసంచారులదాడినుండి రక్షణార్థ) 270 275 ల లో ఆరీలియను చక్రవర్తి కోటకట్టి బలపరచెను.

మొదటిరోమకరాజ్యమున జనసామాన్యస్థితి.

రోమకసామ్రాజ్యము క్రీ. పూ. రెండుశతాబ్దములలో నిర్మితమై, అగస్టసుసీజరు కాలమునుండి రెండుశతాబ్దములు శాంతముగా భద్రముగా వృద్ధియై, అంతట అల్లరులలోబడి, విచ్ఛిన్నమాయెను; అది తెలియవలెనన్న ఆమహారాజ్యమందలి సామాన్యజనజీవితము కొంతగమనింపవలెను. అప్పటిచరిత్ర ప్రస్తుతకాలముకు రెండువేలయేండ్లలోపుది. అప్పటిరోమనుచీనాలనాగరికజీవితమిప్పటినాగరికజీవితమును గొంతవరకు పోలియుండెను. పాశ్చాత్యలోకమున నప్పటికి నాణెములవాడుక ఆరంభించెను. మతగురువులు ప్రభుత్వోద్యోగులునుగాక, ఇతరులును చాలమంది స్వతంత్రవృత్తిగలిగియుండిరి; రాస్తాలు సత్రములు ఏర్పడి, పూర్వముకన్న జనులెక్కువ స్వేచ్ఛతో ప్రయాణముచేయుచుండిరి. క్రీ. పూ. ఆరవశతాబ్దికన్న, ఇప్పటి జీవితస్వేచ్ఛ అధికమైయుండెను. నాగరికజను లంతకు పూర్వమొక ప్రాంతమందే ఉండి, అచ్చటనే జీవించుచు, ఒకేసంప్రదాయముకు లోబడియుండిరి. సంచారిజనులు మాత్రమే వ్యాపారముచేయుచు, తిరుగుచుండిరి.

కాని అప్పటిరోము చీనాసామ్రాజ్యములు శాంతములైనను, అందలి వివిధప్రాంతముల నాగరకత వేరువేరుగా నుండెను. బ్రిటిషువారి శాంతపాలనలోని ఇప్పటిభారతదేశపరిస్థితులు మిగిలిన సామ్రాజ్యముకన్న చాలభిన్నములు అట్లే ఆయాప్రాంతములందప్పుడును సంస్కృతిలోను పరిస్థితిలోను చాల భేదముండెను. ఆవిశాల సామ్రాజ్యపు రోమనుసైనికులు వలసజనులు రోమనుదేవతలనే పూజించుచు, లాటినుభాషకులై యుండిరి. కాని రోమనువ్యాప్తికి పూర్వమే ఉండిన ఆయాప్రాంతీయజనులప్పుడు లోబడినను, తమపనుల యథాప్రకారమే చేసికొనుచు, కొంతకాలమువరకైనను తమసాంప్రదాయిక దేవతలనే పూజించుచుండిరి. గ్రీసు ఆసియా ఈజిప్టులందును, గ్రీకుసంస్కృతిగల ప్రాచ్యదేశములందును, సామాన్యులలో లాటినుభాష వ్యాపింపలేదు. గ్రీకుభాషయే నిరాఘాటముగ నుండెను. "పాల్ ప్రవక్త" యని ప్రసిద్ధుడైన 'టార్ససు'పుర యూదుడగు 'సాలు' రోమకపౌరుడయ్యు, 'హీబ్రూ' 'లాటిను' కాక, గ్రీకునే మాటాడుచు, గ్రీకులోనే గ్రంథరచనచేసెను. పారసీకమున సెల్యూకసు వంశీయులగు గ్రీకులనోడించిన పార్థియనులు రోమకసామ్రాజ్యమున చేరలేదు; కాని అందును గ్రీకు మాటాడుట

మర్యాదగా నుండెను. కార్తేజినశించినను, స్పెయిను ఉత్తరాఫ్రికాలలో కొన్ని భాగములందు కార్తేజిభాషయే చాలకాలము వాడుకలోనుండెను. రోమనులకు చాల పూర్వమే నాగరికులైన 'సెవిల్' పుర్రీయులు తమకుకొన్ని మైళ్ళలోనే రోముసైనికులు వసించు'ఇటాలికా'పురముండి నను, సెమిటికు దేవతలను సెమిటికు భాషనే, తరతరము లుగా వాడుచుండిరి. క్రీ. త. 193 నుండి 211 వరకు రోమను చక్రవర్తియైన 'సెప్టిమియసుసెవరసు' స్వభాష కార్తేజిది; తరువాత నతడు అన్యభాషగా లాటిను నేర్చుకొనెను. ఆతనిసోదరి లాటిను తెలియక, తనరోమను సంసారమును కార్తేజిభాషతోనే నిర్వహించుకొనుచుండెను.

కాని గాలుబ్రిటను (ఇప్పటిఫ్రాంసుఇంగ్లండు) లలో ఇప్పటి రోమేనియాయగు డాసియాలోను, డాన్యూబునదికి దక్షిణపు హంగరీయగు పనోనియాలోను,అప్పటికిమహా నగరములుగాని నాగరికతగాని లేనందున, అచ్చటిలాటిను భాష ఆసంస్కృతి బాగుగవ్యాపించెను.అప్పటికే ఇవినాగరికములై, అందు గ్రామములు నగరములు నిర్మింపబడెను; అందు లాటిను మొదటినుండి ముఖ్యభాషగానుండి, రోమకదేవతలు, వారి ఆచారవ్యవహారములు, వ్యాపించెను. ఇప్పుడున్న రోమేనియను, ఇటాలియను, ఫ్రెంచి, స్పానిషు

భాషలన్నియు లాటినుభాషాపరిణామములే; అవి లాటిను భాషాచారవ్యాప్తికి నిదర్శనములు; చివరకు ఆఫ్రికా కావా యవ్యభాగమునగూడ చాలవరకు లాటినే వ్యాపించెను. ఈజిప్తుగ్రీసు మొదలగు ప్రాచ్యభాగము లెన్నడును లాటిను భాషులు కాలేదు; అందు ఆప్రాంతీయ సంస్కృతులే యుండెను. రోములో విద్యావంతులు గ్రీకును నాగరిక భాషగా నేర్చుకొని, గ్రీకువాఙ్మయపు ఘనతనుబట్టి, గ్రీకునే లాటినుకన్న నధికముగ నెంచుచుండిరి. ఇట్లు ఆసామ్రాజ్యపు వివిధజాతుల వృత్తిపద్ధతులును భిన్నములై యుండెను.

అప్పటి స్థిరజనులకు వ్యవసాయమే ముఖ్యవృత్తి. రోమనుస్వతంత్రకర్షకుల వృత్తిపోయెను; వ్యవసాయము దాసజనులు చేయుచుండిరి. గ్రీకుజాతులలో ఆప్రాచీనుల లలో ప్రతిస్వతంత్రపౌరుడును స్వాయముగ దున్నుచుండెను; స్పార్టాపౌరులు దున్నుట యగౌరవమని, 'హెలట్ల' ను బానిసలచే సాగుచేయించిరి. కాని ఆకాలముపోయి, గ్రీకుసంస్కృతిగల ప్రదేశములందుగూడ బానిసగుంపులే సాగుచేయనారంభించిరి. ఆదాసజను లనేకప్రాంతముల యుద్ధఖైదీలై నందున, భిన్నభాషికులై యుండిరి. వారి సంతతివారు జన్మదాసులైరి. యజమానుల కార్యము నెరవేర్చుటకు దగిన సంఘీభావము, హక్కులజ్ఞానము, విద్యా

బుద్ధులు, వారికిలేవు. దేశీయులలో వారే అధికసంఖ్యాకు లైనను, వారెన్నడునువిప్లవమునుకొనసాగింపలేకపోయిరి. క్రీ. పూ. మొదటిశతాబ్దపు స్పార్టకసు తిరుగుబాటు మృగయుద్ధ నిపుణులగు దాసులుమాత్రమే లేవదీసిరి. ప్రజాతంత్రపు అంత్యకాలమందును, సామ్రాజ్యారంభ కాలమందును, ఇటలీలో బానిసలను రాత్రులందు పారిపోకుండ సంకెలలందో, తలసగము గొరిగించియో, ఉంచుచుండిరి. వారు భార్యలులేక, యజమాను లెంతహింసించినను లోబడుచు, చాల బాధపడుచుండిరి. మృగములతో పోరుటకు యజమాని వారినివిక్రయింపవచ్చును. ఏబానిసయైనయజమానిని చంపుచో, వానినేగాక ఆయింటిదాసులందరిని కొరతవేయుచుండిరి. ఆథెన్సువంటి కొన్ని గ్రీకునగరములందు బానిసల దుస్థితి యింతకన్న కొంచెము మెరుగుగనుండెను. రోమనురక్షక సేనలపైకి దాడిసలుపవచ్చిన అనాగరికసైనికు లీబానిసలకు శత్రువులుగాక, విమోచకులైరి. చాలవరకు పరిశ్రమలకును, జట్టులచే జేయించు ప్రతికార్యముకును, బానిసలనే యుపయోగింపదొడిగిరి. గనులపని, లోహపరిశ్రమ, ఓడలలో తెడ్లువేయుట, రోడ్లు యిండ్లు నిర్మించుట, చాలవరకు బానిసలవృత్తి అయ్యెను. ఇండ్లలో నౌకరి ప్రత్యేకము దాసులదే. పౌరులు స్వాతంత్ర్య

లైనవారు తమపనులను కూలిపనులను చేయుచుండిరి. వీరు శిల్పులుగ, మేస్త్రీలుగ, బానిసలతో పోటీపడుచుండిరి; కాని అట్టివా రెంతమందిరో తెలియదు. వివిధప్రాంతములందు భేదములుండెను. బానిసలలోగూడ రకము లేర్పడెను. కొందరిని రాత్రులందు గొలుసులువేసియుంచి, పగలు కొరడాలతో పొలములకో కోటలకో తోలుకొని పోవుచుండిరి; కొందరికికొంచెముభూమినిచ్చి, యజమానికి కొంత ముజరాయిచ్చుపద్ధతిని, దానినిసాగుచేసికొనివాడు తనభార్యతో కాపురముచేయ నిచ్చుచుండిరి. కొందరికి యుద్ధములుండెను; ఎట్రుస్కనులు బానిసలచే వారిప్రాణములకై ద్వంద్వయుద్ధము చేయించిరి; ప్యూనికు యుద్ధారంభమున క్రీ. పూ. 264 లో రోములో [illegible] దాసయుద్ధమారంభింపబడి, రోమనుల వినోదహేతువయ్యెను. అవసరమున కట్టియుద్ధమునకును, మామూలుగా తమ కంగరక్షణకును, శ్రీమంతులగు రోమనులట్టి దాసభటులను దమతో నుంచుకొనుచుండిరి. కొందరు బానిసలు విద్యావంతులు. రోమనులు తరువాత జయించిన గ్రీసు ఉత్తరాఫ్రికా ఆసియామైనరు ప్రాంతములు నాగరికములగుటచే, ఆ ఖైదీలు బానిసలైనను గౌరవకుటుంబపురోమనుయువకుల బోధకులు, శ్రీమంతుల గ్రంథాలయపాలకులు, కార్య

దర్శులు, పండితులుఅయి, పనిచేయుచుండిరి. రోమనులు ఆదాసకవుల చర్యలచే, నృత్తము నేర్చిన కుక్కలచేవలె వినోదించిరి. ఇట్టి దాస్యవాతావరణపు భయకలహముల తో ఆధునికవాఙ్మయాభివృద్ధి విమర్శన మారంభించెను. కొందరు చురుకైనదాసబాలురగొని, వారికిచదువుచెప్పించి లాభమునకు విక్రయించుచుండిరి. బానిసలకు నకళ్ళువ్రా యుట, నగిషీపనులు చేయుట, శిల్పవృత్తులు, నేర్పుచుండిరి.

ప్రజాసత్తారంభపు ఐశ్వర్యదశకు అంటువ్యాధి తరువాత చివర వచ్చిన క్షీణదశకు మధ్య 400 ఏండ్లలో, బానిసలస్థితిగతులందు చాలమార్పులు గలిగెను. క్రీ. పూ. రెండవశతాబ్దమున యుద్ధపుబానిసలు సమృద్ధిగ దొరకిరి. అప్పటిరోమనుల ప్రవర్తన చాలఅనాగరికమై క్రూరముగ నుండెను. అప్పటిదాసజనుల కెట్టిహక్కులును లేకుండెను. బానిసలన్నివిధములగు క్రూరకార్యములకు గురియగుచుం డిరి. కాని క్రీ. త. మొదటి శతాబ్దమునకే దాస్యమును గూర్చి రోమనునాగరికులవైఖరి కొంతమారెను. అప్పు డు ఖైదీలంతగా దొరకక, గిరాకిగలిగెను. మరియు బాని సల ఆత్మగౌరవము కాపాడుటవలననే తమకుహెచ్చు లాభముకలుగునని, యజమానులుగ్రహించిరి. సంఘమున నైతికభావము న్యాయబుద్ధియు వృద్ధిఅయ్యెను. రోమనుల

సహజకర్కశత్వము గ్రీకులయుదారబుద్ధితో మిళితమై, మృదుత్వము వహించెను; క్రూరకర్మలకు గొన్ని నియమము లేర్పర్చిరి. మృగయుద్ధముకై చేయు దాసవిక్రయము నిషేధించిరి; పనికిప్రోత్సహించుటకై వారలకు జీతములీయ బడినవి. వారిలోఁగూడ నొకవిధమగు వివాహపద్ధతి నేర్పర్చిరి. వ్యవసాయపుపనులలో కొన్ని సమయములందు తప్ప, జట్టుగా పనిచేయింపవీలు లేదు; అట్టి ప్రదేశములందు దాసులు యజమానికి పంటలో వాటానిచ్చు పాలికాపులైరి; వారు అవసరమైనపుడే పనిచేయుదురు. క్రీ. త. మొదటి రెండుశతాబ్దములందును, లాటినుగ్రీకు భాషల మాటాడు నీ రోమకసామ్రాజ్యమున, దాసులే హెచ్చు; స్వాతంత్ర్యాభిమానము గలజనులే తక్కువ; అందుచే, ఆసామ్రాజ్యము తరువాత క్షీణించెను. అప్పటిజనసామాన్యమున సంసార జీవనము మితజీవనముచేయుచు నుదారభావము స్వతంత్రాలోచన విద్యావ్యాసంగము చేయువారు చాలతక్కువ; పాఠశాలలు కళాశాలలు అరుదు; మనస్స్వాతంత్ర్యము ప్రవృత్తిస్వాతంత్ర్యము లేకుండెను. భావిజనులకద్భుతాశ్చర్యముల గొల్పిన రోమనుల గొప్పరస్తాలు మహాభవన శిథిలములు, వారిశాసననియమసంప్రదాయము మనకాకర్షకములు అద్భుతములు. అయినను, అప్పటి జనులలో

స్వేచ్ఛాస్వాతంత్ర్యములు లేవని, శ్రీమంతులు దురాశాపరు లని, మనము మరువకూడదు. నిరాధారులచే నిర్బంధముగ చాకిరిచేయించుకొని ప్రబలులైనఅల్పసంఖ్యాకులును అంత రంగమున శాంతిసౌఖ్యములు లేకుండిరి. స్వతంత్రమనస్కు లకుండు కళావాఙ్మయములు తత్వవిజ్ఞానములు రోమను వాతావరణమున క్షీణించియుండెను. అనుకరణము, కృత్రి మకళావృద్ధి, దాస్యసంకుచితభావములు, అప్పటిపరాధీన పండితులలో హెచ్చుగనేయుండెను. కాని చిన్నఆథెన్సు నగరపు ఒక్క శతాబ్దపు అభివృద్ధిదశలోని ఉదారవిద్యా వ్యాసంగముతో పోల్పదగిన దేమియు రోమకసామ్రాజ్య మంతటను, ఆనాలుగుశతాబ్దములలోను, లేకుండెను. రో మనుల అధికారమున ఆథెన్సు క్షీణించెను; అలెగ్జాండ్రి యాలోని విజ్ఞానము కృశించెను; ఆకాలమున నరుని స్వతంత్రాలోచన శక్తియే క్షీణించినట్లుండెను. †

† క్రీస్తుకు పూర్వము మొదటిశతాబ్దమందును క్రీస్తుతరువాత అయిదుశతాబ్దములందును ప్రపంచపు మిగిలినదేశములస్థితి ఇట్లు హీనము గను నిరుత్సాహకరముగను ఉండినను, మనభారతదేశపుస్థితి మాత్రము వేరుగానుండినట్లు తోచును. ఆకాలమున మనదేశమందుకూడ, కొంచె ముగా బానిసలపద్ధతి యుండెను; గాని, ఇచ్చట దాససంఖ్య స్వల్ప ము; మరియు అట్టిదుస్థితి కూడలేదని తోచును. ఆకాలమందు పంజా బులో, ఆంధ్రదేశ మగధదేశములలో, వరుసగా గొప్పచక్రవర్తుల సుపరి

పాలనయుండెడిది; భాసకాళిదాస హరిసేనాశ్వఘోషాది సంస్కృత మహాకవులు, గుణాఢ్యాది ప్రాకృతకవులు, తిరువళ్ళువరు, అవ్వయార్, నమ్మాళ్వార్, మొదలగు ద్రావిడకవులు, చరకశుశ్రుతాది ఘనవైద్య శాస్త్రజ్ఞులు, ఆర్యభటాది జ్యోతిశ్శాస్త్రజ్ఞులు, వెలసిరి. అప్పటి మన దేశపు సామాన్యులుగూడ సౌఖ్యవంతులుగను, నాగరికులుగను ఉండి నట్లు కనబడును. అప్పుడు బౌద్ధమతము హీనదశనొందుచుండినగూడ [illegible]ముమీద మంచిస్థితిలో నుండెను.

రోమకసామ్రాజ్యమున మతపరిస్థితులు.

ఆలాటిను గ్రీకుసామ్రాజ్యమున క్రీ॥ త॥ మొదటి రెండుశతాబ్దములందును, నరులు వ్యాకులాత్ములై, నిరాశులుగనుండిరి; నిర్బంధము దౌర్జన్యము సర్వత్ర వ్యాపించి యుండెను; జనులలో గర్వము డంబము హెచ్చు; నిజమైన గౌరవమర్యాదలు లేవు. దురదృష్టవంతులగు బీదలు తృణీకృతులై, అతిదీనులైరి; శ్రీమంతులలో స్థిరత లేదు. ఇంద్రియలోలత్వము దురాశ అధికముగనుండెను. చాలనగరములందు మనుష్యులు మృగములు రంగస్థలపు ద్వంద్వయుద్ధమున చంపబడుచుండిరి. ఆరక్తపాతము జనుల నాకర్షించుచుండుటయే, అప్పటిదుస్థితిని మనకు దెలియజేయును. అందుచే మానవహృదయమం దశాంతి ధార్మికాందోళనముకలిగెను.

ప్రాచీననాగరికులపైకి ఆర్యుల తెగలు విజృంభింపగానే, అచ్చటి ప్రాచీనగ్రామదేవతలు పురోహితపద్ధతి పోయెను; లేదా, సమయానుకూలముగ మారెను. నీలగోధుమవర్ణుల జీవితపద్ధతి ఆలోచనలు వందలకొలది తరములుగా దేవాలయ జీవితమున కనుకూలముగా నుండెను. పూర్వాచారములు నిత్యకృత్యరక్షణము యజ్ఞయాగకర్మకాండలు

ఎల్లప్పుడును వారిమనస్సులందుండెను. వారిదేవతలుదారు ణవికృతస్వరూపులైనట్లు, ఆర్యసంస్కృతి వ్యాపించియున్న ప్రస్తుతప్రపంచమునకు తోచును; కాని అప్పటిప్రాచీనులకా దేవతలు తీవ్రస్వప్నములందు కనబడు దృశ్యములవలె విస్పష్టాకారముగలిగి, సద్యఃఫలము నిచ్చునని తోచియుం డును. సుమేరియాలోను ఈజిప్టులోను,ఒకపట్టణరాజ్యము మరియొకదాని జయించుచో, అచ్చటి గ్రామదేవతలపేరే మారెను; కాని వాటిస్వరూపస్వభావములు పూర్వస్థితి మారుటలేదు. ఆస్వప్నదృశ్యమందలి చిత్రములు మారి నను, స్వప్నమారీతినే కలుగుచుండెను. సుమేరియనుల జయించిన మొదటిసెమిటికు లాతత్వపువారగుటచే, తమవశులైన మెసపొటేమియావారి మతమునే గొప్పమా ర్పులతో గ్రహించిరి. ఈజిప్టుయెన్నడును సంపూర్ణపరాధీ నముకానందున, వారిమతము సమూలముగ మారలేదు; టాలమీలు సీజర్లు పాలించునప్పుడును, అమిశ్రదేశీయుల దేవాలయములు యజ్ఞవేదికలు పురోహితపద్ధతి యథా ప్రకారముగ నుండెను.

ఒకేరీతి సాంఘికధార్మికపద్ధతిగలవారు జయించి నప్పుడు, అచ్చటి గుడులకు విజేతల వాటికి మధ్య, సామ రస్యము సజాతీయత యేర్పడెను. ఆరెండుదేవత లేకస్వభా

వములైనచో, పేరుభేదమేకాని దేవుడొకడేయని గురువు లు ప్రజలుగూడ తలచుచుండిరి. ఇట్లు కలుపుటే 'థియో క్రాషియా' అనగా దేవసమన్వయ మనబడును. క్రీ. పూ. ఆవేయేండ్లలోనిమహావిజయకాలములగూడ నీదేవసమన్వ యము జరుగుచుండెను. చాలస్థలములం దచ్చటి చిల్లర గ్రామదేవతలన్నియు ఒక సామాన్యదేవతలో మిళితమగు చుండెను. ఈరీతిగా బ్రాబిలనులో యూదప్రవక్తలు లోక మంతటి కొకే ధర్మదేవుడు కలడని ప్రకటించినపుడు, జనుల మనస్సులట్టిభావము కనుకూలమయ్యెను. కాని కొన్ని దేవతలలో స్వరూపభేదముండి సమన్వయమునకు వీలులేకుండెను. గ్రీకులు వచ్చుటకుముందు, ఈజియను జనులకు అమ్మవారిదేవతలందు ఎక్కువ విశ్వాసముండెను. అట్టిచో స్త్రీదేవతకు పురుషదేవతతో వివాహసంబంధము కలిగింపబడెను. జంతువులు నక్షత్రములు దేవతలుగా నెం చబడుచోట, వానినవతారసంబంధులుగ భావించి, వాటి ఆకారము (ఏపామో సూర్యుడో) ఆభరణముగానుచిహ్న ముగాను ఏర్పర్చిరి. ఒకప్పుడు పరాజితులైనవారి దేవుడు, విజేతల తేజోవంతులగు దేవతలకు దుష్టవిరోధులుగ నెం చబడెను. మతచరిత్రమున నిట్టి సరుదుబాట్లు సవరణలు ప్రాంతీయదేవతల వ్యాప్తులును విశేషముగ కనబడును.

మిశ్రదేశ మేకరాజ్యముగ నేర్పడినపుడు, దేవసమన్వయ మిట్లే విశేషముగ జరిగెను. ఈజిప్టుజనుల ముఖ్యయజ్ఞ దేవత ఆసిరిసు; 'ఫారో' దానియవతార మేఅని ప్రజలు భావించు చుండిరి. ఆసిరిసు చనిపోవుచు మరల మరలజనించుచుండు ననియు, బీజము పంట ఆదేవుని స్వరూపమేయని, నరుల అమరత్వమునకుగూడ ఆదేవుడే ఆధారమని, నాగినమ్మిరి. తనగ్రుడ్లను పాతిపెట్టినను పైకి వెడలివచ్చు పెడల్పుగ ర్రలుగల పేడపురుగును, అస్తమితుడై తిరిగి యుదయించు చుండు భాసమానసూర్యుడును, దేవునిచిహ్నములే; తరువాత కొంతకాలము కతడు ఏపిస్ అనుపవిత్ర వృషభస్వరూపముగ నెంచబడెను. ఐసిస్ అను స్త్రీదేవత ఇతనికి సంబంధించినదే. ఈఐసిస్ హేంథార్ అను గోదేవత అని అర్థచంద్రుడని సముద్రముపైగన్పడు నక్షత్రమనిగూడ భావించిరి. ఆసిరిసుమరణింప ఆమెశిశువగు హోరసులను సంధ్యాదేవి పెరిగి, మరల ఐసిసు అయ్యెననియు గాథ కలదు. ఐసిసు తనశిశువగు హోరసును భుజములందుంచుకొనినట్లు, కొన్నిచిత్రములందు గలదు. వీటికి కార్య కారణ సమన్వయము లేదు. మనుష్యులలో విచక్షణ శక్తి గలుగుటకు పూర్వము స్వప్నస్వరూపములవలె నిట్టి భావము లుదయించుచుండెను. మూర్తిత్రయమే గాక,

ఈజిప్టుగాథలలో కొన్ని క్రూరదేవతలు, శ్వానముఖుడగు ఏన్యుబిస్, కాళరాత్రి, మున్నగు అనేకవిమోహాకారములు సురనరవిరోధులునగు దుష్టదేవతలుండెను.

కాలక్రమమున ప్రతిమతమందును, ఆయానరుల యాత్మానుకూలమగు సమన్వయము జరుగుచుండును. సందర్భశూన్యమని తోచు నీదేవతామూర్తులనుండియు, మిశ్రదేశీయులు నిజమైన దైవభక్తిని తృప్తిని బొందుచుండిరి. ఈజిప్టువారి మనస్సున.అమృతత్వవాంఛ చాలదృఢముగ నుండెను. అందుచే ఇతరులకన్న వారిమతమున అమృతత్వాభిలాష బలమయ్యెను. మిశ్రదేశము పరరాజవశమై, ఆమిశ్రదేవతలచే రాజకీయఫలము లేక ఆదేవతలచే నాముష్మికఫలము కలుగునను ఆశ దృఢము కాజొచ్చెను.

గ్రీకుల విజయానంతరము, మిశ్రదేశీయులయొక్కయు గ్రీకుజనులందరియొక్కయు ధార్మికజీవనమునకు అలెగ్జాండ్రియానగరము కేంద్రమాయెను. మొదటిటాలమీ ఆపురమందు 'సెరేపియం' అను పెద్దగుడి నిర్మించెను. అందొకవిధమగు త్రిమూర్తిదేవతల పూజించుచుండిరి. ఆసిరిస్ ఎపిస్ దేవతల అపరావతారమగు సెరపిసు, ఐసిసు, హోరసు, ఈ త్రిమూర్తులు; వీరువేశ్వేరు దేవతలుగాక,

ఒకేదేవునిస్వరూపములని భావింపబడిరి. ఈసెరపిసుకు గ్రీకుల జ్యూస్‌తోను రోమనుల జ్యూపిటరుతోను, పారసీకుల సూర్యదేవునితోను, ఐక్యముకల్పింపబడెను. గ్రీకుల పలుకుబడి వ్యాపించిన చోట్లనెల్ల, ఉత్తరహిందూదేశమునకు పడమటి చీనాకుగూడ, ఈపూజ వ్యాపించెను. సామాన్యజీవితము నిరాశమై క్షీణించిన ప్రదేశములు జనులు లోకాంతరమున సుఖానుభవము ఆనందము కలుగునను భావమును ఆతురతతో గ్రహించిరి. "మరణానంతరము దైవమే మన రక్షకుడ"ని ఆకాలపు గీతమొకటి కలదు. కొందరుభక్తులు ఐసిస్‌యందు అభిమానముగల్గి, ఆమె విగ్రహములను దేవాలయములందుంచి, ఆమెను స్వర్గరాజ్ఞి అని శిశువగు హోరసును అంసములందు ధరించెనని, భావించిరి. ఆమెకు నానాసుమములు [illegible]బడి సమర్పించుచుండిరి. ముండితులైన మతగురువులు బ్రహ్మచర్య వ్రతులై, ఆయాలయవేదికకడ వేచియుండిరి.

రోమకరాజ్యవ్యాప్తితో ఈనూతనమతము వలెను యూరపుకుగూడ వ్యాపించెను. రోమను విజయములతో స్కాట్లాండుకు హాలండుకుకూడ ఈసెరపిస్ ఐసిస్ గుడులు, ఆపూజారులుమంత్రములు, అమృతత్వాశయు వ్యాపించెను, కాని యీసెరపిస్‌మతముకు గొన్ని పోటీమతములు నుం

డెను. వాటిలో ముఖ్యమైనవి పారసీకపు 'మిత్ర' మతము. మిత్రుడు ఉదారపవిత్ర వృషభమును బలినిచ్చినట్లొకవిస్మృతరహస్యగాథ యీమతపు మూలాధారము.

ఇది మిశ్రభావమిళితమగు సెరపిస్ ఐసిస్ మతముకన్న పురాతనము. ఇది మానవసంస్కృతిలో ఉదయశిలాయుగపు బలులకాలపుదని తోచును. మిత్రవిగ్రహపు వృషభముకు గాయమై నిరంతరము రక్తము స్రవింప, అందుండి నవజీవము కలుగునట; మిత్రదేవభక్తుడారక్తధారలో స్నాతుడగును.

మొదటిరోమనుచక్రవర్తుల పాలనయందుండిన దాసులు పౌరులు అవలంబించిన ఈ అన్నిమతములకు మూలాధారసూత్రము వ్యక్తిమోక్షము, వ్యక్తికి నిత్యత్వప్రాప్తి. అంతకుపూర్వమతము లట్లు వ్యక్తిగతములు గాక సాంఘికములు. ఆపూర్వసంప్రదాయమున దేవునికి పురరాజ్యముతోనే సంబంధము ముఖ్యము; అందు వ్యక్తిసంబంధము గౌణము. ఆదిమజనుల యజ్ఞములు ప్రత్యేకవ్యక్తులవిగాక, సంఘమంతటి ఇహలోకావసరములకే సంబంధించెను. కాని మొదట గ్రీకులు తరువాత రోమనులు మతమునకు రాజకీయసంబంధము లేకుండ జేసిరి. అంతట ఈజిప్తుసంప్రదాయమున మతము పరలోక

ప్రధానమాయెను. వ్యక్తిగతములు అమృతత్వాదర్శములు అగు ఈ క్రొత్తమతములచే, పూర్వపు గ్రామ్యమతముల లోని ముఖ్యశక్తి ఉద్రేకము పోయెను; కాని ఆమత ములు నశించలేదు. పూర్వపు రోమనుసన్యస్తులక్రింద ప్రతినగరములోను అన్నిదేవతల ఆలయములును ఉండెను. రోమనుల ముఖ్యదేవు డగు జూపిటరు కొరకు ఆలయము, తరుచు అప్పటిపాలకుడగు సీజరు(చక్రవర్తి) కొరకు ఆలయము నుండెను. రాజులే దేవతలుగా భావింపబడవచ్చునను సంగతి టాలెమీలనుండి సీజర్లు గ్రహించిరి. అర్చకులు రాజపూజ జరుగుచు, రాజభక్తిని వెల్లడించుటకై కొం దరు పూజాద్రవ్యములను సమర్పించుచుండిరి; కాని, సాధారణముగ జనులు తమస్వంతబాధలు నివారించుటకై, స్వర్గరాజ్ఞియగు ఐసిస్ గుడికి వచ్చిపోవుచుండిరి. ఇదిగాక కొన్నిచోట్ల విచిత్రములగు కొన్ని ప్రాంతీయదేవాలయ ములుండెను. సెవిల్‌పురమున కార్తేజివారి పూర్వదేవత యగు బుధుని పూజించుచుండిరి. కొన్ని గుహాలలోను భూగర్భపుగుడులలోను, మిత్రదేవతలవేదికలవద్ద రోమను సైనికులు బానిసలు పూజించుచుండిరి. కొన్నిచోట్ల యూదులు బైబిలుప్రకారము లోకేశ్వరుడగు అదృశ్య దేవు నారాధించు ఆలయములు నేర్పడియుండును. ఆయా

మతపు రాజకీయప్రసక్తికై యూదులతో తగవులు గలుగు చుండెను. విగ్రహపూజ తమమతముకు విరుద్ధమని యూద జనులు సీజరుకిచ్చు సాంఘికబలులలో పాల్గొనరైరి; రోమను విగ్రహస్పర్శ లేకుండుటకై, సేనాధ్వజములకు జోహారుకూడ సలుపరైరి.

తూర్పున, చాలమంది బుద్ధునికాలముకు చాల పూర్వమే, వివాహాదిసుఖముల విడచి, ఆధ్యాత్మికశక్తు లనే అపేక్షించి, ఐహికబాధల తప్పించుకొనుటకై సన్యాసులగుచుండిరి. బుద్ధుడీసన్యాసుల తీవ్రచర్యల నిరోధించెను; కాని ఆయనశిష్యులలో ననేకశ్రమణకులు తీవ్ర సన్యాసమునే అవలంబించిరి. కొందరుమారుమూలల గ్రీకు గురువులుగూడ నిష్ఠే నియమావలంబులై, అంగభంగము గూడ జేసుకొని, ఆత్మహింస చేయుచుండిరి. జూడియా దేశీయులలో, అలెగ్జాండ్రియాలోనుగూడ, క్రీ. పూ. మొదటిశతాబ్దమున వైరాగ్యము సన్యాసము వ్యాపించెను. కొందరు ప్రపంచసంబంధమువదలి, ధ్యానతపోనిరతులైరి; ఎస్సీనుతెగవారిట్టివారే. క్రీ. త. మొదటి రెండుశతాబ్దములలోను ఆకాలపుబాధలనుండి మోక్షముకై అన్నిచోట్ల సాంసారికజీవనము త్యజించి, విరాగులగుట అధికమాయెను. పూర్వపు స్థిమితత దేవగురుభక్తి పోయెను.

దాస్యభావము, క్రౌర్యము, భయనాశములు, ఆతురత, ఇంద్రియలోలత్వము రూఢములై, ఆకాలపు జనులలో సంఘముపై నసహ్యత, అశాంతి, వైరాగ్యశ్రమలచే శాంతి సంపాదనేచ్ఛ, అంటుజాడ్యమువలె వ్యాపించెను. ఇట్టి భావముతోనే కొందరు దుఃఖితులు పశ్చాత్తాపులై సెరపీయమ్ దేవాలయములోనికి, మరికొందరు రక్తసిక్తములు అంధకారయుతములగు మిత్రదేవుల గుహాలయములోనికి చనుచుండిరి. *

---

* ఈ ఆధ్యాయపు సంగతులు మనభారతదేశ పరిస్థితులకెంత వరకన్వయించునో పాఠకులాలోచింపవలెను. వేదములందు మిత్రదేవు డనేక ఋక్కులలో ఉదహరింపబడి స్తుతింపబడెను. కాని అందు ఋషభసంబంధముగాని రక్తపాతప్రశంసగాని లేదు. అందు ఋషులు సూర్యుని మిత్రునిగా నెంచి జగత్కల్యాణకరునిగను 'లోకబాంధవు'నిగను భావించిరి. (వేదమతసంబంధమగు మిత్రప్రశంస ప్రాచీనపారసీకుల జెండ్ అవేస్తాలోను గలదు. అచ్చటనే యీమిత్రదేవునికి [illegible] ఆదిమజనమతపు ఋషభరక్తపాతాదులతో సంపర్కము కల్గింపబడెనో తెలియదు.) మనదేశమందార్యద్రావిడుల భిన్ననాగరికతలు మిశ్రితమైనందున, ఇచ్చటను అట్టి దేవసమన్వయము జరిగియుండుట సహజము.

ఆప్రాచీనజనులలో జరిగినట్లు పైనచెప్పబడిన దేవసమన్వయము "అమృతత్వనిత్యత్వాపేక్ష," 'త్రిమూర్తి' భావము, వ్యక్తిపూజాపద్ధతి, ఐహికనిరపేక్షాదులు, మనదేశము కన్వయించుటనుగూర్చి విమర్శకులు కింకను స్థిరాభిప్రాయ మేర్పడ లేదు. ప్రాచీన వేదయుగమున బౌద్ధ

యుగానంతరముననే చాలపరిణామములు కలిగి, "పౌరాణిక"మనబడు ప్రస్తుతహిందూమత మేర్పడెను. ఋగ్వేదసంహితలో అగ్ని, వాయు, ద్యౌః, సోమ, మిత్రావరుణ, ఇట్టిదేవతలకే ప్రాధాన్యము గలదు. వేదములందు 'విష్ణువు'స్తుతి కొన్నిచోట్ల ఉన్నను అందుకుప్రాధాన్యము లేదు. రుద్రుని ప్రశంస వేదములం దతిస్వల్పము; ఋగ్వేదసంహితలో శివదేవప్రశంస లేదు; బ్రహ్మప్రశంస ఉన్నను విజ్ఞానము విద్య అను అర్థమందు ఉపయోగింపబడినది. త్రిమూర్తిభావన దరిమిలానే కల్గియుండవచ్చును: కాని పైనజెప్పిన ఈజిప్టు త్రిమూర్తులతోను క్రైస్తవత్రిమూర్తులతోను ప్రస్తుతహిందూమతపు త్రిమూర్తులకు చాలభేదముకలదు. మన త్రిమూర్తులగు బ్రహ్మవిష్ణుమహేశ్వరులు విశ్వమునకు వరుసగా సృష్టిస్థితిలయములు గల్గించు భగవంతుని వేర్వేరురూపములు.

ఆర్యులవ్యాప్తికి పూర్వము ద్రావిడులలో (మనఆంధ్రదేశములోగూడ) వ్యాపించియున్న శివపూజ క్రమముగా ఆర్యహిందూమతమునగూడ ప్రధాన మయ్యెను; ఈ పరిణామము కాళిదాసు కాలముకు, మన ఇతిహాసములకు, చాలపూర్వమే కలిగి యుండవలెను. ఆర్యుల ఋగ్వేదసంహితలోను మొదటి ఉపనిషత్తులందును విఘ్నేశ్వరాదులసంగతి, స్త్రీదేవతలప్రశంస, కనుబడదు. ఆదిమద్రావిడమతమున స్త్రీదేవతలే ప్రధానములు; ఇప్పటికిని ముఖ్యమగుగ్రామదేవతలుస్త్రీలు. వేదములందును యజ్ఞమున్నను విగ్రహారాధనయు ఆర్యదేవతలకు రక్తపిపాసయు ఉండినట్లు, సూచనలేదు. ద్రావిడమతమున ప్రధానమైన విగ్రహారాధనము, భీకరబలులు 'పౌరాణిక' హిందూమతము లోనికిని వ్యాపించియుండును. ఋగ్వేదదేవులు సౌమ్యులు సౌఖ్యానందకరులుగ వర్ణింపబడిరి. ఆదిమద్రావిడదేవతలు ఆధివ్యాధికరులు భీకరులుగ గన్పట్టును. కొంతవరకీభీకరత్వము శివదేవుని కారోపింపబడెను. ప్రాచీనాది

మద్రావిడులు సర్పములను చంద్రుని పూజించుచుండిరి. కొటికిని యిట్టివి కొంతవరకు గలవు. అవి శివదేవుని ఆభరణవాహనములుగ నేర్పడినవి; (విష్ణువునకుగూడ శేషసర్పము శయ్యగా భావింపబడినది.) శివునికి ఆర్యుల రుద్రునితోను స్త్రీదేవతలకు ఆర్యదేవుల భార్యాదులతోను సమన్వయము గల్గెనని, భేతాళాదులు దుర్గ-కాళీ మొదలగు దేవతలు మొదలో ద్రావిడ మతమునుండియే ఆర్యమతమును వ్యాపించెనని, కొందరి అభిప్రాయము. ఋగ్వేదార్యులు సృష్టిలోని సూర్యాగ్నివాయువరుణాదులను అంతరంగి ర్యామియగుపరమాత్మను పరమానందకరముగనే భావించిరి. ఈభావము పౌరాణికహిందూమతకాలమున 'ఇహలోకము దుఃఖభూయిష్ఠము' అని మారుటకు, ఆర్యుల సంఘక్షేమాభిలాష తరువాత వ్యక్తిమోక్షతత్పరత గా మారుటకు, ద్రావిడనాగరకత కొంతవరకు గారణమా? అధర్వవేద మందలి భేషజ, తాంత్రిక, అస్త్ర, శాప, అభిచారాదులకు ద్రావిడ సంపర్కముగూడ కొంతకారణమందురు.

ఏసుక్రీస్తు ఉపదేశము.

క్రైస్తవులు ఈశ్వరావతారముగ భావించు ఏసుక్రీస్తు అగస్టసు సీజరు పాలనకాలమందు జూడియాలో జనించెను. ఈయన పేరటిమతము తరువాత రోమకప్రభుత్వపు మతమయ్యెను.

చరిత్రను మతమును వేరుగానుంచుట మొత్తముమీద మంచిది. రాబోవు అవతారమని మొదటయూదులెంచినలోకేశ్వరుడు 'ఏసే' నని, క్రైస్తవులనమ్మిక. చారిత్రకుడుగనే యుండదలచుచో, ఈభావము నిజమని, కాదని, చెప్పవీలులేదు. యథార్థముగా నరాకారమున వసించిన క్రీస్తును నరునిగనే చారిత్రకుడు చర్చింపవలెను. టైబీరియసు సీజరు కాలమున క్రీస్తు యూదదేశమున ప్రవక్తగా వచ్చెను. వెనుకటి యూదప్రవక్తలరీతినే, ఆయన బోధచేసెను. ఆయన కప్పుడు సుమారు ముప్పదేండ్లవయస్సు. అంతకుపూర్వ మాయనజీవితసంగతులు తెలియవు.

క్రీస్తుజీవిత బోధలగూర్చిన ప్రత్యక్షాధారము బైబిలులోని నాలుగు 'సువార్తలే'. ఈతడు కల్పితుడు కాక యథార్థవ్యక్తియే, అని మన కాసువార్తలచే గోచరించును.

నిశ్చలముగా కూర్చునియున్నట్లు చిత్రించిన ఇప్పటి బౌద్ధవిగ్రహములవల్లను ఇటీవలి ఆరాధనలవల్లను గౌతమ బుద్ధుని నిజప్రకృతి మరుగుపడి యపోహలు కలిగినట్లు, క్రీస్తు సన్నగా చురుకుగానున్నట్లు ఆధునిక క్రైస్తవకళా శిల్పులు ఆయనయందు భక్తిచే చిత్రించిన సాంకేతిక చిత్రములచే క్రీస్తువ్యక్తినిగూర్చి జనులు చాల పొరబడిరి. యేసు నిరుపేదయగు బోధకుడై, అతపతప్తమై ధూళిధూసరమగు యూదదేశమున తిరుగుచు, భిక్షాటనచే జీవించెను; కాని అత డెప్పుడును స్వచ్ఛవస్త్రములధరించి, సుందరముగ దువ్వుకొని నిశ్చలుడై గాలిలో ఎగిరిపోవుచున్నట్లుల చిత్రింపబడెను. యథార్థసంగతుల మూఢభక్తుల అతిశయోక్తులనుండి వేరుచేయలేని చాలమంది ఇట్టివర్ణనచే ఆయన జీవితమే నిజముకాదని, నమ్మదగదని, తలచిరి. ఈ క్షిప్తప్రక్షేపముల దీసివేసినయెడల, యేసుక్రీస్తు మానవసహజమగు శ్రద్ధా ప్రేమ కోపాదులుకలిగి, ఈశ్వరుని విశ్వజనకత్వము పరలోకరాజ్యప్రాప్తి అను నూతనసిద్ధాంతముల బోధించిన ఆకర్షణశక్తిగల వ్యక్తిగా కన్పడును. ఆయన చాలమంది యనుచరుల ప్రేమసాహసపూరితుల జేసెను. దుర్బలరోగగ్రస్థు లాయనసాహచర్యమున ధైర్యవంతులై, ఆరోగ్యమొందిరి. కొరతవేసినప్పు డతిశీఘ్రముగజనిపోవుట

నుబట్టి, ఆయన దుర్బలదేహుఁడని యెంచవలెను. ఉరిశిక్ష యైనమీఁదట, అప్పటి మామూలు ప్రకారము వధస్థానమున తన శిలువను వహించినవెంటనే, ఆయన మూర్ఛితుఁడై నట్లు సాంప్రదాయికకథ గలదు. తనసిద్ధాంతమును బోధించుట కాయన మూఁడేండ్లు దేశములో సంచరించెను. ఒక విచిత్రయూదరాజ్యమును స్థాపింపజేయయత్నించిన ట్లాయనపైన జరూసలెములో నేరముమోపబడి, అందుకై విచారింపబడి, మరియిద్దరు దొంగలతోసహా కొరతవేయబడెను. వా రిద్దరు చచ్చుటకుముందే, క్రీస్తు జీవితము చాలించెను. ఆయన ముఖ్యబోధయగు పరలోకరాజ్యపు తీవ్రసిద్ధాంతము మానవులమనస్సుల కుత్తేజకమై బరిణామకరమయ్యెను. దానిసారమును అప్పటిలోకులు గ్రహింపలేరైరి; అప్పటిమానవసంస్థలకును అభ్యాసములకును, అది కేవల విరుద్ధముగ నుండెను; కొంతస్ఫురించగానే వారు దిగ్భ్రమచే వెనుదీసిరి. మనుష్యులు తమ మూఢజీవితము పూర్తిగ మార్చుకొనవలెనని, లోపలను బైటను పరిశుద్ధులుగావలెనని, ధైర్యముతో విస్పష్టముగ ఏసు బోధచే కోరినట్లు కనబడును. అప్పటిజనుల ప్రాచీనభావములకు యీసిద్ధాంతములకుగలిగిన సంఘర్షమే, మనకిందు గావలసినది. లోకేశ్వరు డొకడేయని, ధర్మస్వరూపుడని,

యూదులు బోధించుచుండిరి. కాని తమతండ్రియగు అబ్ర హాముతో యూదులకు భూలోకమున ప్రాధాన్యమిచ్చుటకు దేవుడు ఖరారుచేసెననియు, అట్లు వేగనూడుననియు, వారు తలచిరి. ఇట్టి తమనమ్మికను యేసు తుడిచివేయుట వారికి దిగులు కోపము గల్గించెను. దేవుడు వేగరాడు కాడ నియు, స్వర్గమున దేవునికి 'స్వంతమనుష్యులు' ప్రత్యేక ప్రీతిపాత్రులు ఉండరనియు, విశ్వవ్యాపియగు సూర్యుని వలె, దేవునికెవ్వనిపైనను పక్షపాతముండదనియు, ఆయన బోధించెను. నరులందరును సోదరులే; వారందరు దోషు లైనను లోకపితకందరు ఇష్టులే. స్వజనుల బోగడుచు ఇతర జనుల ధార్మికత్వమును తృణీకరించుట దోషమని యేసు 'మంచిసమరిటను' కథలో సూచించెను. యూదులు దేవునకు ప్రత్యేకాదరపాత్రులని వారిలోగల దృఢవిశ్వాసమును యేసు 'పనివాండ్రు' కథలో వారించెను. దేవుడు తనరాజ్య ములోనికివచ్చు ప్రతివారిని సమముగానే ఆదరించునని, ఆయన అనుగ్రహామునకు మితిలేదని, ఆయనదయాప్రసార ములో భేదభావములేదని, యేసు బోధించెను. ప్రతివా రును తమయావచ్ఛక్తియుక్తుల దేవునికి సమర్పించవలెనని, ఎవరికిని ప్రత్యేకపుహక్కులు సదుపాయములు మినహా యింపులు లేవని, 'కప్పినడిచినాణెము' 'వితంతువుపైటు

(మైటు దమ్మిడివంటి మిక్కిలి చిన్న నాణెము) కథలలో ఆయన సూచించెను.

యూదుల స్వకులాభిమానమునేగాక, వారికుటుంబ ప్రేమనుగూడ, ఈశ్వరప్రేమయను మహాప్రవాహముచే తొలగింప క్రీస్తు యత్నించెను. "దేవరాజ్యమంతయు ఆయన యనుచరకుటుంబమే." ఆయన జనులయొద్దకు పోవుచుండగా, ఆయన తల్లియు సోదరులును ఆయనతో మాట్లాడుట కీవలవచ్చిరి. ఆసంగతి ఎవరోచెప్పగా ఆయన 'నాతల్లి యెవరు, సోదరు లెవ్వరు ? వీరే' అని తనశిష్యుల గనుపర్చి, అంతరిక్షమందలి తండ్రి (ఈశ్వరుని) యాజ్ఞ నెరవేర్చువారే నాసోదరి సోదరులును తల్లియు, అని ఆయన బదులు చెప్పెను.

ఈశ్వరుడు జగజ్జనకుడనియు నరులందరు సోదరులనియు బోధించి, యూదులస్వదేశకుటుంబ ప్రేమపాశములనేగాక, ప్రజలఆర్థిక వ్యత్యాసమును వ్యక్తులప్రత్యేకాస్తి పద్ధతిని, స్వలాభముగూడ, ఆయన ఖండించెను. జనులందరును వారి ఆస్తులును దేవునిరాజ్యములోనివే. మనము సర్వాత్మనా యావదాస్తితోను ఈశ్వరేచ్ఛప్రకారము సేవ జేయుటయే ధార్మికజీవనమనిపించుకొనును. స్వలాభముకై

ఐశ్వర్యసంపాదనను, స్వార్థపరత్వమును, ఆయన అనేక పర్యాయములు నిరసించెను.

"ఆయన దారినిపోవుచుండగా ఒకడు పరుగెత్తి వచ్చి నమ్రుడై ఆయనతో 'సద్గురూ! నిత్యామృతజీవనము నార్జింప నేమిచేయవలె?' అని అడిగెను. అందుకు యేసు, 'నేను సద్రూపుడనుగాను. దేవుడుతప్ప మఱియెవరును సద్రూపులుగారు. (దేవుని) ఆజ్ఞలు నీకు తెలియును. వ్యభిచరింపకుము; హత్య దొంగతనము చేయకుము; కూటసాక్ష్యము చెప్పకుము; మోసముచేయవద్దు; నీతల్లిదండ్రుల గౌరవింపుము.' అని బదులుచెప్పెను. అతడు నా బాల్యమునుండి యిట్లె చేసితినని మరల అనెను. అంతట యేసు అతనిజూచి ప్రేమించి, 'నీకొక్కటే లోటు; నీవు వెళ్లి నీకున్న దానినంతయు అమ్మివేసి, ఆసొమ్మును బీదల కిచ్చివేసినచో నీకు పరలోకమున నిధి దొరకును; శిలువను ధరించి నాతోరమ్ము.' అని బోధించెను. విశేషద్రవ్యవంతుడగు నాతడందుపై శోకముతో వెడలిపోయెను. యేసు చుట్టుజూచి,'ద్రవ్యవంతులు దేవునిరాజ్యములోనికి ప్రవేశించు టెంతకష్టము?' అనెను. శిష్యులామాటవిని ఆశ్చర్యపడిరి. యేసు తిరుగ నట్లే చెప్పి'పిల్లలారా! సొమ్మునే నమ్మువారు దేవరాజ్యమును ప్రవేశించుట యెంతకష్టము?

వారికి దేవరాజ్యప్రవేశముకన్న, సూదికన్నములోనుండి ఒంటె దూరుట సులభము." అని వచించెను. (మత్తయి సువార్త.)

దేవునికి నరులందరు నొకటేయని మహాబోధ జేయునపుడు, యేసుకు పూర్వపుధార్మిక సిద్ధాంతములపై కోపముగనుండెను. భక్తుల జీవితవిధులనుగూర్చి ఆయన యభిప్రాయము తెల్పు ఈక్రిందికథ బైబిలులోని 'మార్కు' సువార్తలో జెప్పబడినది. అంతట ఫారిసీలును లేఖకులును "నీశిష్యులు పెద్దల సంప్రదాయప్రకారము చేయక, చేతులు కడుగుకొనకయే రొట్టె తినెదరేమి?" అని యడుగగా నందులకు యేసిట్లు చెప్పెను. "ముఖస్తుతియేగాని, ఈజనుల హృదయము నాపై లేదు. వారు నాకు జేయు పూజవ్యర్థము; వారు నరులయాజ్ఞలనే శిరసావహింతురు. మీనీచత్వమును గూర్చి ఈసయ్య ముందే చెప్పియుండెను. దేవునియాజ్ఞను మూలద్రోసి, గిన్నెలు గడుగుట మొదలగు సంప్రదాయరక్షణకై దేవాజ్ఞను మీరు పూర్తిగా నిరాకరింతురు."

నైతికసాంఘిక పరివర్తనమేకాక, విస్పష్టమగు రాజకీయోద్దేశముకూడ, ఆయన బోధలోనుండెను. తన రాజ్య మైహికముకాదని, అది జనహృదయములందే కాని

సింహాసనములపై నుండదని, ఆయనచెప్పెను. కాని ఆయన అధికారమువ్యాపించినంతవరకు బాహ్యప్రపంచమును మారిపోయి నూతనమయ్యెను. ఆయనబోధసారము పూర్తిగ గ్రహించలేకపోయినను, లోకస్థితిని క్రీస్తుతారుమారుచేయ యత్నించినట్లు గ్రహించి, ఆకోపముచే క్రీస్తుకు మరణశిక్ష విధించిరి. క్రీస్తు ప్రత్యక్షబోధచే సంఘము తలక్రిందు జేయయత్నించినటుల అప్పటివారికి తోచియుండును. అట్టి స్థితిలో శ్రీమంతు లాక్రొత్తబోధచే భీతులై, అందుండి తప్పు కొన యత్నించిరి. విశ్వజనీనధార్మికజీవనమున కాటంకము తొలగించి రహస్యముల వెలిబుచ్చి, వారికి ప్రత్యేకాస్తి హక్కులు గర్వము అధికారము ఉండగూడదని, తాము చేయుకార్యమునకు ప్రేమతప్ప వేరులాభము నపేక్షింప కూడదని, బోధించెను; అందుచే జనులు విభ్రాంతులై, ఆయనపై తిరుగబడుటలో నాశ్చర్యమేమి? తన శిష్యుల లోపము నాయన వెల్లడించినప్పుడు, వారునట్లే చేసిరి. అప్పటి మతగురువులును ఆయనకు విరోధులైరి; తమ భావనలకతీతమై తమ యుద్దేశములకు భిన్నమగు ఆబోధలకు వారు విభ్రాంతులై ఆయనసీజరు అనిపరిహాసించి, ఆయనకు మేకులు ముండ్లు కట్టి, రక్తవస్త్రములచే కప్పి, అవమానించిరి. ఆ క్రొత్తసిద్ధాంతముల నంగీకరించుచో, శ్రీమం

తులు తమ యభ్యాసముల విడచి, స్వభావముల మార్చు కొని, అజ్ఞాతమగు భావిసౌఖ్యముకై ప్రస్తుతము భయంకరమగు కష్టజీవిత మనుభవింపవలసియుండును. *

* క్రీస్తుగారి బోధలో ఈశ్వరుని లోకపితృత్వము సర్వసమత్వము ధర్మరూపత్వము ముఖ్యములు అపూర్వములు అని యిందు వ్రాయబడినది. క్రీస్తుఉండిన యూదదేశప్రాంతమందును యూరపులోను ఇవినూతనములే; కాని ప్రపంచమునకు అవినూతనములుకావు. మనభారతదేశమున క్రీ. పూ. చాలశతాబ్దముల క్రిందనే ఉండిన వేదములందును భగవద్గీతాదులందును గూడ ఈశ్వరుడు సర్వలోకజనకుడు, సర్వభూతసముడు, సర్వప్రాణిహితకరుడు, అను సిద్ధాంతములు చాలచోట్ల బోధింపబడెను.

"సవృక్షకాలాకృతిభిః పరోఽన్యోయస్మాత్ప్రపంచః
పరివర్తతేఽయం, ధర్మావహంపాప నుదంభగేశం జ్ఞాత్వాత్మ
స్థ మమృతం విశ్వధామ॥ (శ్వే. ఉ. 6. 6.)
ఏకోదేవః సర్వభూతేషు గూఢః సర్వవ్యాపీసర్వభూతాం
తరాత్మా.........(,, ,, 6-11)
పితాహమస్యజగతో.........(భ. గీ. 9-17)
పితాసిలోకస్య చరాచరస్య.........(,, ,, 11-43)

క్రైస్తవమతమునకు చాలపూర్వమే "సత్యంవద; ధర్మంచర" మున్నగు వేదవచనములు మనదేశమంతటను వ్యాపించి, నేటికిని భారతీయులకు అనుదినము జ్ఞప్తికి దేబడుచున్నవి. క్రైస్తవుల ముఖ్యసిద్ధాంతములనబడు ధర్మాఽహింసలను క్రీస్తు కయిదు శతాబ్దములకు పూర్వమే వేదఋషులు బుద్ధుడు జినుడు తమమతముల ముఖ్యసూత్రములుగా

బోధించిరి. ఇతరధర్మముల వదలి ఈశ్వరుశరణమొందుటచే పాపములుపో వుననుక్రైస్తవసిద్ధాంతముకూడ క్రీస్తుకుపూర్వము హిందూమతమునచెప్ప బడినదే. (ఉ. సర్వధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణం వ్రజ, అహం త్వా సర్వ పాపేభ్యో మోక్షయిష్యామి మాశుచః॥ భ. గీ. 18. 68). క్రీస్తుజననమునకు చాలపూర్వమే అనేక హిందూవిద్వాంసులు, అశోకాదుల ప్రోత్సాహమున బౌద్ధమతబోధకులును, ఆసియామైనరు అలెగ్జాండ్రియా మొదలగు ప్రాంతములకు వర్తకులతోబాటు [illegible] వెళ్ళి జ్ఞానవ్యాప్తిచేసినట్లును, అలెగ్జాండరుతోను పాగనీకరాజులతోను [illegible] లాను కొందరు పాశ్చాత్యులు మనదేశమునకువచ్చి హిందుసన్యాసుల తోను విద్వాంసులతోను పరిచయము చేసుకొనినట్లును గూడ, చారిత్రక నిదర్శనములు గలవు. అందువలన ఏసుక్రీస్తుకు రెండుశతాబ్దములు పూర్వమే భారతీయ మతసిద్ధాంతను లాప్రాంతముకు వ్యాపించియుం డును. ఆయంశము లేసుక్రీస్తు బోధలకాధారము లగుటలో ఆశ్చర్యము లేదు. దేవుడు అంతరిక్షమందును విశ్వమంతటను గూడ వ్యాపించియు న్నట్లు గూడ క్రీస్తుకు చాలపూర్వ ముపనిషత్తులలో చెప్పబడినది.

ఆస్తిత్యాగము గూర్చి యేసుక్రీస్తు బోధించెనని శ్రీ వెల్సుగారిందు నిరూపించిరి, ద్రవ్యము ఆస్తికామము విడుచుట అవసరమనియు అప్ప టికిపూర్వమే బౌద్ధులమూలగ్రంథములందును సనాతనార్యుల గ్రంథము ను స్పష్టముచేయబడినది.

"నవిత్తేన తర్పణీయోమనుష్యః......" క. ఉ.

"నసాంపరాయః ప్రతిభాతి బాలంప్రమాద్యంతం విత్తమోహే నమూఢం." (క. ఉ. 3-6)

హిరణ్మయేన పాత్రేణ సత్యస్యాపిహితం ముఖం,తత్త్వం పూషన్నపావృణు సత్యధర్మాయదృష్టయే. (ఈ. ఉ. 15;) దీనికి సాంప్రదా

తులు తమ యభ్యాసముల విడచి, స్వభావముల మార్చు
కొని, అజ్ఞాతమగు భావిసౌఖ్యముకై ప్రస్తుతము భయ
కరమగు కష్టజీవిత మనుభవింపవలసియున్నను. *

---

* క్రీస్తుగారి బోధలో ఈశ్వరుని లోకపితృత్వము సర్వసమత్వము ధర్మరూపత్వము ముఖ్యములు అపూర్వములు అని యిందు వ్రాయబడినది. క్రీస్తుఉండిన యూదదేశప్రాంతములందును యూరపులోను ఇవినూతనములే; కాని ప్రపంచమునకు అవినూతనములు కావు. మన భారతదేశమున క్రీ. పూ. చాలశతాబ్దముల క్రిందనే ఉండిన వేదములందును భగవద్గీతాదులందును గూడ ఈశ్వరుడు సర్వలోకజనకుడు, సర్వభూతసముడు, సర్వప్రాణిహితకరుడు, అను సిద్ధాంతములు చాలచోట్ల బోధింపబడెను.

"సవృక్షకాలాకృతిభిః పరోఽన్యో యస్మాత్ప్రపంచః
పరివర్తతేఽయం, ధర్మావహం పాపనుదం భగేశం జ్ఞాత్వాత్మ
స్థ మమృతం విశ్వధామ॥ (శ్వే. ఉ. 6. 6.)
ఏకో దేవః సర్వభూతేషు గూఢః సర్వవ్యాపీ సర్వభూతాం
తరాత్మా.........(,, ,, 6-11)
పితాహమస్య జగతో.........(భ. గీ. 9-17)
పితాసి లోకస్య చరాచరస్య.........(,, ,, 11-43)

క్రైస్తవమతమునకు చాలపూర్వమే "సత్యంవద; ధర్మంచర" మొన్నగు వేదవచనములు మనదేశమంతటను వ్యాపించి, నేటికిని భారతీయులకు అనుదినము జ్ఞప్తికి తేబడుచున్నవి. క్రైస్తవుల ముఖ్యసిద్ధాంతములనబడు, ధర్మాఽహింసలను క్రీస్తు కయిదు శతాబ్దములకు పూర్వమే వేదఋషులు బుద్ధుడు జినుడు తమమతముల ముఖ్యసూత్రములుగా

బోధించిరి. ఇతరధర్మముల వదలి ఈశ్వరునిశరణొందుటచే పాపములుపోవును క్రైస్తవసిద్ధాంతముకూడ క్రీస్తుకుపూర్వము హిందూమతమునచెప్పబడినదే. (ఉ. సర్వధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణం వ్రజ, అహం త్వా సర్వ పాపేభ్యో మోక్షయిష్యామి మాశుచః॥ భ. గీ. 18. 66). క్రీస్తుజననముకు చాలపూర్వమే అనేక హిందూవిద్వాంసులు, అశోకాదుల ప్రోత్సాహమున బౌద్ధమతబోధకులును, ఆసియామైనరు అలెగ్జాండ్రియా మొదలగు ప్రాంతములకు వర్తకులతోబాటు మతబోధలకై వెళ్ళి జ్ఞానవ్యాప్తిచేసినట్లును, అలెగ్జాండరులోను పాగనీకరాజులలోను దరిమిలాను కొందరు పాశ్చాత్యులు మనదేశముకువచ్చి హిందూసన్యాసులతోను విద్వాంసులతోను పరిచయము చేసుకొనినట్లును గూడ, చారిత్రక నిదర్శనములు గలవు. అందువలన ఏసుక్రీస్తుకు రెండుశతాబ్దములు పూర్వమే భారతీయ మతసిద్ధాంతము లాప్రాంతముకు వ్యాపించియుండును. ఆయంశము లేసుక్రీస్తు బోధలకాధారము లగుటలో ఆశ్చర్యము లేదు. దేవుడు అంతరిక్షమందును విశ్వమంతటను గూడ వ్యాపించియున్నట్లు గూడ క్రీస్తుకు చాలపూర్వ ముపనిషత్తులలో చెప్పబడినది.

ఆస్తిత్యాగము గూర్చి యేసుక్రీస్తు బోధించెనని శ్రీ వెల్సుగారిందు నిరూపించిరి, ద్రవ్యము ఆస్తికామము విడుచుట అవసరమనియు అప్పటికిపూర్వమే బౌద్ధులమూలగ్రంథములందును సనాతనార్యుల గ్రంథము. ను స్పష్టముచేయబడినది.

"నవిత్తేన తర్పణీయోమనుష్యః......" క. ఉ.

"నసాంపరాయః ప్రతిభాతి బాలంప్రమాద్యంతం విత్తమోహేన మూఢం." (క. ఉ. 3-6)

హిరణ్మయేన పాత్రేణ సత్యస్యాపిహితం ముఖం,తత్వం పూషన్నపావృణు సత్యధర్మాయదృష్టయే. (ఈ. ఉ. 15;) దీనికి సాంప్రదా

తులు తమ యభ్యాసములు విడచి, స్వభావముల మార్చుకొని, అజ్ఞాతమగు భావిసౌఖ్యముగై ప్రయత్నించుచు భయకరమగు కష్టజీవిత మనుభవింపవలసియుండును. *

---

* క్రీస్తుగారి బోధలో ఈశ్వరుని లోకపితృత్వము సర్వసమత్వము ధర్మరూపత్వము ముఖ్యములు అపూర్వములు అని యిందు వ్రాయబడినది. క్రీస్తు ఉండిన యూదదేశప్రాంతములందును యూరోపులోను ఇవి నూతనములే; కాని ప్రపంచమునకు అవి నూతనములు కావు. మన భారతదేశమున క్రీ. పూ. చాల శతాబ్దముల క్రిందనే యుండిన వేదములందును భగవద్గీతాదులందును గూడ ఈశ్వరుడు సర్వలోకజనకుడు, సర్వభూతసముడు, సర్వప్రాణిహితకరుడు, అను సిద్ధాంతములు చాలపట్ల బోధింపబడెను.

"సవృక్షకాలాకృతిభిః పరోఽన్యో యస్మాత్ప్రపంచః
పరివర్తతేఽయం, ధర్మావహం పాపనుదం భగేశం జ్ఞాత్వాత్మ
స్థ మమృతం విశ్వధామ॥ (శ్వే. ఉ. 6. 6.)
ఏకో దేవః సర్వభూతేషు గూఢః సర్వవ్యాపీ సర్వభూతాం
తరాత్మా.........(,, ,, 6-11)
పితాహమస్య జగతో.........(భ. గీ. 9-17)
పితాసి లోకస్య చరాచరస్య.........(,, ,, 11-48)

క్రైస్తవమతమునకు చాలపూర్వమే "సత్యంవద; ధర్మంచర" మున్నగు వేదవచనములు మనదేశమంతటను వ్యాపించి, కోటికొలది భారతీయులకు అనుదినము జ్ఞప్తికి తేబడుచున్నవి. క్రైస్తవుల ముఖ్యసిద్ధాంతములనబడు ధర్మాఽహింసలను క్రీస్తు కయిదు శతాబ్దములకు పూర్వమే వేదఋషులు బుద్ధుడు జినుడు తమమతముల ముఖ్యసూత్రములుగా

బోధించిరి. ఇతరధర్మములు గాని ఈశ్వరుని శరణుపొందుటచే పాపములుపో వునను గీతాసిద్ధాంతమునందే క్రీస్తుమార్గము హిందూమతమున చెప్ప బడినదే. (చూ. సర్వధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణం వ్రజ, అహం త్వా సర్వపాపేభ్యో మోక్షయిష్యామి మా శుచః॥ భ. గీ. 18. 66). క్రీ స్తుజననమునకు చాలపూర్వమే ఆ దేశ హిందూస్థానమునందు, అశోకుల ప్రోత్సాహమున బౌద్ధమతప్రచారకులు, అసీరియా, ఈజిప్టు, గ్రీసు మొదలగు ప్రాంతములకు వెళ్ళి జ్ఞానవ్యాప్తి చేసినట్లును, అలెగ్జాండరుతోను హిందూదేశమునకు వచ్చిన గ్రీకువారిలో కొందరు పాశ్చాత్యులు పరదేశములనుండి హిందూసన్యాసుల తోను విద్వాంసులతోను సంభాషణలు చేసుకొనినట్లును గూడ, చారిత్రక నిదర్శనములు గలవు. అందుచేత ఏసుక్రీస్తునకు రెండుశతాబ్దములు పూర్వమే భారతీయ మతసిద్ధాంతము ఆ ప్రాంతమునకు వ్యాపించియుం డును. ఆయంశము యేసుక్రీస్తు బోధల యాధారము అగుటలో ఆశ్చర్యము లేదు. దేవుని అంతర్యామిత్వమును విశ్వవ్యాపకత్వమును గూడ వ్యాపించియు న్నట్లు గూడ క్రీస్తునకు చాలపూర్వ ముపనిషత్తులలో చెప్పబడినది.

ఆస్తిత్యాగము గూర్చి యేసుక్రీస్తు బోధించెనని శ్రీ వెల్సుగారిందు నిరూపించిరి, ద్రవ్యము ఆస్తికాయము విడుచుట అవసరమనియు అప్ప టికిపూర్వమే బౌద్ధులయొక్క గ్రంథములందును సనాతనార్యుల గ్రంథము న స్పష్టము చేయబడినది.

"నవిత్తేన తర్పణీయో మనుష్యః......" క. ఉ.

"నసాంపరాయః ప్రతిభాతి బాలంప్రమాద్యంతం విత్తమోహేన మూఢం." (క. ఉ. 2–6)

హిరణ్మయేన పాత్రేణ సత్యస్యాపిహితం ముఖం, తత్త్వం పూష న్నపావృణు సత్యధర్మాయదృష్టయే. (ఈ. ఉ. 15;) దీనిని సాంప్రదా

యితరులు వేరు అర్థము చేయుదురు; కాని పైవిభాగమునను ఇందు సూచిత మని తోచును.

కుర్యాద్విద్వాంస్తథాఽసక్తశ్చికీర్షుర్లోకసంగ్రహమ్,

(భ. గీ. 3. 15)

అనికేతః స్థిరమతిః భక్తిమాన్ మే ప్రియో నరః. (భ. గీ. 12, 19)

సుసుఖం వత జీవామ యేసం నో నత్థి కించన, పీతిభక్ఖా భవిస్సామ దేవా ఆభస్సరా యథా. (ధ. ప. 15. 4.)

యమ్హి సచ్చం చ ధమ్మో చ అహింసా సంయమో దమో, స వే వంతమలో ధీరో థేరో ఇతి పవుచ్చతి (ధ. ప. 19. 6)

(=సత్య, ధర్మ, అహింసా, సంయమ దమములుండు వాంతమలుడు ధీరుడు స్థవిరుడు అగును.)

పైనచెప్పిన క్రీస్తుయొక్క సాంఘిక రాజకీయభావముల నిప్పటి క్రైస్తవప్రముఖులాచరణలో అంగీకరింతురని తోచదు; ముఖ్యపాశ్చాత్యదేశములు క్రైస్తవపాలన యందే యున్నవి; ఇంచుమించు అందలి ప్రజలందరును క్రైస్తవులే. అందు ఈ సిద్ధాంతములకు పూర్తిగా వ్యతిరేకములైన సామ్రాజ్యకాంక్ష, ధనాశ, స్వసంఘాభినివేశము, సగ్రవ్యాకర్షణము, మారణయంత్రపరిత్రాణము, ప్రబలియున్నవి. ఈ కాంక్షనిప్పటిలౌకిక జనులేగాక చాలమంది క్రైస్తవ గురువులు మతవ్యాపకులు కూడ పరోక్షముగ నభిమానించుచున్నారు.

క్రైస్తవసిద్ధాంతముల పరిణామము.

బైబిలులోని నాలుగు సువార్తలవలన, యేసు క్రీస్తు వ్యక్తి, ఆయన ఉపదేశము, మనకు తెలియును. కాని, అందుచే క్రైస్తవుల ఆచారవిభాగములు తెలియవు. క్రైస్తవ విశ్వాసముల ముఖ్యసూత్రములు యేసు యొక్క ప్రత్యక్షానుచరులు వ్రాసిన 'ఎపిస్టిల్సు' అను వాటిలో కనబడును.

క్రైస్తవసిద్ధాంతప్రవర్తకులలో ముఖ్యుడు 'పాలు'; ఆయన యేసును చూడలేదు; యేసు బోధింపగా వినలేదు. ఆయన అసలుపేరు సౌలు. క్రీస్తుకాలము తరువాత ఆయన శిష్యబృందమును 'సౌలు' చాల బాధపెట్టి, అందుచే మొదట ప్రముఖుడయ్యెను; కాని తరువాత మారుమనస్సుగా క్రైస్తవుడై, 'పాలు' అని పేరు పెట్టుకొనెను. ఆయన మంచి మేధావి; ఆకాలపునాటి శాస్త్రవిద్యలయందు విశేష శ్రద్ధ వహించెను. అప్పటి యూదమతమును మిత్రమతమును అలెగ్జాండ్రియామతమునుగూడ ఆయన చక్కగా నేర్చుకొని, ఆమతముల విశేషసంగతులను ఆయన క్రైస్తవమతములోనికి తెచ్చెను. క్రీస్తు ముఖ్యోపదేశమగు దేవరాజ్యసిద్ధాంతము నాతడేమియు వృద్ధిజేయలేదు; కాని యూదులకు ముందురాబోవునని చెప్పబడిన క్రీస్తు ఈ

యేసే అని, పూర్వపుయజ్ఞ బలులవలె ఈయేసు మరణ మును మానవజాతి విముక్తినిమిత్తమై జరిగిన యజ్ఞమని, ఆయన బోధించెను. మతములిట్లు వ్యాపించుచో, వీటిలో నొకదాని కర్మకాండ బాహ్యచిహ్నములు రెండవ దానిలోనికి వ్యాపించుచుండును. ఇప్పుడు చీనాలోని బౌద్ధాలయములు అచ్చటి లోత్సేస్థాపించిన 'తవో' మతపు దేవాలయములవలెనే యున్నవి. కాని బుద్ధునియొక్కయు లోత్సేయొక్కయు మూలసిద్ధాంతములు కేవలభిన్నములు. అట్లే మిత్రలఅలెగ్జాండ్రియామతములందువలె, మతాచార్యుల శిరోముండనము, ప్రొస్టుబడులు, యజ్ఞవేదికలు, క్రొవ్వువత్తులహారతులు, మంత్రజపములు, విగ్రహములు, మొదలగు బాహ్యపరికరములేగాక, ఆమతముల ప్రార్థనా వచనములు ఆధ్యాత్మికభావములుగూడ, క్రైస్తవమతము లోనికిజేరినను, ఆమతమునకు న్యూనతలేదు. ఈమతము లన్నియు ఇంక కొన్నిచిల్లరమతములతోసహా, ఒకదాని ప్రక్కనొకటి వృద్ధినొందుచుండెను. ఒకమతమునుండి మరి యొకదానిలోనికి జనులు తరుచు మారుచు,ప్రచారము సలుపుచుండిరి; వీనిలోనే ఒకదానికి ప్రభుత్వావలంబనముండు చుండెను. యూదులవలెనె, క్రైస్తవులును సీజరును దేవునిగా పూజింపనందున, ఇతరులకన్న వారిపై ప్రభుత్వమున

కనుమానము లేదు. ఇట్లు చేసిన ఏసు ఉపదేశముల తీవ్రత చేతను, క్రైస్తవమతము రాజ్యస్థాపనమతముగా నెంచబడెను.

'ఆరియస్' వలెనే, క్రీస్తును స్వతంత్రుడుగను నిత్యామరత్వమిచ్చుటకై దిగివచ్చినవాని పాలుస్తన స్థాపించెను. తరువాత యేసుక్రీస్తును విశ్వజనకుడగు దేవునికిని గల సంబంధమును గూర్చి, అప్పటి క్రైస్తవసంఘములలో తీవ్రశాస్త్రచర్చ జరిగెను. ఏసు దేవాంశికుడే గాని, ఆయన అసలు దేవునికన్న భిన్నుడు తక్కువవాడని, 'ఆరియనులు' బోధించిరి. ఏసు భగవత్స్వరూపమే; తండ్రి వలెనే సకల విశ్వకర్త్రాదివృత్తుల జేయునట్టి, దేవుడు యేసువలెనే మనుష్యునిగను లోకజనకుడుగ గూడ నున్నాడని, సబెల్లియనులనిరి. దేవుడొక్కడే కాని తండ్రి కొడుకు పరిశుద్ధాత్మ (మాయ) అను మూడు రూపములు గలవని త్రిమూర్తివాదులనిరి. కొంతకాలము వరకు ఆరియనుల వాదమే పైచేయిగా నుండెను; తరువాత వాదోపవాదములు పరస్పరహింస యుద్ధములు జరిగి, చివరకు త్రిమూర్తివాదమునే క్రైస్తవులంగీకరించిరి. అతనేషియనుసిద్ధాంతమున, ఈవాదము వివరింపబడియున్నది.

ఈచర్చలగూర్చి, ఇంక వినదింపను. ఈచర్చల కన్న క్రీస్తునోపదేశముల ప్రభావమే అధికముగ వ్యాపించి, అందుచే నరజాతి నైతికాధ్యాత్మికజీవనమున నూతనదశ కలిగెను. దేవుడే విశ్వజనకుడనుటచే, అందిమిడియున్న విశ్వమానవసౌభ్రాత్రమును, ప్రతినరుడు దేవుని పవిత్రవాసస్థలము అను సిద్ధాంతము, కలిగెను; వానిచే మానవజాతియొక్క భావిసాంఘికరాజకీయ జీవితమునందమితమైన పరిణామము కలిగెను. క్రీస్తుమతము వ్యాపించినమీదట, లోకులకు తోటినరులపై నొకనూతనగౌరవము కలిగెను. పాలు ప్రవక్త బానిసలు లొంగియే యుండవలెనని బోధించినసంగతి నిజమే; కాని సువార్తలలో యేసు ఉపదేశతత్వముకు నరుడు నరులస్వాధీనముచేసికొనుట, అప్పటి ప్రదర్శనరంగములు, మృగయుద్ధము, కేవల విరుద్ధములనుట నిశ్చయము.

క్రీ. త. మొదటి రెండుశతాబ్దములలోను ఆమత భావముల ననేకజను లామోదించిరి. రోమకసామ్రాజ్య మంతట నామతము వ్యాపించెను. చక్రవర్తులలో కొందరు తటస్థులుగాను ఉండిరి. 2, 3, వ శతాబ్దములందు దాని నణచివేయ యత్నము జరిగెను. 303 లోను, ఆతరువాత డయోక్లెషియను చక్రవర్తిక్రిందను, చివరసారి చాలహింస

జరిగెను; క్రైస్తవాలయముల ఆస్తులు జప్తుచేయబడెను; బైబిలుమొదలగు మతగ్రంథములు తీసికొని నశింపజేసిరి; క్రైస్తవులకు ప్రభుత్వోద్యోగము తీసివేయబడెను; కొందరికి మరణశిక్షకూడ జరిగెను. గ్రంథముల యాధిక్యము నధికారులు గుర్తించినట్లు తోచును. గ్రంథాధారములగు ఈయూద క్రైస్తవమతములు రెంటను వ్యాపించుటకు జనులు విద్య నేర్వవలసియుండెను; అందుచేనవి విద్యావ్యాప్తి కలిగించుమతము లయ్యెను. పూర్వపుమతములచే జనుల జ్ఞానాభివృద్ధి కెట్టి ప్రేరణ గలుగలేదు. ఆకాలపుపశ్చిమ యూరపులో అనాగరికులచే గలిగిన కల్లోలసమయమున, ముఖ్యముగా క్రైస్తవబోధకులే విద్యాసంప్రదాయము నిలిపిరి. ఆమతము డయోక్లీషియను పెట్టిన బాధలకణగి పోక, దినదినవ్యాప్తియయ్యెను. కొన్నిరాష్ట్రముల ఉద్యోగులు క్రైస్తవులే; అందుచే నాయాజ్ఞ కార్యకారికాలేదు. 317 లో సహాయ చక్రవర్తియగు గలేరియసు క్రైస్తవుల నెవరును బాధింపకుండ ఆజ్ఞనిచ్చెను; క్రైస్తవ మిత్రుడై తరువాత క్రైస్తవమతావలంబియైన కాన్స్టంటైను చక్రవర్తి 324 లో తాను దేవాంశసంభూతుడు కానని చెప్పి, తన సేనలజెండాలమీదను డాలులమీదను క్రైస్తవచిహ్నముల వేయించెను.

తరువాతకొలది యేండ్లలోనే క్రైస్తవమతము ప్రభుత్వమతమై స్థిరపడెను. మిగిలిన పోటీమతములు శీఘ్రముగా నశించెను; కొన్ని ఈమతములో సూరించుకొని పోయెను. 330 లో థియొడోసియసు అలెగ్జాండ్రియాలోని జూపిటరు సెరపిసు విగ్రహమును నశింపజేసెను. ఐదవ శతాబ్దమునుండి రోమకసామ్రాజ్యమందు క్రైస్తవదేవాలయము అబోధకులునే ఉండెను. *

* క్రీ. త. శ. 4. శతాబ్దములకాలమందే కొందరు రోమకసామ్రాజ్యపు క్రైస్తవులు వర్తకులతోబాటు దక్షిణభాగతదేశపు పశ్చిమతీరముకువచ్చి అప్పటినుండి క్రైస్తవమతముబోధించిన నిదర్శనములు కలవు. సిరియను క్రైస్తవులనబడు ఆబాపతు క్రైస్తవులిప్పుడును విశేషముగ తిరువాన్కూరులోను ఇతరమళయాళప్రాంతములందును కలరు. వారి యాచారములకును పోర్చుగీలు ఫ్రెంచి ఇంగ్లీషు మిషనరీల ప్రోత్సాహమున 16వ శతాబ్దమునుండి ఇటీవల క్రైస్తవులైనవారి ఆచారములకును కొన్ని భేదములు కలవు.

పాశ్చాత్యదేశమంతటను క్రైస్తవమతమే ప్రభుత్వమతముగా నున్నది. అనగా ఆయాదేశపు ప్రభుత్వములు సాలీనా ప్రభుత్వాదాయమునుండి కొంతసొమ్ము క్రైస్తవమతసంస్థలకై వినియోగింతురు. (రష్యాలోమాత్ర మిటీవల సామ్యవాదులగు బోల్షివిక్కులచే ఈపద్ధతి తీసివేయబడినది.) ప్రస్తుతము మనదేశము క్రైస్తవదేశీయులచే పాలింపబడుటచే, మనదేశమునగూడ నిప్పుడు క్రైస్తవమతమే ప్రభుత్వమతము, అనగా మనదేశీయులలో క్రైస్తవులు చాలతక్కువమందియే అయినను

మనదేశపుపన్నులబాపతు మన ప్రభుత్వపు ఖజానానుండి, సాలీనా కొంత సొమ్ము క్రైస్తవులమతపువర్గాల నియుక్తులగు బిషప్పులు మొదలగు ఆ మతగురువుల జీతములకు కావలసిన నిధులు ఏర్పాటు చేయబడి, క్రైస్తవులకు ప్రత్యేకప్రోత్సాహము కలుగజేయుచున్నది.

సంచారిజనులచే సామ్రాజ్యవిచ్ఛిత్తి.

రోమకసామ్రాజ్యము సాంఘికముగ క్షీణించుచు నైతికముగ శిథిలమగుచునె, 3 వ శతాబ్దియంతయు అనాగరికుల నెదుర్కొనవలసివచ్చెను. ఆకాలపు చక్రవర్తులు సర్వసేనాధిపులై, తమయుద్ధావసరములకై రాజధానిని మార్చుచుండిరి. ఒకప్పుడు ఉత్తరఇటలీలోని మిలానుపురిలోనుమఱియొకప్పుడు ఇప్పటిసర్వియాదేశపు సిగ్గియంలోను నిష్‌లోను, ఇంకొకప్పు డాసియామైనరులోని కోమిడియాలోను రాజధానియుండెను. ఇటలీ మధ్యనున్న రోము నగరము కేంద్రముగాక క్షీణించుచుండెను. సామ్రాజ్యము శాంతమై జనులు నిరాయుధులైయుండిరి. అధికారము సేనాగతమగుటచే చక్రవర్తు లందుపై నాధారపడుచు, మిగిలిన ప్రజలవిషయమున పారసీకాది ప్రాచ్యరాజులవలె నిరంకుశులైరి. డయోక్లిషియను కిరీటమును ప్రాచ్యరాజుల దుస్తులను ధరించెను.

ఆసామ్రాజ్యపు రైనుడాన్యూబునదుల సరిహద్దునుండి, శత్రువులొత్తిడిజేయుచుండిరి. రైనుపైన ఫ్రాంకులు, ఇతరజర్మనుజాతులు, ఉత్తరహంగేరీలో వండాలు జాతులు, ప్రస్తుత రుమేనియాయగు అప్పటి డాసియాలో 'విసి

గాత్తులు' (పశ్చిమగాత్తులు) సిరివెనుక దక్షిణరష్యాలో ఆస్ట్రగాత్తులు (తూర్పుగాత్తులు) సిరివెనుక వాల్గానదీప్రాంతమున 'ఆలనులు', నివసించుచుండిరి. హూణసమయముననే మంగోలియనులు యూరపుపై కివచ్చిరి. 'ఆలను' 'ఆస్ట్రగాత్తు'లనుండి హూణులు పశ్చిమగాత్తులను బాధలుచేయుచు, వారిని పడమటికి తరుముచుండిరి. ఆసియాఖండమున పర్షియా పునరుజ్జీవితమై, రోమనుసరిహద్దుల భేదించెను. 'ససనిదు' వంశరాజుల క్రింద నవీనపారసీకము బలీయమై, ఆసియాలో తరువాత మూడుశతాబ్దములు రోమకసామ్రాజ్యముకు పోటీదై, ముఖ్యమైన ఘర్షణశీలముగ నుండెను.

యూరపుఖండ చిత్రపటమును చూచినచో, ఆరోమకసామ్రాజ్యపు ప్రత్యేకలోపము స్పష్టమగును. డానూబునది అడ్రియాటిక్సముద్రమునకు కొంచెము సుమారు రెండు వందలమైళ్ళదూరమున ఇప్పుడు బోస్నియా సెర్వియా యనబడు ప్రదేశమునకు వచ్చును; అచ్చట ఆనది హఠాత్తుగా మలుపులు తిరుగును. రోమనులెన్నడును సముద్రమార్గమును రహదారిగా నుంచుకొనకపోవుటవలన, లాటినుభాషకమగు సామ్రాజ్యపు తూర్పుభాగములును, ఈ రెండువందలమైళ్ళ స్థలముద్వారానే వచ్చి పోవుచుండిరి.

ఈమలుపు యొద్దనే అనాగరికజాతు లెక్కువగా ఒత్తిడి జేసి, ఆమార్గస్థలమును భేదించిరి; అంతట ఆసామ్రాజ్యము రెండు ప్రత్యేకభాగములై పోయెను.


ఆసామ్రాజ్యమింకను బలీయముగ నుండినచో, డాసియాప్రదేశము తిరుగవశస్థై యుండును, కాని ఆశక్తి నశించెను. కాన్స్టంటైను దైవభక్తిగల యోగ్యుడే; ఈ స్థలముననే ఆయన ఒకసారి గాత్తుల దాడినాపెను; కాని డాన్యూబు నదికావలకు తరుమలేకపోయెను. సామ్రాజ్య పుగృహకల్లోలముల సవరించుటతోనే అతనికిసరిపోయెను. ఈజీర్ణించు సామ్రాజ్యము నుద్ధరింప క్రైస్తవమతపు నైతిక బలమును ఐక్యభావమును ఆతడుపయోగించెను; హెల్లెస్పాంటు జలసంధియొద్ద బిజాంటియమును స్థిరరాజధానిగా జేయనిశ్చయించెను. అదియే యిప్పటి కాన్స్టాంటినోపిలు. ఆపురము కట్టుచుండగనే, ఆతడు మరణించెను. ఆయన రాజ్యాంతకాలమున నొకచిత్రము జరిగెను. 'గాత్తు'లబత్తిడిపొందిన 'వండాలు'లు రోమకరాజ్యమున కొంతస్థలము గోరి, హాంగెరీలో డాన్యూబునదికి పశ్చిమమందు పన్నోనియాప్రవేశించి, అందువాస మేర్పరచుకొనిరి. ఆయోధులు పేరుకు రోమనుసైనికులైనను, వారితో కలసిపోక, తమ నాయకుల క్రిందనేయుండిరి.

తన మహారాజ్యమును సుఖముగానుండగనే, కాన్‌స్టాంటైనుకాలము చేయగా, సరిహద్దును భేదించి విసిగొత్తులు కాన్‌స్టాంటినోపిలును సమీపించి, ఆడ్రియనోపిలు వద్ద వాలెన్సుచక్రవర్తినోడించి, (వాండాలులు పనోనియాలోవలె) ఇప్పటి బల్గేరియాదేశమున స్థిరవాస మేర్పరచుకొనిరి. నామమాత్రమున వారు చక్రవర్తికి లోబడినను, క్రియను విజేతలేయైరి.

క్రీ. శ. 375 మొదలు 395 వరకు థియోడోసియసు పాలించినప్పుడు సామ్రాజ్యము స్థూలదృష్టికి సరిగనేయుండెను. అప్పటికిని పనోనియాలోని సేనలకు 'స్టిలికో' అను వండాలును, బాల్కను ద్వీపకల్పమున 'అలరికు' అను గాత్తును, నాయకులైరి. థియోడోసియసు నాల్గవ శతాబ్దము చివర కాలముచేయగా, అతనికొమరు లిద్దరిలో కాన్‌స్టాంటినోపిలువాసియగు ఆర్కేడియసునకు అలరికును, రెండవవాడగు ఇటలీవాసి హానోరియసుకు స్టిలికోయు, సహాయులైరి. ఆ రాజపుత్రుల కేలుబొమ్మలుగానుంచి, సేనానులిద్దరును సామ్రాజ్యాధికారముకై పోరిరి; ఆయుద్ధమున అలరికు ఇటలీప్రవేశించి, రోమును ముట్టడించి, క్రీ. శ. 410 లో దానిని పట్టుకొనెను.

5 వ శతాబ్దపు పూర్వార్థమున, యూరపునందలి రోమకసామ్రాజ్య మంతయు సంచారిజాతుల బందిపోటు సేనల కెరయయ్యెను. ఆకాలపుజనులస్థితి దుర్గ్రాహ్యము; ఫ్రాన్సు, స్పెయిను, ఇటలీ బ్రిటను దేశములందు పట్టణముల జనసంఖ్యతగ్గి క్షీణించి, దరిద్రస్థితిలో నుండెను; అచ్చటిపౌరుల జీవనము నీచమై, అస్థిరమై, దుర్భరమై యుండెను. అప్రాప్యుడై దూరమందున్న చక్రవర్తిపేరట, ఆయాప్రాంతముల యుద్యోగులే సర్వాధికారులై, యథేష్టముగ వర్తించుచుండిరి. క్రైస్తవదేవాలయములందలి బోధకులు పురోహితులు సాధారణముగ నిరక్షరులై యుండిరి. విద్యక్షీణించి, మూఢవిశ్వాసములు భయము జనుల నావరించెను; కాని లూటీదార్లు నశింపజేసినచోట్ల దప్ప, తక్కిన అన్నిచోట్లను గ్రంథములు చిత్తరువులు విగ్రహాదులు ఇంకను నిల్చియేయుండెను.

గ్రామజీవితమును దుఃస్థితిలోనేయుండి, ఈతిబాధ లధికమయ్యెను. కొన్నిప్రాంతములు యుద్ధమువలనను అంటువ్యాధివలనను నిర్జనమయ్యెను. బాటలు, అడవులు, బందిపోట్లపాలైనవి. ఇట్టిప్రదేశములలోనికి సంచారిజాతులు యథేచ్ఛగ బ్రవేశించి. తమనాయకుల నచ్చటిపాలకులుగజేసి, తరువాత వారికి రోమనుల అధికారబిరుద



సంచారజాతులు — రోమక సామ్రాజ్యము

మిచ్చిరి. ఈసంచారు లగ్నినాగరికులైనచో, ఓడినవారిని కొంతమన్నించి, వారిపట్టణముల బాలించుచు, వారితో గలసి సంబంధముల జేసికొని, లాటినుభాషనుతమస్వరముతో నేర్చుకొనుచుండిరి. కాని ఆంగ్లదేశమందు రోమక రాజ్యమును జయించిన జూట్లు ఆంగిలులు సాక్సనులు సేద్యదారులగుటచే, ఆపట్టణముల యవసరము లేక, వారు దక్షిణాంగ్లదేశమందలి రోమనునాగరికుల పూర్తిగా తొలగించి, వారిభాషకు బదులు తమట్యూటను శాఖలోని ఆంగ్లమునే ప్రవేశింపజేసిరి; దానిపరిణామమే ఇప్పటి ఇంగ్లీషుభాష.

ఆయూజర్మను స్లవోనికు తెగలు ఆచెదరిపోయిన సామ్రాజ్యమందు దోపిడికై సౌఖ్యవాసముకై జరిగించిన రాకపోకల వివరించుట కిచ్చట అవకాశము లేదు. మచ్చునకు వండాలు తెగను తీసికొందము. వారు చరిత్రకాలారంభమున తూర్పుజర్మనీకివచ్చి, తరువాత వెనుకజెప్పిన రీతిని పన్నోనియాలో వసించి, క్రీ. శ. 425 ప్రాంతమున అక్కడనుండి మధ్యనున్న రాష్ట్రములగుండ స్పెయినులోనికి బోయిరి; అచ్చట నదివరకే రష్యానుండి వచ్చిన విసిగాత్తులు మొదలగు ఇతర కొందరు జర్మనులు తమ ప్రభువుల నియమించుకొనియుండిరి. అందుచే వండాలులు,

'జెన్సెరిక్' అను నతని నాయకత్వమున, 420 లో ఉత్తర ఆఫ్రికాకుపోయి, 439 లో కార్తేజిని బట్టుకొని, అచట నౌకాదళమును నిర్మించి, దానితో సముద్రముపై నధికారులైరి. అప్పటి కర్థశతాబ్దము పూర్వము 'అలరిక్' చేసినదోపిడినుండి రోము కొంచెముగా కోలుకొనుచుండెను; దానిని వారు 455 లో పట్టుకొని, తరువాత సిసిలీ, కార్సికా, సర్డినియాలను పశ్చిమమధ్యధరాసముద్రములోని ఇతరద్వీపములనుగూడ, వశపరచుకొనిరి. ఇట్లిప్పటికి సుమారు 7 శతాబ్దులక్రింద కార్తేజివారు నిర్మించినంత సముద్రసామ్రాజ్యము నొకదాని నిర్మించి, వారు 477 ప్రాంతమున, మహాబలులై, అత్యల్ప సంఖ్యాకులయ్యు, ఈ ప్రదేశము లన్నిటిని తమ యధికారమునం దుంచుకొనిరి. పైశతాబ్దిలో ఈమహారాజ్యము నంతను కాన్స్టెంటైను రాజవంశీయుడగు మొదటి జస్టినియను జయించి, తాత్కాలికముగ ప్రాచ్యరోమకరాజ్యమున జేర్చెను.

ఈవండాలులవలెనే ఇతరసాహసికులనేకులిట్లేయుండిరి. ఈస్థితిలో సువర్ణదేహులు అతిసాహసోత్సాహవంతులు మంగోలుజాతీయులు అగుహూణులు తూర్పునుండి తాత్తాలులు ఇంక యూరపురంగమునకు రా నారంభించిరి.

[illegible]లు: పశ్చిమ సామ్రాజ్య [illegible]ము.

యూరపుపై [illegible] మంగోలియనుల [illegible] మానవచరిత్రలో [illegible]. క్రీ. పూ. సుమారు [illegible] శతాబ్దముల వరకు మంగోలియనులకు [illegible] ప్రత్యక్ష సంపర్కము లేదు. ఉత్తరమున [illegible] నున్న గడ్డిగల మైదాన ప్రదేశములందు, పశ్చిమమున '[illegible]డు' దేశమువరకు '[illegible]' లను [illegible] వారు [illegible] చనిరి. కాని ప్రపంచపు ప్రాచీనచరిత్రమున వారికియు పాల్గొనలేదు. పశ్చిమ ప్రదేశమున [illegible] వర్ణులు ఆర్యులు [illegible] తులగుచుండిరి. యూరపు[illegible] మంగోలియనుల [illegible]టమాత్రముతప్ప, దక్షిణమునుండి కేవలము [illegible] వారుగాని, ప్రాచ్యదేశమునుండి మంగోలియనులుగాని, ఈమహారంగమునందంతవరకు పాల్గొనలేదు. అప్పుడు ఈసంచారి మంగోలియనులు పశ్చిమముగ వచ్చుటకు గొన్ని కారణములు గలవు. ఒకటి: 'హాను' వంశీయుల పాలనమున శ్రీమంతమైన చీనారాజ్యమున ప్రజాసంఖ్య వృద్ధియయ్యెను; ఆసామ్రాజ్యము బలీయమై, ఉత్తరముకు విజృంభించెను; రెండవది; కాలక్రమమున ఆర్యమంగోలియనుజాతుల కద్దము

గమధ్యనుండిన మరుగుస్థలము వానలు కొంతతగ్గుటవలన ఎండియు, అప్పటి మరుభూములలో వర్షించి బీడులేర్పడియు, ఆప్రదేశము వాసయోగ్యమై కాలము సుభిక్షమయ్యెను. అందుచే జనసంఖ్య బాగుగా వృద్ధియై, పశ్చిమమున క్రొత్తగా బాగుపడిన ప్రదేశములను మంగోలులాక్రమించి, ఆపైకి వ్యాపించిరి. ఇంకొక కారణము: రోమక సామ్రాజ్యమున అప్పటి ఆర్థికదుస్థితి శిథిలత్వము, ప్రజాక్షయము, కల్గించెను; మరియు, అప్పటి శ్రీమంతులు, తరువాత సైనికరాజోద్యోగులును, సామాన్యజనుల పీల్చిపిప్పిచేసిరి. అందుచే చీనులనుండి ఒత్తిడి, మధ్యప్రదేశపు ఆటంకము పోవుట, రోమనులక్షీణదశ, ఈమూడును మంగోలియనులకేకకాలమున తటస్థించెను. †

ఈ హూణులు క్రీ. త. మొదటిశతాబ్దముననే యూరపుఖండపు తూర్పుసరిహద్దుచేరిరి; కాని 4,5 వశతాబ్దములందే యీ మైదానములందు ప్రబలులైరి. 5 వ శతాబ్దము హూణులశతాబ్దము; వండాలు నాయకుడు 'హూనో

† ఈహూణులదాడి ప్రభావము కొంతవరకు మనభారతదేశమునకు తగిలి, పంజాబుప్రాంతపు పరిస్థితులు చెడెను. కాని గుప్తవంశపాలనమున తిరుగ నార్యావర్తమేకమై, జాతీయభావమును బలీయమైయుండెను. అప్పటి ఆర్యావర్తపుభారతీయు లొకేభాష ఒకేనాగరికత ఐకమత్యము కలిగియుండి, చాలవరకు హూణధాటి నెదుర్కొన గలిగిరి.

హూనోరియసు'కు యూజనూని అగు 'స్టిలికో' క్రింద కొందరుహూణులు సేనాపతులుగా మొదట ఇటలీలో ప్రవేశించి, తరువాత వండాలులు ఖాళీచేసిన పన్నోనియా నాక్రమించిరి.

5 వ శతాబ్దపు రెండవపాదమున హూణులలో 'అత్తిల' అను మహాప్రసిద్ధ నాయకుడు దేరెను. ఈతని స్వభావమునుగూర్చి మనకు స్పష్టముగా తెలియును. అతడు హూణులనేగాక కొన్ని జర్మనుతెగలగూడ పాలించెను. అతని సామ్రాజ్యము పశ్చిమయూరపులోని రైనునది మొదలు మధ్యఆసియా మైదానములవరకు వ్యాపించెను. అతడు చీనారాజులతో రాయబారము నడిపెను. కాంస్టాంటినోపిలునుండి ప్రిస్కసుఅను రాయబారి హాంగెరీ మైదానములో డాన్యూబునదికి సమీపముననున్న ఈతని ముఖ్యస్థానమునకు వచ్చి చూచి, అచ్చటి పరిస్థితులగూర్చి వ్రాసెను. వీరిజీవితపద్ధతి వీరికిపూర్వ మచ్చటనుండిన ఆదిమార్యులవలె నుండెను. సామాన్యజనులు గుడిసెలలోను డేరాలలోను, నాయకుల మందిరాంగణములందును, వసించుచుండిరి; విందులు, మధుపానము, కవులగానములు, జరుగుచుండెను. అప్పటి కాన్స్టాంటినోపిలుపాలకుడైన ఆర్కేడియసు పుత్రుడగు రెండవథియోడోసియసుయొక్క

క్షీణించునాగరికాస్థానముకన్న, అత్తిలుని రాజధాని సభాస్థలియే హోమరు కథానాయకులకు అలెగ్జాండరు అనుచరులకుగూడ ఎక్కువ రంజకము సజాతీయముగ ఉండి యుండును.

పూర్వము ఈజియను నాగరికస్థానమును అనాగరకగ్రీకు లాక్రమించినట్లే, మధ్యధరాప్రాంతపు గ్రీకు రోమనునాగరిక దేశములను అత్తిలుని నాయకత్వమున హూణులు ఇతర సంచారిజాతులు పూర్తిగా నాక్రమింతురని, వెనుకటి చరిత్రయే తిరిగి అంతకన్న నధికముగ జరుగునని, కొంతకాలము తోచదగియుండెను. కాని కొంతవరకు సంచారులైనను గ్రీకులు తరువాత గోపాలురై స్థిరవాసులైరి. అట్లుగాక, హూణులెల్లపుడును సంచారులుగ నేడుండిరి. అందుచే వారెచ్చటను స్థిరులుకాక, దోపిడిచేసి పోవుచుండిరి. అత్తిలుడు థియొడోసియసుసామ్రాజ్యమును కొన్నియేండ్లు యథేచ్ఛగ పీడించుచుండెను; అత్తిలుని సేనలు కాంస్టాంటినోపిలు ప్రాకారమువరకున్న దేశమంతను లూటీచేసి ధ్వంసము చేసెను. బాల్కను ద్వీపకల్పమందలి 70 పురముల నీతడు నశింపజేసెనని, థియోడోసియస్ రాజతనికి కప్పమనుపేర లంచము నిచ్చుకొని ఆవలకు పంపివేసెనని, అతని నెట్లైన ఖూనీచేయింప గూఢచారుల

బాపెనని, † గిబ్బను చెప్పుచున్నాడు. 451 లో, అత్తిలు డు తనదృష్టిని రోమనుసామ్రాజ్యపు లాటిను (పశ్చిమ) ప్రాంతములవైపు మరల్చి, గాలుపై దండెత్తి ఉత్తరగాలు లోని ప్రతిపురమును దోచెను. రోమనుసామ్రాజ్యసేనలును ఫ్రాంకులు, విసిగాతులు నేకమై అతనినెదిర్చి, చాలోనుల యుద్ధమున ట్రాయిసుసమీపమున నతనినోడించిరి; అందు రెండు న్నరలక్ష మూడున్నరలక్షలలోపు జనులు నిహతులైరి, అందుచే గాలునం దాటంకము కలిగెను. కాని మరుసాలున నాతడు 'వెనీషియా' ద్వారా యిటలీలోనికి ప్రవేశించి; అందలి 'అక్విలియా' 'పాడువా' నగరములు ధ్వంసముచేసి, మిలానుపురమును దోపిడిచేసెను. ఈ ఉత్తరయిటలీపుర ములనుండియు ముఖ్యముగా పాడువానగరమునుండియు భయ విహ్వాలులగు జనులనేకులు, అడ్రియాటికు సము ద్రపు ఉత్తరమున పెద్దమడుగులలో నేర్పడిన లంకలకు బోయి, అచ్చట వసించిరి. అదియే క్రమముగా వృద్ధినొంది, 'వెనీస్' నగరమను పేరబరగి, మధ్యకాలమందు సుప్రసిద్ధ వ్యాపారస్థలమయ్యెను.

---

† ఎడ్వర్డు గిబ్బను 18 వ శతాబ్దపు ఆంగ్లచారిత్రకుడు, రోమను రాజ్యపు అంత్యదశగూర్చి డిక్లైన్ అండ్ ఫాల్ ఆఫ్ ది రోమన్ ఎంపైర్ అను విపులగ్రంథము వ్రాసెను.

453 లో అత్తిలు డొకయువతిని పరిణయమాడి, ఆపెండ్లి విందు కాగానే చనిపోయెను. అతనిచావుతో ఈ దోపిడి సామ్రాజ్యము ఛిన్నభిన్నమయ్యెను. హూణజాతి పేరే అంతటితో నశించి, వారు చుట్టుప్రక్కల ఆర్యజాతుల లోకలసిపోయిరి. కాని యీహూణుల దండయాత్ర చే, పశ్చిమరోమకసామ్రాజ్య మంతరించెను. అత్తిలుని యనంతరము, రోములోని వండాలులు మున్నగు జీతపుసేనలచే 20 ఏండ్లలో వరుసగా పదిమంది చక్రవర్తులు రాజ్యము నంపుంచబడి పాలించిరి.

కార్తేజినుండి వండాలులువచ్చి, (455) లో రోమునుపట్టుకొని, దోపిడిచేసిరి. చివరకు 'రోములసు అగస్టసు' అను పెద్దపేరుతో చక్రవర్తిపదము వహించిన యొక పన్నోనియా జాతీయుని 475 లో సంచారిసేనల నాయకుడగు ఒడోసరు తరిమివేసి, పశ్చిమప్రాంతమున నిక చక్రవర్తియే లేడని కాన్స్టాంటినోపిలు రాజాస్థానముకు తెలియపరచెను. ఈవిధముగా లాటిను రోమకసామ్రాజ్యము అప్రతిష్ఠతో అంతరించెను. 493 లో తియోడరికు అను గాత్తు జాతీయుడు రోముకు రాజయ్యెను. పశ్చిమమధ్యయూరపుదేశములందెల్లను, ఈసంచారి నాయకులే ఆ కాలమున రాజులు ప్రభువులుగనుండుచు, నామమాత్ర

ముగ చక్రవర్తికి సామంతులనుచు, యథాభాగముగా సంపూర్ణాధికారులై యుండిరి. ఇట్టి స్వతంత్రులగుదండు నాయకులప్పుడు నందలకొలదిగ నుండిరి. గాలుస్పెయిను యిటలీ డాసియాదేశములలో లాటిను కొన్ని మార్పుల బొంది, వాడుకలోనుండెను. కాని ఆంగ్లదేశమునను, రైనునదికి తూర్పునను జర్మను భాషాకుటుంబములోని భాషలును బాల్కనుద్వీపకల్పములో 'గ్రీకు' అను స్లావుభాషయు వాడుకభాషలయ్యెను. పెద్దమతగురువులును, కొందరు విద్యావంతులును, లాటినులో వ్రాయుచు చదువుచు నుండిరి. అంతటను భద్రతలేకుండెను; ఆస్తి బలవంతునిపాలగుచుండెను. కోటలనిర్మాణ మధికమాయెను; రాస్తాలన్నియు జెడిపోయెను; ఆరవశతాబ్ది మొదలుకొని యప్పటికి పశ్చిమప్రపంచమంతయు కలహాపూరితమై, అంతట అజ్ఞానాంధకారము వ్యాపించియుండెను. అప్పటి క్రైస్తవబోధకులు పరివ్రాజకులు లేనిచో, లాటినువిద్య పూర్తిగా నశించి యుండును.

రోమకసామ్రాజ్య మెట్లువృద్ధియయ్యెను? ఎందుచే నది తిరుగ నశించెను? పౌరత్వజ్ఞాన మీవృద్ధికి కారణము. ప్రజాతంత్రవృద్ధికాలమందును, సామ్రాజ్యప్రాబల్య కాలమందుగూడ, రోమకపౌరులమను జ్ఞానముగలిగి, జనులు తమ

హాక్కు బాధ్యతల గ్రహించి, రోమకన్యాయమనుభవించుచు రోమునిమిత్తమై త్యాగముచేయుచుండిరి. రోమకరాజ్యము న్యాయము, ఘనమైనది, అనుప్రతిష్ఠ దాని కావలగూడ చాలవరకు వ్యాపించియుండెను. ఐశ్వర్యము జనులదాస్య స్థితి వృద్ధిఅయినకొలది, అనగా ప్యూనికుయుద్ధముల కాలమునుండి, క్రమముగా పౌరత్వమే వ్యాపించెను; కాని పౌరత్వజ్ఞానము క్షీణించిపోయెను.

ఇంతకును రోమకసామ్రాజ్యము పురాతనపద్ధతిపై నిర్మింపబడినది; ఆపౌరులు వృద్ధిఅయినకొలది వారికి విద్య కాని పౌరత్వజ్ఞానము కాని కలిగింపబడలేదు. అధికారులు తీర్మానములజేయుటలో పౌరులసహకార మపేక్షింపలేదు. జనులలో ఐకమత్యము గలుగుటకై విశేషముగ విద్యాలయస్థాపనగాని, సహకారము కల్గింప వారిలో వార్తల నువ్యాపింపజేయుట కాని, జరుగలేదు. మారియస్‌సల్లాల కాలమునుండి సాహసికు లధికారప్రాప్తికై పోరాడిరి; కాని సామ్రాజ్యవిషయము లందు ప్రజలను జ్ఞానవంతులజేసి వారిసలహాను తీసుకొన దలపరైరి; పౌరత్వోత్సాహము పోషణలేక నశించెను; ఈపౌరస్వత్వశక్తి పోవుట నెవరును గమనింపలేదు. అన్నిసామ్రాజ్యములకు, జనసంస్థలకు, జనులసానుభూతి అంగీకారము మూలాధారములు. రోమక

సామ్రాజ్యముపైన జనసామాన్యపునస్సులో నశించెను; అందుచే నారాజ్య మస్తమించెను.

పశ్చిమ రోమకసామ్రాజ్యము 5 వ శతాబ్దమున నశించినను, దాని ప్రతిష్ఠను సనాతనాదరమును అందరి లాటినుభాషకమగు క్రైస్తవకాలితనసంస్థవారు పూర్తిగా నుపయోగించుకొనిరి. ఈమతసంస్థ ప్రజలకిష్టమై వారి మనస్సుల నాకర్షించి, తమప్రాంతములను మతమార్గమును వ్యాపింపజేసి, ప్రచారకులద్వారా ఏకీభావము కల్గించెను. అందుచే రోమనుచట్టములకన్నను సేనలకన్నను బలీయుమై, ఆరాజ్యము నశించినను క్రైస్తవసంస్థ నిలచియుండెను. క్రీ. శ. 4, 5 శతాబ్దములందు సామ్రాజ్యము నశించుచుండ, క్రైస్తవమతము యూరపుఖండమంతటను వ్యాపించి ప్రబలమయ్యెను. అది తన విరోధులగు అన్యదేశీయుల జయించెను. అత్తిలుడు రోముపై దాడిసలుపుటకుద్దేశించినపుడు, కేవల నైతికబలముచేనాతనియుద్దేశమును మార్చివైచి, రోమునగరపు ప్రధానాచార్యుడగు 'పోపు' అత్తిలుని నిరోధించి, సేనలు చేయజాలనిపని తాను చేసెను. 'పోపు' క్రైస్తవమతసంస్థలన్నిటి కధ్యక్షుడయ్యెను. చక్రవర్తులు పోయినందున, వారిబిరుదములను హక్కులనుతానే గ్రహింపనారంభించెను. రోమకరాజ్యపుముఖ్య

యజ్ఞగురు చిహ్నమును, రోమనుచక్రవర్తుల బిరుదము లన్నిటిలో నతిప్రాచీనమగు 'పాంటిఫెక్సు మాక్సిమసు' (=ముఖ్యాచార్యుడు) అనుబిరుదముగూడ నాతడు వహించెను.

బైజంటైను సస్సనిడు సామ్రాజ్యములు.

రోమకసామ్రాజ్యమున గ్రీకుభాషకమగు పూర్వార్థమున, రాజకీయశక్తి యధికముగ నుండెను. లాటినుభాగమువలెగాక, అది క్రీస్తుశకము 5 వ శతాబ్దమున పరులదాడికి నిలువగలిగెను. అ సిలుసు గొడవ 'ఆనిమొనాసియసు' రాజును చెదరించి, కాన్స్టాంటినోపిలుప్రాకారము ముట్టడించినను, ఆ నగరమా ధాటికి నిలిచి నిల్చెను. 'న్యూబియను'లను ఆఫ్రికను నగ రాజు నైలునది పైభాగపు దక్షిణతీరప్రాంతమును దోపిడిచేసిరి; కాని ఈ ఉత్తరతీరప్రాంతమును, అలె గ్జాండ్రియాయు భంగములేక స్వాధీనమై యుండెను. 'సస్సనిడ్' పారసీకులు ధాటికి ఆసియామైనరునకు చాలభాగముకూడ నిలువకలిగెను.

6 వ శతాబ్దమున పశ్చిమప్రాంతమంధకారమయమైయుండ, ఇట్లు గ్రీకుభాగమున అభివృద్ధియేకలిగెను. అచ్చట వీరుడు ఉదాగుడు అగు మొపటి జస్టినియను చక్రవర్తి (527-567) పూర్వము నటియై మహాప్రజ్ఞావతియైన 'థియోడోరా' రాణిని వివాహమాడెను. ఆయన వండాలులనుండి ఉత్తరాఫ్రికాను, గాత్తులనుండి చాలవరకు ఇటలీని, దక్షిణస్పెయినునుగూడ, తిరుగ జయించెను. ఆయన

భౌతికబలముతోనే తృప్తినొందక, ఒకవిశ్వవిద్యాలయము ను, కాన్స్టాంటినోపిలులో గొప్పచర్చిని,స్థాపించెను. రోమ కన్యాయశాస్త్రపు చట్టముల నేర్పర్చెను. కాని తన విశ్వ విద్యాలయముకు పోటీలేకుండుటకై, ప్లాటోకాలమునుం డివేయేండ్లుగా జరుగుచుండిన ఆథెన్సునందలి తత్వశాస్త్ర విద్యాలయము నిలిపివేసెను.

ఈబైజంటైను రాజ్యముకు 3 వ శతాబ్దమునుండి యు పారసీకరాజ్యముతో, పొడుగునను పోటీగానుండెను. ఈరెంటిపోటీవలన, ఆసియామైనరు సిరియా ఈజిప్టు ఎల్ల ప్పుడును అశాంతివినాశ వశమగుచుండెను. క్రీ. త. మొద టిశతాబ్దమున ఈదేశములు నాగరికములై, ఐశ్వర్యము జనసమృద్ధి కలిగియుండెను. కాని నిరంతరము సేనల రాక పోకలు, జననాశము, దోపిడి, యుద్ధపుపన్నులు, వీటివల న, క్రమముగా జనపదములు నగరములు క్షీణించి, జను లుచెదిరిపోయిరి; శిథిలములుమాత్రమమిగిలెను. ఈదరిద్ర దురవస్థలో మిగిలినప్రాంతములకన్న ఈజిప్టు కొంత మెరుగు గ నుండెను. కాన్స్టాంటినోపిలువలె నలెగ్జాండ్రియాయు తగ్గుచున్నను, అది పూర్వపశ్చిమదేశములమధ్య వ్యాపార కేంద్రముగనేయుండెను.

సమరసంకులములై క్షోభించుచున్న ఈ రెండు సామ్రాజ్యములందును, ఆ కాలమున పదార్థవిజ్ఞానము రాజకీయవిజ్ఞానము నశించియుండెను. ఏథెన్సులో చివర నుండిన తత్వజ్ఞులు, తమ్మును చక్రవర్తి అణచివేయునర కును, తమకుబోధపడకున్నను తమప్రాచీనశాస్త్రములనతి భక్తితో అంతవరకు భద్రముగా కాపాడుచుండిరి. ఈ గ్రంథములను స్వేచ్ఛా ధైర్యములతో చర్చించి వ్యాసంగము చేయు మహనీయు లెవ్వరును ఆ కాలమున లేకుండిరి. అందుకు సాంఘిక రాజకీయవ్యాకులత ముఖ్యకారణము. అప్పటియీ సామ్రాజ్యాధిపు లుభయులును తమ తమ మతముకే ప్రాముఖ్యమిచ్చి, సహనబుద్ధి లేక, నరులస్వాతంత్రబుద్ధి నరికట్టిరి; అది అప్పటిజనుల బుద్ధిని మందము చేసెను.

ప్రపంచమందలి అతి ప్రాచీనసామ్రాజ్యములకు, ఏదో ప్రాంతీయదేవతనుగాని దేవసముడుగా భావించు రాజునుగాని పూజించుమత మాధారమైయుండెను. గ్రీకు లలెగ్జాండరు దేవుడని భావించిరి. సీజరులకుగూడ దేవాలయములు యజ్ఞవేదికలు నేర్పడి, వారును ఈశ్వరసములుగ భావింపబడిరి; రోమకరాజ్యమున సీజరులకు హారతినీయని వారిని రాజద్రోహులుగ నెంచిరి. ఆప్రాచీనమతము

లన్నియు కర్మకాండకు సంబంధించినవే; అందుమనోభావ పుప్రసక్తిలేదు. ఎవడైన నప్పటిపద్ధతిని బలులనిచ్చి, ఆ విగ్రహామునకు మ్రొక్కినచాలు; ఇక నావిషయముల గూర్చి, అతడేమితలచినను, తనకు తోచినట్లెల్ల జెప్పినను బాధలేకుండెను. కాని నూతనమతములు, అందు ముఖ్యముగ క్రైస్తవమతము, అంతరంగ సంబంధులు. ఆమతస్థులగుటకే చర్యల జేయుటేగాక, ఆసిద్ధాంతముల గ్రహించి, వాటిని విశ్వసింపవలెను; ఏసంగతుల నమ్మవలెనని సహజముగ తీవ్రచర్చ యారంభించెను. ఈసిద్ధాంతమతముల నూతనపదముల యర్థము జనులకు ముఖ్యమాయెను. ఆచారములందుగూడ మతస్థుల నాయుపదేశముల హద్దులోనుంచుటకు సనాతనవాదు లుదయించిరి. అయుక్తమత భావులగుట, అందు ముఖ్యముగ నట్టిభావముల నితరులకు బోధించుట, బుద్ధిలోపమేగాక నైతికదోషమని, అందుచే నట్టివారు భ్రష్టులగుదురని అప్పటివారి నమ్మిక.

క్రీ. శ. 3 వ శతాబ్దిని పారసీకమున 'సస్సనిదు' రాజవంశమును స్థాపించిన మొదటి అర్దేషరు, 4 వ శతాబ్దమున రోమకసామ్రాజ్యము నుద్ధరించిన కాన్‌స్టంటైను గూడ, ప్రజల వశముచేసికొనుటకు మతసంస్థ లుపయోగించునని తలచి, మతసంస్థల సహాయమును గ్రహించిరి.

4 వ శతాబ్దము ముగియులోగానే, అధికారులు వాక్స్వాతంత్ర్యము మతస్వేచ్ఛ తొలగింపదొడగిరి. ప్రాచీన పారసీకమున యజ్ఞవేదికపై పవిత్రనిత్యాగ్ని ఉపాసనచేయు నాచారము దేవాలయపద్ధతి గల యొకమతమును జరాతుస్త్రుడను జొరాస్టరు స్థాపించెను; పారసీకగా [illegible] మును తనయుద్దేశమునకై తనప్రభుత్వ మతముగ [illegible]సి కొనెను. 3 వ శతాబ్దము పూర్తికాకమునుపే, జొరాస్టరు మతస్థులు క్రైస్తవుల బాధింపనారంభించిరి.

'మనీషి' యను నూతనమతము స్థాపించిన 'మణి' అను నతడు 277 లో కొరతవేయబడి, ఆయన చర్మ మొలిచివేయబడెను. ఇట్లే కాన్స్టాంటినోపిలు క్రైస్తవ రాజ్యాధికారులు మనీషనుమున్నగు అన్యమతస్థులపై చర్యల నవలంబించిరి. క్రైస్తవభావములు జొరాస్టరు మతపు పరిశుద్ధతను చెరుపుచుండెను. నూతనభావము లన్నియు అనుమానాస్పదము లయ్యెను. విజ్ఞానాభివృద్ధి కవసరమగు స్వతంత్రాలోచనము స్వేచ్ఛాయుత పరిశోధన లేకుండెను. ఇట్లు, విజ్ఞానము పూర్తిగా క్షీణించెను.

ఆకాలపు బైజాంటైనురాజ్యమున యుద్ధము, క్రూర మతచర్యలు, నరజాతికుండు మామూలు దుర్గుణములు, వ్యాపించియుండెను. పైకి బాగుగ గన్పించినను ఆజీవిత

మున నిజమగు ఆనందము జ్ఞానతేజము లేకుండెను. బిజాంటియం పారసీకములు పరస్పరమును, ఉత్తరప్రాంతపు సంచారి జాతులతోను పోరుచుండిరి; అది లేనప్పుడు, వారాసియామైనరులోను సిరియాలోను దండయాత్రజేసి, విపరీత రక్తపాతముతో ఆదేశముల ధ్వంసముచేసిరి. ఈయిద్దరుచక్రవర్తులును తమపై బడు ఉత్తరసంచారి జాతులపై కేకీభవింపరైరి; అందుచే వారు తమ ఐశ్వర్యము నిలుపుకొనరైరి. తార్తారులను నామాంతరముగల తురుష్కులీరెంటిలో నొకసారి యొకరాజ్యముకు, తరువాత రెండవ రాజ్యముకు, యుద్ధసహాయము జేసిరి. వారిట్లు మొదటిసారి చరిత్రములోనికి వచ్చిరి. 6 వ శతాబ్దమున బిజాంటియం రాజ్యపు 'జస్టినియను'ను పారసీకపు మొదటి 'కొస్రాసు'ను ముఖ్యముగ డీకొనిరి. 7 వ శతాబ్దపు మొదట హెరాక్లియసు చక్రవర్తికి రెండవక్రోససుకు (580) పోటీగానుండెను.

హెరాక్లియసు 610 లో చక్రవర్తియయ్యెను; అంతవరకు రెండవక్రొససే అంతటను జయమొందిసర్వాధికారియై, ఏంటియక్ డెమస్కస్ జెరూసలెంనగరముల బట్టుకొనెను. అతనిసేనలు కాన్స్టాంటినోపిలు సమీపపు ఆసియామైనరులోని చాల్సిడను పురమువరకువచ్చెను.

619 లో నాతడీజిప్టునుగూడ జయించెను. అంతట హెరాక్లియసు యెదురుదాడి నారంభించి, ఆపారసీకసేన యింకను చాల్సిడనులోనే ఉండ, నినేవానగరమునొద్ద నింకొక పారసీకసేనను 627 లో నోడించెను. 628 లో, ఖుస్రసు రాజ్యభ్రష్టుడై, తన కుమారుడగు కవాధుచే చంపబడెను. అంతట నిర్వీర్యములైన ఈరెండుమధ్య నొక సంధిగ్ధసంధిజరిగెను. బిజాంటియం పర్షియాలిట్లు తమయంత్య యుద్ధమొనర్చిరి. కాని ఈనిరర్ధక దీర్ఘసమర మంతమొందించు ఒక ఝంఝామారుత మప్పటికే ప్రక్కనున్న యెడారులలోనికి ప్రసరించెను. ఆసంగతి నింకను ఆదేశీయులు గ్రహింపరైరి.

హెరాక్లియసు సిరియాలో శాంతిని సమకూర్చుచుండ, తన సామ్రాజ్యపు సరిహద్దున తన యుద్యోగులుండు 'డమస్కసు' కు దక్షిణపురమగు 'బోస్త్రా' కొక సందేశము వచ్చెను. ఆవార్త యెడారిలోని సెమిటికు శాఖయగు 'అరబిక్' భాషలోనుండెను; ఆవార్తనొకద్విభాషి చక్రవర్తికి వినిపించెను. అది దేవుని ప్రవక్తయగు 'మహమ్మదు'నుండి వచ్చెను. యథార్థమగు ఏకేశ్వరునంగీకరించి సేవింపవలెనని యాసందేశము తెలియజేసెను; ఆచక్రవర్తి యేమిజవాబుచెప్పెనో తెలియదు. 'టెసిఫన్' నగర

మున కవధ్ చక్రవర్తికిని అట్టివార్తయే వచ్చెను. అతఁడు చిరాకుతో ఆఉత్తరమును చించివేసి, ఆ చారుని పొమ్మని యాజ్ఞాపించెను.

ఈమహమ్మదు అరేబియా యెడారిలోని ఒక 'బెడ్విను' జాతినాయకుఁడు; వారిముఖ్యస్థానము మదీనా అను చిన్నపురము. నిజమైన ఏకేశ్వరునే విశ్వసింపవలె నని ఆతఁడు బోధించుచుండెను.

"ఓ ఈశ్వరుఁడా! ఆరీతినే, కవధ్ నుండి అతనిరాజ్యము చీల్చివేయుము." అని ఆతఁడు పల్కెను.

చీనాలో సై, టాంగ్, వంశములు.

5, 6, 7, 8 వ శతాబ్దములంతటను మంగోలియనులు క్రమముగా పశ్చిమముకు రావొచ్చిరి. టర్కీలని హూణులందరు మార్గదర్శకులైరి. తుదకు మంగోలియనులు ఫిన్లండు ఎస్తోనియా హంగరీలలో స్థిరనివాసముల నేర్పరచుకొనిరి. ఈనాటికికూడ నావంశీయులచ్చట తురుష్క సన్నిహితమగు భాషల మాట్లాడుచున్నారు. బల్గేరియనులు కూడ తురుష్కజాతివారైనను, ఆర్యభాష నవలంబించిరి. అప్పటికనేక శతాబ్దములక్రింద ఈజిప్టును సిరియాను నాగరికతలపట్ల ఆర్యులవలెనే, యూరపు ఆసియా హిందూదేశముల ఆర్యనాగరికతపట్ల మంగోలియనులను వర్తింపదొడగిరి.

మధ్య ఆసియాలో, ప్రస్తుతపశ్చిమ తుర్కిస్థానములో, తురుష్కులు స్థిరపడిరి. పర్షియారాజప్పుడు తురుష్కుల నుద్యోగులుగను సైనికులుగను నియమించెను. పార్థియనులు పర్షియాప్రజలలో మిళితులై, చరిత్రలో పేరులేకుండ బోయిరి. మధ్యఆసియాలో ఆర్యులదాడి పోయి. ఆ స్థానమును మంగోలు లాక్రమించిరి. చీనా మొదలు కాస్పియను సముద్రమువరకు ఆసియాఖండమునకు తురుష్కులే అధికారులైరి.

క్రీ. త. 2 వ శతాబ్దిచివర రోమకసామ్రాజ్యము ధ్వంసమొనరించిన మహామారియే చీనాలో హాన్‌వంశమునుకూడ కూలద్రోసెను. తరువాత నంతఃకలహములు, హూణుల దాడి,కల్గెను; అంతట యూరపుకన్న ముందుగా చీనా తలయెత్తి, 6 వ శతాబ్దములోగనే సై వంశీయుల క్రింద యేకమై, హెరాక్లియసుకాలము తరువాత, టాంగ్, వంశీయుల క్రింద విశేషాభివృద్ధి నొందెను.

7, 8, 9, శతాబ్దములందు ప్రపంచములోనెల్ల చీనాయే మిక్కిలిశాంతమై, నాగరికముగనుండెను. హాన్ వంశీయులు తమసరిహద్దుల నుత్తరదిశకును, సై, టాంగ్ వంశరాజులు దక్షిణముకును, వ్యాపింపజేసిరి. చీనారాజ్యము నేటివిస్తీర్ణతనొంది, మధ్య ఆసియాలో నింకను వ్యాపించి, తుదకు స్వశాఖీయులగు తురుష్క జాతులద్వారా, పర్షియా కాస్పియనుసముద్రములవరకు విస్తరించెను.

హూణుల ప్రాచీనచీనాకును, సై టాంగుల నూతన చీనాకును, చాలభేదముండెను; చక్కని నూతనవాఙ్మయము, కావ్యరచన, కలిగెను. బౌద్ధమతమువచ్చి, ఆధ్యాత్మిక తత్వవిషయముల విశేషవృద్ధి కలిగించెను. కళాకౌశలమందును వృత్తివిద్యలందును, జీవితపు ఇతరాంశములన్నిటిలోగూడ, చాలఅభివృద్ధి కలిగెను. తేయాకు వాడుక,

కాగితములు తయారుచేయుట, కర్రదిమ్మలతో అచ్చు వేయుట, ఆరంభించెను. యూరపు పశ్చిమఆసియాలలోని ప్రజలు గుహలలోనో గుడిసెలలోనో చుట్టుగోడలుగల చిన్న పురములలోనో బందిపోటునాయకుల కోటలలోనో వసించు ఆకాలమున, కోట్లకొలది చైనీయులు శాంతులై, గౌరవదాక్షిణ్యములు గలిగి, సుఖించుచుండిరి. అప్పుడు పాశ్చాత్యుల మనస్సులన్నియు మతకలహములలో అగ్ని భూతమైయుండ, చీనాలో సహనము, శాంతము, ఔదార్యము, పెరుగుచుండెను.

హెరాక్లియసు నినెవావద్ద జయమొందిన 627 లో, చీనాలో టాంగ్ వంశీయుడగు తైత్సుంగ్ చక్రవర్తియయ్యెను. హెరాక్లియసు పర్షియా కావలిప్రక్కను తిరిగిరా యత్నించి తనకు రాయబారుల పంపెను; తైత్సుంగు వారిని గ్రహించెను. అతడు పర్షియానుండి 635 లో వచ్చిన క్రైస్తవప్రచారకుల తమమతమును వివరింపనిచ్చి, వారి మతగ్రంథముల చీనా తర్జుమా నాతడు పరిశీలించెను. ఈ విచిత్రమత ముచితమనిచెప్పి, ఒక క్రైస్తవదేవాలయమును మఠమును నిర్మించుట కనుజ్ఞనిచ్చెను.

మహమ్మదురాయబారులు 628 లో ఒకవర్తక నౌకపై, హిందూదేశతీరమువెంట సముద్రముపై దక్షిణచీనా

లోని కాంటనుచేరి, ఈరాజుయొద్దకేగి వచ్చిరి. హెరాక్లి యసు కవధులవలెగాక, శైత్స్ంగు ఆరాయబారుల గౌర వించి, వారిమతాభిప్రాయములం దాసక్తి వెల్లడించి, కాం టనులో మఠీము నిర్మాణము కంగీకరించెను. ప్రపంచమం దిప్పుడున్న మఠీములన్నిటిలో నిదియే అతిప్రాచీన మం దురు.

మహమ్మదు—ఇస్లాము.

7 వ శతాబ్దాదిని ప్రపంచస్థితి గమనించువారికి ఆసియా యూరపుదేశము లంతటను [illegible] మంగోలుజాతివారే అధికారులగుదురని తెలియ[illegible] పశ్చిమయూరపులో శాంతసంక్షోభావముల [illegible] లేవు. బైజంటైను పర్షియను సామ్రాజ్యము లొండొరుల నాశముకు సమకట్టెను. హిందూదేశమును అంతఃకలహములతో క్షీణదశకువచ్చెను. చీనాసామ్రాజ్యముమాత్రము క్రమాభివృద్ధిజెందుచు, జనసంఖ్యలో అప్పటి యూరపును మించెను. మధ్య ఆసియాలో తురుష్కులు బలియు[illegible], చీనాకు సహకారులై యుండిరి. అట్టి[illegible]స్యము కేవలము చిరాధారముకాదు; 13వశతాబ్దమున మంగోలియను రాజ్యము డాన్యూబు నదిమొదలు పసిఫిక్ సముద్రమువరకు [illegible], బైజంటైను పర్షియను సామ్రాజ్యములను [illegible] హిందూదేశములో విశేషభాగమును తురుష్క వంశీయులు పాలింపనుండిరి.

యూరపులోని లాటినుల పునరుత్థానబలమును ఆరేబియాఎడారివారి అంతశ్శక్తినిమాత్రము అరయ సరిగా గమనించి యుండరు. ఆరేబియాలో వెనుకటివలె కలహ

ప్రియులగు చిన్నసంచారి జాతులట్లే ఉండునని తోచ వచ్చును. అప్పటికి వేయేండ్లలోగా సెమిటికువా రెవరును రాజ్యము స్థాపింపలేదు.

అప్పుడు హఠాత్తుగా (అరేబియాలోని) బెడోయి నులొక శతాబ్దను విభవమొందిరి; తమరాజ్యమును భాషను స్పెయినునుండి చీనాసరిహద్దువరకు వ్యాపింపజేసిరి. ప్రపంచమున కొకనూతననాగరకత నొసంగిరి. వారు స్థాపించిన మతము నేటి ముఖ్యమతములలో నొకటి; అరబు జ్యోతి నిట్లు వెలిగించినది మహమ్మదు; మెక్కాలో నొక ధనికవర్తకుడు మరణింప, ఆతనిభార్యను మహమ్మదు పెండ్లాడెను; 40 ఏండ్లవరకతడు విశేషచర్య ఏమియుచేయ లేదు; మతచర్చలందాసక్తుడై యుండును; అప్పటికి మెక్కాకు క్రైస్తవసంపర్కము లేదు; అరేబియా అంతటినుండి మెక్కాలో 'కాబా' అను నొకనల్లశిలపూజకై యాత్రికులు వచ్చుచుండిరి.

అంతకు 1200 ఏండ్లపూర్వపు హీబ్రూప్రవక్తలవలె మహమ్మదుకు 40వ యేటప్రవక్తలక్షణము లారంభించెను. అతడు నిజమగు దేవుడొకడే యనెను; ధర్మాధర్మఫలముల గురించి, మొదట తనభార్యకు బోధించెను. యూదక్రైస్తవ భావము లతనిసిద్ధాంతములోనికి జొచ్చెను. కొందరు విశ్వా

సవంతుల జేర్చుకొని, ఆనగరమున ప్రబలియున్న మూర్తి పూజకు వ్యతిరేకముగ బోధింపదొడగెను. అప్పటి మక్కా ఐశ్వర్యమునకు కాబాపూజకై వచ్చువారి యాత్రలే మూలాధారము; తోటిపౌరులందరకు అతడు విరోధి ఆయెను. తాను మతోద్ధరణకీశ్వరు డేర్పరచిన తుదిప్రవక్తనని, అబ్రహాం ఏసుక్రీస్తులు తనకు పూర్వీకులని, వారి సేవ నెరవేర్చి పూర్తిచేయ నియమితుడనని, అతడు క్రమముగ ధైర్యముతో ప్రకటించెను.

దేవదూతపంపినవని అతడు కొన్నిపద్యముల ప్రకటించెను; అతని కొకవిచిత్రదృష్టికలిగి, అందుతాను స్వర్గమున దేవసాన్నిధ్యమునకు గొనిపోబడి, తన విధియాగయు బోధింపబడినట్లయ్యెను.

అతనిబోధనలు వ్యాపించెను; ఆపౌరుల ద్వేషము ను వృద్ధియయ్యెను. తుదకతని తుదముట్టించు కుట్ర జరిగెను. కాని తనశిష్యుడు ప్రియమిత్రుడుఅగు అబూబెకరుతోగూడ తప్పించుకొని, మహమ్మదు తనసిద్ధాంతము లంగీకరించిన మదీనాపురముచేరెను. మెక్కా మదీనాలకు వైరముపొసగి, చివరకు మెక్కావారు నిజమగు 'ఏకేశ్వరుని' పూజించుచు, మహమ్మదును ప్రవక్తగా నంగీకరించునట్లును, ఉపాలిత

మతస్థులును మామూలుగ మెక్కా యాత్రజేయుచునే యుండుటకును, రాజీజరిగెను. అందుచే మెక్కా యాత్రయు నిల్చెను; నిజమగు ఏకేశ్వరమతమును స్థాపింపబడెను. హెరాక్ల్యులస్, చైత్సంగ్ కవద్ మొదలగు రాజులందరికి తన శిష్యులనుబంపిన యేడాదికి అనగా 629 లో మహమ్మదు అధికారియై మెక్కా చేరెను.

632 లో నతడు మరణించెను; అంతవరకాయన ప్రతిభ అరేబియా యంతటను వ్యాపించెచు. తన తుదియేండ్లలో అత డనేకభార్యల వివాహమాడెను. ఆధునిక ప్రమాణమునుబట్టి,ఆతనిజీవిత మాదర్శప్రాయము కాదు; అతడు గర్వము ద్రవ్యాశ జిత్తులు ఆత్మవంచన మతాభినివేశముల మూర్తిగా కన్పట్టును. తనకు దేవుడు బోధించినట్లు చెప్పినవిధులను వివరణలను 'కొరాన్' గ్రంథమున వెలువరించెను. ఆధ్యాత్మికముగగాని వాఙ్మయరూపముగ గాని అది దేవదత్త మనదగియుండలేదు.

మహమ్మదు జీవితములోను గ్రంథములలోను కొన్నిదోషములున్నను, ఆయనబోధించిన ఇస్లాముమతమందు గొప్పజీవశక్తులు గలవు. నిశ్శంకమగు ఏకేశ్వరత్వసిద్ధాంతము, దేవుడే తండ్రి పాలకుడు అను దృఢవిశ్వాసము, ఈ

రెండును సుబోధములై, శాస్త్రీయ క్లిష్టత లేకుండెను. అదే ఈమతపు ముఖ్యవిశేషము. యజ్ఞయాగములు కర్మకాండ దేవాలయముల సంపర్కము దీనికి లేదు. జంతుబలి మరల రాకుండ నా ప్రవక్త బోధించెను; 'ఖొరాను' లో మక్కా యాత్రతాలూకు కర్మకాండను క్లుప్తము చేసి స్పష్టపర్చెను; తనయనంతరము తన్ను దేవునిగా భావింపకుండ, మహమ్మదు తగు కట్టుబాట్లన్నియు జేసెను. 'జాతి, వర్ణ, జనన స్థితులెట్లున్నను ఇస్లాముమతస్థులందరు సోదరులు, దేవుని యెదుట సమానులు,' అను ఇస్లాము సిద్ధాంతము చాల ముఖ్యమైనదే.

ఇవే ఇస్లామును ప్రపంచమున గొప్ప జీవశక్తిగా జేసినవి. ఇస్లాము బలమునకు మహమ్మదుకన్న అతని యాప్తుడు సహాయకుడు ఐన అబూబెకరే ముఖ్యకారకుడందురు.

అస్థిరభావుడగు మహమ్మదు ఇస్లామునకు భావోద్రేకము గల్గించెను. కాని 'అబూబెకరు' దానికి స్థైర్యయోగ్యతలు తెచ్చెను. మహమ్మదు చలించినప్పుడెల్ల, అబూబెకరతని గాపాడెను. మహమ్మదు చనిపోయినపుడు, అబూబెకరు ఖలీపా అయి మహమ్మదు పేర్వయరాజులకు వ్రాసిన లేఖల ప్రకారము కొండలగూడ చలింపజేయు నమ్మకతో

లోకమంతను 'అల్లా' సేవకులుగ మార్చుటకు మూడు నాలుగువేలు అరబ్బీసైనికులతో సంసిద్ధుడాయెను.*


* మహమ్మదీయమతము నే ఇస్లాము అనియు, మహమ్మదీయులనే ముస్లిములనియు ముసల్మానులనియు అందురు. మహమ్మదువ్యక్తిగాగర్వ ద్రవ్యాశఆత్మవంచనాదుల మూర్తియని ఈయధ్యాయమున వెల్సుగారు దెల్పినఅభిప్రాయ ముచితముగాదోపదు. ఆధునికప్రమాణముబట్టి, ఇతర ప్రవక్తలమాటయటుండ, హిందూక్రిస్తవాదిమతగ్రంథములందు వర్ణింపబడిన అవతారపురుషుల జీవితవృత్తాంతముగూడ ఆదర్శరూపములనుటకు వీలులేదు. వాటియందునులోపములనెన్నవచ్చును. ఇతరప్రవక్తలవిషయముల ఆయాప్రాంతముల పరిస్థితులబట్టి సమన్వయించుకొనునట్లే, మహమ్మదుప్రవర్తన నెంచునప్పుడును, అప్పటి అరబువాతావరణమును వారి సాంఘికనైతికస్థితిని మనము మరువగూడదు. అప్పటి అరబ్బులలోని తీవ్రదురాచారములను అజ్ఞానమును మహమ్మదు తొలగించి, ఆమతస్థులలో సర్వసమత్వమును అసమానమగు శౌర్యోత్సాహములను ఐకమత్యమును కలిగించెను. అప్పటికనాయకులు మూర్ఖులైయుండిన బెడోయినులాయనవలన కొలదికాలమున జగద్విఖ్యాతులై విద్యావంతులైరి. ఇతరప్రవక్తలవలెగాక తాను ఈశ్వరావతారమనుభావమును, జంతుబలులుమొదలగు కొన్నిదురాచారములును, తరువాత తరములవారికి కూడ కలుగకుండ నియమమేర్పర్చు ఔదార్యము దూరదృష్టిగల మహాశయుడు 'గర్వి' 'ఆత్మవంచకుడు' అనుట సత్యముకాదు; కొరాను లోను చక్కని నీతులు చాలగలవు. ఏకేశ్వరత్వము బోధించుటేగాక ఆమతస్థులలో నతడంతర్విభేదములు తొలగించి, దేవునియెదుట ఆమతస్థులలో సర్వసమత్వము బోధించుటచే, మహమ్మదీయులలో నిప్పటికిని

ఐకమత్యము చాలయధికమై యున్నది. ఈవిషయమునను నిత్యము ఈశ్వరోపాసనపద్ధతియందును, అనేకవస్తువ్యాపారములందును అస్పృశ్యతాదోషములతోను విభిన్నభావములై యున్న మన హిందువులము మహమ్మదీయులనుండి చాలసంగతుల నేర్చుకొనవలసియున్నది. మసీదులలోను సాంఘికసమావేశములలోను ధనమునుబట్టి వ్యక్తిగతినిబట్టి విభేదములను ముస్లిములు పాటింపరు. మనలో స్త్రీసమావేశములలో అనేకవిభేదములుండుటయేగాక, వర్ణదోషముచే నొకజాతిని సంపూర్ణముగ బహిష్కరించు ఆచారముగూడ గలదు.


అరబ్బుల స్వర్ణయుగము.

అంతట మహమ్మదీయు లారంభించిన దండయాత్ర నరజాతిచరిత్రయం దత్యద్భుతము. 634 లో వారు 'యార్మక్' యుద్ధములో 'బైజంటైను' సేనల నిర్మూలించిరి. ఉబ్బజబ్బుచే శక్తులుడిగి పర్షియా యుద్ధమున బలహీనుడైన, హెరాక్లియసు సామ్రాజ్యపు సిరియా, డెమస్కస్, పామైరా, ఆంటియక్, జెరూసలెం, మొదలైన ప్రదేశములన్నియు, నిరాతంకముగ వరుసగా మహమ్మదీయులకు లొంగిపోయెను. అచటి ప్రజలలో చాలమంది ముస్లిములైరి. అంతట మహమ్మదీయులు తూర్పుకు తిరిగిరి. పర్షియనులు తమ విఖ్యాతసేనానియగు 'రుస్తుమ్'నాయకత్వమున గొప్పగజబలములతో మూడుదినము లరబ్బులతో 'కడెస్సియా' యొద్ద 637 లో ఘోరముగ పోరి, తుదకోడిపోయిరి.

వెంటనే పర్షియాయంతయు వశమై మహమ్మదీయ సామ్రాజ్యము పశ్చిమతుర్కిస్థానములో చాలవరకును,



25 ఏండ్లలో ముస్లిముల వ్యాప్తి


క్రీ. శ. 750 నాటి ముసల్మాను సామ్రాజ్యము
స్పెయిను
పర్షియా
అరేబియా
మదీనా
మక్కా
ముసల్మానుసామ్రాజ్యము
జగత్కథ

తూర్పున చీనాసరిహద్దువరకును, వ్యాపించెను. † ఈజిప్టు కూడ మొత్తముమీద సులభముగనే లోబడెను. అంతయు కొరానులోనే కలదను ముహమ్మదుతో, ఆనాటి అలగ్జాండ్రియా గ్రంథాలయమును నశింపఁజేయవలెనని యరబ్బులు నశింప జేసిరి. ఈసైన్యయాత్ర, ఆఫ్రికాఖండ ఉత్తరతీరమునవెంట, జిబ్రాల్టరు జలసంధి స్పెయిను వరకు, వ్యాపించెను; వారు 710 లో స్పెయినుపై దాడి వెడలిరి. 720 లో ఫ్రాన్సుకు దక్షిణమగు పిరనీసుకొండలవరకు చేరిరి; 732 లో, ఫ్రాంచిదేశముమధ్యవరకువచ్చి 'టోయిటీర్సు' యుద్ధమున ఆపుచేయబడి, తిరిగి పిరనీస్ వరకు నెట్టివేయబడిరి; ఈజిప్టును జయించి, మహమ్మదీయులు నౌకాబలము గొనిరి; వారు కాన్స్టాంటినోపిలునుగూడ జయింతురన్నట్లు తోచెను.

† ఆసమయమున ముసల్మానుమతములో తీసుకొనబడక కొందరు పారసీకులు స్వదేశమునువిడచి, నౌకలపై మన భారతదేశపు సూరతు చుట్టుపట్ల నివాసమేర్పరచుకొనిరి. అప్పటినుండి వారుభారతీయులుగనే యున్నారు. వారిసంతతివారు నేటికిని ప్రత్యేకజాతిగ నుండుచు, జొరాస్ట్రరు మతమును ఎట్టిప్రతిబంధకము లేక, కాపాడుకొనుచున్నారు. వారేపార్సీలు. వీరిలోసమానవ్యాపారసామర్థ్యము దాతృత్వబుద్ధి అతి శ్లాఘ్యములు. వారిముఖ్యస్థలము బరోడాసంస్థానములోని నవసారిగ్రామము. చాలమంది పార్సీలు బొంబాయి నగరమందుందురు. దానివ్యాపారాభివృద్ధికి ఐశ్వర్యమునకు కొంతవరకుపార్సీలే కారకులు.

672 మొదలు 718 వరకు చాలసార్లు సముద్రము వైపు నుండి ముట్టడించిరి. కాని ఆ మహానగర మప్పుడు లోబడలేదు.

అరబ్బులకు రాజకీయానుభవము రాజ్యాంగతంత్రమందాసక్తితక్కువగుటచే, స్పెయిను మొదలు చీనావరకు వ్యాపించి డెమస్కసు కేంద్రమైయుండిన ఈమహాసామ్రాజ్యము త్వరలోనే కూలిపోయెను. మొదటినుండియు సిద్ధాంతభేదముచే వారిలో ఐక్యముచెడెను. రాజకీయచరిత్రగా గాక, మానవహృదయములకు నరజాతిభావిదశకు అందుచేగల్గిన మార్పే మనకుముఖ్యము. వేయేండ్లక్రిందట గ్రీకువిజ్ఞానముకంటె నతిశీఘ్రముగ అరబ్బులజ్ఞానము ప్రపంచమున విచిత్రముగ వ్యాపించెను. చీనాకు పశ్చిమమున నున్న ప్రపంచమంతటను అపుడు నూతనవిజ్ఞానోత్తేజము కలిగెను. పురాతనభావములునశించి, అనేకనూతనసిద్ధాంతములు బయలుదేరెను.

పర్షియాలో నూతనవికాసమొందిన అరబ్బీవిజ్ఞానముకు, మనీషియను జొరాస్ట్రియను క్రైస్తవసిద్ధాంతములతోను, గ్రీకుసిరియను భాషలందలి విజ్ఞానవిద్యలతోను, సంబంధముకలిగెను; ఈజిప్టులోను గ్రీకువిజ్ఞానసంపర్కము కలిగెను. మధ్యఆసియాలో బౌద్ధమతముతోను, చీనా

సంస్కృతితోను, సంబంధము కలిగెను. చీనానుండి అచ్చు పుస్తకములకువలెను కాగితపుపరిశ్రమ నేర్చుకొనిరి. ఇంతే గాక హిందూ ఆధ్యాత్మికజ్ఞానముతోను గణితశాస్త్రము తోను, వారికి సంబంధము కలిగెను.

కొరానొక్కటే మానవజ్ఞానమను సంకుచితాభి ప్రాయము అరబ్బులను త్వరగా వదలెను. అరబ్బువిజయ ముతోబాటు, అంతటను విద్య వ్యాపించెను. 8 వ శతాబ్ద మునాటికి అరబ్బు ప్రపంచమంతయు నొక విద్యాసంస్థగా నుండెను. 9 వ శతాబ్దమున స్పెయినుదేశపు 'కార్డోవా' లోని విద్యాలయపండితులు బాగ్దాదు, బుఖారా సమర్కండ్ మొదలగువాని పండితులతో ఉత్తరప్రత్యు త్తరములు జరుపుచుండిరి. గ్రీకు పారసీక హైందవభావములు అర బ్బీభావములలో కలిసెను; [illegible] జాతులును అరబిక్ ద్వారా కలిసికొనచేసిరి. అరబ్బు ప్రభు త్వము క్షీణించినతరువాతగూడ, అరబుసంస్కృతిగల ప్రాం తములందీ ఆనుకూల్యముండెను; అందుచే 18 వ శతాబ్ద మున ఉత్కృష్టఫలము కలిగెను.

క్రమపద్ధతులపై విజ్ఞానము సేకరించి చర్చిం చు గ్రీకుపద్ధతి, హెలెనిటికుల విజ్ఞానోదయమున, పునః ప్రతిష్టచేయబడెను. ఇంతకాలముమందగించి నిర్లక్ష్యస్థితి

లోనుండిన ఆరిస్టాటిలు అలగ్జాండ్రియా కళాలయముల బీజము తిరిగి మొలకలెత్తి ఫలోన్ముఖమై పెరుగజొచ్చెను. గణితవైద్యప్రకృతిశాస్త్రములలో గొప్పకృషిజరిగెను. అసహ్యామగు రోమనులంకెలమాని, ఈనాటికిగూడ మన ముపయోగించుచున్న అరబిక్ అంకెలు వాడజొచ్చిరి.సున్న గుర్తుకూడ ఆరంభింపబడెను. ఆల్జిబ్రా (బీజగణితము)అను పేరే అరబ్బీది. అల్కీ కెమిస్ట్రీ అను పదము ఆల్గల్ ఆల్డె బరాన్ బూట్స్ అను నక్షత్రములపేర్లుకూడ అరబ్బీలు జ్యోతిశ్శాస్త్రమునకాంచిన విజయపుచిహ్నమే. వారి ఆధ్యాత్మికదృష్టి మధ్యయుగమందలి ఫ్రెంచి ఇటాలియను లకేగాక, అఖిలక్రైస్తవప్రపంచపు ఆధ్యాత్మికభావము లకు జీవముకల్గించినది.

అరబ్బీరసాయన పరిశోధకులు ఆల్కెమిస్టులు(రస వాదజ్ఞులు) అనబడుచు, ఉదారతలేక తమపద్ధతులను పరి శోధనలను గుప్తముగనేయుంచిరి. తమపరిశోధనలచే నెట్టి విశేషలాభము కలుగవచ్చునో, మానవజీవితముపై నెంత టిపరిణామముకల్గించునో, వారుగ్రహించిరి. అత్యుపయుక్త ములగు అనేకలోహసంబంధరహస్యములను సూక్ష్మపద్ధతు లను గ్రహించిరి. మిశ్రలోహములు, రంగులు, అరకులు తీయుట, ద్రావకములు, సారములు, సులోచనములు,

మొదలైనవానిని గ్రహించిరి. కాని [illegible]విధానముచే బంగారుచేయుట, నాగరకము [illegible] దినములు [illegible] జేయు సిద్ధౌషధము తయారుచేయుట, [illegible] మార్గములు [illegible] అందు విఫలులైరి. అరబ్బుగనవారి [illegible] పరిశోధనలు క్రమముగ క్రొత్తస్వతంత్రపథమును [illegible]. పరిశోధనా సక్తి అధికమాయెను. క్రమముగా [illegible] శాస్త్రపరిశోధనలో అన్యోన్యసహాయము జరిగి, సంఘమున [illegible]; సహకారము లభించినదని [illegible]. కాలక్రమమున [illegible] వాదజ్ఞులలో [illegible], పరిశోధనతత్వ[illegible] ప్రథములయిరి.

ప్రాచీనరసవాదులు [illegible] మార్పుచే బంగారము, నిత్యయౌవనము [illegible]. [illegible]చేయుటకు విశ్వప్రయత్నము [illegible]; [illegible] మార్గముగా గ్రహించిన పరిశోధనశాస్త్రపద్ధతులు తుదకు మానవునకు ప్రపంచముపైనను [illegible] ప్రకృతిపైనను [illegible] అవధిలేని శక్తిని గలిగించినవి. *

* అప్పుడు భూమిపై [illegible] గాంధారాది దేశములందు, నౌకలతో సముద్రముపైన సింధుదేశమునకుగూడ, [illegible] కొందరారబులు వచ్చిరి; వారు భారతీయ విద్వాంసులతో సంబంధము పొంది, భారతీయ విజ్ఞానమును పాశ్చాత్యదేశములకు వ్యాపింపజేసిరి. మన ప్రాచీన భారతదేశమునగూడ యతిగణాశ్రమములనుండి, గనుల శాస్త్ర

ములనుండి, స్వర్ణము జేయుటకును, ఓషధులనుండి సంజీవనిచేయుటకును, అనేకయత్నములు చేయబడి, రసాయనశాస్త్రము వృద్ధినొందించబడెను. అదియట్లుండ అరబ్బులకన్నను పారసీకులకన్నను భారతీయులే విజ్ఞానమందును తత్వశాస్త్రములందును అప్పటికి చాల గొప్పవిద్వాంసులై యుండుటచే, ప్రాచీనభారతీయుల నుండియే అప్పటి అరబ్బులును పాశ్చాత్యులును అనేక విద్యల గ్రహించిరి. ప్రస్తుతము పాశ్చాత్యదేశములంతటను మనదేశమందును వాడుకలోనున్న అరబిక్ (లేక ఇంగ్లీషు) అనబడు అంకెలన్నియు మనదేశమునుండియే పూర్వమున అరబ్బుల ద్వారా ఇతరులకు వ్యాపించెను. ఇట్లేబీజగణితమంతయు, శుల్బసూత్రపు క్షేత్రగణితము (జ్యామితి)లో ముఖ్యాంశములును, రసాయనశాస్త్రము, చరకశుశ్రుతాదుల వైద్యశాస్త్రము, మన భారతీయవిద్వాంసుల నుండియే అరబులు నేర్చుకొని, యూరపుకు వ్యాపింపజేసిరి. మరియు వేదాంతతత్వశాస్త్రములందలి అనేకముఖ్యవిషయములను, ముఖ్యముగ అనేక సాంఖ్యసిద్ధాంతములను, భారతీయులనుండి గ్రీకులు అరబ్బులు పారసీకులుగూడ నేర్చుకొని, తమగ్రంథములందా సిద్ధాంతములచేర్చి, వాటిని చర్చించిరి. ఇట్లే కొన్ని సంస్కృతప్రాకృతముల సామాన్య వాఙ్మయసంగతులను ముఖ్యముగా పంచతంత్రాదులందు జంతువులు నరులవలె వర్తించినట్లుచెప్పు అనేకనీతికథలు మనదేశమునుండియే పారసీకులు అరబ్బులు గ్రహించి, యూరపునకు మధ్యకాలమున వ్యాపింపజేసిరి. ఈసంగతులు ప్రాచీనారబు పారసీక గ్రంథములవలననే స్పష్టమగును. 7 వ శతాబ్దపు మధ్యవరకు అజ్ఞానులు అనాగరికులు అయియుండియు, అహంభావములేక జ్ఞానేచ్ఛను తమలో ప్రజ్వలింప జేసికొని, అరబులు తమకన్న నాగరికులు జ్ఞానవంతులు అగు భారతీయుల యొద్దనుండి, అనేకవిద్యలను శాస్త్రములను శ్రద్ధాసక్తులతో నేర్చుకొని

వృద్ధిజేసి, వాటిని యూరపీయనులకు వ్యాపింపజేయుటచే, పాశ్చాత్యులకును తద్వారా ప్రపంచమునకును మహోపకారము జేసిరి. కాని తరువాత భారతీయులు మధ్యకాలమునను ఇటీవలివరకును, మన పూర్వీకులు మహావిజ్ఞానులనుటలోనే తృప్తిపడి, అరబ్బుల యొక్కగాని, ఆ ప్రాచీన గ్రంథములగూడ పోగొట్టుకొనిరి. అట్లుగాక పాశ్చాత్యులు తాము ప్రాచ్యులనుండి నేర్చుకొనిన వివిధవిద్యలను విజ్ఞానమును, కాలక్రమమున విడువక పట్టుదలతో వృద్ధిచేసుకొని, మహావిజ్ఞానులై తమ కృషికి పరిశ్రమల వృద్ధినొందించుకొని, చివరకిప్పుడు మనకు బోధకులై యుండ మానులైరి.

లాటిను క్రైస్తవరాజ్యాభివృద్ధి.

క్రీ. శ. 7, 8 వ శతాబ్దములలో, ఆర్యప్రాబల్యము తగ్గిపోయెను. చీనాకు పడమటనున్న రాజ్యములన్నిటిని ఆర్యభాషికులు వేయేండ్లకు పూర్వము పాలించిరి; కాని యిప్పుడు హంగెరీవరకు మంగోలియనులు వ్యాపించ డిరి. ఆఫ్రికాస్పెయినులు విడిపోయెను; ఆసియామైనరు లోని బైజాంటైను ప్రదేశములు తప్ప, మిగిలిన ప్రదేశమం తయు ఆర్యపాలననుండి తొలగెను. గ్రీకులసామ్రాజ్యము క్షీణించెను; అందు మిగిలిన కొలది ప్రదేశములు మాత్రము వర్తకపురమగు కాంస్టాంటినోపిలు చుట్టు నిలచెను. పశ్చిమ క్రైస్తవగురువుల లాటినుభాషలో మాత్రము ప్రాచీనరో మకసంస్కృతిచిహ్నములు నిలచినవి. ఆర్యు లట్లు క్షీణింప, వేయేండ్లు అంధకారమందు అజ్ఞాతవాసమందు ఉండిన సెమిటికులసంస్కృతి ఇప్పుడు మరల హెచ్చెను.

ఐనను, ఆర్యుల జీవశక్తి అంతరించిపోలేదు. ఆర్యు లు యూరపు మధ్యవాయవ్య భాగములందు లీనులై, సాంఘిక రాజకీయ క్లిష్టతలోనుండియు, నూతనసాంఘికస్థితి నేర్పరచుచు, లోలోన వెనుకటికన్న నధికబలము సంపా దింప సిద్ధమగుచుండిరి.

6 వ శతాబ్దాదిని మొదటి పశ్చిమయూరపులో కేంద్రప్రభుత్వము లేకుండెను. ఆభాగమున చిన్నరాజు లనేకులు వారి వారి కోటలందుండి పాలించుచుండిరి. ఇట్లు చిరకాలముండుట దుస్తరము. కనుక [illegible] సామంతరాజ్యపద్ధతియనే ఒకవిధమగు సమాధానము కలుగుటకు ఏర్పడెను; అది యూరపులో ఇప్పటికిని మిగిలియున్నది. [illegible] ‘ఫ్యూడలుసిస్టము.’ అనగా భూకారవిధానమున [illegible] మందు స్థిరభాగము లేర్పడెను. ప్రతిచోటను ప్రాంతీయ రక్షణసహాయార్థము, స్వాతంత్ర్యము వదలుకొని, బలీయులను తనరక్షకులుగ నంగీకరించి, వారికి సైనికసేవ జేయుచు, పన్నులొసగుచును, దాసప్రాయులముగ తన ఆస్తికి భద్రత గలిగించుకొనెను; ఇట్లు [illegible] సాదారు తనకన్న గొప్పసామంతునికి లోబడియుండుట సుకరమయ్యెను. నగరములు, మఠములు, మతసంస్థలు, ఇట్టి కట్టుబాటులనే చేసుకొనిరి. ఇట్టిఅధికారపద్ధతి చాల చోట్ల నిర్బంధరీత్యా జరిగి, ఉభయత్ర వ్యాపించెను. మొత్తముమీద కొన్నిచోట్ల కొన్నిప్రాంతీయవిభేదములు దౌర్జన్యము కలహములు చిన్నయుద్ధములు కలిగినను, ఈసంస్థ పిరమిడులవలె వృద్ధినొంది, క్రమముగా శాంతిశాసనబద్ధమగు గొప్ప పాలకవర్గమయ్యెను. ఈమహాసంస్థలో

కొన్నిరాజ్యము లుచ్చస్థితికివచ్చెను. అప్పటికే ఫ్రాంకు రాజ్యస్థాపకుడగు క్లోవిసు క్రింద ప్రస్తుతఫ్రాంసు నెదర్లండు దేశములు ఆరవశతాబ్దమునాటికే ప్రబలియుండెను. దాని వెంటనే విసిగాతిక్, లాంబార్డు, గాతిక్ రాజ్యములు బయలుదేరెను.

720 లో మహమ్మదీయులు పిరనీసుకొండలు దాటునప్పటికి, ఈఫ్రాంకురాజ్యమును క్షీణించిన క్లోవిసువంశ్యుల ఆస్థానికుడగు చార్లెసుమార్టెలు పాలించుచు, పోయిటీర్సువద్ద ముసల్మానుల పూర్తిగా నోడించెను. ఈ చార్లెసు మార్టెలు ఆల్ప్సుకొండలకుత్తరమున, పిరనీసు నుండి హంగెరీవరకు గలయూరపుకంతకు, చక్రవర్తియయ్యెను. అతడు ఫ్రెంచి, లాటిను, ఉత్తరజర్మను, నిమ్న జర్మనుభాషీయులగు అనేకసామంతులపై నధికారమువహించెను; అతనికుమారుడగు 'పెడిను' క్లోవిసువంశీయులలో తుదివారి నంతమొందించి, రాజత్వమును బిరుదులను తానే వహించెను. అతనిమనుమడగు చార్లమను 768 లో నాసామ్రాజ్యము పాలింపదొడగి, తిరుగ లాటినుసార్వభౌమబిరుదము వహించెను. అత డుత్తర ఇటలీ జయించి, రోముకును రాజయ్యెను.

ప్రపంచచరిత్రదృష్టిని, ఈలాటినురోమకసామ్రాజ్యపు సంప్రదాయ మెంతహానికరమో, ఆనగరరాజ్యముల చారిత్రకులకన్న మనకెక్కువ స్పష్టమగును. ఈ యుగశాకార మాయకై వేయేండ్లు నిరంతరకలహములు జరిగెను. అందుచే యూరపు నిస్సారమయ్యెను. ఆకాల మంతయు, అనంతవిరోధము లుండెను; యూరపునంతట నవి మహాభ్రష్టుని వక్రచర్యలవలె వ్యాపించెను. చార్లమను (చార్లిసుదిగ్రేటు) వంటి కొందరు జయశీలురు సర్వాధికారులు కాయత్నించిరి. చార్లమను సామ్రాజ్యమున చాలతరగతుల జాగీర్దారుల బోలు సామంతుల జమీలు కలసియుండెను. రైనునదికి పడమటిజనుల నేకులు లాటిను మిశ్రితభాషల నేర్చిరి; ఇది తుదకు ఫ్రాంచిభాష యయ్యెను. రైనుకు తూర్పున ట్యూటనులు జర్మనుభాషను విడువలేదు. అందుచే ఆటవికులగు నీరెండు శ్వేతజాతుల మధ్యను విభేదములు గలిగెను. ఫ్రాంచిఆచార ప్రకారము చార్లమను అనంతరము సహజముగ నారాజ్యమతని కుమారులందరకుపంచబడి, ఈవిభేదము హెచ్చెను. చార్లమను తరువాత యూరపులో నొక్కొక్కరాజు, అతనివంశీయులు, తరువాత మరియొకడు, సామంతులపై తమ యధికారము స్థాపింపయత్నించిరి; ఈగడబిడలో ఫ్రాంచి

జర్మనులమధ్య విరోధ మంతకంతకు పెరిగెను. చక్రవర్తులు మారుమూల క్షీణించియున్న రోమును వశపరుచుకొని, అందు అభిషిక్తులు కాగోరుచుండిరి.

రోముమతపీఠమువారు పోపునే లౌకికచక్రవర్తిగ గూడ జేయయత్నించిరి; అందుచే యూరపురాజ్యాంగస్థితి మరింతగహనమయ్యెను. పోపు అప్పటికే రోమునకు మతాధికారియై యుండెను. పోపుకు సైన్యములు లేకున్నను లాటినుప్రపంచమంతటను వ్యాపించిన మతాధిపతులద్వారా ప్రాబల్యముండెను; మానవశరీరములపై నధికారము లేకున్నను, స్వర్గనరకద్వారముల బీగము లాతనిచేతనున్న వని జను లనుకొనుటచే, వారిహృదయముపై నతడు విశేషాధికారము చలాయించెను. మధ్యయుగమంతటను సమానత్వముకు, తరువాతవానిపై నధికారముకొరకు, తుదకు సార్వభౌమత్వముకొరకును, రాజులు తమలో తాము కలహించుచుండిరి; వారినందరను లోబర్చుకొనుటకు, ఒకప్పుడు ధైర్యముగ, మరొకప్పుడు రహస్యముగ, కొన్నివేళల దీనముగగూడ, సర్వక్రైస్తవపాలకుడనను కొను పోపు యత్నించుచుండెను. ఈ పోపులందరు వృద్ధులు; సగటున ఒక్కొకరు రెండేండ్లే పాలించిరి.

రాజులమధ్యను రాజులకు పోపులకు మధ్యను జరిగిన ఈతగవులకుతోడు, గ్రీకుభాగపు కానిస్టాంటినోపిలు వాసి యగు చక్రవర్తి తగవులాడ నారంభించెను. చార్లిమను లాటిను భాగపు సామ్రాజ్యమునకు తానే చక్రవర్తినని ప్రకటనము చేసెను. లాటిను గ్రీకు సామ్రాజ్యములమధ్య సమానముగ పోటీపెరిగెను. మఱియు గ్రీకు మతాచార్యుల క్రైస్తవుల సిద్ధాంతముకు క్రొత్తగా క్రైస్తవపు లాటినుల సిద్ధాంతములకును స్పర్థ కలిగెను. క్రైస్తవులు ముఖ్యముగా యగు 'సెంటుపీటరు'కు తాను వారసుడనని పోపు ప్రకటించెను. గ్రీకుచక్రవర్తి గ్రీకుపీఠాధ్యక్షుడు అతనికి కప్పము కట్టవలెను. ఈవిభేదములకుతోడు, క్రైస్తవసిద్ధాంతముల సిద్ధాంతముల పైన కూడ పై తగవులు బయలుదేరెను; తుదకు 1054 లో ... విభేదము కలిగెను. లాటినుగ్రీకుపీఠములకు విభేదము ఈ మధ్యయుగజనులకు నష్టము కల్గించిన యుత్తరకాలములకు తోడయ్యెను. ఈవిభిన్నక్రైస్తవరాజ్యములపై మహమ్మదీయ శత్రువర్గముల దెబ్బలు తగిలెను. బాల్టిక్కు ఉత్తరసముద్ర ప్రాంతముల అన్యుల తెగవారు క్రొందను మిక్కిలి అలస్యముగా క్రైస్తవమత మవలంబించిరి; ఉత్తరదేశ్యులు సముద్రముపై దోపిడివృత్తి నారంభించి, స్పెయినువరకు గల క్రైస్తవప్రాంతతీరమంతయు దాడిసల్పి; నదులగుండ.

మధ్యదేశముకు, అచ్చటనుండి దక్షిణమునకు వారు నదులలోనికి, తమనౌకల జేర్చి, కాస్పియన్నునల్లసముద్రముల మీదగూడ దోపిడిచేసిరి. రష్యాలో చిన్నసంస్థానముల నెలకొల్పిరి; వీరే మొదటిరష్యనులు. ఈరష్యనులు కాన్స్టాంటినోపిలు నాక్రమింపబోయిరి. 9 వ శతాబ్దమున చార్లమను శిష్యుడు అతని పోష్యుడునగు ఎగ్బర్టుపాలనమున ఇంగ్లండు జర్మను భాషికమై క్రైస్తవదేశమయ్యెను. అతని అనంతరుడగు "ఆల్ఫ్రెడ్" (886) వద్దనుండి ఈఉత్తర జనులు సగమురాజ్యము లాగుకొని, 1016 లో కన్యూట్ ఆధిపత్యమున ఇంగ్లండునంతను జయించిరి. "రోల్ఫు ది గాంగర్" క్రింద 912 లో, ఉత్తరజనుల దండొకటి ఉత్తరఫ్రెంచిదేశము జయించెను. అదియే నార్మండీ అనబడెను.

కన్యూటు ఇంగ్లండునేగాక నార్వే డెన్మార్కులగూడ పాలించెను. కాని అతని అనంతరము అతనికుమాళ్ళ తగవుచే ఆరాజ్య మనేకభాగము లాయెను; ఆనాగరికులలో నీలోపము మామూలే. ఈయుత్తరదేశీయుల తాత్కాలికైక్యము స్థిరమైనచో, లోక మెట్లుండెడిదో? వా రద్భుత శక్తి సాహసవంతులు; తమ చిన్ననౌకలలో ఐసులండు గ్రీనులండు వరకు ప్రయాణముచేసిరి; అమెరికాభూమిపై

మొదట వారే దిగిరి. తరువాత నార్మనులు సారసినుల యొద్దనుండి సిసిలీ నాక్రమించి, రోమును దోచివేసిరి. ఆ ఐక్యము స్థిరమైనచో, [illegible] మొదలు రష్యావరకు గొప్పసామ్రాజ్యము గల్గియుండెడిది.

జర్మనులకు లాటిను యూరోపియనులకు [illegible], స్లావులు తురుష్కులు మిశ్రితులై యుండిరి. [illegible] శతాబ్దములలో పశ్చిమమునకువచ్చిన మాగ్యారులను హంగేరియనులు ముఖ్యులు; చార్లిమను వారిని కొంతకాలము నిరోధించెను. కాని అతని యనంతరము వారు ప్రస్తుతపు హంగేరీలో స్థిరవాసులైరి. ఇది మొదటి మహాయుద్ధానంతర (1919) వర్సైల్సు సంధిచే [illegible] యా' అనుపేర రిపబ్లికుగ నేర్పడినది.


వారు, తమ జాతీయులగు హూణులవలె, యూరపులోని స్థిరరాజ్యములపై ప్రతివేసవిని దండెత్తుచుండిరి; వారు 933 లో జర్మనీగుండ ఫ్రాన్సు ప్రవేశించి, ఉత్తర ఆల్ప్సుకొండలుదాటి యిటలీ వెళ్లి, అంతయు ధ్వంసముజేసి, గృహముచేరిరి.


దక్షిణమున రోమకసామ్రాజ్యశేషమును సారసినులు చూర్ణముచేసి, సముద్రాధికారమును వహించిరి. నల్లసముద్రమందలి రష్యను [illegible]రాజులు, పశ్చిమపు

ఉత్తరదేశ్యులు, సముద్రముపైన వారికి తగుప్రత్యర్థులై యుండిరి.

ఈప్రబలవీరుల వ్యాప్తిచే తమ కగ్రాహ్య మగు శక్తులు తా మెంచలేని అపాయము చుట్టుముట్టుచుండ, చార్లమను అతనితరువాత ఆశాయుతులగు రాజులు "పవిత్రరోమకసామ్రాజ్య" మనుపేర పశ్చిమసామ్రాజ్యమును పునర్నిర్మాణముచేయ యత్నించిరి. తూర్పున కాన్స్టాంటినోపిలు పరిసరములుమాత్రము మిగిలి, తక్కినదంతయు క్షీణించెను. ఛార్లమనుకాలమునుండి వేయేండ్లుగా నిట్లు యూరపుఖండ మీసంప్రదాయమున లగ్నమైయుండెను.

యూరపుచరిత్రయందు చార్లమనుపేరు చాల గొప్పగా తోచినను, అతనివ్యక్తి స్పష్టముగ గమనింపబడ లేదు. అతడు నిరక్షరుడు; కాని విద్యయెడ గౌరవముకల వాడు; భోజనసమయమం దెవరైన చదువగా వినుట, మతచర్చలు, అతని కిష్టములు. తన శీతకాలనివాసమైన ఐలాషపెలులోను మేయెన్సులోను అనేక విద్వాంసులు జేరదీసి, వారిసంభాషణములనుండి చాలగ్రహించెను; వేసవిలో స్పెయినులోని పారసీకులపైనను, స్లావు, మాగ్యారు సాగ్జనులపైనను, క్రైస్తవేతరులగు యితరజర్మను తెగలపైనను, యుద్ధముచేసెడివాడు. ఉత్తర ఇటలీజయింపకపూర్వమే,


ఛార్లెస్ మార్టెలు కాలమున ఫ్రాంకుల రాజ్యము


చార్లమన్ మరణ సమయమున (814)
యూరప్

రోమ్యులసు ఆగస్టసు తరువాత తాను సీజరు కావలెనని అతనికే తోచెనో, లేక, లాటినుసీమనుండు కాన్‌స్టాంటినోపిలునుండి స్వతంత్రముచేయుగోరిన [illegible] పోపు ఉపదేశించెనో తెలియదు.

చక్రవర్తి పట్టాభిషేకమున కిరీటము నతనిశిరస్సున పోపే ఉంచెనని, అట్లు లేదని, చూపుటను, [illegible] విచిత్రయుక్తుల బన్నుచుండిరి. క్రీ. శ. 800 వ పట క్రిస్టమసు దినమున విజయియై వచ్చిన చార్లిమానును హఠాత్తుగా పోపు అభిషిక్తునిజేసెను. పోపు ఒకకిరీటము దెచ్చి చార్లిమనుశిరముపై నుంచి, 'సీజరు' 'అగస్టసు' అను బిరుదములతో గౌరవించెను; ప్రజలు ముక్తకంఠముతో [illegible]; చార్లిమనుకుమాత్రమందుచే విచారమయ్యెను; అది [illegible] మనియే అతడు భావించెను. కిరీటమును పోపు పెట్టకుండ తానే లాగుకొని, స్వయముగ తలపై నుంచుకొనవలెనని, తనకుమారుని కతడు బోధించెను. ఈసామ్రాజ్యోద్ధరణపు ఆరంభమందే, ప్రాధాన్యమునకై పోపుకు చక్రవర్తికిమధ్య తగవు మొదలిడెను. కాని చార్లిమను కుమారుడగు "లూయీ ది పయస్," తండ్రిబోధల నిర్లక్ష్యముచేసి, పోపునకు పూర్తిగా లొంగియుండెను.

చార్లమనుసామ్రాజ్యము 'లూయీ' అనంతరము విచ్ఛిన్నమయ్యెను. ఫ్రెంచిమాటాడు ప్రాంతములకు, జర్మను మాటాడు ప్రాంతములకు, విభేదము కల్గెను. 919 లో జర్మను సామంతులు ప్రభువులును చక్రవర్తిగా నెన్నుకొనిన సాగ్జనుతెగవాడగు 'హెన్రీ ది ఫవులరు' తరువాత, అతని కుమారుడు 'ఒట్టో' చక్రవర్తి యయ్యెను. 962లో 'ఒట్టో' రోముపై దాడివెడలి, అక్కడ పట్టాభిషేకమొందెను. 11 వ శతాబ్దారంభమందీసాగ్జనువంశముపోయి, ఇతర జర్మనురాజులు వచ్చిరి. పశ్చిమమందు ఫ్రెంచిభాషీయులగు సంస్థానాధిపతులు, చార్లమనునుండి బయలుదేరిన 'కార్లోవి' వంశముతరువాత, జర్మనురాజులకు లోబడలేదు; నార్మండీ ప్రభువు, ఫ్రెంచిరాజు, మరి యితరులును, ఇందుచేరలేదు.

987 లో ఫ్రెంచిదేశము కార్లోవివంశమునుండి, 'హ్యూకాపె' హస్తగతమై, 18 వ శతాబ్దమువర కావంశీయులక్రింద నుండెను. హ్యూకాపేకాలమున ప్రాంసురాజు ప్యారిస్ పరిసరముమాత్రమే పాలించెను.

1066 లో, ఇంగ్లండుపై నొకేమారు హెరల్డుహార్డ్రాడా' నేతృత్వమున 'నార్వే'వారగు ఉత్తరదేశీయులు, నార్మండీప్రభువుక్రింద లాటిను ఉత్తరదేశీయులు, దాడివెడలిరి. ఇంగ్లండురాజగు 'హరల్డు' వీరిలో మొదటివారిని

'స్టాంఫర్డు బ్రిడ్జి' యుద్ధమున నోడించెను. కాని కొంచెమవా రిచే 'హేస్టింగ్సు' వద్ద ఓడిపోయెను. ఇంగ్లాండు నార్మనుల పాలబడినందున, స్కాండినేవియాను ఒంట్లాంను గమ్యము సంపర్కము వీడి, ఫ్రెంచివారితో విశేషసంబంధము సంఘర్షము కలిగెను. తరువాత నాలుగుశతాబ్దములు, ఇంగ్లీషువారు ఫ్రెంచిభూస్వాముల తగవులలో చిక్కుకొని, ఫ్రెంచిసీమలో తమశక్తిని వ్యర్థముచేసిరి.

మత దృష్టాంతములు : [illegible]ప్రపంచము.

బాగ్దాదునందు, అ[illegible] [illegible] [illegible] కథలందు ప్రసిద్ధిచెందిన 'హా[illegible]ను అల్ [illegible]' [illegible] [illegible]ము, సమకాలికులు. డమ[illegible]సు [illegible] [illegible] [illegible] మహమ్మదీయ రాజధాని అయ్యెను; [illegible] [illegible]ను-అల్-రషీదు అత్యుత్తమగు గుణ[illegible]ము [illegible] [illegible], గణము, క్రీస్తు గోత్రతాళము చెప్పుటు, [illegible] [illegible] [illegible] రాయ బా[illegible] [illegible]. [illegible] [illegible] [illegible] [illegible] రాజ్యము పవిత్రరోమక సామ్రాజ్యము ([illegible] [illegible]లోని క్రైస్తవులరక్షణాహ[illegible] [illegible]) [illegible] తాము కలహించెను.

9 వ శతాబ్దమున [illegible] [illegible] [illegible] [illegible]యుద్ధము లందు దోపిడులు[illegible] [illegible], [illegible] [illegible]టెమియూ[illegible] ఆరబుసామ్రాజ్యము [illegible] [illegible] నొప్పియుండెనని, ఈబహుమతులు సూ[illegible]. [illegible] వాణి యవిజ్ఞానములు కళలు వృద్ధిచెందుచు, [illegible] స్వతంత్రులు ఉదారులునై నిర్భయులై యుండిరి. [illegible] [illegible] రాజ్యము క్షీణించుచున్న స్పెయినులో [illegible] [illegible] గూడ మంచివిజ్ఞాన జీవనముండెను. యూరపు అంధకారమయ

నైయుండిన యూరోపుదేశములలోన్, యూదులు, అరబ్బులు అరిస్టాటిలు గ్రంథములు జదివి, ప్రచురమొనర్చిరి; వారు మూలబడి యున్న గ్రీకువిజ్ఞానశాస్త్రములను బయలుపరచిరి.

ఆ ఖలీఫా రాజ్యమునకు సెల్జుకు తురుష్క జాతులు వచ్చెను. వారు ఇస్లాముమతము చేకొని, పర్షియనులు అరబ్బులకంటె హెచ్చు మతాభిమానులైరి. పశ్చిమాసియాలోని అరబ్బులబలము క్షీణించినను, క్రొత్తవారగు తురుష్కులు బలియులైరి. ఖలీఫా తురుష్కులలో సుల్తానులు 14 శతాబ్దములకుపూర్వము తుదిశ్వాసవిడుచువాని వైద్యముకన్న దీపములసంబంధమువలె నుండెను. 11 వ శతాబ్దమున సెల్జుకు తురుష్కులనబడు కొన్ని తురుష్కజాతులు పశ్చిమాసియా నాక్రమించి, ఖలీఫాను వశపరచుకొని, సుల్తానుమాత్రము తమ పాలకునిగ చేసుకొనిరి; అంతట వారు ఆర్మీనియా జయించి, ఆసియామైనరులో శేషించిన బైజాంటైను రాజ్యముపై బడిరి; 1071 లో మాంజికర్టు యుద్ధములో బైజాంటైను సైన్యము నశింపజేసి, ఆసియామైనరులో బైజాంటైను రాజ్యము నిశ్శేషముచేసిరి; మరియు నిసియాదుర్గము పట్టుకొని, కాంస్టాంటినోపిలును కూడ పట్టుకొనయత్నించుచుండిరి.

బైజంటైను రాజగు 7 వ మైకేలు భయభ్రాంతు డాయెను. అప్పటికే ఒకమూల నార్మనులు 'డురాజ్జో' నొక ప్రక్కను 'పెశ్చనెగు'లను తుర్కీయులు 'డాన్యూబు'ప్రాంతము నొక ప్రక్కను ఆక్రమించిరి; అత డప్పటికే వారితో యుద్ధముల జిక్కుకొనియుండెను; తుద కతడు సహాయమునకై పశ్చిమచక్రవర్తి నాశ్రయింపక, లాటినుక్రైస్తవ ప్రాంతాధిపుడగు రోములోని పోపు నాశ్రయించెను. ఇది చిత్రము; అతడు పోపగు 7 వ గ్రెగరీకి ఉత్తరములు వ్రాసెను; అతని అనంతరపు 'అలెగ్జియసు కామ్నెనసు' రాజు '2వ అర్బను' (పోపు) కు మరింత ఆతురతతో వ్రాసెను.

లాటిను గ్రీకుపీఠముల విభేదము కలిగి 25 ఏండ్లైన కాలేదు; ఆవివాదమింకను ప్రజలహృదయములలో లగ్నమైయుండెను. బిజాంటియం వారోడిపోగా, విడిపోయిన గ్రీకులపై మరల సర్వాధికారము చలాయింప పోపుకు సందుదొరికెను. మరియు, పాశ్చాత్యక్రైస్తవులను కలవరపరచుచున్న మరిరెండు సమస్యలుగూడ పరిష్కరించుటకిందుచే పోపు కదను కలిగెను. ఇందొకటి, జనులు కలహప్రియులై తమలోతాము చిల్లరయుద్ధములు చేయుటచే సాంఘికజీవనములో నాందోళనము. రెండవది, పల్లపు ప్రాంతముల జర్మనులు ఔత్తరాహులు, ఫ్రాంకులు,

స్థానములు, సిరియాదేశమునందలి క్రైస్తవస్థానముల విని యోగించుట. క్రైస్తవులు తమలోతాము యుద్ధములు మాని పుణ్యక్షేత్రమగు జెరూసలెము పురిని స్వాధీనపఱచుటకై తురుష్కులపై మతయుద్ధము సాగింపవలెనని పోపు బోధించెను, (1095). మొదటియుద్ధమునకు కారణము క్రీస్తుగోరీని వశము చేసికొనుట దీని యుద్దేశము. 'పీటరు, ది హెర్మిట్' అనునతడిందుకై ఫ్రాన్సుజర్మనీల జనులలో చాల ప్రబోధము గావించెను. అతడు మురికిబట్టలను ధరించి, పాదచారిగనో గార్ధభములపైననో పోయి, ఉద్రేకమువహించి, వీధులలోను గుడులలోను జనులకుపన్యసించెనట. క్రైస్తవయాత్రికులు తురుష్కులచే బహు బాధల నొందిరి, క్రీస్తుపవిత్రసమాధి యితరుల వశమందున్నది క్రైస్తవుల కవమానకరమని బోధించెను. శతాబ్దములనుండి క్రైస్తవమతబోధ విని యున్న జనుల కందుచే చాలయుత్సాహము కలిగెను. అందుచే పాశ్చాత్య ప్రపంచముపై నొకమహాతరంగము వ్యాపించి, క్రైస్తవజనసంఘము తనశక్తి దెలుసుకొనెను.

అప్పుడు సంఘలాభమునకై సామాన్యజనులు ఏకమై సిద్ధమైరి; ఇట్లగుట నరజాతికి క్రొత్తవిషయము. అట్టిది వెనుకటి రోమక హిందూదేశ చీనాచరిత్రలలో నెందును లేదు. అట్టియుద్యమము బైబిలను క్రైస్తవులనుండి వచ్చినదగు

వాత యూరపులో మహాశ్రమము కొత్తిగా నుండెను. తరు
వాత కొంతకాలమునకు క్రిస్టియను మతతత్త్వమును ఐక్య
ము నొందెను. అట్టి ఉద్యమములన్నియు ప్రచారమునకు
నూతనభావములతో సంబంధించినవి. హీబ్రూ ప్రవక్తలు,
యేసు, అతని శిష్యులు, మణి, మహమ్మదు, సిద్ధార్ధుడును
మానవుల వ్యక్తి ఆత్మలను ప్రబోధము చేసిరి; వారు
జనుల ఆత్మలకు దేవసాన్నిధ్యము కలుగ జేసిరి. అంతకు
పూర్వము, మతములు, వ్యక్తిసంబంధమగు ఆత్మజ్ఞానము
గాక, సంఘము మొత్తమును సంబంధించి, నూతన విశ్వాస
ములపై నాధారపడియుండినవి.

ప్రాచీనమతము దేవాలయములపైనను అర్చకుల
పైనను యజ్ఞయాగములపైనను ఆధారపడి, సామాన్య
జనుల భయపెట్టి దాసులుగ జేసికొనెను. కాని ఈక్రొత్త
మతము లోనరుని మానవత్వము నిలిపెను.

ఈ మొదటి యుద్ధప్రబోధముచే, యూరపులో
సామాన్యజనులు మొదటిసారి మేల్కొనిరి. అంతతోనే
ఆధునిక ప్రజాయత్తత ఆరంభించెనన వీలు లేదు; కాని
అప్పుడు కొంత కదలికగల్గెను; అనతికాలముననే అది మరల
చలించి, సాంఘికమతవిషయముల కల్లోలము గల్గించెను.

ఈ మొదటి [illegible] [illegible]
సామాన్యజనబృందము [illegible] [illegible]నులందు
మధ్య యూరపులోను [illegible]. [illegible]
లేకయే పవిత్రమును [illegible], [illegible]
ప్రజల [illegible] [illegible]
పొరబాటున [illegible], [illegible]
రించిన 'మాగ్యరు'లను [illegible]
అనేక ఘోరములు [illegible], [illegible] చే [illegible];
ఇంకొక మూడవది [illegible]
ప్రాగ్నికునదది, [illegible], [illegible]
[illegible] ఆధిపత్యము [illegible]
టినోపిలు చే, [illegible], [illegible]
తురుష్కులచే [illegible]. [illegible]
అద్యంతము [illegible].

[illegible] 1017 [illegible] జరుగు [illegible]
మంచిస్థైనికులు [illegible] [illegible]
నిలియాను [illegible], 14 శతాబ్దములకు పూర్వము అతి
[illegible]విల్బిన మార్గమున నే అంటియోకును ముట్టడిం
చిరి. ఆముట్టడి [illegible]సంవత్సరము పట్టెను. 1099 జూను
లో అవిరులు జెరూసలెం ప్రవేశించి, ఒక నెల ముట్టడి

తరువాత, దానిని పట్టుకొనిరి. ఘోరరక్తపాతమై, వీధు లలో సవారిచేయువారిపై కూడ చిందునట్లు రక్తము ప్రవహించెను; 15 వ తేదీ సాయంకాలమునకు పవిత్రమగు క్రీస్తుసమాధిస్థలమున్న దేవాలయములోనికి త్రోవజేసుకొని చొచ్చి, అక్కడి అడ్డంకు లన్నిటి జయించి, రక్తసిక్తులై, వారలసట జెంది సంతోషాతిశయమున ఆనంద బాష్పయుతులై ప్రార్థనసలిపిరి.

వెంటనే లాటినులకు గ్రీకులకు మరల కలహములు వచ్చెను. ఆ క్రైస్తవయుద్ధ సైనికులందరు లాటినువారు. జెరూసలెంలోని గ్రీకుమతాధిపుస్థితి, తురుష్కుల క్రిందకంటెను, ఈ నూతనవిజేతలగు లాటినుల క్రింద మరింత హీనమయ్యెను. ఈక్రైస్తవమతసైనికులు బైజాంటైనులకు తురుష్కులకు మధ్య చేరి, ఇరువురితోను పోరుచుండిరి. ఆసియామైనరులో విశేష భాగమున బైజాంటైనుచక్రవర్తి తిరుగ ఆక్రమించెను; గ్రీకులకు తురుష్కులకు మధ్య లాటినుల జెరూసలెం దానిచుట్టుపట్ల కొన్ని చిన్నసంస్థానములతో సరిహద్దుదేశముగా నేర్పడెను. ఈసంస్థానములలో సిరియాలోని ఎడిస్సా ముఖ్యము. ఈ సంస్థానములపై గూడ వారియధికారము నామమాత్రమయ్యెను. 1144 లో ఎడిస్సా మస్లిముల వశమాయెను. దీనికై మరియొక

క్రైస్తవమతయుద్ధము బయలుదేరి ఏమియు సంపాదింప
లేక నిష్ఫలమైనను, ఆంటియొకి మాత్రము మహమ్మదీయుల పాలు
గాకుండ రక్షించెను.

ఈజిప్టు నాక్రమించిన కుర్దుజాతి తురుష్క సేనాని
'సలాడీను' 1169 లో ఇస్లాం సైన్యములను కూర్చి, క్రైస్త
వులపై మతయుద్ధము చేయ ప్రబోధించి, 1187 లో జెరూ
సలెమును మరల పట్టుకొనెను. అందుచే మూడవ క్రై
స్తవమతయుద్ధము కలిగెను; కాని క్రైస్తవులు జెరూస
లెము నాక్రమింపలేకపోయిరి. నాల్గవమతయుద్ధములో
(1202-4) లాటినులు బహిరంగముగ గ్రీకు సామ్రాజ్యము
పైననే బడిరి; తురుష్కులతో బోరాడు సాకున నైనను పో
రైరి; ఆయాత్రికులు 'వెనిసులో' బయలుదేరి, 1204 లో
కాంస్టాంటినోపిలును కొల్లగొట్టిరి. ఈదండయాత్రకు ప్రధా
నమగు వెనిసుఅను మహావర్తకనగరపు పాలకులు నా
యకులై, బైజాంటైను సామ్రాజ్యపుతీరములను, ద్వీపము
లను, ఆక్రమించిరి. ఫ్లాండర్సుదేశపు బాల్డ్వినుఅను లాటి
నురాజు కాంస్టాంటినోపిలులో ప్రతిష్ఠితుడయ్యెను; అందు
చే గ్రీకులాటిను శాఖలు రెండును మరల మిళితమయ్యెను.
1261 లో గ్రీకులు తిరిగి రోమనులనుండి స్వతంత్రులైరి.
అంతవర కారాజులు కాంస్టాంటినోపిలు పాలించిరి.

పదవశతాబ్దమందు ఔత్తరాహులును 11 వ శతాబ్దమందు సెల్జూకుతురుష్కులును ప్రాబల్యమువహించిరి; అట్లే 12 వ శతాబ్దమును 13 వ శతాబ్దారంభమును పోపుల ఆధిక్యకాలము. అంతకు ముందువెనుకల కంటె అప్పుడు పోపు ప్రాబల్య మధికమయ్యెను.

ఆశతాబ్దములలో సులభము యథార్థము నగు క్రైస్తవమతభావము యూరపునందు విశేషభాగముల వ్యాపించెను. రోముకూడ కొంతనైచ్యదుర్దశలపాలైనది. 10 వ శతాబ్దపు పోపులగు 11, 12 వ జానుల జీవితచర్యల నే గ్రంథకర్తయు క్షమింపజాలడు; వారు కడు అసహ్యజీవులుగా నుండిరి; కాని లాటిను ప్రపంచపుజనులు వారి హృదయములు విశ్వాసయుతమై, నిరాడంబరముగ నుండెను. మామూలుగురువులు, సన్యాసులు, సన్యాసినులు సామాన్యముగ విశ్వాసముగలిగి, యోగ్యులైయుండిరి. అట్టి ఉత్కృష్టజీవులు కల్గించిన నమ్మకముపైననే, మతాధిపతుల అధికారము నిల్చియుండెను. ప్రాచీనపోపులలో గ్రిగరీదిగ్రేటు, (మొదటి గ్రిగరీ 590—604) చార్లమనునాహ్వానించి, సార్వభౌమునిగ బలవంతముగ పట్టముగట్టిన 3 వ లియో, (795—816) ప్రసిద్ధులు. 11 వ శతాబ్దాంతమున హిల్డిబ్రాండను ఒకగొప్ప రాజ్యాంగ

వేత్త బయలుదేరి పోపు (7 వ గ్రిగరీ) అయ్యెను. (1073-1085). అతనితరువాత రెండవ అర్బను మొదటి క్రూసేడుయుద్ధము జరిపి, రెండవ అర్బను (1087—1099) గారు భూములపై పోపు అధికారియగునంతస్థితిని కల్పించిరి. ఐర్లండుదేరియా మొదలు ఐర్లండువరకును, నార్వేనుండి సిసిలీవరకును, పోపులు సర్వాధికారులైరి. 4 వ హెన్రీ చక్రవర్తి పశ్చాత్తప్తుడై హీనవస్త్రుడై మంచులో చెప్పులులేక కనోసాలో తనవద్దకు వచ్చి మూడుదినములు తన కోటముంగిట క్షమార్పణకై పడియుండినట్లు, 7 వ గ్రిగరీ చేయగలిగెను. 1176 లో ఫ్రెడరిక్ చక్రవర్తి (ఫ్రెడరిక్ బార్బరోసా) 3 వ అలెగ్జాండరు (పోపు) ను సన్మానించి, అతని అధికారమొప్పుగించెను.

11 వ శతాబ్దపు మొదట, మతపీఠపు అధికారము జనుల యిష్టముపైనను ఇంగితజ్ఞానముపైనను ఏర్పడియుండెను; అట్టి ముఖ్యమగు ప్రతిష్ఠ తరువాత పోపులు నిలుపు కొనలేకపోయిరి. 14 వ శతాబ్దపు ప్రథమదశకములో పోపుఅధికారము హరించిపోయెను. ఇట్లు ప్రపంచమునకు మతపీఠముపట్ల జనులు నమ్మికలేక దానియాజ్ఞ నుల్లంఘించుటకు కారణమేమి ?

పీఠాధిపులు ద్రవ్యసంచయ మొనర్చుట మొదటి కారణము. మతపీఠ మెన్నటికిని నష్టముకాదని, నిస్సంతతిగ పోవువారు తమఆస్తుల మతపీఠమున కిచ్చివేయుచుండిరి. పశ్చాత్తప్తులగు పాపు లట్లొనర్ప ప్రోత్సహింపబడిరి. ఆస్తి అధికమయినకొలదిని, ఆస్తిసంపాదనయం దాశ అధికమగును. 13 వ శతాబ్దమునాటికే మతాధిపతులు మంచివారుగాక ఎల్లప్పుడు ధనము ఆస్తికొరకు వెదకుచుండువారనువార్త మొదలిడెను.

ఆస్తి యిట్లు పరాధీనమగుటకు రాజు లిష్టపడరైరి. సైనికసహాయముచేయగల భూస్వాములు సామంతులు తమప్రభువులకుబదులు తనమతాధిపులను సన్యాసిపీఠములను పోషించుచుండెను. ఈఆస్తులన్నియు నిజముగా పరాయిఅధికారముక్రింద నుండెను. 7 వ గ్రిగరీకిపూర్వము నుండియే, బిషప్పుల నియమించు అధికారముకై పోపుకు రాజుకు తగవు జరుగుచుండెను. ఆహక్కు పోపుదై రాజుకు లేకున్నచో, ప్రజలయంతరంగము రాజవశమునుండి తప్పును; మరియు, రాజ్యమందు గొంతభాగమగు స్థిరాస్తులుగూడ రాజునుండి పోవుచుండెను; మతపీఠమువారు రాజుకు పన్నులు చెల్లించుటలేదు; తమపన్నులన్నియు రోముకే చెల్లించుచుండిరి. ఇంతేకాక సామాన్యప్రజల

ఆస్తిపై గూడ రాజులు విధించుపన్నుల కదనముగా 10 వ వంతుపన్ను విధించుహక్కు తమకు గలదనిగూడ పీఠాధిపతు లనుచుండిరి.

11 వ శతాబ్దమున లాటినుప్రాంతపు క్రైస్తవదేశములలోను పోపుకు రాజుకు మతోద్యోగుల యోగ్య[illegible] తగవులుకలిగి, అందు సాధారణముగ పోపు జయము నొం[illegible]చుండెను. రాజును వెలివేయుటకు అతనిప్రజల నతనియధికారమునుండి తప్పించుటకును, అతని[illegible] ని[illegible]చుటకును, తనకు హక్కు గలదని పోపు [illegible]; జాతియంతటిపై ఆంక్ష విధించియు, [illegible] తప[illegible] మిగిలిన విధులన్నియు జనులకు నిరాకరించియు, [illegible]కారము చూపెను. మతగురువులు వివాహములు [illegible]చుటకుగాని, నిత్యకృత్యములను అంత్యక్రియల జరిపించుటకు గూడ వీలులేకుండెను. ఈ రెండు అస్త్రములతో, తమకు మిక్కిలి వ్యతిరేకులగు రాజులను అతివిముఖులగు ప్రజలను 12 వ శతాబ్దపు పోపులు లొంగదీయగల్గిరి. కాని ఈమహాధికారము కొన్ని అత్యవసరములలో ఉపయోగింపదగియుండెను. తరువాతవచ్చిన పోపులు వానిని సర్వసాధారణముగ నుపయోగించిరి. 12 వ శతాబ్దాంతమున 30 ఏండ్లలో ఇంగ్లండు స్కాట్లండు ఫ్రాంసులపై వరుసగా

అంతఃవేయబడినది. పోపులు తమ కెదురుతిరిగిన క్రైస్తవరాజులపై గూడ మతయుద్ధముల చేపుటకు వెనుదీయరైరి; యుద్ధోత్సాహము నశించెను. పోపు ఆయనఅనుచరులు రాజులతో మాత్రము కలహించి, సామాన్యజనుల రంజన జేసినచో, క్రైస్తవప్రపంచముపై న్యాయాధికారము నిల్చియుండెడిది. కాని యీ విశేషాధికారము మతాధిపతులు పెంకెతనముతో చెలాయించిరి. 11 వ శతాబ్దికిపూర్వపు రోమనుమతగురువులు వివాహితులై తమ తోడిప్రజలకు సన్నిహితులై, ప్రజలలో గలసియుండిరి. ఏడవగ్రిగరీవారల శాశ్వతబ్రహ్మచారులుగ జేసెను. మతగురువులకు సామాన్యులతో బాంధవ్యము లేకుండ త్రెంపివేసి, రోముతో ఎక్కువసంబంధము కలుపదలచెను. కాని అందుచే మతపీఠముకు సామాన్యజనులకు మధ్య నొకమహావిభేద మేర్పడెను. మతపీఠమునకు స్వంత న్యాయస్థానములుండెను. మతగురువుల వ్యాజ్యములేకాక, సన్యాసులు, విద్యార్థులు, మతయుద్ధసైనికులు, విధవలు, అనాథులు, మరణశాసనములు, వివాహములు, మతద్రోహము మున్నగు విషయములన్నిటిని పరిష్కరించుటకు మతాధిపుల న్యాయస్థానముకే హక్కుండెను. మతగురువుకు సామాన్యునకు తగవు వచ్చిన, అది మతన్యాయస్థానములందే పరిష్కరింపబడవలె.

కాని యుద్ధము శాంతి నిలుపుట మొదలగు భారమంతయు రాజుదే. అందుచే [illegible]ను మతగురువులపై ఈర్ష్య అసహ్యములు వ్యాపించెను.

తనశక్తినంతయు సామాన్యజనుల సద్భావముపై నిల్చియున్నదని పోపు గ్రహించెను, ప్రజల మతోత్సాహము ధ్వంసమొనర్చి, స్వతంత్రభావము గలవారిపై బలవంతముగ పూర్వాచారసిద్ధాంతముల నతడు జొప్పించెను. నీతివర్తనముపై పీఠాధిపతులు కల్పించుకొన్నపుడు, జనులు సహాయపడిరి; కాని భావముల జొప్పించుటకో మాత్రము లేదు. దక్షిణఫ్రాన్సులో 'వాల్డో' మతజీవనములందు క్రీస్తుకాలపు స్వచ్ఛనిరాడంబరత్వములకు మరలవలెనని బోధింపగా, వాల్డోపైన అతని అనుచరులపైనను, పోపు '3 వ ఇనోసెంటు' మతయుద్ధము ప్రకటించి, వారిని అగ్నిఖడ్గమారణభంగములచే దుర్భరదురంతములపాలు గావించి అణగద్రొక్కెను; ఇటలీ అస్సిసీలోని 'సెంటు ఫ్రాన్సిసు' (1181-1223) క్రీస్తుశీలతయు పేదరికమును సేవను అనుకరింపవలెనని బోధింప, అతని అనుచరులగు ఫ్రాన్సిస్కనుల హింసించి, అనేకబాధలబెట్టి ఖైదుచేసి, చెదరగొట్టెను; మార్సెల్సులో 1318 లో వారిలో నల్గురు జీవములతో తగులబెట్టబడిరి. తీవ్ర పూర్వాచారపరా

యణులగు సెంటుడామినికన్‌లచే స్థాపింపబడిన సంస్థకు మాత్రము 3 వ ఇన్నోసెంటు అత్యధికసహాయముచేసి, వారిసహాయముతో స్వమతద్రోహులను స్వతంత్రభావులను శిక్షించుటకు, ఇంక్విజిషన్ అనునొక క్రూరన్యాయస్థానము స్థాపించెను.

ఇట్లు అధికారదురాశ, అన్యాయాధికారము, అనర్థకాసహాసము, వీటిచే మతాధికారులు సామాన్యప్రజల విశాలవిశ్వాసము గోల్పోయిరి. దాని క్షీణతకు తమ అంతరంగలోపమే కారణము; కాని బాహ్యవిరోధులుకారు.

వ్యక్తి కేంద్రఘర్షణలు. మతసంఘము.

[illegible] మరియు మతసంస్థ వారు చేసిన ప్రయత్నములచే, పోపు ఎన్నికవిధానము లోపభూయిష్ఠమై యుండెను.

పోపు సంస్థ [illegible] పాలన నెలకొల్పి తనలాగిన [illegible], స్పష్టమగు నిరంతర నాయకత్వమవసరము. పోపులు నడువయసు వారై, సమగ్రులై, తమస్థానమును [illegible], వారితో మత విషయముల జర్పించునను. ఎన్నికపద్ధతులు స్పష్టము మారనివి నిరాక్షేపణీయముగ నుండవలెను; కాని అట్లు జరుగలేదు; పోపును ఎవరెన్నుకొనవలెనను విషయము 'బైజాంటైన్' చక్రవర్తి [illegible] లకు ప్రమేయము కలదో లేదో కూడ నిర్ధారణ కాలేదు. పోపులలో సమర్థుడగు హిల్డెబ్రాండు (ఏడవ గ్రెగరీ 1078-1085) ఎన్నికలకు క్రమపద్ధతి నేర్పరచుటకై, చాలయత్నించెను; ఆయెన్నికహక్కును [illegible] మును గురువులగు కార్డినలు లకు మాత్రమే యేర్పరచి, కేవలము [illegible] ప్రభుత్వ మతపీఠపు సమ్మతిపై నిచ్చునట్లేర్పరచెను. కాని పోపు తన స్థానీయుని ముందుగా నియమించుపద్ధతి లేకుండెను;

అందువలనే గురువులు కలహించుచుండిరి; రోమునగల ఆస్థానము ఖాళీగానుండెను. ఒకప్పుడు ఒకటి రెండేండ్లవరకు నది ఖాళీగానుండెను. ఇట్లు పోపులస్థానములో స్థిరనిశ్చయము లేకుండుటవలని ఫలితము 16 వ శతాబ్దమునందు చూడనగును. మొదటినుండియు, ఎన్నికలవిషయమున్ను తగాయిదాలుకలిగి, ఎవరికి వారిపదమునుగూర్చి తామే పోపులమని ప్రకటించుకొనుచుండిరి. అట్లు తగాయిదా పరిష్కరించుటకై, మతసంస్థలు రాజులొద్దకో మహాసభలకో పోవలసివచ్చెను. గొప్పపోపుల జీవితములు పరిహాసాస్పదముగనే అంతమొందెను. వారివలన మతసంస్థకు తగు నాయకుడు లేక శక్తిహీనము కావచ్చును; లేక ఆ ప్రత్యర్థి తన్ను త్రోసివేసి, ఆచర్యలన్నిటిని తానుగనే చేయవచ్చును; లేక చావుకుసిద్ధమైన మునుపటి పోపు తన్ననుసరింపవచ్చును.

పోపుసంస్థలో నిశ్చయము లేనందుచే, జర్మనిరాజులు ఫ్రాంసురాజులు, ఇంగ్లండులో పాలించిన నార్మనులు, ఫ్రెంచిరాజులు, తమకిష్టులైనవారిని పోపులనుగా నెన్నుట్లు తమ పలుకుబడి నుపయోగించుచుండిరి. యూరపియను విషయములలో పోపుసంస్థ ముఖ్యమైనదగుటచేతను, ఇట్లు కల్పించుకొనుట సహజమే. అందుచే పోపులలో చాల

చుంది అనేకదుర్గనుతై రి; కాని అందనేకులు కడుసమర్థు లు ధైర్యశీలురు నుండిరి. 38 ఏండ్లవయస్సునకు పూర్వ మే పోపుఅయిన 3 వ ఇన్నొసెంటు (1198—1216) చాలసమర్థుడు. ఆయన, అనంతరపుపోపును, అంతకన్న గొప్పవ్యక్తి అద్భుతస్వభావుడు అగు 2 వ ఫ్రెడరికుచక్ర వర్తితో తగవులందు చిక్కుకొనిరి; ఈ తగవుచే, చరిత్రలో నూతనయుగము కల్గెను. తుదకు పోపు రాజునోడించి, అతనివంశముకూడ నిర్మూలించెను; కాని ఆసంఘర్షపు దెబ్బచే పోపు సంస్థగౌరవము నిర్మూలమయ్యెను.

ఫ్రెడరికు 6 వ హెన్రీరాజుకొడుకు; అతనితల్లి సిసిలీ యందలి నార్మనురాజగు మొదటిరోజరుకుమార్తె. నాలుగేండ్ల వయస్సున 1198 లో నతడు రాజయ్యెను; 3 వ ఇన్నోసెంటు అతనికి సంరక్షకుడయ్యెను. అప్పటికి సిసిలీ నార్మనులపాలబడి చాలకాలముకాలేదు. రాజాస్థాన మింకను ప్రాచ్యపద్ధతులపైనుండి, విశేషవిద్వాంసులగు అరబ్బులతో నిండియుండెను. వీరిలో కొందరీచిన్నరాజుకు బోధకులై, శ్రమపడి తమభావము లాతనికి నేర్పిరి. ఆ రా జాద్వంద్వబోధచే క్రైస్తవమతముగురించి ముస్లిము అభి ప్రాయమును, ఇస్లామునుగూర్చి క్రైస్తవాభిప్రాయము గల్గి, అన్నిమతములు ద్రోహాకరములే యని విచిత్రాభి

ప్రాయుడై, అట్లు స్పష్టముగ తెలుపుచుండెను; అతని మత నింద గ్రంథస్థమైనది.

ఫ్రెడరికు పెరిగినతరువాత, తనసంరక్షకునికి వ్యతిరేకి యయ్యెను. పోపు తనశిష్యుడగు ఫ్రెడరికు రాజైనప్పుడు కొన్నిషరతుల గోరెను; జర్మనీలోని మతద్రోహులణచివేయ వాగ్దానముచేయవలె; సిసిలీ దక్షిణ ఇటలీలలో తన రాజ్యాధికారము వదలికొనవలె; (లేకున్న పోపుకన్న నతడు ప్రబలుడగును.) జర్మనుమతాచార్యులకు పన్నులుండరాదు. ఫ్రెడరికు వానినంగీకరించెను; కాని అట్లు అమలుజరుపు నుద్దేశములేదు. ఇంతకుముందే పోపు ఫ్రెంచి రాజును అతనిప్రజలగు వాల్డెన్సులపై ఘోరమతయుద్ధమునకు పురికొల్పెను; జర్మనీలో ఫ్రెడరికునట్టి స[illegible] చేయవలెనని పోపు కోరెను. పోపు ఆగ్రహమునకు పాత్రులైన భక్తులకన్న, పోపే యెక్కువ ధర్మద్వేషియని ఫ్రెడరికు భావము; అతడు మతయుద్ధముల దలపెట్టలేదు. ముసల్మానులపై దాడివెడలి, జెరూసలెము రక్షింపుమని పోపు కోరగా, ఫ్రెడరికు అట్లేయనెను; కాని దాని నెరవేర్పలేదు.

చక్రవర్తియైన తరువాత, 2 వ ఫ్రెడరికు జర్మనీలో నుండక సిసిలీలోనే ఉండిపోయి, పోపుకు తానుచేసిన

వాగ్దానముల చెల్లింపడాయెను. 3 వ ఇనోసెంటు విశ్రాంతుడై, 1216 లో మరణించెను.

ఇనోసెంటు తరువాత వచ్చిన 3 వ హానోరియసు ఫ్రెడరికు నేమియు చేయజాలకపోయెను. 1227 లో పోపు అయిన 9 వ గ్రిగరీ, ఈయువకు నెట్లైన సాధింప నిశ్చయించి, అతనిపై నాంక్ష విధించెను. 2 వ ఫ్రెడరికును మతసహాయములు లేకుండ జేసెను. కాని అరబుమిశ్రితమగు సిసిలీ ఆస్థానములో, ఇది యేమియు పనిచేయలేదు. చక్రవర్తి నిస్సందేహాలోపములను మతద్రోహాచర్యలను చెడునడతను చెప్పుచు, పోపాక బహిరంగ లేఖనంపెను. దీనికి ఫ్రెడరికు తీవ్రప్రత్యుత్తర మిచ్చెను; దానిని యూరపురాజులందరకు పంపి, అందు పోపుకు రాజుకు గల సమస్యను స్పష్టముగ మొదలంట వివరించెను; యూరపు కంతకు నిరంకుశ ప్రభువగుటకు పోపు యత్నించుటను నిరసించెను; రాజులందరేకమై తమహక్కుల రక్షించుకొనవలెనని సూచించెను; మతపీఠపు ఆస్తిసంపత్తులవంక రాజుల ప్రత్యేకదృష్టి నాకర్షించెను.

ఈయాంగ్నేయాస్త్రము ప్రయోగించి, ఫ్రెడరికు పంద్రెండేండ్లనాటి తనవాగ్దానము చెల్లించుటకనుమితో ఒక "మతయుద్ధ" మారంభించెను. ఇది 6 వ క్రైస్తవమత

యుద్ధము (1228). మతయుద్ధదృష్టిలో నిదియొక ప్రహస నము; 2 వ ఫ్రెడరికు ఈజిప్టులో సుల్తానును గలుసుకొని సామరస్యముతో సంగతుల జర్పించెను; ఇరువురును స్వ మతవిశ్వాసము లేనివారే; ఆలోచించి వ్యాపారదృష్టితో ఉభయులకు లాభకరమగు సంధి జేసికొనిరి; ఆప్రకారము జెరూసలెము ఫ్రెడరికు వశమయ్యెను. ఇది సంధిరూపమగు విచిత్రమతయుద్ధము. ఇందు రక్తము చిందుటగాని, ఆనంద బాష్పములుగాని, లేవు. ఈయుత్కృష్ట మతద్రోహునిమతా ధికారులు వెలివేసిరి. కనుక ఆక్షేత్రమున కిరీటము నతడు స్వహస్తముతోనే గ్రహించి, జెరూసలెంరాష్ట్ర, సామాన్య పట్టాభిషేకమే చేసుకొనెను. అటనుండి యతఁ డిటలీచేరి, ఈలోగా తనరాజ్యము నాక్రమించిన పోపుసైన్యమును మర్దించి తరిమి, పోపు విధించిన ఆంక్షను అతనిచే నిర్బం ధముగ రద్దుచేయించెను. 13 వ శతాబ్దమున చక్రవర్తి పోపుయెడ నిట్లువర్తించినను, ఆరాజుపై ప్రజల కాగ్రహ ము కలుగలేదు; ఆదినములు గతించెను.

1239 లో, 9 వ గ్రిగరీ మరల చక్రవర్తితో తగ వును మొదలిడి, రెండవమారతనిని బహిష్కరించి, ఇదివర లో పోపుకు కళంకమిచ్చిన దూషణయుద్ధమును పెంచెను. 9 వ గ్రిగరీ అనంతరము, 4 వ ఇన్నొసెంటు పోపైనపుడీ

తగవు మరల వచ్చెను. ఫ్రెడరికు మతసంస్థల నిరసించుచు జనులందరకు, క్రైస్తవులనుండునట్టింకొక లేఖను వ్రాసెను; మతాధిపులగర్వమును దుష్ప్రవర్తనను పేర్కొని, అప్పటి అవినీతికంతకును వారి ధనగర్వముచే కారణములని చాటెను; మతసంస్కరణనిమిత్తమే, మతాధిపులఆస్తినంతను లాగుకొనవలెనని తోటిరాజులకు సూచించెను. ఈవిషయము యూరపురాజుల హృదయముల నాటుకొనెను.

ఆతని తుదివత్సరముల గురించి చెప్పబోము. ఆతని వ్యక్తివిషయములకన్న, ఆజీవితముచే గలిగిన వాతావరణమే ముఖ్యము. సిసిలీలో అతనిఆస్థానకథ కొంతవరకు తెలియును. అతడు సౌందర్యోపాసి, భోగి; జారుడనిగూడ వర్ణింపబడెను. అన్ని విషయములు స్వయముగా జర్చించి తెలుసుకొన యత్నించెడు. తన ఆస్థానముకు ముస్లిము క్రైస్తవతత్వజ్ఞుల రప్పించి, ఇటాలియనులకు తురుష్కుల సిద్ధాంతవిజ్ఞానముల బోధింపజేసెను. అరబికు అంకెలు బీజగణితము క్రైస్తవవిద్యార్థుల కతనిమూలముననే బోధింపబడెను. అతని ఆస్థానవిద్వాంసులలో నొకడగు 'మైకేలు స్కాటు' అరిస్టాటిలు గ్రంథపు కొన్ని భాగములను, గొప్ప అరబ్బు పండితుడగు 'ఎవర్రోసు' వ్రాసిన టీకసహితముగ, తర్జుమాచేసెను. ఫ్రెడరికు 1224 లో నేపిల్సు విశ్వవిద్యా

లయమును స్థాపించి, 'సెలర్నో' విశ్వవిద్యాలయమందలి గొప్పవైద్యకళాశాల నభివృద్ధిపరచెను; జంతుప్రదర్శన శాలనుగూడ స్థాపించెను. డేగలవేటనుగూర్చి యాతడు వ్రాసిన గ్రంథమునుబట్టి అతడు పక్షిహృదయజ్ఞుడని కన్పడును. అతడిటాలియనులో పద్యములవ్రాసెను. ఇటాలియను పద్యరచన అతని ఆస్థానమందే ఆరంభించెను. ఒక సుప్రసిద్ధగ్రంథకారు డాతని "మొదటి ఆధునికుడు" అనెను. ఇందాతని నిష్పక్షపాత విద్యాభిమానము సూచితము.

అంతట పోపులు బలియులగు ఫ్రెంచిరాజులతో కలహించిరి. అందుతో పోపుల అధికారక్షేమముగూడ నశింపజొచ్చెను. 2 వ ఫ్రెడరికు పోగనే, జర్మనీ చీలికలై విడిపోయెను. ఇంతకుపూర్వము హోహెన్‌స్టాఫెను చక్రవర్తుల కుండినస్థానమును ఫ్రెంచిరాజాక్రమించి, పోపులకు రక్షకుడు సహాయుడు ప్రత్యర్థి అయ్యెను. అనేకపోపులు వరుసగ ఫ్రెంచిరాజులకు సహాయులైరి. రోము సహాయమున ఫ్రెంచిరాజులు నేపిల్సుసిసిలీరాజ్యముల బాలించుచు, తిరుగ ఛార్లమను నాటిసామ్రాజ్యము నుద్ధరించి పాలించుట కవకాశములు గలిగెను. ఫ్రెడరికు తరువాత హోహెను స్టాఫెనువంశ మంతమొందెను. 1273 లో హాబ్సుబర్గు లోని రొడాల్ఫును ప్రథమ హాబ్సుబర్గుచక్రవర్తిగ నెన్ను

కొనిరి. అప్పటినుండియు పోపులు తమ ప్రత్యేకాభిరుచుల బట్టి ఒకరు ఫ్రాంసుకును, మరొకరు జర్మనీకిని, సహాయ మొనర్చుచుండిరి. ప్రాచ్యదిశను 1261 లో గ్రీకులు మరల కాన్స్టాంటినోపిలును లాటినులనుండి జయించిరి. ఈనూతన గ్రీకు రాజవంశపు మూలపురుషుడగు 'మైకేలు పేలియోలోగస్' అను 8 వ మైకేలు పోపుతో సంధియొనర్చు నట్లు కొంత నటించి, రోమనుమతపీఠమునుండి విడి పోయెను. ఇందువలనను, ఆసియాలో లాటినురాజ్యముల అంతముతోను, ప్రాగ్దిశను పోపుల ఆధిక్య మంతరించెను.

1294 లో, 8 వ 'బోనిఫేసు' పోపు పదవికి వచ్చెను. అతడు ఇటలీవాసి; ఫ్రెంచివారి విరోధి; రోమక సంప్రదాయసూదర్శములం దభిమానియై, తీవ్రముగ వర్తింప మొదలిడెను. 1300 లో అతడొకవర్ధంతి జరుపగా, రోములో చాలామంది యాత్రికుల బృందములు చేరెను. "సెంటు పీటరు"సమాధియొద్దకు కేబడు బహుయాకృతిద్రవ్య ములు గ్రహించుట కిద్దఱకు తీరిక లేకుండెను. (జి. హెచ్. రాబిన్సను). కాని యీయుత్సవము ఆభాసమాయెను. 1302 లో నితడు ఫ్రెంచిరాజుతో కలహించి, 1303 లో ఆరాజుపై ఆంక్షవిధింపనుండగా, "అనగ్ని"లో తనపూర్వి కుల మందిరములోనే గిల్లాముడీ నోగరెట్ అనువాడతని

హఠాత్తుగా బంధించెను; ఫ్రెంచిరాజు పంపిన ఆ చారుడు మందిరములోనికి దూరబడివచ్చి, భయభ్రాంతుడై చేత శిలువబూని శయ్యాగతుడైన పోపును బెదరించి, అవమానపరచెను; ఒకటిరెండు దినములలో నా నగరవాసులచే విడిపింపబడి పోపు రోమునకు నడచిపోయెను; కాని అక్కడ తిరుగ ఓర్సినీకుటుంబికులచే బంధితుడై, కొన్నిదినములలో నిర్విణ్ణుడై, ఆవృద్ధుడు మరణించెను.

"అనగ్ని" ప్రజలు మొదట నీదౌర్జన్యము గర్హించి, బోనిఫేసును విడిపించుటకు నోగరెట్టుపై కత్తిగట్టిరి. అప్పటికి "అనగ్ని" పోపు స్వగ్రామము. ఈసందర్భమున ఫ్రెంచిరాజు క్రైస్తవజగద్గురునెడ నీదౌర్జన్యము జరుపుచో, అతడు ఫ్రాన్సులోని ప్రభువులు మతసంస్థలు సామాన్యజనులు ఈ మూడుసంస్థల సమావేశముచేసి, వారి అంగీకారము బడసెను. ఫ్రాంసులోను ఇటలీలోను పోపుపై జరిపిన యీఅత్యాచారమునెడ, యిసుమంతేనియు క్రోధసూచనలు కలుగలేదు. క్రైస్తవపీఠాధికారము దుర్బలమయ్యెను; ప్రజాహృదయములపై దానిప్రభావము నశించెను.

14 వ శతాబ్దమందంతటను పోపులు తమగౌరవమును తిరుగ సంపాదింపలేదు. తరువాత ఎన్నుకొనబడిన

పోపు 5 వ క్లెమెంటు ఫ్రెంచిరాజగు ఫిలిప్పుచే కోరుకొనబడెను; అతఁడెన్నడును రోమునకు రాలేదు; తన ఆస్థానమును ఫ్రాంసుదేశమున పోపుస్వాధీనములోని 'అవిగ్నను' పురిలోఁ జేర్పఁగఁ జేసెను; 1337 వరకు అతనితరువాత నారందఱక్కడనే వసించిరి. అనాఁటి పోపు (11 వ గ్రిగరీ) రోములోనివాటికను మహాలయములోనికి వెడలెను. కాని 11 వ గ్రిగరీ మతసంస్థలన్నిటి అంగీకారము బొందలేదు. ఉన్నతమతగురువులనేకులు ఫ్రెంచివారగుటచే, వారి యభ్యాససహవాసములు 'అవిగ్నను'లో లగ్నమై యుండెను. 1378 లో గ్రిగరీ మరణించినపుడు ఇటలీవాఁడగు 6 వ అర్బను పోపుగా నెన్నుకొనబడెను; ఈవ్యతిరేకిగురువులు ఆయెన్నిక చెల్లదని చాటి, 7 వ క్లెమెంటును ప్రతిపోపుగా నెన్నుకొనిరి. ఈచీలికయే 'మహావిభేద' మయ్యెను. పోపులు రోములో నుండిరి. ఫ్రెంచిద్వేషులగు చక్రవర్తి ఇంగ్లండురాజు హంగెరీ పోలండు ఉత్తరయూరపురాజులు నాతని భక్తులైరి. ప్రత్యర్థిపోపులు 'అవిగ్నను' లో వసించుచు, ఫ్రెంచిరాజు అతనిమిత్రులగు స్కాట్లండు స్పెయిను పోర్చుగలురాజులు, అనేకజర్మను రాజన్యులు, వీరిసహాయమును బొందుచుండిరి. ప్రతిపోపును తన ప్రత్యర్థి ననుసరించెడివారిని బహిష్కరించుచుండెను. (1378-1417). ఈకల్లోలముచే యూరపుఅంత

టను మతవిషయములగురించి ప్రజలు స్వతంత్రాలోచనపరులయిరి.

వెనుకటి అధ్యాయమున మనముచూచిన ఫ్రాన్సిస్కను డామినికను లేగాక, మతసంస్థను వీలువెంబడిని సంస్కరించుటకో, లేక ధ్వంసమొనర్చుటకో, క్రైస్తవలోకమున అనేక నూతనోద్యమములు బయలుదేరెను. మొదటి వానిపై గొంతదాక్షిణ్యముపయోగించినను, ఆ రెంటిని మతపీఠమువారు తమలోనికి స్వీకరించి యుపయోగించుకొనిరి. కాని ఈకొత్త ఉద్యమములు ప్రత్యక్షముగ వ్యతిరేకించి ఖండించుచుండెను. 12 వ శతాబ్దము తరువాత 'విక్లిఫ్' (1320-1384) బయలుదేరెను. అతడొక గొప్ప ఆక్సుఫర్డు విద్వాంసుడు; పెద్దవాడైన తరువాత నతడు మతగురువుల అవినీతివర్తనమును పీఠాధిపుల అజ్ఞానమును చాలసార్లు బహిరంగముగ ఖండించెను. తన అభిప్రాయముల వెల్లడించుటకు 'విక్లిఫ్ఫు'ను బీదమతప్రచారకుల సంఘము నేర్పరచెను. తనకును మతపీఠమునకునుగల సమస్యల ప్రజలెరుంగుటకై బైబిలునాంగ్లములోని కనువదించెను. ఈతడు సెంటుఫ్రాన్సిసు సెంటుడామినుకులకంటె విశేషవిద్యావంతుడు, అధికసమర్థుడు; పెద్దలనేకు లాతనికి సాయముజేసిరి. చాలమంది జనులాతని కనుచరులైరి.

పోపు అతనిపై కరుణవహించి, ఖైదుచేయ నాజ్ఞాపించెను. అతడు జీవితాంతమువరకు పూర్ణస్వేచ్ఛతోనే యుండెను. కాంతలికమహాపీఠము వీరిని మన్నించినను, తరువాత నతని శల్యముల నాసమాధిలో నుండనీయలేదు. 1415 లో కాన్స్టన్సుసభ వారి తీర్పు ననుసరించి, 1428 లో 5 వ మార్టిను (పోపు) 'ఫ్లెమింగ్' అను బిషపుద్వారా సమాధినుండి విక్లిపు అస్థుల త్రవ్వ తెప్పించి, తగులబెట్టించెను. ఈ నమ్మి తుల నుండి వ్యక్తులు కాక, మతపీఠము వారే అధికార రీత్యా జరిగించిరి.

మంగోలువిజయములు.

13 వ శతాబ్దమున యూరపులో పోపు తన ఆధిపత్యమున క్రైస్తవలోకము నేకముచేయ యత్నించి, విఫలుడయ్యెను. ఈలోగా నంతకన్న విశాలరంగమగు ఆసియాలో చాలముఖ్యవిషయములు జరుగుచుండెను. చీనాకుత్తరదేశమందలి మంగోలులను తార్తారుజాతీయులు హఠాత్తున జగచ్చరిత్రలో ప్రముఖులై వరుసగా నిరుపమాన జయముల బొందుచుండిరి. తమపూర్వులగు హూణులవలె ఆశ్వికులై, వీరు 13 వ శతాబ్దపు మొదట సంచారశీలురై మాంసము గుఱ్ఱపుపాలు భుజించుచు కంబళ్లగుడారములలో నివసించుచుండిరి. చీనారాజుల అధికారము నుండి స్వతంత్రులై, వారు ఇతరతురుష్కుల నొక యోధసంస్థగా కూడదీసిరి. వీరికేంద్రము సైబీరియాలోని 'ఓనాన్' నదీతీరము.

ఈసమయమున చీనా విచ్ఛిన్నమై యుండెను. 'టాంగువారి వంశము 10 వ శతాబ్దమునాటికి క్షీణించెను; దేశము చిన్నరాజ్యములై అంతఃకలహములుకల్గ, అందు మూడు ముఖ్యసామ్రాజ్యములు నిలిచెను. ఉత్తరమున పెకిన్ రాజధానిగాగల కిన్'ల సామ్రాజ్యము, దక్షిణ

మున నాన్కిన్ ముఖ్యపట్టణముగాగల సంగ్ సామ్రాజ్యము, మధ్యభాగమున హిసిహిసామ్రాజ్యము నుండెను. 1214 లో మంగోలు నాయకుడగు చెంగిజ్ ఖాను 'కిన్' సామ్రాజ్యముపై యుద్ధముచేసి, పెకినును పట్టుకొనెను; అటనుండి పశ్చిమమున కరిగి, పశ్చిమతుర్కిస్థానము పర్షియా ఆర్మీనియా ఇండియాలలో లాహోరువరకు, హంగేరీ సైలీషియాలవరకును, దక్షిణరష్యాను, జయించెను. పసిఫిక్ మహాసముద్రమునుండి 'నీపరు' నదివరకు వ్యాపించిన ఈ విశాలసామ్రాజ్యప్రభువై, అతడు మరణించెను.

అతని తరువాతవాడగు ఒగ్డైఖాను మంగోలియాలోని 'కారకోరము'లో స్థిరరాజధానిని నిర్మించి, అద్భుత జైత్రయాత్ర సాగించెను. అతని సైన్యములు చాల నిపుణముగ తయారుచేయబడెను. చీనావారు కనిపెట్టిన తుపాకిమందు సంపాదించి వారు చిన్నతుపాకుల నుపయోగించిరి. 'కిన్' సామ్రాజ్యమును పూర్తిగాజయించి 1235 లో ఆసియానుండి రష్యావరకు అడ్డముగా మహాశ్చర్యకరముగ వ్యాపించిరి; 1240 లో కీఫ నిర్మూలింపబడెను; రమారమి రష్యా అంతయు మంగోలుల అధీనమయ్యెను. పోలండు ధ్వంసము గావింపబడి పోలులు జర్మనులుగలిసిన ఒక సైన్యము దక్షిణసైలీషియాలో 'లీగ్నిజ్'వద్ద 1241 లో

సర్వనాశ మొనర్పబడెను. అంతకంతకు వెల్లివిరియు నీ వాహిని నరికట్టుటకు ఫ్రెడరిక్కు విశేషయత్నము లొనరించి నట్లు కన్పింపదు.

గిబ్బనురచించిన "రోముక్షీణత, పతనము" అను గ్రంథపుటీకలో బ్యూరీగారిట్లు వ్రాసిరి. 1241 లో, మంగోలులు పోలండును జయించి, హంగేరి నాక్రమించుటకు కేవల సంఖ్యాబలమేగాక, అత్యద్భుతమగు యుద్ధచాతుర్యమే కారణమని ఇటీవలనే యూరపియను చారిత్రకులు గ్రహించిరి; కాని యీవిషయమింకను అందరికిని తెలియదు. తార్తారులు, విజ్ఞానము ప్రత్యేకమైనైపుణ్యము లేని మోటు గుంపులవారనియు, సంఖ్యాబలముననే తూర్పు యూరపునంతను జయించి, అడ్డువచ్చినవానినెల్ల ధ్వంస మొనర్చుచు, తిరిగిరని పామరులింకను పొరబడుచున్నారు.


(మధ్యయూరపులోని) దక్షిణవిస్చులనది మొదలు ట్రాన్సిల్వేనియావరకు విజయకార్యక్రమమంతయు అంత కట్టుదిట్టముగను జయప్రదముగను జేయుట అద్భుతము. ఆజైత్రయాత్ర అప్పటి యూరపుసేనలకు అసాధ్యము, యూరపుసేనానుల కగ్రాహ్యము; 'సుబూటై'నుబోలు సేనాని 2వ ఫ్రెడరిక్కు మొదలు ఒక్కడైన యూరపులో లేడు; మంగోలులు హంగేరీ పోలండుల రాజకీయ పరిస్థితుల

పూర్తిగ గ్రహించి, ఆయత్తరు గడంగిరి. ఆ దేశస్థితిగతుల గూఢచారులద్వారా సరిగా తెలుసుకొనుచుండిరి. హంగరీ వారుమున్నగు క్రైస్తవ సేనలు మోటుజాతి బాలిసులతో సముత్తై, తమవిరోధులగు మంగోలుల గురించి యేమియు గ్రహింపరైరి. గ్లిట్ వద్ద మంగోలులు విజయమందినను, ఇంకను పశ్చిమమునకు పోఁగలేదు. అచ్చటికొండలు అడవులు తమ గుర్రపుస్వారీపద్ధతులకు సరిపడవు; కనుక వారట నుండి దక్షిణాభిముఖులై, 'సిరియను' 'అవారు' హూణాది మిశ్రితజాతులసంతతిని పూర్వము మాగ్యరులు నాశముసర్చి నట్లే, సజాతీయులగు ఆమాగ్యరులచంపియో, లేక తమలో కలుపుకొనియో, హంగరీలో స్థిరవాసులు కా యత్నించిరి; ఆంతనుముందు హంగేరియనులనలెనే, వీరును అటనుండి దక్షిణపశ్చిమముగ దాడి వెడలియుండురు; ఈలోగా ఒగ్డయిఖాను హఠాత్తుగ మరణించెను. 1242 లో సింహాసనమునకై కొంతతగవురాగా, హంగరీ రుమేనియాల గుండ అపరాజితులగు మంగోలు లటనుండి తూర్పుకు తిరిగి పోయిరి.


తరువాత మంగోలులు తమదృష్టిని ఆసియాకు మరల్చిరి. 13 వ శతాబ్దపుమధ్యను వారు 'సంగ్' సామ్రాజ్యము జయించిరి. 1251 లో ఒగ్డైఖాను తరువాత

మంగూఖాను నాయకుఁడై, తనసోదరుఁడగు 'కుబ్లైఖాను'ను చీనా గవర్నరుగ నియమించెను; 1280 లో కుబ్లైఖాను చీనాచక్రవర్తియై, 'యువాను' వంశము స్థాపించెను; అది, 1368 వరకు పాలించెను. చీనాలో సంగు ప్రభుత్వపు తుది ఛిద్రము లంతరించుచుండ మంగుకు మఱియొకసోదరుఁడగు 'హులాగు' పర్షియాసిరియాల జయించెను. మంగోలులు ఇస్లాముకు విరోధులు; బగ్దాదునగరము పట్టుకొనినపుడా పౌరులవధించి, ప్రాచీనసుమేరియా కాలమునుండి మెసపొటేమియానుర్వరగసమృద్ధజనముగనుంచిన అతిప్రాచీనమగు జలాశయముల ధ్వంసమొనర్చిరి. ఆనాటినుండి మెసపొటేమియా శిథిలముల యెడారియై, ఏదోకొలదిమందికే జీవనాధారమైనది. మంగోలు ఈజిప్టులో నొరలేదు. 1260 లో హులాగుసైన్యము నొకదానిని పాలస్తైనులో ఈజిప్టు సుల్తాను పూర్తిగ నోడించెను.

అంతట మంగోలువాహిని వెనుకకు తగ్గెను. ఆ ఖానుసామ్రాజ్యము చిన్నచిన్న సంస్థానములుగా విడెను. చీనావారివలెనే, తూర్పుమంగోలులు బౌద్ధులైరి. పశ్చిమ శాఖవారి ఇస్లాము స్వీకరించిరి. 1368 లో చీనులు యువానువంశమునుతొలగించిస్వకీయమగు మింగువంశము



1227 లో చెంగిజ్ఖాను సామ్రాజ్యము


సులైమను మహారాయుని కాలమున
(1566) ఒట్టోమాను సామ్రాజ్యము
జగత్కథ

స్థాపించిరి. ఆ రాజవంశము 1368 నుండి 1644 వరకు నిలచెను. 1480 వరకు రష్యనులు తార్తారు దండులకు లోబడియుండిరి; కాని ఆసాలున రష్యా రాజధానియగు మాస్కోలో గ్రాండుడ్యూక్ అను ప్రభువు తన సామంతతను త్రోసివైచి, స్వతంత్రుడై, ఇప్పటి రష్యా రాజ్యము స్థాపించెను.

14 వ శతాబ్దమున చెంగిజ్ ఖాను వంశీయుడగు తైమూర్లేను మరల మంగోలుప్రతిభ వ్యాపింపజేసి, పశ్చిమ తుర్కీస్థానములో రాజ్యముస్థాపించి, 1369 లో మహా ఖానుపదవి నధిష్ఠించి, సిరియామొదలు ఢిల్లీవరకు జయించెను. ఆసామ్రాజ్యమాతనియనంతరమే నశించెను; ఆతని వంశీయుడగు బాబరు అను సాహసికుడను ఫిరంగులను తుపాకులసహాయముతో సేనను తెచ్చి, ఉత్తర భారత దేశములో ప్రవేశించెను. అతని మనుమడగు అక్బరు (1556-1605) ఆతని విజయము సంపూర్తి చేసెను. ఈమంగోలు వంశము హిందూదేశమున విశేషభాగముపై 18 వ శతాబ్దము వరకు ఢిల్లీలో పాలించెను. (వీరినే అరబులు మొగలులనుటచే అది వీరి ప్రతినామమయ్యెను).

13 వ శతాబ్దమున ఈమంగోలు దండయాత్ర ఫలితముగ, ఒట్టమను తురుష్కులనబడిన యొక తురుష్క జాతితుర్కి

స్థానమునుండి ఆసియామైనరుకుపోయిరి; అచట వారు రాజ్యము వ్యాపింపజేసి, డార్డనెల్సు జలసంధిదాటి, మాసిడోనియా సెర్వియా బల్గేరియాలపై దండెత్తిరి. తుదకు ఒట్టమనురాజ్యములమధ్య కాన్స్టాంటినోపిలు లోక చిన్నద్వీపమువలె నుండెను. 1453 లో ఒట్టమను సుల్తానగు 2 వ మహమ్మదు చాల తుపాకులసహాయముతో యూరపువంకనుండి ముట్టడించెను; కాన్స్టాంటినోపిలును పట్టుకొనెను. ఈసంగతి యూరపులో కల్లోలము గల్గింప, మరల మతయుద్ధప్రశంస గలిగెను; కాని మతయుద్ధదినము లంతరించెను.

16 వ శతాబ్దమున ఒట్టమను సుల్తానులు బగ్దాదు హాంగెరీ ఈజిప్టులను, రమారమి ఉత్తర ఆఫ్రికానంతను, జయించిరి; వారి నౌకాదళముచే, మధ్యధరాసముద్రాధికారము వచ్చెను. వారు ఆస్ట్రియా రాజధానియగు వియన్నానుగూడ బట్టుకొనబోయి, ఆచక్రవర్తివద్దనుండి కప్పముగ్రహించిరి. 15 వ శతాబ్దపు క్రైస్తవరాజ్యములహీనస్థితికి రెండేమినహాయింపులు; మొదటిది: 1480 లో మాస్కో స్వాతంత్ర్య పునఃస్థాపనము; రెండవది: క్రైస్తవులు క్రమముగ స్పెయినును తిరుగ జయించుట; 1492 లో, ఆద్వీపకల్పములోని 'గ్రనడా' అను తుది మహమ్మదీయ సంస్థా

నముగూడ 'అరగను' రాజగు 'ఫెర్డినండు'కును అతనిభార్య కాస్టైలురాణి అగు 'ఇజబెల్లా'కును లొంగిపోయెను.

చివరకు 1571 లో లెపాంటోవద్ద నౌకాయుద్ధము జరిగి, అందు ఒట్టోమనుల గర్వమణగెను; అంతవరకు, మధ్యధరాసముద్రప్రాంతము [illegible] స్వాధికారములోనికి రాలేదు. *

*11 వ శతాబ్దమునుండి మన భారతదేశమున వివిధ ముసల్మాను రాజులు కొంతకొంత వ్యాపించిరి. 8 వ శతాబ్దమున అరబ్బులు సముద్రముపైనవచ్చి దాడిసల్పి, కొందరి నిస్లాముకు మార్చిరి; కాని వారి యధికారము నిలువలేదు. అందుచే ఆప్రాంతపు విజ్ఞానముమాత్రము 8 వ శతాబ్దమునందే అరబ్బులకు వ్యాపించెను. వాయవ్యప్రాంతపు అఫ్ఘనిస్థానమునుండి 11 వ శతాబ్దమున మహమ్మదు గజినీ అనేకదండయాత్రలుసలిపి, దేవాలయాదులనుండి చాలద్రవ్యము గ్రహించెను, కానిమన దేశమున రాజ్యస్థాపన చేయలేదు. 12 వ శతాబ్దపు 'మహమ్మదుఘోరి' ఆర్యావర్తమున పరరాజ్యస్థాపన నారంభించెను. భారతీయరాజాధులు శూరులైనను, అప్పు డార్యావర్తము చిన్నచిన్న రాజ్యములుగ విభక్తమయి, ఆరాజులునిరంతరము కలహించుచుండిరి. విదేశీయుడగు ప్రబల శత్రువులు వచ్చినప్పుడైన, స్వదేశరక్షణకై అందరును ఏకీభవింపరైరి. హిందువులలో బౌద్ధులలోగూడ అప్పుడు విగ్రహారాధన తులాదానాది బాహ్యచిహ్నములకే ప్రాబల్యముకలిగి, నిజమగు మతధర్మముల జనులు మరచిరి. అప్పటికి భాషాభేదముకూడ విస్తరించెను. ఇస్లాము మతావేశమున ముసల్మానుసైన్యములో పోరుచుండ, భారతీయరాజాధులు కులవిభేదములతోను పరస్పరానూయలతోను సహకారహీనులై

యుండిరి. ఆఫ్ఘనులు శీతలదేశపు కొండలలో అశ్వములపై చరించుచు, నవీనపద్ధతుల యుద్ధముల కలవాటుపడిరి. భారతీయులట్లుగాక, పూర్వపు రీతినే ఏనుగులతోను సహస్వరసంయోగములేని ఆశ్వికపదాతులతోను, ఆడంబరయుతులగు అనుచరులతోను, ప్రాచీనపద్ధతులతో యుద్ధమొనర్చిరి. అందుచే గోరి, కుతుబుద్దీను, అల్లాయుద్దీను ఖిల్జీ, మహమ్మదు తుగ్లకు మొదలగు తురుష్కరాజులు ఆర్యావర్తమును కొంతవరకు దక్కను ప్రాంతముగూడ జయించి పాలించిరి; బంగాళము గుజరాతు దక్కను మొదలగు ఆయాప్రాంతములందు తురుష్కరాజులేర్పడి, క్రమముగ స్వతంత్రులు కాజొచ్చిరి. హిందూదేవాలయములందును బౌద్ధవిహారములందును చాల బంగారు ఆభరణవాహనములు రత్నములు వజ్రములు నుండుటచే, వాటిని హరించుటకును, విగ్రహముల నిర్మూలించుటకును, తురుష్కులు నిశ్చయించుకొనిరి. ఆతురుష్కరాజులలో కొందరాలయముల బడగొట్టి, అందలి విశేషధనరత్నాదుల దోచికొనిరి. 14 వ శతాబ్దపు చివర తైమూరు అనుమంగోలునాయకుడను మనదేశపు వాయవ్య ప్రాంతమున దాడిసలిపి అచటి రాజధానియగు ఢిల్లీని కొల్లగొనినను, పరస్పరద్వేషములచే భారతీయరాజు లతని నాపలేకపోయిరి. 13,14, వ శతాబ్దములందు త్రిలింగదేశరాజు కాకతీయుడను అగు ప్రతాపరుద్రదేవునికి ముసల్మానురాజులతో పోరుసాగుచు కాకతీయరాజ్యము క్షీణించగా, అందధికారులుగనుండిన హరిహరబుక్కరాయలు 14 వ శతాబ్దిమధ్యమున తుంగభద్రాతీరమున విద్యానగరరాజ్యమును స్థాపించి ప్రబలులై, మహమ్మదీయులదాడులణచిరి. మతద్వేషకారణమున హిందూముసల్మానురాజులమధ్య సహకారము లేకుండినను, చిరకాలాగతమగు గ్రామపంచాయితీపద్ధతి జనపదములందు నిల్చియుండెను; గ్రామములందు శిల్పములు పరిశ్రమలు వృద్ధిలోనేయుండి, మనదేశము అప్పుడు ప్రశస్తమగు నౌకలపైని ఇతరదేశములతో కోస్తావర్తక వ్యాపారములు

సలుపుచుండిరట్లు 'మూసా', 'పోలో' మొదలగు యాత్రికులు వ్రాసిరి. ఇందుండి సన్నని నేతబట్టలు ఇతర వస్తువులు ఇతరదేశముల కగుమతి యగుచుండెను. గుజరాతీసుల్తాను మొదలగు రాజులప్పటి శిల్పకళాప్రవీణుల ఆస్థానదేశాదులందు దీనిని పోషించుచుండిరి. కుతుబుద్దీను (క్రీ. శ. సుమారు 1200) కట్టించిన ఉక్కు-ధ్వజస్తంభమీనాటికిని చెడిపోక, ఆధునిక వైజ్ఞానికలోహ శిల్పులకు నాశ్చర్యకరముగనుండుట అప్పటి శిల్పకళాభివృద్ధిని తెల్పును.

16వ శతాబ్దమున మొగలుసామ్రాజ్య మారంభించెను. దానిస్థాపకుడగు బాబరుతల్లి మంగోలు అయినను, తండ్రిది తుర్కిజాతి. బాబరుకు తుపాకులు మందుసామానులు ఉండెను. అతనిసైనికులు కొండదేశములందలి దర్వములపై స్వారిచేయుచు యుక్తితో యుద్ధమొనర్చుటలో నారితేరినవారు. అప్పుడు ఢిల్లీపాలకుడగు 'ఇబ్రహీంలోడి' గర్వక్రూరుడు అయినందున, అతనిచే బాధితులైన ఆస్థానరాజన్యులే భాగతదేశసంపత్తిచే నాకృష్టుడైన బాబరును ఢిల్లీరాజుతో యుద్ధముచేయ నాహ్వానించిరి. అంతట 1526 లో పానిపట్టుయుద్ధమున విశేషయుతమగు లోడీసేనలను 1527 లో 'ఖాండ్వ' యుద్ధమున, 'మేవారు' రాణాయగు సంగ్రామసింహుని సేనలను సాహసి ధీమంతుడు అగు బాబరు తుపాకుల సహాయముతో నోడించి, 'మొగలు' రాజ్యము స్థాపించెను. అతడు క్రమముగా తనరాజ్యమును విస్తరింపజేయుచు, 1530 లో చనిపోయెను. అతని కుమారుడగు హుమాయూను యోగ్యుడైనను సమర్థుడుగాక, 1540 లో శర్షాహ్ అనఁబడు బీహారుపాలకుడగు అఫ్ఘను వీరునిచేనోడి, రాజ్యభ్రష్టుడయ్యెను. అంతట విజయుడైన షేర్షా ఢిల్లీరాజై, ఆర్యావర్తమునంతను జయించి, రాజ్యపాలనలోగూడ అర్థికసంస్కరణముచేతను, సేనలోను న్యాయశాఖలోను కట్టుదిట్టములనేర్పరచి, గొప్పరాస్తాల నిర్మించి సౌకర్యముల గల్గించియు, సౌఖ్యకరముగ సమర్థతతో రాజ్యము నిర్వ

హించెను. షర్షా అనంతరమతని సంతతియు లశక్తులైరి. పర్షియారాజు సహాయమున మరల సేనలసంపాదించి గాంధారమును పంజాబును జయించిన హుమయూను ఢిల్లీ ఆఫ్ఘను సుల్తానును సర్హిందుయుద్ధమున నోడించి, మొగలురాజ్యమును మరలస్థాపించి 1556 లో చనిపోయెను. అతని కుమారుడగు అక్బరు వీరుడు ధీరోదాత్తుడు; అతడు యువకుడయ్యె 1560 నుండి స్వతంత్రపాలన నారంభించెను. క్రమముగా అక్బరు విజయుడై, ప్రస్తుతపు మద్రాసురాష్ట్రము నిజాంరాజ్యప్రాంతము తప్ప మిగిలిన భారతమంతను తన సామ్రాజ్యమునజేర్చి, 1605 వరకు సమర్థతతో పాలించెను. 16 వ శతాబ్దమున మధ్యయూరపుచక్రవర్తి యగు 5 వ చార్లెసు ఫ్రెంచిరాజగు ఫ్రాన్సిసు ఇంగ్లండుపాలకులగు 8 వ హెన్రీ ఎలిజబెతులు స్పెయినుచక్రవర్తియగు 2 వ ఫిలిప్పు మొదలగు అప్పటి రాజులందరికన్న అక్బరే ఎక్కువమహనీయుడు, దూరదర్శి, జనక్షేమపరుడు,అనిచెప్పవచ్చును.అశోకునివలెగాక అక్బరుచాలయుద్ధదండయాత్రలజేసి, విశేషరక్తపాతము గావించెను; కాని తాను స్థాపించిన సామ్రాజ్యముస్థిరముబలీయము శాంతముగజేయుటకు శ్రమపడెను. వెనుకటి తురుష్కరాజులవలెగాక అతడు హిందూమహమ్మదీయులమధ్య అనుకూలత ఏకీభావము అవసరమని గ్రహించి, అందుకై పాటుపడెను; అంతర్వివాహములగూడ ప్రోత్సహించెను, మతమూఢత తగ్గింపజేసెను, విద్వాంసులచే సర్వమతములు చర్చింపజేసి, భావదాస్యము తొలగించి, సర్వమతసముడై నిష్పక్షపాతియై జనులలో పరస్పరస్నేహము వృద్ధి జేసెను. ఆయామతస్థులు బాహ్యచిహ్నములకును ఆచారములకొరకును కలహించుట ఆయన కిష్టముకాకుండెను; అన్నిమతముల మూలసూత్రము లొకటేయని గ్రహించెను. ముసల్మను మతశాఖలలో 'సుఫీ' మతము తనకు నచ్చెను. జీవాత్మలన్నియు పరమాత్మనుండివచ్చి దానితో అవి నాభావసంబంధముగలవను మనవేదాంతతత్వమే దీని సిద్ధాంతము. 18 వ

శతాబ్దపుమధ్య యూరపు చక్రవర్తియగు 2 వ ఫ్రెడరికువలె అక్బరును సర్వమతబాహ్యచిహ్నములను ఆచారవివాదములను నిరసించినను, అతనివలె నాస్తికుడు గాక, తత్వజ్ఞుడై, యథార్థవేదాంతియయ్యెను; షేర్షా ఆరంభించిన నాణెములపద్ధతిని రాజ్యాంగసంస్కారములను అక్బరు ఉద్ధరించి వృద్ధిజేసెను; భూమిపన్ను వసూలుపద్ధతి ఆయాకాలుబాకాల పాలనను న్యాయనిర్వహణముపూర్తిగ సంస్కరించి, చక్కనిస్థితికి దెచ్చెను; రాష్ట్రాలబాగుచేసి సత్రములనిర్మించి, ప్రయాణవ్యాపారములకు సౌకర్యము కల్పించెను; పరదేశీయుల బానిసలుగ జేయుపద్ధతిని నిర్మూలించెను; యాత్రికులపన్ను 'జిజియా' (హిందువులు కాని వారిపైపన్ను) మొదలగు చెడుపన్నుల తొలగించి, ఉద్యోగు లక్రమముగా ప్రజలబీడింపకుండ తగునిబంధనల జేసెను; 'సతి' పద్ధతి (వితంతువుల నిర్బంధమరణము) అతిబాల్యవివాహములు విభిన్నవయస్కవివాహములు సమీపబంధువివాహములు మొదలగు సాంఘికదురాచారముల నిరుత్సాహపరచెను; హిందూముసల్మానుల మన్నించెను; జాతిమతభేదములులేకుండ తోడర్మల్లు మానసింహాదిసమర్థులగు హిందువుల నున్నతోద్యోగుల జేసెను. అప్పుడు సంస్కృతమును హిందీ మొదలగు దేశభాషలకు ప్రోత్సాహము కలిగెను. ఫైజీ బీర్బల్ సూరదాసు తులసీదాసు మొదలగువిద్వాంసులు కుహూరాగాలమువారగె. అక్బరు విజ్ఞానాభివృద్ధిగూడ గల్గించెను. 15 వ శతాబ్దిని రామానందకబీరులు 16 వ శతాబ్దమున చైతన్యనామదేవనానకులు మతశుద్ధిభక్తిని బోధించిరి. హిందూమహమ్మదీయసిద్ధాంతములమధ్య సమీకరణయత్నములు జరిగెను. అక్బరు అనంతర మొకశతాబ్దమువరకతని పుత్రపౌత్రపాలనమునగూడ భారతదేశస్థితి బాగుగనుండెను. దేశమందు రాజాదరణమున అనేకపరిశ్రమలు కళలు అభివృద్ధిజెందెను; అనేక సుందరరాజమందిరములు నిర్మింపబడెను. అప్పుడు మను

మడగు షాజహాను కట్టించిన ఆగ్రాలోని 'తాజ్ మహల్' ఢిల్లీలోని 'జుమామసీదు' మొదలగునవి నేటికిని జగత్ప్రసిద్ధములు; చిత్రకళలు కూడ చాలవృద్ధి నొందెను. ఈ మొగలురాజులందరును పరధ్యాసములేక భారతదేశమునే స్వదేశముగ నెంచుకొని, దాని క్షేమమునే కోరు చుండిరి. 16 వ శతాబ్దమున ఆంధ్రదేశమున విజయనగరసామ్రాజ్యము వృద్ధినొందెను; అందు కృష్ణదేవరాయలు ఆంధ్రవాఙ్మయమునుగూడ చాలప్రోత్సహించెను. కాని 17 వ శతాబ్దిలో భారతదేశపుస్థితి క్రమముగా మారెను. ఆశతాబ్దిమధ్య మొగలుచక్రవర్తియైన ఔరంగజేబు (షాజహాను కుమారుడు) సుస్థిరమై రాజ్యమును విస్తరింపజేసినను ఇస్లాము మతావేశమున హిందూద్వేషియై, తన సైనికులపైనను మంత్రుల పైనను నమ్మకములేక అంతరంగికులగూడ అనుమానించు స్వభావుడై, చక్కని పాలనాపద్ధతిని మార్చివేసెను.

పూర్వపు సామంతరాజ్యపద్ధతి యూరపులోని ఫ్యూడల్ పాలనలోవలె ఉద్యోగులు 'సుబా'లను జాగీరులను వంశపారంపర్యముగ ననుభవించుపద్ధతి నక్బరు రద్దుచేసి వారికి జీతముల నేర్పరచియుండగా, దానిని ఔరంగజేబు మార్చి, పూర్వపు జాగీర్లపద్ధతిని తెచ్చుటచే, మరల సామంతులేర్పడి ప్రజలబాధింపజొచ్చిరి.

మతవిభేదము వృద్ధియై మహారాష్ట్రమున శివాజీనాయకత్వమున జనులు స్వతంత్రులైరి. రాజపుత్రరాజులు తిరుగబడి, ఔరంగజేబుకు పరమశత్రువులైరి. పంజాబులో గురుగోవిందసింహుని నాయకత్వమున సిక్కులు(హిందువులకు మహమ్మదీయులకుమధ్య మతమువారు)వీరులై, స్వాతంత్ర్యయుద్ధము సలిపిరి; ఔరంగజేబు నిరాదరణచేతను అశాంతి చేతను దేశమందు పరిశ్రమలు శిల్పకళలు మున్నగునవి క్షీణింపజొచ్చెను. తుదకు 1707 లో ఔరంగజేబు చనిపోగా, మొగలురాజవంశము

అంతఃకలహము పొడగట్టెను; ఆవంశపు రాజులు బలహీనులైరి; దేశమున ఆయాప్రాంతములందు స్వతంత్రరాజ్యస్థాపనకై ప్రయత్నములు, వారిలో వారికి యుద్ధములు జరుగుచుండెను. దక్షిణమున మహారాష్ట్ర "శివాజి" అను పేరుతో హిందూరాజ్యమును స్వతంత్రముగ చేసెను. క్రమముగ మహారాష్ట్రరాజ్యము వ్యాపింపజేసి, 1680 లో చనిపోయెను. ఆతని యనంతరము ఆరాష్ట్రపు మంత్రులగు పీష్వాలు ప్రధానమంత్రిగా రాజ్యమును నిర్వహించుచుండిరి. కొంతకాలమునకు పీష్వాలు బలహీనులు కాగా వారి సేనానులగు గైక్వాడు బరోడాలోను, హోల్కారు ఇండోరులోను సింధియా గ్వాలియరులోను, ఇట్లు స్వతంత్రరాజ్యముల నేర్పరచుకొనిరి; (ఆరాజవంశములు ప్రస్తుతపు ప్రభుత్వముక్రింద సామంతులై నేటికిని రక్షితరాజ్యములను పాలనము చేయుచున్నవి). ఉత్తరహిందూదేశమున ఔధ్ (అయోధ్య) నవాబు వంగదేశపునవాబు మొదలగువారును స్వతంత్రులైరి. ఈరాజ్యములన్నియు నిరంతరకలహములు సలుపుచుండగా, అప్పటినుండి భారతదేశమున క్రమముగా శాంతి చెడిపోయి, ప్రజలు సౌఖ్యము గోల్పోయిరి. 17,18 వ శతాబ్దములందు కలిగిన ఆధ్యాత్మికబోధముకూడ క్రమముగా క్షీణించెను. ఇదే కాలమున ఆంగ్లేయులు ఫ్రెంచివారు మొదలగు పాశ్చాత్యులు విరివిగా వచ్చినప్పటికి, భారతీయులిట్టి దుస్థితికి వచ్చుచుండిరి.

యూరపియనుల విజ్ఞానవికాసము.

12 వ శతాబ్దమున యూరపియను విజ్ఞానమిక బాగుపడి వృద్ధికాబోవు సూచన లగుపించెను. గ్రీకు పరిశోధకుల మొదటివిజ్ఞానవికాసమును, ఇటలీవాసి 'ల్యుక్రెషియసు' జేసిన యూహాలను, వీరు మరల నుద్ధరించునట్లుండెను. ఈపునరుజ్జీవనము కనేక కిట్టకారణములు కలవు. వ్యక్తియుద్ధము లంతమై, మతయుద్ధానంతర మేర్పడిన యోగ్యజీవనపద్ధతి, ఈయుద్ధఫలితమగు ఉత్తేజనము, ప్రముఖము కారణములు; వర్తకము తిరుగ వృద్ధియయ్యెను. పట్టణములకు సుఖరక్షణలుకలిగెను; మతగురువులలో విద్య పెంపొందెను; సామాన్యజనులును చదువుకొనజొచ్చిరి. 13, 14, వ శతాబ్దులలో నగరముల స్వతంత్రత వృద్ధిగా జొచ్చెను. వెనీసు, ఫ్లారెన్సు, జినోవా, లిస్బను, పారిసు, బ్రూజెసు లండను, ఆంట్వర్పు, హాంబర్గు, న్యూరెంబర్గు, నొవ్గరాడ్, విస్బి, బెర్గన్ పురములట్టివే. ఈవర్తకపురములందనేక యాత్రికులుండిరి. వర్తకయాత్రికులకు సంప్రదింపు ఆలోచన ఉండును. మతవిషయములందు పోపులకు రాజులకు జరుగు కలహములను వ్యతిరేకుల శిక్షించుటలో వారి దారుణచర్యలనుజూచి, జను లాయామత

సంస్థల ప్రామాణ్యము శంకించి, వాని నిరోధించుచు, మూలసిద్ధాంతములగూర్చి స్వతంత్రముగ జర్చింపదొడగిరి.

అరబ్బులు యూరపున అరిస్టాటిలు విజ్ఞానము మరల వ్యాపింపజేసిరి. 2 వ ఫ్రెడరికునంటిరాజులు అరబుల తత్వశాస్త్రమును, విజ్ఞానమును, యూరపులో వ్యాపింప జేసిరి. భావవికాసము గల్గించుటకు యూదులు చాల తోడ్పడిరి. వీరు క్రైస్తవపీఠాధికార మంగీకరింపరు. ఇంతే గాక అప్పటి రసవాదజ్ఞుల విచిత్రవిమర్శనలు వ్యాపించి, అధునిక వైజ్ఞానిక పరిశోధనలకు కారకమయ్యెను. ఇట్లు స్వతంత్రవిద్వాంసులలో నేగాక, సామాన్య జనులలోను జ్ఞానము పూర్వముకన్న వృద్ధిజెందెను. అంతేయున్నను, క్రైస్తవబోధ, అందుచే వ్యక్తికిని ధర్మదేవతతో ప్రత్యక్ష సంబంధము, కలిగెను. అందుచే మతరాజాదులగూర్చి ప్రజలు స్వతంత్ర నిర్ణయములకు రాగలుగుచుండిరి.

11 వ శతాబ్దముననే, యూరపులో తాత్విక చర్చ తిరుగ నారంభించెను. పారిసు ఆక్సుఫర్డు బలోనా మొదలగు కేంద్రములందు విశ్వవిద్యాలయములు వృద్ధిజెందెను. అచ్చట మధ్యకాలపు విద్వాంసులు పూర్వికుల శబ్దార్థ చర్చనందుకొనిరి. ఆతత్వచర్చ భావివైజ్ఞానిక కాలపుచర్చకు పూర్వరంగమయ్యెను. వీరిలో ప్రముఖుడగు 'రోజరు

బేకన్' అను (1210-1293) ఆక్సుఫర్డులోని ఫ్రాన్సిస్కను శాఖీయుడగు మేధావి ఆధునిక వైజ్ఞానికపద్ధతికి మూల పురుషుడు; ఇతడు అరిస్టాటిలు తరువాత ముఖ్య మహనీయుడు.

ఇతడు తన గ్రంథములందాకాలపు జనుల అజ్ఞానమును ధైర్యముతో ఖండించెను. రోగులు సూధులని జనుల చర్యలు బాల్యచేష్టలని వారిసిద్ధాంతములు బాలిశభావములని ఈకాలమున ఎవరైన వెల్లడించినను, అందుచే ప్రాణహాని యుండదు. కాని మధ్యకాలపుజనులు,హత్యలు క్షామము అంటువ్యాధులు లేని సమయములందు, తమ సిద్ధాంతములే ప్రమాణము లని నమ్ముచు, వానిని శంకించువారిపై తీవ్రముగ నాగ్రహించుచుండిరి. అంధకారమున కాంతికిరణములవలె రోజరు బేకను ఆకాలపు అజ్ఞానము నిరసించి, జ్ఞానవ్యాప్తికై అనేకసూచనలజేసెను. అరిస్టాటిలువలెనే ఇతడును పరిశోధనకు జ్ఞానసంపాదనకు ప్రాముఖ్యమిచ్చెను.

అయినను జనులు అరిస్టాటిలు గ్రంథముల లాటిను తర్జుమాలదిరుగవేయుటతో తృప్తి జెందుట జూచి, బేకను అరిస్టాటిలునే దూషించి, "నాకధికారముండినచో అరిస్టాటిలు గ్రంథములన్నిటిని తగులబెట్టెదను; ఈపుస్తకములచే

కాలహరణము అభ్యాసము మాత్రమధికమగును" అనెను. అపార్థకములగు ఊహలచేతను తప్పుతర్కముల పూజమాత్రము చేయుట జూచినచో, అరిస్టాటిలును బేకనువలె చెప్పియుండును. పూర్వాచారులవలన కారాగృహాది బాధలు కలుగకుండునట్లైతే, సూచనామాత్రముగనే, బేకను తన గ్రంథమందు మూఢవిశ్వాసము అధికార ప్రాబల్యము పూర్వాచారము మూఢత్వము విజ్ఞాన[illegible]ల్యము మాని లోకజ్ఞానము కల్గినచో, జనులకు సర్వశక్తులు గలుగుననెను.

"[illegible] లేకనే, యంత్రసహాయమున నదీసముద్రములందు మహానౌకల నడుపవచ్చును; లాగుటకు జంతువులు లేకనే, యంత్రశక్తినే నడుపు శకటములు, పురాణరథములవలె, నడపవచ్చును. విమానయంత్రముల నిర్మించి, వాటిమధ్య వాయుమండలమున కృత్రిమపక్షులతో నెగురవచ్చును," అని బేకను వ్రాసెను. కాని యీ ప్రకృతిశక్తి రహస్యములను గనిపెట్టి, ఉపయోగించుటకప్పటికింకను మూడుశతాబ్దములు గావలసివచ్చెను. అరబ్బులు క్రైస్తవలోకులకు తత్వశాస్త్ర రసవాదముల జ్ఞానమే గాక, జ్ఞానవ్యాప్తికవసరమగు కాగితములుగూడ, లభింపజేసిరి. కాగితముచేయుట చీనాలో బహుశః క్రీ. పూ.

రెండవశతాబ్దమందే, కనిపెట్టిరి. క్రీ. శ. 751 లో చీనులు సమరఖండమందలి అరబ్బులపై దాడిసలిపి, అందోడిరి. అందుఖైదీలైన కొందరు చీనులనుండి అరబ్బులు కాగితము చేయుట నేర్చుకొనిరి. 9 వ శతాబ్దమున వ్రాసిన కాగితములిప్పటికినిగలవు. గ్రీసుద్వారానో, లేక స్పెయిను పునర్జితమై అందలికాగితపుయంత్రముల క్రైస్తవులు వశపరచుకొనినప్పుడో, వారుకాగితముల జేయనేర్చిరి; కాని అచట 13వ శతాబ్దము పోవువరకు మంచికాగితముల జేయలేరైరి. మంచికాగితములిటలీలో తయారు కానారంభించి, 14,వ శతాబ్దమున జర్మనీలో వ్యాపించి, ఆశతాబ్దము చివర చౌక గ్రంథముల నచ్చువేయ వీలాయెను. అంతట సహజముగ అచ్చువిధానము కనిపెట్టబడెను. అందుచే విజ్ఞానజీవితము త్తేజితమయ్యెను. ఇదివరలోవలె వ్యక్తుల మనసుల లోనికి కొద్దిగా దిగజారుటకుబదులు, అప్పటినుండి జ్ఞానము మహావాహినివలె వేగముతో వేలకొలది లక్షలకొలది జనులలో వ్యాపింపదొడగెను.

ముద్రణ ఫలితముగ బైబిలు గ్రంథములు సమృద్ధమై జగమంతట వ్యాపించెను. పాఠపుస్తకములు చౌకఆయెను; గ్రంథాకారమును బాగుపడి, సులభముగా గ్రహింపవీలయ్యెను; చదువుసులభమైనందున, చదువరుల

సంఖ్య యు వృద్ధిఅయ్యెను. జనులందరి కుపయుక్తములగు గ్రంథముల (లాటినులోగాక) వాడుకభాషలో వ్రాయ మొదలిడిరి. ఇట్లు 14 వ శతాబ్దమున యూరపియనుల వాఙ్మయ మారంభించెను.

పారసీకులవల్లనేగాక, మంగోలు విజయముచే గూడ, యూరపియనుల కుత్తేజముగలిగెను. ఖానుమహాశయుకాలమున ఆసియా పశ్చిమయూరపులమధ్య పరస్పర సమావేశమధికమై, తత్కాలపు మహాపథము లేర్పడెను. కారకోరమువద్ద రాజాస్థానమున అన్నిదేశముల ప్రతినిధులు నుండిరి. క్రైస్తవ ఇస్లాముమతములసంఘర్షముచే నేర్పడిన ఆటంకములు కొంతతగ్గి,మంగోలియనులను క్రైస్తవులుగా జేయ యత్నించిరి. మంగోలుల దసలు షమానిజమనునొక ఆదిమమతము; మంగోలు రాజాస్థానమున పోపు ప్రతినిధులు భారతదేశపు బౌద్ధబోధకులు పారిసు ఇటలీ-చీనాల కార్మికులు బిజాంటియం ఆర్మేనియాల వర్తకులు గూడిరి; అరబు ఉద్యోగులు భారతీయజ్యోతిశ్శాస్త్రజ్ఞులు పారసీక వైజ్ఞానికులు కలసి సంప్రదించిరి. చరిత్రకారులు మంగోలుల యుద్ధమాత్యలకే ప్రాముఖ్యమిచ్చిరి, కాని వారి జ్ఞానాపేక్షకు దగు స్థానమీయరైరి; మంగోలులు స్వతంత్రజ్ఞానము లేకున్నను, కళాశిల్పవిజ్ఞానమును ప్రపంచమున

వ్యాపింపజేసి లోకోపకారులైరి. చెంగిస్ ఖాన్ల విచిత్ర వ్యక్తులగూర్చి తెలిసిన సంగతులే వారు అహంకారియగు అలెగ్జాండరుకును, రాజ్యతంత్రజ్ఞుడయ్యు మూఢవిశ్వాసము గలషార్లమనుకును, బుద్ధివైశద్యమున దీసిపోరని సూచించును. మంగోలురాజాస్థానికుడైన మార్కోపోలో అను వెనీసు పౌరుడగు యాత్రికుడొకడు తనకథ నొక గ్రంథముగా వ్రాసెను. అప్పటికే ఒకసారి యాత్ర చేసిన తనతండ్రితోను పినతండ్రితోను, 1272 లో నతడు చీనాకు వెళ్లెను. తనయొద్దకువచ్చిన ప్రథమలాటినీయులగు ఆపోలోలను ఖాను మహోదయుడభినందించి, క్రైస్తవమతమును వినోదకరమగు నితరయూరోపియను విషయములను తనకు తెల్పు బోధకులబంపగోరి, వారిని తిరుగబంపెను.

వెనుకటిసారివలె క్రిమియాదారినిగాక, ఈసారి పోలోలు ముగ్గురును పాలస్తైనుగుండ బయలుదేరి, ఖాను మహోదయుడు తమకిచ్చిన స్వర్ణముద్రతో నిరాటంకముగ ప్రయాణము జేసిరి. ఖానునియభీష్టమీడేర్ప జెరూసలెంలోని క్రీస్తుగారి దీపపుతైలమును దెచ్చుటకై, వారాపురము జేరి, అటనుండి సైలీషియాద్వారా ఆర్మీనియా ప్రవేశించిరి. మంగోలుసామ్రాజ్యపుదక్షిణభాగము ఈజిప్టుసుల్తాను అప్పటిలో ముట్టడించుచుండుటచే, వారుత్తరము

నుండియే మెసపొటేమియామీదవచ్చి, పారసీకసింధుశాఖ తీరముననున్న ఆర్మజ్ చేరి, అప్పటిభారతదేశస్థులగలసి కొనిరి; కాని అప్పటనుండి నౌకాయానము చేయక, పారసీక మరుభూములగుండ బాల్ఖుద్వారా ఉత్తరమున పామీరు పీఠభూములపైనుండి కాష్గరుచేరి, అచ్చటినుండి కోటాన్ లాబ్ నర్ల గుండ, చీనాలోని హోయాంగ్‌హోనదీ ప్రాంతము వెంట పెకినునగరము జేరి, అంకుబ్లాఖానుని ఆతిథ్యము స్వీకరించిరి. యువకుడు బుద్ధిమంతుడునగు మార్కోను జూచి, కోబ్లై మిక్కిలి సంతుష్టుడయ్యెను. మార్కో తార్తారు భాషయందు ప్రవీణుడై, అప్పటనుద్యోగియై, సైకృతి చీనాకును ఇతరస్థలములకును రాయబారియయ్యెను. మార్గమందలి యాత్రికులకు చక్కని సత్రములు, ద్రాక్ష తోటలు, సమృద్ధసస్యములగు క్షేత్రములు, ఆరామములు బౌద్ధశ్రమణకుల మఠములు, స్వర్ణ చీనాంబరములు చక్కనిటపేటాల తయారుచేయు నేతగాండ్రను అనేక పురజనపదములను మార్కోపోలో వర్ణించి, యూరపియనుల నద్భుతానందపరవశుల గావించెను. బర్మాను, అందలి గజశతములతోనొప్పు మహాసేనల మంగోలు ధనుర్ధరులోడించిన విధమును, మంగోలులు పెగూదేశమును జయించుటను, జపానుసంగతినిగూడ, మార్కోపోలో తనగ్రంథ

మున తెలియజేసెను; జపానులో బంగారు అధికమని అతి శయోక్తిగా వర్ణించెను. అతడు యాంగ్చౌనగరమునకు మూడేండ్లు ప్రభువుగా పాలించెను. అతడు తార్తారే అని యు, పరదేశి కాడనియు, చీనా వారికి దోచియుండును. అత డు భారతదేశమునకు గూడ రాయబారిగా వెళ్లెను. 1227 లో చక్రవర్తి ఆస్థానమునఁ నొక పోలో యుండినటుల చీనా గ్రంథములచే గూడ స్థిరము గు చున్నది. మార్కోపోలో వ్రాసిన యాత్రాగ్రంథము యూరపియనుల కుత్తేజనము గలిగించె ను. 15వ శతాబ్దపు యూరపియను వాఙ్మయములో మా ర్కోపోలో కథ ఉత్తరచీనా పెకిను నగరము మొదలైనవి ప్రాముఖ్యము వహించెను.

మార్కోపోలో యాత్రల జదివినవారిలో తరువాత రెండుశతాబ్దములకుదయించిన జినోవా నావికుడగు క్రిష్ట ఫరుకొలంబసు పశ్చిమముగా బయలుదేరి, ప్రపంచమును చుట్టి చీనాచేరుటకద్భుతాలోచనసలిపెను. కొలంబసు గుర్తు లుపెట్టిన ఆగ్రంథప్రతియొకటి సెవిల్ పురమునగలదు; జినోవా పౌరునకిట్టి యుద్దేశములు గల్గుట కనేక కారణములుగలవు. కాన్స్టాంటినోపిలు 1453 లో తురుష్కుల పాలబడువరకు, ప్రాచ్యపశ్చిమదేశముల మధ్య వ్యాపారరంగముగనుండుట చే, జినోవాపౌరులచట వర్తకము జేయుచుండిరి. కాని జినోవా

వారి ప్రత్యర్థులగు వెనీసువారును తురుష్కులకుతోడై గ్రీకులకు విరోధులైనందున, తురుష్కుల అధికారమున కాన్స్టాంటినోపిలుకు జినోవారకు మధ్య స్నేహసాంగత్యమేర్పడెను. ప్రపంచపు గోళాకారత అప్పుడు జనులకుస్ఫురించి, పశ్చిమదిశగా చీనాను చేరు ఉద్దేశముకలిగెను. అప్పటికి నావికులదిక్సూచి కనిపెట్టబడెను; దిక్కులుదెలియుటకునక్షత్రాధారమక్కర లేకపోయెను. నార్మనులు కెటలోనియను లు జినోవావారు ఫోర్చుగీసువారును అప్పటికే అట్లాంటికు మహాసముద్రమున కెనరీ మడీరా అజోర్సుద్వీపములవరకు బోవుచుండిరి.

కాని తన యుద్యమమునకై నౌకాయానమారంభించు ముందు, కొలంబసు కనేకకష్టములుగలెను. అత డనేక సంస్థానములకుబోయి, చివరకు మూరులనుండి అప్పుడే స్వతంత్రమైన గ్రనడాలోని స్పెయినుకు ఇజబెల్లాల ఆదరము నార్జించి, వారిసహాయమున మూడు చిన్నచిన్నావలలో ఆ మహాసముద్రముపై బయలుదేరి, రెండునెలల తొమ్మిదిరోజులు యాత్రజేసినమీదట నొక భూస్థలిని చేరి,అదిహిందూదేశమని భావించెను; కాని యదియొక నూతనప్రపంచము; దానియునికి ప్రాచ్యప్రపంచములవారికంతవరకు తెలియదు. అచటనుండి బంగారు ప్రత్తి కొన్నివిచిత్రజంతువుల

ను, ఆదేశీయులగు యిద్దరడవిజనులను దీసికొని, అతడు తిరుగ స్పెయినుజేరెను. ఆనూతనదేశము హిందూదేశమే యని తనజీవితాంతమువర కతడు భావించుటచే, ఆనూత్న జనుల ఇండియనులని పిలిచిరి.

కొలంబసు యాత్రాజయముచే, మహోదధియాత్రకు ప్రోత్సాహమధికమాయెను. 1497 లో పోర్చుగీసువారు ఆఫ్రికానుచుట్టి, భారతదేశము నౌకలపై జేరిరి. 1515లో జావాద్వీపమున పోర్చుగీసు ఓడలుండెను. 1519 లో స్పానిషువారి యుద్యోగియగు మేగల్లాను పోర్చుగీసువారి నావికుడొకడు సెవిలుపురమునుండి పశ్చిమమున నయిదు నావలతో బయలుదేరెను. వాటిలో 'విక్టోరియా' నావ ప్రపంచమంతయు మొదటిమారుచుట్టి, 1522లో తిరుగ సెవిలుజేరెను. ఆయాత్రలో బయలుదేరిన 280 మందిలో 31 మంది ఆయోడలో సురక్షితముగా మరలివచ్చిరి. మెగ ల్లాను పిలిప్పైనుదీవులందు జంపబడెను.

కాగితపుపుస్తకముల ముద్రణము, గోళాకారప్రపంచముజుట్టిరా గల్గుట, క్రొత్తదేశములందు వివిధవిచిత్రజంతు వృక్షజాతులను, విచిత్రాచారవ్యవహారములు జీవితావసర మగు నూతనవస్తువుల గనిపెట్టుటనభిలాష, యూరపియనుల మనస్సులలో నొక్కసారిగ ప్రత్యక్షమయ్యెను. చిరకాలమై

మరచిన గ్రీకుగ్రంథములచ్చువేసి జనులుచదివిరి. ప్లేటో భావములను, స్వజ్ఞానస్వాతంత్ర్యమును, ఆఘనతయు, జనులకుగోచరించెను. రోమకప్రభుత్వముచే పశ్చిమయూరపునశాంతియు న్యాయపరిపాలనము నేర్పడెను. లాటిను మతసంస్థ దీనిని స్థిరపరచెను. కాని రోమనుల పాలనకాలమున అధికారప్రాబల్యముచే విచక్షణాజ్ఞానము నిరుద్ధము, వ్యాప్తి లేకుండెను. లాటినుమనోభావమపుడు తగ్గినది. 13,16, వ శతాబ్దులమధ్య, అరబు మంగోలులప్రభావము వలనను, గ్రీకుగ్రంథముల పునరభ్యాసమువల్లను, లాటిను ఆచార మాంద్యమునుండి బయల్పడి, యూరపియను ఆర్యులు జ్ఞానవ్యాప్తియందును, భౌతికవిషయములందును, మానవకోటికి మిగుల నాయకులుగానారంభించిరి. †

† ఆకాలమున భారతదేశమునకు యూరపునకు పారసీక, మిశ్ర, దేశములద్వారాను వెనిసు జినోవాలద్వారాను చాలకోస్తావ్యాపారము జరుగుచుండెను. ఈదేశపుసున్నితపుదినుసులకేకములకు యూరపులో చాలగిరాకి యుండెను. మనదేశపురేవుపట్టణములు చాలవృద్ధినొంది, గొప్పనౌకలు నిర్మింపబడుచు మనదేశముచాల శ్రీమంతమైయుండినట్లు మార్కోపోలోగూడ తనగ్రంథమునవర్ణించెను. కొలంబసుచేసిన నౌకాయాత్ర భారతదేశమును చేరుటకే యని కొందరుచారిత్రకుల యభిప్రాయము.

లాటిను మతపీఠసంస్కరణము.

ఈబుద్ధివికాసముచే లాటినుమత సంస్థకూడ అధిక ముగ మార్పుజెంది విచ్ఛిన్నమయ్యెను. మిగిలిన భాగము నుఎక్కువగ పునర్నిర్మాణమొందెను.

11, 12 వ శతాబ్దములలో నామతసంస్థ సకల క్రైస్తవ ప్రపంచమునకు నిరంకుశనాయక మగుచుండెను. కాని 14, 15, వ శతాబ్దములలో ప్రజలమనస్సులపైన వారిచర్యలపైన దానిప్రాబల్యము క్షీణించెను. ఆరంభ దశలో దానిచేయూతగనున్న ప్రజలమతోత్సాహము, ఆ మతాధ్యక్షుల మదగర్వదుశ్చర్యలచే, ఆసంస్థ కెదురుతిరి గెను. ఫ్రెడరికుచక్రవర్తి ప్రచారముచే, ఇతరరాజన్యులును పోపు కవిధేయులగుటను గమనించితిమి. మతపీఠమం దేర్పడిన గొప్పచీలికయు దానిధార్మిక ప్రతిష్ఠల క్షీణింప జేసెను. దాని కిరువైపులనుండి తిరుగుబాట్ల యాఘాతము తగిలెను.

ఆంగ్లేయుడగు 'విక్లిఫ్‌బోధలు యూరపులో విరివిగ వ్యాపించెను. 1398 లో ఆస్ట్రియాలోని ప్రేగ్ విశ్వ విద్యాలయములో జానుహాస్సు అను జెక్‌జాతివిద్వాం సుడు విక్లిఫ్‌బోధలపై అనేక ఉపన్యాసముల నిచ్చెను.

ఈబోధ అజ్ఞానులలోఁగూడ చాలత్వరగా వ్యాపించి సామాన్యజనుల కుత్సాహము గల్గించెను. మతవిభేదముల పరిష్కారముకై 1414-18 సం॥ లమధ్య సర్వమతపీఠ సభయొకటి కాన్స్టెన్సునగరమున జరుపబడెను. 'హసు' 1415 లో నీసభకు చక్రవర్తిచే అభయహస్తమొంది పిలువబడి వెళ్ళెను. కాని మతాధికారు లచట నతనిబట్టి నాస్తికత్వకై యాతని విచారణజేసి, సజీవముగ తగుల బెట్టిరి. ఆ చర్యచే బొహీమియనులు శాంతింపలేదు సరికదా, అప్పటి హసు అనుచరులు విప్లవముగావించిరి. అందుపై యుద్ధము లారంభమై యవి లాటినుసంస్థల యధికారము సడలింపజేసెను. కాన్స్టెన్సువద్దకూడిన సభలో క్రైస్తవలోకాధికారిగ నెన్నుకొనబడిన పోపగు 5వ మార్టిను ఆవిప్లవమునణచుటకు మతయుద్ధముచేయ జనుల బురికొల్పెను.

ఈచిన్నవీరజాతి నణచుటకై 5 మతయుద్ధములు నడుపబడి, అన్నియు నిష్ఫలములాయెను. 13 వ శతాబ్దమున వాల్డెన్సులపై జరిగించినట్లే 15 వ శతాబ్దమున యూరపులోని నిరుద్యోగులగు దుష్టులందరు బొహీమియాపై బంపబడిరి; వాల్డెన్సులవలెగాక బొహీమియను జెక్కులు శూరులై, ఆయుధములతో నెదిర్చిరి. బొహీమి

యాకామతయుద్ధముకై వెడలిన రాజసైన్యములు యుద్ధభూమిని హాసు అనుచరుల శకటధ్వని వారిభేరీరవములు దూరమునుండి వినినంతనే, రణరంగమునుండి చెల్లాచెదరై పారిపోయిరి. (డోమాజ్లియుద్ధము 1431). 1436 లో హాసు అనుచరులతో మతసంస్థలవారు చేసికొనిన సంధిగా వించుకొని లాటినులలోని కొన్ని ప్రత్యేకమగు ఆచారముల నవరణాకంగీకరించిరి.

15 వ శతాబ్దమున నొకగొప్ప అంటువ్యాధి యూరపు అంతటను వ్యాపించెను; జనసంఘమునందు చాల అశాంతి దుర్దశ కలిగెను. ఇంగ్లండులోను, ఫ్రాన్సులోను, రైతులు భూస్వాములపైనను శ్రీమంతులపైనను తిరుగబడిరి. హాస్సైట్లయుద్ధముకాగానే జర్మనీలో ప్రజాసంక్షోభమధికమై మతవిప్లవము కలిగెను. ఇందుకు గ్రంథము ద్రణముగూడ దోడ్పడెను. 15 వ శతాబ్దమధ్యమున హాలండులోను రైనునదీప్రాంతమందును సులభముద్రణమారంభమై, యిటలీకి ఇంగ్లండుకుగూడ వ్యాపించెను. ఆంగ్లదేశపు వెస్టుమినిస్టరులో 1477 లో 'కాక్సను' అచ్చుకూటము నారంభించెను. అందుచే బైబిలుప్రతులు విరివిగా వ్యాపించి, జనులమతవిషయికచర్యలకు సౌకర్యమధికమయ్యెను. అప్పుడు యూరపులో నపూర్వమగు విద్యావ్యాప్తి గలిగెను. మతసంస్థలల్లరిలో నుండెను; జన

సామాన్యమున విద్యాభ్యాసముగలిగెను; మతాధిపులకు రాజులకుమధ్య మతపీఠపు ఆస్తులకై కలహము కలిగెను.

జర్మనీలోని విటెన్బర్గునుండి పూర్వాచారసిద్ధాంతములను ఖండించుచున్నట్టి మార్టినులూథరు (1483-1546) అనునొక సన్యాసిపై, 1517 లో మతాధిపులక్రోధము ప్రసరించెను. పండితవర్గమునకై తనఖండనమును మొదట లాటినులో నారంభించెను; అటుతరువాత అచ్చుసముపాయముతో జనుల మాతృకభాషయగు జర్మనులోనే ప్రజలందరికి తనభావముల వెదజల్లెను. హాస్సు నణగద్రొక్కినట్లే యితనినిగూడ అణచవలెనని యత్నించెను; కాని ముద్రాయంత్రముచే పరిస్థితులు మారెను. మరియు జర్మనురాజులనేకు లతనికి ప్రత్యక్షముగను రహస్యముగను మిత్రులై అతనికి దురవస్థ కలుగకుండ చేసిరి.

ఇట్లు నూతనభావము లధికమగుచు మతమున మూఢవిశ్వాసము నశించుచువచ్చెను; అప్పుడు అనేకరాజులు పోపునకును తమప్రజలకుగల మతానుబంధము తెగగొట్టి, తామే తమరాజ్యపు మతాధిపులు గాదలచిరి. ఇంగ్లండు స్కాట్లండు, స్వీడను, నార్వే, డెన్మార్కు, ఉత్తరజర్మనీ, బొహీమియా, ఈదేశము లొకదానివెంట నొకటి రోమను కేంద్రాధికారమునుండి విడిపోయి ప్రత్యేకమయ్యెను.

కాని ఈరాజులు జనులనైతికభావస్వాతంత్ర్యము వృద్ధిజేయుట కెట్టియత్నము చేయలేదు; తమప్రజల మత శంకలను స్వతంత్రభావములను గోముకు వ్యతిరేకముగా స్వబలమునకుమాత్ర ముపయోగించుకొనిరి. అందుచే రాజాధిపత్యమున ఆయాదేశములందు జాతీయమతపీఠము లేర్పడిన తరువాత, ఆరాజులు ప్రజాందోళనమునణచి పట్టయత్నించిరి. కాని 'యేసు' బోధలో మతాధిపులకుగాని రాజులకుగాని స్వామిభక్తి గలిగి వినమ్రులై యుంచుటకంటె, మానవుని ఆత్మగౌరవమును నిర్మలజీవితమునే మెచ్చుకొల్పు విచిత్రజీవశక్తి యుండెను. ఈరాజుల ఆధిపత్యమున పోపు మతసంస్థనుండి విడగానే దైవమానవులమధ్య పోపును రాజులను అధికారిగా అంగీకరింపని అనేక చిన్నసంస్థలు గూడ బయలుదేరెను. ఉదాహరణకు, ఇంగ్లండు స్కాట్లండులలో జీవితముకు మతముకు బైబిలే మూలాధారమను సంఘము లనేకములుండెను. ప్రభుత్వమతాధికారులు దీనిని నిరోధించిరి. ఇగ్లండులో నాన్ కన్ఫార్మిస్టు లనబడిన యీస్వతంత్రులు ఆదేశపు 17,18, వ శతాబ్దముల రాజ్యాంగవిషయములలో నధికముగ పాల్గొనిరి. ఇంగ్లండులో రాజు మతపీఠాధిపుడగుటచే, ఆతగవు 1649 లో ఇంగ్లండురాజగు 1 వ చార్లెసు శిరచ్ఛేదమువరకు జరిగి,

11 ఏండ్లు స్వతంత్రసంస్కర్తల ప్రభుత్వమున, ఇంగ్లండు ప్రజాతంత్రకముగా నుండెను. లాటినుక్రైస్తవప్రపంచము నుండి ఉత్తరయూరోపువారు విడుటయే “రిఫర్మేషన్” అనబడెను. ఈవిధ్వంసనాశముల గుట్టిడిచే, రోమను మత పీఠమంతయుగూడ ముఖ్యమగు మార్పులంగన్నెను. ఆసంస్థ పునర్నిర్మితమై దానియందొక నూతనశక్తి ప్రవేశించెను. ఈపునర్నిర్మాణమునకు, లయోలాయొక్క ‘సెంటు ఇగ్నేషసు’ అని ప్రపంచమున పేరొందిన ‘ఇనిగోలొపెజ డిరికాల్డి’ అను విచిత్రచరిత్రుడగు స్పైనుదేశీయునకును 1538 లో మతగురువై, మతసహాయమునకు క్రమశిక్షణ శౌర్యాదార్యముల దేవ తనని ప్రత్యక్షమున్న నొసఁగించి యేసుసంఘమును స్థాపింప జేసెను. జెసూయిట్లనబడు యేసుసంఘమును ప్రపంచ మందొక గొప్పమతప్రచారక సంఘమయ్యెను. ఆసంఘము క్రైస్తవమతమును భారతదేశము, చీనా, అమెరికాలకు గూడ గొంపోయెను; అది రోమను మతపీఠపువినాశము నాపెను; కాతలికు ప్రపంచమంతటను విద్యాభివృద్ధిచేసెను; అంతట ప్రొటెస్టెంటులును విద్యాకృషి హెచ్చించిరి. రోమ నుకాతలికు మతపీఠమున ఇప్పటికిగల ఉత్సాహము ముఖ్య ముగాని జెసూయిటు సంస్థల కార్యఫలితమే.

ఐదవ చార్లెసుచక్రవర్తి.

"పవిత్రరోమక సామ్రాజ్యము" 5 వ చార్లెసుచక్రవర్తినాటికి కొంత ఆధిక్యమును వచ్చెను. యూరపుపాలించిన రాజులలో నితడతివిచిత్రుడు; చార్లెమనుతరువాత చాల గొప్పప్రభువని కొంతకాలమితనికి పేరుండెను.

ఆతని గొప్పదన మాతనిచే కలుగలేదు. అతని పితామహుడు 1 వ మాక్సిమిలియను (145) -1519) ముఖ్యకారకుడు. కొన్ని రాజవంశములు రణము సలిపియు, కొన్ని కుతంత్రముల బన్నియు, లోకమున ప్రబలమయ్యెను. ఈహాబ్సుబర్గు వంశీయులు వివాహముల మూలమున నట్లైరి. హాబ్సుబర్గుల అసలుపిత్రార్జితమగు ఆస్ట్రియా, స్టిరియా ఆల్ప్సులలో గొంతభాగము మరికొన్ని ఆస్తులు, వీటితో నారాజ్యము మొదలిడెను. అతడు (మాక్సిమిలియను) నెదర్లండు, బర్గండీల రాణిని (ఆమెపేరుతో మనకంతపని లేదు) వివాహమాడెను. ఆమె మరణముచే బర్గండీలో విశేషభాగము జారెను; కాని నెదర్లండతనికి నిలచెను. తరువాత నతడు 'బ్రిటనీ' రాణిని వివాహమాడ యత్నించి, విఫలుడాయెను; 1493 లో, తనతండ్రియగు 3 వ ఫ్రెడరికుకు వారసుడుగా చక్రవర్తియై, అంతట

మిలానురాణిని వివాహమాడెను; అతడు తనకుమారుని, ఫెర్డినాండు ఇసాబెల్లాల మూడవకూతురు జువానాతో, వివాహముచేసెను. అప్పటికి స్పెయిను నెదర్లాండు సిసిలీలను బ్రెజిలుకు పశ్చిమమునగల అమెరికాఖండమును స్పెయిను పాలించుచుండెను; అందుచే మాక్సిమిలియను మనుమడగు 5 వ చార్లెసు దాదాపు అమెరికాఖండమంతను తురుష్కవశముకాని యూరపులో దాదాపు సగమును పాలింపవలసెను. 1506 లో తండ్రి నెదర్లాండ్సు రాజయ్యెను; మాతామహుడగు ఫెర్డినాండు 1516 లో మరణింపగా, తనతల్లి మతిపోయినందుచే తానే స్పెయిను సామ్రాజ్యపు చక్రవర్తి గూడ నయ్యెను. పితామహుడగు మాక్సిమిలియను 1519 లో పోయెను. అందుచే తన 20 వ సంవత్సరమున, అనగా 1520 లో, చార్లెసు జర్మని ఆస్ట్రియాల చక్రవర్తిగూడ నయ్యెను ముఖమంతగా కళలేక ముక్కుపెదవులు పొడుగు గడ్డము వికారమైనను, అతడు సుందరయువకుడే. అతని చుట్టుపట్ల అప్పటిరాజులు వీరయువకులు; 1521 లో, 21 ఏండ్ల యువకుడగు ఫ్రాన్సిసు ఫ్రాంచి రాజయ్యెను. 1509 లో 18 వ యేట 8 వ హెన్రి ఇంగ్లీషురాజయ్యెను, అప్పుడు (1526 నుండి 1530 వరకు) భారతదేశమున మొగలు చక్రవర్తియగు 'బాబరు' పాలించెను; టర్కీలో

1520లో సులైమను మహోదయుడు పాలకుడాయెను; వీరిద్దరును మహాసమర్థులు. ఆకాలపు (1513) పోపగు '10 వ లియో' మహాప్రజ్ఞాన్వితుడు. ఒకేమనిషి సర్వరాజ్యముల ప్రభువగుట ప్రమాదకరమని, పోపు 1 వ ప్రాన్సిసులు చార్లసు జర్మను చక్రవర్తి కాకుండ నిరోధింపజూచిరి; ప్రాన్సిసు హెన్రీలు తామే చక్రవర్తికా యత్నించిరి; కాని 1273 మొదలు హాబ్సుబర్గు వంశీయులే చక్రవర్తులగు సంప్రదాయబలమునను ఎన్నికదార్లకు లంచమిచ్చియు, చార్లెసే చక్రవర్తియయ్యెను. మహావిభవుడగు నీయువకుడు మొదట తనమంత్రులచేతి కీలుబొమ్మయైనను, క్రమముగా శక్తిప్రాబల్యములు గల్గి, తనయధికార బాధ్యతను అందలి కష్టములను గమనించెను.

అప్పటికే జర్మనీలో లూథరు ఆందోళనము బయలుదేరెను; పరిస్థితులు క్లిష్టమయ్యెను. పోపుతన యెన్నికకు వ్యతిరేకి; అందుచే తాను ప్రొటస్టంటు (సంస్కర్త) పక్షమందుండదగినను, కాతలికుల మూలకందమగు స్పెయినులో పెరిగిన చార్లెసు లూథరుపక్షీయులగు ప్రొటస్టెంటు ప్రభువులకు, ముఖ్యముగా సాక్సనీప్రభువుకు, విరోధియయ్యెను. ఈరెండుకక్షులకు సంధిజేయ మనఃపూర్వకముగ యత్నించినను వ్యర్థమాయెను. విభేదమధిక

మాయెను. జర్మనీలో చాలచోట్ల గ్రామీణులుగూడ దిరుగబడిరి. ఈకష్టములకు తోడు, పడమటినుండి తన ప్రత్యర్థియగు మొదటి ఫ్రాన్సిసును తూర్పున హంగెరీనుండి తురుష్కులును, చార్లెసు రాజ్యముపై దాడిసల్పిరి. చార్లెసుకు స్పెయినుసేన యున్నను, జర్మనీలో ద్రవ్యము పుట్టుట చాలకష్టమై, ఆర్థికకష్టము కలిగి, ఆతడు చాల ఋణగ్రస్తు డాయెను.

ఆంగ్లరాజగు హెన్రీ సహాయమొంది, చార్లెసు మొత్తముమీద ఫ్రాన్సిసును తురుష్కులను ఓడించెను. వారిముఖ్యరణరంగము ఉత్తర యిటలీ; ఈనాయకు లెవరును ప్రతిభావంతులు కారు; సంఖ్యాబలము జయకరమయ్యెను. జర్మనుసేన ఫ్రాన్సుపై దాడివెడలెను, కాని మార్సెల్సునగరము బట్టుకొనలేక, ఇటలీలోకి తిరిగి, అందు మిలానును గోలుపోయి, పావియాలో ఫ్రాన్సిసుచే ముట్టడింపబడెను. ఈముట్టడి దీర్ఘకాలముండగా, క్రొత్తజర్మను సేనలు వచ్చెను; వారిమధ్య చిక్కుకొని, ఫ్రాన్సిసోడి గాయపడి, బందియయ్యెను. కాని తరువాత పోపును హెన్రీయు చార్లెసు జయముజూచి, ఈర్ష్యచే నతని కెదురుతిరిగిరి. బోర్బను నాయకత్వమున జర్మనుసేనలు, జీతములు లేక, రోముపై దాడివెడలి, ఆనగరమును 1527 లో బట్టు

కాని, కొల్లకొట్టిరి; ఆపురమునను లూటి సాహసకృత్యములు జరుగుచుండగా, పోపు 'సెంటు ఏంజెలో' కోటలోన దాగుకొని, చిగురున జర్మనుసేనలకు 4 లక్షల 'డక్కట్లు' లంచమిచ్చి పంపివేసెను. ఇట్లు నిరర్గళముగా జరిగినదానిచే సమూరపునంతను దారిద్ర్యదేవత వరించెను. తుదకు కేంబ్రేలో చార్లెస్సే జయమొంది, 1530 లో బొలోనాలో పోపుచే నభిషిక్తుడాయెను. జర్మనుచక్రవర్తికి గిరీటధారణము జరుగుటకిదియే చివరసారి.

ఈలోగా తురుష్కులు హంగేరిలో చొచ్చుకువచ్చి, 1526 లో హంగరీరాజు నోడించి చంపి, బుడాపెస్టు పురిని బట్టుకొనిరి. సుల్తానుచక్రవర్తి 1529 లో వియన్నానగరమును గూడ బట్ట యత్నించెను. ఆస్ట్రియలో చార్లెసు దద్దరిల్లి, తురుష్కుల దరుమ యూవచ్ఛక్తిని వినియోగించెను; కాని, ప్రబలశత్రువులు తమ సరిహద్దు చేరినప్పుడైన, జర్మను సామంతు లేకము కారైరి. ఫ్రాన్సిసు ఇంకను వైరము వీడనందున, తిరుగ ఫ్రెంచియుద్ధము సంభవించెను; 1538 లో దక్షిణఫ్రాన్సుపై దాడిజరిగెను; అంతట చార్లెసు ఫ్రెంచిరాజు మిత్రులై, తురుష్కుల నెదుర్కొనిరి. కాని ప్రొటస్టెంటులగు జర్మను రాజన్యులు రోముకు విరోధులై, 'స్మాలుకాల్డికలీగ్' అను విరోధి సంఘము

స్థాపించిరి. అందుచే తురుష్కులతో హంగెరీకై పోరుటకు బదులు చార్లెసు జర్మనీలో నంతఃకలహమగ్నుడయ్యెను. దీనియారంభదశలోనే చార్లెసు మరణించెను. కొంతకాలము మహోపద్రవముగ కొంతకాలము కుట్రలరూపముగ మారుచు నిరర్థకము రక్తపూరితమునైన ఈదీర్ఘకలహము 19 వ శతాబ్దమువరకు నడిచి, కాలసర్పమువలె మధ్యయూరపును పీడించి, నిస్సారమై ముగిసెను.

తన్నావరించిన యాబాధలతత్వము నాచక్రవర్తి కనిపెట్టలేకపోయెను; ఆ కాలమున కతడు చాలమంచి వాడే; ఆశోషక కలహములు నిజముగు ధార్మిక విభేదములని యాతడు భ్రమించెను; ఆకక్షుల సఖ్యపచ్చి సంధినొనర్చుట కతడనేక విధముల యత్నించెను; న్యూరెంబర్గురేటిస్పను ఆగ్సుబర్గులలో జరిగిన సంఘులాతని అంత్యకాలమందే జరిగినవి; కాని మిగిలిన రాజులెవ్వరును అపుడు మనఃపూర్వకముగా సంధియత్నము జేయలేదు. అప్పటి ప్రజలలోని ధార్మికాందోళనమును, సాంఘిక న్యాయ తత్పరతను, జ్ఞానవ్యాప్తిని, రాజులు తమస్వలాభమున కుపయోగించుకొనిరి. మతద్రోహము నిరసించు గ్రంథముల రచించి పోపుచే "ధర్మరక్షకుడ"ని బిరుదొందిన ఆంగ్లరాజగు 8 వ హెన్రీ తన ప్రథమభార్యను వదలి ఆనిబోలినను

సుందరిని వివాహమాడుటకును, ఇంగ్లండులోని మత సంస్థల సొత్తుల గబళించుటకును, 1530 లో ప్రొటస్టెంటు ప్రభువులతో జతకూడెను. స్వీడను డెన్మార్కు నార్వే దేశముల పాలకు లప్పటికే ప్రొటస్టెంటు లైరి.

జర్మను మతయుద్ధము 1546 లో (మార్టిను లూధరు మరణించిన కొద్దినెలలకే) మొదలిడెను. ప్రొటస్టెంటు సాగ్జను-సీస 'లార్-వార్' వదలబోయెను. మిగిలిన ముఖ్యశత్రువు హెస్సీరాజు అగు ఫిలిపును మోసముచే ఖైదుచేసి, చక్రవర్తి సాలినా కప్పు మీరాయ నంగీకరించి తురుష్కులవద్ద ల్చుకొనెను. 1547 లో ఫ్రాన్సిసు చనిపోగా, చక్రవర్తి స్థిమితుడై శాంతినెలకొల్ప నారంభించెను. కాని 1552 లో జర్మనీలో తిరుగయుద్ధ మారంభించెను; ఇన్స్ బ్రక్కు వద్ద చార్లసు ఓడి, తప్పించుకొని, పాసోవద్ద సంధిజేసి, తాత్కాలిక శాంతి స్థాపించుకొనెను; ఇట్లే 32 యేండ్లును అధికారముకై రాజులు కలహించిరి. అప్పటికి తురుష్కులు గాని, ఫ్రెంచి జర్మను ఇంగ్లీషు వారుగాని, అమెరికా ఉనికిని సముద్రమార్గమున ఆసియాఖండమును జేరగల్గుటను దానిలాభమును ఇంకను కనిపెట్టలేదు. స్పెయిను దేశీయుడగు కార్టెజి స్వల్పజనులతో మధ్యఅమెరికాలో నవశిలానాగరికతలోని మెక్సికోదేశమును, 'పిజారో' సేనాని

(మధ్య అమెరికాలోని) పెనామా భూసంధిని దాటి, దక్షిణ అమెరికాలోని విచిత్రదేశమగు పెరూను జయించిరి. అందుచే స్పెయినునకు వెండిగనుమతి తప్ప, యూరపు వారక్కువ లాభము నొందలేదు.

పాసౌసంధి కాగానే నిర్గలమనస్కుడై, యూరపు రాజుల పరస్పరవైరము వ్యర్థమని గమనించి, అస్వస్థశరీరుడై, చార్లెసు తనయధికారము వదలి, జర్మను రాజ్యమును తనతమ్ముడగు ఫెర్డినాండును స్పెయిను నెదర్లండు దేశములను తనపుత్రుడగు 2 వ ఫిలిప్పునకును విడచి, వానప్రస్థుడై, టేగసునదీతీర వనములోని 'యూస్టు' అను క్రైస్తవమఠమందు వసించుచు, 1558 లో చనిపోయెను. మహాభోగి యగు సార్వభౌముడిట్లు సర్వప్రపంచము వదలి యేకాకియై విరాగియగుట యద్భుతమని కొందరు వర్ణించిరి. కాని అప్పటగూడ చార్లెసు 150 మంది అనుచరులతో విభవయుతుడై యుండెను; రాజ్యభారము మాత్రము లేదు. పితృవాక్య పాలకుడగు 2 వ ఫిలిపు (స్పెయినురాజు) ఆతని యోగక్షేమ మరయుచుండెను. చార్లెసు రాజ్యత్యాగము కితరకారణములును గలవు. రాబర్టుసనుగారి "చార్లెసుజీవని" అనుగ్రంథపు అనుబంధములో 'ప్రెస్కాటు' ఇట్లు వ్రాసెను. "ఉద్యోగులకు రాజుగారికి

జరుగు ఉత్తర ప్రత్యుత్తరములన్నిటిలో చార్లెసుచక్రవర్తి వ్యాధి భోజనములగూర్చి సాయబడుచునే వచ్చెను. రాజకీయ లేఖలందిట్లు భోజనాదులగూర్చి చర్చించుట అరుదు; ఆయుద్యోగులకును ఇది విషయమైయుండును. చార్లెసు కిష్టములగువివిధమత్స్యముల దూరస్థలములనుండి ఇతరదేశములనుండికూడ తెప్పించి యిచ్చినట్లును, వైరాగ్యమునగూడ చార్లెసు జిహ్వాచాపల్య మధికముగ నుండినట్లును, ఈయుత్తరములచే తెలియుచున్నది."

అంత్యకాలమందుగూడ దన కుపవాస మక్కర లేకుండ, చార్లెసు 1554 లో 3 వ జూలియసు (పోపు) నుండి పత్రిక నొందెను. అతిభోజనము, అందుపై వ్యాధి, చికిత్స, అతనికి నిత్యకృత్యమయ్యెను. అతడు స్వయముగా జదువక, చార్లెమనునకై భోజనకాలమం దితరులు చదువగా వినుచుండెను; ఆటబొమ్మలతోను సంగీతాదులతోను అప్పుడప్పుడు రాజకార్యములతోగూడ వినోదించుచుండెను. చక్రవర్తిని చనిపోగానే అతని మతాచారనిష్ట యధికమాయెను. ప్రాచీనకర్మకాండలందు పట్టుదలహెచ్చి, తన సమీపమున 'వల్లడాలిడ్'లో ప్రొటెస్టెంటుబోధ జరుగుట జూచి కోపోన్మత్తుడై, వారిని విచారణలేకయే శిక్షింప నియమించెను; అట్టి దురాచారుల క్షమింపక తాను నెద

ర్లండునులో చేసినట్లు జీవముతోనే దహించివేయవలెనని, పశ్చాత్తప్తులను శిరచ్ఛేదము చేయవలెననియు, చెప్పెను.

ఇట్లే అతనికపరకర్మగల శ్రద్ధహెచ్చెను. యూరపున మహాత్మ నశించినదని, దానిని భూస్థాపితముచేసి శాస్త్రరీత్యా సంస్కరించుటవసరమని, ఆతనికి దోచియుండును. యూస్టుప్రాంతమున ఉత్తరక్రియలు జరుగుచోట్ల నెల్ల హాజరై, ఎచ్చటనోపోయినవారికిగూడ నాతడుత్తరక్రియల జరుపుచుండెను; తనభార్య యాబ్దికదినములందు ప్రతి సాలున ఆమె యుత్తరక్రియల జరిపెను; మరియు తన యుత్తరక్రియలుకూడ వైభవముతో జరుపుకొనెను.

"ఆమందిరము నావరించిన గాఢాంధకారము అందలి వందలకొలది వైనపుదీపములకాంతిచే గూడ బోలేదు. ఆభవనమధ్యమున సమాధిపైనల్లగుడ్డకప్పిన శవపేటికచుట్టు రాజకుటుంబమువారందరు సన్యాసిసోదరబృందము విషాద వేషులై గుమిగూడిరి. ప్రేతశాంతికై ప్రార్థనలు జరిగెను; ప్రేతుఁడున్నతలోకము నొందునుగాతయని కోరబడెను; పరిచారకులందరు చుట్టునుండి తమయజమాని మరణచిత్రము తమహృదయముల దోపట్టుటచే మిగుల ఖిన్నులై, కంటతడిపెట్టిరి. దీపహస్తుడై నల్లని అంగరఖా ముసుగుతో చార్లెసు తనకుటుంబముతో జేరి, తనఉత్తరక్రియల గమ

నించుచుండెను. తన ఆత్మ నీశ్వరార్పణజేయు సూచనగా చేతనున్న దీపము నతడు పురోహితుని కిచ్చుటతో నీ కర్మకాండప్రదర్శనము ముగిసెను."

ఈనాటకము జరిగిన నెనుమాసములలో నాతడు మరణించెను. అతనితో బాటు "పవిత్రరోమకసామ్రాజ్య"పు ఆధిక్యము నస్తమించెను. ఆతని రాజ్యమప్పటికీ కుమారుడు సోదరుడు పంచుకొనిరి. ఈ "పవిత్రరోమకసామ్రాజ్య"ము నిర్వ్యాప్తము జీవించుచు, 1 వ నెపోలియను దినముల వరకు నుండెను. దాని సంప్రదాయవాసనపోక, ఈనాటి రాజకీయములగూడ విషపూరితము చేయుచున్నది. *

---

* యూరపుఖండములో అధికారముకై క్యాతలిక ప్రాబల్యముగల ఫ్రెంచి ఇటలీ వారును, ప్రొటెస్టెంటు ప్రాబల్యముగల జర్మను ఆస్ట్రియనులును మహాయుద్ధము పూర్వమున తమవారలను అనేకయుస్తులను ఆయుధసన్నాహములను చేయుచు ఇతరరాజ్యములతో చిత్రవిచిత్రములగు సంధుల జరిగించుచుండుట ఇందుమూలమని తోచును.

యూరపులో రాజ్యాంగపరీక్షలు; రాజత్వ ప్రజాతంత్రవాదములు.

ఇట్లు లాటిను మతపీఠము విచ్ఛిన్నమై, పవిత్ర రోమకసామ్రాజ్యము క్షీణించెను. 16 వ శతాబ్దాదినుండియు, యూరపుజనులు నూతనపరిస్థితులకు తగిన నవీన పాలనవిధానములకై యత్నించుచుండిరి. ప్రాచీన ప్రపంచమున అనేక రాజవంశములు పాలకజాతివారి భూమికూడ మారుచుండినను, రాజు దేవాలయసహాయమున పాలించు పద్ధతిమాత్రము స్థిరమైయుండెను. మామూలుజనుల జీవిత పద్ధతి స్థిరముగనుండెను. 16 వ శతాబ్దపు నవీనయూరపులో, రాజవంశముల మార్పులు ముఖ్యములుకావు; అప్పటి సాంఘిక రాజకీయ నిర్మాణములలో అనేక విశేష పరీక్షలు జరుగుటయే గమనింపదగినది. ఆపరిస్థితులే మారుచుండుటచే, అందుకు వీలగుసంస్థలకై యత్నములు చేయుటలో చిక్కులు కలుగుచుండెను. మానవుడు బుద్ధిపూర్వకముగ మార్పు కిష్టపడడు. మనస్ఫూర్తి లేకుండ చేయు మార్పులు అప్పటి పరిణామములకన్న వెనుకబడు చుండెను. 16 వ శతాబ్దమునుండి, మానవచరిత్రలో నప్పటి సాంఘిక రాజకీయసంస్థలు సరిపడక, సౌఖ్యము

లేకున్నది; ప్రాచీనపద్ధతుల స్థానమున సమయోచితముగ సంఘమంతటికి పునర్నిర్మాణము నెప్పుడిగా జాగ్రత్తతో చేయుట యవసరమైనది.

దాదాపు సూయశతాబ్దములకాలము ప్రాచీనకాలమున సామ్రాజ్యము, మతగురువు, జానపదులు, వర్తకులు, ఈ సంస్థలు మధ్యమధ్య దండయాత్రలతో ఒక విధముగా వీలుగా జరిగిపోవుచున్న పరిస్థితు లెందుచే మారిపోయెను ?

ఇందుకు కారణము లనేకములు; మానవ వ్యవహారములే వేర్వేరుగా నుండును; అందుల కారణము లనేకములు. కాని అన్నిటికన్న ముఖ్యము: ప్రథమమున కొద్దిమంది ధీమంతులతో నారంభించి, మొదట మెల్లగాను, ఈ 500 యేండ్లలో సామాన్యజనులలో అతివేగముగాను, భౌతికవిజ్ఞానము వ్యాపించుటచే పరిస్థితులు మారిపోయినవి.

మానవుల జీవితాదర్శము మారగానే వారి పరిస్థితులును మారెను. జనులు జ్ఞానాభివృద్ధికాగానే, నిత్యావసరములతో తృప్తినొందక, విశాలాదర్శ మేర్పరచుకొని, అందుకై పాటుపడగోరిరి. గత 20 శతాబ్దములలో ప్రపంచమున జ్ఞానవ్యాప్తిగలిగించిన బౌద్ధమతము, ఇస్లాము,

క్రైస్తవమతము, మొదలగు గొప్పమతముల ముఖ్య సూత్రమిదియే. (ఇదివరలోని మతము లెట్టుకొనని) 'ఆత్మ' విషయమై అవి పాటుపడెను. రక్తసిక్త బలిదానములతో పూజాదులతో మూఢవిశ్వాసములతో గూడిన ప్రాచీన మతముల కొంతమార్చి, కొన్ని యెడలవాటిని రూపుమాపి, వాటిస్థాన మాక్రమించి, అవి స్వతంత్రమతములైనవి. ప్రాచీనజనులలో వలెగాక, ఈమతములు వ్యక్తికి ఆత్మగౌరవమును, సామాన్యధర్మములలో వారి విధులను, గుర్తింపజేసి, వాటి నిర్వహణమును పెంపొందించెను.

లిపిసౌకర్యముతో వ్రాత వ్యాపించి, ప్రాచీననాగరికతలో మార్పుగలిగి, మహాసామ్రాజ్యములు విశాల రాజకీయసంబంధములు ఏర్పడెను. తరువాత రాకపోకలకు గుర్రములు, ఒంటెలు, బండ్ల ఉపయోగమును, రోడ్లను, యినుపవస్తువుల వ్యాప్తియు గూడ, పురోభివృద్ధికి కారణమాయెను. తరువాత నాణెముల చలామణిచే ఋణపద్ధతి మారెను; అందుచే ఆస్తి హక్కులు వ్యాపారము వృద్ధియై, ఆర్థికస్థితి తారుమారయ్యెను. సామ్రాజ్యములు విస్తరించిన కొలది, నరుల మనోభావములును మారెను. ప్రాంతీయ గ్రామదేవత లంతరించెను; దేవసమన్వయము కలిగి, మహామతములు వ్యాపించెను. అంతట చరిత్రభూగోళవివరముల

లిఖించుట ఆరంభమై, జనులకు తమ అజ్ఞానము బోధపడి, జ్ఞానతృష్ణ కలిగెను.

వైజ్ఞానికపద్ధతి గ్రీసునందును అలెగ్జాండ్రియాలోను చక్కగా నారంభించి, తాత్కాలికముగ నిల్చిపోయెను. ట్యూటను అనాగరికులదాడి, మంగోలియనుల పశ్చిమ దండయాత్ర, మతపరిణామములు, అంటువ్యాధులు, సాంఘిక రాజకీయ స్థితుల చాల క్లిష్టముచేసెను. ఈచిక్కులు విడుచుండగనే, ఆర్థికజీవితమునుండి దాస్యపద్ధతి బోయెను. కాకితపుయంత్రములు అచ్చుకూటములు మొదలిడి, జ్ఞానము వ్యాపించి, క్రమముగా జ్ఞానేచ్ఛ, పరిశోధనము, బుద్ధివికాసము, మరల ఆరంభించెను.

ఈజ్ఞానాభివృద్ధితోబాటు 16 వ శతాబ్దమునుండి నూతనావిష్కరణములు మొదలిడి, రాకపోకల సౌకర్యము సమావేశముహెచ్చి, జనుల పరస్పరసంబంధము మారజొచ్చెను. పరస్పరము లాభనష్టములు సహాయము హెచ్చెను. అందుకు తగుపరిపాకము లేనందున, ఈనూతనావిష్కరణముల యుక్తమార్గముల జరుపుయత్నములు జరుగలేదు; తుదకు 20 వ శతాబ్దపు మహావిప్లవముచే జనుల మనస్సులకుత్తేజనము కలిగెను. కడచిన నాలుగు శతాబ్దములలో నరులచరిత్రము, ఖైదులో నిద్రించువాడు

ఆ కారాగృహము నిప్పంటుకొనగానే అప్రమాదావకాశ ముల సమన్వయము చేసికొనయత్నించురీతి నున్నది.

వ్యక్తులకథకాక, సంఘవృత్తాంతమే చరిత్రము; చరిత్రమున రాకపోకల సూత్రపద్ధతులే ప్రధానములు.అచ్చు, కాగితములు, నావికుల దిక్సూచివాడుక, సముద్రయానముచేయు ఓడలు వచ్చుట, 16 వ శతాబ్దపు ముఖ్యసంగతులు; అచ్చుకాగితములచే జ్ఞానవ్యాప్తికల్గి, రాజకీయనిర్మాణము వృద్ధినొందెను. దూరసముద్రయానముచే ప్రపంచమేకమయ్యెను. 13 వ శతాబ్దిలోని మంగోలులు పశ్చిమదేశములకు తుపాకి తుపాకిమందు వాడుక తెచ్చిపెట్టిరి; అందుచే చిన్న సామంతరాజుల కోటల అభేద్యత, ప్రాకారావృతపురముల భద్రత, అందుతో ఆసామంతపద్ధతియు, నశించెను. కాన్స్టాంటునోపిలును మెక్సికో పెరూలును తుపాకులతోనే జయింపబడెను.

17 వ శతాబ్దమున విజ్ఞానవ్యాప్తికలిగి, భావిస్థితులు మారెను. సర్ ఫ్రాన్సిసుబేకను (1561-1626) ఈవైజ్ఞానికులలో ముఖ్యుడు. ఇతడు వెర్యులంప్రభు వనుపేరుతో ఆంగ్లన్యాయశాఖాధికారి అయ్యెను; ఇతడు కాల్చెస్టరు తత్వజ్ఞుడగు డాక్టరు గిల్బర్టు (1540-1603) కు శిష్యుడు; మొదటిబేకను వలె నీబేకను కూడ స్వతంత్రపరిశోధన

ముఖ్యమని బోధించెను. వైజ్ఞానికపరీక్షలని లాభమును సూచించుట కతడు 'న్యూ అట్లాంటిసు' అను ఉత్తేజకమగు విచిత్రకథాగ్రంథము వ్రాసెను. ఇంతలో పరిశోధనను విజ్ఞానప్రచురణను ప్రోత్సహించుటకై లండను రాయలు సొసయిటీ, ఫ్లారెంటైను సొసయిటీ, మొదలగు జాతీయ సమితులు స్థాపింపబడెను. యూరపులోని నూతనపరిశోధన లకే కాక, ప్రపంచచరిత్రలనుగూర్చి భావదాస్యకరము లగు మతవిషయిక మూఢవిశ్వాసముల బారదోలుటకు గూడ, యూరపులోని యీవైజ్ఞానికసంఘములు చాల నుపయోగించెను.

అచ్చుకాగితములు సముద్రనావలవంటి ప్రబలా విష్కరణములు క్రొత్తవేవియు 17, 18, వ శతాబ్దులందు కలుగలేదు; కాని అప్పుడు క్రమముగా జ్ఞాన మభివృద్ధియై, 19 వ శతాబ్దమున ఫలమిచ్చెను. భూగోళజ్ఞానము వృద్ధి యయ్యెను; టాస్మేనియా, ఆస్ట్రేలియా, న్యూజీలండుల కనిపెట్టిరి; ఆంగ్లదేశమున 18 వ శతాబ్దమున లోహముల కరగింపుకు రాతిసిబొగ్గు వాడబడి, ఇనుము చౌకగా దొరకెను; పెద్ద లోహవస్తువులు విరివిగా వాడుట సాధ్యమై, ఆధునికయంత్రములు కలిగెను.

ప్రకృతిశాస్త్రము కల్పవృక్షమువలె ఎల్లప్పుడును చిగురు, పువ్వు, కాయలు, నిండియుండును. 19 వ శతాబ్దమున మొదలిడిన ఆవిష్కారఫలములకంత ముండదనితోచును. మొదట ఆవిరి, తరువాత ఉక్కు, ఇనుపదారి, మహాసముద్రనౌక, గొప్ప వంతెనలు, మహాప్రాసాదములు, అద్భుతశక్తియుతములగు యంత్రసామగ్రి, సరుల అవసర సౌకర్యములకు వలయు వివిధవస్తువులు, ఇంతేగాక విద్యుచ్ఛక్తిసంబంధమగు అమూల్య నిగూఢపదార్థములు, ఇట్టివన్నియు వరుసగా నరులకు లభించుచున్నవి.

16 వ శతాబ్దానంతరపు రాజకీయ సాంఘికజీవనమును దహింపబడు స్త్రైదులోని స్త్రైదీచర్యతో బోల్చితిమి. మననిద్రలో అసందర్భపరిస్థితులు కనబడునట్లు, 16 వ శతాబ్దపు 'పవిత్రరోమకసామ్రాజ్య' స్వప్నమందు చార్లెసు చక్రవర్తి నిద్రాముఖము, బుభుక్షుకుత్సియు, ఆంగ్లరాజగు 8 వ హెన్రీయు లూథరును కాతలికు ఐక్యమును జీల్చివేయుటయు గల్గినవి. 17, 18, వ శతాబ్దులం దీస్వప్నమున వ్యక్తులరాజ్యము దృశ్యమయ్యెను. ఆకాలపు యూరపులో రాజు లేకచ్ఛత్రాధిపత్యము నొందుటకై నీరసరాజ్యముల కబళింప యత్నించిరి. ఆయత్నములను, మొదట భూస్వాములును, తరువాత కోస్తావర్తకము పరిశ్రమలు వృద్ధియైన

మీదట ద్రవ్యవంతులు వ్యాపారులు, నిరోధించిరి. ఇందు లో నేకక్షయు సంపూర్ణ జయమునందలేదు. ఒకచోట రాజు జయమొంద, మరియొకచోట వ్యాపారులు ప్రజాసత్తాకరాజ్యమును స్థాపించిరి. ఆకాలపు ప్రభుత్వములు ఆయాపరిస్థితులబట్టి మారుచుండెను. ఈగాజ్యాంగనాటకములందు రాజప్రధాని ముఖ్యపాత్ర వహించి రాజుపై తనకు పలుకుబడి కల్గియుండెను. కాతలికుదేశములందు మతగురువే మంత్రిస్థానము వహించుచుండెను. 5వ చార్లెసుకుమారుడు స్పెయినురాజునగు 2వ ఫిలిపు యొక్క అధికారమునుండి తిరుగబడి, హాలండులోని నగరజనులు రిపబ్లికు (ప్రజాతంత్ర రాజ్యము) స్థాపించిరి. ఇంగ్లండులో 8 వ హెన్రీ తనమంత్రి 'వూల్సే'తోను, ఎలిజబెత్తురాణి తనమంత్రి 'బర్లీ'తోను, బలపర్చుకొన్న రాజాధికారము 1 వ జేమ్సు 1 వ చార్లెసుల తెలివితక్కువచే చెడిపోయెను. ప్రజాద్రోహపు నేరముకై 1649 లో 1 వ చార్లెసు శిరచ్ఛేదము చేయబడెను; ఇది యూరపువారి రాజకీయభావమున క్రొత్త విషయము. 1660 వరకు ఇంగ్లండు ప్రజాతంత్రకమై, పార్లమెంటు సర్వాధికారిగా నుండెను. 3 వ జార్జి (1760-1820) శ్రమపడి, తిరుగ కొంత రాజాధికారము నిలువబెట్టుకొనెను. కాని అధికారము చలాయించుటలో ఫ్రెంచిరాజు లెక్కువ



వెస్టుఫేలియాసంధి (1648) తరువాత మధ్యయూరపు

జయమునొందినది. వారి ముఖ్యమంత్రులగు రిచెలూ (1585-1642) మూజరిన్ (1602-1661) ల ప్రజ్ఞయు, 14 వ లూయిరాజు (1643-1715) శక్తియు, ఇందుకు కారణములైనవి. 14 వ లూయి మిక్కిలి సమర్థుడు. అతనికి రాజ్యకాంక్ష యధికము; ఫ్రాన్సును బలీయముగ జేసి దాని సరిహద్దు త్వరలో ఫ్రాన్సునది పిరెనీసుకొండలవరకును వ్యాపింపజేయయత్నించుచుండగాన, అతడు 'పవిత్ర రోమకసామ్రాజ్యము' బదులు ఫ్రాంచిసామ్రాజ్యము స్థాపింపగోరెను. యుద్ధముకన్న లంచమిచ్చుటయే, అతని ముఖ్యతంత్రము. ఇంగ్లీషురాజగు 2 వ చార్లెసు, పోలిషుప్రభువులుగూడ, ఆతనిసొమ్ము దినుచుండిరి. ఫ్రెంచిసొమ్ము అన్నిప్రాంతములకు వ్యాపించెను. ఫ్రాన్సులో అతని మహాప్రాసాదమగు 'వర్సైల్సు' అంగణము అతివైభవముతో నొప్పుచు, ప్రపంచమున కసూయాశ్చర్యముల గల్గించెను.

యూరపులోని యితరరాజులు 'లూయి' వలె చాలసొమ్ము ఖర్చుపెట్టుచు వైభవముసాగించిరి. 'వర్సైల్సు' బోలు మందిరములను ప్రతిప్రభువు కట్టించి, అందు సుందర వస్తువుల జేర్చిరి. చిత్రకళ, సంగీతము, సుందరశిల్పములు, వృద్ధినొందెను. అంతటను సౌందర్యోపాసకులు, మహిళామణులు, జరిపట్టువస్త్రముల ధరించి, విచిత్రవేషములతో

నివసించుచుండిరి. సామాన్యజనులు తన్నుజూచి కంటగించుకొనుట గమనింపక, రాజన్యుల కాదర్శభూతుఁడై, 'లూయీ' మహావైభవముతో నుండెను. ఆకాలమున జర్మనులు విభేదముయుక్తులై యుండిరి. కొందరు రాజులు లూయీ ననుకరించిరి. జర్మను స్వీడను బొహీమియా రాజులలో అప్పుడు జరిగిన (1618-48) ముప్పదేండ్లయుద్ధముచే, ఒకశతాబ్దమువరకు దేశములు నీరసించిపోయెను. ఆయుద్ధాంతపు వెస్టుఫేలియా సంధి (1648) యేర్పాటుచే, యూరపుపటము పలురకముల 'చిల్లరరాజ్యముల అతుకు లబొంత'గా తయారయ్యెను. స్వీడనుకు నొక అగ్రము జర్మనీకి వచ్చెను. కొన్నిద్వీపములు తప్ప మిగిలిన రైను ప్రాంతము ఫ్రాన్సుకు సంబంధము లేకుండెను. 1701లో జర్మనీలో ప్రష్యాకు ప్రత్యేకరాజేర్పడెను; ప్రష్యా క్రమముగా వృద్ధినొందెను. అప్పటి ప్రష్యారాజగు ఫ్రెడరికు మహాశయుడు (1740-86) పాట్స్‌డంలో రాజాస్థాన మేర్పరచెను. అందు వర్సైల్సులోవలె ఫ్రెంచిభాష, ఫ్రెంచివాఙ్మయము, వాడుకలో నుండెను.

1714 లో హానోవరు ప్రభువు ఇంగ్లండుకురాజై, జర్మనుసామ్రాజ్యసంబంధమును చాలవరకుతప్పించుకొనెను. 5 వ చార్లెసు వంశీయులలో ఆస్ట్రియాశాఖవారు చక్ర

వర్తినామమును నిలుపుకొనిరి; స్పెయిను శాఖవారు స్పెయిను పాలించుచుండిరి. కాని అప్పుడు తూర్పున నొక చక్రవర్తి బయలుదేరెను. 1453 లో కాన్స్టాంటినోపిలు పతనముతరువాత, మాస్కో ప్రభువగు ఇవానుమహాశయుడు (1462-1505) బిజాంటియమునకు రాజు కాగోరి, తనసేన శారాజ్య చిహ్నము నెలకొల్పెను. అతనిమనుమడు ప్రసిద్ధుడగు 4 వ ఇవాను (1533-84) సీజరు (జారు) బిరుదు నొందెను.† పీటరుమహాశయుని (1682-1725) క్రింద రష్యా యూరపులో ప్రాముఖ్యమునకు వచ్చెను. అతడు నెవానది ముఖద్వారమున పీటర్సుబర్గను క్రొత్తరాజధాని గట్టి, రష్యాకు యూరపుతో ప్రత్యక్షసంబంధము గలుగజేసి, దానికి 18 మైళ్ల దూరమున పీటర్హాఫులో నొక ప్రాసాదము ఆస్థానము నేర్పరచి, అందు ఫ్రెంచినే ఆస్థానభాషగా జేసెను.

ఆస్ట్రియా ప్రష్యా రష్యాలమధ్య నిరుకుకున్న పోలిషురాజ్యమున రాజబలము ప్రజైక్యము లేకుండెను; అందుచే చుట్టునున్న యీమూడురాజ్యములు పోలండును

† జూలియసు సీజరు పేర తరువాత రోమకచక్రవర్తులు 'సీజరు' బిరుదు వహించిరి; (292-296 పుటలు చూడుడు.) దీనియనుకరణముగ చరిమిలాను రష్యాచక్రవర్తులు 'జార్' అనియు జర్మను చక్రవర్తులు 'కైజరు' అనియు బిరుదులవహించిరి.

మూడుభాగములుగా పంచుకొనిరి; దాని వ్యక్తిత్వము కాపాడి తన మిత్రముగా నుంచుకొనుటకు ఫ్రెంచిరాజు చేసిన ప్రయత్నము వ్యర్థమయ్యెను. అప్పుడు స్విట్జర్లండు కొన్ని ప్రజాతంత్రరాజ్యముల సమితిగానుండెను. వెనిసు పురి ప్రజాతంత్రకమయ్యెను. జర్మనీలో చాలాభాగమువలె, ఇటలీయు అనేక ప్రభువులమధ్య విభక్తమైయుండెను. పోపు వెనుకటి సర్వాధికారముపోయి, యితరరాజ్యములందు ఐక్యము గల్గించుకొనక, తన సంస్థానమును మాత్రము పాలించుచుండెను. యూరపు పరస్పరవిభిన్నమై, ఒకేరాజకీయ పద్ధతి లేకుండెను.

ఈరాజులును ప్రజారాజ్యములును యిరుగుపొరుగు రాజ్యములతో కలహములు, ఆక్రమణయుక్తులు, జరిగించుచుండిరి. ఈ ప్రత్యేకరాజ్యముల పరస్పర విరోధ వాసన యిప్పటికిని యూరపులో పూర్తిగా వదలలేదు. ఈకాలపు జ్ఞానవంతుల కప్పటి చరిత్ర నిరర్థకముగ గన్పించును. రాజపరివారమందును మంత్రులమధ్యను కలుగు అసూయలచే రాజ్యములమధ్య జరుగు యుద్ధములు ఆకాలపు లంచములు అసూయలు కనిన, మన కసహ్యముగనుండును; కాని 20 భిన్నరాష్ట్రములుగా నున్నను యూరపు అంతటను అప్పుడు విద్యాజ్ఞానములు వ్యాపించి, వృద్ధి

నొందెను. నవీనసంగతులు కనిపెట్టబడుచుండెను. 18 వ శతాబ్దమున అప్పటి రాజకీయపద్ధతుల విమర్శించుచు గ్రంథములు వ్రాయబడెను. అప్పటి యూరపు అగమ్యగోచర స్థితి వోల్టేరు కవియొక్క 'కాండైడు' వంటి గ్రంథములందు తీవ్రవిమర్శకు పాత్రమయ్యెను.

ఆసియాఖండములందు యూరపియను సామ్రాజ్యము.

మధ్యయూరపు ఇట్లు విచ్ఛిన్నమై కోలాహలము గానుండ, పశ్చిమయూరపువారు, అనగా ముఖ్యముగా డచ్చివారు, నార్వె, స్వీడను, స్పెయిను ఫోర్చుగలు వాసులు, సముద్రముదాటి, ఖండాంతరములందుగూడ, స్పర్ధపడుచుండిరి. యూరపులో రాజకీయభావములు ముద్రాయంత్రము జనులందరిలో వ్యాపించి, ఉద్రేకము గల్గించెను. సముద్రనౌకలద్వారా యూరపియనుల యను భవములు ప్రపంచమంతట వ్యాపించెను.


డచ్చివారు, నార్వెస్వీడను దేశీయులును, మొదట వ్యాపారలోభాదులకే ఖండాంతరములకు బోయిరి. స్పెయినుదేశీయులే మొదటి వలసపద్ధతి నారంభించిరి; వారుత్తర అమెరికా అంతటిపై నధికారము వహింపబూనిరి; కాని యింతలో ఫోర్చుగీసువారిందు వాటా కోరిరి. పోపు 1494 లో బ్రెజిలును ఫోర్చుగలుకు, తక్కిన అమెరికాఖండం తను స్పెయినుకు పంచియిచ్చి, చివరసారి తన లోకాధిపత్యము చలాయించెను. ఈసమయమున ఫోర్చుగీసువారు తూర్పుదక్షిణదిశలగూడ వ్యాపింపజొచ్చిరి. 1497 లో వాస్కోడగామా ఫోర్చుగలు రాజధానియగు లిస్బను

నుండి నావలపై బయలుదేరి, దక్షిణాఫ్రికా అగ్రమును చుట్టి, జాంజిబరుకును, అప్పటినుండి భారతదేశములోని కాలికట్టుకును, చేరెను. 1515 లో జావా మలాకాద్వీపములయొద్ద పోర్చుగీసునావ లుండెను. హిందూమహాసముద్రతీరములంతటను రేవుపట్టణములు కోటలు కట్టబడెను. మొజాంబికు, భారతదేశమందలి గోవా డయ్యూడామనులు, చీనాలో 'మేకో' టిమరులో నొకభాగమును ఇప్పటికిని పోర్చుగీసుపాలనములో నున్నవి. అమెరికాలో అధికారము చేయకుండ పోపు ఇతరయూరపియనులపై ఆంక్ష విధించెను; కాని వారు స్పెయిను పోర్చుగలుల సర్వాధికారమునుత్రుణీకరించిరి; ఇంగ్లీషు, డేను, స్వీడులు, డచ్చివారు, ఉత్తరఅమెరికాలోను వెస్టిండీసు ద్వీపములందును, ఆక్రమణలు చేసిరి. కాతలికు అయ్యు, ఫ్రాంసు రాజును ప్రొటెస్టెంట్లవలెనే పోపు ఆంక్షల మూలద్రోసెను. ఈనూతన ప్రదేశములందుగూడ, యూరపియనుల యుద్ధములు వ్యాపించెను.

ఈఖండాంతరరాజ్యములకై జరిగిన కలహములందు, తుదకింగ్లీషువారెక్కువవిజయమొందిరి. డేనులు, స్వీడులు, జర్మనీలో నంతఃకలహములలోబడి, యుద్ధము సాగింపలేకైరి; స్వీడనుకూడ, 'గస్టవస్' అడాల్ఫసను రాజ

సింహుని క్రింద జర్మనురంగములందే నిమగ్నమయ్యెను. అమెరికాలో స్వీడను వారికుండిన చిన్నరాజ్యములు డచ్చి వారి వశమయ్యెను. కాని డచ్చివారు స్వదేశమున ఫ్రెంచి వారి బాధచే, ఆంగ్లేయులతో పోటీలో నిలువలేకపోయిరి. దూరప్రాచ్యదేశములందు, ఇంగ్లీషు డచ్చి ఫ్రెంచివారును, అమెరికాలో ఇంగ్లీషు ఫ్రెంచి స్పానిషువారును, అధికారముకొరకై యుద్ధమొనర్చిరి. ఆంగ్లద్వీపమునకు యూరపునకు మధ్య (ఇంగ్లీషుఛానలు) సముద్రముండుటచే, యూరపులోని లాటిను సామ్రాజ్యాకాంక్షల యుద్ధములలో ఇంగ్లండు చిక్కుకొనలేదు. ఫ్రాంసు ఎప్పుడును యూరపే ముఖ్యమని ఎంచుకొనెను. 18 వ శతాబ్దమంతయు స్పెయిను ఇటలీ జర్మనీలందు ప్రాబల్యమందుటకై యత్నించుచు, ఫ్రెంచివారు ప్రాచ్యదేశములందును అమెరికాలోను వ్యాపింపలేకైరి. 17 వ శతాబ్దమున ఆంగ్లదేశమందలి మత రాజకీయవిభేదములచే జాలమంది ఆంగ్లేయులు స్వదేశము వీడి అమెరికా జేరి, అందు స్థిరవాసమేర్పరచుకొనిరి. వారచట వలసియుండి, వ్యాపించిరి; ఇట్లు క్రమముగా బ్రిటిషు జాతివారమెరికాలో వృద్ధియై, అచట ప్రధానజాతివారైరి. 1756-1760 ల యుద్ధములలో ఫ్రెంచి ప్రభుత్వము వారు కనడాను విడచిరి; అది పూర్తిగా ఆంగ్లేయుల వశమైనది.

అమెరికాలో బ్రిటిషు, ఫ్రెంచి, స్పానిషు వారలవ్యాప్తి (1750)



తరువాత కొలదియేండ్లకే, భారతదేశమున ఫ్రెంచి వచ్చి పోర్చుగీసు వారికన్న, ఇంగ్లీషుకంపెనీవారే ప్రబలాధికారులైరి. బాబరు అక్బరువంశీయులు పాలించిన మొగలుసామ్రాజ్య మీలోగానే నిర్వీర్యమై క్షీణించిపోయెను; ఆసామ్రాజ్యపుస్థానమును బ్రిటిషువారి ఈస్టిండియాకంపెనీ అను వర్తకసంఘ మాక్రమించి జయించుట అతివిచిత్రము. ఈస్టిండియాకంపెనీ ఎలిజబెత్తురాణి కాలమున లండనులో కొన్ని వర్తకుల చిన్నసంఘముగ నారంభించి, క్రమముగా నావలగట్టుకొని ఆయుధములను సేనలను చేర్చుకొని, మొదట భారతదేశమునుండి పరిమళద్రవ్యములు, పచారిదినుసులు, రంగులు, శేమూను, రత్నములు తెచ్చుచు, ఆవ్యాపారముచే చాలలాభము నొందుచు, భారతదేశపు ప్రభువుల రాజ్యములను క్రమముగా వశము చేసుకొనిరి. ఆక్రయవిక్రయ వ్యాపారులు అమితద్రవ్యముల హరింపనారంభించిరి; వారిని అదుపుఆజ్ఞలలో నుంచువారు లేకైరి. ఇట్లు దోగుచేసిన భారతదేశద్రవ్యమును విశేషముగ ఆకంపెనీ ప్రముఖులు, ఉద్యోగులు, మామూలుగుమాస్తాలు, సోల్జరులుకూడ, తమతోదీసుకొని, ఇంగ్లండుకు చేర్చుటలో నాశ్చర్యమేమి ?

శ్రీమంతమగు (భారత) దేశ మహాపరిస్థితిలో ననసహాయులై తమపాలబడగా తా మేమిచేయవచ్చునో, ఏచర్యకూడదో, ఆంగ్లేయులకు నిశ్చయము లేకపోయెను. అచ్చటిదేశము, ఆపరిస్థితి, సిరిసంపత్తి; గోధుమవర్ణులగు భారతీయులు భిన్నజాతీయులని, దాక్షిణ్యపాత్రులు కారని, వారికి దోచెను; అప్పటిగూఢదేవాలయములబట్టి అచ్చటి ప్రవర్తనపద్ధతియు భిన్నముగ నుండవచ్చునని తోచెను. తరువాత నీసేనానులు, ఉద్యోగులు స్వదేశమగు ఇంగ్లండు కువచ్చి, వారు భారతదేశమున ప్రభువులై బలాత్కార ముగ ద్రవ్యమపహరించిరని, పరస్పరము నిందించుకొనిరి. అది బ్రిటనులో ఆంగ్లేయులకు విచిత్రముగ దోచెను. క్లైవు దోషియని పార్లమెంటువారు నిర్ధారణచేసిరి; అత డు 1774 లో ఆత్మహత్య చేసుకొనెను. భారతదేశపాల కుడైన (మొదటిగవర్నరుజనరలు) వారనుహేస్టింగ్సు మహాశయుడును 1788 లో నిట్టినేరము మోపబడెను; 1792 లో నతడు నిర్దోషిగా నెంచబడెను. లోకమందిట్టి పరిస్థితి అతివిచిత్రము, అభూతపూర్వము. అప్పటి ఆంగ్ల సామ్రాజ్యముకన్నను మిక్కిలిగొప్పదై అధికజనసంఖ్యగల ఆమహారాజ్యమును ఒకలండనుకంపెనీ పాలించుచుండ, అందుపై పార్లమెంటువారి అజమాయిషీమాత్రముండెను.

సామాన్యపు ఆంగ్లేయులకు హిందూదేశమన్న దూరస్థము, విచిత్రము, అగుప్రాచ్యదేశముగా దోచెను. అచటికి ధనసాహసులగు బీదయువకులు వెళ్ళి, అనేక వత్సరములతరువాత ఐశ్వర్యవంతులు రోగిష్టులునై వచ్చుచుండిరి. ప్రాచ్యదేశమునందలి యిన్నికోట్లకొలది గోధుమవన్నెజనుల జీవితమిట్టిదని యాంగ్లేయులు ఊహించుట కష్టమాయెను. భారతదేశము విచిత్రము అప్రత్యక్షముగ గన్పట్టెను. అందుచే ఆకగించిన వర్త్యులపై తగుతనిఖీ అజమాయిషీ చేయుట ఇంగ్లీషువారి కసాధ్యమాయెను.

పశ్చిమ సాగరపురాజ్యములిట్లు సూత్నఖండాంతర రాజ్యములనై, సముద్రములపైన లోకమంతటను బోరుచుండిరి. అప్పుడాసియా భూభాగమున నాలురాజ్యములు జయమొందుచుండెను. 1360 లో మంగోలుల పాలనము ద్రోసిపుచ్చినచీనా స్వజాతీయులగు 'మింగు' రాజుల పాలనలో 1644 వరకువృద్ధిజెందెను. అటుపై, మంచూలనబడు మరియొక మంగోలుజాతివారు చీనానుజయించి, 1912 వరకు చీనాపాలించిరి. ఈలోగా రష్యారాజ్యము తూర్పువైపు వ్యాపించుచు, ప్రపంచమున ప్రబలమగుచుండెను. రష్యనులు సగము ప్రాగ్జాతి, సగము పాశ్చాత్యజాతి; ఆ రాజ్యము పూర్వార్ధగోళపు మధ్యనున్నది; ఫ్యూడలు

(భూస్వామి) పాలనక్రిందనున్న పోలండు హాంగరీలను వ్యవసాయదేశములకును తూర్పున తార్తారులకును అడ్డుగోడలవలెనున్న కొండతుప్పలతోను గుట్టలతోను నిండిన మరుభూములందు నివసించు కోసకులనబడు ఒక క్రైస్తవజాతివారే రష్యాఅభివృద్ధికికారకులు. ఈకోసకులు యూరపులో తూర్పుఅడవులవారు; వారు 19 వ శతాబ్దిమధ్యపు అమెరికా సంయుక్త రాష్ట్రములలోని పశ్చిమప్రాంతపు వనచరులవలె నుండిరి. రష్యాలోనుండి ప్రవాసితులగు విప్లవకారులు బానిసలు మతాంతరులు, దొంగలు, తిరుగుబోతులు, హంతకులు, మున్నగువారందరు నిర్జనమగు దక్షిణప్రాంతమునజేరి, అక్కడ వసించుచు, పోలు రష్యను తార్తారు జాతులతో స్వాతంత్ర్యరక్షణలకై పోరాడిరి. తూర్పున తార్తారునుండి పారిపోయినవారుగూడ నీకోసకులతో జేరిరి. బ్రిటిషుప్రభుత్వమున స్కాట్లండు దేశపు కొండజాతులు సైనికులైనట్లు, క్రమముగా నీసరిహద్దుప్రాంతపు వారు రష్యనుసామ్రాజ్యోద్యోగములలో జేర, వారి కాసియాలో క్రొత్తభూము లీయబడెను. తురుష్కస్థానమందును ఆమూరునదివరకును సైబీరియాలోను వచ్చిపడుచున్న మంగోలుదండులను వారరికట్టిరి.

17, 18 వ శతాబ్దులలో మంగోలులశక్తి యెట్లు క్షీణించెనో తెలియదు; చెంగిజ్ఖాను తైమూరులేనులనాడు

మధ్య ఆసియానుండి లోకపాలకులైన వీరు రెండుమూడు శతాబ్దులలో రాజకీయముగ నీరసులైరి. శీతోష్ణస్థితిలో మార్పులు, మితిలేనిరోగములు, మలేరియాబోలు అంటు జాడ్యములు, క్షామములును, మధ్య ఆసియాజనుల క్షీణ దశకు గొంతకారణమైయుండును. లోకచరిత్ర పరిమితిని బట్టి చూచిన నిది తాత్కాలికమే; చీనానుండి యచట వ్యాపించిన బౌద్ధమతముగూడ వారిని నిర్వీర్యులుగ నొనర్చె నని కొందరిఅభిప్రాయము. ఏదియెట్లున్నను 16 వ శతాబ్దమునాటికి మంగోలు తార్తారు తురుష్క జాతులవారు పైకి వ్యాపింపలేరు: సరిగదా, పశ్చిమమున క్రైస్తవరష్యనుల చేతను, తూర్పున చీనావారిచేతను జయింపబడుచు, వెనుకకు నెట్టివేయబడుచుండిరి.

17 వ శతాబ్దమునుండియు కోసకులు యూరపియను రష్యానుండి తూర్పుదెసకు వ్యాపించుచు, సాగునకు వీలగు చోట్ల స్థిరవాసులైరి. తుర్కీవారింకను బలీయులైయున్న దక్షిణమున వలసజనుల సరిహద్దుకోటలు బురుజులు వెనుక కేర్పడెను. ఈశాన్యమున రష్యా పసిఫికు మహాసముద్రమువరకు వ్యాపించెను. *

---

* భారతదేశమందు 17 వ శతాబ్దపు స్థితిపోయి తరువాత 18, 19 వ శతాబ్దములందు వేరుమార్గము పట్టెను. ఔరంగజేబు పాలన

పద్ధతిచే దేశమున అశాంతి పరస్పరవిరోధములు ప్రబలి, అతని యనంతరము 18 వ శతాబ్దమున మొగలుసామ్రాజ్యము క్షీణింపజొచ్చెను. వంగదేశము అయోధ్యదక్కనులలో ముసల్మాను సామంతరాజ్యములు మహారాష్ట్ర రాజపుత్రస్థానాదులందు హిందూరాజ్యములును, పంజాబులో సిక్కురాజ్యమును, స్వతంత్రరాజ్యములయ్యెను. మన ఆంధ్రదేశమున బొబ్బిలి, విజయనగరం పెద్దాపురం, నూజవీడు, వెంకటగిరి మొదలగు సంస్థానములు ఐకమత్యములేక నిజాంరాజ్యమునకు లోబడి యుండెను. ఈరాజ్యములన్నియు తరచు తమలోతాము కలహించుచుండ, దేశమున విద్య శాంతి క్షీణించి, సాంఘిక కల్లోలము కలుగజొచ్చెను. ఉన్నతాదర్శములుపోయి, పొరుగునాటి సంఘవిద్వేష విషాంకురము క్రమముగా వృద్ధిపొంది, విభేదములు హెచ్చెను. పరస్పర సమావేశములు ఏకీభావము తగ్గినకొలది, ఆయాప్రాంతముల భావలలోను ఆచారములలోను గూడ భేదములు హెచ్చెను; ఆయారాజులు స్వలాభతత్పరులగుట గమనించి, అర్థాన్వేషులై వచ్చిన పాశ్చాత్యులగు పోర్చుగీసు, డచ్చి, ఫ్రెంచి, ఇంగ్లీషువారు వీరి యొకపక్షము వహింపగా, విరోధములు యుద్ధములు మరింత హెచ్చెను. ఈపరస్పర కలహములను ఆంగ్లేయులు సమయోచితమగు చాతుర్యముతో స్వలాభము కొరకు పూర్తిగా వినియోగించుకొనిరి. 18, 19 వ శతాబ్దములలో మనదేశమున ప్రతిముఖ్యయుద్ధములోను భారతీయసేనలు ఆంగ్లేయుల తరపునను ఫ్రెంచివారితరపునను నిలచి పరస్పరము యుద్ధముచేసెను. 18వ శతాబ్దాంతమునకు ఆంగ్లులే ప్రబలులై, తమరాజ్యము ననేక విధముల విస్తరింపజేసికొనిరి.

అప్పటికి చక్రవర్తులైన తురుష్కులు, మంగోలులు, అన్యదేశీయులైనను, క్రమముగ మనదేశీయులలో కలసిపోయి, వారిచ్చటనే స్థిర

వాసులై, భారతీయులు నేయుచుండి, ప్రజలసుఖదుఃఖముల పాల్గొను చుండిరి. వారు నీటిపారుదల వ్యవసాయాభివృద్ధి విద్యాభివృద్ధి కొర కేగాక యుద్ధములకు భవనములకు శిల్పకళలకు వినోదములకు వినియో గించు ద్రవ్యముగూడ మనదేశమునందే యుపయోగపడి, అంతయు మన దేశమందే నిల్చెను. మనదేశపు పరిశ్రమలకు ప్రోత్సాహము, బీదలకు జీవనాధారము, ఉండెను. ఉన్నతోద్యోగములన్నియు భారతీయుల లోనే యుండెను. 18 వ శతాబ్దమువరకు చాలవరకు అన్యదేశమునుండి జరుపబడుటలేదు. అన్యదేశములకు ద్రవ్యముపోవుపద్ధతిలేక, ఇచ్చటి శిల్ప కళలకు పోషణగుండెను. రాజులు మారుచుండినను, దేశమంతటనుండిన గ్రామపంచాయితీ పద్ధతిని, ప్రతిగ్రామమునకు వలయు ముఖ్యవస్తువులా గ్రామప్రాంతములందే తయారై వినియోగమగుచుండెను. అంతవరకు మన వస్తువు లన్యదేశములందుగూడ చాల అమ్ముబడుచు, మనజనుల శిల్పము సంపత్తి హెచ్చుచుండెను. గతశతాబ్ది మొదటివరకు ఆంధ్ర ప్రాంతమున నీలపల్లి, నరసాపురం, మచిలీపట్టణము (బందరు), కొత్త పేట, మనదేశపు ఇతరప్రాంతములందు సూరతు, కాలికట్టు, కొల్లం, చట్టి గ్రామము (చిట్టగాంగు) మొదలగు రేవుపట్టణములందు, నౌకానిర్మాణా దులు కోస్తాయెగుమతి వృద్ధిలోనే యుండెను. 19వ శతాబ్దపు మొదటి నుండి ఆపరిస్థితులు పూర్తిగా మారెను. వెల్లుగా రిందు సూచించినట్లు మనకు పేరుకు ఆంగ్లరాజు ప్రభువైనను, క్రియకు బ్రిటిషు పార్లమెంటు మెంబర్లను వారినెన్నుకొనెడు ఆంగ్లప్రజలు ముఖ్యముగా ఆవ్యాపా రస్థులు నిజముగా మన అధికారులు; అందుచే వ్యాపారపద్ధతులు వారికే లాభకరమగునట్టేర్పాటు అగుట సహజము; కొలదికాలములోనే ఇట నుండి బట్టలు లోహవస్తువులు మొదలగు తయారైనవస్తువుల యెగుమతి తగ్గి, మనదేశమంతటనుగూడ విదేశవస్తువులు వ్యాపించెను; మన దేశీయ

వస్తువుల ఖరీదు తగ్గి, మన గ్రామజనుల వృత్తులను క్షీణించెను; ధన మిత గత్ర పోవుచో జనులలో దరిద్రత నిర్వ్యాపారతయు హెచ్చును. పర దేశపాలనచే సామ్రాజ్యపుదృష్టితకై మన దేశాదాయములో చాలభాగ ము తమ సైనిక వ్యయనిమిత్తమును పెద్ద ఉద్యోగుల హెచ్చుజీతముల నిమిత్తమును ఖర్చగుట సహజము. జనులవిద్యారోగ్యదులకై ప్రభుత్వా దాయములో ద్రవ్యము చాలదు ఇంతేకాక, పరాధీనజనులలో స్వతం త్ర భావములు జ్ఞానాపేక్ష, విద్యాభిలాష తగ్గుట సహజమగుటచే మనదేశీయులును జాత్యున్నతికి తగు కృషిచేయుటమానిరి. అందుచే, ఈ రెండు శతాబ్దములలో నా దేశమున విద్యాహీనత వృత్తిహీనత నిరా శభావము హెచ్చినవి.

అమెరికనుల స్వాతంత్ర్యయుద్ధము.

18 వ శతాబ్దపు 3 వ పాదమున యూరపువారంతఃకలహములలోబడి, మతరాజకీయవిషయములం దైక్యభావము లేకుండిరి; ఐనను, ముద్రిత గ్రంథములవలనను ఖండాంతరములకు బోవు మహానావల సహాయమునను ఉత్తేజితులై, తగవులాడుచునే, వారంతటను వ్యాపించి, ప్రపంచతీరములన్నిటిని వశముచేసికొనిరి. ఈయుద్యమమునకు నియమము లేదు; ఇతరదేశీయులపైన వారికప్పుడు గల్గిన తాత్కాలిక సదుపాయమువలన వారిట్లువ్యాపించిరి; ఆ సౌకర్యములచే పశ్చిమయూరపుజనులు ప్రాయికముగ ఖాళీయగు అమెరికాఖండమున వలసనేర్పరచుకొనిరి; దక్షిణాఫ్రికా ఆస్ట్రేలియా న్యూజీలండు దేశములగూడ యూరపియనులాక్రమించి, నావికులనాదిగ ఆశించు వర్తకలాభమునకై, తమజాతులకే ఆకట్టుచేసిరి. కొలంబసు అమెరికాకు, వాస్కోడగామా భారతదేశముకు, వెళ్లెను. అప్పటికే సమృద్ధజనములు సంపన్నములు అగు నీ ప్రాచ్యదేశముల యాత్రలకు ద్రవ్యవ్యాపారాశలే ముఖ్యోద్దేశములు; అమెరికాలో ఆదిమజనులల్పులు, అనాగరికులు; అందుచే యూరపియనులు వెండిబంగారములకొరకచటనే వలసగానుండి

పోయిరి. స్పెయినుదేశీయుల వశమైన అమెరికాలో వెండి సమృద్ధిగ దొరికెను. ఖనిజములు, తోటలు, అప్పటి ముడి వస్తువులు, ఉన్ని, సుగంధములు, వీటికై, ఉత్తర అమెరికాలో స్థిరవాసులైరి. ఇట్లు 17 వ శతాబ్ది మొదట పూర్వాచారులు పెట్టుబాధలసహింపలేక మతసంస్థాపకులగు ఇంగ్లీషుప్యూరిటనులు మతహింసలనుండి విముక్తిగ అమెరికాలోని న్యూఇంగ్లండు చేరిరి. 18 వ శతాబ్దమున జాగీర్దారులబాధ లేకుండ, అనేకులు న్యూయార్కుపోయిరి; 18 వ శతాబ్దాంతమున వచ్చినవారు అనాథులను ఆఫ్రికాలో దక్షిణపుదగు గుడ్‌హోపు అగ్రముకు పంపిరి. ఇట్లు యూరపియనులు సముద్రముల నిశ్శంకముగా దాటి వలసపోవుచుండిరి. 19 వ శతాబ్దములో పొగయోడలు వచ్చినకొలది యేండ్లలోనే, అమెరికా ఆస్ట్రేలియాలలోని ఖాళీప్రదేశములకు యూరపియనులు మహాప్రవాహములుగా వలసపోవజొచ్చిరి.

అందుచే ఖండాంతరములందుగూడ స్థిరవాసులగు యూరపియనుల సంఖ్య అధికమై, యూరపియనునాగరికత స్వదేశముకంటె విశాలప్రాంతముల నాటుకొనెను. నాగరికులగు ఈనూతన జాతులు తమంతట సులభముగ వృద్ధిజెందిరి. యూరపులోని రాజ్యాంగజ్ఞులు దూరదృష్టి లేక, వీరివిషయమై తగునిర్ణయము లేకుండిరి. ఆప్రజలు స్వతంత్ర

ముగనే జీవింపనిశ్చయించుకొన్న చాలకాలమునకుగూడ, అవలనరాజ్యము కేవలము తమస్థానికి, తమపై ఆధార పడియున్నవనియు, తమ కాదాయసాధనములనియు, ముఖ్యముగా దాశీసలుపదగునవనియు, యూరపీయను రాజ్యాంగ వేత్తలు ఎంచిరి; అవలసజనులు తీరమునుదాటి, అన్యదేశముల మధ్యములోనికి వ్యాపించి సముద్రయుద్ధమున కంద కున్నను, వారు మాతృదేశాధీనులై నిస్సహాయులై సటుల, యూరపువారు త్రుణీకరింపసాగిరి.

దాదాపు 19 వ శతాబ్ది మధ్యనరకు నీఖండాంతర రాజ్యముల సంబంధమును తెరచాపయోడలే నిల్పెను. అప్పటికి భూతలముపై శీఘ్రగామి లశ్వములే; అందుచే, భూతలపు రాజ్యవ్యాప్తి ఐకమత్యము మొదలగునవి గుఱ్ఱపు అందుబాటునకు లోనై యుండెను.

18 వ శతాబ్ది ఉత్తరార్ధపు మధ్యకాలమునకు, ఉత్తరమెరికాలో ఉత్తరభాగము బ్రిటిషుఅధికారమున నుండెను. ఫ్రాంసు అమెరికాను వదిలెను; పోర్చుగీసువారికి చెందిన బ్రెజీలు, ఫ్రెంచి, బ్రిటిషు, డచ్చి, డేనిషు, వారలఅధీనమందున్న ఒకటిరెండు చిన్నదీవులుతప్ప, ఫ్లోరిడా, లూయిజియానా, కాలిఫోర్నియా, దక్షిణఅమెరికా అంతయు, స్పానిషువారిదై యుండెను. ఇట్లుండ సముద్రము కావలి

రాజ్యముల నణచియుంచుటకు ఓడలసహాయముచాలదన్నిపైను ఒంటారియో సరస్సులకు దక్షిణమందలి బ్రిటిషు వలసజనులచర్యలవల్ల స్పష్టపడెను.


ఈ బ్రిటిషు కాలనీల ఉత్పత్తిస్వభావము లనేకవిధములు; అక్కడ బ్రిటిషువారితోపాటు అనేక ఫ్రెంచి, స్వీడిషు, డచ్చివారునుండిరి. మేరీలండులో బ్రిటిషుకాతలికులుండిరి. 'న్యూయింగ్లండు'లో బ్రిటిషుప్రొటెస్టెంటుతీవ్రవాదులుండిరి. ఈన్యూయింగ్లండువాసులు స్వయంవ్యవసాయముజేసికొనుచు, దాస్యపద్ధతిని ఖండించిరి; 'వర్జినియా'లో బ్రిటిషువారు ఆఫ్రికానుండి నీగ్రోగుంపులతెచ్చి దాసులజేసి, విశాలప్రదేశములనువారిచే సాగుజేయించుచుండిరి. అట్టి రాష్ట్రములనడుమ సహజైకమత్యములేదు. ఈరాష్ట్రములలో కొన్నిటిమధ్య తీరములవెంట దీర్ఘ సముద్రయానము అవసరము; అందుకు అట్లాంటికు మహాసముద్రమును దాటునంతశ్రమాలస్యము లగుచుండెను. ఇట్లాజాతుల వివిధస్థితిచే బ్రిటిషుఅమెరికనులలో ఐకమత్యము లేకుండెను; కాని లండనులోని బ్రిటిషుప్రభుత్వమువారి స్వార్థపరమూర్ఖచర్యలచే, ఆవలసజను లేకీభవించిరి. వారిపై పన్నులువిధింపబడెను; కాని ఆయాదాయపుఖర్చువిధానమునవారికధికారము లేకుండెను. వారివర్తక మాంగ్లేయులకు లాభ

కరముగ నేర్పరుపబడెను; నల్లబానిసలుండుట యిష్టమైనను, నల్లవారు తమ్ము తుడిచివేయుదురనిభీతిలి వర్జీనియనలు బానిసలదిగుమతి వలదనిరి; కాని చాలలాభకరమగుటచే, ఆవర్తకమును బ్రిటిషుప్రభుత్వమువారు నడుపుచునే ఉండిరి.

ఆకాలమున బ్రిటనులో రాజాధికారము హెచ్చియుండెను. 1760 మొదలు 1820 వరకు పాలించిన 3 వ జార్జి మూర్ఖుడై, ఇంగ్లండునకు కాలనీలకు మధ్య జగడము పెంచెను.

బ్రిటిషుప్రభుత్వమువారు తమ ఈస్టిండియాకంపెనీ లాభమునకై అమెరికనువర్తకులకు హానికరమగు కొన్ని చట్టములజేసిరి; అవి యీతగువును మరింత వృద్ధిచేసెను. 1773లో కొందరు అమెరికనులు మారువేషముతో జొచ్చి, ఆంగ్లప్రభుత్వమువారు క్రొత్తగావిధించినపన్ను మరతులపై బోస్టనుపురపురేవులో దిగుమతియైనమూడుపడవల తేయాకును సముద్రములో ద్రోసివేసిరి. బోస్టను సమీపమున లెగ్జింగ్టనుయొద్ద బ్రిటిషుప్రభుత్వమువా రమెరికనునాయకులనిరువురబట్టయత్నించిరి. అందుపై 1775 లో యుద్ధము మొదలిడెను; బ్రిటిషునాగ 'లెగ్జింగ్టను'వద్ద మొదట తుపాకులుపేల్చిరి. కన్కార్డువద్ద మొదటియుద్ధము జరిగెను.

ఈయుద్ధారంభమున నేఁడాదిపైవరకు అమెరికనులు మాతృదేశముతో విచ్ఛిత్తికిష్టపడకుండిరి. 1776 లో అమెరికను రాష్ట్రముల ప్రతినిధులు 'కాంగ్రెసు' అను పేర సమావేశమై, స్వాతంత్ర్య ప్రకటన జేసిరి. ఫ్రెంచివారితో యుద్ధమందారితేరిన జార్జివాషింగ్టను అమెరికనులసర్వసేనాని; 1777 లో బ్రిటిషుసేనాని (జనరలుబర్గోయిను) కనడానుండి న్యూయార్కుకుపోవుచుండ, 'ఫ్రీమన్సుఫారమువద్ద' అమెరికనులచేనోడి, 'సారటోగా'కడ పూర్తిగాలొంగెను. ఆవెంటనే ఫ్రెంచిస్పానిషువారలు ఇంగ్లండుపై యుద్ధము ప్రకటించి, బ్రిటిషునౌకల నిరోధించిరి. 1781 లో కారన్వాలీసుసేనానిక్రింద మరియొకబ్రిటిషుసైన్యమును వర్జీనియాలోని యార్కుటౌనుద్వీపకల్పమునను అమెరికనులు పట్టుకొనిరి. 1783 లో పారిసులో సంధిజరిగెను; మైనునుండి జార్జియావరకుగల ఆ 13 వలసరాష్ట్రములు కలసి, స్వతంత్ర రాష్ట్రసమితియయ్యెను. ఇదియే అమెరికా 'సంయుక్తరాష్ట్రములు'; దానికుత్తరమందున్న కనడామాత్రము బ్రిటిషుసామ్రాజ్యమందే యున్నది, నాల్గేండ్లవరకు ఈసంయుక్తరాష్ట్రముల కేంద్రప్రభుత్వము దుర్బలమై, అవిమరల ప్రత్యేకరాష్ట్రములుగా విడిపోవునట్లుండెను; కాని బ్రిటిషులతో విరోధము, ఫ్రెంచిదౌర్జన్యము, విడిపోయినగల్గు


జగత్కథ
1790 లో సంయుక్త రాష్ట్రముల
వలసప్రదేశములు
1760 - 1790 మధ్య

యిక్కట్లు, వెంటనే విచ్ఛిత్తి లేకుండ జేసెను. 1788 లో నొక సమిష్టిపాలన విధానము కూర్చబడి, ఆమోదింపబడెను. ఆచట్టముచే, కేంద్రప్రభుత్వము విశేషాధికారము గల అధ్యక్షుడు నేర్పడెను. పిదప 1812 లో బ్రిటనుతో రెండవయుద్ధము కలిగి, జాతీయైకమత్యము బలపడెను. అయినను ఈరాష్ట్రములు విశాలములు; అందలి ప్రజలు భిన్నాభిప్రాయులు; అప్పటికి ప్రయాణసదుపాయములు తక్కువ; అందుచే యూరపురాజ్యములవలె, ఈసమితియు త్వరలోనే విడిపోవుసట్లుండెను. దూరపుజిల్లాలనుండివచ్చు ప్రతినిధులు (కాంగ్రెసుమెంబర్లు) వాషింగ్టను జేరుటకు చాల శ్రమయగుచుండెను. సామాన్యభాషావాఙ్మయములను సామాన్యవిద్యావిజ్ఞానములను వృద్ధిచేయుటకు, తీవ్ర ప్రతిబంధము లుండెను. కాని విచ్ఛేదములేకుండ జేయు శక్తులు ప్రపంచమున గల్గుచుండెను. త్వరలోనే, నదుల లో పొగయోడ, నేలపై రైలుమార్గములు, తంతిమార్గము ఏర్పడెను; అందుచే, సంయుక్తరాష్ట్రము విభిన్నము కాకుండ నిల్చి, చెదరియున్న ఆప్రజలందరు నేకమై, ఆధునికజాతులలో నగ్రగణ్యులైరి.

తరువాత 22 ఏండ్లకు, అమెరికాలోని స్పానిషు కాలనీలుకూడ, ఈ 13 రాష్ట్రములవలె యూరపునుండి వీడి, స్వతంత్రులైరి. కాని దేశమున వారు వివిధప్రాంత

ముల జెదరియుండి, పర్వతముల చేతను అడవుల చేతను ఎడారుల చేతను విడదీయబడియుండిరి; బ్రెజిలులోని పోర్చుగీసు సామ్రాజ్యము నష్టమగనుండెను. అందుచే వారిలో వారికి ఐక్యము కుదురలేదు. వారు రిపబ్లికు (ప్రజాతంత్ర) సమూహముగ నున్నారు; వారిలో వారికి యుద్ధములు, విప్లవములు కల్గుచున్నవి.

ఈనిర్బంధవిచ్ఛేద విషయమున బ్రెజిలు మఱియొక మార్గ మవలంబించెను. 1807 లో నెపోలియను ఆధిపత్యమున ఫ్రెంచి సైన్యములు మాతృదేశమగు పోర్చుగలు నాక్రమించుటచే, ఆరాజు బ్రెజిలునకు పారిపోయెను. అప్పటి నుండి విడిపోవువరకు, పోర్చుగలునకు బ్రెజిలు సామంత మగుటకుబదులు, బ్రెజిలుకే పోర్చుగలు సామంతస్థానమైయుండెను. 1822 లో, పోర్చుగీసు రాజకుమారుడగు మొదటి 'పేడ్రో' పాలనమున బ్రెజిలు స్వతంత్రమయ్యెను. కాని యీనూతన ప్రపంచము రాజత్వమునకు సుముఖము కాలేదు. 1899 లో బ్రెజిలు చక్రవర్తి యూరపునకు పడవపై సాగనంపబడెను; మిగిలిన అమెరికాతో పాటు, బ్రెజిలు సంయుక్త ప్రజాతంత్ర రాజ్యమాయెను*

* ఆంగ్లేయులు మొదలగు యూరపియను లుత్తర అమెరికాలో ప్రవేశించినప్పటికి అందు కొందరాదిమజను లుండిరి. వారు ఎఱ్ఱఇండి

యను లనబడిరి. (మొదట పాశ్చాత్యు లీదేశమిండియాయే అని తలచి వారి నిండియనులనిరి.) ఈ ఆదిమజనులను పలసవచ్చిన యూరపియనులు తరిమి తమ తుపాకులతో కాల్చి చంపి, దాదాపు నిశ్శేషులజేసి, క్రమముగా దేశమంతటి నాక్రమించిరి. పాశ్చాత్యులాక్రమించి వలసజేసి కొన్న యిట్టిప్రతిదేశమందును ఆప్పటి ఆదిమవాసులతీరొగింపజేసి, అవలసదేశమంతటిని శ్వేతజాతులకే ప్రత్యేకింపజేసికొని, శ్వేతేతరులగు జాతులనచ్చట స్వేచ్ఛగా నివసింపకుండను, ఆస్తిపరులుగాకుండను, నిర్బంధములేర్పర్చి యున్నారు. అందుచే తరచు వివిధజాతుల మధ్య మనస్తాపములెన్నో యున్నది.

ఇందు ఉదహరించిన 'న్యూ ఇంగ్లండు, వర్జీనియా, జార్జియా, మెర్గాను, మొదలగునవి అమెరికాలోని రాజ్యముల పేర్లు. ఈ కాలనీలు మొదట పరస్పరరాజ్యసంబంధము లేకయుండి, ఇప్పుడున్నవాని కలసి తరువాత సంయుక్తరాష్ట్రములుగా నేర్పడెను. ఇందుప్రతిరాష్ట్రములకు కొన్ని స్వీయవిషయములందు రాష్ట్రీయస్వాతంత్ర్యముండును. దేశమంతటికి సంబంధించుముఖ్యవిషయములందు మాత్రము సంయుక్తరాష్ట్రీయగు ఫెడరల్ ప్రభుత్వమునకు దేశమంతటను సామాన్యాధికారముండును. ఈ ఫెడరల్ పద్ధతినే మనభారతదేశపు రాజ్యాంగము నేర్పరచుటకు ప్రభుత్వమువా రుద్దేశించుచున్నారు. కాని అమెరికాలోని ప్రజల ప్రభుత్వముకు సర్వాధికారముండును. మన ఫెడరల్ ప్రభుత్వమున కట్టి యధికారములేక, నిజమైన ముఖ్యాధికారము గవర్నర్లు గవర్నరుజనరలు బ్రిటిషుప్రభుత్వమువారు వహించునట్లు రాజ్యాంగము తయారుచేయబడుచున్నది. దక్షిణఅమెరికాలో చాలరిపబ్లికు లేర్పడి,వాటిమధ్యచాల కలహములున్నవి. పెరుగ్వేబొలివియాలమధ్య రెండేండ్లపైనుండి జరుగుచున్న యుద్ధమిందుకు నిదర్శనము.

ఫ్రాంసులో విప్లవము, మరల రాజత్వము.

బ్రిటిషువారి 13 (అమెరికను) కాలనీలు స్వతంత్రములైన వెంటనే, రాజాధికారపురూలస్థానమగు ఫ్రాంసులోనే మహాకల్లోలముతో సాంఘికరాజకీయ విప్లవము బయలుదేరెను; లోకపు రాజ్యాంగసంస్థ లెంత అస్థిరములో, అందుచే యూరపువారికి గోచరమయ్యెను.

యూరపులో రాజసంస్థలందెల్ల ఫ్రెంచివారిదే బలీయము, ఇతరరాజ్యములకు ఆదర్శము, ఈర్ష్యాజనకముగ నుండెను. కాని అది అన్యాయాధారమై, హఠాత్తుగా నశించెను. అదిప్రబలము ఉజ్వలముగ నుండినను, అందు సామాన్యజనులు చాలబాధనొందిరి. మతగురువులకు కులీనులకు పన్నులు లేకుండెను; పన్నులభారమంతయు సామాన్యజనులపైనను, పాటకపుజనులపైనను మోపబడెను. గ్రామ్యజను లందుచే క్రుంగిపోయిరి; సామాన్యజనులపై కులీను లధికారము వహించి, ఆదీనులను తృణీకరించుచుండిరి. 1787 లో, ఖజానా దివాలాస్థితిలో బడుటచే, ప్రభుత్వపు ఆదాయవ్యయముల సరిచేయుటకై, ఫ్రెంచిరాజు ప్రజాప్రతినిధుల రప్పించెను. ఆదేశపు 'స్టేట్సుజనరల్'అను ప్రజాసభ పూర్వపు బ్రిటిషుపార్లమెంటును బోలెను;

అందు ప్రభువులు మతగురువులు ప్రజాప్రతినిధులు గలసి యుండిరి; అది 1789 లో వెర్సేల్సుభవనమున కూడెను. దానికి 1610 తరువాత సమావేశమే లేకుండెను, ఫ్రెంచి రాజప్పటినుండి నిరంకుశుడై యుండెను. లోలోన నుడుకుచున్న అసంతృప్తిని గనపరచుట కిప్పు డవకాశము దొరికెను. ప్రజాప్రతినిధులు ప్రభుసమితిపైనను, రాజుపైనను అధికారము జేయబూనిరి. మొదటనే తగవులు కలిగెను. ప్రజాప్రతినిధులే బలియులైరి; స్టేట్సుజనరలుసభ జాతీయ మహాసభగా మారెను; బ్రిటనులోవలె, ఫ్రెంచిదేశమున గూడ రాజును శాసనములో నుంచుట కాసభవారు సన్నద్ధులైరి. అంతట ఫ్రెంచిరాజగు 16 వ లూయి యుద్ధమునకై రాష్ట్రములనుండి సేనల గూర్చెను. వెంటనే పారిసును, ఫ్రాంసుదేశమంతయు గూడ, రాజుపై తిరుగబడెను. అంతట నిరంకుశరాజత్వము నశించెను. ఘోరమగు† 'బాస్టైలు' ఖైదును పారిసుప్రజలు వశముచేసికొనిరి. విప్లవము దేశ

† 'బాస్టైలు' ఫ్రాంసుదేశపు రాజధానియగు పారిసు నగరమందు చాల బలియమైన దుర్భేద్యమగుకోట; ఫ్రెంచిరాజులు దీనిని రాజకీయ ఖైదీలనుంచు జైలుగా వాడుచుండిరి. ప్రజాపక్షపాతులగు అనేకు లప్పటికి రాజద్రోహపు నేరముపై ఆఖైదులో నుంచబడియుండిరి. విప్లవము రాగనే వీరు విడుదలైరి, అందు ప్రజావ్యతిరేకులు ఖైదీలుగా నుంచబడిరి.

మంతయు వ్యాపించెను. తూర్పునను వాయవ్యరాష్ట్రము లందును, అనేకప్రభుభవనములను ప్రజలు తగులబెట్టిరి; భూస్వాముల హక్కుపత్రముల దగులబెట్టి, యజమానుల తరిమి, చంపిరి. ఒకనెలలో ఆపురాతన ప్రభుపద్ధతి నశిం చెను. చాలమంది రాజన్యులు, రాణీ ఆస్థానికులు, అన్య దేశములకు పారిపోయిరి. పారిసులోను ఇతరనగరముల లోను తాత్కాలిక పౌరరాజ్యము లేర్పడెను; రాజత్వము నణచుటకై, 'నేషనల్ గార్డ్' అనుపేర జాతీయరక్షకసేన నాయూపౌరసంఘములు సిద్ధపర్చెను. ఆనూతనస్థితి కను కూలమగు సాంఘిక రాజకీయ పద్ధతిని జాతీయసభవా రేర్పరుపవలసివచ్చెను.

ఈకార్య మతిదుర్ఘటము; వారు నిరంకుశరాజత్వపు అన్యాయచర్యలన్నిటిని తొలగించిరి. కులీనులకు రాజవం శీయులకుగూడ పన్నులు విధించిరి. దాస్యపద్ధతిని ప్రత్యే కపు హక్కులను పరిహరించిరి; పారిసునగరమున ప్రజా సత్తాకమగు రాజత్వము స్థాపించుట కాసభవారు యత్నిం చిరి; రాజు వర్సైయిల్సు ప్రాసాదమును పూర్వవైభవ మును విడచి, పారిసులోని 'టులెరీసు' మందిరమున, మిత వ్యయముతో నుండెను. తరువాత రెండేండ్లు జాతీయసభ వారు నవీనపద్ధతిని స్థిరపరిపాలన చేయయత్నించిరి. ఆసభ

వారి చర్యలు మాన్పదగియుండినను, చాలవర కుచితము గనే యుండెను. శరీరహింస, ఇష్టమువచ్చినట్లు విచారణలేకుండ ఖైదుచేయుట, నాస్తికుల బాధించుట, మొదలగు శిక్షలు తొలగింపబడి, దండనస్మృతి సవరింపబడెను. నార్మండీ బర్గండీ మొదలగు పూర్వపు సామంతరాజ్యములను తీసివేసిరి; దేశము 80 జిల్లాలుగా విభజింపబడెను; సేనలో ఉన్నతోద్యోగములు సామాన్యులకును అందుబాటు చేయబడెను. కాని ఆ న్యాయాధిపులను ప్రజలు స్వల్పకాలమున కొకసారి ఎన్నుకొనుచుండిరి, అందుచే ప్రజలే న్యాయమున కంతకు కర్తలైరి. న్యాయాధిపులు చిల్లరజనుల ధోరణినిబట్టి నడుపవలసివచ్చెను. మతసంస్థల గొప్ప ఆస్తులన్నిటిని ప్రభుత్వము వారు వశముచేసికొనిరి. విద్యాధర్మ కార్యముల జేయువారు తప్ప, తక్కిన కేవల మతసంస్థలన్నియు దీసివేయబడినవి. మతోద్యోగుల జీతములు జాతీయ ద్రవ్యములోనుండి యీయబడుచుండెను; ఈపద్ధతి చిన్న మతోద్యోగుల విషయమున సవ్యమే; కాని బిషప్పుల వంటి పీఠాధికారులకు నచ్చకపోయెను; అందుచే రోమను మతపద్ధతి కిది కేవలము వ్యతిరిక్తము. హఠాత్తుగా ప్రాటస్టెంటుపద్ధతి పెట్టినట్లాయెను. అందుచే రోమనుసాంప్రదాయికులగు అప్పటికున్న గురువులకును జాతీయసమితిచే

నియమితులగువారికిని మధ్య సంఘర్షము కలహములు కలిగెను.

1791లో ఫ్రాంసులో ఈప్రజాసత్తాకరాజత్వ మా రాజు చర్యవల్లనే హఠాత్తుగా భగ్నమాయెను. తూర్పు సరిహద్దున ప్రభువంశీయులయొక్కయు మిత్రులయొక్కయు సహాయమున విదేశసేనల రప్పించి, రాజును రాణియు తమకుటుంబముతో వారిని గలియుటకై పారిపోయిరి; కాని దారిలో 'వెరన్నిసు' వద్ద పట్టుబడి, పారిసుకు చేర్పబడిరి. వీరిచర్యచే ఫ్రాన్సులో దేశభక్తి ప్రజాస్వామ్యపు జాతీయభావము నుద్రేకించి,ప్రజ్వరిల్లెను. వెంటనే రిపబ్లికు అనగా ప్రజాతంత్రరాజ్యము ప్రకటింపబడి, ఫ్రెంచిరాజుకు సాయముచేయజూచిన ఆస్ట్రియా ప్రష్యాలతో యుద్ధ మారంభమాయెను. రాజును విచారణచేసిరి; దేశద్రోహ మొనర్చినందుకు (ఇంగ్లీషువా రిదివరలో జేసినట్లే) 1793 జనవరిలో రాజుకు శిరచ్ఛేదము చేయుబడెను. అంతట ఫ్రాన్సులో నద్భుతరంగ మారంభించెను. రిపబ్లికుకై ఆవేశము గలిగెను. ప్రజలు ఇక నెట్టిరాజీయు లేకుండ, పూర్వపు రాజవంశము సంహరింప నిశ్చయించిరి. ఈక్రాంతి కారు లన్యదేశముల విప్లవకారులకును సాయముచేయ నడుమకట్టిరి. యూరపు అంతను, ప్రపంచమంతను గూడ

ప్రజాతంత్రముగ జేయవలెనని, ఫ్రాంచియువకులు రిపబ్లికు సేనలో జేరిరి. దేశమాతను సన్మానోద్రేకకరమగు 'మార్సిలే' అను నూతనజాతీయగీతము వ్యాపించెను. ఆపాట పాడుచు ఫ్రెంచిసైనికులు రాగా, శత్రువులు వెన్నిచ్చి పారిపోవజొచ్చిరి. 14 వ లూయిరాజు అంతకుపూర్వము స్థాపించిన రాజ్యపుసరిహద్దులను కూడ 1792 అంతములోగానే దాటి, ఫ్రాంచి జాతీయసేన లన్యదేశముల కూడ జయింప నారంభించి, బెల్జియములోని 'బ్రస్సెల్సు' జొచ్చిరి; సేవాయి నాక్రమించిరి; రైనునదిపై దాడిసల్పిరి; హాలెండునుండి స్కెల్డురాష్ట్రమును వశపరచుకొనిరి. అంతట ఫ్రెంచివారొక ఘోరపాటుచేసిరి; లూయిరాజు శిరచ్ఛేదము కాగానే, లండనులోని ఫ్రెంచిప్రతినిధిని ఇంగ్లీషువారు పంపివేసిరి. అందుచే క్రోధావిష్టులై, వారు ఇంగ్లండుపై యుద్ధము ప్రకటించిరి. విప్లవమున ఫ్రెంచివారి కుత్సాహవంతమగు కాల్బలము గొప్ప ఫిరంగులు సమకూడెను; కాని, నౌకాబలము చెడిపోయెను. ఇంగ్లీషువారు సముద్రముపై సర్వాధికారులుగ నుండిరి. ఫ్రెంచి విప్లవమునకప్పటివరకు బ్రిటనులో కొందర నుకూలురుగ నుండిరి; ఈయుద్ధప్రకటన కాగానే, ఇంగ్లీషువారు యూరపులోని యితరరాజ్యములతో నేకమయిరి. ఫ్రెంచివారు మొదట

బెల్జియంలోనుండి ఆస్ట్రియనుల దాటివేసి, హాలండును గూడ ప్రజాతంత్రరాజ్యముగ జేసిరి. అందుచే డచ్చివారి నౌకాసేన పరివశమయ్యెను. ఇటలీవైపున ఫ్రెంచివారు మొదట జయమొందలేదు. కాని 1796 లో నెపోలియను బోనపార్టు' అను క్రొత్తఫ్రెంచిసేనాని జయప్రదముగ ఫ్రెంచిసేనల నడిపించి, ఉత్తరఇటలీలోని పీడ్మాంటుదాటి, మాంటువా వెరోనాల జేరెను. † 'ఎన్‌సైక్లోపీడియా బ్రిటానికా'లో ఫ్రెంచివిప్లవయుద్ధముగురించి 'సి. ఎఫ్. ఎట్కిన్సను' ఇట్లు వ్రాసెను. "ఆంగ్లమిత్రులకు ఫ్రెంచి రిపబ్లికనుల సంఖ్యయు తీవ్రవేగమును అత్యద్భుతముగనుండెను; తాత్కాలికముగ పోగైన యీసేనలకు పరికరములు, సామగ్రి, లేవు; సామానుదాటించు బండ్లు లేవు, కాని వారు 1793-94 లో సత్యోత్సాహులై, భోజనసామగ్రి లేకున్నను జనపదములనుండి ఆహారమును దెచ్చుకొనుచు, యుద్ధముచేసిరి. ఇట్లు పూర్వపురాజకీయసేనల పద్ధతి, మాంద్యము, ఆడంబరము, పోయెను; 1793 లో, జాతీయసేనాపద్ధతి, వాటితీవ్రగమనము, ఉత్సాహమును, ప్రారంభమాయెను. తగుసామగ్రి లేకున్నను చిరుగుడ్డ

† ఇంగ్లీషుభాషలో నన్నివిషయములను చర్చించి ప్రామాణికముగ తెలియజేయు విపులమగు 'విజ్ఞానసర్వస్వ' గ్రంథము.

లతోనే, ప్రేమించిన సైనికులు దేశభ్రష్టులై, జాతీయగీతముల బాడుచు, స్వదేశమునకై పోరుచు, విస్పష్టాందమ్యము లేకనే, అన్యదేశముల జయించుచుండిరి; ఈలోగా పారిసులో రిపబ్లికనుల యుత్సాహము సన్నగిల్లుచుండెను; 'రాబస్పియర్' అను తీవ్రవాదియును విప్లవనాయకుడాయెను. అతడు దుర్బలశరీరుడు, పిరికివాడు, గర్విష్ఠి యైనను, తానే రిపబ్లికు రక్షకుడని ఆత్మవిశ్వాసముగలిగి, తన బలమునకై రాజాభిమానులందరిని సంహరింప నిశ్చయించెను. 'లా వెండీ' యను పడమటిజిల్లాలో నిర్బంధసేనాపద్ధతి మత సంస్థల ఆస్తిని లాగివేయుపద్ధతి ప్రజలకు కష్టముగతోచెను. అచ్చటివారు తిరుగబడి, రాజవంశీయులను మతగురువులకు సహాయకులైరి. లయన్సు మార్సేల్సు జిల్లాలందు, టూలనులోని రాజసహాయకులకు, ఇంగ్లీషు స్పానిషు సేనలకు, ప్రజలే తావొసగిరి. అందుచే, రాజసహాయకులనందరను జంపవలెనని క్రాంతికారులకు దోచెను.

విప్లవకారుల న్యాయసభ మరణశిక్షల విధించుచుండెను; అప్పుడు నూతనముగా గనుగొనబడిన 'గిలెటిన్' అను యంత్రముపై అశిక్షితులకు శిరచ్ఛేదము జరుగుచుండెను. రాణికిని రాబస్పియరువిరోధులకును నాస్తికవాదులకును గూడ ఒకటేరీతినే శిరచ్ఛేదము చేసిరి.

రోజులు వారములు గడచెను. ఈమారణయంత్రముతో తలలు ఖండింపబడి, రక్తపాతము ప్రవహించెను; నల్లమందు కలవడినవా రింకను నల్లమందు కోరునట్లు, రక్తపిపాస మధికమగుచుండెను.

చివరకు 1794 వేసవిలో, రాబస్పియరుకే అధికారభ్రంశము, శిరచ్ఛేదము, కలిగెను. తరువాత నైదేండ్ల వరకు ఒక పంచాయితీసభవారు ఫ్రాన్సును పాలించుచు, అప్పటి పరిస్థితులప్రకారము యుద్ధము జరిపిరి. విప్లవోత్సాహముతో ఫ్రెంచిసేనలు హాలండు బెల్జియం స్విట్జర్లండు దక్షిణజర్మనీ ఉత్తరయిటలీ దేశముల బ్రవేశించి, అచ్చటి రాజుల పదభ్రష్టులగావించి, ప్రజాతంత్రరాజ్యము లేర్పరచిరి. ఈరాజకీయాశయము లున్నతములైనను, ఫ్రెంచిపాలకులు ఆర్థికముగ చిక్కులలో నుండుటచే, ఓడినదేశముల నుండి వారుచాల ద్రవ్యము హరించుచుండిరి. అందుచే, అన్యదేశ సంబంధవిషయమునను, లూటీవిషయమునను, పూర్వపు సంప్రదాయము తప్పదాయెను.

ఈసమయమున ఫ్రెంచివారి జాతీయాహంభావము మూర్తీభవించినట్లున్న ఒకమహానుభావు డపుడు బయలుదేరెను. అందుచే ఫ్రాన్సుకు ప్రపంచమునకుగూడ హాని కల్గెను. అతడు ఫ్రాన్సుకు పదేండ్ల ఖ్యాతి, తుదకు పరా

జయపు అవమానము, కల్గించెను. అతడే ఫ్రాంచిసేనల నిటలీలో జయములతో నడపిన 'నపోలియన్ బోనపార్టు'; పంచాయితీవారి రాజ్యదోష పాలనములోను నపోలియను స్వలాభపరాయణుడై, క్రమముగా అధికారమునకు వచ్చెను; బుద్ధికుశలత తగ్గియున్నను, అతడు మహాసమర్థవంతుడును; అతని రాజకీయ ప్రాభవపు ప్రతిష్ఠయు, క్రమముగా వృద్ధిఆయెను; కాని విప్లవపువారి ఆత్మీయ స్వాతంత్ర్యభావములను అతడు గ్రహింపక, పాశ్చాత్యసామ్రాజ్యమును తిరుగ స్థాపించుటే ఆదర్శముగ నుంచుకొని, "పవిత్ర రోమక సామ్రాజ్య"పు శేషమును గూడ నశింపజేసి, ఆ స్థానమున పారిసు కేంద్రముగా నవీనసామ్రాజ్యము స్థాపింప జూచెను. ఆస్ట్రియా చక్రవర్తికి "పవిత్ర రోమక చక్రవర్తి" అను బిరుదము పోయెను. నెపోలియను ఆస్ట్రియను రాజపుత్రిని వివాహ మాడుటకై తన ఫ్రాంచి భార్యను విసర్జించెను.

1799 లో అతడు 'ఫస్టు కాన్సలు' అను పేరుతో ఫ్రాన్సుకు పాలకుడయ్యెను. ధైర్యముచేత బోలుటకై, అతడు 1804 లో చక్రవర్తి బిరుదము వహించి, తన్ను అభిషిక్తుని జేయబోవు పోపునుండి కిరీటము లాగుకొని తానే తలపై నిడికొనెను; తనకుమారుని రోముకు రాజుగా నభిషిక్తుని జేసెను.

ఇట్లు కొన్నియేండ్లు నెపోలియను విజయుడై పాలించెను; ఇటలీ స్పెయినుదేశముల జాలవరకు జయించెను; ప్రష్యాను ఆస్ట్రియాను ఓడించి, రష్యాకు పశ్చిమమగు యూరపు అంతటను అధికారము వహించెను; కాని సముద్రాధికారము సంపాదింపలేకపోయెను. 1805 లో (స్పెయినుకు పశ్చిమాగ్రమగు) ట్రఫాల్గరుదగ్గర ఆంగ్ల నౌకాదళనాయకుడగు 'నెల్సను' ఫ్రెంచినౌకల పూర్తిగా నోడించెను. తరువాత 1808 లో నతనిపై స్పెయిను తిరుగబడెను. అచ్చట 'వెల్లింగ్టను' క్రింద ఒక ఇంగ్లీషుసేన క్రమముగా ఫ్రెంచిసేనలను స్పెయినునుండి ఉత్తరముకు నెట్టివేసెను. 1811 లో నెపోలియను రష్యారాజగు 1 వ అలెగ్జాండరుతో యుద్ధమారంభించెను; 1812 లో నెపోలియను సంకులమగు 6 లక్షల మహాసేనతో రష్యాలోనికి దండయాత్రజేసి, అచ్చటి శీతమువలనను రష్యనులవలనను పరాజయము నొందెను. ఇంతలో జర్మనీ స్వీడను తిరుగబడెను. ఇట్లు ఫ్రెంచిసేన లోడిపోగా, 'ఫాంటెనీబ్లో' వద్ద 1814 లో నెపోలియను రాజ్యత్యాగముజేసి, 'ఎల్బా'కు ప్రవాసితుడయ్యెను. అటనుండి ఫ్రాంసుకు తప్పించుకొని, అతడు 1815 లో మరల నధికారము వహింపయత్నించెను. కాని బ్రిటిషు బెల్జియను ప్రష్యనుల సమిష్టిమహాసేనచే

నతడు 'వాటర్లూ' యొద్ద నోడి, 1821 లో 'సెంట్ హెలీనా' ద్వీపములో బ్రిటిషువారి ఖైదీగా చనిపోయెను.

ఫ్రెంచివిప్లవశక్తి యంతట క్షీణించి, అంతరించెను. జయమునొందిన మిత్రమండలివారు వియన్నాలో సమావేశమై కూడి, ఈమహోత్క్షోభమునకు పూర్వపు పరిస్థితుల పునరుద్ధరణ జేయయత్నించిరి. అలసిపోయిన యూరపు తనువాత నలుబదేండ్లవరకు ఒకవిధముగు శాంతితో నుండెను.*

---

* నెపోలియనుకు సామ్రాజ్యకాంక్ష యుండినసంగతి నిజమే యైనను, అతనిలో చాలసుగుణములునుండెను. యుద్ధరంగమున నతని శౌర్యసాహసములు కార్యశూరత్వము అనునవి కాలమంత దసముగనములు; 'మిత్రమండలి'వారి సేనలేకయు 1812 వరకు 20 ఏండ్లలోను భూమిపై నాతని నెదుర్కొని నిలువలేకపోయెను; నిరంతరయుద్ధము జరుగుచుండినను, అతడు ఫ్రాన్సులో నెక్కుడు సంస్కరణముల గావింపనారంభించెను. ఇప్పటి యూరపులోని శాస్త్రములకు ముఖ్యాధారమగు 'కోడ్ నెపోలియన్' అతడేర్పరచినదే. పాఠశాలలు న్యాయశాలలు మొదలగువాటికి తడు దశాంశపద్ధతి నారంభించెను. ఫ్రాంసు అంతటను అతడు ఎక్కుడు రోడ్లను, గొప్ప కాలువలను, అద్భుతభవనములను, ఇతరనిర్మాణకార్యములను గూడ ఏర్పాటుచేసెను; ఆర్థికసంస్కరణముల గావించెను. ఇంకను ప్రజోపకారకరములగు కార్యములనేకముల నతడుచేయదలచెను. కాని యూరపులో ఇతరరాజులందరును రాజత్వ సంస్థల రక్షణకై, ఫ్రాంసుపై విడువక యుద్ధము సలుపుచుండినందున, కొన్నిస్థిర సంస్కరణములు జరుపనవకాశము కలుగలేదు. ఇంగ్లండు ఫ్రాంసులయుద్ధము కలనిబాధ్యత

యెంతవఱకో, నిర్ణయించుట కష్టము. నెపోలియను కాలపు దీర్ఘ యుద్ధముచే యూరోపునకు నష్టము కలిగినది; కాని అప్పటి యూరోపురాజులంత స్వార్థపరులై నిరోధించనిచో, యూరోపుస్థితి తగినంతగా నెట్లుండెడిదో! అప్పటియూరోపు ప్రభుత్వముల స్వార్థపరత ఆయుద్ధానంతరమున వారు జరిపిన వియన్నా మహాసభలచే తెలియును; ఆసంధి గుఱించిన విషయములు పై అధ్యాయమున వివరింపబడును.

నెపోలియను అనంతరపు సందిగ్ధశాంతి.

వియన్నాసంఘమున రాజ్యముల సరిహద్దుల నసంద ర్భముగ నేర్పర్చిరి; ఆ యారాజులు తమ అక్రమాధికారముల బలపర్చుకొనుటను, ప్రజల స్వాతంత్ర్యము నణకట్ట యత్నించిరి; అయినను, ఆసంధి సమగ్రశాంతి నీయలేదు; 1854 నుండి 1871 వరకు తిరుగ యుద్ధములు గలిగెను. ముఖ్యముగా స్పెయినురాజు, పూర్వపరిస్థితుల నెలకొల్పుటకై, 'ఇంక్విజిషను' కూడ పునరుద్ధరించెను; నెపోలియను తన సోదరుడగు జోసెఫును 1808 లో స్పెయినురాజుగ జేసినప్పుడు, సంయుక్తరాష్ట్రములవలెనే దక్షిణఅమెరికాలో స్పానిషుకాలనీలుగూడ తిరుగబడెను; వాని నాయకుడు బోలివరు. ఆ స్వాతంత్ర్యయుద్ధము సంయుక్తరాష్ట్రయుద్ధమువలె దీర్ఘముగ జరిగెను. అసమర్థమగు స్పెయిను కితరయూరపియనురాజులు సహాయము జేయవలెనని, ఆస్ట్రియారాజు సూచించెను. బ్రిటిషువారందుకు వ్యతిరేకులైరి. ముఖ్యముగా సంయుక్తరాష్ట్రాధ్యక్షుడగు 'మన్రో' 1823 లో, యూరపువా రమెరికాలో నిక గల్పించుకొనకూడదని తీవ్రాక్షేపణ జేయుటచే, ఆరాజుల యత్నమంతటితో నిలిచిపోయెను; అమెరికా

లో అమెరికనులుకాని ఇతరరాజ్యములవారు రాజకీయ ముగ గల్పించుకొనగూడదను ఈ 'మన్రోసిద్ధాంతము'చే, రమారమి నూరుసంవత్సరము లితరరాజ్యముల యాటంకములేక, దక్షిణ అమెరికా రాష్ట్రములు స్వేచ్ఛతో వృద్ధినొందెను. ఇట్లు స్పెయినురాజుకు అమెరికాలోని కాలనీలు పోయెను; యూరపురాజు లతనికి యూరపులో మాత్రము సహాయము జేసిరి. 1823 లో, స్పెయినులో ప్రజలు తిరుగబడిరి; దానిని యూరపియనురాజుల ప్రోత్సాహమున ఫ్రెంచిసేన యణచివేసెను. ఇట్లే యిటలీలోని నేపిల్సుజనుల తిరుగుబాటును ఆస్ట్రియావా రణచివేసిరి.

1824 లో, 18 వ లూయీ మరణించెను; 10 వ చార్లెసు ఫ్రెంచిరాజై, పత్రికా విశ్వవిద్యాలయముల స్వాతంత్ర్యము నశింపజేసి, నిరంకుశుడు కాజొచ్చెను. 1789 లో తగులబెట్టిన ప్రభుమందిరాముల నష్టపరిహారముగా, నూరుకోట్ల ఫ్రాంకులను ప్రజాద్రవ్యమునుండి కాజిచ్చెను. 1830 లో సిరాచరికముపై ఫ్రాంసువారు తిరుగబడిరి; విప్లవములో నిహతుడైన ఆర్లియన్సు ప్రభువు కుమారుడగు 'లూయీ ఫిలిప్పు'ను తమ రాజుగాజేసిరి. ఇందుకు బ్రిటిషువా రంగీకరించిరి. మరల ఫ్రాన్సులో రాజే వచ్చెనని సమాధానముకలైెను. జర్మనీఆస్ట్రియాలలో

వియన్నా సభానంతరము యూరపు



ప్రజాభావమింతకు సహ్యాదయము య్యెను; అందుచే, యూరపురాజు లీవిష్లవము కష్టము రాలేను. ఈ 'లూయి ఫిలిప్పు' 1830 నుండి 1848 వరకు ఫ్రాంసును ప్రజాను కూలముగ పాలించెను.

వియన్నాసంధిచేసిన రాజపక్షముల చర్యలచే పరిస్థితు లీరీతికి వచ్చెను. ఆసంధిలో దేశముల సరిహద్దుల నసందర్భముగ నేర్పర్చుట కాలక్రమమున నింకను ప్రజలకు హానిగల్గించెను. వేర్వేరుభాషల మాటాడుచు, వేరు వాఙ్మయముల జదివి వేరుభావములు గలిగి, మతభేదములు గూడ గల జనుల నొకేదేశముగా భావించుట అతికష్టము. స్విసుకొండజనులవలె పరస్పర రక్షణావసరమువంటి ప్రత్యేకలాభమున్నపుడు, వేరువేరుభాషలు మతములుగల ప్రాంతముల నొకేరాజ్యములోనుండ వీలగును. స్విజ్జర్లండులో గూడ నా యాప్రాంతములవారికి చాలవిషయములలో సంపూర్ణస్వాతంత్ర్యముకలదు. మాసిడోనియాలోవలె, వివిధజనులు వేర్వేరుగ్రామములలోను జిల్లాలలోను అతుకులుగా నుండుచో, ఆయాప్రాంతములకు వేరు వేరు పరిపాలన అవసరమగును. కాని వియన్నాసంధిప్రకారము, వేరువేరుభాషలుమతములు కలవారిని, సందర్భశూన్యముగ రాజ్యములలో జేర్చుచు, సరిహద్దు లేర్పరచిరి.

అనవసరముగా డచ్చి రిపబ్లికును ధ్వంస మొనర్చి, ప్రొటస్టెంటులగు డచ్చివారిని పూర్వపుస్పానిషు (ఆస్ట్రియను) నెదర్లండులోని ఫ్రెంచిభాషీకులగు కాతలికులతో కలిపి, నెదర్లండురాజ్యముగా నేర్పరచిరి. జర్మను మాటాడు ఆస్ట్రియనులకు ప్రాచీనవెనిసు రిపబ్లికును మిలాను వరకు ఉత్తరయిటలీగూడ ఒప్పగించిరి. సర్డీనియాకు ఫ్రెంచి మాటాడు సేవాయిప్రదేశమును ఇటలీలోని కొన్ని భాగములను గలిపి ఒకరాజ్యముగ జేసిరి. ఇదివరకే పరస్పర సంబంధములేక, జర్మను, హంగెరియను, జెకోస్లవేకియను, యుగోస్లావు, రుమేనియనులకు తోడు ఇపుడిటలీవారిని, ఆస్ట్రియనులు 1772-1795 లలో సంపాదించిన పోలిషుభాగముల గూడ గలిపి, ఆస్ట్రియాహంగెరీ రాజ్యమేర్పర్చిరి; అది కప్పల తక్కెడవలె మరింతదుర్భరమాయెను. స్వతంత్రభావులు కాతలికులునగు పోలిషు జనులు తక్కువ నాగరికతగల్గిన గ్రీకుజాతీయుడగు రష్యా జారు పాలనకు విడువబడిరి. కొన్ని ముఖ్యమగు జిల్లాలు ప్రొటస్టెంటు ప్రష్యాకు జేరెను. విజాతీయులగు ఫిన్నుల ప్రాంతముగూడ జారునకీయబడెను. కేవల భిన్నస్వభావులగు నార్వేవారు స్వీడిషుప్రజలు ఒకరాజు క్రింద కలుపబడిరి. జర్మనీ చాల అగమ్యగోచరస్థితిలో నుంచబడెను;

చాల చిన్నరాష్ట్రముల కూడికచే జర్మనుసమ్మేళన మేర్పడెను; అందు ప్రష్యా ఆస్ట్రియాలు కొంతచేరి, కొంత చేరక, ఉండెను. హాలిస్టైనులోని గ్రామ జర్మనుభాషకులగు ప్రజలపై నధికారముస్నందున, డెన్మార్కురాజుకూడ జర్మను సమ్మేళనమున చేరెను. లగ్జంబర్గులో చాలమంది ఫ్రెంచి భాషికులు; దానిపాలకుడు నెదర్లాండ్సురాజుగుచుండినను, దానిని జర్మనుసమ్మేళనమున చేర్చిరి.

జర్మనుభాషను మాటాడువారు తమభాషను జర్మను సారస్వతమునకు నాధారపరచుకొనువారును, ఇటాలియనుభాష మాటాడువారు అందలి భావములు గ్రహించువారును, స్లావొనిక్ భాష మాటాడువారు అభిప్రాయముల బొందువారును, ఇట్లు ఎవరికి వారు తమ భాషా పద్ధతుల ప్రకారము ఆ భాష సాహిత్యములోనే తమ స్వవిషయముల నడుపుకొనిన జాల చక్కగనుండును; ఇతరుల కుపయోగ మగును; సాధ్యమైనంతవరకు బాధలు లేకుండును. ఈముఖ్యసూత్రమును మరచిరి. జర్మనుల అప్పటి జాతీయగీతము జర్మను మాటాడు ప్రదేశమంతయు జర్మనీదేశమే అను భావమును బోధించెను; అది సహజముగ సర్వజనాంగీకృతమయ్యెను.

నెదర్లండ్సు రాజ్యములోని ఫ్రెంచి మాట్లాడు బెల్జియనులు ఫ్రెంచివిప్లవముచే ప్రేరితులై, 1830 లో డచ్చి వారి కెదురుతిరిగిరి. మిగిలిన రాజ్యములన్నియు, వీరు ప్రజాతంత్ర రాజ్యము స్థాపించెదరను భీతిచేతనో, లేక ఫ్రెంచి దేశములో జేరిపోవుదురేమో యనుభయముచేతనో, జోక్యముగల్పించుకొని, సాక్సెకోబర్గుగోథాకు జెందిన 1 వ 'లియొపోల్డు'ను బెల్జియనులకు రాజుగా నేర్పరచిరి. 1830 లో ఇటలీ జర్మనీలలో తిరుగుబాట్లు జరిగెను; కాని నిరుపయోగములయ్యెను. రష్యాక్రింది పోలండులో తీవ్రక్రాంతిగలిగి, రాజధానియగు 'వార్సా'లో రిపబ్లిక్ అనగా ప్రజాతంత్ర రాజ్యమేర్పడి, 1825 లో అలెగ్జాండరు తరువాత రష్యాజారు అయిన 'నికొలసు' నొక యోడాది యెదిర్చెను; ఆతడు దాని నతిక్రౌర్యదౌర్జన్యములతో నణచివేసెను. పోలండులో పోలిషుభాషను బహిష్కరించి, ఆచక్రవర్తి అచటి కాతలికుమతమునకు బదులు గ్రీకు పీఠము నాస్థానమతముగా జేసెను.

1821 లో గ్రీకులు తురుష్కులపై తిరుగబడి, ఆరేండ్లు మొండియుద్ధము జేసిరి. యూరపుప్రభుత్వము లందులో గల్పించుకొనకుండుట గొందరు రాజులు నిరసించిరి. అనేకులు వాలంటీరులుగా గ్రీకులకు దోడ్పడిరి.

చివరకు బ్రిటిషు ఫ్రెంచి రష్యారాజ్యములు గ్రీసుకు తోడ్పడెను; ఇంగ్లీషు ఫ్రెంచినావలు టర్కీనౌకలను 'నవరినో' గమొద్ద 1827 లో నశింపఁజేసెను. 'జారు' టర్కీలోనికి దాడివెడలెను. అంతట 1829 లో 'అడ్రియనోపిలు' సంధిప్రకారము గ్రీసు స్వాతంత్ర్యమొందెను. కాని ప్రజాతంత్రరాజ్య మేర్పడకుండ, బావేరియావాసియగు 'ఒటో' అను జర్మనురాజన్యునకు గ్రీసురాజత్వ మీయఁబడెను. ఇప్పటి రుమేనియా సర్వియాలకు సరిహద్దు డాన్యూబు ప్రాంతములకు క్రైస్తవాధికారు లేర్పఱుపబడిరి. ఈప్రదేశములనుండి తుర్కీని పూర్తిగా తొలగించులోగా నింకను గొంత రక్తపాతము కానుగనెను.

భౌతికజ్ఞానాభివృద్ధి.

17, 18,వ శతాబ్దములలోను 19 వ శతాబ్దపు మొదటను, యూరపురాజ్యములలో నీసంఘర్షణములు జరుగుచుండెను; 1648 లో జరిగిన 'వెస్టుఫేలియా' సంధి యేర్పాట్లు మారి, 1815 లో వియన్నా సంధి యేర్పడెను; చిత్రవిచిత్రమగు మార్పులు కలిగెను. సముద్రనావలమూలమున యూరపియనులు ప్రపంచమంతటను ప్రబలులైరి. ఈలోగా యూరపియను లున్నచోట్లనెల్ల, క్రమముగా జ్ఞానాభివృద్ధియు, ప్రపంచమునుగూర్చి నూతనభావములును, కలుగుచుండెను.

17,18,వ శతాబ్దముల రాజకీయజీవితములో నంతగా ప్రత్యక్షమగు మార్పు కలుగలేదు; సామాన్యజనులలోగూడ నప్పుడు విశేషభావోద్రేకము కలుగలేదు; దీనిఫలితము 19 వ శతాబ్దపు ఉత్తరార్థమందే పూర్తిగా కనబడెను. గ్రీసులోవలె యూరపులోను స్వతంత్రవ్యక్తులే పరీక్షల జేసిరి; విశ్వవిద్యాలయములుగూడ గొంతసహాయకములైనను, మొత్తముమీద నీతత్వవిజ్ఞానాభివృద్ధి శ్రీమంతులగు కొందరు స్వతంత్రవ్యక్తులవల్లనే కలిగెను. ఇట్లు ఇతరద్రవ్యముపై ఆధారపడి, స్వేచ్ఛాభావముతో జరిగిం

పని పరిశోధనము స్వతంత్రముగా నుండక, జరుగుచు నూతనావిష్కారములన్ని ననుసరించుచుండెను.

1662 లో, 'రాయలుసొసైటీ' † ఏర్పడెను; బేకను 'న్యూ అట్లాంటిసు' గ్రంథములోని భావముల సిద్ధింపజేయ యత్నించెను. క్రీ.శ. 17, 18, వ శతాబ్దములందు పదార్థచలనముల గూర్చిన ముఖ్యజ్ఞానము హెచ్చెను. గణితశాస్త్రముకూడ చాల వృద్ధినొందెను. గెలీలియో నిర్మించిన సూక్ష్మదర్శిని, దూరదర్శిని యంత్రముల సహాయమున, వస్తుపరీక్ష, ప్రకృతిపరిశోధనము, శరీరాంగనిర్మాణపరీక్షయు, చక్కగా వృద్ధియాయెను. మొదట ఇటాలీలో సూచింపబడి లియొనార్డో డావిన్సి (1452-1519) ఆరంభించిన భూతత్వశాస్త్రమప్పుడు పునరుత్పన్నమాయెను; అందుచే, శిలాధాతువులం దిమిడియున్న పూర్వయుగములోని రహస్యములు విదితము కాజొచ్చెను.

పదార్థవిజ్ఞానాభివృద్ధిచే లోహతత్వజ్ఞానమును వృద్ధిగాంచెను. అందుచే ద్రవ్యముగు నూతన లోహాదిపదార్థ

† లండనులోని, ముఖ్యవైజ్ఞానిక సంఘము. ప్రసిద్ధులగు నూతనావిష్కరణదక్షులు అనేక వైజ్ఞానికులు ఇందు సభ్యులు. మన దేశీయులలో జగదీశచంద్రబోసు, మేఘనాథశాహా, చంద్రశేఖర రామను గార్లు ముగ్గురు ఇందు 'ఫెల్లో'లు.

ములు విశేషముగ నాడుట సాధ్యమయ్యెను; వాటిచే ప్రత్యక్షోపయోగము నిచ్చు నూతనావిష్కరణములు గలిగెను. క్రొత్తరకముల పెద్దయంత్రసామగ్రి చేయబడి, అంతు మూలమున వస్తువులు సమృద్ధిగా తయారు కా నారంభించెను; అందుచే పరిశ్రమలందు గొప్పమార్పు కలుగ జొచ్చెను.

'ఇంజిన్' అనబడు ఆవిరియంత్రమును 'వాట్టు' కనిపెట్టెను; దానిని 1804 లో 'ట్రెవితిక్కు' బండ్ల కుపయోగించి, ఆవిరిబండ్ల నారంభించెను. 1825 లో మొట్ట మొదటి రైలుమార్గము (ఇంగ్లండులోని) స్టాక్టను డార్లింగ్టనుల మధ్య నేర్పడెను. స్టెఫెన్సను 'రాకెటు' అను పేరుతో నడిపిన 13 టన్నుల రైలుబండికి, గంటకు 44 మైళ్ల వేగమువచ్చెను. 1830 నుండి ఆయోమార్గములు వృద్ధియై, యూరపు అంతటను ఆశతాబ్దపుమధ్యకే యినుపదారులల్లుకొనెను.

భూమిపై శీఘ్రయాన మేర్పడుటచే, మానవుల స్థిరజీవనములోను హఠాత్తుగా మార్పుకలిగెను. రష్యాలో తన కాపదగలిగినమీదట, నెపోలియను 1812 లో అచటి 'విల్నా'పురమునుండి ఫ్రాంసులో పారిసు చేరుటకు 13 రోజులు పట్టెను; ఈ 1400 మైళ్లు అప్పటిసదుపాయములన్నిటి

త్రోను సగటున గంటకు 8 మైళ్ళ చొప్పున మాత్రమే వెళ్ళగల్గెను; మామూలు యాత్రికులకు దానికి రెండింతల కాలముపట్టియుండెను. పూర్వము క్రీ. శ. మొదటిశతాబ్దిలో రోముగాలులమధ్య ప్రయాణమునకు నింతేకాలము పట్టుచుండెను.

రైలుబండ్లవలనను ఈపరిస్థితి అంతయుమారెను; ఆదూరమే 2 రోజులలోగా సామాన్యులుకూడ నిప్పుడు వెళ్లుట కనువైనది. అనగా యూరపులోని దూరము పదియవవంతుకు తగ్గిపోయినది. అందుచే సంతకుపూర్వము పాలన కందుబాటులోనుండని యనేకదూరదేశములగూడ పాలించుట సుసాధ్యమయ్యెను. దాని పూర్ణఫలిత మింకను గ్రహింపబడ రాక, యూరపువారిరాజ్యముల సరిహద్దులింకను గుఱ్ఱపుబండ్ల ప్రయాణపుకాలముకే సందర్భముగా నుండునట్లేర్పడియున్నవి. కాని అమెరికాలో సద్యఃఫలము కలిగెను; సంయుక్తరాజ్యపు అతిదూరములగు పశ్చిమరాష్ట్రములన్నియు రాజధానియగు వాషింగ్టను పురముకు రైలుమార్గముద్వారా కలిపివేయబడినవి; అంతకుము న్నేర్పడని సంఘీభావ మిందుచే నేర్పడెను.

పొగయోడ లప్పటికే ఆరంభమాయెను. 1802 లో స్కాట్లండులోని క్లైడునదికాలువలో 'చార్లోటీ డండసు' అను పొగయోడ యుండెను. 1807 లో, 'ఫుల్టను' అను అమెరికావాడు బ్రిటిషు ఇంజనుతో 'క్లెర్మంట్' అను పొగయోడను న్యూయార్కుకు పైగా హడ్సనునదిలో తయారు చేసెను. మొదటిసముద్రపుస్టీమరు న్యూయార్కు నుండి 'ఫిలడల్ఫియా'కు వెళ్లెను. అదియు అమెరికనులదే. ఆవిరి యంత్రములతో అట్లాంటికు మహాసముద్రమును దాటిన మొదటిస్టీమరగు 'సావన్నా' (1819) కూడ అమెరికనులదే. దీనికి తెరచాపలుకూడ నుండెను. ఇవియన్నియు కర్రచక్రములుగల పడవలు; కర్రచుక్కాని చక్రములతో నడుపబడు నౌకలు విశాలసముద్రముపై పయనముచేయుటకు వీలులేకుండెను; ఆచుక్కాని చక్రములు సులభముగ విరిగిపోవును; కొంతకాలమునకు మర పొగయోడలు బయలుదేరెను. ఈమరను లాభకరముగ జేయుటకు చాల చిక్కులు దాటవలసివచ్చెను. 19 వ శతాబ్దిమధ్యమునగాని, సముద్రముపై పొగయోడల మోతశక్తి చాపయోడల శక్తిని మించకపోయెను. అటుతరువాత నౌకాయానము వేగముగ వృద్ధినొంది సుకరమయ్యెను. అంతట తాము ఫలానాదినమునకు గమ్యస్థానము జేరుదుమనునమ్మిక నౌకా

యాత్రికుల కేర్పడెను. [illegible] మనుష్య ప్రయాణ మత్యంత [illegible] తెను; అందుకు [illegible] చేరుట నత్యంత [illegible] శీఘ్రము నయ్యెను.

1910 [illegible] ఫలానిగంటకు [illegible]

నేలపైనను, నీటిపైనను [illegible] లత్యభివృద్ధి యగుచుండ [illegible] మొదలగు మహా నీయులు [illegible] విద్యుచ్ఛక్తి, దాని పరిణామములు, [illegible] మానవుల అన్యోన్య సంసర్గము కొరకు విచిత్ర [illegible] నముగూడ కల్పించెను. ఎలక్ట్రిసిటీ (విద్యుచ్ఛక్తి) మూలమునసే టెలిగ్రాఫు అనబడు తంతివార్తాపద్ధతి, 1835 లో అమలుకు వచ్చెను. ఫ్రాన్సుకు ఇంగ్లండుకు మొట్టమొదటి కేబిలులు, అనగా జలాంతర్గత తంతులు, 1851 లో స్థాపింపబడెను. కొలదిసంవత్సరములకే తంతివార్తాపద్ధతి నాగరికలోకమంతయు వ్యాపించెను. అంతకుమునుపు ఒక ప్రక్కనుండి మరియొకవైపుకు మందముగా బోవలసినవార్త లిందుచే

ప్రపంచమంతట నించుమించుగా నొకేమారుగ వెల్లడికా జొచ్చెను.

ఈ ఆవిరియంత్రపు పొగబండ్లు, తంతివార్తలు, 19 వ శతాబ్దమధ్యమునాటికి ప్రజ కత్యద్భుతము విస్మయకరము అని తోచెను; కాని యవి మోటువగు ప్రారంభ ఫలితములే; వుటం దింకను చాల వృద్ధినొంద నుండెను. పూర్వకాలము లన్నిటికంటె నిప్పుడు వృత్తివిద్యల జ్ఞానము, కౌశలము, అతిశీఘ్రముముగ వృద్ధినొందెను. అనుదినజీవితమందు మొదట సంతగా కాన్పింపకున్నను, మొత్తము మీద మానవునికి చాల ముఖ్యమగు అనేక నిర్మాణవస్తువులు క్రమముగా మనకు వశపడినవి. 18 వ శతాబ్దపు మధ్యకు పూర్వమే కర్రబొగ్గులమూలమున మిశ్రమగు లోహపుపొడినుండి యినుము శుద్ధిచేసి, చిన్నముక్కలుగా తయారుచేసి, సమ్మెట మూలమున అనేక రూపములుగా తయారు చేయుచుండిరి. పనివారలకు, శిల్పులకు, ఇది చాల ముఖ్యము. ఒక్కొక్క పనివాని బుద్ధిచాతుర్యముల బట్టి, వస్తువులందు మంచి యేర్పడుచుండెను. 16 వ శతాబ్దమున, ఆపద్ధతిని రెండుమూడు టన్నులకన్న నెక్కువ ఉక్కు నొకమారు తయారుచేయ వీలులేకుండెను. (అందుచే ఫిరంగుల పరిమాణము మితమై, తక్కువగానుండెను.)

'కోకు' అను ద్రవ్యమును [illegible] వేడి పుట్టింపగల [illegible]. 18 వ శతాబ్దిని, 1728 వరకు ఇనుప రేకులును, 1783 వరకు కడ్డీలు ఊచలు తయారుచేసిరి. [illegible] 1838 లో నుపయోగమునకు [illegible].

ప్రాచీనకాలమున [illegible] హీనస్థితియందుండుటచే, [illegible] విరివిగ నుపయోగించ వీలుకలుగలేదు. ఇనుప రేకులు [illegible] పూర్వ మావిరియంత్రములేదు; [illegible] మోటయంత్రమునుగూడ [illegible]. [illegible] కాప్రాచీనయంత్రములు [illegible] యినుపముద్దలుగ [illegible]. [illegible] మును బట్టి, అప్పటి [illegible]. 1856 [illegible] మేర్ పద్ధతి అమలులోనికి వచ్చెను. 1864 లో [illegible] యినుము ఉక్కు కరగించి [illegible], [illegible] పరిమాణముల ఉక్కు పోతపోయుటకు [illegible] కొలిమిపద్ధతిఏర్పడెను. ఇప్పుడు, [illegible] విద్యుచ్ఛక్తిచే [illegible] కొలిములలో [illegible] ఉక్కు కరగించి, పొంగింపవచ్చును. ఇనుమును ఉక్కుముద్దలను వశముచేసుకొని, ఇచ్చవచ్చు ఆకారము

లతో కావలసినంత గట్టిగా చేయవచ్చును; అట్టిశక్తి అంతకు బూర్వమెన్నడును లేదు. ఇనుపదారులు మొదటి యింజినులు లోహపరిశ్రమాభివృద్ధికి ప్రారంభదశలే. కొద్దికాలముకే యినుప ఉక్కుస్టీమర్లు, బ్రహ్మాండమైన వంతెనలు, వివిధముగు పెద్ద ఉక్కుయంత్రములు, తయారయ్యెను. మొదట బెదురుచు ఇళ్లను సన్నగానే కట్టిరి; అది పొరబాటని, అంతకన్న విశాలముగ సౌఖ్యకరముగ గట్టవచ్చునని, తరువాత మనుష్యులు గ్రహించిరి.

19 వ శతాబ్దికి బూర్వము ప్రపంచమున 2000 టన్నులకన్న హెచ్చు మోయునావలు లేవు; ఇప్పుడేబది వేలటన్నుల మహానావలుగూడ వింతగ లేవు. ఈయభివృద్ధి పరిమాణమునమాత్రమేఅని కొందరందురు;కాని అదితప్పు. ఇప్పటి మహానావలును, ఉక్కుప్రాసాదములును,పూర్వపు వాటికన్న పెద్దవగుటయేకాదు; వాటిపద్ధతియే వేరు; ఇవి ఎక్కువ సూక్ష్మమై దృఢతరమైన వస్తువులతో తేలికగాను గట్టిగాను నిర్మింపబడి, పూర్వపుపద్ధతిని గాక, ఎక్కువ యుక్తితో క్లిష్టముగ తయారుచేయబడుచున్నవి. పూర్వపుఇండ్లు ఓడలు అప్పటి వస్తుసామగ్రినిబట్టి నిర్మింపబడెను. ఇప్పుడు వస్తురచన నరులకు స్వాధీనమైనది; ఆవస్తుపరికరములు మన యిష్టావసరముల ప్రకారము యథేచ్ఛగ

మార్చుకొని, వాడుచున్నాము. గనులనుండి-గనుల గోతుల నుండి బొగ్గు యినుపముక్క యినుకతీసి, వాటిని బాగుచేసి కరగించి, పోతపోసి, తుదకు మహాభవనములపై, 6 వం దల అడుగుల పొడుగున తవితళిలోను ఊర్ధ్వ అధఃపువస్తువు లుగా అమర్చుట అద్భుతముకాదా ?

లోహావస్తువ్యాసనందర్భమున ఊర్ధ్వ నుదహరించి తిమి. రాగి, తగరము, అల్యూమినియ నిక్కలు మొదలగు క్రొత్తలోహములు కనుగొను నిదిపే. రకరకముల అద్దములు శిలలు సున్నము మొదలైన అన్నిభౌతికద్రవ్యములు రం గులు నేతవస్తువులు ఇప్పటికి సగునికి వశపైనవి. కాని యివి యన్నియు ప్రాగంభ స్థలము లే. మనకు శక్తియున్నను దాని నెట్లు వాడవలెనో, యింకను తెలియుటలేదు. వెనుకటి వైజ్ఞానిక శకలో మనము మొదట జేసిన వస్తువులు చాల అవకతవకగా మొరటుగా తయారైనవి; ఇప్పటి అనంత పరికరములతో వస్తువుల నందముగాను అనుకూలముగాను చేయుట కిపుడే ఆరంభమగుచున్నది.

ఇట్లు, భౌతికయంత్రాభివృద్ధితోబాటు, విద్యుచ్ఛక్తి విజ్ఞానముకూడ వృద్ధిపొనది. ఈపరిశోధన ఫలితములు గత శతాబ్ది మొనభైలలో జనసామాన్యముకు తెలియ మొదలిడెను. అంతట హాఠాత్తుగా విద్యుద్దీపములు, విద్యు

చ్ఛకటములు ఆరంభించి, భౌతికబలము కాంత్యుష్ణములు గాను, ఆకర్షణశక్తి భౌతికబలముగాను, గొట్టములో నీరువలె, రాగితీగమీఁద బహిరంగముగ నడుపబడుచున్నది.

ఈవిజ్ఞానాభివృద్ధికి మొదట బ్రిటిషు ఫ్రెంచివారలు అగ్రేసరులైరి. కాని, నెపోలియను చర్యలచే విధేయత నేర్చుకొనిన జర్మనులు వైజ్ఞానిక పరిశోధనమందు చాల అభినివేశయుతులైరి; అందరిని మించిపోయిరి. బ్రిటిషు విజ్ఞానావిష్కరణములు కళాశాలలకు సంబంధించని స్వతంత్ర ప్రాచి బ్రిటిషుల కృషిచే గల్గినవి.

ఆకాలమున బ్రిటిషు విశ్వవిద్యాలయములు విజ్ఞానవిషయమున వెనుకబడుచు, లాటిను గ్రీకు మహాకావ్యముల వల్లెవేయు పండితుల అహంభావపద్ధతి నవలంబించెను. ఫ్రెంచి విద్యలోఁగూడ జెసూయిటు శాఖీయులపద్ధతిని, ప్రాచీనమహాకావ్యముల పఠనమే ముఖ్యముగా నుండెను. చాలమందిని పరిశోధనదక్షముగా నేర్పరచుట, బ్రిటిషు ఫ్రెంచివారికన్న, జర్మనులే ముందారంభించిరి. పరిశోధనావకాశముల దృష్టిని జూచిన నీదశముకూడ చాల చిన్నదే. ఈపరిశోధనల మూలమున బ్రిటను ఫ్రాంసు దేశములు లోకమందెల్ల హెచ్చుధనికములు బలీయములు అగుచుండినను, అందుచే శాస్త్రీయపరిశోధకులకు నూతన

వస్తుసృష్టి నొనరించువా[illegible] [illegible] [illegible] [illegible] [illegible]
సత్యాన్వేషణపరులగు [illegible] [illegible] [illegible]
లంతగా నుండవు. [illegible] [illegible] [illegible] [illegible]
మూలమున ధనము [illegible] [illegible] [illegible]
వారి పరిశోధనలవలన [illegible] [illegible] [illegible]
ధనము జేరదియు [illegible] [illegible] [illegible]
లోని [illegible] పరిశోధనవల్లను [illegible] [illegible]
కోటీశ్వరులైన [illegible] [illegible] [illegible]
పరిశోధకులు తిండిలేక [illegible] [illegible] [illegible]
కుండెడివారు. కాని [illegible] [illegible] [illegible]
స్వార్థాదముల [illegible] [illegible] [illegible]
వేయుటమాత్రము లేదు [illegible] [illegible]
నేర్పరులగు [illegible] [illegible] [illegible]
పరిశోధకులను [illegible] [illegible] [illegible]

ఈవిషయమున [illegible] [illegible] [illegible] నూతన విద్యావిషయ[illegible] [illegible] [illegible] దానిని వృద్ధిజేసిరి. [illegible] [illegible] [illegible] వర్తకులు [illegible] [illegible] [illegible] వైజ్ఞానికులకు ప్రోత్సాహమిచ్చి, [illegible] ఇతరులకన్న సర్వ[illegible] [illegible] చేయుచు, దానివలన [illegible] ఫలముల నొందిరి. అందుచే 19 వ శతాబ్దపు [illegible]

మునకు, ఆ యా విజ్ఞానశాఖలలో జరుగు నవీనపరిశోధనల నెరుగవలెనన్న ప్రతివిజ్ఞానికుడును జర్మనుభాష నేర్చుకొను అవసరము కలిగెను. విజ్ఞానశాఖలలో గొన్నిటిలో, విశేషించి రసాయనశాస్త్రములో, తమ పాశ్చాత్యసోదరులందరికన్న జర్మనులు హెచ్చుజ్ఞానము నార్జించిరి. ఆరు, ఏడవదశకములలో ఇట్లు జరిగిన విజ్ఞానికకృషి ఫలితములు జర్మనువారికి 8 వ దశకము తరువాత అనుభవమునకు వచ్చెను; అందుచే జర్మనులు పరిశ్రమలలోను వృత్తివిద్యలందును యంత్రనిర్మాణచాతుర్యమందును, క్రమముగా బ్రిటిషువారిని ఫ్రెంచివారిని మించిపోయిరి.

ఇంతేకాక, 8 వ దశకమున ఆవిరిశక్తికి బదులుగా సులభముగ కాలు పెట్రోలువంటి పదార్థములనుండి వచ్చు ఒక వ్యాపకశక్తితో నడుపు (మోటారు ఇంజను అను) కొత్తయంత్రములు ఏర్పడెను. అంతట నూతనయుగము మొదలిడెను. అందుచే, తేలికవై విశేషలాభకరమైన నూతనయంత్రముల మోటారుబండ్ల కుపయోగించిరి. చిరకాలముక్రిందనే సాధ్యమని యెంచిన ఆకాశయానము నిమిత్తము ఈలఘు తీవ్రయంత్రముల సహాయమున విమానముల నిర్మించిరి. వాషింగ్టనులోని స్మిత్సోనియాను సంస్థకు చెందిన 'లాంగ్లే'గారు మానవుని మోయలేకున్నను గాలిలో నెగిరెడియంత్రము నొకదానిని 1897లో గనిపెట్టెను.

1909 నాటికి [illegible] వినా[illegible] [illegible], మూ[illegible] [illegible] యాణముల కనునయ్యెను. [illegible] [illegible] రోడ్లులు ఏర్పడినదిరాదని, [illegible] [illegible] కొంత విరామము కలిగి[illegible]; [illegible] [illegible] రాగనే ప్రపంచమం[illegible] [illegible] కింకనుఅతిశీఘ్రముగ [illegible]. 18 [illegible] లండనునుండి [illegible] [illegible] ను. బ్రిటిషు [illegible] లండనునుండి (ఆస్ట్రేలియా[illegible]) [illegible], [illegible] (క[illegible] భాగపు దూరమును) [illegible] ఆ [illegible] దినముల[illegible] [illegible] 1918 [illegible] తెలియబరచిః. †

ఒక [illegible] [illegible] ము తగ్గించుట[illegible] [illegible] దలపంచెను. మా నుషశక్తి[illegible] [illegible] [illegible] సూ[illegible] నము. ఇట్లు 19 వ శతా[illegible] వ్యవసాయశాస్త్రము, కృషిరసాయనపు వి[illegible], [illegible] [illegible] అభివృద్ధిజెంది [illegible] [illegible] [illegible]

† ఇటీవల జరిగిః [illegible] [illegible] [illegible] [illegible] లలోగాజే విమానములైన [illegible].

శాస్త్రీయమగు మెరుగులు వాడుటచే 17 వ శతాబ్దపు పంటలకు 4 రెట్లు 5 రెట్లు పంటను పండింపగలుగుచున్నారు. వైద్యవిజ్ఞానమున నింకను విశేషమగు అభివృద్ధి కలిగెను. మానవుని జీవితపరిమాణము ఎక్కువయినది, దైనిక కార్యములందు పనిశక్తి యధికమయ్యె, రోగబాధయు అందుచే జీవనాశమును తగ్గిపోయెను.

మొత్తముమీద మానవజీవితమునందు గలిగిన యీ మార్పులచే లోకమునందొక నూతనశకమేర్పడినది. రమారమి ఒక శతాబ్దములోనే, యంత్రసాధనము లందింతటి మార్పుకల్గినది. మానవునియార్థికావశ్యకముల విషయమున ప్రాచీనశిలాయుగమునాటినుండి వ్యవసాయదినములవరకు గల మధ్యకాలమునను, లేక యప్పటినుండి పెపీకాలము నుండి (18 వ శతాబ్దపు ఆంగ్లరాజగు) మూడవజార్జి వరకు గల పరిమితిలో కంటె, యీస్వల్పకాలమున నధికాభివృద్ధి కలిగెను. మనుష్యుల కావశ్యకవస్తువులలో చాల పరిణామముకలిగి బ్రహ్మాండమగు యాంత్రికనిర్మాణ మేర్పడెను. అందునుబట్టి మన ఆర్థికసాంఘికరాజకీయ పద్ధతులన్నియును చాల మార్పుజెందెను. యంత్రనిర్మాణ పరివర్తనమట్లు వృద్ధిజెందువరకు, అట్టిమార్పులు గలుగలేదు; ఇప్పుడింకను ఆరంభదశలో నున్నవి.

పారిశ్రామిక పరివర్తనము.

ఆదిమనగుల కాలమునను వ్యవసాయము లోహోత్పత్తివలె, ఇప్పుడు విజ్ఞానాభివృద్ధిచే నేర్పడిన క్రొత్త యంత్ర సాధనములు మానవులకు నూతనానుభవము నిచ్చెను. ఇటియు, పారిశ్రామిక పరిణామమును, అనగా పూర్వమునుండి క్రమముగా కలుగుచున్న ఆర్థికసాంఘిక స్థితుల మార్పును, ఒకటే అని చారిత్రకు లనేకులు పొరబడుదురు. ఏకకాలముందే పరస్పరసహాయముతో, నీరెండును వృద్ధియగుచున్నను, నిజముగ నివి విభిన్నములు. నేలబాగు ఆవిరి నూతనయంత్రములు లేకపోయినను, ఒకరీతి పారిశ్రామిక పరివర్తనము కలిగియేయుండును. ఆ స్థితిలో, రోమక రిపబ్లికుకాలమందువలె, స్వతంత్ర కర్షకుల భూములుపోవుట, జట్టు కూలీలచే పనులుచేయించుట, పెద్దకమతములు, పెట్టుబడిదారులగు పుంజీపతులేర్పడుట, ఆర్థికహాని, ఈకాలమునగూడ కలిగియుండును. ఆవిరియంత్రములు రాకముందే ఫాక్టరీ పద్ధతి ప్రారంభించెను. అది యంత్రములవలనగాక పనుల విభజనచే గలిగెను. పారిశ్రామిక కార్యములకై జలచక్రములుగూడ రాకముందే, టోపీలు అట్టలుపెట్టెలు కర్రసామానులు

రంగుపటములు గ్రంథచిత్రములు మొదలగు వానిని సమ స్థలగు ప్రత్యేకకూలీలు చేయుచుండిరి. అగస్టసుకాలమున రోమములో కూడ ఫాక్టరీలుండెను. పుస్తకనుకాణములలో వరుసగా లేఖకులనుంచి వారిచే నకళ్ళు వ్రాయించుచుం డిరి. 17 వ శతాబ్దములో బీదజనుల గుంపులుగా జేర్చి, వారిచే కూలిపనుల జేయించుచుండినట్లుల శాస్త్రగ్రంథ ముల వలనను శ్లిట్లింగు రాజకీయ కరపత్రముల మూలము నను తెలియును; దీనిసూచనలు 1516 లోనే మూరు నొక్క 'ఉటోపియా'లో గూడ, గన్పడును. ఈపరిణా మము సాంఘికమే కాని యాంత్రికముగాదు.

18 వ శతాబ్దపు మధ్యకాలమువరకు, పశ్చిమయూ రపుసాంఘికార్థికస్థితి క్రీస్తుపూర్వపు మూడుశతాబ్దముల లోను రోమకరాజ్యపుగతిసే, యుండెను. కాని యూరపు లోని రాజకీయవిభేదములు, రాజత్వపద్ధతిపై తిరుగుబాట్లు ప్రజాసామాన్యపుపట్టుదల, కొంతవరకు పశ్చిమయూరపి యనులు యంత్రముల నేర్పఱ్చుటగూడ, ఆపరిణామము లను నూతనమార్గముల బట్టించెను. క్రైస్తవమతముచే సంఘీభావబుద్ధి యూరపియనులలో విశేషముగ వ్యాపిం చినను, రాజకీయశక్తి జనులలో కేంద్రీకృతము కాలేదు. అందుచే ద్రవ్యబలాభిలాషులు కూలీలచేతను బానిసలచేత

ను పనిచేయించుటకుమాని, యంత్రశక్తిచే ద్రవ్యమార్జింపదల పెట్టిరి; అప్పటి ఆంగ్లేయసాంఘిక రాజకీయపారిశ్రామిక ఫలితములతో సమిత్రము లేకుండ, జనులు నూతనయంత్రముల గనిపెట్టిరి; పారిశ్రామికపరివర్తనము మాత్రము యంత్రపరివర్తనముచే జనుల ప్రగతులందు సంతతము గలుగుచుండిన భేదముల ననుసరించి ఇతరచర్యలవలె నడుచుచుండెను. ఇట్లు, రోమకరాజ్యకాలమున శ్రీమంతులింకను ఐశ్వర్యవంతులై, చిన్న వ్యవసాయదారులును, వ్యాపారస్థులును క్షీణించిపోయినట్లు 18, 19, శతాబ్దములందును ద్రవ్యము పుంజీపతులు అనగా శ్రీమంతుల హస్తగతమయ్యెను. ఈరెంటికి గల భేదము ఉత్పత్తిపద్ధతిలోమాత్రమే గలదు. ప్రాచీనకాలపు ఉత్పత్తిశక్తికి అజ్ఞానులు పరాధీనులు నగు జనుల భుజబలమే ఆధారము; దీనికి బండ్లయెడ్లు గుఱ్ఱములుమాత్రము తోడగుచుండెను. బరువువస్తువుల మనుజుడే యెత్తవలెను; కోటలపాషాణములను నరులే శ్రమతో జితుకగొట్టుచుండిరి. పూర్వులు చాలవరకు శరీరశ్రమతోనే కార్యముల జేయుచుండిరి. ఆవిరి విద్యుచ్ఛక్తియంత్రముల గల్పించి వానిమూలమున నరుల స్వకాయకష్టము తగ్గింపవచ్చునని ఆకాలమున తోచలేదు. కాలువల త్రవ్వుటకును గొప్ప రాస్తాల వేయుటకును, ఆనకట్టుల గట్టుటకును,

జనులు పెద్దపెద్దజట్లుగా పనిచేయుచుండిరి; గనులపనివాండ్ర సంఖ్య చాల హెచ్చయ్యెను. కాని 19 వ శతాబ్దమున సౌకర్యములు వస్తుసామగ్రి యధికమైనకొలది, పరిస్థితులు మారెను. కేవల క్లేశకార్యములకు నరుల యవసరము పోయి, అట్టి పనుల మనుష్యులకన్న యంత్రములచే నెక్కువ చక్కగను సులభముగను, జేయింపజొచ్చిరి. అందుచే విచక్షణాయుతకార్యములకే అనగా మానవకార్యములకే నరులు కావలసివచ్చిరి. ప్రాచీననాగరికకాలమందు జనులు మందబుద్ధులు విధేయులునై శ్రమజీవనము జేయుచుండిరి. జనుల యోగక్షేమముల కిప్పు డట్టిశ్రమ యవసరము లేకపోయెను.

నూతన లోహపరిశ్రమలకేగాక, వ్యవసాయము గనులపనివంటి పూర్వపుపరిశ్రమలకుగూడ, ఈసూత్రము వర్తించును. దున్నుటకు, విత్తుటకు, కోతగోయుటకు కూలీలజట్లకు బదులు వేగముగలయంత్రములు సిద్ధమయ్యెను. రోమకనాగరకత చాకకూలీలపైనను బానిసలపైనను ఏర్పడెను. ఆధునికనాగరికత చౌకయగు యంత్రశక్తిచే నిర్మింపబడెను. ఈనూరేండ్లలోను భౌతికశక్తి వృద్ధియగుచుండ నరుల కూలి ప్రియమగుచున్నది. కొంతకాలము జనుల కూలియేచౌకగానుండుటచే, గనులలోనూత్రము యంత్రములు పనిచేయుట కొంతతర మాలస్యమాయెను.

ఈరీతిని పరిపాలనసంస్థలలగను ముఖ్యమగు మార్పు కలిగెను. దేహకష్టముచేసి పనిచేయు శ్రమజీవులసంఖ్య వృద్ధిపరచుటకు ప్రాచీనకాలపు శ్రీమంతులు ప్రభువులుయత్నించిరి. సామాన్యజనులందరు కేవలం శరీరశ్రమకన్న గొప్పకార్యములనే చేయుదగునని 19 వ శతాబ్దము గడచినకొలదిని బుద్ధిమంతులకు వ్యక్తమయ్యెను. పారిశ్రామికాభివృద్ధికొరకై సామాన్యజనుల విద్యావంతులుగ జేయుట యవసరమయ్యెను. ఆసియాలోని ముసల్మానుమతవ్యాప్తిగల స్థలములందువలె, యూరపులో క్రైస్తవమతము వ్యాపించుచోట్ల, ప్రజలలో విద్య లోలోన క్రమముగా వ్యాపించెను. మతజ్ఞానమునకై పవిత్రగ్రంథముల జదువుటయు, అందుకై విద్య వ్యాపించుటయు నవసరము. క్రైస్తవమతశాఖలవారు, తమమతపువారి సంఖ్య వృద్ధిచేయించుటకై, జనులలో విద్య వ్యాపింపజేసిరి. 19 వ శతాబ్దపు 3, 4 దశకములలో నానామతసిద్ధాంతములవారు యువకులలో తమమతస్థులధికులగుటకై, వేరువేరు విద్యాలయములను మతజాతీయపాఠశాలలను, బాలికలు ప్రాథమికవిద్యాలయములుగూడ నేర్పరచిరి. ఆ శతాబ్దపు ఉత్తరార్ధమున పాశ్చాత్యలోకమందు జనసామాన్యమున అతివేగముగ విద్య వ్యాపించెను; కులీనులగు శ్రీమంతులలో నంతవేగ

ముగ వ్యాపింపలేదు; అందుచే పైజాతికిని క్రిందిజాతికిని విద్యాజ్ఞానవిషయములం దిదివరలో నుండిన విశేషాంతరము పోయెను; అందరును సమానవగ్గిరి. సంఘస్థితికి సంబంధించినట్లున్నను, యాంత్రికపరివర్తన మీరీతిని జనులందరిలోను విద్యావ్యాప్తికి సాధనమాయెను.

రోమకరాజ్యపు ఆర్థికపరివర్తనము మనకు వ్యక్తమైనట్లు, అప్పటి సామాన్యజనుల కది సరిగా వ్యక్తము కాలేదు. కాని 19 వ శతాబ్దములో జరిగిన పారిశ్రామిక పరివర్తనముచే, సామాన్యజనులస్థితియు మారెను. వారు విద్యావంతులై విషయముల స్వయముగ చర్చింపగలిగిరి; సులభముగ ప్రయాణములు సేయుచు, పరిస్థితుల స్వయముగ జూడగలిగిరి. అందుచే, ఈపరివర్తనఫలితము సామాన్యులకును దెలియుచున్నది.*

---

*19 వ శతాబ్దపు ఆర్థికపరివర్తనముచేత వివిధఫలితములు కల్గినవి. మహాయంత్రముల మూలమున నరులకు బలువుపని తగ్గినది; కాని కార్మికులీమహాయంత్రముల కధీనులై, అందు తాము పనిముట్లవలె నగుచున్నారు. అందుద్యోగులే బుద్ధిని స్వతంత్రజ్ఞానమును నిర్మాణశక్తిని ఉపయోగింతురు. చిల్లరకార్మికులు మిల్ హాండ్స్, ఫ్యాక్టరీ హాండ్స్, అనగా వారి హస్తమే గాని మనస్సు హృదయము ప్రధానము కావు. వారిచర్య లొకేరీతి నుండును; అందు కళాచాతుర్య ముండదు; పనిలో స్వతంత్రత లేదు. కర్మాగారపద్ధతివలన పనివాండ్ర మనశ్శరీరముల ఆరో

గ్యము, నైతికస్థితి, పెనుము; భారతదేశమువంటి ఉష్ణదేశములం దాహారి యెక్కువ; మరియు, కార్మికులు ఆయంత్రయజమానులగు పుంజీపతులకు కేవలము పరాధీనులగుదురు. ఇదియంతయు పనిగలవారిస్థితి. ఈయంత్ర కర్మాగారములు విస్తరించుటచే చాలమందికి వృత్తిచ్ఛేదమగును. వేల కొలది జనులు చేయుదగుపనిని ఒకటే మహాయంత్రము చేసివేయును; ఆయంత్రమునకు కొద్దిమందిమాత్రము కార్మికులు కావలసియుందురు; అందుచే, యంత్రాలయస్థాపనచే చాలమంది ఇదివరలోని పనివాండ్రు నిరుద్యోగులు కాకతప్పదు. ఇదివరలో కొన్నిపాశ్చాత్యదేశములలో యంత్రాలయములు హెచ్చుగా వ్యాపించినను, అందు తమదేశమునకేగాక దాదాపు యితరదేశీయులందరకు సరుకుల నప్లయిచేయుటచే, తమ దేశము కవసరమగువానికన్న చాల హెచ్చుయంత్రముల నచ్చట పని చేయుచుండిరి; కనుక ఆదేశీయుల కందరికి పనులుండినవి. ఇతరదేశముల ధనమంతయు ఆ పారిశ్రామికదేశములకు బోవుచు, ఆపెట్టుబడిదార్లను శ్రీమంతుల జేసినది. ఆస్థితిలో వారు తమకార్మికుల కింతవరకు చాల హెచ్చుజీతముల నియ్యగల్గిరి. అయితే, అందుచే ఆవస్తువుల గొను ఈజిప్టు భారతదేశము చీనా మొదలగు ప్రాచీన సంపన్నదేశము లిప్పుడు ఆర్థికముగ పరాధీనములై, దరిద్రములైనవి; ఈజనులలో చాలమంది వృత్తిహీనులైరి. అనగా భారతదేశాదుల క్షీణింపజేసియే, పాశ్చాత్యదేశముల యంత్రపరిశ్రమలు, ఐశ్వర్యము, వృద్ధి కాగలిగెను. ఎల్లకాల మిట్లే యుండుట సహజముకాదు. అందుచే జపానీయులు, భారతీయులు, చీనులు, పారసీకులు, మొదలగు ప్రాచ్యదేశములవారు పాశ్చాత్యుల ధాటికి నిల్చుటకై, తాము మిల్లులను ఫాక్టరీలను నెలకొల్పదొడగిరి. ఈ వ్యాపార మీదేశములందు వృద్ధికాగనే, పాశ్చాత్యపరిశ్రమల దండయాత్ర తగ్గెను; ఆదేశములందలి కొన్ని పెచ్చుయంత్రములు నిల్చిపోయి, కొందరు కార్మికులు నిరుద్యోగులైరి. ప్రాచ్యదేశములందు పరిశ్రమలు

వృద్ధియైనకొలదిని, కేవల యంత్రపరిశ్రమలపై ఆధారపడు పశ్చిమదేశ ముల ప్రాబల్యము కొంతతగ్గి, వాటికి నష్టముకలిగితీరును; వస్త్రాదులకే గాక విస్తృత కోతలు మొదలగు వ్యవసాయకార్యములకును, అయోమ యములగు మహాయంత్రముల వాడుక మొదలిడిరి. అందుచే చాలమంది కర్షకులు పనిలేక మూలబడుచుండ, కొద్దిమంది గొప్ప పెట్టుబడిదార్లు మాత్ర మింకను శ్రీమంతులైరి; కేవల ద్రవ్యసంచయమే వారి యాదర్శ మగుచున్నది. యాంత్రికపరివర్తనమును పారిశ్రామికపరివర్తనమును విభి న్నము లనుమాట నిజమే; కాని మహాయంత్రములమూలమున పారిశ్రా మిక క్రాంతి చాలరెట్లు ఎక్కువతీవ్రమైపోయినది. పరిశ్రమల నాయకు లకు కార్మికులకు మధ్య విభేదము విపరీతముగ హెచ్చిపోయినది. మన దేశములందుగూడ మిల్లుబట్టలవలన కొద్దిమంది శ్రీమంతు లగుచున్నను, వారికన్న చాలరెట్లు యెక్కువమంది గ్రామజనులు వడకుట నేత ము న్నగు తమ వృత్తులుపోవుటచే నిరుద్యోగులై, నిరాహారులగుచున్నారు. ఇట్లే ఇటీవల ధాన్యపుమరలు పంచదార ఫ్యాక్టరీలు మున్నగునవి వ్యా పించినకొలది, ధాన్యపుదంపుడు బెల్లపువ్యాపారము ఇత్యాదులుక్షీణించి, వానిచే జీవించు లక్షలకొలది జనుల స్వతంత్రవృత్తులు పోయినవి. కోతలు వగైరా వ్యవసాయపుపనులకును అమెరికాలోవలె మహాయంత్ర ముల వాడుచో, ఇంకను చాల పరిణామము జరుగును. ఇప్పటికే గ్రామ జనులస్థితి దుర్భరముగా నున్నది. మన దేశములకన్న జనసంఖ్య తక్కు వగా ఉన్న ఆస్ట్రేలియా దక్షిణాఫ్రికా కెనడావంటిచోట అట్టి పద్ధ తులు ప్రస్తుతము ఆర్థికముగ లాభకారులే. కాని మనదేశమునమాత్రము, గ్రామములందలి నిత్యావసరముల కుండు గృహపరిశ్రమల నశింపజేసి, వానిస్థానమున బస్తీలలో మహాకర్మాగారముల వృద్ధిచేయుటచే, జనసా మాన్యమును మొత్తముమీద లాభముకన్న నష్టమే చాల అధికము. భారతదేశమందును చీనాలోను నిత్యావసరములకు పూర్తిగా పాశ్చాత్య

పద్ధతిని మహాయంత్రముల పద్ధతులు అమలుకు వచ్చినచో, ఈకొల్లకొలది జనులలో చాలమంది కిప్పుడున్నవృత్తులు పోయి, ఏకొద్దిమందియో భాగ్యవంతులగుదురు; మిగిలిన అంతమంది కార్మికులకు పనియిచ్చునన్ని ఫ్యాక్టరీల స్థాపించుచోటల, వానియన్నిటిలోను తయారగు వస్తువులను ఇతరదేశములందును చౌకధరకు పోటీగా అమ్మవలసియుండును. అప్పుడు పాశ్చాత్యుల పరిశ్రమలతో విపరీతమగుపోటీ జరిగి, వారిలో కల్లోలము కలుగకమానదు. పరిమితిలోను జనసంఖ్యలోనుగూడ మనకన్న చిన్నదగు జపానుదేశము ఈయాంత్రికనాగరకత సాధ్యముగ జేసికొని, పాశ్చాత్యులవలెనే తమజనులకు క్రొత్తగ వృత్తుల గల్పించుకొనుటకై పెద్దపెద్ద కర్మాగారముల నిర్మించి, తన ప్రభుత్వసహాయమున చవుకగా వస్తువుల దయారుచేసి, అమ్మకమునకై మన బజారులను కొంతవరకు ఇతరదేశములనుగూడ ఆవస్తువులతో నింపివేయుచున్నది. అందువలన ఇచటనే గాక పాశ్చాత్యులలో గూడ కోలాహలము కలుగుట తెలిసికొయున్నది. మరియు మనదేశజనులలో చాలమందికి ముఖ్యవృత్తియగు వ్యవసాయము ఒకప్పు దస్తిగమగుటవల్లను, సాలుకు కొద్దినెలలే పనియుండుటవల్లను, వ్యవసాయపు రైతులకుగూడ అందుకు సంబంధించి కొద్దిసొమ్ముతో స్వతంత్రముగ తమ గ్రామమందే పనిచేసికొన వీలగుసహాయవృత్తులు అవసరము. ధాన్యపుదంపు, నూలు వడుకుట, బట్టలనేత, బెల్లముచేయుట, వడ్రము, కమ్మరము, చెప్పులుకుట్టుట, ఇట్టిపరిశ్రములు ఇందు కన్నివిధముల దగియున్నవి. యాంత్రికపరిశ్రమలకు ప్రాముఖ్యమిచ్చుటచే గ్రామములలో కొల్లకొలది రైతులకీసహాయవృత్తులు లేకుండ నశించును. రైళ్లు విద్యుచ్ఛక్తి మున్నగు దేశమంతటికి సంబంధించు కొన్నింటికి మహాయంత్రము లవసరమే. కాని యిప్పటి పరిస్థితులు బట్టి అన్నింటికిని మహాయంత్రములనే దెచ్చిపెట్టుట అనుచితముగఁ దోఁచెదు.

ఆధునిక సాంఘిక రాజకీయ భావముల అభివృద్ధి.

ప్రాచీననాగరికుల సంస్థలు, ఆచారములు, రాజకీయ భావములు, కాలక్రమమున నెమ్మదిగా వృద్ధిపొందెను; ముందుగా నేవ్యక్తియు వాటి నేర్పర్చలేదు, కనిపెట్టలేదు. నరుల కౌమారదశ ప్రారంభమయిన క్రీ. పూ. 6 వ శతాబ్దమునమాత్రమే, నరులు తమ పరస్పరసంబంధమును గూర్చి ఆలోచించి, భావదాస్యమువీడి, ప్రాచీనవిశ్వాసములను చట్టములను పాలనపద్ధతిని మార్చుటకు మనఃపూర్వకముగ యత్నించిరి.

గ్రీసులోను అలెగ్జాండ్రియాలోను జ్ఞానోదయమైనసంగతిని, దాస్యపద్ధతి తగ్గిపోవుటను, మూర్ఖభావులు నిరంకుశప్రభుత్వములు ఈ జ్ఞానారంభమునకు విఘ్నము గలిగించిన సంగతిని, జెప్పియుంటిమి. యూరపు నావరించిన యీయంధకారము పోగొట్టదగు స్వతంత్రజ్ఞానకాంతి 15, 16 వ శతాబ్దములవరకు తిరుగ గలుగలేదు. యూరపువారి మనోవీథిని అరబ్బుల ఔత్సుక్యవాయువులును మంగోలుల జైత్రయాత్రాతరంగమును క్రమముగా శుభ్రముచేసిన సంగతిని సూచించితిమి. మొదట భౌతికజ్ఞానము భౌతికశక్తియు నే వృద్ధిఅయి, జనుల మానవత్వము స్వస్థత

జెందెను. నరుల పరస్పరసంబంధము, వ్యక్తిసంఘముల మనస్తత్వము, ఆర్థికతత్వము, సిటిజిన్షిప్పనగు అతిసూక్ష్మము, క్లిష్టము; సిటిజనులచే భావోద్రేకముగల్గును; కనుక, ఆవిష్కారము వేగముగ వ్యాప్తికాలేదు; చాల ఆటంకములు కల్గుచుండెను. నక్షత్రములగూర్చియు, అణువులగూర్చియు, వివిధవాదనలను జనులు శాంతముగ విందురు; గాని మన జీవితపద్ధతులగూర్చిన భావములు వినగనే, మనలో ప్రతివానికిని ఉద్రేకము గలుగును.

గ్రీసులో వస్తుతత్వమునుగూర్చి అరిస్టాటిలు పరిశోధనకు ముందే 'ప్లేటో' రాజ్యాలోచనలు చేసినట్లే, యూరపులోను ప్లేటో యొక్క 'రిపబ్లికు' 'లా' గ్రంథముల ననుకరించుచు, పునరుజ్జీవనకాలములో నూతనరాజకీయచర్చ లారంభించెను. ప్లేటో వలె 'సర్ థామస్ మూరు' వ్రాసిన 'యుటోపియా' గ్రంథపు ఫలితముగ, ఇంగ్లీషువారిలో బీదలగూర్చి ప్రయత్నము చేయబడెను. నేపిల్సువాసియగు 'కంపనెల్లా' రచించిన (సిటీఆఫ్ దిసన్) 'సౌరనగరమను' గ్రంథమిచ్చినను, విపరీతభావములు కలదైనందున నిష్ఫలమయ్యెను.

17 వ శతాబ్దాంతముకు సాంఘికరాజకీయశాస్త్రములగూర్చి, కొంతవాఙ్మయ మేర్పడెను. ఇంగ్లీషుప్రజా

స్వత్వవాదిపుత్రుడును ఆక్స్ఫర్డ్ విద్వాంసుడును రసాయనశాస్త్రవిద్వాంసుడునగు 'జాన్‌లాకు' యాచర్యారంభకులలో నొకడు; ప్రభుత్వము, సహిష్ణుత, విద్య, వీటినిగూర్చిన యితని గ్రంథములు సాంఘికపునర్నిర్మాణము భావ్యమని సూచించుచున్నవి. తరువాత ఫ్రాన్సులో 'మాంటెస్క్యూ' (1689—1775) అప్పటి మతసాంఘికరాజకీయ సంస్థలను తీవ్రముగవిమర్శించి, ఫ్రాన్సులోనినిరంకుశ ప్రభుత్వపు గౌరవముగూల్చెను. సాంఘికపునర్నిర్మాణపు యత్నముల నడ్డగించు దురభిప్రాయముల నాతడును 'లాకు'ను ప్రతిఘటించిరి.

18 వ శతాబ్దము తరువాత జనులు ధైర్యముగ స్వతంత్రవిమర్శన సాగించిరి. ముఖ్యముగా జెసూయిట్ల సమితినుండి తిరుగబడిన 'ఎన్‌సైక్లోపీడిస్టు'లను మేధావులు కొందరు 1766 లో నూతనభావనకారంభించిరి. వారితోబాటు ఆహారాదివస్తువుల తయారు సరఫరాల గూర్చి 'ఫిజియోక్రాటు'లను అర్థశాస్త్రజ్ఞులు కొందరు స్వతంత్ర చర్చజేసిరి. "కోడ్-ది-లా-నేచరు"కర్తయగు 'మొరిల్లీ' ఆస్తి వ్యక్తిగతమగు పద్ధతిని నిరసించి, సంఘమును సమిష్టి పద్ధతిని నిర్మింపవలెనని సూచించెను. సోషలిష్టులను పేర బరగు 19 వ శతాబ్దపు వివిధసిద్ధాంతములసాంఘికవాదుల కాతడే ప్రారంభకుడు.

సాంఘిక వాదమన నేమి? సాంఘిక వాదమనుదానికి నూరు వివరణములు, సాంఘిక వాదములలో వేయి శాఖలు, గలవు. సర్వజనోపయోగవస్తువుల ఆస్తిని వ్యవహరించుట యే సాంఘిక వాదసూత్రము. ఆ భావ మాయాకాలమం దేరీతిగానుండెనో ప్రస్తుతభావము లెట్టివిగనైనవో క్లుప్తముగ పరిశీలింతము. ఈనాడు చాలవరకు మనరాజకీయజీవితమంతయు సాంఘికవాదమువైపు ప్రగతియుతమై తిరుగుచున్నది.

వ్యక్తులకు మనుగడకై కలహింపవలసి యుండుటవలన ఆస్తిభావము కల్గెను. దానికి మానవత్వ మేర్పడుటకు చాలపూర్వమే మనుష్యపూర్వగామియగు మర్కటము ఆస్తిదారుగానుండెను. మృగములు ఆస్తిహక్కు గలవై యుండెను. శునకమున కెముకయు, ఆడుపులికి గుహయు, దుప్పికి తన మందయు, ఇవిస్పష్టముగ ఆస్తియే. సాంఘికశాస్త్రమున "ఆదిమసంఘసామ్యవ్యవస్థ" అను పద మర్థము లేనిది; ప్రాచీనశిలాయుగము నాటికుటుంబసమూహములోని శ్రేష్ఠుడు, తనభార్యలు, కుమార్తెలు, తనపరికరములు, తనకు వశమగు ప్రపంచమును, తనఆస్తియని దృఢముగా భావించెను. అన్యుడెవడేని తనపరిసరమునకు వచ్చినచో, వానితో యుద్ధముచేసి, వీలైనచో సంహరించుచుండెను. తరు

వాత యువకుల స్వాతంత్ర్యమును, ఇతరవంశములనుండి పట్టి యువకులు తెచ్చుకొనిన భార్యలు, నారిపరికరములు వారు వేటాడిన మృగములు, ఆయువకుల ఆస్తులుగా వృద్ధులంగీకరించుటచే, సంఘము వృద్ధిఆయెను. ఈసంగతి ఆట్కిన్సన్ "ప్రైమల్‌లా" (ఆదిమన్యాయము) గ్రంథమున వివరించెను. ఆ స్త్రియందాయామాన్యస్తుల హక్కులసమన్వయముకై రాజీయేర్పడుటచే, మానవసంఘము వృద్ధి జెందెను. అన్యజాతులతో సంఘర్షణము లేకుండుటకై, ప్రతితెగవారు రాజీపడుచుండిరి. కొండలు, అడవులు, నదులు, అందరివికాకతప్పదు. అందుచే నవి ప్రత్యేక వ్యక్తికి జెందవాయెను. ఎవనికివాడే అవితనది కావలెనని కోరును; కాని, అది దుస్సాధ్యము. ఈనాగరికజనుల కంటె, మృగములందును, ప్రాచీనమృగతుల్యులందును, స్వత్వమువిషయమై పట్టుదల అధికముగా నుండెను. మన హేతుజ్ఞానముకన్న సహజబుద్ధియందే ఆ స్తిభావముగాఢమైయున్నది.

నేటి అడవిజనులలోను విద్యావిహీనులలోను వ్యక్తి స్వామ్యముకు మితిలేదు. స్త్రీలు, బంధితులు, పట్టుబడిన వన్యమృగములు, వనమార్గములు, రాతిగనులు, ఒకటియననేల దేనికొరకైనను పోరాడి సాధించుకొనదలచుచో

అది వాని ఆ [illegible] [illegible] [illegible]
నంతఃకలహముల [illegible] [illegible] [illegible]
లోనికి వచ్చి, ఆ [illegible] [illegible]
సులభ విభాజనల [illegible] [illegible] అగ్ర
మించినవాడు దానిసంతేను [illegible] [illegible]
ఋణము చెల్లింపలేని [illegible] [illegible]
అనగా అతనిదాసు [illegible] [illegible]
తనహక్కుగా [illegible] [illegible] దాసులవలెనే
నచో నితరుల [illegible] [illegible] [illegible]
ఉచితముగనే తోచును. [illegible] [illegible]
బద్ధమగుట మంచిదని తోచును; [illegible]
హక్కును మితి [illegible] [illegible]
తాముపుట్టిన [illegible] [illegible] [illegible]
లో నుండుట [illegible] [illegible] [illegible]
నరులు కనిపెట్టిరి. [illegible] [illegible]
ముల వివరించుట కష్టము; [illegible] రాజ్యమును
గూర్చి వెనుక చెప్పిన [illegible] [illegible]
గుట సంఘములకు [illegible] [illegible]
నిరాకరింపవలసియుండునని, భూమి [illegible] [illegible]
కు మితిలేనిచో కష్టకారణమగునని, విశదమగును. [illegible]

లాను బ్రాబిలనువారు శాసనసలందు జనులస్వత్వమునకు తీవ్రమితిని అందుకు నిబంధనలను ఏర్పరచిరి. తుదకు వెను కటి అందరికన్న స్పష్టముగ "యేసుక్రీస్తు" ఆస్తియందు వ్యక్తి హక్కుపద్ధతి కూడదని సూచించెను. విశేష ద్రవ్యవంతులకు స్వర్గము వచ్చుటకన్న సూదితలకన్నములోనుండి ఒంటె దూరిపోవుట యెక్కువ సులభమని, ఆయన చెప్పెను. ఇట్లు ఇరువది ముప్పది శతాబ్దములనుండి ఆస్తియందు వ్యక్తుల హక్కులగూర్చి క్రమముగా విమర్శ జరుగుచునేయున్నది. క్రీస్తుతరువాత 19 శతాబ్దములకు క్రైస్తవమతబోధ జరిగిన దేశములంతటను నరులను ఆస్తిగా భావింపగూడదని విశదమయినది. ప్రతివాడును తనఆస్తిని తనయిష్టప్రకారము చేసికొనవచ్చు నను సిద్ధాంతము తక్కినఆస్తివిషయమున గూడ పూర్తిగా వర్తింపదని స్పష్టమయినది; కాని యీవిషయము 18 వ శతాబ్దముచివరను సందిగ్ధముగనే ఉండెను. రాజులును, ప్రభువులును, వ్యక్తుల ఆస్తులను హరించి నష్టపరచకుండ రక్షించుట అప్పటి జనుల ముఖ్యోద్దేశమై యుండెను.

ఇట్లు వ్యక్తులఆస్తిని పన్నులనుండి రక్షించుటకే ఫ్రెంచి విప్లవము కలిగెను. కాని ఆయుద్యమమున కలిగిన సర్వసమత్వసూత్రముచే, ఆస్తియందు వ్యక్తుల స్వామ్య

పద్ధతియే విమర్శపాలాయెను. జనులనేకులు నిలువనీడ తినుట కన్నములేక కష్టపడుచుండ, నిరుపేదలకన్నము బెట్టి స్థలము నియ్యనిచో, జనులందరు సమానులు స్వతంత్రులు అగుటెట్లు? ఇందుకుపరిష్కారముగ, ఆస్తినంతను అందరకు పంచిపెట్టవలెనని ఒక ముఖ్యరాజకీయకక్షు వారందురు. ఆస్తినంతను వృద్ధిచేసి సర్వజనీనముగా చేయవలెనని వారియభిప్రాయము; ఈ ఆదర్శముతోనే మరియొక పద్ధతివారగుకమ్యూనిస్టులనబడు సంఘస్వామ్యవాదులు,† (అనగా సామ్యవాదులు) అన్ని ఆస్తులందు వ్యక్తులకెట్టి హక్కులు లేకుండజేసి, ప్రజాసత్తాక ప్రభుత్వమే యావదాస్తికి హక్కుదారై యుండవలెనందురు.

ఒకేస్వాతంత్ర్యసౌఖ్యాదర్శములతో నొకపక్షము ఆస్తులహక్కుల దృఢపర్చవలెనని, రెండవవారు వ్యక్తుల హక్కుల నసలే తొలగింపవలెనని, తీర్మానించుట విచిత్రముగా దోచును. స్వత్వమనునది ఒక పదార్థముగాక, అనేకసంగతుల సమూహమగుటయే, యీవైచిత్ర్యమునకు కారణము.

ఆస్తిహక్కు సులభవిషయముగాదు. చాలరకముల స్వత్వములుఅందు మిళితములు. నరునిదేహము, శిల్పులకని

---

†ఈపక్షమువారినే ఆంగ్లమున బాల్షివిక్కులని సోవియటులని తెలుగున సామ్యవాదులనికూడ అనుచున్నారు.

ముట్లు, వస్త్రాదులు, వారివారి నిరాక్షేపణీయమగు సొమ్ములు. కానిరైళ్లు, వివిధయంత్రసామగ్రి, గృహములు, ఆరామములు, వినోదసంఘకలు, ఇట్టివానిలో నేవేవి యెంత వరకు వ్యక్తులయధీనము కావచ్చునో, ఏవేవి ప్రభుత్వాధికారమందుండి ప్రభుత్వముచేతనే ప్రజోపయోగముకై వినియోగింపవలెనో, ప్రత్యేకముగా నిర్ణయింపదగును.

ఈసంగతి 19 వ శతాబ్దము జరిగినమీదటనే వ్యక్తమయ్యెను. ఈ ప్రశ్నల ప్రత్యక్షముగ చర్చింపగానే రాజకీయ ప్రశంసగూడ తప్పక కలిగి, చివరకు ఆచర్చ రాజ్యపాలనమును సుష్టువుగా జేసి రక్షించు కట్లను సమస్యగా పరిణమించును.

అందుచే సాంఘికమున స్త్రీత్వపు సమస్యలు కలుగును; విద్యాశాస్త్రపరిశీలనకు వీటితో సంబంధము గలదు. ఆ స్త్రీతత్వమునుగూర్చిన విమర్శ లుద్రేకపూరితములుగ నున్నవి; నిదానముగ శాస్త్రీయముగచర్చించుట యింకను లేదు. ఒకవంక ఆస్తియందు వ్యక్తుల అధికారమును కాపాడిఅభివృద్ధిచేయుటకువ్యక్తి వాదులుయత్నించుచుండ, మరియొకవంక ఆస్తులు వ్యక్తిగతముగనుండుపద్ధతిని నిరోధించుచు హక్కులనన్నిటిని ప్రజాస్వామ్యముకింద కేంద్రీకరించుటకు సామ్యవాదులు తలపెట్టుచుండిరి. మొత్తము

మీద ప్రభుత్వమునకు పన్నును ఇయ్యకూడదను కేవల
వ్యక్తివాదులు మొదలు, ఎట్టి ప్రత్యేకాస్తియు నుండరాద
ను సామ్యవాదులవరకు, పలుతరగతుల అభిప్రాయము
కలవారు గలరు. నేటిమామూలు సాంఘికవాది కొంత
వరకు వ్యక్తి ఆస్తి నంగీకరించును; కాని విద్య, సరఫరా
పద్ధతులు, గనులు, భూమిహక్కు మొదలైన జనుల ఆవ
శ్యకపదార్థములు చక్కని కట్టుబాట్లతో నడుపబడు ప్రభు
త్వమునకు చెందగోరును. ప్రస్తుతము శాస్త్రీయ నియ
మము గలది సామ్యము అగు సాంఘికవాదపద్ధతికి క్రమ
ముగ బలము చేరుచున్నది. విద్యావిహీనుడు పెద్దవ్యవ
హారముల నడుపుటకు సులభముగ గలసిరాడు. ప్రభుత్వ
ము క్లిష్టకార్యములవహించి ప్రత్యేకజనులనుండి కార్యభా
రములను తమపై పెట్టుకొనుకొలది, అందుకు జనులందరి
లో సరియగు విద్యాభివృద్ధి, ప్రభుత్వముపై విమర్శయు,
వారికి సంతృప్తికరమగు చర్చావకాశమును, అవసరములు.
వార్తాపత్రికలు, ప్రస్తుతరాజ్యముల రాజకీయపద్ధతులు,
అపసవ్యధోరణినే ఉన్నవి. అందుచే సంఘసామ్యపద్ధతిని
వ్యాపింపజేయుట ఇప్పుడు మంచిదిగా గనపడదు. యజ
మానులకు నౌకరులకు, విశేషించి స్వలాభపరాయణు
లగుయజమానులకును అసంతృప్తులగుకార్మికులకు, మధ్య
నుండిన సంఘర్షమువలన, మార్క్సుగారి బోధప్రకారము

తీవ్రమగు సామ్యవాదపు సిద్ధాంతమునకు ప్రపంచమున ప్రచారము కలిగెను; ఆర్థికావశ్యకతలను బట్టియే మనుష్యుల మనోభావము లేర్పడుచుండుననియు, ప్రస్తుతనాగరికతలో శ్రీమంతులగు యజమానజాతికిని కార్మికజనులకును మధ్య తగవుతప్పదని నమ్మి, ఆసూత్రముపైన మార్క్సు తన సిద్ధాంతముల నిర్మించెను. యాంత్రికపరిణామమువలనవిద్యావ్యాప్తికలిగి, చాలఅధికసంఖ్యాకులగు కార్మికులు స్వసంఘమున కధికారముకోరుచు అల్పసంఖ్యాకులగు యజమానులకు విరోధులుగా నుందురని, ఆపాలకులు స్వార్థపరులుగనే ఉందురని, సంఘీభావముచే స్వసంఘుబలమును గుర్తించి కార్మికు లేదోవిధమున బలవంతముగ నధికారమును లాగుకొని ఒకనూతన సాంఘికరాజ్యమును స్థాపించెదరని, మార్క్సు నిర్వచించియుండెను. విరోధములు విప్లవములు సాధ్యములే; కాని అందుచే ఒకనూతనసాంఘిక రాజ్యమే వచ్చునన వీలులేదు; అందుచే సంఘస్థితికి వినాశము కలుగవచ్చును. మార్క్సు సిద్ధాంతము రష్యాలో నమలునందుంచబడి, ఎట్టినిర్మాణపద్ధతిని గల్గించలేక పోయెనని ముందు చూచెదము.†

మార్క్సు జాతుల సంఘర్షము పోగొట్టుట కాస్థానమున తరగతుల సంఘర్షము నేర్పరుపదలచెను. మార్క్సు

† ముందు 66 వ అధ్యాయాంతపు టిప్పణిచూడుడు.

సిద్ధాంతము ఫలితముగ వరుసగా మొదటి రెండవ మూడవ అంతర్జాతీయ కార్మికసమావేశములు గల్గెను; కాని, ఆధునికవ్యక్తివాదపద్ధతినుండియు అంతర్జాతీయాశయముల జేరుట కనువుగలదు.

ఆంగ్లేయార్థశాస్త్రజ్ఞులగు ఆడం స్మిత్తు కాలమునుండియు, ప్రపంచాభివృద్ధికి నిరాటంకమగు స్వేచ్ఛావ్యాపారమవసరమను అభిప్రాయముకలదు. వ్యక్తివాది ప్రభుత్వమునకు సర్వాధికారముండుట కంగీకరింపడు; ఇల్లీయతను జాతీయవాదులు సూచించు వర్తకపుసుంకములు, సరిహద్దు నియమములు, స్వేచ్ఛావర్తకమునకు నిరోధములు, వీటికిని వ్యతిరేకించును. ఇట్లుద్దేశములందంతవ్యతిరేకముగ నుండి తరగతులమధ్య విరోధముతో నొప్పు మార్క్సుసామ్యవాదపద్ధతియు, విక్టోరియాశకమందలి బ్రిటిషువర్తకుల స్వేచ్ఛావర్తకపద్ధతియు, ప్రాంతీయభేదముల తొలగించుటకు, మానవవిషయములన్నిటియందును అంతర్జాతీయదృష్టి వ్యాపింపజేయుటకును, యత్నించుచున్నవి.

కేవలసిద్ధాంతవాదములకన్న, యథార్థస్థితి గమనించుటే కార్యసాధకమగును. పరస్పరవిరుద్ధములగు భావములతో బయలుదేరిన వ్యక్తివాదసిద్ధాంతము, సంఘస్వామ్యసిద్ధాంతము, ఈరెండును ఒకే ఆదర్శముకై యత్నించు

చున్నవి. అందుకై విశాలమగు సాంఘిక రాజకీయాభి ప్రాయములుగల మానవులందరు కలసి మెలసి పనిచేయ దగును; అందుచే నుభయులు కలసియే వ్యవహారింప వచ్చును. రోమకసామ్రాజ్యము పైనను క్రైస్తవమతసంఘము పైనను ప్రజలవిశ్వాసము తగ్గి, వివిధపరిశోధనలమూలమున మానవుల దృష్టి మధ్యధరాసముద్ర ప్రాంతముల నుండి విశాలప్రపంచమునకు మరలెను; అప్పటినుండి, ఈసమస్య పరిష్కరింప యత్నము జరుగుచునేయున్నది.

ఈ యార్థిక సాంఘిక రాజకీయ భావముల పరిణామవివరణ విమర్శలవరకు తెచ్చుచో, కొన్నిచర్చాసమన్వితమగు సమస్యల దేవలసియుండును. అది యీగ్రంథోద్దేశముకాదు. కాని, ప్రపంచచారిత్రకుని విశాలదృష్టితో నిచ్చో గమనింతుమేని, మానవుల మనోధోరణిని సరియగు మార్గమున బెట్టు పునర్నిర్మాణకార్యము పూర్తి కాలేదని చెప్పకతప్పదు. ఇది యెంత అసంపూర్ణమో గూడ చెప్పలేము. కొన్నిసామాన్య భావములు వెలువడు చున్నవి. వాటిఫల మిప్పటి కొన్నివృత్తాంతములలోను, చర్యలలోను, కనబడును. విస్పష్టముగను తృప్తికరముగను లేనందున, వానిని సాధించుటకు జనులు తగుయత్నము చేయుటలేదు. జనులచర్యలు పురాతన సంప్రదాయము

లకు నవీనములకు మధ్య చలించుచును, తరుచు సాంప్రదాయికపద్ధతివంకకే కొంత మొగ్గును. కాని కిందటి తరమువారి అభిప్రాయములతో పోల్చినచో, సరులస్థితిగతులందొక నూతనపద్ధతి ఏర్పడుచున్నట్లు కనబడును. ఈయాకారము కొన్నిచోట్ల దృశ్యాదృశ్యముగ నుండుచు, కొన్నియెడల పద్ధతులలోను వివరములలోను మారుచున్నది; కాని యది క్రమముగా స్పష్టమగుచు, దానిమూలసిద్ధాంతములు అంతగా మార్పులేక స్థిరపడుచున్నవి.

మానవజాతియంతయు,అనేకవిషయములలో నొకే మహాసంఘ మగుచున్నదని, అట్టివిషయముల ప్రపంచమంతటికి ఒకే సమానాకారముండవలెనని, అంతకంతకు విస్పష్టమగుచున్నది. ఉదాహరణకు, ప్రపంచమంతయు ఆర్థికముగ నొకే సంఘమని, అందలి ప్రకృతి వస్తువుల సేకరించుటకు అందగును ఏకీభావముతో సరిగా యుత్నింపవలెనని, నూతన పరిశోధనలచే గల్గిన అద్భుతశక్తులనుబట్టి ప్రస్తుతపు వేర్వేరు పోటీపద్ధతులతో నాకార్యములజేయుటచే చాల హానికలుగునని, తేలుచున్నది. ఆర్థిక విషయములను ద్రవ్యవిషయములను ప్రపంచమంతకును వర్తించు పద్ధతిపైననే నడుపుట యవసరము. అట్టు వాణిజ్యములు వలసయాత్రలుగూడ స్పష్టముగ ప్రపంచ

సమస్యలే. నరు లార్జించిన విస్తారశక్తి విశాలవ్యాపకతలబట్టి, యుద్ధములు మహావిధ్వంసకరములు, కల్లోలకరములు; ప్రభుత్వములమధ్యను జనులమధ్యను ఉండు తగవులను యుద్ధములమూలమున పరిష్కరింప వీలులేదు. అందుచే నిది వరకున్న ప్రభుత్వములకంటె విశాలమగు అధికారము అవసరమని సూచితము.

విజయమూలముననో ఇప్పుడున్న రాజ్యములన్నిటిని ఏకమొనరించియో ప్రపంచమంతట నొకే మహాప్రభుత్వము స్థాపించుటే యీసమస్యల పరిష్కారముకు సాధనమన వీలులేదు. మానవప్రతినిధిసభ, ప్రపంచమహాసభ, ప్రపంచాధ్యక్షుత, సార్వభౌమత్వము, ఇట్టి వానిని జనులు ఇప్పటి సంస్థలపోలిక నూహించినారు. మనకు మొదటనట్లే తోచినను, ఏబదివత్సరముల చర్చానుభవములచే, ఇట్టి వానియందు నమ్మికతగ్గును. ఆపద్ధతిని ప్రపంచైక్యము కల్గుట కాటంకమధికము. ప్రపంచమంతటను అధికారము గల కొన్ని ప్రత్యేక సంఘముల నియమించి ప్రస్తుత ప్రభుత్వములవారు వానికి ప్రత్యేకాధికారములనిచ్చి ఆ రీతిని సహజసంపజవృద్ధి, తన్నాశము, కార్మికపరిస్థితుల సమన్వయము, ప్రపంచశాంతి, నాణెములు, జనాభా, ఆరో

గ్యము, మొదలగు విషయముల నాసంఘములద్వారా పరిష్కరించుట యుచితమని ఆధునికాభిప్రాయము.

ప్రపంచమున కొకేప్రభుత్వము లేకున్నను, ప్రపంచముయొక్క సామాన్యవిషయములనన్నిటి నొకేవిషయముగా వ్యవహరించు భావమైనను కలుగవచ్చును; కాని నరులందరిలో నీమాత్రపు సంఘీభావ మేర్పడుటకైనను, ఇట్టి అంతర్జాతీయపరిష్కారములకు ఆయాజాతులలోని ఈర్ష్యాసూయలుపోవుటకుగాను, మానవుల మనస్సునందు సర్వమానవసౌభ్రాత్రము మానవులందర నొకేకుటుంబమను భావము లోకమున కర్థమగునట్లు బోధింపవలెను.

20 శతాబ్దముల పైనుండియు, ముఖ్యమైన ప్రపంచమతములు సర్వమానవసౌభ్రాత్వమును స్థాపించి పెంపొందించుటకు పాటుపడుచున్నను, ఇప్పటికిని జాతివర్ణవిరోధములు ఈర్ష్యలు కక్షలు అవిశ్వాసములు, ప్రతివ్యక్తి మానవసేవ జేయదగునను విశాలభావము కన్నుతగిలి, ప్రకోపించుచున్నవి. క్రీ. త. 6,7 శతాబ్దములందలి అల్లకల్లోలములలో యూరపియనులలో క్రైస్తవైక్యభావము కల్గింప యత్నముజరిగినట్లే, మానవసౌభ్రాత్వభావమీనాడు ప్రజలహృదయము నాకర్షించుటకు పెనగులాడుచున్నవి. అట్టిభావముల వ్యాప్తికై మనస్ఫూర్తిగా పాటుబడి, పేరు

ప్రతిష్ఠలాశింపని ప్రచారకబృందముపనిచేయవలెను. ఎంత వర కీకార్యక్రమము సాగుచున్నదో, అది యెంతవరకు ఫలించుచున్నదో, సమకాలిక లేఖకులెవ్వరును చెప్ప లేదు.

ఇప్పటి సాంఘికార్థికపరిస్థితు లంతర్జాతీయ సమస్య లతో అభేద్యముగ కలసియున్నవని తోచును. ఈసమస్యల పరిష్కారముకై మానవులకు సానుభూతి ఉత్తేజము కలిగించి, సంఘసేవాభావమును బురికొల్పవలెను. వివిధజాతుల అసూయ, అనుమానము, అహంకారభావము, సంఘలాభ మును నిరోధించుచున్నవి;ఆయావ్యక్తులస్వలాభపరాయణ త్వము వివిధజాతుల అసూయాహంభావాదుల వృద్ధిజేసి, అవియు వృద్ధియగుచున్నవి. వ్యక్తుల కత్యాశకలిగినట్లే, జాతులకును చక్రవర్తులకును చాలఆస్తికావలెనని అత్యాశ కల్గుచున్నది. ఈరెండు నొకేరీతివై, ఒకేమనోభావము చేతనుఅజ్ఞానసంప్రదాయమువల్లనుకల్గును. అంతర్జాతీయత అనగా జాతులసంఘస్వామ్యము. అందుకు వలయునంత గంభీరము పటిష్ఠముఅగు మన స్తత్వవిజ్ఞానముగాని, మాన వులలో అన్యోన్యత పరస్పరసహకారము కల్గింపదగిన నిర్ణీత విద్యావిధానముగాని, మరియేపద్ధతికాని, ఇంతవర కేర్పడ లేదు. 1820 నాటి జనులు విద్యుచ్ఛక్తి చేనడచు రైలుమా ర్గములు నిర్మించుట కశక్తులైనట్లే, మనమీనాటికి సరియగు

ప్రపంచజాతి సంస్థాపనపద్ధతుల నేర్పరచుట కశక్తులమై యున్నాము. కాని దానిని కొలదికాలముననే సాధింప వచ్చునని తోచును.

తనజ్ఞానశక్తి నెవడును దాటలేడు; సమాలోచన సమకాలిక జ్ఞానమును దాటి పోలేదు. జనహృదయ మందును ప్రపంచమందును శాంతి యేర్పడి, నిరా దర్శము అంధకారరూపమునగు ప్రస్తుత వ్యర్థజీవిత పద్ధతి నంతమొందించుటకు ముందింక నెన్ని తరములు యుద్ధ వినాశముల బాధ పొందవలెనో, ఊహింప శక్యము కాదు. మనము సూచించు పరిష్కారము లన్నియు నింకను అస్పష్టములు అనాగరికములు అభిమానానుమానభరిత ములుగ నున్నవి; భావపునర్నిర్మాణకార్యక్రమ మారంభమై, మన అభిప్రాయములు క్రమముగా స్పష్టముగ సరిగ ఏర్పడుచున్నవి; కాని అవి యింకను అసంపూర్ణ ములు. ఈకార్యక్రమము మందముగనో శీఘ్రముగనో ఎట్లున్నదో చెప్పుట కష్టము. కాని అవి స్పష్టమయినకొలది నీ మా నవహృదయములపై నధికశక్తిని పొందును; సరి యైనవను నిర్ణయము లేకుండుటచే, అవియింకను కార్య కారులగుట లేదు. వాటిని విభిన్నముగ సందిగ్ధముగ కంగారు

గ బోధించుటచే, వాటిపై గొంతమందికి దురభిప్రాయము కలుగుచున్నది. నిశ్చయము కలుగగనే, నూతనభావ మవశ్యముగ బలీయమై, జనావలంబ మొందును. త్వరలోనే అట్టిబలము కలుగవచ్చును. స్పష్టముగ బోధపడగానే, జను లాభావముల నేర్చుకొందురు.



సంయుక్తరాష్ట్రాభివృద్ధి.

ఈ క్రొత్త ప్రయాణ సౌకర్యముల వలన ప్రపంచమున అన్నిటికన్న ఉత్తరఅమెరికా కెక్కువ లాభము కల్గెను. 18 వ శతాబ్దపు విశాలరాజకీయ భావములు సంయుక్తరాష్ట్రములందు జేరెను; మరియు ఆస్వతంత్ర భావముల పద్ధతినే దానిరాజ్యాంగ నిర్మాణ మేర్పడెను. వారు రాజత్వమును ప్రభుత్వమత పీఠసంస్థను విడచిరి; బిరుదులపద్ధతి తొలగించిరి; తమ స్వాతంత్ర్యమునందొక భాగముగా వ్యక్తుల ఆస్తిరక్షణ కలిగెను; రమారమి ప్రతి పురుషునికిని ఓటు జేయు నధికార మేర్పడెను; అయితే వారి ఓటు పద్ధతులక్రిమములు, అందుచే వారి రాజ్యాంగ జీవితము త్వరలోనే (పార్టీ) కక్షులహస్తముల లోబడెను. అయినను ఆస్వతంత్రజనులు ఆనాటి యితర జాతులందరికంటె నధికశక్త్యుత్సాహములతో దేశభక్తిని నిరాటంకముగ వృద్ధిచేసికొనిరి.

అంతలో వెనుక జెప్పిన రాకపోకల సౌకర్యములు కలిగెను. తమకు విశేషలాభము కలిగించిన రైలుమార్గములను తంతిమార్గములను స్టీమరులను వారు తమ దేశవృద్ధియం దొక సహజభాగముగనే గ్రహించిరి; కాని అవి

సహజములు కావు. అవి సమయమున కేర్పడి అమెరికా నైకమత్యము గల్గించెను. ఈనాటి సంయుక్తరాష్ట్రము. మొదట నదీనౌకల మూలమునను, అటుపైన రైలు మార్గముల సాయమువల్లను, ఏర్పడినది. ఇవి లేనిచో విశాలఖండమగు ప్రస్తుత సంయుక్తరాష్ట్రము లేకరాజ్యముగ నుండుట కేవల మసంభవము; అచ్చటి పశ్చిమ ప్రాంతములకు జనులవ్యాప్తి అతిమందమైయుండును. అది మధ్యమైదానము నెన్నడును దాటియుండెడిదేకాదు. సముద్రతీరమునుండి సగముభాగమునకు లోపున నున్న మిస్సోరి నదికి ఆజనులు వ్యాపించుటకు దాదాపు 200 ఏండ్లు పట్టెను. ఆనదికావల నేర్పడిన మొదటిరాజ్యము మిస్సోరి; ఇది నౌకాసౌకర్యముగల రాజ్యము (1821); కాని తరువాత రైళ్ళమూలమున పసిఫికుసముద్రమువర కున్న విశాలదేశమంతను కొలది దశకములలోనే వలసజనులాక్రమించిరి.

మనకు సినిమా సౌకర్యములుండినచో 1600నాటి నుండియు నేటేట క్రమముగా ఆజనులు వ్యాపించిన విధమును ఉత్తర అమెరికాచిత్రపటముపై నొక్కొక్క వంద జనుల సూచించుట కొకచుక్కతోను, లక్షజనాభాగల నగరములకు పువ్వుగుర్తుతోను, చిత్రింపవచ్చును.

200 ఏండ్లవరకు సముద్రతీర ప్రాంతమునను, నౌకార్హా నదులవెంటను, క్రమముగ ఇండియానా కెంటకీ మొదలగు ప్రదేశములకే ప్రాకులాడుచుండిన ఆరాష్ట్రములకు, రమారమి 1810 ప్రాంతమున హఠాత్తుగా నభివృద్ధి కలిగెను. నదీతీరముల వెంబడి పరిస్థితు లుత్తేజకములై, మనము పెట్టు చుక్కలు మహానదీతీరములనుండి, కన్సాసు నెబ్రాస్కాలకు వ్యాపించును.

1830 నాటినుండి, రైలుమార్గముల సూచించు నల్లని గీతలు బయలుదేరి, నల్లనిచుక్కలు వేగముగ వ్యాపించును; ఇవి యంత్రములచే వెదజల్లినట్లుండును; ఇంతలో నొక్కొకచోట హఠాత్తుగా లక్షజనాభాగల పెద్దనగరముల సూచించుచు పూవుగుత్తులు గన్పించును; మొదట నొకటిరెండు మాత్రమే యున్నను, అటుపై ననేక నగరములు పెరుగుచు, వలలవలెనల్లుకున్న రైలుమార్గములలో ముడులవలె బయలు దేరును.

సంయుక్తరాష్ట్రముల వృద్ధి లోకమునం దపూర్వము. అదియొక నూతనానుభవము. అంతకుపూర్వ మట్టి జాతియే బయలుదేరి యుండదు; ఇదివర కట్టిజాతియున్నను రైలుమార్గములు లేకుండినచో, ఏనాడో విభిన్నశకలము లయ్యెడిది. రైలుమార్గములు తంత్రులు లేకున్నచో,

కాలిఫోర్నియాను (ఆదేశపురాజధానియగు) వాషింగ్టను కంటె, (చీనాలోని) పెకినునుండియే పాలించుట సులభము. ఈసంయుక్తరాష్ట్రములలో జనాభా విపరీతముగ పెరిగి, అందు ఏకీభావమును కల్గెను. ఒకశతాబ్దికి పూర్వము (మధ్యదేశపు) వర్జీనియాలోని మనిషికంటె, నేటి (పడమటి పసిఫికుతీరపు) సాన్‌ఫ్రాన్సిస్కోమనిషికి (తూర్పునఅట్లాంటికు తీరపు) న్యూయార్కుమనిషితో నెక్కువ పోలికగలదు. పైనుండివచ్చినవారిజాతిలో కలసిపోవుచున్నారు. సంయుక్తరాష్ట్రములన్నియు భాషయందు చర్యలందు నేకీభావము కలిగి, రైలు తంతిమార్గములచే నొకే సంస్థగా అల్లివేయబడెను. త్వరలోనే వాయుయానము దీనికింకను తోడ్పడును.

సంయుక్తరాష్ట్రములోని ఈమహాజాతిచరిత్ర కేవలము క్రొత్తది. అది పదికోట్లకు మించిన జనాభాగల మహారాజ్యము; అంతపెద్ద విదివరలో చాలఉండినవి; కాని అవి చాలరకముల జాతుల కూడికగానుండెను. ఈపరిమాణమున నిదివరకెన్నడును ఒకే జాతిలేదు. ఈనూతన సంస్థకు క్రొత్తపేరుకావలెను. ఫ్రాంసు హాలండులను దేశములనినట్లే సంయుక్తరాష్ట్రములగూడ దేశమందుము; కాని యీరెంటికిని ఒంటిగుర్రపుబండికిని మోటారుబండి

కిని గల వ్యత్యాసము గలదు. దేనికది వేర్వేరుకాలము లందు వేర్వేరుపరిస్థితులలో బుట్టి, వేరుమార్గముల బని చేయుచున్నవి. సంయుక్తరాష్ట్రములు పరిమితి సందర్భము లందు యూరపియనురాజ్యములకు ప్రపంచసంయుక్తరాష్ట్ర ములకు మధ్యరకముగా నున్నవి.

ఈయాధునికాధిక్యము కలుగుటకు ముందు అమెరి కాలో ఒక అంతర్యుద్ధము జరిగెను. స్టీమర్లు రైలుమార్గ ములు తంత్ర్యాదిసౌకర్యములు వచ్చులోగానే, దీని దక్షి ణరాష్ట్రములకు ఉత్తరభాగములకు మధ్య అంతఃకలహము లు పెరిగెను. దక్షిణరాష్ట్రీయులు బానిసల గల్గియుండిరి; ఉత్తరరాష్ట్రవాసులందరు స్వతంత్రులే. రైలుమార్గములు స్టీమర్లు వచ్చుచప్పటికీ స్పర్థ లేర్పడెను; అవి ఇప్పుడు మరింత తీవ్రమయ్యెను. ఈక్రొత్తప్రయాణసౌకర్యమువలన సంఘీ భావము హెచ్చి, 'దక్షిణరాష్ట్రభావమా ఉత్తరరాష్ట్ర భావమా జాతీయభావము కావలెను?' అను సమస్య ముఖ్యమయ్యెను. రాజీ కవకాశము లేకుండెను. ఔత్త రాహులు స్వేచ్ఛావ్యక్తిత్వ యుతులు; దాక్షిణాత్యులు పెద్దజమీనాల నేర్పరచి, అజ్ఞానులగు వేనవేలు నల్లబానిస ప్రజలపై నధికారము వహించిరి. జనులు పశ్చిమదిశకు వ్యాపించి, నూతన రాజ్యముల స్థాపించుకొలది, శీఘ్ర

వ్యాప్తినొందు అమెరికను సిద్ధాంతముల క్రొత్తసంస్థలేర్పడిన కొలది, అది స్వతంత్రరాజ్యము కావలెనా, లేక జమీం దారీబానిసపద్ధతులు నిలిచియుండవలెనా, అను సమస్య కలిగెను. 1833 నుండి అమెరికాలో దాస్యనిరోధక సంఘ మొకటి ఏర్పడి, దేశమంతటను బానిసపద్ధతి నిర్మూలనకై ఆందోళన సలుపుచుండెను. 'టెగ్జాసు' వారు సంయుక్తరాష్ట్రములలో జేరిన తరువాత, ఈతగవు తీవ్రసంఘర్షమయ్యెను. టెగ్జాసు ప్రథమమున మెక్సికోలో ప్రజాతంత్రక మందు జేరియుండి, బానిసల వాడుకొను అమెరికనుల వలస దేశమై, తరువాత మెక్సికోనుండి విడిపోయి, 1835 లో స్వతంత్రమై, 1844 లో సంయుక్తరాష్ట్రములతో గలసెను. మెక్సికను శాసనము ప్రకారము బానిసపద్ధతి నిషేధింప బడెను; సంయుక్తరాష్ట్రపు దక్షిణరాజ్యములవారు బానిస పద్ధతి నవలంబించిరి.

ఇంతలో సముద్రనౌకాయాన మభివృద్ధి జెందెను; యూరపుదేశములనుండి విరివిగ వలసజనులు అమెరికా లోని ఉత్తరరాష్ట్రములకు జేరి, అచటి వ్యవసాయపు జిల్లాలగు అయోవా, విస్కాన్సిన్, మిన్నెసోటా, ఆరెగాను లను రాష్ట్రములుగా నేర్పర్చి, ఇతరరాష్ట్రములతో దుల్య ముగ నభివృద్ధిజేసిరి. అందుండి సెనెటు ప్రతినిధిసభలకు

వచ్చు సభ్యులు దాస్యవిరోధులు; ఇట్లు రాజ్యాధికారమున ఔత్తరాహులప్రాబల్య మధిక మాయెను. ప్రత్తిపండించెడి దక్షిణభాగమువారు ఉత్తరప్రాంతీయులు చేయు దాస్య నిషేధ ప్రచారముజూచి కుపితులై, వారిప్రాబల్యమునకు భయపడి సంయుక్తరాష్ట్రమునుండి విడిపోవజూచిరి; వారు తమకు దక్షిణమున నున్న మెక్సికోను ఆప్రాంతపు సముద్రపు దీవులను కలుపుకొనవలెనని ఉత్తరభాగమునుండి విడిపోయి, పెనామావరకు బానిసపద్ధతిగల ఒక మహారాజ్యమును స్థాపింపవలెనని తలంచిరి. అందుకు వ్యతిరేకియగు 'అబ్రహాములింకను' 1860లో సంయుక్తరాష్ట్రాధ్యక్షుడయ్యెను. వెంటనే దక్షిణభాగము విడిపోవ నిశ్చయించుకొనెను; దక్షిణకెరొలినావారు విడిపోవుటకు తీర్మానించి, యుద్ధమునకుగూడ సిద్ధమైరి. మిసిసిపీ, ఫ్లోరిడా, అలబామా, జార్జియా, లూయిసియానా, టెక్సాసు, జిల్లాలుకూడ దానితో గలసెను. అలబామాలోని 'మాంటుగోమరీ' యొద్ద జరిగిన సమావేశములో 'జెఫర్సను డేవిసు'ను ఆ దాక్షిణాత్యరాష్ట్రములవా రధ్యక్షునిగ నెన్నుకొని, నీగ్రోల బానిసలుగ నుంచుకొను పద్ధతిని సమర్థించుచు రాజ్యాంగ విధానము నేర్పరిచిరి.

ఆంగ్లరాజ్యముతో యుద్ధముచేసి స్వాతంత్ర్యమొంది నప్పడినుండి వృద్ధిజెందిన ఆ అమెరికనులకు అబ్రహాం లింకను తగుప్రతినిధి; బాల్యదశయం దతడు పడమటివైపు పోయిన వలసప్రవాహమునందు పాల్గొనెను; 1809 లో కెంటికీలో జననమొంది, బాల్యమందు 'ఇండియానా'కు, అటుపైని ఇల్లినాయికి గొంపోబడెను. 'ఇండియానా' అడవిప్రాంతమున అతనియిల్లు అరణ్యామధ్యమున నొక దూలములో దొలిచినకోటరమువలె మోటుగ నుండెడిది; అతని బడిచదువుకూడ చాలతక్కువయే; కాని అతనితల్లి బాల్యమందే చదువునేర్పి, పఠనమందాతని కత్యాసక్తి గల్గించెను. 17 ఏండ్ల ప్రాయమునాటి కతడు కుస్తీలు పరు గెత్తుట మొదలగు వ్యాయామములం దారితేరెను; కొంత కాలమొక సరుకులదుకాణమున గుమాస్తాయై, అటుపైని త్రాగుబోతగు నొకభాగస్వామితో గలసి వ్యాపారముచేసి, ఋణముపాలయ్యెను; దానిని 15 యేండ్లకుగూడ బూర్తిగ దీర్పలేకపోయెను. 1834 లో నతడు, 25 యేండ్లప్రాయ ముననే, ఇల్లినాయిరాష్ట్రమునుండి ప్రతినిధిసభ కెన్ను కొనబడెను. ఇల్లినాయి వాస్తవ్యుడును సెనేటరునగు 'డగ్లసు' కాంగ్రెసుమహాసభలో దాస్యపద్ధతిపక్షనాయ కుడగుటచే, ఈదాస్యసమస్య ఇల్లినాయిలో జెలరేగెను.

డగ్లసు చాల శక్తి ప్రఖ్యాతులుగలవాడు. కొంతకాలము లింకను వ్యాసములందు, వాదోపన్యాసములందు, దాస్యపద్ధతిని ప్రతిఘటించి, క్రమముగ నతనితో సముడై, అజేయుడగు ప్రత్యర్థిఆయెను. తుదకు వారితగవులు 1860లో అధ్యక్షపదవి పోటీలో పెరిగి, 4 వ మార్చి 1861 వ తేదీని లింకనే అధ్యక్షుడయ్యెను. అంతట వాషింగ్టను నుండి పాలించు సంయుక్తప్రభుత్వమునుండి దక్షిణరాష్ట్రములు విడిపోయి, యుద్ధప్రయత్నముల జేయుచుండెను.

అమెరికాలో నీయంతర్యుద్ధము వేలతో నారంభమై లక్షలకొలది సైనికులకు పెరిగెను. † 'ఫెడరలు' అనగా సమిష్టిప్రభుత్వపుసైన్యము పదిలక్షలకు మించెను. తూర్పు సముద్రము నూతనమెక్సికోలనడుమ విశాలప్రదేశమంతటను యుద్ధములు జరిగెను. వాషింగ్టను రిచ్మండునగరములపై వారిదృష్టి నిల్చెను. టెన్నెసీ వర్జీనియాల నగవనములలో నుండియు మిసిసిపీనది వెంటనుజరిగిన ఆమహాయుద్ధమును వివరించి వర్ణింప నిటనీలులేదు. అనేకులు హాతు

† కొన్నిరాజ్యములు కొంతవరకు తమ స్వతంత్ర్యాధికారముల నిలుపుకొనుచు జాతీయవిషయములకును అంతర్జాతీయములకును తమ అందరిపై సర్వాధికారముగల కేంద్రరాజ్యమును తమ ప్రతినిధులసమిష్టివర్గముద్వారా చేయించుచో, ఆసమిష్టిప్రభుత్వము ఫెడరలుప్రభుత్వమనబడును.

లైరి; దేశమందు భయంకరనాశము కలిగెను; దాడి కెదు రుదాడి జరిగెను; ఆశపోయి, నిరాశకలిగెను; మరల ఆశ కలిగి, నశించెను; కొన్ని సమయములందు వాషింగ్టను పురము శత్రుహస్తముల జిక్కునట్లుండెను. ఇంతలోఫెడ రలుసేనలు దక్షిణకేంద్రమగు రిచ్మండు పైకి వ్యాపించెను; దాక్షిణాత్యులసేనానియగు 'లీ' అతిసమర్థుడు; కానివారికి తగు సంఖ్య సౌకర్యములు లేకుండెను. సంయుక్తపక్షీ యుల సేనాను లసమర్థులు; వారు తీసివేయబడి, క్రొత్త సేనానులు నియమింపబడుచుండిరి. తుదకు 'షర్మను' 'గ్రాంటు'ల నాయకత్వమున సంయుక్తపక్షమువారు విచ్ఛి న్నులైయున్న దాక్షిణాత్యుల జయించిరి. 1864 అక్టోబరు లో షర్మనుక్రింద నొక ఫెడరలుసైన్యము దాక్షిణాత్యుల వామభాగము భేదించి, టెన్నస్సీనుండి జార్జియాగుండ తీరమువరకు వెళ్లి, అటునుండి కెరొలినాగుండ వెనుక నుండి దాక్షిణాత్య సైన్యములపై బడెను. ఇంతలో రిచ్మం డుసమీపమున, వెనుకనుండి షర్మను చుట్టివచ్చువరకును దాక్షిణాత్యులసేనతో గ్రాంటు పోరుచుండెను. 1865 ఏప్రి లు 9 వ తేదీని, 'లీ' తనసైన్యముతో 'ఎప్పమెటక్సు' న్యాయభవనమునొద్ద పూర్తిగ లొంగిపోయెను. ఒక నెలలో మిగిలిన ప్రత్యర్థిసేనలన్నియు పోరుచాలించెను. అంతట దాక్షిణాత్యుల ప్రత్యేకసంఘ మంతరించెను.

ఈనాలుగేండ్లయుద్ధముచే సంయుక్తరాష్ట్రజనుల కమితమగు ప్రజానాశము, మనోవ్యథ, కల్గెను. అనేకులకు ఆయారాష్ట్రముల స్వాతంత్ర్యము యిష్టముగ నుండెను. మొత్తముమీద దక్షిణాదిరాష్ట్రములపై నుత్తరప్రాంతీయులు దాస్యవిమోచనను నిర్బంధముగ మోపినట్లయ్యెను. సరిహద్దురాష్ట్రములలో సోదరులు తండ్రికుమారులు చెరియొకకక్షకు జెంది, రణరంగమున నెదురైరి. ఉత్తరజనులు తమభావము ధర్మమని విశ్వసించిరి; ప్రజలలో ననేకులకది సవ్యముగ తోపలేదు. కాని లింకను కేమాత్రము సందేహము లేకుండెను. ఆగడబిడలలో సతతము సద్భావముతో అమెరికనుల సంఘీభావమును గాపాడుచుండెను; దాస్యపద్ధతి కతడు విరోధియే; ఐనను దానినంత ముఖ్యముగ దలపలేదు; అతనిముఖ్యాశయము సంయుక్తరాష్ట్రములు నిత్యము తగవులాడు గణసంస్థలు కాకూడదనియె.

యుద్ధారంభమున కాంగ్రెసు సభ్యులు సేనానులు దాస్యవిమోచనపద్ధతి తీవ్రముగ జరుపగా, లింకను వ్యతిరేకించి, వారియుద్రేకమును తగ్గించెను. క్రమముగా యజమానులకు పరిహారమిచ్చియె స్వేచ్ఛ కలిగింపుమని యతడు కోరెను. 1865 జనవరిలో, కాంగ్రెసువారు బానిసపద్ధతి యంతరించునట్లు రాజ్యాంగమున మార్పు

చేసిరి. రాష్ట్రము లీనూతనప్రతిపాదనము నామోదింపక ముందే, యుద్ధసమాప్తమాయెను.

1862—1863 లలో యుద్ధము సాగుచుండ, మొదటిఉత్సాహము ఉద్రేకము తగ్గి, అమెరికనులు యుద్ధబాధలను పూర్తిగా గ్రహించిరి. పరాజయభీతులు, ద్రోహులు, ఉద్యోగభ్రష్టసేనానులు, కక్షస్పర్ధగల రాచకీయవేత్తలు, నిరుత్సాహసైనికులు, అధ్యక్షునిచుట్టు జేరిరి. రిచ్మండువద్ద జెఫర్సనుడేవిసు స్థితియు నిట్లే యుండియుండును. ఇంగ్లీషుప్రభుత్వమువా రక్రమముగా దాక్షిణాత్య పక్షమువారికి మూడుయుద్ధనౌకల యోధసహితముగ సాయమిచ్చిరి; వాటిలో "అలబామా"పేరింకను జ్ఞప్తిలోనున్నదే; ఇది సంయుక్తరాష్ట్రపు నౌకలను సముద్రము నుండి తరిమివేసెను. మెక్సికోలోని ఫ్రెంచిసైన్యములు మన్రోసిద్ధాంతమును మూలద్రోయుచుండిరి. యుద్ధము నాపుచేయుటకును, యుద్ధసమస్యనటుంచి ఉభయసైన్యముల మెక్సికోలోని ఫ్రెంచివారిపై మరల్చుటకును, రిచ్మండు నుండి కుయుక్తిసూచనలు వచ్చెను. కాని లింకనుమాత్రము సంయుక్తరాష్ట్రాధికారము స్థిరపడువరకును, అట్టిసందేశము ల వినదలపలేదు. అమెరికను లంద రొకేజాతియైనపుడట్టి

పనుల జేయవచ్చును; కాని, రెండుజాతులుగా విడియున్నంతకాలము చేయుటకు వీలు లేదని యతని భావము.

శ్రమకరమై చాలకాలము సందిగ్ధమైయుండిన యీ యుద్ధకాలమున, లింకను తనవిధి నన్నించి ధైర్యముతో సంయుక్తరాష్ట్రము నేకముగ జేసెను. కొన్నిసమయములందు చేయునది లేకున్నను నిశ్చలుడై, హాస్యముతో విశ్రాంతినొందుచుండెను. సంయుక్తరాష్ట్రము జయమొంది రిచ్మండు పట్టుబడినమరునాడే, లింకన క్కడకు వెళ్ళి, 'లీ' పట్టువడినసంగతి విని, అక్కడనుండి వాషింగ్టనుకు తిరుగ వెళ్ళి, ఏప్రిలు 11 వ తేదీని తనతుదిబహిరంగోపన్యాసము నిచ్చెను. ఓడినరాష్ట్రములు కిష్టమై అచ్చోటివిశ్వాసము కల్గించు ప్రభుత్వమును స్థాపించి పునస్సౌభాగ్యమొనర్చుట యతనియుద్దేశము. ఏప్రిలు 14 వ తేదీ సాయంకాలము వాషింగ్టనులోని ఫోర్డునాటకశాలకుపోయి, అతడురంగము వంక చూచుచుండెను; రహస్యముగ నాతని వెనుక అతని విరోధియగు 'బూత్' అను నటుడు చేరి, తలపై తుపాకితో ప్రేల్చెను; తత్క్షణమే లింకను మరణించెను. కాని లింకను కార్యము నెరవేరినది. 'దేశైక్యము' రక్షింపబడెను.

ఆయుద్ధారంభమున పసిఫిక్ ప్రాంతమునకు రైలుమార్గము లేదు. అటుపైని రైలుమార్గములు సంయుక్తరాష్ట్రముల విశాలప్రదేశమంతయు దట్టముగ నల్లుకొని, భౌతికముగను మానసికముగను విడదీయవీలులేని ఒకేరాజ్యముగ మార్చివేసెను. చీనాలోని సామాన్యజనులు చదువునేర్చుకొనువరకును ప్రపంచమంతటిలో నిజమగు గొప్పజాతి యిదియే. *

---

* ఇట్లు నీగ్రోల కమెరికాలో దాస్యవిముక్తి జరిగినను, వారి బాధలు అమెరికాలో పూర్తిగా తొలగలేదు. సాంఘికముగా వారికిప్పటికిని అనేకనిర్బంధములు బాధ కల్గుచున్నవి. ఆదక్షిణరాష్ట్రముల తెల్లవారు మొత్తముమీద నీగ్రోలస్వాతంత్ర్యమునకు వ్యతిరేకులగుటచే తరువాతగూడ వారియభివృద్ధికి చాల యాటంకముల గల్గించిరి. అయినను అమెరికాలో నీగ్రోలు స్వయంకృషిచే విద్యావంతులై శ్రమజీవులై, ప్రకృతిశీలురై యున్నారు. అచ్చటి నీగ్రోలస్థితికి మనదేశపు మాలమాదిగలలో కొంతపోలికకలదు. మన మాలలవిషయమున మనముచేయని 'లించింగ్' మొదలగు దౌర్జన్యముల నమెరికను లొకప్పుడు నీగ్రోలకు జరుపుటకలదు; కాని వారు నీగ్రోల మనవలె తమ గ్రామవీధులలోనికిని సమీపమునకును రానీ యకుండుట,అస్పృశ్యతకు మతకారణము నారోపించుట లేదు. భారతీయులు మొదలగు ప్రాచ్యదేశీయుల కచ్చటపౌరత్వపు హక్కులు కార్మికులుగానుండు హక్కులు నిరాకరించుటలో గూడ అమెరికనులు జాతివిభేదముల గమనించుచున్నారు.

మున్ముందు సంయుక్తరాష్ట్రముల కొక చీనాయే సాటికాగల్గు నని శ్రీ వెల్సుగారిందు సూచించిరి. కాని అంతకుముందే రష్యా అమెరికనులతో సమానబలము కావచ్చును. అమెరికనుల కన్న చీనులవలె భారతీయులును చాలయెక్కువమందియే కలరు. కాని పరాధీనులగు భారతీయులు అంత విద్యావంతులై స్వతంత్రులై అంత ఉచ్చదశకువచ్చుట దుర్ఘటమని తోచియుండునేమో !

యూరపులో జర్మనీప్రాబల్యము.

ఫ్రెంచివిప్లవము నెపోలియను యుద్ధకల్లోలము అంతరించగానే యూరపున మరల గొంతకాలము శాంతి కలిగెను; అప్పటికి పదేండ్లపూర్వపురాజ్యపరిస్థితులు మరల నేర్పడెను. 19 వ శతాబ్దపు మధ్యవరకు ఉక్కురైలు మార్గములు స్టీమర్లు వగైరాల క్రొత్తసదుపాయములచే రాజ్యాంగములం దంతగా మార్పుగలుగలేదు. పట్టణపరిశ్రమలవలన సాంఘికస్పర్ధలధికమాయెను. ఫ్రాంసు చాల యలజడితో నుండెను. 1830 విప్లవముతరువాత, మరల 1848 లో మరియొకవిప్లవము గలిగెను. నెపోలియన్ బోనపార్ట్ మేనల్లుడగు 3 వ నెపోలియ నాయేట అధ్యక్షుడై, 1852 లో చక్రవర్తియయ్యెను.


అతడు పారిసుపునర్నిర్మాణముకు బూనుకొని, 17 వ శతాబ్దమునాటి అపరిశుభ్రమగు ఆఇరుకుబస్తీని యీనాటిచలువరాతి విశాలసుందరనగరముగ మార్చెను; యావత్తుఫ్రాంసుపునరుద్ధరణము మొదలిడి, దానిని శ్రీమంతమగు ఆధునికసామ్రాజ్యముగ దయారుచేసెను; కాని 17, 18, వ శతాబ్దములలో యూరపులో వ్యర్థయుద్ధము గలిగించిన రాజ్యస్పర్ధల మరల తీసికొనిరానారంభించెను.


"జారు మొదటి నికలసు (1825—1856) కూడ దక్షిణమున కాన్స్టాంటినోపిలుపై కన్నుంచి, టర్కీపైకి తీవ్రముగ వ్యాపించుచుండెను.

ఈ యర్ధశతాబ్దము పోగనే, యూరపునమరల యుద్ధములశకము వచ్చెను. అవిముఖ్యముగా వివిధదేశబలములు సమానమగుటకును, కొన్నియెడల నధికారప్రాబల్యముకొరకునై జరిగెను. టర్కీకి తోడుగ ఇంగ్లండు ఫ్రాంసు సర్డీనియాలు క్రిమియనుయుద్ధమున రష్యాపై వెడలెను; ఇటలీసహాయముతో ప్రష్యాయు ఆస్ట్రియాయు జర్మనీలో నాయకత్వముకై కలహించిరి. ఫ్రాంసు సేవాయిజిల్లాను పోగొట్టుకొనెను; కాని, ఉత్తరయిటలీని ఆస్ట్రియాపాలనమునుండి విడిపించెను. క్రమముగా యిటలీ యేకరాజ్యమై, ఐకమత్యమునుబొందెను. అప్పుడు 3వ నెపోలియను, అమెరికాలోని అంతర్యుద్ధకాలమున, మెక్సికోను జయింపయత్నించెను. అచ్చటి 'మాక్సిమిలియన' ను నామమాత్రుని రాజుగా నిలువబెట్టి, ఇంతలో కొలదిలోనే సంయుక్తరాష్ట్రము యుద్ధసన్నద్ధముకాగానే, ఆక్రొత్తరాజును వానికర్మమునకు వదలివేసెను; మెక్సికను లా మాక్సిమిలియనును కాల్చివేసిరి.

యూరపులో ప్రాబల్యముకై, ప్రష్యాఫ్రాంసులు చిరకాలమునుండి తగువుపడుచు, 1870 లో యుద్ధమునకు దిగెను. ప్రష్యా చిరకాలముక్రిందనే ఈసంగతి గమనించి, తయారయ్యెను. ఆర్థికదుర్‌స్థితిచే క్షీణించియున్న ఫ్రెంచి రాజ్య మతిశీఘ్రముగ అద్భుతపరాజయ మొందెను. జర్మనులు 1870 ఆగస్టులో ఫ్రాంసుపై దండువెడలిరి; సెప్టెంబరులో 'సెడను' వద్ద ఫ్రెంచిచక్రవర్తి నడుపుచున్న ఒక పెద్దసేన లొంగిపోయెను. అక్టోబరులో 'మెట్జ్' యొద్ద మరియొకసైన్య మోడెను. 1871 జనవరిలో రాజధాని ముట్టడి పోరాటము జరిగి, పారిసు గూడ జర్మనుల హస్తగతమాయెను. ఫ్రెంచివారు 'అల్సేసు' 'లోరైను' పరగణాలను జర్మనులకిచ్చి, 'ఫ్రాంకుఫర్టు'యొద్ద రాజీపడిరి. ఆస్ట్రియాగాక మిగిలిన జర్మనీయంతయు నొకేమహారాజ్యముగ నేర్పడెను, ప్రష్యారాజు జర్మనుచక్రవర్తియాయెను.

అప్పటినుండి 43 ఏండ్లు యూరపుఖండమున జర్మనీయె ముఖ్యరాజ్యముగ నుండెను. 1877-78 లో రష్యా, టర్కీలయుద్ధముజరిగి బాల్కనులలో కొంతమార్పు కలిగెను; మిగిలిన యూరపియను సరిహద్దులు 30 యేండ్లట్లేయుండెను.




'జగత్పటం'
న్యూఫౌండ్లాండ్
బ్రిటిషుదీవులు
యూరప్
ఉత్తరఅమెరికా
జిబ్రాల్టర్
ఆసియా
బహామాదీవులు
జమైకా
గేంబియా
ఆఫ్రికా
భారతదేశము
సింహళము
హిందూమహాసముద్రము
దక్షిణఅమెరికా
సెంట్ హెలీనా
కేప్ కాలనీ
న్యూసౌత్ వేల్స
టాస్మేనియా
బ్రిటిషు సామ్రాజ్యము (1815)

రైలు స్టీమర్ల నూతన ఖండాంతరరాజ్యములు.

18 వ శతాబ్దిచివరను సామ్రాజ్యములు విచ్ఛిన్నములాయెను; ఇంగ్లీషులకు పరాభవమగుచుండెను. బ్రిటను స్పెయినుదేశముల కమెరికాలోని కాలనీలతో దూరప్రయాణమున గల్గు శ్రమాలస్యములచే రాకపోకలు దుర్ఘటమయ్యెను; ఆ కాలనీలు స్వతంత్రజాతులై, వాటికి ప్రత్యేకభావాశయములు, నూత్నపద్ధతి, ఏర్పడెను. వృద్ధియైనకొలది ఆవలసరాజ్యములకు మాతృదేశమువారికి నౌకాయానబంధము చాలకపోయెను. కనడాలో మహారణ్యమధ్యపు ఫ్రెంచివర్తక స్థానములును ఇండియాలో పెద్దవిజాతీయులమధ్య బ్రిటిషువారి వర్తకసంస్థలు మాత్రము తమరక్షణనుపాయలాభములకై తమమాతృదేశముపైననే యాధారపడెను. 19 వ శతాబ్దారంభపుస్థితిని బట్టి, ఆఖండాంతరరాజ్యములకంతే అవధిఅని జాలమందికి తోచెను. 18 వ శతాబ్దిమధ్యను ఖండాంతరములయందు బయలుదేరిన గొప్పయూరపియను సామ్రాజ్యములన్నియు, 1820 నాటికి చాల చిన్నవయ్యెను. రష్యనులు మాత్ర మెప్పటివలె, ఆసియాకడ్డగ వ్యాపించిరి.

1815 నాటికి స్వల్పసంఖ్యాకులుగల సముద్రనదీ సరోవరప్రాంతములు హడ్సనుబే కంపెనీవారి ఉన్నివర్తక స్థానములుతప్ప ఇతరనివాసము లేర్పడని అరణ్యప్రాంత ములు కనడాలోను, ఈస్టిండియాకంపెనీ పాలనమున నున్న ద్వీపకల్పములో 3 వ భాగము భారతదేశమందు ను, నల్లజాతులును విప్లవకారులగు డచ్చివారు నివసించు 'గుడ్‌హోప్' అగ్రపరిసరతీరప్రాంతములు దక్షిణాఫ్రికా లోను, పశ్చిమఆఫ్రికాతీరమున గొన్ని వర్తకస్థానములు ను, జిబ్రాల్టరు పాషాణము, మాల్టాద్వీపము, జమైకా, వెస్టిండీసులోని కొన్ని బానిసకార్మికుల స్థానములు, దక్షి ణామెరికాలోని బ్రిటిషుగయానా, ఆవలివైపున బందీల బంపుట కేర్పడిన టాస్మేనియా ద్వీపము, ఆస్ట్రేలియాలోని 'బాటనీబే' అను అఖాతస్థానమును మాత్రము, బ్రిటిషు సామ్రాజ్యమున జేరియుండెను. క్యూబాను ఫిలిప్పైనుదీవుల లో గొన్నిస్థానములను స్పెయిను నిలుపుకొనెను. పోర్చు గలుకు ఆఫ్రికాలో ప్రాచీనరాజ్యశేషము కొంతయుండెను. తూర్పున ఇండియాదీవులలో ననేకములు, డచ్చిగయానా, డెన్మార్కు, వెస్టిండీసులో ఒకటిరెండుదీవులు, హాలండు ఆధీనముననుండెను. ఫ్రాంసుకు ఒకటిరెండు వెస్టిండీసు దీవులు ఫ్రెంచిగయానాయు ఉండెను. ప్రపంచమున

యూరపురాజ్యముల కవసరమైనది, వారుసంపాదింపబోవునది, ఇంతేయనితోచెను. ఒక్క ఈస్టిండియాకంపెనీమాత్రము వ్యాపకధోరణిలోనుండెను.

యూరపువారు నెపోలియను యుద్ధములలో నిమగ్నులై యుండినపుడు, తూర్పున ఈస్టిండియాకంపెనీవారనేకగవర్నరుజనరలులక్రింద, ఇండియాలో నంతకుపూర్వము త్తరమునుండి వచ్చిన తురుష్కాది దండయాత్రికుల పద్ధతినే, అవలంబించిరి. వియన్నాసంధి యనంతరము, ఆకంపెనీవారు పన్నులు విధించుచు,యుద్ధములుచేయుచు, ఆసియాలోని యితరప్రభుత్వములకు ప్రతినిధులనంపుచు, కొంత అధికారముగల రాజ్యమైరి; వారు అచటిద్రవ్యమును పశ్చిమమునకుబంపు ధోరణిమాత్రము మానలేదు.

కొంతకాల మొకరాజుకు మరికొంతకాల మింకొకరికి సహాయకులై, ఆకంపెనీవారు తుదకందరిపై ప్రబలులై సర్వాధిపత్యమున కెట్లువచ్చిరో, ఇటవివరింపవీలులేదు. అస్సాం సింధు అయోధ్యరాష్ట్రములకును, వీరిబలము వ్యాపించెను. ఈనాటివిద్యార్థుల కుపరిచితమగు రీతిని, సామంతరాజ్యముల అతుకులతో, వానినన్నిటిని చుట్టుముట్టి, బ్రిటిషుఅధికారములోనున్న పెద్దరాష్ట్రములుగల హిందూదేశ రాజ్యాకార మేర్పడజొచ్చెను. అంతనచట

దేశీయసిపాయీల తీవ్రవిప్లవముజరిగి, తరువాత 1858లో, ఈకంపెనీవారి ఆసామ్రాజ్యమును బ్రిటిషుప్రభుత్వము వారు లాగుకొనిరి. "హిందూదేశప్రభుత్వపు యుక్తపరిపాలన" కై ఏర్పడిన శాసనమువలన గవర్నరుజనరలు 'వైస్రాయి' (=రాజప్రతినిధి)గ మారెను. కంపెనీవారి స్థానమున, బ్రిటిషుపార్లమెంటుకు బాధ్యుడగు భారత మంత్రి యేర్పడెను. 1877 లో, బీకన్సుఫీల్డుప్రభువు విక్టోరియారాణిని హిందూదేశచక్రవర్తినిగా బ్రకటించి, సామ్రాజ్యతత్వమును బూర్తి చేసెను.

భారతదేశము ఇంగ్లండు ఇప్పుడీవిచిత్రరీతిని కలుపబడియున్నవి. హిందూదేశపాలన మింకను మొగలాయి సామ్రాజ్యపద్ధతినే యున్నది. కాని పూర్వపుమొగలు చక్రవర్తి స్థానమును, రాజాలంకృతమగు బ్రిటిషుప్రజాసత్తాకరాజ్య మాక్రమించెను, హిందూదేశమున వ్యక్తి నిరంకుశత లేదు; కానిఆపాలనము నిరంకుశముగనే యున్నది. దానిపాలనలో నిరంకుశరాజత్వపు లోపములు, ప్రజారాజ్యోద్యోగుల వ్యక్తిలోపము, బాధ్యతాశూన్యత, చేరియున్నవి. భారతీయుడు తనబాధలచెప్పుకొనదలచుచో, తాదర్శింపదగిన రాజెవరును గన్పింపరు. అందుల చక్రవర్తియొక్క స్వర్ణమూర్తి. ఆభారతీయుడు ఇంగ్లండులో

కరపత్రముల బంచిపెట్టుటయో, లేక బ్రిటిషువారి కామ
న్సు సభలో ప్రశ్నలడిగించుటలో జరిపింపవలెను. పార్ల
మెంటు బ్రిటిషుకార్యములలో నిమగ్నమైయున్నకాలదిని,
ఇండియావిషయమున దృష్టితగ్గిపోయి, హిందూదేశము
అచటిఅధికారవర్గపు కరుణపై నాధారపడి యుండును.

రైలుమార్గములు స్టీమరులు విరివిగా వ్యాపించు
వరకును, ఇండియాలో దప్ప యింకెక్కడను యూరపి
యను సామ్రాజ్యము లధికముగా వ్యాపింపలేదు. బ్రిట
నులోని ఒక తెగరాజ్యాంగవేత్తలు ఖండాంతరపు ఆస్తులు
రాజ్యములసత్పరిపాలనకు హానికరములని యెంచిరి.ఆస్ట్రేలి
యాలో ఇంగ్లీషువారివ్యాప్తి మొదట మందముగనుండె
ను; కాని 1842 లో విలువగల రాగిగనులును, 1851
లో బంగారుగనులును అచ్చట దొరకినంతనే, అది నూతన
ప్రాముఖ్యమును బొందెను. ప్రయాణసౌకర్య వృద్ధిచే,
ఆస్ట్రేలియాఉన్ని యూరపుకు తేబడి, అందు విశేషముగ
అమ్మబడెను. 1849 వరకు, కనడా కూడ ఎక్కువఅభివృద్ధి
జెందలేదు. అచ్చటి ఫ్రెంచి బ్రిటిషు నివాసులకు మధ్యతగ
వులు, అనేక విప్లవములు, కలిగెను; తుదకు 1867 లో
కనడాలో ఫెడరలుడొమినియను (=సంయుక్తాధినివేశము)
విధానమేర్పడి, కల్లోల మణగెను. కనడావారి దృక్పథ

మును మార్చినది రైలుమార్గము. అందుచే సంయుక్త రాష్ట్రములలోవలె కనడావారును పశ్చిమదిశకు విరివిగ వ్యాపించి, ధనధాన్యాది వస్తువులను యూరపుకు సులభముగ సప్లై చేయ వీలుకలిగెను; వారు విరివిగ వేగముగ పెరుగుచున్నను, భాషలోను ఆదర్శములోను అభిమానమునందును ఒకేజాతిగ నుండగల్గిరి. రైలుమార్గములు స్టీమర్లు తంతిమార్గము కాలనీల అభివృద్ధిపరిస్థితులన్నిటిని మార్చివేసెను.

1840 కి పూర్వమే, న్యూజిలండులో ఇంగ్లీషువారి వలసలేర్పడి, ఆద్వీపసౌకర్యముల నుపయోగించుకొనుటకు 'న్యూజిలండు భూమికంపెనీ, ఒకటి యేర్పరుపబడెను. 1840 లో న్యూజిలండుకూడ బ్రిటిషువారి కాలనీలరాజ్యములందు జేర్చబడెను.

బ్రిటిషురాజ్యము లన్నిటిలో ముందుగా, ఈక్రొత్త ప్రయాణసౌకర్యములవలని ఆర్థికలాభములను కనడా పొందెను. ఇంతలో దక్షిణఅమెరికాలోని రిపబ్లికులు, ముఖ్యముగా 'అర్జంటైను', పశువులవర్తకమందును, కాఫీపంటయందును, యూరపుతో ప్రయాణసౌకర్యలాభముల గమనింపబొచ్చిరి. ఇంతకుపూర్వము ఈనిర్జనవన్యప్రదేశముల బంగారము, ఇతరలోహములు, పచారిదినుసులు, దంత

ములు, బానిసలవ్యాపారము, యూరపియనురాజ్యముల నాకర్షించెను. 19 వ శతాబ్దము చివరకు యూరపులో జనాభా పెరుగుటచే, ఆప్రభుత్వములు ముఖ్యాహారపదార్థములకై, ఇతరప్రాంతములపై నాధారపడిరి. దీనికితోడు పెంపొందుచున్న వైజ్ఞానిక పరిశ్రమపద్ధతులచే, ఆపరిశ్రమలలో వాడుటకై కొత్తముడివస్తువులకు, క్రొవ్వు, సైనము, రబ్బరు, మొదలగు యిదివరలో లెక్కచేయబడని పదార్థములకు గిరాకి గలిగెను. బ్రిటను, హాలండు, పోర్చుగలువారు తమపాలనలోని రాజ్యములందు ఉష్ణదేశసమశీతోష్ణదేశసంబంధమగు వస్తువులుండుటచే, అత్యధికవర్తకలాభమును బడయుచుండిరి. 1871 తరువాత, జర్మని, ఫ్రాన్సు, తరువాత కొంతకాలమునకు ఇటలీ, ఇతరులాక్రమించని ముడివస్తువులుగల ప్రదేశములకొరకును, ఆధునికనాగరికత వ్యాపింపజేసి లాభము పొందవీలగు ప్రాచ్యదేశములకొరకును, వెదుకజొచ్చిరి.

మన్రోసిద్ధాంత మడ్డుపరచిన అమెరికాలో తప్పతక్కిన ప్రపంచమంతటను రాజకీయరక్షణలేని ప్రదేశములకై యూరపియనులలో సంఘర్షము బయలుదేరెను.

యూరపువారికి తమసమీపమందున్న ఆఫ్రికా బాగుగ తెలియనిదై, అనేకావకాశములు గలదైయుం

డెను. 1850 వరకది అంధకార బంధురమగు విచిత్రఖండ ముగ నుండెను; ఈజిప్టుతీరదేశము మాత్రము తెలిసియుండెను. ఆఫ్రికాలోనికి మొదట చొచ్చుకొని పరిశోధించి వచ్చిన ధీరాన్వేషకుల ఆశ్చర్యకథలగాని, వారి మార్గమునంటివెళ్లిన రాజకీయ ప్రతినిధులు పాలకులు వర్తకులు వలసజనులు వైజ్ఞానికులు చెప్పు కథలగాని, ఇచ్చో వర్ణింప వీలులేదు. అతివిచిత్రమగు మఱ్ఱిగుజ్జులబోలు నరజాతులు, 'ఒకాపీ' వంటి నూతన మృగములు, అద్భుతఫలపుష్పములు, క్రిమికీటకములు, భయంకరరోగములు, దిగ్భ్రమగొలుపు గహనపర్వత దృశ్యములు, భూమధ్యపు విశాలసముద్రములు, మహానదులు, సెలయేళ్లు, ఇవియన్నియు నొకనూతనప్రపంచమైయుండెను. ఇచట జింబాబ్వేయొద్ద విస్తృతమగు నొక ప్రాచీననాగరికత దక్షిణముగా వ్యాపించిన చిహ్నములుగూడ కనబడెను. ఈనూతనప్రపంచమునకు యూరపియనులు వచ్చిరి. అప్పటికే అచట బానిసవర్తకులగు అరబ్బులు తుపాకుల ధరించియుండిరి; నీగ్రోలస్థితి కల్లోలముగ నుండెను.

1900 నాటికి, అనగా అర్ధశతాబ్దములో, యూరపుప్రభుత్వములు ఆఫ్రికానంతను అన్వేషించి, పటముగీచి, పరిశోధించి, అంచనాలువేసి, పంచుకొనిరి; ఈతగవులలో

అచటిదేశీయుల క్షేమ మొంతమాత్రమును లక్ష్యపెట్టరైరి; అరబ్బు బానిసవర్తకుల తొలగింపకున్నను, వారిని నిరోధించిరి. కాని బెల్జియము కాంగో అడవులలో దేశీయజాతుల నిర్బంధించి తమకూలిచేయించు రబ్బరుకై, అనుభవములేని యూరపియను ఉద్యోగులు దేశీయుల బాధించి, ఘోరదౌర్జన్యము లొనరించిరి; తుదిసమయమున, యూరపియను ప్రభుత్వమును నిర్లోపికాను.

బ్రిటిషువారు 1883 లో ఈజిప్టు వశపరచుకొనిరి. ఈజిప్టు టర్కీవారి సామ్రాజ్యమందు చేరియున్నను, బ్రిటిషువా రీజిప్టు వదలలేదు. 1898 లో, 'కలనల్ మార్చండ' ను నొకడు పశ్చిమతీరమునుండి, మధ్య ఆఫ్రికాదాటి 'ఫషోడా' యొద్ద ఉత్తరనైలు నాక్రమింపబోయెను; అందుచే నాతగవు ఫ్రాన్సు బ్రిటనుల యుద్ధమువరకు లాగను. దీనినిక్కడ వివరింప స్థలము లేదు.

ప్రథమమున బ్రిటిషుప్రభుత్వము దక్షిణాఫ్రికాలోని 'బోయర్లు'అను డచ్చినివాసులను ఆరెంజినదిరాజ్యములోను ట్రాన్సువాలులోను స్వతంత్రప్రజాస్వామ్యముల స్థాపించుకొన నిచ్చెను; కాని 1877 లో విచారించి, ట్రాన్సువాలు ప్రజాతంత్రరాజ్యమును మరల సామ్రాజ్యమున గలుపుకొనెను. ట్రాన్సువాలు బోయర్లు పోరాడి, మజూబా

పర్వతయుద్ధానంతరము (1881), స్వాతంత్ర్యము సంపాదించిరి. పత్రికల ప్రచారము 'మజూబా' పర్వతము నిరంతరము ఇంగ్లీషువారికి జ్ఞప్తికివచ్చునటుల జేసెను. 1899 లో నా రెండు రిపబ్లికులతోను బ్రిటనుకు యుద్ధముకలిగి, మూడేండ్లు బ్రిటిషువారి కపారమగు వ్యయమై, తుద కా రెండు రాజ్యములును లొంగిపోయెను.

అవి చాలకాల మిట్లు లొంగియుండ లేదు. బ్రిటనులో అప్పుడు పాలించిన ప్రభుత్వపక్ష మోడిన తరువాత, 1907 లో బ్రిటిషులిబరలు పక్షమువారు దక్షిణాఫ్రికాసమస్యను చర్చించిరి. ఈపూర్వపు ప్రజాతంత్రకములు గూడ స్వతంత్రములై, కేప్ కాలనీ నేటాలులతో బాటు మనస్ఫూర్తిగా దక్షిణాఫ్రికారాష్ట్రముల 'యూనియను' (సమితి) లో జేరి, బ్రిటిషుప్రభుత్వముక్రింద, తమ్ము తామే పాలించుకొనెడి ఒకే 'ప్రజాతంత్రకము'గా నేర్పడెను.

25 వత్సరములలో ఆఫ్రికావిభజన మిట్లు పూర్తి యయ్యెను. పశ్చిమతీరమున స్వాతంత్ర్యమొందిన బానిసల స్థానమగు 'లైబీరియా', ముసల్మానుసుల్తాను ఆధిపత్యము క్రిందనున్న 'మొరాకో', 1896 లో అడోవాయుద్ధమున ఇటలీతో పోరి స్వాతంత్ర్యము నిలుపుకొన్న ప్రాచీన విచిత్ర

దేశమగు అబిసీనియా, ఈమూడు చిన్నదేశములు మాత్ర మాయాక్రమణలో బడలేదు.*

---

* 'వెస్టిండీసు' అని పైనచెప్పిన దీవులు అమెరికాసంయుక్త రాష్ట్రముల కాగ్నేయదిశ నట్లాంటికు మహాసముద్రావృతమై యున్నవి. 15వశతాబ్దిలో కొలంబసు భారతచీనాదేశముల జేరుటకు పశ్చిమసముద్ర యాత్రజేసినప్పు డీదీవులజేరి, అదియే హిందూదేశప్రాంతమని భావించెను. అందుచే పాశ్చాత్యులందరు వానిని 'ఇండీస్' అనిరి; ఈపొరబాటు తెలిసినమీదట, అవి 'వెస్టిండీస్' (పశ్చిమహిందూప్రాంతము) అనియు మనదేశమున కాగ్నేయదిశనున్న జావాసుమత్రాబోర్నియో మున్నగు ద్వీపములను 'ఈస్టిండీస్' (తూర్పుహిందూప్రాంతము) అనియు, పిలువ జొచ్చిరి. ఇట్లే మనభారతదేశమందు వ్యాపారమును తరువాత రాజ్యాధికారమును చేసిన ఇంగ్లీషుకంపెనీకి 'ఈస్టిండియాకంపెనీ' అని పేరు వచ్చెను. దానిస్థానమున మనదేశమునకు సర్వాధికారులుగానున్న బ్రిటిషు పార్లమెంటువారు ఇప్పు డమలులోనున్న 'మాంటేగుచెమ్సుఫర్డు' సభలను సలహాసంఘములుగనే వీని నుపయోగించుకొనుచు, లండనులోని 'ఇండియాకౌన్సిలు'ద్వారాను మనదేశమందు గవర్నరుగవర్నరుజనరలుల ద్వారాను వారి కార్యనిర్వాహకులద్వారాను మనదేశమును పాలించు చున్నారు. పార్లమెంటుదే అంత్యాధికారమను భావముతో, సాధారణముగా ప్రయోజనము లేకున్నను, మన రాజకీయనాయకులు కొందరు, ముఖ్యముగా మితవాదివర్గమువారు, అప్పుడప్పుడు పైనచెప్పినట్లు ఇప్పుడును ఇంగ్లండులో కరపత్రములపంచి కామన్సులో ప్రశ్నల నడిగించుచునే ఉన్నారు.

ఆఫ్రికాలో తూర్పుప్రాంతమందున్న అబిసీనియారా జిటలీతో 1896 లో పోరి స్వాతంత్ర్యము నిలుపుకొన్నను, ఇప్పటి ధోరణినిబట్టి

చూడఁ, అది చిరకాలము నిల్చునట్లు లేదు. ఇటలీవా రబిసీనియాతో యుద్ధమునకై విశ్వప్రయత్నములఁజేసి సేనలసిద్ధపఱచుచున్నారు. రెండు దేశములును నానాజాతిసమితిలో చేరియుండుటచే ఆసమితివారు న్యాయము పరిష్కరించి యుద్ధములేకుండఁజేయవలెనని అబసీనియారాజు కోరినాఁడు; జాతిసమితిలో ప్రబలులగు యూరపియను ప్రభుత్వములవారింకను అట్లు చేయుటలేదు. మొరాకో చాలవరకు ఫ్రెంచివారి ఆధిపత్యమున బడినది. లైబీరియా స్వేచ్ఛయు దాదాపు నామమాత్రమే; ఇప్పుడు ఆఫ్రికాలో యూరపియను విజృంభణ నెదుర్కొని పూర్తిగా స్వతంత్రమని చెప్పుకొనదగు దేశీయరాజ్యములేదని చెప్పవచ్చును.

ఆసియాలో యూరపియనుల ఆక్రమణ-జపానువృద్ధి.

ఆఫ్రికాలో యూరపియనుల ఆక్రమణ దాని శాశ్వత పరిష్కారమే అనుట, అధికసంఖ్యాకుల మతముకాదని తోచును; కాని చారిత్రకుడట్లు వ్రాయవలెను. 19వ శతాబ్దిలో యూరపియనులకు సూక్ష్మవిమర్శ చేయు అలవాటు లేక, స్థూలభావములే యుండెను. పాశ్చాత్యదేశము లందలి యాంత్రిక పరిణామముచే, యూరపియనులకు గలిగిన సదుపాయములు తాత్కాలికములు. వాటిచే మానవులపై యూరపియనుల నాయకత్వము శాశ్వతము గనుండునని, మంగోలుమహావిజయము మొదలగు వానిని రవ్వంతయేని యెరుగని కొందరు భావించిరి. విజ్ఞానమును దానిఫలితములను ఇతరులును గ్రహింపవచ్చునను జ్ఞానమే వారికి లేదు. చీనావారు, భారతీయులును, ఇంగ్లీషుఫ్రెంచి వారియంత నేర్పుతో బరిశోధనల జేయగల్గుదురని వారు తలపలేదు. పాశ్చాత్యులలో సమాజవిజ్ఞానోత్తేజనమును ప్రాచ్యులలో సమాజమాంద్యము పూర్వాచారపరత్వమును కలవనియు, అందుచే యూరపియనుల లోకప్రాబల్యము శాశ్వతమే యనియు, వారు భావించిరి.

ఈవ్యామోహమున, వివిధయూరపియను రాజ్యముల విదేశాంగశాఖవారు బ్రిటిషువారితో బాటు ప్రపంచ

మందలి అనాగరకవన్యస్థలులకై తగవులాడిరి; మరియు ఆసియాలోని సమృద్ధనాగరిక జనులనుగూడ, ముడి పదార్థములవలె వశపర్చుకొని గ్రహింపవచ్చునని, వారిని తమలో పంచుకొనజొచ్చిరి. భారతదేశమున లోలోన దుర్బలమైనను పైకి అద్భుతముగ గన్పట్టు బ్రిటిషుపాలక వర్గపుసామ్రాజ్యపద్ధతిని, ఈస్టిండీసులోనిలాభదాయకమగు డచ్చివారి విశాలరాజ్యమును, చూచి, పర్షియా టర్కీ ప్రాచ్యద్వీప చీనా జపానులలోగూడ నట్టివైభవము నొందవచ్చునని యూరపులోని కొన్ని ప్రత్యర్థిరాజ్యము లాశపడెను.

1898 లో జర్మనులు చీనాలోని 'కియాచౌ'ను పట్టుకొనిరి; బ్రిటిషువారు అందలి 'వీ-హై-వీ'ని ఆక్రమించిరి. మరియు రష్యనులు కొరియాలోని నౌకాశ్రయమగు పోర్టుఆర్థరు పురిని పట్టుకొనిరి. అంతట చీనాలో యూరపియనులయెడ ద్వేషానలము రగుల్కొనెను. యూరపియనులను క్రైస్తవులను కొందరిని సంహరించి, 1900లో, చీనులు తమ రాజధానియగు పెకినులోని యూరపియను ప్రతినిధుల కార్యాలయమును ముట్టడించిరి. † ఇంతలో యూరపియనులందరి మిశ్రసేనయొకటి 'పెకిను'కు నడుపబడి

† ఇదియే బాక్సరు విప్లవమనబడును.

ప్రతినిధుల రక్షించి, ఆదేశపు అమూల్యవస్తువుల విశేషముగ అపహరించిరి. అంతట రష్యనులు మంచూరియా నాక్రమించిరి. 1904 లో బ్రిటిషువారు టిబెత్తుపై దండెత్తిరి.

కాని యీమహారాజ్యముల తగవులలో, నవ్య రాజ్యమగు జపాను ముందుకువచ్చెను. ఈచరిత్రయందింత వరకును జపానుకు ప్రాముఖ్యము రాలేదు. మూలనున్న జపానువారి నాగరికత మానవజీవితపు పరిణామము కంతగా తోడ్పడలేదు. వా రితరులనుండి యధికముగ గ్రహించిరి; కాని, యితరులకేమియు నీయలేదు. అసలు జపానీయులు మంగోలుజాతివారు; వారినాగరికత, వ్రాత, సారస్వతము, శిల్పకళాదులు, చీనావారినుండివచ్చెను. వారి చరిత్ర చాలచిత్రము. క్రీ. శ. మొదటిశతాబ్దములలో వారిలో సామంతరాజ్యపద్ధతి యుండెను. ఫ్రాంసులో ఇంగ్లీషు వారి యుద్ధములవలెనే, ప్రాచ్యదిశనుజపానువారు కొరియా చీనాలపై బడుచుండిరి. యూరపుతో జపానుకు ప్రథమ సంబంధము 16 వ శతాబ్దమునగలిగెను. 1542 లో గొంత మంది పోర్చుగీసువారొక చీనాపడవలో జపానుచేరిరి. 1549 లో ఫ్రాన్సిసుగ్జేవియర్ † అను ఒక జెసూయిటు

† ఈయన 'ఏసుసమితి' స్థాపకులలో నొకడు; 1542 లో భారతదేశమున గోవాతిరువాన్కూరు మున్నగుచోట్లకేగి స్తవప్రచారము చేసెను.

ప్రచారకుడచ్చుట బోధింపసాగెను. కొంతకాలము జపాను పాశ్చాత్య సంబంధము నంగీకరించెను. క్రైస్తవప్రచారముచే చాలమందిజను లామతమును స్వీకరించిరి. 'విలియం ఆడమ్సు' అను నొకడు జపానీయుల కొంతరంగికుడై, గొప్పనౌకల నిర్మించువిధానము వారికి జూపెను. జపాను వారి నౌకలలో భారతదేశమునకును 'పెరూ'కును ప్రయాణములు జరిగెను. ఆసమయమున స్పానిషు డామినికనులకును ఫోర్చుగీసు జెసూయిటులకును ఇంగ్లీషుడచ్చి ప్రొటెస్టెంటులకును మధ్యపోరాటములుగలిగి, వారిలో ప్రతి వారు తక్కిన తమవిరోధులు ద్రోహబుద్ధితో నున్నట్లు జపానుప్రజల కొకరిపైనొకరు చాడీలుచెప్పి, వారిని జాగ్రత్త పడుమని హెచ్చరించిరి. కొంత ప్రముఖులగుచుండిన జెసూయిటులు బౌద్ధులహింసించి, అవమానింప మొదలు పెట్టిరి. తుదకు జపానువారు యూరపియనులందరు దుర్భరాసహ్యజాతియని, అందును కాతలికు క్రైస్తవమతము, పోపు ఇదివరలోనే ఫిలిప్పైనుదీవుల స్వాధీనపరచుకొన్న స్పానిషురాజు పన్నుచున్న, కుతంత్రచిహ్నము అని, నిశ్చయించిరి. ఈక్రైస్తవులబాధచే 1638 లో జపానీయులు యూరపియనులను బహిష్కరించిరి; 200 ఏండ్లవరకు అట్లేయుండెను. ఈ 200 వత్సరములలోను, జపానీయులు-

లోకాంతరమున నివసించుచున్నట్లుండి, మిగతా ప్రపంచముతో నెట్టి సంబంధము లేకుండిరి; తీరములవెంట పోవు చిన్న నౌకలుతప్ప, పెద్దనౌకల నిర్మింపనీయరైరి. జపానీయుడెవడును బయటకు పోవీలులేదు. యూరపియను లెవరును జపానులోనికి రానీలులేదు.

ఇట్లు రెండు శతాబ్దములకాలము జపానుకు ప్రపంచపు చరిత్రప్రవాహముతో సంబంధము లేకుండెను. జనాభా మొత్తములో నాలుగింట మూడుపాళ్లు కానటువంటి 'సమురై' లను సామంతరాజన్యులు నిరంకుశముగ ప్రజల బీడింపజొచ్చిరి. ఈలోపున తక్కినలోకమంతటను విశాలభావములు నూతనరాజ్యములు నేర్పడెను. నూతననిర్మాణపు నౌకలు తరుచు జపానుతీరములనుండి పోవుచు, కొన్నిసమయముల నౌకాభంగముచే నావికులు తీరము జేరుచుండిరి. తక్కిన ప్రపంచముతో సంబంధముండిన డెషిమా దీవిలోని డచ్చి వలస రాజ్యముద్వారా, జపాను పాశ్చాత్యరాజ్యములతో సమముగా వృద్ధిగాంచుట లేదని తెలియుచుండెను. 1837 లో, పసిఫికుమహాసముద్రమున నీటిపై చాలదూరమున జిక్కుపడిన కొందరుజపానీయనావికుల దీసుకొని, చుక్కలు చారలుగల యొకవిచిత్రపతాకముతో† జపానులోని

† చుక్కలు చారలు అమెరికాసంయుక్తరాష్ట్రపు జాతీయధ్వజచిహ్నము.

"యెడో" అఖాతముకొక నౌకవచ్చెను; దానిని ఫిరంగులతో జపానువారు పారద్రోలిరి. ఈపతాకమే మరికొన్ని నౌకలపై మరల గన్పింపమొదలిడెను. 1849 లో 18 అమెరికను నావికులు నౌకాభంగముచే జపానునేలపై జేరిరి; వారివిడుదల గోరుటకొక నౌకవచ్చెను. 1853 లో, 'కమ్మొడోర్ ఫెర్రీ' అను అమెరికను నౌకానాయకుడు నాలుగు యుద్ధనౌకలతో వచ్చి, పోస్తున్ననుపోక, అనిషిద్ధ తీరములందె లంగరువైచికొని, అప్పుడు జపాను పాలించుచుండిన యిరువురుప్రభువులకును రాయబారము లంపెను. 1854 లో నతడు మరల ఆవిరిచేనడపి పెద్దఫిరంగు లమర్చియున్న పది అద్భుతనావలతో వచ్చి, వర్తకమునకును, యితరసంబంధములకును, వరతులబంపెను. జపానువారు వారి కడ్డుపెట్టలేకపోయిరి. 500 రక్షకభటులతో సంధిపత్రము సంతకముచేయుటకు నౌకనుండి తమదేశములోని కావిదేశీయులుదిగిరి; తమవీథులలోగల్గిన ఆనూతన దృశ్యమును, జపానీయులు గుంపులుగామూగి, ఆశ్చర్యముతో జూడసాగిరి.

అమెరికా వెంబడి,రష్యా,హాలండు,బ్రిటను,వచ్చెను. "షిమనోసెకీ" జలసంధి ప్రాంతాధికారియగు జపాను ప్రభువొకడు, ఈదేశనౌకలపై తుపాకుల ప్రేల్పించెను.

కాని బ్రిటిషు డచ్చి అమెరికను ఫ్రెంచి యుద్ధనౌకలన్నియు జేరి ఏకమై ముట్టడించి, శతఘ్నులుప్రేల్చి, అచటి కోట బురుజుల ధ్వంసమొనర్చి, ఖడ్గధారుల జెదరగొట్టెను. తుదకు (1865) వీరందరుచేరిన సైన్యమొకటి 'కియోటో' యొద్ద జపానువారు కొన్ని సంధిమరతుల నంగీకరించు నట్లు జేసెను; ఇట్లు జపానుకు మరల ప్రపంచముతో సంబంధము కలిగెను.

ఈవృత్తాంతములచే విశేషావమానముకలిగి, జపానీయు లద్భుతజ్ఞానశక్తులతో దమ సంస్కృతిని సంస్థలను యూరపియనువారితో సమస్థితికి దెచ్చుటకు బూనుకొనిరి. అంతట జపానువారు మానవజాతి చరిత్రయం దిక నెన్నడును మరి యేజాతియు పొందని తీవ్రాభివృద్ధిగాంచిరి. 1866 లో, జపానీయులు మధ్యయుగమునాటి ప్రాచీన భూస్వాముల వికృతపద్ధతిలో నుండిరి; 1899 కి ఉత్తమాభివృద్ధిజెందిన యూరపియనురాజ్యములతో సములై, పూర్తిగ పాశ్చాత్యులవలెనైరి. ఆసియావారు యూరపియనులకు వెనుకబడిరని వారిస్థితి ఇక బాగుపడదని యెంచు లోకుల దురభిప్రాయమును వారు పోగొట్టి, యూరపువారి అభివృద్ధియే మందముగా నున్నట్లు తోపింపజేసిరి.

1894-95 లో, చీనాతో జపానుచేసిన యుద్ధము నిచ్చట వివరింపజాలము. జపానెట్లు పాశ్చాత్యరీతికి వచ్చెనో అందుచే దెలిసెను; జపానుకు అతిసమర్థమగు పాశ్చాత్యపద్ధతిసేనయు,చక్కని చిన్న నౌకాదళమును గూడ నుండెను. జపానుకుకల్గిన పునరుజ్జీవ విశేషమును బ్రిటిషు వారు అమెరికావారు గ్రహించి దానిని యూరపియను రాజ్యమువలె గౌరవింపజొచ్చిరి; ఆసియాలో భారతదేశమువంటి యితరప్రాంతములకై వెనుకుచుండిన తక్కిన యూరపియను రాజ్యముల వారు మాత్ర మాపరిస్థితి గ్రహింపరైరి. మంచూరియాలోనుండి కొరియాకు రష్యా వ్యాపించెను.ఫ్రాంసు అప్పటికే దక్షిణమున బర్మాకాగ్నేయ ప్రాంతమందున్న టాంకిన్ అన్నాములలో తన అధికారము స్థాపించుకొనెను. జర్మనీ యెంతైన ఆక్రమణ దేశమునకై వెదుకసాగెను. ఈమూడు రాజ్యములును చీనానోడించుటవలన చీనానుండి జపాను యెట్టిలాభమును బొందనీయకుండ జేసిరి; యుద్ధమం దలసియున్న జపానును మరల యుద్ధము కలుగునని వారు బెదరించిరి.

జపాను తాత్కాలికముగ లొంగి, సైన్యమును కూడదీసుకొనెను; పదేండ్లలో జపానుకు రష్యాతో యుద్ధముకలిగెను;అందు యూరపియనులకు గర్వభంగమై,

ఆసియాలో నూతనశక మారంభించెను. పాపము, రష్యను ప్రజలకంత దూరమున తమకుగలుగనున్న యీయాపత్తు సంగతియే తెలియదు. శ్రీమంతులగు కొందరు రష్యను రాజ్యాంగవేత్తలు ఈ నెత్తిదాడియన్న నిష్టము లేకుండిరి. కాని రష్యాలో జారుచుట్టును శ్రీమంతులగు కొంద రాశా పరులు అతని బంధువులగు ప్రభువర్గీయులు జేరి, మంచూరియా చీనాల నోసిపి చేయుటకై యత్నించుచు, వెనుదీయుట కెంతమాత్రము నంగీకరింపరైరి. అంతట జపాను వీరుల సేనలు నావలపై పోర్టుఆర్థరు రేవుకును కొరియాఖను చేరెను. సైబీరియను రైలుమార్గముమీదుగా బండ్లకొలది అనేక రష్యను జానపదులు ఆదూరరణరంగములోనికి పంపబడి, అందు జపానుయోధుల శస్త్రముల కాహుతియైరి.

సరియగు నాయకత్వము సాధనసామగ్రి లేని యీ రష్యను అక్షౌహిణులు సముద్రముపైనను భూమిమీదను గూడ నోడెను. రష్యనుల బాల్టిక్ నౌకాదళము ఆఫ్రికా నంతను జుట్టివచ్చి, 'చుషిమా' జలసంధియొద్ద జపానీయులచే పూర్తిగా ధ్వంసముచేయబడెను. దూరదేశమందు తమవారి వ్యర్థనాశముచే రష్యనుప్రజలు కుపితులై, తిరుగబడిరి. అందుచే 1905 లో 'జారు' యుద్ధము ముగించెను.

ఆసంధిప్రకారము 1875 లో రష్యా ఆక్రమించిన సఘేలి యను దీవి దక్షిణభాగమును, కొరియాను జపానువారి కిచ్చివేసి, జారు మంచూరియా గూడ వదలుకొనెను; అంతట ఆసియాపై యూరపియనుల దండయాత్ర లంతమొందవచ్చి, యూరపియనుల ఆక్రమణపట్టు సడలజొచ్చెను*

---

* రష్యాజపానుయుద్ధానంతరము ఆసియాలోని యితరదేశముల వలె భారతదేశమునగూడ నూతనజాతీయభావము జనించెను. కొన్ని నూతనపరిశ్రమలు విద్యాలయములు స్థాపింపబడెను. అంతట 1908 లోను 1919లోను రాజ్యాంగమున కొన్ని సంస్కరణములుగావింపబడెను. చీనాలో జాతీయోద్రేకము కలిగి, 1912లో చక్రవర్తి తొలగింపబడి,రిపబ్లికు అనగా ప్రజాతంత్రక ప్రభుత్వము స్థాపింపబడెను. కాని కొలదికాలములోనే భేదము లంకురించి, అంతర్యుద్ధములు కలిగెను. యూరపుయుద్ధఫలితముగ జపాను బలమధికమయ్యెను. 1923లో గొప్పభూకంపము ఉప్పెన అగ్నిప్రమాదముకలిగి,రాజధానికినష్టముకలిగెను;కానిజపానీయు లసాధారణ ధైర్యోత్సాహములతో పునర్నిర్మాణము చేసికొనిరి. జపాను జనసంఖ్య వేగముగ వృద్ధియగుచుండ, కొండలతో నిండియున్న ఆచిన్న ద్వీపములు తమ వ్యవసాయాదులకు చాలక వేరువలసప్రదేశములకొరకును ఆజనుల కార్మికయంత్రాగారములందలి వస్తువుల వ్యాపారవ్యాప్తికొరకును అన్యదేశములందువ్యాపింప యత్నమునారంభించిరి. తమకు దక్షిణమందున్న ఆస్ట్రేలియాలో విశేషభాగమచ్చటి శ్వేతజనుల వాసమునకలవికాని దగుటచే, తమకు వీలుగానున్న ఉత్తరాస్ట్రేలియాకు పోవుటకు జపానీయు లుత్సహించిరి; కాని ఆస్ట్రేలియను లాప్రదేశము ఖాళీగానున్నను సరేగాని శ్వేతేతరులనందు వలసకు రానీయరైరి. 1926

లో చీనాలో ముఖ్యనగరమగు షాంఘైపై జపానీయులు దాడిసలిపిరి. తరువాత 1930-1931 లో మంచూరియా నాక్రమించి, దానిని చీనా నుండి స్వతంత్రముజేసి, దానికి 'మంచూకో' అను పేరిడిరి; అది పేరునకు స్వతంత్రమైనను జపానీయులలోనిదే. ఇది జాతిసమితిసూత్రములకు భిన్నమైనను జాతిసమితివారందుకు తగుచర్య యేమియు సలుపలేదు. మంచూకో-ఇప్పుడు జపానువారి గర్భములోనే యున్నది. చీనాజపానులమధ్య పరస్పరానుకూలమగు సంధికై ప్రయత్నము జరుగుచున్నది.

1914 సం॥రంలో బ్రిటిషుసామ్రాజ్యము.

బ్రిటిషుసామ్రాజ్యమునకు రైలు స్టీమరు సౌకర్య మాధారము. దాని వివిధభాగముల నిటక్షిప్తముగ గమనింతము. ఇది యంతకుముం దెన్నడు లేని విచిత్రరాజకీయ సమ్మేళనము.

వీటిలో మొదటిది ఆసంస్థకంతకు కేంద్రమగు బ్రిటిషుదీవులు; అది రాజయుతమగు "ప్రజాతంత్రక"ము. ఇం దైర్లండు కలసియుండుట ఐరిషుప్రజలలో చాలమంది కిష్టముకాదు. ఇంగ్లండు, వేల్సు, స్కాట్లండు, ఐర్లండుల శాసనసభల కలయికచే బ్రిటిషుపార్లమెం టేర్పడెను. పార్లమెంటులో అధికసంఖ్యావర్గమువారు ముఖ్యామాత్యుని మంత్రిమండలిని నిర్ణయింతురు. వారు తరుచు బ్రిటిషువారి స్వీయపరిస్థితుల సందర్భమునుబట్టి ఏర్పడుదురు. ఈమంత్రివర్గమే మిగిలిన సామ్రాజ్యమునంతను శాంతియుద్ధాధికారములతో సహా, అంత్యాధికారము గల్గి పాలించును.

బ్రిటను తరువాత, రాజకీయముగ ముఖ్యమైనవి ఆస్ట్రేలియా, కనడా, బ్రిటిషువారి చిరకాలాక్రాంతమగు (1583) న్యూఫౌండ్‌లండు, న్యూజీలండు, దక్షిణా

ఫ్రికా సమితి, ఇవియన్నియు స్వపరిపాలనగలిగి క్రియలో స్వతంత్ర రాజ్యములై, బ్రిటనుతో మైత్రికలిగియుండును. తత్కాలపు బ్రిటిషు ప్రభుత్వము వారు స్థితిలో ప్రతిరాజ్యమందు రాజాతరపున ఒక ప్రతినిధిని నియమింతురు.

తరువాత ముఖ్యమైనది భారతదేశము; ఇందు రక్షితులగు పరాధీనసంస్థానములతో సహా, ఏ జనులకును గూడ, ఆంగ్లప్రభుత్వముండును. ఇది మొగలుదర్బారు వంటిది. ఈ భారతసామ్రాజ్యమునకు బ్రిటిషురాజును, పార్లమెంటువారి అధికారము క్రింద ఇండియా కార్యాలయము వారును, పూర్వపు తురుష్కరాజ వంశీయుల స్థానము నాక్రమించిరి.†

అటుతరువాత ముఖ్యమైనది ఈజిప్టు; ఇది ఇంకను నామమాత్రమున తురుష్క సామ్రాజ్యములోనిదై, ఖెడీవ్ అను ప్రత్యేక రాజుగలదయ్యు, బ్రిటిషు అధికారవర్గ నిరంకుశపాలనలోనిదై, సందిగ్ధస్థితిలో నున్నది.

అంతకంటెను అస్పష్టముగ బ్రిటిషువారిచేతను, బ్రిటిషువారికి లోనైన ఈజిప్టు ప్రభుత్వముచేతను, ఆక్రమిం

†మనదేశమున మొగలు తురుష్కసామ్రాజ్యము ఇంగ్లీషువారధికారులగుటకు చాలపూర్వమే క్షీణించిపోయెను. మహారాష్ట్రరాజులును ఇతరహిందూసిక్కురాజులును అప్గనువంశీయనవాబులును ఇంగ్లీషువారి కాయాప్రాంతములను వశముచేసిరి.


పబడి పాలింపబడునది, ఆంగ్లో ఈజిప్షను 'సూడన్' దేశము.

ఇవిగాక, ఎన్నుకొనబడిన శాసనసభలు నియమితులైన కార్యనిర్వాహకవర్గములతో కొంతవరకు స్వపరిపాలనగల్గి, కొన్ని బ్రిటిషువారి స్వంతమును కొన్ని యితరములునగు మాల్టా, జమైకా, బహామాస్, బెర్మ్యూడాల వంటివి గలవు.

అటుపైన, బ్రిటిషుప్రభుత్వమువారి వలసరాజ్యముల కార్యస్థానముచే నిరంకుశముగ పాలింపబడుచు, నియమితశాసనసభలు కలిగిన †సింహళము, ట్రినిడాడ్, ఫిజీ, గవర్నరులున్న జిబ్రాల్టరు, సెంటుహెలీనా, కలవు. ఇవి 'క్రౌనుకాలనీ' లనబడును. ఇవిగాక, రాజకీయముగ బలహీనములై, అనాగరకజాతులకావాసమై, ముడిపదార్థములు సమృద్ధిగ గలవై, పేరుకు రక్షితదేశములగు, బసూటాలాండు వంటివికలవు; ఇందు దేశీయరాజులపై హైకమిషనరును నియమింతురు. రోడీషియా మొదలగు

---

† ఇవి క్రౌనుకాలనీలనబడును. ఇటీవల సింహళమునకు క్రొత్త రాజ్యాంగశాసనము (స్వల్పాధికారముల నిచ్చుచు) తయారుచేయబడినది.



యూరపియనుల రాజ్యములు (1914)
కనడా
సంయుక్త రాష్ట్రములు
దక్షిణ అమెరికా
శాంతమహాసముద్రము
అట్లాంటిక్ మహాసముద్రము
రష్యా
సైబీరియా
మంచూరియా
మంగోలియా
చీనా
హిందూ మహాసముద్రము
ఇటాలియను
డచ్చి
బ్రిటిషు
రష్యను
బెల్జియము
ఫ్రెంచి
జర్మను
'జగత్కథ'

చోట్ల కొన్ని కంపెనీలు, అందుపైన హైకమీషనరును, పాలించును. ఇవి ఉష్ణప్రదేశములు. ఈ రాజ్యములలో కొన్ని కాలనీకార్యాలయము ద్వారాను, కొన్ని విదేశాంగ కార్యవర్గముద్వారాను, కొన్ని ఇండియా ఆఫీసు అనగా భారతకార్యాలయము ద్వారాను, సంపాదితములు; కాని మొత్తముమీద అనేక చాల భాగముపై కాలనీ పాలకవర్గమువా రధికారమునహించిరి.

ఏ ఒక్క అధికారవర్గముకాని, ఏ ఒక్కవ్యక్తిగాని, బ్రిటిషుసామ్రాజ్యసంపాదనను నిర్ణయింపలేదని యిందుచే స్పష్టము. ఇది అంతకుపూర్వపు సామ్రాజ్యములకు భిన్నములగు రాజ్యసంస్థల గ్రోగు; నాటి కందుచే శాంతి రక్షణ గల్గెను. ఉద్యోగులు పీడించినను, అసమర్థులైనను, ఆంగ్లదేశమువా రశ్రద్ధనహించినను, అధీనజాతులనేకులు దాని నోర్చుకొని సహించిరి. ఆథెన్సుసామ్రాజ్యమువలెనే ఆసామ్రాజ్యమునకు సముద్రముపై రాకపోకలసౌకర్యమాధారము; బ్రిటిషునౌకాదళము దీనికిమూలబలము. నౌకానిర్మాణము, స్టీమర్లు, నౌకాసైన్యము, 16,19 శతాబ్దముల మధ్య అభివృద్ధిచెందుటచే, బ్రిటిషుసామ్రాజ్య మేర్పడెను. వాయుమండలమునను, భూమిపైనను, శీఘ్రగమనమునకు

నూతనసౌకర్యములభివృద్ధి జెందెనేని, ఏసమయమందైనను దానికిచిక్కు కలుగవచ్చును. *

* ఈసామ్రాజ్యములోని ఐర్లండు ప్రజలు రెండుశతాబ్దముల నుండి స్వాతంత్ర్యము గోరుచు ఇంగ్లీషువారితో పోరుచుండిరి. విశేష రక్తపాతముజరిగి, తుదకు 1921 నుండి ఐరిష్ఫ్రీస్టేటు అనుపేరట దానికి కనడావగైరాలబోలు డొమినియను స్వాతంత్ర్య మీయబడెను. అందు ఉత్తరభాగను ఆంగ్లవ్యాపారులకావాసము అగు అల్స్టరు మాత్రము బ్రిటిషుపరిపాలనములోనే ఉన్నది. అల్స్టరునుగూడ ఫ్రీ స్టేటులో చేర్చవలెనని, మరియు ఇంగ్లండుతో ఎట్టిసంబంధము లేకుండ తమకు సంపూర్ణస్వాతంత్ర్యము కావలెనని, ఐర్లండుప్రజలు తమ అధ్యక్షుడగు డివేలరా నాయకత్వమున ఆందోళనచేయుచు, ఆంగ్లదేశప్రభుత్వముతో తమకున్న రాజకీయసంబంధమునుక్రమముగా త్రెంచివేసుకొనుచున్నారు. వెస్టుమినిస్టరు చట్టముమూలమున మిగిలిన కనడా, దక్షిణాఫ్రికా, బోలు అధినివేశరాజ్యములకుగూడ క్రమముగా సంపూర్ణస్వపరిపాలనహక్కును, ఇష్టమైనచో ఆంగ్లసామ్రాజ్యమునుండి సంపూర్తిగా వేరుబడు అధికారమును, ఆంగ్ల వస్తువులపైగూడ తమకుచితమని తోచినంతపన్నులు విధించుటకు హక్కును, ఉండుటకు ఇంగ్లీషువా రంగీకరించుచున్నారు.అధినివేశరాజ్యములును, బ్రిటనుకూడ, జనసంఖ్యలోను వస్తుసామగ్రి సదుపాయములోను మనభారతదేశముకు మిక్కిలి తీసిపోవును. పరాధీనదేశములన్నిటిలో మనభారతదేశమే చాలముఖ్యమైనది. తక్కిన బ్రిటిషుసామ్రాజ్యపు జనసంఖ్య అంతయు కలిపినను మనదేశపు జనసంఖ్యకు తగ్గిపోవును, భారతదేశమువల్లనే బ్రిటిషుప్రజలకును ఆప్రభుత్వముకును చాలలాభము కలుగుచున్నది. ఆసామ్రాజ్యపు మకుటరత్నము భారతదేశము అయినను, అధినివేశములకుగల నిజమగు అధికారములలో

దశాంశముగూడ మన దేశమున వసనకు లేదు. మరియు ఇంగ్లీషువారితో బాటు అధినివేశప్రజలుగూడ మనదేశమందు వసించుటకు స్వేచ్ఛా వ్యాపారము ఉద్యోగములు చేయుటకు హక్కున్నను, మనకా దేశములందు మాత్రము స్వేచ్ఛతో వసించుటకుగూడ హక్కులు చాలవరకు నిరోధింపబడినవి. తూర్పు దక్షిణాఫ్రికాలలో ఆంగ్లేయులకు పూర్వమునుండి వలసబోయి స్థిరవాసులైయున్న భారతీయుల హక్కులుగూడ ఇటీవల తగ్గించివేయబడి, చాల నిర్బంధము చేయబడుచున్నవి. ఈ అధినివేశములలో ఆదిమప్రజలు చాలవరకు క్షీణించిరి. తెల్లవారు ఇప్పుడచ్చటి ముఖ్యప్రజలు; వారిది బ్రిటిషువారిది ఒకేజాతి, ఒకేమతము, ఒకేనాగరికత; వారికి పరస్పరసహాయ మవసరము. ఈ అధినివేశములు విశాలప్రదేశములు; అందు జనసంఖ్య చాలతక్కువ. అందు శ్వేతజాతీయులే వసింపవలెనని, భారతీయులు జపానీయులు మొదలగు వారచ్చటి పౌరులు కాగూడదని, వారిపట్టుదల. పరస్పరసహాయయుతులై యుండుటచే అధినివేశపు శ్వేతజనులకింగ్లీషుప్రభుత్వమువారు విశేషాధికారము బుద్ధిపూర్వకముగ నిచ్చుట సహజము; మన దేశపు స్థితి వేరు.

యూరోపు మహాయుద్ధము కాగానే ఇంగ్లీషువారు ఈజిప్టుపై తుర్కీవారి నామమాత్రాధికారముగూడ తీసివేసి, తమ 'ప్రొటెక్టరేట్' అనగా రక్షకాధికారము ప్రకటించిరి. ఈజిప్టుజనులు మనయంత పరాధీనులు కాకపోయినను, కొంతవరకు వారిస్థితి మనస్థితినే బోలియున్నది; మనదేశపు దక్షిణమందున్న సింహళమును మనస్థితిలోనే యున్నది. ఇంతవరకు మనదేశపాలనలో చేరియున్న బర్మాను మనదేశమునుండి విడదీసి సింహళమువలె వేరు పాలనమేర్పడుటకు ఇంగ్లీషుప్రభుత్వమువారు చట్టమేర్పరచుచున్నారు. తక్కినమాల్టా, జిబ్రాల్టరు ఆదులకు యుద్ధాదులందే ప్రాముఖ్యము కలదు.

యూరపులో ఆయుధ యుగము.

1914-18, మహాసంగ్రామము.

స్టీమరు రైలుమార్గములు అతివిశాలమగు అమెరికను రిపబ్లికుకు, స్టీమర్లు ప్రపంచమంతట వ్యాపించిన బ్రిటిషు సామ్రాజ్యముకు, తోడయ్యెను; కాని యీభౌతికవిజ్ఞానాభివృద్ధిచే, యూరపులో క్రిక్కిరిసియున్న యితరజాతులలో వేరుఫలితములు గల్గెను; గుఱ్ఱపు రహదారుల నాటి కాలమున ఏర్పడినసరిహద్దులలోనే వారు ఇరుకుకొనియుండిరి. బ్రిటిషువారు సముద్రవ్యాప్తియందితరులకంటె ముందంజ వేసిరి. ఒక్కరష్యామాత్రము తూర్పుదిశను వ్యాపింపవీలుండెను; రష్యావారు సైబీరియాగుండ ఒక పెద్దరైలు మార్గమును నిర్మించి, జపానుతో తగవులో జిక్కికొనిరి. అక్కడ నుండి ఆగ్నేయదిశను పర్షియాహిందూదేశముల సరిహద్దులవరకు త్రోసికొనివచ్చి, బ్రిటిషువారికికొంత ఆగ్రహము కలిగించిరి. మిగిలిన యూరపియను రాజ్యములన్నియు జనాభివృద్ధిచే నానాటికి మిక్కిలి క్రిక్కిరిసిపోవుచుండెను. మానవజీవితపు నూతనపద్ధతులచే గల్గిన సదుపాయముల బొందుటకు, ఒకవిధమగు స్వచ్ఛందసంఘీభావ మేర్పర్చుకొనియో, లేక సర్వాధికారియగు రాజ్యముచే ఐక్యమొ

ఏర్పబడిరో, వారందరు తమపరిస్థితుల విశాలమొనర్చు కొనవలసియుండెను. ఆధునికాభిప్రాయము మొదటి పద్ధతి వంకకే మొగ్గియున్నను, రాజ్యాంగపుపూర్వసంప్రదాయము యూరపును రెండవపద్ధతివంకకే మరల్చినది.

3 వ నెపోలియను యొక్క ఫ్రెంచిసామ్రాజ్యము భగ్నమైనమీదట నవీనజర్మనుసామ్రాజ్యమేర్పడెను; అందుచే జర్మనుఆధిపత్యమున యూరపు అంతయు కూడదీయబడునని తోచెను. అస్థిరశాంతిలోనున్న ఆ 44 ఏండ్ల (1870—1914) లోను యూరపురాజకీయస్థితియట్లుండెను. చార్లమను సామ్రాజ్యము విచ్ఛిన్నమైనప్పటినుండియు, యూరపు ఆధిపత్యమున జర్మనీతో తీవ్రముగ పోటీపడుచున్న ఫ్రాంసు రష్యాతో సఖ్యముజేసి, తననీగసత్వమును బోగొట్టుకొన యత్నించెను. నెపోలియనుకాలమునుండి ఆస్ట్రియా 'పవిత్రరోమకసామ్రాజ్య' పదవిని త్యజించెను. ఆస్ట్రియా తోను కొంతవరకు నూతనయిటలీరాజ్యముతోను, జర్మనీ మైత్రినేర్పరచుకొనెను. బ్రిటిషురాజ్యము, తన మామూలు పద్ధతినే, యూరపియను రాజ్యాంగములలో ఐక్యము కల్పించుకొని కల్పించుకొననట్లుండెను. కాని క్రమముగా జర్మనుల నౌకాదళము తీవ్రముగవృద్ధినొందుట జూచి, విధిలేక ఇంగ్లీషువారు ఫ్రెంచిరష్యనువర్గమువారితో జేరిరి.

కైజరు రెండవవిలియం (1888—1918) అద్భుతభావములవలన, జర్మనులు రాజ్యపరిపాలనమందక పూర్వము సముద్రముపై సాహసకృత్యము లొనరించిరి; అందుచే తుదకు ఇంగ్లీషువారేగాక, జపాను, సంయుక్తరాష్ట్రము, గూడ, దానిశత్రువర్గమునందు జేరిరి.

ఈజాతులన్నియు ఆయుధముల సమకూర్చెను. ప్రతియేడును ఫిరంగులు, పరికరములు, యుద్ధనౌకలు, మొదలగువాని దయారుచేయుటకు ఆయాప్రభుత్వములు జాతీయద్రవ్యమును విశేషముగ ఖర్చుపర్చిరి. ఏమోటి కాయేడే యుద్ధము కలుగబోయి, ఆగుచుండెను. తుదకు యుద్ధమారంభించెను. జర్మనీ ఆస్ట్రియాలు ఫ్రాంసు రష్యా సర్వియాలపై బడెను; జర్మనుసైన్యములు బెల్జియము గుండ నడువ, జపానుతోసహా బ్రిటనువారు బెల్జియముకు సహాయులైరి. వెంటనే టర్కీ జర్మనీతో కలిసెను. 1915 లో ఇటలీ ఆస్ట్రియాపై యుద్ధమారంభించెను. ఆయేడే అక్టోబరులో బల్గేరియా మధ్యరాజ్యముల గూడెను. 1916 లో రుమేనియాయు, 1917 లో సంయుక్తరాష్ట్రములు, చీనాయును, జర్మనీపై యుద్ధమారంభించెను. ఈ మహాప్రళయమం దెవరిబాధ్యత యెంతయో వివరించుట కిందు వీలులేదు. మహాసంగ్రామము నేల మొదలిడిరనుట

కన్న, ఈమహాసంగ్రామము రాకుండ (జనులు) ముందు
గనే కనిపెట్టి యేల నివారింపరైరను ప్రశ్న ముఖ్యము. కొలదిమంది తమ చర్యలచే యుద్ధమునకు కారకులైరి; కాని ఉదారనిష్కల్మషభావముతో యూరపియనులకేకీభావము కల్గించుటకు బదులుగా, కోట్లకొలది జనులు ఉదాసీనులో బుద్ధిహీనులో దేశభక్తిపేరట ఆవేశయుతులో అయిరి; యుద్ధము సాగింపబడెను; ఇది ఎక్కువ శోచనీయము.

ఆయుద్ధపుక్లిష్ట వివరముల నిందిచ్చుటఅసంభవము. ఆధునికవిజ్ఞానాభివృద్ధిచే యుద్ధపద్ధతులు విశేషముగమారిపోయెనని ఆయుద్ధారంభపు కొన్నినెలలకే స్పష్టమాయెను. ఉక్కు, ప్రయాణము, రోగములు, మొదలగువానిపై భౌతికశాస్త్రముచే మానవునకు అపారశక్తి కల్గెను. ఈశక్తిని లోకులు తమ రాజకీయ వైజ్ఞానికజ్ఞానములబట్టి మంచికి చెరుపుకుకూడ వినియోగింపవచ్చును. యూరపుప్రభుత్వములన్నియు పూర్వపుద్వేషాసూయలకులోనై, నిరోధవినాశముల కమితశక్తుల సంపాదించిరి. ఈయుద్ధము ప్రపంచమంతటను దావానలమురీతి వ్యాపించి, విజేతలకు ఓడిపోయినవారికిగూడ అతగాదాకు తగని అపారనష్టము కలుగజేసెను. ఈయుద్ధపు ఆరంభదశలో, జర్మనులు పారిసుపైకి అద్భుతముగ విజృంభించిరి. రష్యనులు తూర్పు.

జర్మనీపై దాడివెడలిరి. ఈరెండును అరికట్టి నెట్టివేయ బడెను. అప్పుడు ఆ త్మరక్షణపద్ధతి వృద్ధియయ్యెను. కందక ములనుండి యుద్ధముచేయుపద్ధతి విస్తారముగ వ్యాపిం చెను; అందుచే నాయూసైన్యములు అపారనష్టముతోగాని ముందునకు నడువవీలులేక పోయెను. సేనలు యూరపున కడ్డముగ దీర్ఘమగు బారులుతీర్చి అగడ్తలవెనుక నిల్చి యుండిరి. లక్షలకొలది యోధులిట్లు రణరంగమందుండ, వీరివెనుక దేశజనులందరు వీరికాహారపదార్థములు మందు గుండుసామగ్రి అందజేయ పనిచేయుచుండిరి. యుద్ధకార్య ముల కవసరమగు పరిశ్రమలుతప్ప, మిగిలిన ఉత్పత్తిపరి శ్రమలన్నియు నిల్చిపోయెను; యూరపులోదృఢశరీరులగు పురుషులందరు సేనలలోనికో, నౌకాదళములోనికో, లేక వానినిమిత్త మేర్పడిన పరిశ్రమాలయములలోనికో, చేర్చు కొనబడిరి. కర్మాగారములలో పురుషులకుబదులు స్త్రీలు విస్తారముగ జేరిరి. ఈమహాసంగ్రామకాలమున, యుద్ధము చేయు దేశముల ప్రజలలో సగముకుపైగా, తమపూర్వ వృత్తుల మార్చుకొనియుండిరి. సాంఘికముగా వారు స్వస్థితిదప్పి, పరస్థితినొందిరి. విద్యవిజ్ఞానపరిశ్రమలు కొంత వరకు నిల్చిపోయెను; యుద్ధావసరములకే సర్వశక్తుల విని

యోగించిరి. యుద్ధాధికారులు ప్రభుత్వపు ప్రచారకులు పత్రికావార్తలగూడ నిరోధించి, తారుమారుచేసిరి.

ఇట్లు సందిగ్ధసమరముజరిగి, అంతట తీవ్రత యధికమై, కందకముల వెనుకనున్న ఆయావైరిసేనలకంపబడు ఆహారపదార్థముల ధ్వంసమొనర్చుటయు, వాయువిమానములనుండి దాడియు, మొదలిడెను. ఫిరంగులపరిమాణము వినాశకశక్తిక్రమముగానధికమయ్యెను; కందకములలోదాగి ప్రతిఘటించు సేనల నాశమొనర్చుటకై విషవాయువులు, బాంబులు, 'టాంకు' అను కదలు చిన్నకోటలు, మొదలగు అద్భుతపరికరములు కల్పింపబడెను. ఈయన్నిటిలో అంతరిక్షయుద్ధమే అత్యద్భుతము. ఇదివరలో స్థలజలములు రెంటిపైనే యుద్ధము జరుగుచుండెను; ఇపుడు యుద్ధము మూడవదగువాయువునకును వ్యాపించెను. ఇంతకు పూర్వము లోకమంతయు సేనలొండొంటి నెదుర్కొని తాకినపుడే, యుద్ధముజరిగెను. ఇపుడో ప్రతి-చోటనుయుద్ధమే. ప్రథమమున 'జెప్పెలిన్' (జర్మనువిమానము), అటుతరువాత బాంబుల ప్రయోగించు వాయువిమానములు; కేవల రణరంగమున నేగాక, దానిదాటి సకలపరిశ్రమల జేయు మామూలుప్రదేశములంతటను యుద్ధముజరుగసాగెను. నాగరికయుద్ధములలో, సైనికవర్గము ఇతరప్రజలు అనుభేద

మిపు డంతరించెను. ఆహారపదార్థముల బండించెడివాడు, దుస్తులకుట్టువాడు, కట్టెలగొట్టువాడు, ఇండ్ల బాగుచేయు వాడు, ప్రతిరైలుస్టేషను, గిడ్డంగికూడ, రహా ప్రయోగులు ధ్వంసముచేయదగినవిగనే యెంచబడెను. ఒక్కొకనెల గడ చినకొలదియు, విమానయుద్ధము అతిభీభత్సము నష్టకరము గాజొచ్చెను. తుదకుయూరపులోవిశేషభాగము ముట్టడు లకు, రాత్రులందు దాడికి, లోనయ్యెను. లండను పారిసు వంటిబహిరంగనగరములపౌరులు ప్రతిరాత్రియునిద్దురలేక, ఒకవంక బాంబులు ప్రేలుచుండ, విమానములపై పేల్చు ఫిరంగులు విపరీతధ్వనుల జేయుచుండ, అగ్నినార్పు యంత్రములు బాధితులకు సాయమొనర్చు శకటములు నిర్జనమగు చీకటివీధులందు నిరంతరము ధ్వనించుచు దిరుగ జొచ్చెను. ఈదారుణరంగముచే, వృద్ధులు చిన్నపిల్లలు మొదలగువారి మనశ్శరీరములకు మరియు నష్టముగలైను.

యుద్ధము వెన్నంటు అంటుజాడ్యములు 1918 లో యుద్ధాంతమువరకు ప్రవేశించలేదు. నాల్గేండ్లవరకు వైద్య విజ్ఞానమూలమున మామూలు అంటురోగములు రాకుండ నిల్చెను. కాని తుదకు ప్రపంచమంతటను ఇంఫ్లుయంజా మహావ్యాధిబయలుదేరి అందుచే అనేకలక్షలప్రజలు నశిం

-చిరి†. కొంతకాలముక్షామమురాకుండనిలుపుచేయబడెను. కాని, 1918 ఆరంభమున, యూరపులో చాలభాగము తీవ్రదుర్భిక్షము పాలయ్యెను. వ్యవసాయదారులు రణరంగమునకు యోధులుగ పోయిరి; ప్రపంచమం దాహారపదార్థముల యుత్పత్తి చాలతగ్గిపోయెను. మరియు, జలాంతర్గాము లపాయనష్టము గల్గించియు, సరిహద్దు లరికట్టబడి మామూలుమార్గములు పోయియును, ప్రపంచమందలి ప్రయాణసౌకర్యములు తారుమారగుటవల్లను, ఆపండినకొలదిపంటలనైనను సరిగా అందరకు అందింపవీలు లేకుండెను. వివిధప్రభుత్వములు ఆహారపదార్థముల సరఫరానుగూడ తమ వశమందుంచుకొని, తమప్రజలందరకు కొద్దికొద్దిగా పంచి యిచ్చుచుండిరి; (కంట్రోలు). నాల్గవయేడు వచ్చునప్పటికి లోకమునకు కట్టుగుడ్డలు తగ్గిపోయెను; గృహవసతి లేదు; ఆహారము జీవితావసరమగు ఇతరపరికరములు క్షీణించెను; ఆర్థికజీవనము వర్తకవ్యాపారము అగమ్యగోచరమయ్యెను. ప్రతివాని కేదో బాధ; చాలమందిజనులిదివర కెఱుగని కష్టములుబడిరి.

† ఈ ఇంఫ్లుయంజా వ్యాధి అప్పుడు మన భారతదేశమునకుగూడ వ్యాపించగా, అందుచే కొన్ని నెలలలో సుమారు 70 లక్షలమంది దేశీయులు చనిపోయిరి.

1918 నవంబరులో యుద్ధమాగిపోయెను. ఆసాలు వసంతఋతువున విశ్వప్రయత్న మొనర్చి, జర్మనులు పారిసు సమీపించిరి; ఆస్థితిలో మధ్యయూరపు రాజ్యములు నిర్విణ్ణములయ్యెను. ఆజనులు నిరుత్సాహులైరి; వారి సాధన శక్తులు నిశ్శేషమాయెను.*

---

*యుద్ధఫలితముగ జయమొందిన ఇంగ్లండు, అమెరికా, ఫ్రాంసులకు విశేషనష్టములతోబాటు, వారికి కొన్నిలాభములుకూడ గలిగెను. వాటివ్యాపారములు పునరుజ్జీవితములయ్యెను. జర్మనీ ఆస్ట్రియాలపోటీ (తాత్కాలికముగనైన) తొలగెను; జర్మనీవలసరాజ్యములు వారి అధికారములోనికి వచ్చెను; నష్టపరిహారముగ చాలద్రవ్యము జర్మనులనుండి రాబట్టబడెను. బ్రిటిషు సామ్రాజ్యమందంతర్భాగమగు భారతదేశము కూడ ఈమహాయుద్ధమునమిత్రమండలికి విశేషద్రవ్యరూపమునను రోధులమూలమునను చాల సహాయముచేసి, అనేకవష్టముల ననుభవించెను. ఆకారణమున హిందూదేశీయులకు స్వపరిపాలనాధికార మీయబడునని (యుద్ధము జరుగుచున్నప్పుడు) 1917 లో వాగ్దానము చేయబడెను; కాని 1919 లో స్వల్పసంస్కరణములుమాత్రమీయబడెను. మరియు ఆసమయమున టర్కీ అవమానింపబడి, తురుష్కులు తమరాజ్యమునాసియాలోనే ఉంచుకొని, అందు అంగోరానురాజధానిగా జేసికొనిరి. ఈకారణములచే 1919-21 లో భారతదేశమున విశేషాందోళనము కలిగెను.

రష్యాలో నవయుగము.

మధ్యయూరపు ప్రభుత్వములిట్లు క్రుంగెను; అందు కొకయేడుపూర్వమే, రష్యాలో రాజత్వ మంతరించెను. అర్థప్రాచ్యుడగు ఆ 'జారు' తాను పూర్వగోమక సామ్రాజ్యపు వారసుననుకొనెను. ఆమహాయుద్ధమునకు కొన్నేండ్లముందే, 'జారు' శిథిలప్రాయముగా చెడినట్లు సూచన లగుపించెను. రాజసభయంతయు 'రాస్పుటీన్' అను ఒక వంచకసన్యాసి అధీనమయ్యెను; సైనిక రాజకీయపాలన పద్ధతియంతయు శిథిలమైనాగరికమయ్యె యుండెను. యుద్ధారంభమున రష్యాలో నొక్కసారి జాతీయోత్సాహము వెలిగి, నిర్బంధమహాసేన పోగుచేయబడెను; కాని తగు యుద్ధసామగ్రి సమర్థులగు ఉద్యోగులు లేకయే, ఆనిరాధారవాహినులు జర్మను ఆస్ట్రియను సరిహద్దుల యుద్ధరంగమునకు గొనిపోబడెను.

యుద్ధారంభమున, 1914 సెప్టెంబరుకే, జర్మనీ తూర్పుభాగమున రష్యనుసేనలు జర్మనులతో యుద్ధము చేసెను. అందువలన అప్పటికి జర్మనులు పశ్చిమరంగమున ఫ్రాంసుపై జరిపిన ప్రథమదండయాత్ర నిలుపుఅయి, జర్మనులదృష్టి తూర్పువైపు తిరిగెను. వేలకొలది రష్యనుభటు

లాయుద్ధమున దారుణమరణబాధల నొందిరి; కాని ఆరంభమున ఆతూర్పుయుద్ధము లేనిచో, పడమటఘైంచివారు పూర్తిగా ఓడియుందురు; అందుచే పశ్చిమయూరపువారందరు ఆరష్యనులకు ఋణపడియున్నారు. కాని ఆయసంగతసామ్రాజ్యపు దీనజనుల కీయుద్ధభారము దుర్భరమయ్యెను. మందుగుండుఫిరంగులు లేకయే రష్యనుభటులు యుద్ధరంగమున కంపబడి, సమరోన్మత్తులగు సేనానులచే రణాగ్నియందు నోరులేని మృగములవలె ఆహుతి చేయబడిరి. కాని యెట్టిమూఢులకైనను సహనమునకు మితి యుండునుగదా ! ఆయనాథసైనికులలో, 'జారు' పాలన పద్ధతియం దసహ్యాభావము వ్యాపించెను. 1915 అంతము నుండి రష్యానుగూర్చి పశ్చిమపు మిత్రమండలివారాతురులై యుండిరి. 1916 అంతయు, రష్యావారాత్మరక్షణలో నుండిరి. జర్మనీతో వారికి ప్రత్యేకసంధి యగునని వదంతికలిగెను.

1916 డిశంబరు 29 తేదీని, రాస్పుటిన్ సన్యాసి రష్యా రాజధానియగు పెట్రోగ్రాడులో నొకవిందులో జంపబడెను. 1917 లో మార్చికి పరిస్థితులుమారి, పెట్రోగ్రాడులో ఆహారముకై బీదలు దొమ్మిచేసిరి; అది మహా విప్లవముగ పరిణమించెను. ప్రజాప్రతినిధి సభయగు

'డ్యూమా'ను అణచివేసి, విప్లవపక్షనాయకుల బట్టుకొనుటకు యత్నము జరిగెను. 'జారు' మార్చి 15 కు రాజ్యము వదలెను; 'ల్వోవ్.' యువరాజు క్రింద నూతనరాజ్యమేర్పడెను; మొదట మితము నియమబద్ధములగు క్రాంతితో స్థిమితమగు రాజ్యము సాధ్యమగునట్లుండెను. కాని రష్యాలో ప్రజలకు ప్రభుత్వమందు విశ్వాసము పూర్తిగా నశించుటచే, అట్టి సదుబాట్లు వీలుకాలేదు. యూరపులోని ప్రాచీనసంప్రదాయపు 'జారు'లు, యుద్ధములు, రష్యనుల కసహ్యముగ తోచెను. అందలి దుస్సహబాధలనుండి రష్యనులు శీఘ్రవిముక్తిగోరిరి. రష్యాపరిస్థితుల యథార్థస్థితిని మిత్రమండలివారు గ్రహింపలేరైరి. రష్యాలో రాజాస్థానమునకే అలవాటుపడిన అప్పటి మిత్రమండలిప్రతినిధులకు రష్యను భాషాజ్ఞానము లేదు; వారు ప్రజాభిప్రాయము గ్రహింపలేకపోయిరి; వారికిప్రజాతంత్రరాజ్యమన్న అయిష్టము; వారు నూతనప్రభుత్వమునకు చిక్కులుగల్పింప జొచ్చిరి. ఆ రిపబ్లికు అధ్యక్షుడగు 'కెరన్‌స్కీ' వక్త, సుముఖుడు; ఐనను స్వదేశమున సాంఘికవిప్లవము, బయట మిత్రరాజ్యముల వైముఖ్యము, అతనిస్థితిని క్లిష్టము చేసెను. అతడు తన ప్రజలకు సాగుకు వలయు భూమినిచ్చి, వారికి శాంతి గల్గింప యత్నించెను; కాని అందులకు ఈమిత్రమం

డలివా రంగీకరింపలేదు. ఫ్రెంచి బ్రిటిషుపత్రికలు, తమ మిత్రులగు రష్యావారు తిరిగి దాడివెడలవలెనని, తొందర చేయసాగెను. కాని యింతలో జర్మనులు భూమిపైనను సముద్రముపైనను రష్యనుల రేవుపట్టణమగు రైగాను తీవ్రముగ ముట్టడింపగా, వారికి విశ్రాంతిగల్గించుటకు బ్రిటిషు నౌకాదళమువారు బాల్టికుసముద్రముపై నైన దాడి జరుపరైరి. అందుచే నూతనరష్యా రిపబ్లికువా రసహాయులై పోరవలసివచ్చెను. బ్రిటిషు నౌకాదళనాయకుడగు ఫిషరుప్రభువు (1841-1920) తీవ్రముగ వాదించుచున్నను, సముద్రముపై సర్వాధికారము గల్గియుండియు, బ్రిటిషువారును వారిమిత్రులును (అప్పుడప్పుడు జలాంతర్గాములతో నీటిలో ముట్టడించుటతప్ప) ఆయుద్ధమంతటను బాల్టికుసముద్రమును జర్మనుల సర్వాధికారమునకే వదలిరి.

రష్యనుప్రజలుమాత్రము యుద్ధము నెట్లైన నంతమొందింప నిశ్చయించిరి. పెట్రోగ్రాడులో 'సోవియట్' అను కార్మికయోధుల ప్రతినిధిసభ యొకటి యేర్పరుపబడెను; స్వీడనుముఖ్యపట్టణమగు 'స్టాక్హోం'లో, సాంఘికవాదుల అంతర్జాతీయమహాసభ నొకదానిని సమకూర్ప యత్నించిరి. అప్పుడు బెర్లినులో ఆహారమునకై దోపిడి జరిగెను.

ఆస్ట్రియాజర్మనీలలో యుద్ధ మున్న చాల విసుగుగా నుండెను. 1917లో, అట్టి సాంఘికమహాసభ జరిగియుండినచో, ప్రజానుకూలమగు న్యాయమైన సంధియు జర్మనీలో రాజ్యపరివర్తనమును కలిగియుండుననీ, దరిమిలాసంగతులచే తెలియును. అట్టిసభ జరుగనీయని తన పశ్చిమమిత్రులను కెరెన్‌స్కీ ప్రార్థించెను; బ్రిటిషు లేబరుపక్షములో ఎక్కువమంది అందు కామోదించిరి; కాని అట్లగుచో ప్రపంచమంతటను సాంఘికవిప్లవము కలుగునని భీతులై, మిత్రమండలివారు దానిని నిషేధించిరి. వారివల్ల ప్రత్యక్షముగాను నైతికముగాను సహాయము లేక, ఆనిర్భాగ్యపు మితవాది రష్యను రిపబ్లికువారు, 1917 జూలై నెలలో, మొండిధైర్యముతో జర్మను ఆస్ట్రియనులపై తమ తుదిదండయాత్ర నారంభించిరి. మొదట కొంచెము జయించినను, తరువాత ఆ రష్యనుసైనికులు సర్వనాశ మొందిరి. అంతటితో రష్యనుజనులు నిరాశులైరి; సైనికులు,ముఖ్యముగా ఉత్తరప్రాంతమున, తిరుగబడిరి. 1917 నవంబరు 7 వ తేదీని, కెరెన్‌స్కీప్రభుత్వ మంతమొందెను. అధికారము సోవియటుల హస్తగతమాయెను. వీరి నాయకుడు 'లెనిను'; పశ్చిమప్రభుత్వములతో నిమిత్తము లేకుండ, రష్యా జర్మనీలు

'బ్రెస్ట్‌లిటోవిస్క్' యొద్ద, 1918 మార్చి 2 వ తేదీని, సంధి జేసికొనిరి.

వెనుకటి వాచాలరాజ్యాంగపువారితోను, 'కరెన్‌స్కీ' బోలు మితవాదివిప్లవకారులతోను, లెనినుగారి ఈ 'బాల్షివికు' పక్షముకు సంబంధము లేదు. వీరు 'మార్క్సు' సిద్ధాంత మనుసరించు కమ్యూనిస్టులు, అనగా సామ్యవాదులు; వీరు సంపూర్ణప్రజా స్వామ్యవాదులు; తాము రష్యాలో అధికారము వహించినవెంటనే, ప్రపంచమంతటను సాంఘికపరివర్తనము కలుగునని నమ్మి, వారు పూర్ణ విశ్వాసముతో, ఎట్టి అనుభవము లేకయే, ఆర్థికసాంఘిక పరిస్థితులన్నిటిని తలక్రిందు చేయదొడగిరి. ఈ యద్భుత నూతనపద్ధతికి సహాయము జేయదగిన జ్ఞానము, సానుభూతి, సామర్థ్యము కూడ, పశ్చిమయూరపు ప్రభుత్వములకును అమెరికనుప్రభుత్వమునకును లేకపోయెను. అచ్చటిపత్రికలు అధికారులు ఈ బాల్షివిక్కులను దూషించి, రూపు మాపసమకట్టిరి. అందుచే తమదేశములకును రష్యాకును ఎంతటినష్టము కలిగినను సరే! ప్రపంచపత్రికలన్నియు శుద్ధ అబద్ధములగల్పించి, బాల్షివిక్కులపైనపవాదముల వ్యాపింప జేసెను; బాల్షివికునాయకులు నమ్మరాని రాక్షసులని, దోపిడి రక్తపాతములలో మునిగి తేలుచుందురని, ఇంద్రియ

లోలురని, వీరితో బోల్చుచో 'రాస్పుటీను' అధికారపు 'జారు' ఆస్థానమే అతిపరిశుద్ధముగ నెంచవచ్చునని చెప్ప దొడగిరి. ఈ క్రొంతదేశముపై దాడులారంభించెను; తిరుగు బాటుదారులకు ప్రోత్సాహము, సహాయము ఇవ్వబ డెను; బొల్షివిక్కులపై భయముచే, వారిశత్రువు లెట్టి యసహ్యదూషణకైన వెనుదీయరైరి. అయిదేండ్లు తీవ్ర యుద్ధముచే నలసి అల్లరిలోబడిన రష్యా దేశము పాలించు ఆబొల్షివిక్కులతో, 1919 లో ఆదేశపు ఉత్తరప్రాంతపు ఆర్కేంజలుయొద్ద బ్రిటిషుసేన, తూర్పు సైబీరియాలో జపానీయులు, దక్షిణమున ఫ్రెంచి గ్రీకుసేనల సహాయ ముతో వచ్చిన 'రుమేనియను'లు, 'సైబీరియా' లో 'కా ల్చక్' అను సైన్యాధిపతి, క్రిమియాలో ఫ్రెంచిసైన్యాదళపు మద్దతుతో వచ్చిన 'డెన్కిను' సేనాని, యుద్ధముచేసిరి. ఆసంవత్సరము జూలైలో, 'యూడెనిచ్' సేనాని నాయక త్వమున 'ఎస్తోనియను'ల సేన రష్యా ముఖ్యనగరమగు 'పీటర్సుబర్గు'ను సమీపించెను. 1920 లో, ఫ్రెంచివారి ప్రోద్బలమున, పోలులు రష్యాను క్రొత్తగా ముట్టడించిరి. మరియు డెనికినుసేనానికి బదు లొకక్రొత్తదండయాత్రికు డగు (రష్యను) రాంగెల్ సేనాని తనస్వదేశముపై దాడి సల్పి, నష్టము గల్పించుచుండెను. 1921 మార్చిలో,

క్రాంస్టాటుయొద్ద నావికులు తిరుగుబాటొనర్చిరి. తను అధ్యక్షుడగు లెనినునాయకత్వమున రష్యాపాలకు లీము ట్టడుల నన్నిటి నెదుర్కొని యాపగల్గిరి. అద్భుతశౌర్యసాహసగుణులతో రష్యనుప్రజ లీతీవ్రబాధల నోర్చి, జంకు లేక తమప్రజాతంత్రరాజ్యము నిలువబెట్టిరి. 1921 అంతమునకు, బ్రిటిషువారును ఇటలీయు రష్యనులకమ్యూనిస్టురాజ్యము నొకవిధముగా నంగీకరించిరి.

ఇట్లు బాల్షివికు ప్రభుత్వము వారన్యదేశముల దాడిని, స్వదేశములోని తిరుగుబాట్లను, ఎదుర్కొని జయించిరి; కాని వారు రష్యాలో కమ్యూనిస్టు భావములతో నూతన సాంఘికపద్ధతి నేర్పరుచుటలో తగు జయమొందలేదు. రష్యనురైతు భూమిహక్కునకై ఆశపడును. తినింగిల మెగురుట యెంతకష్టమో, ఆతడు కమ్యూనిస్టు భావము లంగీకరించుట అంతకష్టము. రష్యను క్రాంతిచే పూర్వపు జమీందారుల భూమి అతనికి లభించెను. కాని ఆవిప్లవముచే సొమ్మునకు కిమ్మతుపోయినందున, తాము పండించుపంట తమకు నిరుపయోగమయ్యెను. యుద్ధబాధచే రైలుమార్గములు చెడిపోయి, ఇదివరకే పాడైన వ్యవసాయపు పంటలింకను క్షీణించి, ప్రజలు తమ తిండికిమాత్రమే పండించుకొనిరి. పట్టణముల కాహారము లేకుండెను.

కమ్యూనిస్టుభావములపద్ధతిని పారిశ్రామికవస్తువుల జేయుటకు కొందరయత్నముల జేసిరి. కాని అవి జయప్రదము కాలేదు. 1920 వ సాలుకు రష్యాలో ఆధునికనాగరికత పూర్తిగా విచ్ఛిన్నమై, అపూర్వస్థితి యేర్పడెను. రైలు మార్గములు చెడిపోయి, నగరములు పాడుపడి, అంతటను మరణము లధికమయ్యెను. కాని ఆదేశీయులు తమపైకివచ్చు శత్రువుల దాడినెదుర్కొనగల్గిరి. 1921 లో యుద్ధములచే పాడువడిన ఆగ్నేయదిశాప్రాంతమందు అనావృష్టి, కర్షకులలో మహాక్షామము, కలిగెను; లక్షలకొలది జనులు చచ్చిరి.

రష్యాలో కష్టపరిస్థితులు, వానిని బాగుచేయుపద్ధతి, ప్రస్తుతకాలమునకు సంబంధించినవి; కనుక ఆసమస్యల నిందుచర్చించుటలేదు.

ఈకిష్టపరిస్థితివలన, వారుపునర్నిర్మాణపద్ధతిని కొంత తగ్గింప నిశ్చయించిరి. 'నవార్థికవిధాన'మవలంబింపబడెను. వ్యక్తులకు స్వంతఆస్తి స్వంతవ్యవహారము ఉండుటకు కొంతఅవకాశ మీయబడెను. మరల వస్తూత్పత్తి కొంతవర కేర్పడెను. రష్యాలో సాంఘికవాదపద్ధతితగ్గి నూరేండ్ల క్రిందటి సంయుక్తరాష్ట్రపు పద్ధతి యేర్పడునట్లు తోచెను. అమెరికాలోచిన్నవ్యవసాయదార్ల బోలు 'కులకు'లనుసంపన్ను

లగు రయితు లేర్పడిరి; చిన్న స్వతంత్రవర్తకులు వృద్ధియైరి. కాని సామ్యవాదులు తమయాదర్శముల నీరీతిని వదలుకొని రష్యా నూరేండ్లక్రిందటి అమెరికాననుకరించుట కొప్పుకొనలేదు. దేశమును సామ్యవాదపద్ధతికి తెచ్చుటకు వారు 1928 లో దృఢప్రయత్నము లారంభించిరి. ప్రభుత్వమే పరిశ్రమల, ముఖ్యముగ లోహాదివస్తువుల, వేగముగ వృద్ధి చేయుటకును, వ్యక్తిరయితులకు బదులు సమిష్టిగనే పెద్ద పెద్ద కమతములు సాగుచేయించుటకును, అయిదేండ్ల కార్యక్రమము నేర్పరచిరి. ఈపంచాబ్దపద్ధతి కనేకాతంకము లుగల్గెను; జనులింకను విద్యలేని మూఢులు; సమర్థులగు శిల్పులు, మేస్త్రీలు తక్కువగనుండిరి; మరియుపాశ్చాత్యదేశీయు లందుకు సహాయముచేయక వ్యతిరేకులై యుండిరి. ఐనను, పరిశ్రమల అభివృద్ధిలో కొంతజయము కలిగెనట. కొంతనష్టము ఔచిత్యహీనత ఉండెను; కాని నిస్సందేహముగ అభివృద్ధికలిగెను. వ్యవసాయవస్తూత్పత్తికై సాహసముతో తొందరగ చేసిన యత్నములు అంతగా ఫలప్రదము కాలేదు. 1933—34 సాలు శీతకాలమ్మున ఆహారవస్తువులు చాలతక్కువగనుండెను.

మిగిలిన దేశములవారు యథాప్రకారముగ స్వలాభమునిమిత్తము పెట్టుబడిదార్లు చేయు వ్యాపారవృద్ధికే

లోబడియుండుచు, రష్యాలో జరుగుచున్న యీపరీక్షను చూచుచు, సందేహాగౌరవములతో మిశ్రితులగుచున్నారు. ఆప్రాచీనపద్ధతివారిపనియు సరిగాలేదు. అందలిజనులలో చాలమంది వస్తువులకొనుశక్తిని గోల్పోయినారు; సంఘాభివృద్ధిశీఘ్రముగా తొలగుచున్నది; వారికాత్మవిశ్వాసమును క్షీణించుచున్నది. ప్లానుగు (= కార్యక్రమనిర్ణయము) అను శబ్దము లోకమంతటను వ్యాపించినది. ముందు అధ్యాయమున చెప్పబోవు ఆర్థిక బాధ లధికమైనకొలదిని, 'ప్లానులు' హెచ్చుకాజొచ్చినవి. 1933 నాటికి ఆత్మగౌరవముగల ప్రతిరాజ్యాంగవేత్త ఒక 'ప్లాను' సిద్ధపర్చెను. ఈరీతిగనైనను లోకులందరు రష్యాను గౌరవించిరి.*

* ఈసామ్యవాదసిద్ధాంతముకు ప్రారంభకుడగు 'కార్లుమార్క్స్' అను అర్థశాస్త్రజ్ఞుడు 1818 లో జర్మనీలోజనించెను; 1842 నుండిజర్మని ఫ్రాంసు ఇంగ్లండులలోనుండి తన తీవ్రసాంఘికవాదసిద్ధాంతములను బోధించెను; అతడు తనసిద్ధాంతములగూర్చి విపులగ్రంథమురచించి, 1883 లో చనిపోయెను. లెనిను బొల్షివిక రష్యాకు మొదటిఅధ్యక్షుడై, రష్యాలో మార్క్సుసిద్ధాంతముల నమలులో బెట్టెను.

బొల్షివికపాలననుగూర్చిన సందర్భమున జారుపాలననాటిపరిస్థితికిని ఈనాటిసోవియటు రష్యాపరిస్థితికిని గలభేదమును గమనించవలెను.

1918 లో ఈమహాక్రాంతి ఆరంభించునప్పటికి రష్యాలోని సామాన్యప్రజలు దుర్దశలో నుండిరి. నిరంకుశుడగు జారును ప్రభువులును కొందరు శ్రీమంతులును సర్వసుఖము లొందియుండ, సామాన్య జనుల

లో నూటికి 70 మంది నిరక్షరులై యుండిరి; చాలమందికి వృత్తిలేదు; తినుట కాహారములేదు; సామాన్యజనులకు తగు వైద్యవసతులు లేవు; మరణములు హెచ్చు; ప్రజ లర్ధనాగరికులు; అంతర్విభేదములు కలహము లు హెచ్చు.ఆస్థితినుండి ఈ 15ఏండ్లు బాల్షివిక్కులుపాలించిరి; ఇప్పుడు నూటికి 90 మంది రష్యనులు విద్యావంతులైరి;(నూరేండ్లనైనుండి సమగ్ర మగు ఆంగ్లప్రభుత్వము పాలించుచున్న మనదేశమున ఇప్పుడు నూటికి 8 మాత్రమే చదువగలరు.) రమూగమి అన్ని పాశ్చాత్య దేశములలోను సుమారునూటికి పదిమందివృత్తిహీనులున్నారు; వారికి వృత్తులగల్పించుట ఆయాప్రభుత్వములకు మహాసమస్యయైనది. రష్యాలో ఇప్పు డందరికి వృత్తులు, ఆహారపుయేర్పాటులుకలవు; ప్రతివానికి రష్యాప్రభుత్వము పని కనబరుపవలెను. (భారతదేశమందు చాలమంది నిరుద్యోగులు; అట్టివారికి పనిగాని సరిగా పోషణగాని ఆహారముగానిలేదు; ప్రస్తుతస్థితిలో అం దుకుతగు అవకాశమును కన్పింపదు; ఆంగ్లదేశమున నిరుద్యోగులకు ప్రభుత్వమే వృత్తినో ద్రవ్యమునో ఇత్తురు; ప్రజల బిచ్చమెత్తనియ్యరు. భారతదేశమున అట్టియేర్పాటులులేవు;భిక్షాటనముకుమాత్రము సంపూర్ణ స్వాతంత్ర్యముకలదు) రష్యాలో బీదలకుచితముగ సినీమాసంగీతాదుల గూడ ప్రభుత్వమువా రేర్పర్చిరి. అచ్చట ధనికులకు బీదలకు విశేషభే దములేదు. అందరు పనిచేయుటలో,ప్రభుత్వాధికారములో, సమానులే; బీదలసౌకర్యమే ముందుగాగమనింపబడును. అందుకొన్ని పొరబాట్లు,పైన చెప్పినచిక్కులును,కల్గెను. కానిపనికొంతవరకు జయప్రదముగనే ఉన్నది. ఇతరదేశములకుగూడ పదార్థము లెగుమతియగుటచే, ఆపాటికి పాశ్చా త్యులుగూడ భయపడుచున్నారు.క్రమముగా రష్యనులు పంటలను పరి శ్రమలనుకూడ వేగముగా వృద్ధిచేసికొనుచు, నిత్యావసరవస్తువుల స్వదేశ మందే సంపాదించుచు, పునర్నిర్మాణము చేయుచున్నారు. ఇక విద్యా వ్యాప్తిలో, విజ్ఞానపరిశోధనలలో, విమానాదియుద్ధబలమునగూడ, రష్య

ములభివృద్ధిలో నున్నారు; ఇంగ్లండు ఫ్రాంసు మొదలగు ప్రముఖదేశము లన్నియు వెనుకటివలె గాక రష్యా నిప్పుడు గౌరవించుచున్నారు. జాతి సమితివారిటీవలనే రష్యాను తమలో చేర్చుకొనిరి. రష్యాతో ఫ్రెంచి వారీసాలుననే మిత్రసంధి చేసికొనిరి.

సంఘసామ్యపద్ధతి రష్యను గ్రామీణుల కంతమాత్రము సరిపడ దనుట సరియేనా? తత్వమున రష్యనులు చాలవరకు ప్రాచ్యులు. చరిత్రాదినుండి పాశ్చాత్యులలో ఆస్తిస్వత్వగతమైనను ప్రాచ్యదేశములందును అనాదిగా అట్లే యుండెనా? (59 వ అధ్యాయములో వెబ్బు గారి భావముల జూడుడు.) మనదేశమందు మొదట భూమ్యాది స్థిరాస్తులు సంఘగతములే గాని స్వత్వగతములు కావనుట కాధారముకలదు. వేదకాలమున ఆస్తిసంఘగతమని కనబడును; వ్యక్తుల ఆస్తిహక్కుల సూచనతక్కువ. తరువాతి స్మృతులలోగూడ స్థిరాస్తిసంఘగతమని, వ్యక్తులకు కుటుంబములోనున్న అను తండ్రికైనను స్థిరాస్తిని ఇతరులకిచ్చుహక్కు లేదని, సూచింపబడినది. ఇదియే అసలు సమిష్టికుటుంబపద్ధతి అని చెప్పబడుచున్నది. (ఉ॥ 'స్థావరంద్విపదంచైవయద్యపి స్వయమార్జితం, అసంభూయ సుతాన్ సర్వాన్ నదానం నవిక్రయః.)

'యేజాతా యేప్యజాతాశ్చ, యే చగర్భేవ్యవస్థితాః ।
వృత్తించతేపి కాంక్షంతి వృత్తిలోపో విగర్హితః.

'అవిభక్తావిభక్తావా సపిండాః స్థావరేసమాః' (ను. స్మృ.)

ప్రాచీన కాలమున మనదేశమున కుటుంబము విభక్తమగుట అరుదు. అందుచే సమిష్టికుటుంబము చాలపెద్దదై, తరుచు సపిండులందరు ఏకముగ ఒకే గ్రామమున నుండుచుండిరి. (సపిండశబ్దపు అసలు అర్థము సమిష్టి క్షేత్రభూమి (పిండమిచ్చునది) కలవారని, 'సమానోదక' అనగా ఒకే జలాశయాధారము కలవారని, దరిమిలాను ఆశబ్దములకు

తర్పణపిండములతో సంబంధము కల్గింపబడెనని, కొందరు విజ్ఞుల అభి ప్రాయము). చారిత్రిక కాలమున మనదేశమునగూడ పరిస్థితులుమారుచు, క్రమముగా మొదట చరమందు తరువాత స్వార్జితమందు వ్యక్తుల ప్రత్యేకపుహక్కులేర్పడి, అంతట విభాగమునకు క్రియాదులద్వారా ఆస్తిహక్కులు కల్గుటకు సౌకర్యము చేయబడి, ఆప్రకారము దరిమిలా ధర్మశాస్త్రములలో మార్పులుకల్గించబడినట్లు తోచును. చివరకు 12 వ శతాబ్దమున విజ్ఞానేశ్వరుడు 'మితాక్షరి'లో స్వత్వస్వభావమును చర్చించి, వ్యక్తులలౌకికస్వత్వపద్ధతిని చమత్కారముగ సాధించి, విభాగాదులకు నిబంధనల విశాలముజేసెను. 14 వ శతాబ్దపు జీమూతవాహనుని (దాయ భాగగ్రంథము) చే వ్యక్తిగతాస్తిహక్కులింకను హెచ్చుచేయబడెను. ప్రాచీనకాలమున మనదేశమందు ప్రతిగ్రామపు ఆస్తులు మొదలగునవి ఆయాగ్రామ పంచాయతీల పాలనమందుండెను. అందుచే సమిష్టి హక్కు, సంఘుస్వామ్యము, వారికి క్రొత్తకాదనితోచును. నేడు అది రష్యాలో జయప్రదమగుటలో ఆశ్చర్యములేదు.

కాని రష్యాలో జరుగుచున్న సోవియటుపద్ధతిలో అనేకలోపములును కలవు. మహాయంత్రప్రకోపము, ఆయుధబలవృద్ధి, హింసాతత్వము, కేంద్రప్రభుత్వపు సర్వాధికారము, ఇట్టి అనర్థకలోపములు, ఇతరపాశ్చాత్యరాజ్యములతోబాటు బొల్షివికురాజ్యమునగూడ కలవు.

ప్రపంచపు సాంఘిక రాజకీయ పునర్నిర్మాణము.

ఈగ్రంథపుమితినిబట్టి, యుద్ధానంతరపు 'వర్సైల్సు' సంధిమొదలగు సంధులతీవ్రచర్చలోనికిదిగుటకువీలు లేదు. ఆమహాభయంకరసంగ్రామముచే, దేనికిని ఆది అంతము సమాఖ్య కలుగ లేదని, ఇప్పుడే మనకు బోధపడుచున్నది. ఆయుద్ధముచే లక్షలకొలదిప్రజలు హతులైరి; ప్రపంచము బాధలపాలై, దరిద్రస్థితికివచ్చినది; రష్యాకు పెద్దదెబ్బతగిలెను. ఈవిశ్వ మహాయకరము నిర్దాక్షిణ్యము అని, ఇందు మనమొకపద్ధతి దూరదృష్టిలేక తెలివితక్కువగా యల్లాడుచు జీవించుచుంటిమని, ఆభయానకయుద్ధముచే మనకు జ్ఞప్తికలిగినది.మానవజాతి కనర్థముగల్గించిన జాతీయాహంకారములును సామ్రాజ్యదురాశలును మాత్రము ఈయుద్ధముచే నశింపలేదు; ఈయుద్ధపుశ్రమ అలసట తీరగానే, ప్రపంచమున నిట్టియనర్థము తిరుగ గల్గింప నవి సిద్ధముగనే యున్నవి. యుద్ధములవల్లను, విప్లవములవల్లను, లాభము లేదు; పూర్వకాలపుసంస్థల అడ్డములను మోటుగ తొలగించుటకుమాత్రమే,యుద్ధ ముపయోగించును. గతమహాయుద్ధముచే, యూరపునకు జర్మనుసామ్రాజ్యతత్వపుబాధ పోయెను;రష్యాలో సామ్రాజ్యతత్వము నశించినది; అనేక

రాజవంశములు పదభ్రష్టములైనవి. కానియూరపునం దింకను అనేకరాజ్యములపతాకము లెగుగుచునే ఉన్నవి; సరిహద్దులపేచీలు కోపకారణములగుచునే ఉన్నవి; మహాసేనలు నూతనసామగ్రులబ్రోగుచేసుకొనుచున్నవి. వర్సైల్సు సంధిసభలో ఆయుద్ధపుసంఘర్ష పరాజయములబట్టి వాటిసహజపర్యవసానము కల్గెను. జర్మను, ఆస్ట్రియను, తురుష్క, బల్గేరియనులను, ఆసభాచర్చకురానీయనే లేదు. వారాసభవారి తీర్మానములమాత్రమంగీకరింపవలసివచ్చెను. లోకక్షేమకాంక్షుల కాసమావేశపుస్థాసమే అసంతృప్తికరము; 1871 లో నచ్చటనే, విజయగర్వముతో జర్మను సామ్రాజ్యము ప్రకటింపబడెను; ఫ్రాన్సులోని ఆలద్దముల భవనమందే ఆస్థితిని 1914 లో తలక్రిందుజేయు రంగపు సూచన సమ్మోహకరము.

ఈ మహాయుద్ధపు ప్రారంభదశలోనుండినకొంచము దాక్షిణ్యభావమును త్వరలోనే నశించెను. విజేతలు తమ తమ దేశములకైన కష్టనష్టములనే గమనించిరిగాని, ఓడిపోయినవారిస్థితియు చెడిపోయినదనుసంగతి గమనించలేదు; యూరపులోని జాతీయాహంభావముల పోటీలవల్లను, ఈ శక్తులలో సామరస్యము గల్గించునది లేకయు, మహాయుద్ధముకలిగెను. చిన్నచిన్నప్రదేశములందు స్వతంత్రాధికారముగల జాతు లతిప్రబలసేనలతో నుండుచో, యుద్ధము

తప్పకకలుగును. వెనుక కల్గినరీతినే గాకున్నను, మరియొక రీతినైనను, అప్పుడు మహాయుద్ధము కల్గియే యుండును. రాజకీయసామరస్యముచే ఆప్రవృత్తుల సరికట్టనిచో తిరుగ నిరువది ముప్పదేండ్లలో నింతకన్న బీభత్సకరమగు యుద్ధమువచ్చితీరును. పెట్టెలు గుల్లపెట్టినట్లు, యుద్ధసన్నద్ధమగు రాజ్యములు యుద్ధములు చేయుచునే యుండును. యుద్ధమున అలసి బాధితులైనవారాసత్యమును మరచిరి; ఆనష్టమంతటికి ఓడినజాతులవారే ప్రత్యక్షముగాను నైతికముగాను బాధ్యులనియెంచిరి. ఆయుద్ధఫలితము వేరైనచో, అప్పుడు వారునుతమవిరోధిజాతులనట్లే యెంచియుందురు; జర్మను లదేతప్పని, ఫ్రెంచి యింగ్లీషువారలు తలంచిరి. రష్యనులు ఇంగ్లీషువారు ఫ్రెంచివారు దోషులని, జర్మనులుతలచిరి. ఆచిన్నచిన్నరాజ్యముల నిర్మాణములోనే లోపమున్నదని, కొద్దిమందిఘనులే గ్రహించిరి. కసిదీర్చుటకును శిక్షార్థముగను, పరాజితులనుండి విపరీతద్రవ్యమును నష్టపరిహారముగ రాబట్టుట కాసంధిలో నిర్ణయించిరి. విజేతలకు నష్టపరిహారమిప్పించుటకై దివాలాలోనున్న పరాజితజాతులపై ఋణభారముమోపిరి. అంతర్జాతీయపరిస్థితుల చక్కపెట్టి యుద్ధమునివారింపనేర్పరచిన నానాజాతిసమితికి తగు సమర్థత సదుద్దేశము లేకుండెను.

యూరపువారే మైనచో, శాశ్వతశాంతికిని, అంత ర్జాతీయవ్యవహారముల చక్కబెట్టుటకును, ప్రయత్నమే సల్పకుందురేమో; నానాజాతిసమితిపద్ధతిని అమెరికాలోని సంయుక్తదేశాధ్యక్షుడగు 'విల్సను' తెచ్చిపెట్టెను. దాని మూలాధారము అమెరికాయే; అమెరికాలో యూరపువారు కలుగజేసికొనకుండ మన్రోసిద్ధాంత మేర్పరుచుటతప్ప, వారికి ప్రపంచవిషయములందెట్టిభావములును లేవు. హఠాత్తుగా ఇప్పటి మహాసమస్యను పరిష్కరింప అమెరికనులు కోరబడిరి. కాని వారట్లుచేయజాలకైరి; వారుప్రపంచమున శాశ్వతశాంతిగోరిరి; కాని, మన యీపూర్వప్రపంచపు రాజకీయములపై, వారికి నమ్మికలేదు; దీనినుండితప్పించుకొనుటకే యత్నించుచుండిరి; ప్రపంచక్లేశములపరిష్కారము నాలోచించుచుటకుఅమెరికా ఆరంభించునప్పటికే, జర్మనుల జలాంతర్గామియుద్ధముచే వీరుగూడ జర్మనుల శత్రుమండలిలో జేరిరి. ప్రపంచసమస్యకు విల్సనుగారి 'నానాజాతిసమితి' పరిష్కారము అమెరికనులు తొందరతో చేసినది; అది అయుక్తము,ప్రమాదకరముగూడఅయ్యెను. యూరపువారు అది అమెరికనుల సమాలోచిత నిర్ణయమనితలచిరి. 1918-19 లలో, సామాన్యజనులందరు యుద్ధమున మిక్కిలి విసుగుజెంది,యెంతనష్టముగల్గినను,తిరిగి యుద్ధము

కాపుండ జేయుట కాతురులైయుండిరి. కాని అందుకై తమ తమసంపూర్ణస్వాతంత్ర్యములో నొంతమాత్రమును వదలుటకు, ఈప్రాచీనప్రపంచరాష్ట్రములలో నొక్కటియైన నిష్టపడలేదు. రాజ్యాంగకాములతో నిమిత్తము లేకుండ ప్రపంచజాతిసమితి నేర్పాటు చేయుటను, విల్సను అధ్యక్షుడుగా ఇచ్చిన బహిరంగోపన్యాసములను ప్రపంచజనులు సంతుష్టులైరి; అది అమెరికానుండి నిశ్చలోద్దేశమని యెంచి, లోకు లంగీకరించిరి. కాని విల్సను ప్రజలనుగాక రాజ్యములనెదుర్కొన వలసివచ్చెను. అతనిదృష్టి ఉదారమే; కాని పరీక్షించినచో, అది మిత్రులకు అసాధ్యమని తోచియుండెను. అతను కల్గించిన అమితోత్సాహము నెమ్మదిని అణగిపోయి నశించెను.

డాక్టరు డిల్లను 'పీస్ కాన్ఫరెన్సు' అను తనగ్రంథమున నిట్లువ్రాసెను: "(అమెరికా) ప్రెసిడెంటు వచ్చునప్పటికి, యూరపు కుండలుచేయు కులాలునికై సిద్ధముగానున్న మట్టివలె నుండెను. ఇకముందు యుద్ధములు ముట్టడులు లేకుండ గమ్యస్థానము చేర్పగల మార్గదర్శకునికై ఆజాతులన్నియు ఆతురులై, విల్సనే అట్టివాడని భావించిరి. కాంక్షించివారతనికి భక్తిప్రేమలతో వినమ్రులైరి; అతడు రాగనే ఆనందబాష్పముల రాల్చితిమనియు, ఆతని ఉదారాశయముల నీడేర్చుటకు, అగ్నిపరీక్షకు గూడ

తమసహచరులు సిద్ధమనియు, ప్యారిసులోని కార్మికనాయకులు నాతో ననిరి. ఇటలీలోని పనివాండ్ర కాతనిపేరు భూమిపై నవజీవ మిచ్చుగల ఆకాశవాణిగ దోచెను; జర్మను లాతనిసిద్ధాంతములు దమరక్షణ కాధారముగా నెంచుకొనిరి; విల్సను వారికి తీవ్రశిక్షను విధించినను, వారు మారుమాటాడక అంగీకరించి, వెంటనే కార్యపరులగుదురని నిశ్చికుడగు హార్బ్యాలను చెప్పెను. జర్మను ఆస్ట్రేలియాలో, అతడు రక్షకుడని కీర్తిగలిగి, అతనిపేరు చెప్పగనే వ్యధతొలగి నట్లుండెను."

విల్సను ఇట్టి అత్యాశల గలిగించెను. ఇవియన్నియు వ్యర్థాశలై, అతడు నిర్మించినజాతిసమితి బలహీనమై, నిరుపయోగమైపోయెను; ఆదీర్ఘశోకకథ నిట వివరింప వీలులేదు. మనుష్యులలోప మతనియందు విస్తరించెను. ఆ మహాశయముల నెరవేర్పదగుశక్తి అతనికి లేదు. అతనికార్యముల నమెరికనులే నిరాకరించిరి; అత డేర్పరిచి యూరపు ఒప్పుకొనిన జాతిసమితిలో అమెరికాయే చేరలేదు. తాము సిద్ధముగాలేనివిషయములోనికి తమ్ము లాగిరని, అమెరికనులు తలచిరి. ఇట్లు జాతిసమితి తన అకాలజననమందే అంగహీనమయ్యెను; దాని నిర్మాణపద్ధతిమాత్రము పెద్దది; దాని అధికారము సంకుచితము; అది అంతర్జాతీయవ్యవ

హారముల పరిష్కారముల కాటంకమునే కల్గించెను. జాతి
సమితి లేకుండినసే బాగుండును; కాని ఆపద్ధతికై జనుల
కమితోత్సాహము కల్గెనయు, (ప్రభుత్వములుకాక,)
ప్రజాసామాన్యమిసే యుద్ధముల నిరోధించుటకు సిద్ధపడు
టయు, చరిత్రమున గమనింపదగినవి. ప్రభుత్వములు
హ్రస్వదృష్టియుతములై మానవకార్యములందు విభేద
ముల గల్పించి, సస్తపాలన సేయుచున్నవి; కాని లోకము
నైక్యము క్రమపద్ధతి కలుగవలెనని జనులలో తీవ్రాభిలాష
కలుగుచున్నది.

కాని యీ యుద్యమ మాచరణలోనికి రాకుండ ఆటంకము లేర్పడుచున్నవి. వర్సైల్సు సంధి కేవల రాజకీయసంధి; జాతిసమితియు రాజకీయసంఘమే. ఇప్పుడున్న ప్రభుత్వములు రాజ్యాంగభావములు తప్పనివి స్థిరములు అనుభావములోనే లోకవ్యవహారముల సరుదుబాటు చేయుట కాసంధిసమితులద్వారా ప్రయత్నించిరి. అందీలోపమున్నట్లు క్రమముగా విస్పష్టమగుచున్నది. ప్రభుత్వములు రాజ్యములు స్థిరములుకావు. నరుల అవసరములలో కలుగు మార్పులబట్టి ప్రభుత్వరాజ్యముల మార్పు వచ్చును; అట్లు మార్పవలెను. వీనికన్న ఆర్థికసమస్యలు చాల ఎక్కువ ముఖ్యములు; అవి ఆస్తినిగూర్చి చర్యల

గూర్చి మనభావముల బట్టి ఏర్పడును; ఈ భావములు విద్యచే గలుగును. అందుచే జనులమనస్సుల భావపద్ధతులే రీతి అమలులోనుండి కార్యరూపమొందునో, అట్లు నరుల వ్యవహారపద్ధతియు ఏర్పడును. కనుక, ఆర్థిక సాంఘిక బాధల తొలగించుటకు, జనుల అభిప్రాయాలను భావముల గూర్చిన అపార్థములను పోగొట్టుటయే ప్రత్యక్షసాధనము. 1918 మొదలు 1933 వరకు ప్రపంచసభలు జరుగుచు వచ్చినవి.† అందు లోకవ్యవహారపరిష్కారమును మందముగను అనకతవకగను యత్నింపబడినది. ఇంతవరకున్న జాతీయరాజకీయ దృష్టి క్రమముగా మారుచు, ఆర్థిక ద్రవ్యవిషయములందు భూజను లందరికిని నొక్కటే యను భావమీసమావేశములం దేర్పడినట్లు చారిత్రకులకు కనబడును. కాని రాజకీయకార్యపరులు, సంఘకార్యనిరతులు, పత్రికాసంపాదకులుగూడ, నూత్నభావముల నిష్టము లేకుండమందముగనే గ్రహింతురు. ఈలోగా, ఆర్థికజీవనమల్లకల్లోలమై, శతాబ్దమునుండి లేని దరిద్రత నిరుద్యోగము ప్రపంచము నావహించినవి; నరజాతి జీవశక్తి చెడుచు

† వెల్సుగారి మూలగ్రంథపుచివర ముద్రణము 1934 లో జరిగినది. అందుచే 1933 వరకు అని అందు వ్రాయబడినది; తరువాత 1934, 1935 లోను ఇట్టిసభలు జరుగుచునే వచ్చినవి; ఫలిత మెప్పటియట్లే.

న్నది. సంఘపుభద్రతకు భంగమువాటిల్లుచున్నది. నేరములు హెచ్చినవి. రాజకీయ జీవితముకు స్థిరతతప్పినది. ఈ బాధలగూర్చి ఇంతకు వివరముగ జర్చించుటలేదు. ఇవి నాగరికత భగ్నము కానున్నదనుటకు సూచకములు కావచ్చును, కాకపోవచ్చును. ఇప్పుడట్టిభంగ మేమియు లేదు. మానవదశలలో సంతో యుత్సాహకరముగ 19 వ శతాబ్దిలో కలిగిన ప్రగతియుతాభివృద్ధిని మరల సందు కొనుటకు తగునైతికబలము, నేతృత్వము, తత్పరత, మన జాతికి కలదో లేదో, ఇప్పుడు నిశ్చయించుట యసాధ్యము.

గత మహాయుద్ధపు జనసష్టము మహాస్థగము అంతరించవలెనన్న మానవజాతి చాలవరకు పునర్నిర్మితము గావలెనని క్రమముగా స్పష్టమైనది. జాతిసమితివంటి తొందరసమితి, ఆ యా ప్రభుత్వములమధ్య సభల అతుకులపురాణములు, ప్రస్తుత క్లిష్టసమస్యల పరిష్కరింపలేవు; అవి అన్నిటిని పరిష్కరించినట్లున్నను, అందేమియు తేలదు. మానవుల అన్యోన్యసంబంధముల విజ్ఞాన మింకను బాల్యావస్థలోనే యున్నది. విద్యను విజ్ఞానమును క్రమపద్ధతి నభివృద్ధిచేసి, వాటిని మానవజీవితముకు వర్తింపజేయవలెను. పురాతనము సంకుచితము నిర్జీవము నాశశీలమునగు నైతికరాజకీయ భావముల దొలగించి, అందఱుకుబదులు మాన

వజాతి ఉత్పత్తి భవిష్యత్తులు సమానములే అని చక్కగా గ్రహించి, స్పష్టతరము సులభము అగు భావములకు జోటు నీయవలెను.

ఈరోజులలో మానవు నానరించినన్ని కల్లోలములు అనర్థములు ఇదివరకెన్నడును లేవు. విజ్ఞానశాస్త్రముచే నరుని కపూర్వశక్తులు గలుగుటే ఇందుకు కారణము; ఆశక్తులను నరుడింకను వశమొనర్చుకొనలేదు. ఆవైజ్ఞానికపద్ధతియే అతని కీయద్భుతశక్తుల వశపరచుకొనుట కవకాశమునీయుచు. మానవుడింకను బాల్యావస్థయందే యున్నాడు. వానిచిక్కులు వార్ధకనీరసత్వపువి కాక, వృద్ధియగుచున్న అవశముగు శక్తులవై యున్నవి.

ఈగ్రంథమున సూచించినట్లు లోకచరిత్ర మొకే పద్ధతియనియు జ్ఞానశక్తి సాధనకై జీవులు నిరంతరము పోరుచుందురనియు గ్రహించుచో, ఇప్పటి పురోభివృద్ధి వాంఛను దానియుపాయములను సరిగా గమనింతుము. మానవుల ఉత్కృష్టఘనత ఇంకను ఉదయావస్థలోనే యున్నది. కుసుమములకు సూర్యాస్తమయములకు గల శోభను, చిన్నజంతువుల నిదానగమనపు ఇంపును, వేలకొలది రూపముల ప్రకృతి సౌందర్యమును, జీవితమున కెట్టి ఆనందము లభ్యమో సూచించును. ఇప్పటి కొన్ని

శిల్పకళలు చిత్రకళావస్తువులు, హృదయరంజకగీతములు, అద్భుతభవనములు, సుందరారామములు, మానవుల ఇచ్ఛాశక్తిలో అనుకూల సందర్భములలో నింకెట్టి ఘన కార్యముల సాధింపవచ్చునో తెలియజేయును. మనకు గలశక్తి నియమితము కాకున్నను వర్తమానము. మన నర జాతి కొన్నికాలములలోనే అతిసాహసాభిలాషితముల గూడ సాధించి ఐకమత్యశాంతుల సంపాదించుటకును, మన రాబోవు తరముల వారిభవనములింకను సుందరమై, లోక మతిమనోహరమగుటకును, ధైర్యసాహసశక్తు లింక నధికమై లోకులు వృద్ధిబొందుటకును, సందేహమేమి? మానవు డిప్పటికి సాధించినదంతయు అల్పము; మనము మున్ముందు సాధింపవలసినదానికిది పూర్వరంగమేయని యింతవరకు చెప్పిన జగచ్చరిత్రచే స్పష్టము. *

---

*విల్సను సర్వసామాన్యసంధికిపునాదిగా ఏర్పరచిన 14 సూత్రములు ఆదర్శరూపమైనవి, సర్వసంరక్షకములైనవి, అని అందరు అప్పుడంగీకరించినదే. కాని కేవల విద్వాంసుడగు విల్సనుకు యూరపియను రాజ్యాంగములలోని మర్మము, అప్పటికే మిత్రరాజ్యములమధ్యరహస్య సంధులున్న సంగతి, తెలియకుండెను; ఆసంధియొక్క వివరములన్నిటిని, చాలవరకు సామాన్యసంధి వివరములను,నిబంధనలను, యూరపియనుల రాజ్యాంగవేత్తలే యేర్పరచి,వాటినన్నిటినితమ యిష్టప్రకారము అమలుజరిపిరి. ఆయుధములను మహాసైన్యములను తగ్గించుకొనవలెనని, పాలనమున ప్రతి

జాతివారికి స్వయంనిర్ణయాధికారముండవలెనని, ఇకముందు ప్రతిజాతిప్రజలకు స్వయం నిర్ణయమునుబట్టియే పాలనమురాజ్యాంగము ఏర్పడవలెనని, మొదలగు విల్సను సిద్ధాంతముల నప్పుడుమిత్రమండలి వారామోదించిరి; ఓడినవారిపై ఆషరతుల బూర్తిగ అమలు జరిపిరి; కాని ఆసూత్రములను మిత్రమండలి వారు తామక్రియలో చాలవరకు అమలు జరుపుకొనలేదు; అందుచే చాల వరకు అది తరువాత లోకమునందశాంతికి ముఖ్యకారణమైనది.

వర్సైల్సు సంధిషరతుల వివరములు, జాతిసమితి నిర్మాణపు కొన్నివివరములు, వాటిఅమలు, స్వయంనిర్ణయమూలసూత్రములకు న్యాయమునకు భిన్నములు; అమెరికావారు జాతిసమితిలో చేరకపోవుటకు ఇవికూడ కొంతకారణములు. ఈసంధి జరిగిన కొలదిలోనే లిథువేనియాచర్యలు, గ్రీసువారు తుర్కీవారిపై జరిపినయుద్ధము, రష్యాపై ఆయాప్రభుత్వములచర్యలు, పోలిషుజర్మను కలహము, ఇట్టి కొన్ని కార్యములను జాతిసమితివారు వారింపరైరి. అందుచే వర్సైల్సుసంధి లోపములకు అందుచేగల్గిన అశాంతికి, అనర్థములకు, విల్సనేముఖ్యముగ బాధ్యుడనుటసవ్యముకాదు. ఆయాప్రభుత్వముల సామ్రాజ్యధోరణి ఆర్థికస్వార్థపరత మారినగాని, ప్రపంచసభలు జయప్రదముకావు. ఆయాదేశములందు పుంజీపతుల ప్రాబల్యమున్నంతవరకట్లేయుండును. మరియు, ప్రస్తుతప్రపంచపు యాంత్రికనాగరికతలోని అధికారవాంఛాది సహజలోపములును అందుకు కొంతవరకు మూలకారణములని తోచును.

ఇదివరలో సాధ్యముగాని కొత్తరకపు గొప్ప కట్టడములు ప్రయాణసాధనములు విద్యుద్యంత్రములు మున్నగువానికే గాక, ఇదివరలో నరులచే సులభముగ జరుగుచుండు నిత్యావశ్యకములగువ్యక్తులపనులకును ఇప్పుడు మహాయంత్రములనే వాడుటచే ఆర్థికనైతికస్థితులు చెడుచున్న

58 వ అధ్యాయపు చివర ఉదహరించి యున్నాము. నగరజీవనమునకే చిరకాలమునుండి అలవడిన శీతలప్రాంతపు పాశ్చాత్యదేశములకన్న మన ప్రాచ్యదేశములకు యాంత్రికప్రాబల్యముచే నెక్కువహానిగల్గునని కొందరు విజ్ఞులు భావించుచున్నారు.

యాంత్రిక నాగరికములకే అలవడినజాతులు ముడివస్తువులకొరకును, తమ కార్ఖానాలలో తయారైన కోట్లకొలది రూపాయల కిమ్మతుగల వస్తువుల విక్రయమునకును, ఇతరదేశములపై ఆధారపడవలెను. ఇట్లు ప్రతిదేశమువారును యథాశక్తిగా ప్రయత్నింతురు; అంతటతీవ్రమగు పోటీకలుగును. యాంత్రికసామ్రాజ్యములో ప్రబలులగు జాతులు కొన్ని యితరదేశములపై అధికారమొంది, సరకుల నావసరాధీనదేశములలో లాభముగ అమ్ముకొనుటకును, అచ్చటనుండి తమ యాంత్రికపరిశ్రమలకు వలయు ముడివస్తువుల సప్లయి నొప్పందము గొనుటకును, యత్నింతురు; అందుకు వీలుగానే తమ అధీనదేశముల ఆర్థికపద్ధతులను మార్చుచు తదనుగుణముగనే ఆపరాధీనజనుల పోషింతురు. అట్టిచో తమ ఆర్థికస్వాతంత్ర్య జీవితపుగతులకై పరాధీనులు కొన్ని పోరాడుచు ప్రబలదేశములతో కలహించిరైన స్వాతంత్ర్యము గొందలుగును. ఇట్టియాంత్రిక హింసాతత్త్వము సామ్రాజ్యము కలుగును.

ఇట్టి బలీయములగు ఇతరరాజ్యములును తమరీతినే తమ యాధికారవ్యాపారముల వ్యాపింపజేయ పోటీచేయవచ్చును. అందుచేతను సామ్రాజ్యము యాంత్రికవ్యాపారాదులును నష్టముకాకుండ లాభగతులను, తమ అధీనదేశముల నిల్పుకొనుటకును, అపరతంత్రదేశమందు పరిపాలకులు ప్రబలమగు వివిధసేనలను ఆధునిక యుద్ధపరికరములను వృద్ధిచేయుచుండును. అందుకై వలయు విశేషద్రవ్యమును అపరతంత్ర దేశపు ఆదాయమునుండియే వ్యయముచేయబడును. కనుక అపరతంత్ర దేశ

యుల విద్యారోగ్యాదులకై సొమ్ముచాలదు; ఆ ప్రజల స్వతంత్రవృత్తులు వారిస్వతంత్రభావములు క్షీణించును. ఈయాంత్రిక నాగరికతవలన పారిశ్రామిక దేశజనులకును స్థిరలాభముండదు. ఆయాసురసంపత్తుచే తుదకు పాలకదేశజనులకును హానియేకలుగును. ఆదేశముల పాలకవర్గము వారు తమ బలరక్షణకై స్వదేశమందును విశేషవ్యయముతో సైన్య వృద్ధి చేయుదురు. రాజ్యాధికారమంతయు పుంజీపతుల గుప్తముపై నిల్చియుండును; ఆర్థికముగను నైతికముగను పారిశ్రామికదేశములలో గూడ సామాన్యప్రజలు దుస్థితిలోనే యుందురు. అట్లుగాక వారిస్థితి బాగుండవలెనన్నచో, ఆయాగ్రామజనులు తమ వస్త్రములను ముఖ్యోపభోగపదార్థములను స్వయముగా తమప్రాంతములందే చేతిపనులమూలమున సంపాదించుకొనవలెను. అట్లైనచో జనుల ఆరోగ్యము, ఋజువర్తనము, వ్యక్తిస్వాతంత్ర్యము, వృద్ధియగును. జనులలోను దేశములమధ్యను గూడ స్పర్ధ, అధికారేచ్ఛ, హింసాబుద్ధి, నశించును; భౌతికబలాధిక్యము తగ్గును. మనోహృదయములు నిర్మలములై సత్వవృద్ధి కలిగి, ఆత్మికమగు అంతశ్శక్తి అనగా దైవసంపత్తు వృద్ధిగాంచును. అప్పుడు జాతులమధ్య సంఘర్షము కననగుండదు.

సృష్టిలోకూడ ఒక్కొకయుగము గడచినకొలది కేవల భౌతిక శక్తిగల జంతువులు పోవుచు, క్రొత్తయుగములందు బుద్ధివైశద్యముగల జంతువులుగలెను; ఆయుగముగూడ గతించగనే ఇంకను క్రొత్తయుగమున ఇంకను మనశ్శక్తి నైతికవిచక్షణగల జంతువులువచ్చె; తుదకు హెచ్చు మనశ్శక్తి ఆత్మికశక్తిగల నరజాతి ఆధునికయుగమునకలిగెను; నరజాతిలో గూడ ఆదిమనాగరికతకన్న ఆర్యనాగరికతలోను తరువాత బౌద్ధయుగాదులందును క్రమముగా ఆత్మికశక్తి వృద్ధిజెంది, అహింసా సత్యాది ఆధ్యాత్మికలక్షణములకు ప్రాముఖ్యము కలిగెను; . దీని నీచరిత్రలో

పాతకులు గనుపించియున్నారు. అందుచే ముందుముందు ఆత్మికశక్తి వృద్ధియగుటవలననే పురోవృద్ధి కలుగును సృష్టిసంకల్పమని తోచును. అట్టిభూతదయను అహింసాతత్వమును ఆత్మికశక్తివివృద్ధిచేసినమీదటనే, రాజకీయములందును జాతిసమితులు లోకక్షేమముకొరకే పనిచేసి జయప్రదములగును. ప్రపంచపు ప్రస్తుతదుస్థితి పోవలెనన్నచో, దానిమూలకారణమగు హింసాహంకారస్వార్థపరతాతత్వముల మార్పవలెను; అందుకు ఇప్పటినాగరికతలోనే మౌలికమైన పరిణామము కలుగవలెను. భిన్ననాగరికతలయెడ్ల దైవాసురసంపత్తులు భగవద్గీత పదునారవయధ్యాయమునచక్కగా వర్ణింపబడినవి. అందుగొన్ని శ్లోకములుమాత్రము దిఙ్మాత్రముగ నీక్రింద నుదహరింపబడినవి.

అహింసాసత్యమక్రోధస్త్యాగశ్శాన్తి రపైశునం।
భవంతిసంపదం దైవీ మభిజాతస్య భారత ॥ (భ. గీ. 16-2,3)
దంభోదర్పోఽభిమానశ్చక్రోధః పారుష్యమేవచ
అజ్ఞానం చాభిజాతస్య పార్థసంపదమాసురీం॥
(,,-16 3, 3½) దైవీసంపద్విమోక్షాయ నిబంధాయాసురీమతా ("16-4)

అనుబంధము 1.

ముఖ్యవృత్తాంతముల కాలసూచి.

రమారమి క్రీ. పూ. 1000 ప్రాంతమున ఆర్యులు స్పెయిను ఇటలీ బాల్కను ద్వీపకల్పములలో స్థిరవాసులగుచుండిరి; ఉత్తరహిందూస్థానమున అంతకుపూర్వమే వారు స్థిరవాసులైరి. నోసస్ అప్పటికే ధ్వంసమాయెను. మూడవతాత్మెసిస్, మూడవఅమినాఫిసు, రెండవరామిశెస్ లనాటి ఈజిప్టు సౌభాగ్యకాలము మూడునాలుగు శతాబ్దముల కావలనుండెను. నైలులోయలో 21 వవంశపు రాజులుదుర్బలులై యుండిరి. ఇస్రాయేలు మొదటిరాజులక్రింద ఏకీభవించెను. అప్పుడు సాలో, డేవిడ్, సాలమనో, బహుశః పాలింపుచుండియుండును. ఆధునికప్రపంచమున క్రొస్సింథైను కిన్నను అక్కాడియను సుమేరియను సామ్రాజ్యములకు జెందిన మొదటిసార్గను సేన (క్రీ. పూ. 2750) బాబిలను చరిత్రలో ప్రాచీనతరముగ నుండెను. అప్పటికి వేయేండ్లపూర్వమే హమ్మురబీ మరణించెను. మహావీరులగు అస్సీరియనులు బాబిలనుకును పాలకులైరి. క్రీ. పూ. 1100 లో మొదటి టిగ్లత్ పిలేసరు బాబిలను నాక్రమించెను. కాని స్థిరజయము కలుగలేదు. అస్సీరియా బాబిలనులింకను వేరురాజ్యములుగ నేయుండెను. చీనాలో నూతన 'చౌ' వంశము వృద్ధిజెందుచుండెను. ఇంగ్లండులోని స్టోనుహెంజి అప్పటికే కొన్నివందలయేండ్లకు పూర్వపుదై యుండెను. †

---

† అప్పటికి చాలపూర్వమే భారతదేశమున మొహెంజదరో మొదలగు స్థలముల ఆదిమద్రావిడ నాగరికత ఋగ్వేదవృత్తాంతములు, హరిశ్చంద్రమాంధాతాది చక్రవర్తులపాలనము, శ్రీరామాదుల కోసల సామ్రాజ్యము, కురుపాంచాలాదుల రాజ్యములు, మహాభారతయుద్ధాదులుగూడ గడచెను. భారతదేశమున నానారాజ్యములు విలసిల్లుచుండెను. అదివరకే వేదవాఙ్మయమంతయు నేర్పడెను.

తరువాత రెండు శతాబ్దములలోను, 22 వ రాజవంశమున ఈజిప్టులో నవజీవనము, హిబ్రూలసాలమను చిన్నరాజ్యపు విచ్ఛేదనము, బాల్కనులలో దక్షిణఇటలీఆసియామైనరులలో గ్రీకులవ్యాప్తి, మధ్య ఇటలీలో ఎట్రుస్కనుల ఆధిపత్యము, కలిగెను. ఇక ముఖ్యవృత్తాంతములకు నిర్ధారణఅయిన కాలనిర్ణయమీక్రింది పట్టికలో నీయబడినది.

క్రీ. పూ.

800. కార్తేజి నిర్మాణము.

790. ఎతియోపియను లీజిప్టును జయించి, 25వ రాజవంశము స్థాపించిరి.

776. మొదటిఒలింపుకు ఆట.

753. రోముపురి నిర్మాణము.

745. 3 వ టిగ్లతుపిలేసరు బాబిలను జయించి క్రొత్త అస్సీరియా సామ్రాజ్యము స్థాపించెను.

722. 2వ సార్గను అస్సీరియనులకు ఇనుపఆయుధములనిచ్చుట.

721. అతడు ఇస్రయెల్ల ప్రవాసమంపెను.

680. ఎసర్హాడ్డను ఈజిప్టులో థీబ్సుపురము బట్టుకొని, 25వ రాజవంశము తొలగించెను.

* (సుమారు) పాణిని జీవితము.

664. మొదటి సమెటికసు ఈజిప్టును మరల స్వతంత్రముజేసి, 26 వ రాజవంశము స్థాపించెను.

608. ఈజిప్టురాజగు నెకో యూదరాజగు జోషియాను మెగిడ్డో యుద్ధమున నోడించెను.

606. చాల్డియనులు మీడులు నినేవాను పట్టుకొనిరి. చాల్డియను సామ్రాజ్యస్థాపన.

*605. జొరాస్టరు (పార్సీమతస్థాపకుడు) పారసీకమున వసించెను.

క్రీ. పూ.

604. నెకో యూఫ్రెటీసునది వద్దనోడిపోయి, 2 వ నెబూకడ్ నెజ్జరుచే నోడెను; (నెబూకడ్ నెజ్జరు యూదుల బాబిలనుకు గొంపోయెను.

550. పారసీకుడగు సైరసు మీడియాదగు స్యాక్జరీసు స్థానమున వచ్చెను; క్రోససును జయించెను; సుమారుగ గౌతమబుద్ధుని జీవితారంభము. చీనాలోని కన్ఫ్యూషియసు, లౌత్సే ఈకాలముననే జీవించిరి. * జైనమతస్థాపకుడగు మహావీరుడు నప్పుడేయుండెను.

539. సైరసు బాబిలనుపట్టుకొనెను, పారసీకసామ్రాజ్యము స్థాపించెను.

521. మొదటి డెరయసు (పారసీకచక్రవర్తి) పాలనము; సిథియాపై అతని దండయాత్ర.

490. మారథాను యుద్ధము.

480. థర్మాపిలే, సలమిసు, యుద్ధములు.

479. ప్లటియా, మైకేలు, యుద్ధములందు పారసీకుల పరాజయము.

*477. బుద్ధునిమరణము

474. సిసిలీగ్రీకులు ఎట్రుస్కనుల నౌకాసేన నశింపజేసిరి.

431. పెలపనీసను యుద్ధము

401. “పదివేలసైనికులు” వెనుకకు బోవుట.

359. ‘ఫిలిప్పు’ మాసిడను రాజాయెను.

338. చెరోనియాయుద్ధము

336. మాసిడోనియాసేనలు ఆసియాదాడి నారంభించెను. ఫిలిప్పుహత్య.

334. గ్రానికసు యుద్ధము.

333. ఇస్ససు యుద్ధము.

331. అర్బెలాయుద్ధము.

క్రీ. పూ.

330. మూడవ డేరయసు మరణము.

*327. అలెగ్జాండరు పోరసులయుద్ధము.

323. అలెగ్జాండరు మరణము.

321. చంద్రగుప్తుడు పంజాబును స్వతంత్రముఁ జేసెను. మౌర్య సామ్రాజ్యారంభము. కాడైన్ ఫోర్క్సుయుద్ధమున సామ్నైట్లుచే రోమను లోడింపబడిరి.

* (సుమారు) కాత్యాయనుని కాలము, చాణక్యుని జీవితము.

281. ఇటలీపై పిర్రసుదండయాత్ర.

280. హెరాక్లియాయుద్ధము.

279. ఆస్క్యులం యుద్ధము.

278. గాలులు ఆసియామైనరుపై దండెత్తి గలేషియాలో స్థిరపడిరి.

275. పిర్రసు ఇటలీవీడెను.

264. మొదటిప్యూనికుయుద్ధము; హిందూస్థానమున అశోకచక్రవర్తి రాజ్యారంభము. (అంతము 227)

260. మైలేయుద్ధము

256. ఎక్నమసుయుద్ధము

246. చీనాలోషిహ్వాంగ్టి 'త్సిన్' రాజ్యారంభము.

* అశోకుని కళింగాంధ్రదేశదండయాత్ర. భారతబౌద్ధులవిదేశయాత్రారంభము, చీనాసింహళమున బౌద్ధమతవ్యాప్తి కారంభము.

220. షిహ్వాంగ్టి చీనాచక్రవర్తి అయ్యెను.

214. చీనామహాప్రాకారారంభము.

210. షిహ్వాంగ్టి మరణము.

క్రీ. పూ.

202. జామా యుద్ధము.

146. కార్తేజి నాశనము.

133. అత్తాలసు పెర్గామను రోముకిచ్చుట.

102. మారియసు జర్మనుల నోడించెను.

100. మారియసు విజయము. చీనులు కొరింలోయ జయించిరి.

89. ఇటలీజనులందరును రోమకపౌరులైరి.

73. స్పార్టకసు నాయకత్వమున బానిసల తిరుగుబాటు.

71. స్పార్టకసు ఓటమి, మరణము.

66. పాంపే రోమనుసేనల కాస్పియను యూఫ్రటీసు ప్రాంతములకు నడపి, ఆలనుల నెదుర్కొనెను.

* 57. విక్రమశకారంభము

48. ఫార్సలసు యుద్ధ జూలియసు సీజరు పాంపేనోడించెను.

44. జూలియసు సీజరుహత్య

27. అగస్టసు సీజరుపాలనారంభము.

* ఆంధ్రరాజులు మగధరాజ్యము జయించిరి

4. నాజరేతు యేసుక్రీస్తుపుట్టిన నిజమగు వత్సరము.

క్రీ. శ.

1. క్రైస్తవ శకారంభము.

14. అగస్టసు మరణము; టైబీరియసు రాజ్యారంభము.

30 క్రీస్తు కొరతవేయబడెను.

41. కలిగ్యులాహత్య; రోమకసేన క్లాడియసును చక్రవర్తిజేసెను.

68. నీరో (రోమకచక్రవర్తి) ఆత్మహత్య. గల్బా, ఒథో, విటెలసు వరుసగా చక్రవర్తులైరి.

69. వెస్పేషియను (రోమకచక్రవర్తి).

క్రీ. శ.

* 78. శాలివాహన శకారంభము.

102. పాన్‌చా (చీనారాజు) కాస్పియను సముద్ర ప్రాంతముకు వ్యాపించెను.

117. ట్రాజను తరువాత హేడ్రియను రోమకచక్రవర్తి ఆయెను. (సామ్రాజ్యోచ్ఛ్రదశ)

* 133-154 ఆంధ్రసార్వభౌముడు గోతమీపుత్రశాతకర్ణి పాలన సమయము.

138. భాగతసితియనులు భారతదేశమునుండి గ్రీకుల పూర్తిగా పారద్రోలిరి. *కనిష్కచక్రవర్తి పాలనము.

161. ఆంటోనియసు పయసు అనంతరగము మార్కసు అరీలియసు రోమకచక్రవర్తి ఆయెను.

164. మహామారి మొదలిడి, అరీలియసు మరణము (180) వరకుండెను; ఆసియాలోగూడ నష్టముకల్గించెను. (రోమకసామ్రాజ్యమున యుద్ధకల్లోలము లారంభించి, రమారమి శతాబ్ది వరకుండెను.)

220. చీనాలో హాన్ వంశాంతము. (అందు విభేదమారంభించి, 4 శతాబ్దులుండెను.)

227. పర్షియాలో ఆర్సెకిడ్ వంశమునంతమందించి, 1 వ అర్దషిరు రాజు సస్సనిడువంశ మారంభించెను.

242. మణి బోధ ఆరంభము.

247. గాతులు డాన్యూబునదిదాటి, దాడిసల్పిరి.

251. గాతుల విజయము. డెసియసు చక్రవర్తిమరణము.

260. సస్సనిడువంశపు రెండవసా (పారసీకరాజు) అగు 1 వ సేపర్ అంటియోక్ పురము బట్టుకొని, వలేరియను చక్రవర్తినిబంధించెను;

క్రీ. శ.

ఆసియామైనరునుండి మరలివచ్చుచో, పాల్మైరావాసి యగు ఒడేనాథసుచే వోడుపడియెను.

277. పర్షియాలోనుండి మానీ వెడలఁగొట్టఁబడెను.

284. డయొక్లీషియను రోమకచక్రవర్తి అయ్యెను.

303. డయొక్లీషియను క్రైస్తవుల హింసించెను.

311. గలేరియసు క్రైస్తవుల హింసమాన్పెను.

312. కాంస్టంటైను మహారోమకచక్రవర్తిఆయెను.

*320. భారతదేశమున గుప్తవంశముల సామ్రాజ్యారంభము.

328. కాంస్టంటైను అధ్యక్షుఁడై, నిసీయాలో క్రైస్తవసభ జరిపెను.

337. కాంస్టంటైను మరణసమయమందు క్రైస్తవమతము స్వీకరించెను.

* సముద్రగుప్తుఁడు చక్రవర్తి అయ్యెను.

361–363 క్రైస్తవమతమునకు బదులు మిత్రామతము వ్యాపింపజేయ జూలియను యత్నించెను.

392. థియోడోసియసు ప్రాక్పశ్చిమముల చక్రవర్తిఅయ్యెను,

395. థియోడోసియసు మరణము. హనోరియసు ఆర్కేడియసులు స్టిలికో అలరికుల రక్షణసహాయములనొంది, సామ్రాజ్యమును పంచుకొనిరి.

410. అలరికునాయకత్వమున విసిగాతులు రోమును బట్టుకొనిరి.
* రెండవచంద్రగుప్తుని పాలనము. కాళిదాసీకాలముననే వసించి యుండవచ్చును. చీనుఁడగు ఫాహియాను భారతదేశ సంచారము.
* కుమారజీవాదుల చీనాయాత్ర.

425. వండాలులు దక్షిణస్పెయినులోను, హూణులు పనోనియాలోను, గాతులు డాల్మేషియాలోను, విసిగాతులు స్పెయిను పోర్చుగలు

క్రీ. శ.

ఉత్తరగ్రామములలోను వసింపనారంభించిరి. ఇంగ్లీషువారు బ్రిటను పై దాడివచ్చిరి.

439. వండాలులు కార్తేజిపట్టుకొనిరి.

451. అత్తిలుడు గాలుపై దాడిసల్పి ఫ్రాంకులు వగైరాలచే ట్రాయె సుయొద్ద నోడెను.

453. అత్తిలుని మరణము.

455. వండాలులు రోమును దోపిడిచేసిరి.

476. ట్యూటను తెగల రాజగు ఒడొసరు పశ్చిమమున చక్రవర్తిలేడని కాంస్టాంటినోపిలుకు తెలియపరచెను. పశ్చిమసామ్రాజ్యాంతము.

493. ఆస్ట్రోగాతునాయకుడగు థియోడరికు ఇటలీజయించి, దానిరాజయ్యెను; పేరుకు కాంస్టాంటి నోపిలుకు సామంతుడైయుండెను. ఇటలీలోగాతికు రాజులు వశపరచుకొన్న భూములపై గాతులు రక్షకసైనికులుగా నుండిరి.

527. జస్టీనియను (రోమక) చక్రవర్తి.

529. వేయేండ్లుండిన ఆథెన్సులోని పాఠశాలల జస్టీనియను నిలుపుచేసెను. అతని సేనానియగు బెలిసారియసు నేపిల్సు పురము పట్టుకొనెను.

531. మొదటి కొస్రోసు రాజ్యారంభము.

543. కాంస్టాంటినోపిలులో మహామారి.

553. జస్టీనియను ఇటలీనుండి గాతుల దొలగించెను.

565. జస్టీనియను మరణము. రావెన్నా రోములవిడచి, చాలవరకు ఉత్తర ఇటలీని లొంబార్డులు జయించిరి.

క్రీ. శ.

570. మహమ్మదు జననము.

579. ఖోస్రోసు మరణము. లంబార్డులు ఇటలీలో ప్రబలులైరి.

590. రోములో మహామారివ్యాప్తి; రెండవ ఖోస్రోసుపాలనారంభము.

610. హెరాక్లియసు రాజ్యారంభము.

619. రెండవ ఖోస్రోసు ఈజిప్టు జెరూసలెం డమస్కసుల పాలించుచు హెలెస్పాంటుయొద్ద సేనలనుంచెను. చీనాలో టాంగురాజవంశారంభము.

622. హిజీరా. (తురుష్కులశకము. మహమ్మదు మక్కా నుండి మెడీనాకు వెళ్లినసాలు).

627. హెరాక్లియసు నినెవాయొద్ద పారసీకులనోడించెను. చీనాలో తైత్సంగు చక్రవర్తి అయ్యెను.

* భారతదేశమున పులకేశి; చాళుక్యరాజ్యవ్యాప్తి.

628. రెండవ కవధు తనతండ్రి ఖోస్రోసును చంపి రాజయ్యెను. మహమ్మదు ప్రపంచపు రాజులందరికి లేఖ లంపెను.

629. మహమ్మదు మక్కాకు తిరిగివచ్చెను.

632. మహమ్మదు మరణము. అబూబెకరు ఖలీఫా అయ్యెను.

634. యార్మకుయుద్ధము. ముస్లిములు సిరియాపట్టుకొనిరి. ఓమారు 2 వ ఖలీఫా అయ్యెను.

635. తైత్సంగు నెస్టరుమతగురుల కాతిథ్యమిచ్చెను.

637. కాడెసియా యుద్ధము.

638. జెరూసలెం ఖలీఫాకు లోబడెను.

* హర్షవర్ధనుని సామ్రాజ్యవ్యాప్తి.

642. హెరాక్లియసుమరణము.

క్రీ. శ.

643. ఒత్మాను 3 వ ఖలీఫా అయ్యెను.

655. బైజంటైను నౌకాసేనను మహమ్మదీయులు ఓడించిరి.

668. కాంస్టాంటినోపిలును మోవియా (ఖలీఫా) సముద్రముపై ముట్టడించెను.

687. హెర్‌స్టాలు వాసియగు పెపిను ఆస్ట్రేషియా న్యూస్ట్రియాల నేకము చేసెను.

711. ఆఫ్రికానుండి మహమ్మదీయ సేన స్పెయినులోనికి దాడి సల్పెను.

715. ఖలీఫా (1 వ వాలిదు) సామ్రాజ్యము స్పెయినునుండి చీనావరకు వ్యాపించెను.

717-18 వాలిదు కుమారుడు సులైమనుకు కాంస్టాంటినోపిలు లొంగలేదు.

732. చార్లెసు మార్టెలుతురకల పోయిటీర్సు యొద్ద నోడించెను.

751. పెపినుఫ్రెంచిరాజుగాన భిషిక్తుడయ్యెను.

768. పెపిను మరణము.

771. చార్లమను ఏకరాజయ్యెను.

474. చార్లమను లంబార్డీజయించెను.

786. హారూన్-అల్-రషీద్ బగ్దాదులో ఖలీఫా అయ్యెను. (809వ రకుండెను.)

795. 3 వ లియో పోపయ్యెను. (816 వరకుండెను.)

800. చార్లమనుకు పోపు పట్టాభిషేకము చేసెను,

802. చార్లమను యొద్ద రక్షితుడైయుండిన ఎగ్బర్టు (ఇంగ్లండులోని) వెసెక్సురాజయ్యెను.

810. బల్గేరియారాజగు క్రమ నిసెఫరసు చక్రవర్తినోడించి చంపెను.

క్రీ. శ.

814. చార్లమను మరణము.

828. ఎగ్బర్టు ఇంగ్లండున కంతకు మొదటిరాజయ్యెను.

843. లూయీ మరణము. కార్లవింగుల సామ్రాజ్య విచ్ఛిత్తి. (962 వరకు క్రమముగు పవిత్ర రోమక చక్రవర్తులు లేరు.

850. (సు) ఓ్త్రమనుడగు రూరికు (రష్యాలోని) నొవగొరడ్ కీవులల రాజయ్యెను.

852. బోరిసుబల్గేరియాకు మొదటి క్రైస్తవరాజయ్యెను.

865.
904. } ఓ్త్రగులగు రష్యనుల నౌకలు కాంస్టాంటినోపిలు ముట్టడించెను.

912. దోపిడిగాడగు రోల్ఫు నార్మండీ అధిపుడయ్యెను.

919. హెన్రీది ఫౌలరు జర్మనీ రాజయ్యెను.

936. హెన్రీ తనయుడగు 1 వ ఒట్టో జర్మనీ రాజయ్యెను.

941. రష్యనౌకలు మరల కాంస్టాంటినోపిలు ముట్టడించెను.

962. జర్మనీరాజగు 1 వ ఒట్టో పోపుచే మొదటిసాక్సను చక్రవర్తిగా నభిషిక్తుడయ్యెను.

987. హ్యూకాపె ఫ్రెంచిరాజయ్యెను. (ఫ్రెంచి) కార్లవింగు వంశాంతము.

1016. ఇంగ్లండు, డెన్మార్కు, నార్వేలకు కన్యూటు రాజయ్యెను.

1043. రష్యనౌకలు కాంస్టాంటినోపిలు ముట్టడించెను.

1066 ఇంగ్లండును నార్మండీ సామంతుడగు విలియము జయించెను.

1071. సెల్జుకు తురుష్కులక్రింద ఇస్లాము బలీయమయ్యెను. మెలాగర్డు యుద్ధము.

1073. 1085 హిల్డెబ్రాండు (7 వ గ్రిగరీ) పోపయ్యెను.

1084. రాబర్టు గిస్కార్డు (నార్మను) రోమును దోపిడిచేసెను.

క్రీ. శ.

1087-99. 2 వ అర్బనుపోపు.

1095. 2 వ అర్బను కెర్మంటుయొద్ద మొదటి మతయుద్ధ మేర్పాటు చేసెను.

1096. ఆమతయోధులు హతులైరి.

1099. బోయిలను రాజగు గాడ్ ఫ్రే జరూసలం పట్టుకొనెను.

1147. రెండవక్రైస్తవమతయుద్ధము.

1169. సలాదీను ఈజిప్టుసుల్తా నయ్యెను.

1176. పోపు (3 వ అలెగ్జాండరు) సర్వాధికారమును ఫ్రెడరికుబార్బరోసా (వెనిసుయొద్ద) అంగీకరించెను.

1187. సలాదీను జరూసలెమును పట్టుకొనెను.

1189. మూడవక్రైస్తవమతయుద్ధము.

1193. స్థాణ్వీశ్వరమున మహమ్మదుగోరి పృథ్వీరాజు నోడించెను. హిందూరాజ్య క్షీణతారంభము.

1198-1216 3 వ ఇనొసెంటు పోపయ్యెను. సిసిలీరాజగు (4 ఏండ్ల వయస్సుగల) 2 వ ఫ్రెడరికుపోపు పోషణలోనుండెను.

1202 4 వ మతయోధులు ప్రాచ్యసామ్రాజ్యము ముట్టడించిరి.

1204. కాంస్టాంటినోపిలును లాటినులు పట్టుకొనిరి.

1214. చెంగిజ్ఖాను పెకినుపురమును పట్టుకొనెను.

1226. అస్సిసినివాసి అగు సెంటుఫ్రాంసిసి మరణము.

1227. చెంగిజ్ ఖాను కాస్పియను సముద్రము మొదలు శాంతసముద్రము వరపాలించి చనిపోయెను. ఒగ్డెఖాను అనంతరాధిపుడయ్యెను.

క్రీ. శ.

1228. 2 వ ఫ్రెడరికు 6 వ మతయుద్ధము నారంభించి జరూసలెం సంపాదించెను.

1240. మంగోలులు కీవ్ పురమును నశింపజేసి, రష్యానువశము చేసుకొనిరి.

1241. సైలీషియాలో లిగ్నిట్జ్ వద్ద మంగోలుల విజయము.

1250. హోహెన్ స్టాఫెనువంశపు చివరరాజగు 2వ ఫ్రెడరికుపోయెను.

1251. మంగూఖాను మంగోలుచక్రవర్తి యాయెను. కుబ్లైఖాను చీనాకు సామంతుడయెను.

1258. హులగుఖాను బాగ్దాదుపురమును బట్టుకొని నశింపజేసెను.

1260. కుబ్లైఖాను సామ్రాజ్యాధిపుడయ్యెను.

1261. గ్రీకులు లాటినులనుండి తిరుగ కాంస్టాంటినోపిలు పురమును రాబట్టుకొనిరి.

1273. హాబ్సుబర్గు వంశీయుడగు రుడాల్ఫు చక్రవర్తిగా ఎన్నుకొనబడెను; స్విట్జర్లండు ప్రజలు తమసమిష్టిరాష్ట్రము నేర్పర్చుకొనిరి.

1280. కుబ్లైఖాను చీనాలో యువానువంశరాజ్యము స్థాపించెను.

1292. కుబ్లైఖాను మరణము.

1293. విజ్ఞానశాస్త్రజ్ఞుడగు రోజరుబేకను మరణము.

1348. యూరపులో మహామారిచే అనేకులమరణము.

1360. చీనాలో మంగోలురాజ్యముపోయి 1644 వరకు మింగువంశపాలన జరిగెను.

1377. పోపు (11 వ గ్రిగరీ) రోముకు తిరుగచేరెను.

1378. క్రైస్తవమతవిభాగము 6 వ అర్బనురోములోను, 7 వ క్లిమెంటు అవిగ్నన్ లోను, పోపులైరి.

క్రీ. శ.

1398. 'హాస్సు' ప్రేగులో విక్లిఫ్ పక్షమతము బోధించెను.

1414-1418 కాంస్టాంసులో మతసభ; హాస్సును దహింపజేసి చంపుట (1415)

1417. మతపీఠవిభాగ మంతమొందెను.

*1450-55 యూరపు (జర్మనీ) లో ముద్రణారంభము.

1453. 2 వ మహమ్మదురాజు నాయకత్వమున తురుష్కులు కాంస్టాంటినోపిలుపురము పట్టుకొనిరి.

1480. 3 వ ఇవాను (మాస్కో అధిపుడు) మంగోలులనుండి స్వతంత్రత నొందెను.

1481. ఇటలీపై దాడివెడల బోవుచుండగ 2 వ మహమ్మదు (తుర్కీ సుల్తాను) మరణము.

1486. 'డయజు' దక్షిణాఫ్రికా దక్షిణాగ్రముచుట్టి హిందూమహాసము ద్రము చేరను.

1492. కొలంబసు అట్లాంటికుసముద్రముదాటి అమెరికా చేరెను.

1493. మొదటి మాక్సిమిలియను చక్రవర్తి ఆయెను.

1498. వాస్కోడగామా దక్షిణాఫ్రికా దక్షిణాగ్రముచుట్టి భారత దేశము వచ్చెను.

1499 స్విట్జర్లండు స్వతంత్ర రిపబ్లికు అయ్యెను.

1500. 5 వ చార్లెసుజననిము.

1509. 8 వ హెన్రి ఇంగ్లండు రాజయ్యెను.

1513. 10 వ లియోపోపయ్యెను.

1515. 1 వ ఫ్రాంసిసు ఫ్రెంచిరాజయ్యెను.

క్రీ. శ.

*1517. జర్మనీలో ప్రొటెస్టంటు మతారంభము.

1520-66 సులేమానుమహాశయుఁడు సుల్తానయి, బాగ్దాదునుండి హంగెరి వఱకు పాలించెను. 5 వ చార్లెసు చక్రవర్తి అయ్యెను.

1525. భారతదేశమున బాబరు (మొదటి) పానిపట్ యుద్ధము గెల్చి, ఢిల్లీపట్టుకొని, మొగలుసామ్రాజ్యము స్థాపించెను.

1527. ఇటలీలో జర్మను సేనలు బోర్బను సేనాని నాయకత్వమున రోమును కొల్లగొట్టెను.

1529. సులేమాను వియన్నానగరమును ముట్టడించెను.

1530. 5 వ చార్లెసు పోపుచే నభిషిక్తుడయ్యెను. 8 వ హెన్రీ పోపు సంఘముతో కలహమారంభించెను.

1539. యేసుసమితిస్థాపన.

1546. మార్టిను లూథరు మరణము.

1547. 4 వ 'ఇవాను' 'జారు' (రష్యాచక్రవర్తి బిరుదు) వహించెను.

1556. 5 వ చార్లెసు రాజ్యత్యాగము. ఇగ్నేషియసు మరణము.

1556-1605 హిందూస్థానమున అక్బరు (మొగలుచక్రవర్తి) పాలనము.

1558. 5 వ చార్లెసు మరణము.

*1565. తాలికోట యుద్ధము.

1566. సులేమానుమహాశయుని మరణము.

1608. 1 వ జేమ్సు బ్రిటను రాజయ్యెను.

1620. అమెరికాలోని 'న్యూప్లిమత్' కు 'మేఫ్లవర్' అనుపడవపై ఆంగ్లేయులు వలసమొదలిడిరి. అచట జేమ్సుటౌనులో నీగ్రో బానిసల దిగుమతి ఆరంభము.

1625. 1 వ చార్లెసు ఇంగ్లండురాజు.

క్రీ. త.

1626. సర్ ఫ్రాంసిస్ బేకను (వెర్యులంప్రభువు) మరణము.

1643. 14 వ లూయీ (ఫ్రాంసులో) 72 యేండ్ల పాలనారంభము.

1644. చీనాలో మింగువంశము స్థానమున మంచూవంశరాజ్య మారంభించెను.

1648. వెస్ట్ఫేలియాసంధి; అందుచే హాలండ్ స్విట్జర్లండులలో రిపబ్లికు పాలనస్థిరపరుపబడెను; ప్రష్యాప్రముఖమయ్యెను. ఫ్రాండుయుద్ధము; ఫ్రెంచిరాజు జయము.

1649. 1 వ చార్లెసు (ఇంగ్లీషురాజు) శిరచ్ఛేదము.

1658. ఔరంగజేబు మొగలు చక్రవర్తి రాజ్యారంభము. ఇంగ్లండులో క్రామ్వెలు మరణము.

1660. 2 వ చార్లెసు (ఇంగ్లండు) రాజ్యారంభము.

1674. (అమెరికాలో) న్యూ ఆంస్టర్డమ్ బ్రిటిషువారికి స్థిరపడి, న్యూయార్కు అను పేరొందెను.

*1680. ఛత్రపతిశివాజి పట్టాభిషేకము.

1683. వియన్నాపై తురుష్కుల కడపటి ముట్టడిని పోలండురాజగు 2వ జాను ఆపెను.

1689–1725 రష్యాలో పీటరుమహాశయుడు చక్రవర్తిగ పాలించెను.

1701. 1 వ ఫ్రెడరికు ప్రష్యారాజయ్యెను.

1707. ఔరంగజేబు మరణము. మొగలుసామ్రాజ్యవిచ్ఛిత్తికారంభము.

1712. ప్రష్యాలో ఫ్రెడరిక్ మహాశయుని జననము.

1715. ఫ్రాంసులో 15 వ లూయీ పాలనారంభము.

*1748. మూడవ పానిపటుయుద్ధము.

క్రీ. శ.

1755-63 అమెరికాలోను భారతదేశమందును అధికారముకై ఇంగ్లీషు ఫ్రెంచివారలయుద్ధము. ఫ్రాంసు, ఆస్ట్రియా, రష్యాలు మిత్రులైరి. బ్రిటను ప్రష్యా ఏకమయ్యెను. (ఏడేండ్లయుద్ధము)

*1757. ప్లాసీయుద్ధము.

*1758. చందుర్తియుద్ధము. ఆంధ్రదేశపు ఉత్తరసర్కారులు ఫ్రెంచివారినుండి ఇంగ్లీషువారి వశమయ్యెను.

1759. ఇంగ్లీషు సేనాని "వుల్ఫ్" కనడాలోని క్విబెక్ నుపట్టుకొనెను.

1760. 3 వ జార్జి బ్రిటిషురాజయ్యెను.

1763. పారిసుసంధి; కనడా ఇంగ్లీషువారికి చేరెను. బ్రిటిషువారు భారతదేశమున ప్రబలులైరి.

1769. నెపోలియను బోనపార్టి జననము.

*1773. భారతదేశమున బ్రిటిషుగవర్నరు జనరలులపాలనారంభము.

1774. (ఫ్రాంసులో) 16 వ లూయీ రాజ్యారంభము.

1776. అమెరికా సంయుక్త రాష్ట్రముల స్వాతంత్ర్య ప్రకటనము.

1783. బ్రిటనునకు సంయుక్తరాష్ట్రములకు సంధి.

1787. ఫిలడల్ఫియా సభవారు అమెరికా సంయుక్తరాష్ట్రములకు ఫెడరల్ రిపబ్లిక్ పాలనము నిర్ణయించిరి. ఫ్రాంసుదివాలాస్థితి.

1788. న్యూయార్కులో సంయుక్తరాష్ట్రముల కాంగ్రెసు ప్రథమసమావేశము.

1789. ఫ్రెంచి ప్రజాసభకూడెను. బాస్టైలుకోటను ప్రజలుపట్టుకొనిరి.

1791. ఫ్రెంచిరాజు వారెన్నెసుకు పారిపోయెను.

1792. ఫ్రాంసుకు ఆస్ట్రియా ప్రష్యాలతో సమరారంభము. వాల్మీయుద్ధము. ఫ్రాంసు రిపబ్లికు ఆయెను.

క్రీ. శ.

1793. (ఫ్రెంచిరాజగు) 16 వ లూయీకి శిరచ్ఛేదము.

1794. రాబస్పియరు శిరచ్ఛేదము. జాకొబిన్ రిపబ్లిక్ అంతము.

1795. ఫ్రాంసులో డైరక్టరుపాలన. విప్లవము నడచి నెపోలియను సేనానాయకుడై, ఇటలీ జయింపవెళ్లెను.

1798. నెపోలియను ఈజిప్టుపయనము; నైలుయుద్ధము.

1799. నెపోలియను వచ్చి, ఫ్రాంసులో సర్వాధికారి అయ్యెను.

1804. నెపోలియను చక్రవర్తిఅయ్యెను. 2 వ ఫ్రాంసిసు 1805 లో ఆస్ట్రియా చక్రవర్తి బిరుదువహించి, 1806 లో 'పవిత్రరోమక చక్రవర్తి' బిరుదు వదిలెను.

1806. జీనాయుద్ధమున నెపోలియను ప్రష్యనుల నోడించెను.

1808. నెపోలియను తనసోదరుడగు జో సెఫ్‌ను స్పైను రాజుగాజేసెను.

1810. స్పైనుపాలనమందలి అమెరికా రాజ్యములు స్వతంత్ర రిపబ్లికు లయ్యెను.

1812. నెపోలియను మాస్కో దండయాత్రనుండి మరలెను.

1814. నెపోలియను రాజ్యత్యాగము. 18 వ లూయీ ఫ్రెంచిరాజ య్యెను.

1824. 10 వ ఛార్లెసు ఫ్రెంచిరాజయ్యెను.

1825. రష్యాలో 1 వ నికొలసు ప్రభుత్వారంభము. మొదటిరైలు (ఇంగ్లండులో స్టాక్టనునుండి డార్లింగ్టనువరకు.)

1827. నవరినోయుద్ధము.

1829. గ్రీసుస్వతంత్రమయ్యెను.

1830. లూయీ ఫిలిప్ (ఫ్రెంచిరాజు) 10 వ చార్లెసును తొలగించెను. బెల్జియం హాలండునుండి విడెను. 'సాక్సికోబర్గ్ గోతా' నాయ

క్రీ. శ.

కుడను లియోపోల్డ్ ఆదేశము (బెల్జియం) రాజయ్యెను. రష్యా అధీనమగు పోలండు తిరుగుబాటుచేసినను వ్యర్థమయ్యెను.

1835. 'సాంఘికవాద' ప్రశంసారంభము.

1837. విక్టోరియారాణి పాలనారంభము.

1840. విక్టోరియారాణికి ఆల్బర్టుమహారాజుతో వివాహము.

1852. 3 వ నెపోలియను ఫ్రెంచిరాజయ్యెను.

1854-56 క్రిమియను సమరము.

1856. రష్యాలో 2 వ అలెగ్జాండరు పాలనము.

* 1857. భారతదేశమున సిపాయీల యుద్ధము,

* 1858. భారతదేశమున బ్రిటిషుప్రభుత్వపు ప్రత్యక్షపాలనారంభము.

1861. విక్టరు ఇమాన్యుయల్ ఇటలీ రాజయ్యెను. అబ్రహాంలింకను అమెరికా సంయుక్తరాష్ట్రముల అధ్యక్షుడయ్యెను. అచట అంతర్యుద్ధము మొదలిడెను.

1865. అప్పమటాక్సులో అమెరికనుల దక్షిణసేన సంయుక్తపక్షమునకు లోబడెను. జపానుకు ప్రపంచముతో సంబంధ మేర్పడెను.

1870. 3 వ నెపోలియను (ఫ్రెంచిరాజు) జర్మనీపై యుద్ధమారంభించెను.

1871. పారిసు జర్మనులకు లోబడెను. ప్రష్యారాజు జర్మనుచక్రవర్తి ఆయెను. ఫ్రాంక్‌ఫర్టుసంధి.

1878. బెర్లినుసంధి; అంతట 36 ఏండ్లు పశ్చిమయూరపులో సాయుధశాంతి

* 1885. భారతదేశమున జాతీయమహాసభారంభము.

క్రీ. శ.

1888. 2 వ ఫ్రెడరికు, తరువాత 2 వ విలియం, జర్మను చక్రవర్తులైరి.

* 1894. 95 చీనాజపానుయుద్ధము.

* 1899. 1905 భారతదేశమున కర్జనుప్రభువు పాలనము. జాతీయోద్యమారంభము. బోయరుయుద్ధము.

* 1900. చీనాలో బాక్సరు తిరుగుబాటు.

1904-5 రష్యాజపానుయుద్ధము. కొరియా జపానీయుల వశమయ్యెను.

1912. చీనారిపబ్లికు ఆయెను.

1914. యూరపుమహాసంగ్రామము మారంభించెను.

1917. రష్యాలో విప్లవములు; అచట బాల్షివికురాజ్యస్థాపనము.

* 1918. మహాయుద్ధసమాప్తి.

* 1919. భారతదేశమున రాజ్యాంగ సంస్కరణము, అశాంతి. వర్సైల్సుసంధి.

1920. నానాజాతిసమితి మొదటి సమావేశము. అందు జర్మనీ, ఆస్ట్రియా, రష్యా, టర్కీలకు స్థానములేకుండెను. అమెరికాసంయుక్తరాష్ట్రము అందుచేరలేదు.

1921. జాతిసమితిని ధిక్కరించి గ్రీకులు టర్కీపై యుద్ధముచేసిరి.

* భారతదేశమున అసహయోగారంభము. టర్కీ రిపబ్లికుస్థాపనము.

1922. ఆసియా మైనరులో టర్కీవారు గ్రీకులనోడించిరి.

* ఐరిషుఫ్రీస్టేటురాజ్యాంగ మేర్పడెను.

* 1923. టోకియో భూకంపము.

1924. (రష్యాలో) లెనిను మరణము.

* 1925. పర్షియాలో జాతీయసభవారప్పటి షాను తొలగించి, రెజాఖానును రాజుచేసిరి.

క్రీ. శ.

1926. *జపాను సాంఘైనగరము ముట్టడించెను.

1928. రష్యాలో అయిదేండ్ల కార్యక్రమము మొదలు.

* 1929. అఫ్ఘనిస్థాన విప్లవము; అమానుల్లా పదత్యాగము.

1930. జర్మను ప్రజాసభలో హిట్లరు కక్షఆరంభము.

* భారతదేశమున సవినయ శాసనభంగము.

*1931. స్పెయిను ప్రజాగణతంత్ర రాజ్యమాయెను.
జపాను మంచూరియాప్రాంతములపై దండయాత్రచేసెను; గాంధి-ఇర్విను సంధ్యేర్పాటు; ఇంగ్లండులో జాతీయప్రభుత్వారంభము.

1932. జర్మనీలో నాజీప్రభుత్వము; హిట్లరుఅధికారప్రాప్తి.
*'మంచూకో' రాజ్యము ఏర్పడెను.
జపాను జాతిసమితిని వదిలెను.

*1933. హిట్లరు జర్మనీలో సర్వాధికారి ఆయెను. లండనులో ప్రపంచార్థికసభ. అమెరికాసంయుక్తరాష్ట్రమున రూస్వెల్టు పాలనారంభము. జర్మనీజాతిసమితిని వదలెను.

*1934. భారతదేశపు బీహారులో భూకంపము. జర్మనీలో అధ్యక్షుడు హిండెన్బర్గ మరణము; సోవియట్ రష్యా నానాజాతిసమితిలో చేరెను. యూరపులో ఆయుధనిరోధసభ నిల్చిపోయెను.

క్రీ త.

*1935. సారుప్రాంతము జర్మనీలో చేరెను. రష్యా ఫ్రాంసులసంధి. హిట్లరు వర్సైల్సుసంధి నిరాకరించెను; జర్మనీయుబహిరంగముగ ఆయుధవృద్ధిని ఆరంభించెను. క్వెట్టాభూకంపము.

(ఈపట్టికలో ‘*’ గుర్తుఉంచిన సంగతులు మూలములేవు. అవి ఇందు అదనముగ చేర్చబడినవి.)

అనుబంధము 2.

ప్రపంచపు స్థితిగతులు.

ప్రపంచపు విస్తీర్ణము.	19,69,50,000	చ. మైళ్లు
భూమి ,,	5,75,10,000	,,
నీరు ,,	13,94,40,000	,,
సముద్రములోని ద్వీపులు	19,10,000	,,
భూమిపైనున్న సరస్సులు,నదులు	10,00,000	,,
ఫలప్రదమగుభూములు	3,30,00,000	,,
ఎడారులు	50,00,000	,,
సముద్రములు:—		
శాంతమహాసముద్రము	6,86,34,000	,,
అట్లాంటిక్ ,,	4,13,21,000	,,
హిందూ ,,	2,93,40,000	,,
అంటార్కిటిక్ ,,	60,00,000	,,
ఆర్కిటిక్ ,,	40,00,000	,,
ఖండములు:—		
ఆసియా	1,70,00,000	,,
ఆఫ్రికా	1,15,00,000	,,
ఉత్తరఅమెరికా	80,00,000	,,
దక్షిణఅమెరికా	68,00,000	,,
ఓషీనియా(ఆస్ట్రేలియావగైరా)	40,00,000	,,
యూరపు	37,50,000	,,
ధ్రువప్రదేశములు	62,05,000	,,

	విస్తీర్ణము, చ. మైళ్లు.	జనసంఖ్య.	చ. మై. 1 కి సాంద్రత.	ముఖ్యపట్టణము.
ఆసియా:—				
చీనా సామ్రాజ్యము	42,70,000	44,90,00,000	105	నాన్కిన్
భారతదేశము	18,00,000	35,29,86,876	195	ఢిల్లీ
తిబెత్తు	7,50,000	30,00,000	4	లాసా
డచ్చివారి తూర్పు ఇండియా దీవులు	7,33,642	6,07,31,000	83	బటేవియా
పర్షియా	6,30,000	1,00,00,000	16	టెహరన్
తుర్కీ	4,10,000	1,40,00,000	35	అంగోరా
జపాను	2,60,800	8,40,00,000	337.7	టోకియో
అఫ్ఘనిస్థానము	2,45,000	63,10,000	25	కాబూలు
సయాం	2,00,148	1,15,06,200	57	బాంగ్కాక్
ఇరాకు	1,50,000	30,00,000	20	బాగ్దాదు

మలయా	31,000	35,00,000	113	సింగపూరు
సింహళము	25,000	45,00,000	180	కొలంబో
ఆఫ్రికా:—				
ఈజిప్టు	36,32,00	1,40,00,000	38	కైరో
సూడాన్	10,00,000	60,00,000	16	ఖార్టూం
దక్షిణాఫ్రికా రాజ్యసమితి	487,800	80,00,000	16.4	ప్రిటోరియా-కేప్‌టౌన్
అబిసీనియా	3,50,000	1,00,00,000	28.5	అడిస్‌అబాబా
మొరాకో	3,14,000	50,00,000	16	ఫెజ్
ఉత్తరఅమెరికా:—				
కనడా	35,47,230	99,40,000	2.7	ఒట్టావా
సంయుక్తరాష్ట్రములు	30,27,000	12,26,98,000	41	వాషింగ్టను
మెక్సికో	7,69,000	1,64,00,000	21	మెక్సికో
దక్షిణఅమెరికా:—				
బ్రెజీలు	33,00,000	3,06,50,000	7.5	రియో-డి-జనీరో

ఆర్జంటైనా	15,46,655	1,00,00,000	9.3	బొయోనిస్ ఐర్సె
బొలివియా	6,00,000	28,00,000	4.7	ఎపాజ్.
వెనెజ్యూలా	3,63,730	30,27,000	8.3	కరాకాస్
పెరూ	3,52,000	55,00,000	15.6	లిమా
చిల్లీ	2,90,000	40,00,000	14	సాంటియాగో
యూరపు:—				
రష్యా	14,92,000	10,81,70,000	63.8	మాస్కో
యుగోస్లావియా	2,48,050	1,30,00,000	52.4	బెల్గ్రేడ్
ఫ్రాంసు	2,13,000	4,00,00,000	193.4	పారిసు
స్పెయిను	1,96,700	2,17,00,000	115.8	మాడ్రిడ్
స్వీడను	1,73,000	60,74,000	35	స్టాక్హోం
పోలండు	1,50,000	2,70,00,000	180	వార్సా
రుమేనియా	1,60,000	1,80,00,000	112	బుఖారెస్టు
నార్వే	1,24,000	27,89,000	23	ఓస్లో

ఇటలీ	1,20,000	4,20,00,000	358.2	రోము
గ్రేట్ బ్రిటను, ఐర్లండు	95,030	4,45,00,000	485.1†	లండను
జెకోస్లవేకియా	54,600	1,43,00,000	262	ప్రేగు
గ్రీసు	49,000	70,00,000	143	ఏథెన్సు
బల్గేరియా	40,000	55,00,000	137	సోఫియా
హంగేరి	36,160	80,00,000	222	బుడాపెస్టు
పోర్చుగలు	35,500	64,00,000	180	లిస్బను
ఐరిష్ ఫ్రీస్టేటు	26,600	30,00,000	113	డబ్లిను
స్విట్జర్లండు	15,950	40,00,000	243	బెర్న్
డెన్మార్కు	15,000	34,35,000	229	కోపెన్హాగను
నెదర్లండు రాజ్యము	12,760	75,17,000	584	హేగు
బెల్జియం	11,400	76,00,000	685.7	బ్రస్సెల్సు
ఆస్ట్రేలియా	30,00,000	60,00,000	2.2	కాన్బెర్రా
న్యూజిలండు	1,05,000	14,61,000	14.5	వెల్లింగ్టను

కొన్నిముఖ్యదేశముల జాతీయసంపద - సాలుకు మ 1 కి దామాషా ఆదాయము.

దేశము.	జాతీయసంపద. రూప్యములు.		సాలుకు తల 1 కి దామాషా ఆదాయము. రూప్యములు.	
అమెరికా సంయుక్తరాష్ట్రములు ...	32,080 కోట్లు	(1922)	2,247	(1928)
బ్రిటిషుదీవులు	11,920 ,,	(1925)	1,209	(1929)
ఫ్రాంసు	6,000 ,,	(1925)	603	(1928)
జర్మనీ	5,950 ,,	(1925)	570	(1928)
రష్యా సోవియటుసమితి ...	5,000 ,,	(1924)	144	(1925)
భారతదేశము (బ్రిటిషుపరగణాలు)	4,500 ,,	(1922)	*80	(1931)
స్పెయిను	4,210 ,,	(1928)	551	(1920)
కెనడా	2,768 ,,	(1927)	1,737	(1927)

* సర్. ఎమ్. విశ్వేశ్వరయ్యగారి లెక్క ననుసరించి.

దేశము.	జాతీయసంపద. రూప్యములు.	సాలుకు తల 1 కి దామాషా ఆదాయము. రూప్యములు.
ఇటలీ	2,500 కోట్లు (1925)	345 (1927)
పోలండు	1,400 ,, (1928)	222 (1928)
జెకోస్లవేకియా	994 ,, (1928)	516 (1925)
ఆస్ట్రేలియా	600 ,, (1917)	1,431 (1924)
డెన్మార్కు	536 ,, (1928)	801 (1927)
జపాను	511 ,, (1928)	198 (1925)
హంగెరి	315 ,, (1924)	839 (1927)
దక్షిణాఫ్రికాసమితి	300 ,, (1917)	336 (1923)

ముఖ్యమతములు.

క్రైస్తవులు:—

రోమనుకాతలికులు	33,15,00,000	65,24,00,000
ఘాందసకాతలికులు	11,40,00,000	
ప్రొటస్టంటులు	20,69,00,000	

కంఫ్యూషియసుమతస్థులు	†35,06,00,000
మహామ్మదీయులు	25,93,23,000
హిందువులు	23,01,50,000
బౌద్ధులు	†15,01,80,000
ఆదిమజనులు	13,56,50,000
షింటోమతస్థులు	2,50,00,000
యూదులు	1,61,30,000
ఇతరులు	5,08,70,000

ముఖ్యజాతులు.

ఆర్యులు	72,50,00,000
మంగోలియనులు	68,00,00,000
మలయనులు	10,45,00,000
సెమిటికులు	10,00,00,000
నీగ్రోలు	10,00,00,000
ఎర్రఇండియనులు	3,00,00,000

† చీనులలో ఎంతమంది కంఫ్యూషియనులలో, ఎంతమంది బౌద్ధులో, తెలియుటకు సరియగు లెక్కలులేవు.

కొన్ని ముఖ్యభాషలు.

ఆయాభాష స్వభాషగాగలవారిసంఖ్య.

చీనాభాష†	రమారమి	30	కోట్లు.
ఇంగ్లీషు§	,,	20	,,
రష్యను	,,	10	,,
హిందూస్థానీ*	,,	14	,,
జర్మను	,,	8	,,
జపాను	,,	7	,,
ద్రావిడభాషలు మొత్తం‡	,,	7	,,
బెంగాలి	,,	5	,,
ఫ్రెంచి	,,	4	,,
ఇటాలియను	,,	4	,,

† ఇందు ఆయా ప్రాంతీయములందు చాల విభేదములు కలవు.

§ ఇంగ్లీషు సర్వఖండములందు వ్యాపించియున్నది.

* ఇందు తూర్పు పశ్చిమహిందీలలో కొంచెము భేదము కలదు; గుజరాతీ, మరాఠీ, బంగాళీ ఓఢ్రము మున్నగుభాషలకు సన్నిహితము.

‡ ఇందు ఆంధ్రభాషికులు 2,60,00,000.

దామాషా ఆయుర్దాయము, అక్షరజ్ఞానము, జననమరణముల స్థితిని దెలుపు పట్టిక.

దేశము	దామాషా ఆయుర్దాయం	చదువుకొన్నవారు నూటికి	జననము నూటికి	మరణము నూటికి
భారతదేశము	23	8	3.6	2.7
ఇటలీ	44	90	2.7	1.4
జపాను	44	99	3.3	2.0
జర్మనీ	47	98	1.8	1.1
ఫ్రాంసు	47	94.2	1.8	1.6
గ్రేటుబ్రిటను	50	90	1.6	1.1
స్విట్జర్లండు	51	†...	1.7	1.2
అమెరికా సంయుక్తరాష్ట్రములు	51	94	1.9	1.2
హాలండు	52	92	...	...
స్వీడను	55	†...	...	...
నార్వే	56	†...	...	...
డెన్మార్కు	56	†...	...	...
ఆస్ట్రేలియా	57	92	2.0	.8
న్యూజిలండు	67	†...	1.9	.8

† ఈ దేశములకు సరియగు లెక్కలు దొరకలేదు. కాని ఈ దేశములలోను నూటికి సుమారు 90 మంది చదివినవారే.

కొన్ని ముఖ్య దేశములందు ప్రాథమికవిద్యకై తల 1 కి చేయు వ్యయము.

డెన్మార్కు	17—5—0
అమెరికా	16—4—0
ఇంగ్లాండు	9—0—0
ఫ్రాన్సు	9—0—0
జపాన్	7—0—0
భారతదేశము	0—2—0

కొన్ని ముఖ్య దేశములలోని జనుల వృత్తులు (నూటికి).

దేశము	వ్యవసాయము	పరిశ్రమలు	వర్తకము
అమెరికా	22	29.3	15
జర్మనీ	30.5	38.1	...
ఫ్రాంసు	38.8	31.1	12.9
కెనాడా	35	26.9	13.9
ఇంగ్లండు	7	40.0	14.0
భారతదేశము	†71.2	11.2	5.

† ఇందు చాలమంది వ్యవసాయదార్లపైనను ఈనాములపైనను ఆధారపడు నిరుద్యోగులు చేరియున్నారు.

అనుబంధము 3.

పారిభాషికపదసూచి.

అక్షము Axis

అంగభంగము Self mutilation

అక్షౌహిణి Host; huge army

అగ్నిపర్వతప్రకోపము Volcanic eruption

అచిత్ } Lifeless; Non-living
నిర్జీవ }

అజీవయుగము Azoic age.

అజీవశిల Azoic rock.

అత్యుజ్జ్వలము } Incandescent.
ఉజ్జ్వలము }

అంతర్జాతీయ International

అంతర్యుద్ధము Civil war.

అంతశ్శక్తి Latent force or power.

అధినివేశము Dominion.

అన్వేషకులు Explorers.

అమృతత్వము } Immortality.
నిత్యత్వము }

అమ్మవారిదేవతలు Mother Gods.

అయోమయము Made of iron; Creating confusion.

అరుణుడు Uranus.

అల్పగ్రహములు Planetoids.

అస్థిపంజరము } Skeleton.
కంకాళము }

ఆత్మశక్తి Soul force.

ఆదిమజ్ఞానము Primitive thought.

ఆనువంశిక Hereditary.

ఆయుధనిరోధము Disarmament.

ఆర్థికప్రాబల్యము Economic domination.

ఆర్యజాతి Aryan race; nordic race.

ఆవిరిబండి Locomotive.

ఆవిరియంత్రము Steam engine.

ఆవిష్కరణము } Invention or
ఆవిష్కారము } Discovery by experiments.

ఆసారనిర్ఝరము Torrent formed by downpour of rain.

ఆస్తిహక్కు Property right; Proprietorship.

ఇతిహాసము History.

ఈతతిత్తి Swimming bladder.

ఉదయనరుడు Eonthropus.

ఉదయశిలలు Eoliths.

ఉపశాఖ Species.

ఉభయ-చరములు Amphibia.

ఉల్క Meteor.

ఏకేశ్వరత్వము Monotheism.

ఐతిహ్యము Tradition of stories.

ఐహికబాధలు Mortifications of the world.

ఔత్తరాహులు Northmen.

కక్ష Orbit.

కర్బనకరము Carboniferous.

కర్మకాండ Ceremonial Observance.

కార్మాగారపద్ధతి Factory system.

కర్ణకుహరము Ear drum.

కార్మికులు Factory workmen; Labourers.

కల్పము Eon; Period of several ages.

కాలక్రమనిర్ణయము Chronology.

కళాదేవతలు Muses. (Gk)

కళాలయము Musuem. (,,)

కులీనులు Aristocrats.

కూర్మయుగము Coal swamp and Reptile ages.
కూర్మజాతి Newts.
కృత్రిమకళ Artifice.
కృషిరసాయనము Agricultural Chemistry.
కొరతవేయుట Crucifixion.
క్రాంతి Revolution.
క్రాంతివృత్తము Course of the orbit.
ఖగోళకాంతి Stellar light.
ఖండాంతరసామ్రాజ్యము Overseas empire.
ఖనిజము Mineral.
గచ్ఛన్నరవానరుడు Pithecanthropus erectus.
గాథామయము Mythological.
గాథలు Chronicles (Biblical).
గోపరాజులు Shepherd kings.
గోళప్రాయము Spheroid.
గౌణము Secondary.
గ్రహకుటుంబము Planetary system.
చరాచరప్రాణులు Animal and vegetable beings.
చాపవోడ Sailing ship.
చిర్; చేతన Living.

చిత్రలిపి; చిత్రాక్షరలిపి Picture writing.

చిత్రాక్షరములు Heiroglyphics; picture letters

చిల్లరజనులు Proletariat.

చీడపురుగులు Trilobites.

చోదన Impulse.

జంతుప్రదర్శనశాల Zoological garden.

జలాంతస్తంత్రులు Cables.

జంతుశాస్త్రజ్ఞులు Zoologists.

జాతిశాస్త్రజ్ఞులు Ethnologists.

జాతిసమితి League of Nations.

జాతీయసంపద National wealth.

జాతీయాహంకారము National Egotism.

జీవపరిణామము
జీవవికాసము } Organic evolution.

జీవప్రకృతిచరిత్రము Natural history.

జీవప్రకృతిజ్ఞులు Naturalists.

జీవరసాయనజ్ఞుడు Biochemist.

జీవరసాయనశాస్త్రము Organic chemistry.

జీవాంగతత్త్వజ్ఞులు Anatomists.

జీవ్యంగశస్త్రచికిత్స Vivisection.

జీవిప్రసవి Viviparous.

జ్ఞానపునర్వికాసము Renascence.

జ్యోతిశ్శాస్త్రము Astronomy.

తత్త్వశాస్త్రము Philosophy.

తారతమ్యగాథాశాస్త్రము Comparative Mythology.

తారతమ్యభాషాశాస్త్రము Comparative philology.

తారతమ్యమతశాస్త్రము Comparative Religion.

తార్కికులు Sophists (Gk).

తృణాహారి Herbivorous.

తేజోమేఘము Nebula.

త్రిమూర్తులు Trinity of Gods.

దశకము Decade.

దాస్యపద్ధతి Slave system.

దుర్భిణి Optical glass.

దూరదర్శిని Telescope.

దేవసమన్వయము Theocrasia.

దేవాంశరాజత్వము System of 'God-king.'

దేశద్రోహము Treason.

దేహాంగసామ్యము Anatomical resemblance.

దేహానాళములు; నాళములు Tissues.

ద్రవ్యవిషయములు Financial and monetary matters.

ధర్మము Righteousness.

ధాన్యదేవత Corn God; Harvest God.

ధార్మికజీవితము Religious life.

ధార్మికాందోళనము Religious agitation.

ధ్రువము Pole.

నరతత్త్వజ్ఞుడు Anthropologist.

నరవానరుడు Apeman.

నవజీవయుగము Cainozoic age.

నవశిలాయుగము Neolithic age.

నవార్థికవిధానము New Economic Policy.

నారసింహులు Neanderthals etc.

నిత్యత్వాభాసము Quasi eternal stability.

నిర్జలప్రళయదశ Dry and bitter age.

నిసర్గవరణము Natural selection.

నీలగోధుమవర్ణులు Brunet people.

పరమహిమము Extreme snow; Inscrutable power.

పరమాణువు Atom.

పరిణామము Evolution.

పరివర్తనము Revolution.

పరిశోధనతత్వజ్ఞులు Experimental philosophers

పరిశోధనశాస్త్రము Experimental science.

పరిసరము Environment.

పర్వతోత్క్షేపము Mountain upheaval.

పవిత్రరోమకసామ్రాజ్యము Holy Roman Empire.

పాలకవర్గము Bureaucracy.

పురాణజీవయుగము Palæozoic age.

పురాతత్వజ్ఞులు Archeologists.

పుప్పొరలు Gills.

పూర్వశిలాయుగము Palæolithic age.

పూర్వార్ధగోళము } Old world; Eastern
పూర్వార్ధప్రపంచము } Hemisphere.

పుంజీపతులు; పెట్టుబడిదార్లు Capitalists.

పొరలు Strata; Layers.

పొలుసులు Scales.

పౌరస్వత్వము } Spirit and rights of Citizen-
పౌరత్వభావము } ship.

ప్రకృతిశక్తులు } Natural forces.
ప్రాకృతికశక్తులు }

ప్రజాస్వామికము Democratic.

ప్రగతి Progress.

ప్రజాతంత్రకము Republic.

ప్రతినిధిప్రభుత్వము Representative Government.

ప్రథమశాఖ Primates.

ప్రధాని Princeps (Roman).

ప్రభుత్వమతపీఠము State church.

ప్రభుసభ House of Lords.

ప్రమ Accurate knowledge.

ప్రాచీనశిథిలము Archeological remains.

ప్రాతనిబంధన Old Testament.

బృహద్భారతము } Greater India.
భారతవర్షము }

భావపరిశీలనశాస్త్రము Psycho-analysis.

భావోద్రేకము High Emotion.

భాషాశాస్త్రజ్ఞులు Philologists.

భూతత్వజ్ఞులు Geologists.

భూతత్వశాస్త్రము } Geology
భూగర్భశాస్త్రము }

భూపటలము } Earth's crust.
భూమిపెచ్చు }

భూతలము Earth's surface.

భౌతికశక్తి Merchanical power.

భౌతికశాస్త్రము Physical science.

భౌతికవిపర్యాసము Physical upheaval.

భ్రమ Fetich; Misconception.

మతద్వేషి Heretic.

(క్రైస్తవ) మతపీఠము } Church (Christian).
మతసంస్థ }

మతమూఢత Religious intolerance.

మతయుద్ధము Crusade.

మతశాస్త్రము Theology.

మతసంస్కారము Reformation.

మతహింస Religious persecution.

మధ్యజీవయుగము Mesozoic age.

మధ్యధరాప్రాంతము Mediterranean region.

మధ్యకాలము Middle ages.

మనశ్శాస్త్రము } Psychology.
మనస్తత్వము }

మన్వంతరము Period of several ages.

మహాగ్రీసు Magna Grecia.

మహామారి Pestilence; Plague.

మాంసాహారి Carnivorous.

మిశ్రజాతి Mixed race.

మిశ్రదేశము Egypt.

మురుగుయుగము } Age of swamps.
రొంపియుగము }

మూర్తిపూజ Idol worship.

మృగయులు Hunters.

మోతశక్తి Tonnage.

యవనులు Greeks; Ionians.

యాంత్రికనాగరికత Mechanical civilsation.

యాంత్రికపరివర్తనము Mechanical revolution.

యుగము Age; Cycle.

యుగసంధి Period of change of the Age.

యూదులు Jews.

రసవాదజ్ఞులు Alchemists.

రాక్షసపుటికలు Dragon flies.

రాజత్వము Monarchy.

రాజవంశము Dynasty.

రాజ్యాంగము Constitution.

రాజ్యాంగవేత్త Statesman.

రాజ్యాంగశాస్త్రము Political science.

రాద్ధాంతము Speculative theory.

లోహతత్వము } Metallurgy.
లోహవిజ్ఞానము }

వరుణుడు Neptune.

వలస Colonial.

వంశాస్థికజాతి } Vertebrate class.
వెన్నెముకగల }

వస్తువినిమయము } Barter.
సాటా }

వాగ్మిత్వము Elocution.

వాస్తుశిల్పి } Architect.
విశ్వకర్మ }

విజ్ఞులు Experts; Specialists.

విజ్ఞానము Science.

విద్యుత్తంత్రి Electric telegraph.

విద్యుచ్ఛకటము Electric car or train.

విప్లవము Revolution.

విపర్యాసము Convulsion; degeneration.

విశ్వజనీనత Universalism.

విశ్వశక్తులు Forces of the Universe.

వైజ్ఞానికసూత్రము Scientific theory.

వ్యక్తిమోక్షము Personal salvation.

వ్యాసము Diameter.

శతాబ్ది Century.

శతపదములు Centepedes.

శాస్త్రీయపరిశోధకులు Scientific researchers.

శిలాధాతువులు }
శిలాజశేషములు } Fossils.

శిలాద్రవము Molten rock; lava.

శిలాశాసనము Rock-edict.

శిలాశిల్పి Sculptor.

శిలువ Cross. (Xn')

శిష్టసభ Senate; Upper House.

శ్రమణకులు Budhist monks.

సంఘర్షణోష్ణము Frictional heat.

సంఘసామ్యము } Communism; Bolshevism;
సామ్యవాదము } Soviestims.

సంచారజాతి Nomadic race.

సంప్రదాయము Tradition.

సర్వసమత్వసూత్రము Equalitarian Formula.

సమాగ్రహణము Assimilation.

సమిష్టిప్రభుత్వము Federal Government.

సమ్మేళనము Confederation.

సంయుక్తరాష్ట్రము United States.

సరీసృపము Reptile.

సదృశశరీరాంగవిజ్ఞానము Comparative anatomy.

సంస్కృతి Culture.

సస్తనులు Mammals.

సహజసంపద Natural wealth.

సహజేచ్ఛ Natural impulse.

సాగరికులు Seafaring people.

సాంఘికమనస్తత్వము Social Psychology.

సాంఘికవాదము Socialism.

సాంఘికశాస్త్రము } Sociology.
సంఘశాస్త్రము }
సామంతరాజ్యపద్ధతి Feudalism.
సామ్రాజ్యతత్వము Imperialism.
సిద్ధాంతమతములు Creed religions.
సువార్త Gospel; Psalm.
సూర్యపరిధి Solar penumbra.
సూక్ష్మదర్శని Microscope.
సూచ్యగ్రవస్తువు Conic section.
సూర్యశిలాసంస్కృతి Heliolithic culture.
సౌరకుటుంబము Solar system.
స్థిరవాసులు Settled people.
స్వత్వము } Property.
స్వం }
స్వయంనిర్ణయము Self determination.
స్వామ్యము Ownership.
హిమప్రళయము Ice deluge.
హిమమధ్యయుగము Interglacial period.
హిమయుగము Ice Age.
హూణులు Huns.

సవరణ పట్టిక.

పుట	పంక్తి	(ఉన్నది)	(ఉండవలసినది)
౭	౧౦	క్రీ. పూ.	క్రీ. త.
౧౨	౧	200 కోట్లు	సుమారు 200 కోట్ల
	౧౨	సుమేరియును,	సుమేరియను ఆదులు
౧౭	౪	పరస్పర	పరస్పరసంబంధ
౨౬	౬	గాక. సంఘు	గాక సంఘు
3.౧	౧౭	లేకయు	లేకయు †
	౧౯	శ్రీదిగపల్లి	† శ్రీదిగపల్లి
12	20, 21, 22	ఈ 28 వ మహాయుగ ములో కృత త్రేతా ద్వాపరయుగములకు	ఈ 7 వ మన్వంతరములో గడచిన 27 మహాయుగములకు
15	22	వెలతురు	వెలుతురు
27	6	సదసచ్ఛా	సదసచ్చా
30	18	ధించినవి; కొన్ని	ధరించినవికొన్ని
	19	లెక్కు	లెక్కుగను
42	3	టెరోడాక్టిలు	'టెరొడాక్టిలు'లు
	6	కొన్ని మూలనున్న కొద్దిజాతివి	మూలనున్న కొన్ని
45	20	పెంచుటగాక	పెంచుటయేగాక,
47	1	అవయవముల స్థితిగతులందు	అవయవములందు ఆస్థితిగతుల
49	6	యు భూమి ఏర్పడి	టను భూమియేర్పడి
50	16	యేర్పడినకని	యేర్పడినదని
	21	లిప్పటికి	లిప్పటికిని

పుట	పంక్తి	(ఉన్నది)	(ఉండవలసినది)
67	5,6	వశించును	వసించెను
69	19	తినియుండును;	అతడు తినియుండును;
75	12	నియాండర్తులు	నియాండర్తలుల
79	13	ప్రాణాల	ఆనియాండ్రప్రాణుల
90	14 నుండి 21 వరకు	ఈపాదటిప్పణినంతను వదలివేయవచ్చును.	
110	17	‘సిరిసస్’	‘మిసరినస్’
	18	చెఫ్రిన్	చె ఫ్రిన్
119	5	‘హిస్కోస్’ల	‘హిస్కోస్’
	10	క్రీ. పూ. 1000	క్రీ. పూ, 1600
166	11	బుద్ధదేవా	కామదేవా
176	20	క. ఉ,	(క. ఉ. 2-5-3)
,,	,,	ఏకోదేవస్సర్వ	ఏకోదేవః...సర్వ...
	21	(శ్వే. ఉ)	(శ్వే. ఉ. 6-11)
189	14	52	521
190	1	కార్త జిసిలీ	కార్తేజిసిసిలీ
193	10	కన్రోశ్సను	కన్రోశ్సను
194	14	‘ఎరిస్టానగరసు’ను	‘అరిస్టాగోరసు’ను
208	2	366	886
215	5	అలెగ్జాండ్రియాలో	అలెగ్జాండ్రియాలోనే
221	8	ఇహలోక	ఐహిక
227	16	2000	20000
229	8	19 వ	20 వ
230	20	పాలెరొను	పాలూరొను

పుట	పంక్తి	(ఉన్నది)	(ఉండవలసినది)
237	21	కుర్వన్నేవహి	కుర్వన్నేవేహ
	22	జిజివిషే	జిజీవిషే
238	1	తథాకర్మ	తథాఽసక్తః
	20	సోఽధ్వనఃపగ	సోఽధ్వనఃపార
240	5	కర్మయస్త	కర్మయస్తు
251	4	4,5,	4,5, వ
254	12	పృద్వీ	పృథ్వీ
255	18	క్రీ.పూ. 6,7 వేల	6, 7 వేల
257	16	కాలమున	కాలమువరకు
269	2	గోమను	రోమనులు
276	11	తమజీవి	తనజీవి
	12	గామా	శామా
282	8	రెండుమూడు	2,3, వ
283	17	చుందురు,	చుందురు.
285	8	మంతటనూ	మంతటను
286	14	వీరు	వారు
291	19	43	48
305	5	భిన్నములు అట్లే	భిన్నములు; అట్లే
316	4	కాలముల	కాలమున
321	16	బుధుని	కాముని
335	20	క. ఉ	(క.ఉ. 1-27); అమృతత్వస్యతు నాశాస్తివిత్తే నేతి" (బృ. ఉ. 6-5)

పుట	పంక్తి	(ఉన్నది)	(ఉండవలసినది)
347	8	క్రీ. శ. 375	క్రీ. శ. 379
351	10	ఏగ్నెసోబియను	ఎగ్నెసోబియను
353	1	హానోరియసు	గైజరికు
356	13	475	476
361	15	567)	565)
366	14	క్లోవిసను	క్లోక్రోసు
367	4,5	క్రోసను	క్లోవిసు
388	10	ఙాగ్దాదు	బాగ్దాదు
390	9	ముసల్మాను	732లో ముసల్మాను
	14	'పెడిను'	'పెపిను'
395	6	9 వ	8, 9, వ
	10,11,12	ఇదియే...నేర్పడినది	హంగేరిదక్షిణభాగము...... నేర్పడినది.
			(దీనినంతను పాదటిప్పణిగా చదువవలెను.)
401	16	మిలాన్‌గర్డు,	'మిలాన్‌గర్డు'
403	5	శ్లేచ్ఛుల	మ్లేచ్ఛుల
	6	పిటర్ హార్మిట్	పిటర్ ది హార్మిట్
417	19	పాత్రియమును,	పాత్రియము
	20	గద్ది	నొంది
425	4	1887	1877
426	10	12 వ	1½
432	4	ప్రభుత్వపు	ప్రభుత్వపు
	19	శాఖవారి	శాఖవారు

పుట	పంక్తి	(ఉన్నది)	(ఉండవలసినది)
450	5	1227	1277
461	16	1521 లో	1515 లో
462	15	సంస్కార్త	సంస్కర్తృ
467	1	దాటి	దాటి (1530)
508	8	వారెన్నిసు	వారెన్సు
529	16	జలాంత స్తంతులు	జలాంత స్సంతతులు
531	4	ఊచలు	ఊచలును
	11	మోటువి	పోటువై
	19	కొలిములలో	కొలుములలో
536	18	స్మితోన్నియాను	స్మితోన్నినియను
537	9	ప్రపంచమున (కర్థ	(ప్రపంచమునకర్థ
544	4	ధించినట్లున్నను	ధించనట్లున్నను
550	6	1775	1755
578	2	యుద్ధసమాప్త	యుద్ధముసమాప్త
583	13	యిటలీ	ఇటలీ
588	1	1858	1859
617	4	భాముతో	భావముతో
685	19	(మసర్థ)	(విష్ణుమనువచనములు మితాక్షరలో నుదహరింపబడినవి).
651	11	పైశునం	పైశునం......
	15	("16-4)	(16-4,5)

[ఈపంక్తిక్రిందటి '(–16 8, 8½)' అనుదానినివదలి వేయవలెను.]

706-12

జగత్కథ.

పుట	పంక్తి	(ఉన్నది)	(ఉండవలసినది)
656	14	227	237
	18	*	*255
664	12	1193	*1193
668	18	ఔరింగ	ఔరంగ
672	10	యుద్ఘ	యుద్ధ